శ్రీ

రాణాప్రతాపసింహచరిత్ర

(ఐతిహాసికప్రబంధము.)

ప్రొద్దుటూరు
శ్రీ జానకీ ముద్రాక్షరశాలయందు ముద్రితము.
1934 ప్రథమ ముద్రణము 500 ప్రతులు.
1935 ద్వితీయ ముద్రణము 1000 ప్రతులు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి సమీక్ష.

(భారతి నవంబరు 1943.)

రాణాప్రతాపసింహచరిత్ర తలమానికమువంటి గ్రంథము. ఆహ్లాదయమీ రాణాప్రతాపచరిత్రయందు మహాభారతమునం దెంత యున్నదో యంత యున్నది. భారతము పూర్వకాలము కథనే చెప్పును. అందులోనున్న ధర్మము మాత్రమే మనజాతిది. ఆవిషయము ద్వాపరయుగమునాటిది. మనపరిస్థితులతో సంబంధము లేనిది. ప్రతాపసింహచరిత్రి మనధర్మమునేగాక మనపరిస్థితులను గూడ చెప్పును. ప్రతాపసింహునికన్న ధర్మరాజాదు లేమియు నెక్కువవారు కారు. వస్తురమ్యతకుగాని, కథాచమత్కారమునకుగాని, ఇందలి భిన్నపాత్రల భిన్నతావిశిష్టతకుగాని భారతమున కీగ్రంథము తీసిపోదు. వస్తు విట్టివంటిది. కవి యెట్టివంటివాడు? వ్యాసునకు తిక్కన్నకు నెంత వీరరసావేశ మున్నదో యంత వీరరసావేశము గలవాడు. నన్నెవరైన భారతములోని యుద్ధపంచకము తిక్కన్నగారు వ్రాయకయుండుచో మఱియెవరు వ్రాయగల్గుదురని ప్రశ్నించినచో నేను "రాజశేఖరశతావధానిగా" రని సమాధానము చెప్పెద. యుద్ధవర్ణన యెచ్చటచూచినను, తిక్కన్నగారి రచనతో దులదూగుచున్నది. ఈగ్రంథము అస్వతంత్రజాతి కొక స్మృతిగ్రంథము వంటిది.

రాణాప్రతాపునకు మహాత్మునకు గల సామ్యము భారతజాతికి గల యస్వతంత్రత. మహాత్మునిది కత్తిలేని సాత్త్వికపు పోరు. ప్రతాపునిది కత్తి గల సాత్త్వికపు పోరు. నేటి సత్యాగ్రహమునకు ఆనాటి ప్రతాపుని యుద్ధ ధర్మమునకు భేదమే లేదు.

ఈ రచన భారతమును దలపించుచున్నది. ఈకవి చాలచోట్ల నన్నయ్యగారిని పోలినట్లు వ్రాయును. ప్రతాపునిశౌర్యాగ్ని రాజిముండి యత్యుగ్రమై పాతికయేండ్లు తగులబెట్టిన ఘట్టము. ఆశౌర్యము, ఆయుద్ధములు, ఆప్రతిజ్ఞలు అవి యన్నియు వ్రాసినచో పట్టరానంత గ్రంథ మగును. ఈకవిసార్వభౌముడు ఈఘట్టము చిత్రచిత్రములుగా వ్రాసెను. మొదటనే చెప్పితినిగదా ఈగ్రంథము యుద్ధపంచకమువలె నున్నదని.

ప్రతాపుఁడు ప్రకృతి బిడ్డ, భోగవిముఖుఁడైన రాజు. ప్రతాపుఁడు గాంధి వంటివాఁడు. ఏసుక్రీస్తు వంటివాఁడు. మహాత్ముల వంటివాఁడు. ఇట్లు వ్రాసిన నూరక పెరిగిపోవును. "శ్రీనృపలోకజగద్గురుండు మాయప్ప ప్రతాపదేవుఁడు" ఇందు రసధ్వని వేయిమూర్తుల రూపు గట్టుచున్నది. హృదయమునుండి వచ్చిన భాష యనగా నిది. ఇట్టి రచన మహాకవులే చేయఁగలరు.

అంతయునైనది గాని, ఓయి ప్రతాపా! శ్రీనృపలోకసద్గురూ! మాయప్పా!

సీ॥ అక్బరు విశ్వంభరాధీశమౌళిది
ధనసేవ! నీయది దైవసేవ!
మతని కుండినదెల్ల నైహికబలము! ని
న్నాశ్రయించిన దెల్ల నాత్మబలము!
యాతని దెల్లప్పు డాత్మవైభవము! నీ
యది నిరంతరము నాత్మావబోధ!
మతని దండఁకన్ను లలరించు భోగంబు!
నీది జగముమెచ్చు నిండుత్యాగ!
ఆ॥ వె॥ మతఁడు జగము గెలిచె! నాత్మ గెల్చితివి నీ!
వాతఁ డితరజనుల నాశ్రయించు!
నీవు స్వాశ్రయుఁడవు! నీకు - నాతని - కైన
లేదు జగము క్రిందు మీఁదులైన॥

ఇంక నొకమాట. ఈరసప్రవాహములో ప్రవాహమువెంటనే పోయి విమర్శించితిని. వేఱొక గతి లేదు. కాని, ప్రవాహము నడుమను తీరమువెంట నంగుళమంగుళము కల తామరపూలు, కలువపూలు, నీటిబెగ్గురులు మొదలైన శోభలు పాఠకులే చూచుకొనుచు చదువుకొనవలయును. ఇది పరమోత్తమ గ్రంథములలో నొకటి.

వలయువారు:—

జనోపకారిణీ ప్రెస్, ప్రొద్దుటూరు.

శ్రీ

విజ్ఞప్తి.

లెప్టనెంటు కర్నల్ జేమ్సు టాడ్డుదొర (Lieutenant-Colonel-James-Tod) రాజస్థానదేశచరిత్రము (Annals and Antiquities of Rajasthan) చదివి నప్పటినుండియు నాగ్రంథమునెడ నా కతిశయ గౌరవము గలిగెను. ఆ యితిహాసరంగమున నర్తించిన పాత్రములలో "మహారాణా-ప్రతాపసింహుఁడు" పూర్వాభిగణ్యుఁడు. స్వాతంత్ర్య శబ్దమునకు మున్నెన్నఁడునులేని రసార్థసంపత్తిఁ గూర్చిన 'విశ్వవీరచూడామణి.' భగీరథ ప్రతీకాశ కార్యదీక్షా ధురంధరుఁడు. చిన్నరాజ్యమున కధీశ్వరుఁడయినను మాతృదేశభక్తి పరత్వముపెంపున నీ రాజర్షి పుంగవుఁడు 55లక్షలు పాదాతిబలము, 15 లక్ష లాశ్వికదళము, 10 వేలు వారణములు, 10 వేలు పిరంగులు గలిగి ప్రపంచోన్నత ప్రబలసార్వభౌముఁడయిన యక్బరుపాదుషాతో నిరువదియైదు వత్సరములు మహాసంగ్రామము నడిపి స్వాతంత్ర్యము నిలుపుకొని ధర్మవీర శిరోమణియని కీర్తి మోసెను.

నిజమూర్తికసితాతపత్రచ్ఛాయల సమగ్రదక్షిణాపథ రాజ్యము లన్నింటికిఁ జలువఁ గూర్చి దశదిశల ధవళకీర్తిచంద్రికలు నెఱపి శ్రీకృష్ణదేవరాయలు యశఃకాయుఁడైన పిదప నతని యనంతరమువారి పరిపాలనమున రాజ్యము చెదరి, పాయలై, చెడి, దేశమాతయు ననంత నిరంతర సంగరములలో మునింగిన కాలమగుట "రాణాప్రతాపసింహుని" వీరవిక్రమ విహారకథనములు దక్షిణభారతమున వ్యాపింప నవకాశము తక్కువ యయ్యెను. ఆకారణమున నితనిపేరు దక్షిణాపథమున నేపదిమందియైన నెఱింగియుందురో లేదోయని సందేహముండెడిది. ఉత్తరభారతదేశమునమాత్ర మా మహావీరుని దివ్యనామముఁ గీర్తించి పులకితశరీరులుగానివారు లేరు.

పూజ్యులగు పూర్వమహాకవులు పలుమాఱు వ్రాసిన పురాణాంశములఁ గుఱించి కాని, కల్పితకథలను గొనికాని ప్రబంధములు రచించుట తొలుతటినుండియు నాకు రుచించినదిగాదు. అతిశయోక్తులకుఁబోక జరిగినది జరిగినట్టులు వ్రాసిపెట్టిన సత్యమగు దేశచరిత్రములు ప్రజాప్రబోధకప్రబలసాధనములని నావిశ్వాసము. కావున నింతకుముందు ఘూర్జర దేశచరిత్రమందలి "వీరమతీదేవి చరిత్రము" మేవాడ్ దేశ చరిత్రమునందలి "చండనృపాల చరిత్రము" పద్యగ్రంథములుగ విరచించితిని. ఎన్నివిధములనయినను యత్నించి లోకోత్తర వీరవ్రతుండగు "ప్రతాపసింహుని" దివ్యచరిత్రముఁగూడఁ గావ్యముగ రచించి యాంధ్ర భాషాయోషామణి మృదుపదార విందములచెంత సమర్పించుకొని కృతకృత్యుఁడఁ గావలె

నని నాకుఁ గొండంత కోరిక గలిగినది. ఆ విశ్వవీరుని నామధేయము కనఁబడిన గ్రంథముల నెల్లఁ దెప్పించుకొని పఠించితిని. భాగ్యవశమున ననేకామూల్యాంశములు గడింపఁగలిగితిని. వత్సరములకొలఁది నామహాభాగుని గుణగణము లూహించి, భావించి, ధ్యానించి, తన్మయుఁడ నగుచుంటిని.

ఇతివృత్తము సంపూర్ణముగఁ జరిత్రాత్మకము. రంగము పవిత్రమయిన యార్యావర్తక్షేత్రరాజము. ప్రధాననాయకుఁ డుత్తమోత్తమ భారతీయ శిరోమణి. అయిన నుత్తర హిందూస్థానమందలి (అహమ్మదాబాదు – అసహుల్ వారా – ఝుసల్ మియర్ చౌరాఘుర్) మున్నగు పురముల నామములును, (డోంగరీశుఁడు – సోనెగుఱ్ఱమహీంద్రుఁడు – మహమ్మజ్జలాలుద్దీనక్బరు – ఖాన్ ఖానన్ – హకీంహుమాం – మిర్జా అబ్దూరహిమాన్) లోనగు పురుషుల నామధేయములును, (మండలగృహము - అంతల్లా - కుంభల్ మియర్ - చేవందా - చానార్ దుర్గము - తారాఘుర్ - రణస్తంభపురదుర్గము) మొదలగు కోటల పేళ్లును శ్రుతికటువులై దీర్ఘములై ఛందోగణములలో సులభముగ నిముడనివై యున్నవి. మఱియు నిది 25 సంవత్సరము లవిచ్ఛిన్నముగ సాఁగిన మహాసంగ్రామము. సాధనములు శర-చాపములుగావు. తుపాకులు-శతఘ్నులు. మాతృకలోఁ బదునాలుగుపుటలున్న ప్రతాపసింహరాజచంద్రుని చరిత్ర మొక్కకళ తక్కువగ వెలుఁగుచున్నది. రాజస్థానదేశచరిత్ర మనేకరాజ్యములను వీరయోధులను గుఱించి వ్రాయఁబడినది. కావునఁ బ్రతాపుని పాత్రమును బ్రత్యేకముగను సమగ్రముగను బోషింప నవకాశము లేకపోయియుండుట సత్యము. ఆ కొఱవడిన 'ఆధ్యాత్మికకళ'ను జేర్చి యా రాజగురుమహాసార్వభౌముని పాత్రమునకు వన్నె చేకూర్చి నిర్వచనకావ్యముగ వెలయింప నారంభించితిని.

1932 మార్చి నెలకు మూఁడాశ్వాసములు వ్రాయఁగలిగితిని. ఆరోగ్యము చాలక కడపఁ దాఁటి కదలఁజాలని దుర్బలస్థితి నుండి గ్రంథ మంతటితోఁ గడమువడిపోవునేమో యని పలుమాఱు వగ నొందితిని. పదునెనిమిది మాసము లంతరాయమున కోర్చి మఱల నారంభించి యొకమాసమున గ్రంథముఁ బూర్తిచేసితిని. నా పరమమనోరథఫల స్వరూపమగు ప్రతాపదేవుని దివ్యచరిత్రము నాద్యంతము రచించి నిర్వహింప ననుగ్రహించి నాకు మనఃపరితృప్తి గలుగఁజేసిన యీశ్వరుని కరుణామయత్వమును గొనియాడితిని.

ఈ గ్రంథమున కావిష్కరణమహోత్సవముఁ దీర్చిన మిత్రులు ప్రశంసాపాత్రులు. ఆవిష్కరణసభ "కావ్యకళానిధి" బిరుదము నొసంగి నన్ను గారవించినందులకై ప్రొద్దుటూరు హైస్కూలులో "కళానిధి"–బహుమానము శాశ్వతముగా నెలకొలిపిన శ్రీ [illegible]వు బహదూరు వి. వసంతరావుగారి యౌదార్యమును గణింతును.

1934 జనవరి మాసమున గ్రంథముప్రతులు నాయొద్దఁ జేరెను. నాయెఱిఁగిన కవులకును, పండితులకును, మిత్రులకును, బంపుకొంటిని. వారందఱు సంతోషించి నాయోగ్యతకు మించి నన్నుఁ గొనియాడిరి. వారికృతమును మఱవను. ఒక్కొకచోఁ బది-పదునాఱు పుటలవఱకును వ్రాసిన యమూల్యాభిప్రాయములను సంగ్రహపఱచి ముద్రింపించినందులకై వారు క్షమింతురని నమ్ముదును. నా గ్రంథమునెడ నపారాదరము నెఱపిన బ్ర॥ చిలుకూరు నారాయణరావుపంతులు (M. A. P. H. D.) గారి యుదార-మృదు-హృదయమును నేను ప్రత్యేకవిశ్వాసముతోఁ గొనియాడు చున్నాను. ప్రతాపమహారాణాగారి త్రివర్ణచిత్రపటము ప్రతు లొకసహస్రము నాకుఁ బంపి యుపకరించిన 'భారతీపత్రికా' సంపాదకులు శ్రీ. గన్నవరము సుబ్బరామయ్యగారి సాయము స్మరింతును. మైసూరు-మద్రాసు విశ్వవిద్యాలయములవారు గ్రంథమును వరుసగా "నింటర్మీడియెట్-బి. ఏ." పరీక్షలకుఁ బాఠ్యముగ నిర్ణయించి నన్నుఁ బ్రోత్సహించిరి.

చతుర్థాశ్వాసమున నొక్కయెడను బంచమాశ్వాసమున నొక్కతావునను గొన్ని పద్యములను జేర్చుటతప్ప నీముద్రణమున నాచేసిన మార్పొక్కఁడును లేదు. ఈ కావ్యమున లేశమేని గుణము గనఁబడునేని యిది యాంధ్రమహాజనులమన్ననకుఁ బాత్రమై శాశ్వతస్థాయి నలరారుఁ గాతమని పరమేశ్వరుని బ్రార్థించుచు నుపరమించు చున్నాను.

ప్రొద్దుటూరు.
1—9—35.

ఇట్లు,
'అవధాని పంచానన - కవిసింహ - కావ్యకళానిధి,'
డి. రాజశేఖరశతావధాని.

అభిప్రాయములు.

The book has duly been presented to His Highness, the "Maharana" Sahib Bahadur and I am desired to Convey to you His Highness's thanks for the same.

Yours faithfully,
TEJ-SIMHA,
Private Secretary.

Udaipur.
20—8—1934.

The poet has far excelled his original Todd. The central character, the hero of heroes is Rana Pratap. He is depicted as the truest Rajayogin. With no kingdom, no forts, no army, no shelter, no food, except edible grass, he raises the banner of freedom aloft, holds it high for twenty five years against Akber, the greatest emperor of the day, declining to whisper into the ears of Raja Man Singh one word of submission to the Mogul Padushah. His stern simplicity, his intrepid valour, his resolve to defy fate and worship at the shrine of liberty, his unyielding pride in his Solar descent, his patriotic attachment to the barren wilds of the Aravalli Hills, his chivalrous courtesy even unto the enemy are all so painted in words that the written word appears to transcend the best colouring effect on the convass. No sense of despair mars the effect of his marvellous courage. The series of his [Pratap's] valourous deeds constitute a reading that is rivalled in Telugu literature only by the deeds of Bhishma and Abhimanyu in Thikkana's Bharata.

The portraiture of the opposite camp is no less elevating. One can easily find modern parallels for Akbar and Man Singh. There does not however appear to be a parallel to "Abdur Rahiman" the chif minister of Akber. He is the noblest of the noble, the flower of Islam, the truest devotee of true Virtue..............The nationalistic outlook of the work is really a pleasure to ponder over..................

The poet's style is classic. It is what moderns in Telugu call "Grandhic." However the flow is so natural, the language is so idiomatic, the illustrations are so familiar, the expression is so homely and pithy that the most modern pedant would have very little quarrel with the poet for the style employed. In two cantos does the poet show his partiality for Sanskritic metre. The rest of the work abounds in the quick mellifluous cadence of the native metre.

Madras.
19—6—34.

" THE HINDU."

The production of this beautiful book marks an epoch in the modern Telugu literature. The author takes us back to those glorious days of India when Freedom's battles were fought in the great theatre of the Indo-Gangetic plain. It is highly Miltonic in conception and the reader's attention is sustained throughout by the rich mental imagery contained in verse after verse. There is a superb touch

of epic grandeur about the work and the intense heroism and love of country displayed by "Rana Pratap" are very well depicted; in short the reader is roused to a sense of hero-worship. The tense situation between the Hindu hero on one side and the Great Mogul on the other, is rendered highly melodramatic and the reader cannot go through this portion of the work without a thrill of enthusiasm. The whole work is classical in tone and the historical back-ground is so true and accurate that the author deserves immense congratulations for his great deligence and fidelity to details.

I have very great pleasure to commend this book for introduction in High Schools and Colleges.

Yours sincerely
GULAM DASTAGIR,
D. E. O. Cuddapah-Anantapur Dists.

Anantapur.
22—4—1934

I have read a portion of your work. As a matter of fact no opinion is needed for your beautiful poetry. As for as I read it is very interesting with beautiful thoughts and charming style.

Rajahmundry.
19—5—34

CHILAKAMARTI LAKSHMI NARASIMHAM.

The work is certainly on a par with our epic poems. You have kept up your word that your composition will be in "ద్రాక్షాపాకము."

Cokanada.
18—11—34

M. VEKATA RAMAIYA
Subordinate Judge.

A book of this kind is oppurtune at present. "Rana Pratap Singh," is sure to inspire the leaders and the rank and file to act like a phalanx in union, and sacrifice their lives, if necessary, for the cause of the country.

25—9—34

P. PARTHASARATHI IYENGAR,
Sub-Judge.

—o—

గీ॥ పక్వమగు తీయమామిడి ♦ పండుమాడ్కిఁ బదపదంబున రసముట్టి ♦ పడుచునుండఁ
బదియు నెనిమిది వందలు ♦ పద్యములను గావ్యముగ వ్రాసి కంటివ ♦ ఖండకీర్తి!

గీ॥ సరళముగను జల్లఁగను ర ♦ సంబుఁగురిసి తన్మయత్వముఁగూర్చి గ్రం ♦ థంబునడుపు
ప్రజ్ఞ నీసొమ్మటంటి; నా ♦ పట్టులందుఁ దిక్కనకవీంద్రుఁ దలపించు ♦ దీప్తిఁగంటి!

గీ॥ ఉత్తమోత్తమ వీరుల ♦ కుండవలయు నుత్తమోత్తమ గుణముల ♦ కొజ్జబాతి
నిల్వుటద్దంబునై యొప్పు ♦ నీప్రతాపువీరచరితంబు "రెండవ ♦ భారతంబు"!

గీ॥ అన్న! నేఁటి మహాసభా ♦ ధ్యక్షుఁడనయి వారుతీరిన విబుధుల ♦ ప్రార్థనమ్మ
పఱలఁ "గావ్యకళానిధి" ♦ బిరుదమొసఁగు భాగ్యమునుగాంచి పరవశ ♦ త్వంబుఁగంటి.

ప్రొద్దుటూరు.
17-12-1933

జనమంచి శేషాద్రిశర్మ.
(ఆవిష్కరణ మహాసభాధ్యక్షులు.)

ఎచ్చట నేరసము చిలుకవలయునో అచ్చట నారసము గలదియై, నిర్దుష్టమై, "రెండవభారత" మన్నంత యందచందములతో మీకవిత యున్నదని నాకుఁ దోఁచినది. ఇది సూత్రప్రాయమైన నా ముఖ్యాభిప్రాయము.

కడియం.

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
(తిరుపతి వెంకటేశ్వరులు)

నమస్కారములు. తాము సాదరముగ పంపిన "రాణాప్రతాపసింహ" చరిత్రమును కృతజ్ఞతతో స్వీకరించినాను. దాని నామూలాగ్రముగఁ జదివితి. చరిత్ర గ్రంథమును కావ్యముగ వ్రాసి రసవంతముగ నిర్వహించడము కష్టమైనపని. మీకథాకథనవిధాన మిప్పటి కద్వితీయమైనదని చెప్పిన అతిశయోక్తి అని తలంపరని నమ్ముచున్నాను. ఇంతటి పెద్ద కావ్యాల నింతచక్కగ వ్రాయఁగల వా రింక నుండడము శుభావహము. మీకవితాధార చేతనిసినాను. మీకు ధన్యవాదములు.

అనంతపురం.
29-4-34

చిలుకూరు నారాయణరావు,
(ఎం. ఏ. పి. హెచ్. డి.)

క॥ చదివిన భారతమేకద చదువంగా వలెనటన్న ♦ సామెత వృథమై
పోదలుఁ బ్రతాపచరిత్రము చదివినవారలకు నెందు ♦ సత్కవితిలకా!

చ॥ పలుకులఁ జేసె లుట్టిపడు! ♦ భావములందు స్వతంత్రదీప్తి శో
భిలు! వినువారి వీనులకు ♦ విందు లొసంగు కథావిధాన! మి
య్యలఁ బలలేదు నీకవిత ♦ యొంతయుఁ దిక్కనభారతంబె! యో
దలఁ గదల్పఁజేయు విబు ♦ ధప్రకరంబున కంచుఁ జెప్పెదన్.

కావ్యపురాణతీర్థ, విద్వాన్,
జనమంచి వెంకటసుబ్రహ్మణ్యశర్మ,
ఆంధ్రోపాధ్యాయుఁడు.

కడప.
23—12—1933.

పరశ్శతప్రణామములు:

తమ రచన చాల గొప్పది. ఒకానొక కాలమున నేనును ప్రతాపరాణాచరిత్రమును పద్యకావ్యముగ వ్రాయ నుత్సాహపడి యుపక్రమించి యుండినవాఁడను. సుమారు 300 పద్యములు వ్రాసి నడుమనుత్రమున వదలితిని. వ్రాత గ్రంథముగూడ నావద్ద లేక నశించినది. తమ గ్రంథముఁ జదువ మొదలిడఁగానే నా ప్రయత్నము నిరవశేషముగా నశించుట యొంతో మేలే యాయె ననిపించినది. ఇంత గొప్పగ్రంథమును ఒకయుదారతో అందదుకులు లోకులు లేక రచించి ముగింపఁగల్గిన తమశక్తి సామర్థ్యముల కాశ్చర్యపడి యభినందించుచున్నాను. తనుది ప్రబంధగుల పక్వతతోఁగూడిన పురాణశయ్య. ఈ శైలిలో నిజముగాఁ దా మొక పురాణమునే వ్రాసియుండిన నెట్లుండెడిదోయని యాశపడుచున్నాను. ఈస్థితిలో నీకావ్యము నింతరసవంతముగాఁ బఠనీయముగాఁ జేయశక్తులు చాలమంది లేరనుట నిస్సందేహమైన విషయము. ఎక్కువ విన్నవింపలేను. యథావకాశముగా గ్రంథమును బూర్తిగాఁ బఠింతును.

మైసూరు.
30-8-34

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

శా॥ భావాభ్యున్నతి, దానికిన్ దగిన రూ ♦ పన్యాస మద్దానికిన్
లావణ్యంబిడు సుప్రసాదగుణలీ ♦ లల్ దానికిన్ సత్కళా
జీవంబౌ రసమాధురీమహిమముల్ ♦ సిద్ధించి నీకావ్య వి
ద్యావైశద్యము పండెనోయి! కవిసిం ♦ హా! నీవు బ్రహ్మయువౌ.
శా॥ సమ్యగ్వాఙ్మయ పద్ధతిన్ నడచు భా ♦ షాయోషకున్ నీచపుం
గ్రామ్యంపుంబడి దాపరించె! విమల ♦ ప్రాచీకళాసూచక

స్వామ్యంబుల్ నశియించె! నిట్టియెడ దు ♦ స్సాహిత్యధూమ్యావృతుల
ద్భ్రామ్యజ్జాతికి నీప్రతాపకృతి దీ ♦ వ్యజ్జ్యోతియై ద్యోతిలున్!

చ॥ తలచిన భారతంబొకఁడు ♦ తక్క నిజానకుఁ వీరకావ్య మీ
వల కుదయింపలేదు మన ♦ వాఙ్మయమందొకఁడైన; జాతికిన్
బరువము మాతృదేశమున ♦ భక్తి మదిన్ బురికొల్పు నేఁటి కా
లమునఁగు భవత్ప్రతాపుచరి ♦ తంబునఁ దీఱెనదోయి! మిత్రమా!

మ॥ పరమాభ్యున్నత భావపర్వత పత ♦ ద్వాగ్గుంభగంభీర ని
ర్ఝరవీచీ రసధారఁ గావ్యసరసిన్ ♦ సంధించి ఛందఃపరం
పరలన్ కాల్వలు జాలువార్చి తెలుఁగు ♦ న్మాగాణి జాతీయకా
వ్యరసారామము పెంచితోయి! కవిసిం ♦ హా! కావ్యపంచాననా!

సీ॥ అలచిత్రకారు రం ♦ గులమాటి రాణాప్రతాపసింహుస్స్వరూపు ♦ రూపపటము
ననరాదు కాని; నీ ♦ యమృతాక్షరన్యాసమూర్తిముం దది వెలి ♦ బొమ్మమాత్ర!
బ్రహ్మకల్పముదాఁక ♦ వన్నెమాయనియట్లు లాత్మయన్ కొలిమి నీ ♦ రాగ్ని బలిమి
కవనంపుమూసలోఁ ♦ గఱఁగి మేల్బసాన జాతీయతామ్రుద్ర ♦ పోతపోసి

గీ॥ వీరరాణాప్రతాపరా ♦ డ్విగ్రహమును దెనుఁగుఁగోవెలఁ బ్రాణప్ర ♦ తిష్ఠ చేసి
నిలిపితివి! చేరి మనసారఁ ♦ గొలుచు నాంధ్రవీరసంతతివాంఛ లీ ♦ డేరుఁగాక.

కాళహస్తి.

4—9—34 కవితాకళానిధి: బలిజేపల్లి లక్ష్మీకాంతకవి.

ఆధునికులగు తెలుఁగు కవులకు దేశభక్తి—దేశాభిమానములు శూన్యములు. వారి గ్రంథములలో దేశప్రబోధకములగు రచనములు తక్కువ. చరిత్రాత్మకములు కడుంగడుఁ దక్కువ. చరిత్రాత్మకములై దేశభక్తి నుద్దీపింపఁజేయు పద్యకావ్యములు లేనే లేవు. వేలసంఖ్యను మించిన తెలుఁగుకవులలో దేశమును దలఁచుకొనువా రరుదు. భావకవుల కీ గొడవ పట్టనేలేదు.

ఈ సుకవి కవిత్వము రసవంతమైనది. శైలి మధురమైనది. ధార గంగాప్రవాహ వేగముగలది. పదముల పొందికయు భావగౌరవమును మిక్కిలి మెచ్చఁదగినవి. జాతీయములును లోకోక్తులును తమంత వచ్చి మూఁగి పడినట్లున్నవి. ప్రతిఘట్టముననను ప్రతి పద్యముననను గవికిఁగల దేశభక్తియు, శూరశిఖామణి యగు ప్రతాపసింహామహారాజసింహుని

యం దీ కవిసింహునకుఁగల భక్తి-గౌరవములు తొలుకాడుచున్నవి. ఎచ్చటఁ జదివినను జదువరుల హృదయములు కరఁగి నీరుగాక మానవు. ఎంతటి దేశద్రోహులైనను దేశభక్తులుగ మాఱక మానరు. ఇట్టి విశేషములు వివరముగఁ దెలుపఁబూనిన నిది యొక గ్రంథమంత యగును.

నిడుదవోలు. మంగిపూడి వెంకటశర్మ.

గీ॥ మొగముముందఱి యిచ్చక ♦ మ్ములకు దిగక మనసులో మాట వల్కుటే♦మంచిదేని
నామతంబున వీరరా ♦ ణాప్రతాపచరిత గమగమల్ పైఁ జిమ్ము ♦ జాజిపువ్వు!
కప్పురపుఁ బల్కు పొదిగిఁటఁ ♦ గవిసికొన్న వింతయేడాకులరఁటి బా ♦ లెంతరాలు!
కుదుపు టొరపిళ్ళ సుడియఁక ♦ కుదురునడల నిండుకొని పాఱు నెలఁదోఁగ♦నీటికాల్వ!
చిదుమఁగారాని రసమొందుఁ ♦ జిందువాఱ గింజ లలమని కమ్మనా ♦ రింజపండు;
తీర్పు మార్పుల నంది పం ♦ దిరులఁబోక యనువుమై నల్లు నవకపు ♦ టడవిమల్లె!
చిఱునగవుఁదేలు చిటిపాప♦చిన్నిమోము! సిగ్గుఁదెలనాడు ముగుద కు♦చ్చితపుఁజూపు!
నలఁతవోని కుచేలు ని ♦ ల్లాలిహృదయ! మొడలెఱుంగని వీరు క ♦ ట్టడి కటారు!
విరులు నవ్వు వసంత వా ♦ సరములందు: జలకమాడి చల్వలు గట్టి ♦ కలప మలఁది
ప్రొద్దుట 'షికారు' వెడలు మా♦రుతమువోలె నందుఁగాత మీకృతి జన♦స్వాగతమ్ము!

విద్వాన్ కవిసింహ అవధానిపంచానన,
గడియారము. వెంకటశేషశాస్త్రి,
తెలుఁగు పండితుఁడు. మునిసిపల్ హైస్కూల్.

ప్రొద్దుటూరు.
17—12—1933

గీ॥ కాలకుహరమ్మునన్ బిట్ట ♦ కతల ముచ్చమునిఁగి తనుఁగు ప్రతాపసిం ♦ హుని చరిత్ర
నీకలము యోగదండమై ♦ నీవచస్సు జీవనద మంత్రమై చిరం ♦ జీవిఁజేసె.
అమృతబీజాక్షరమ్ముల ♦ నామహాత్మ్మకతకుఁ బ్రాణమ్ము వోసిన ♦ కవివి! రాజ
శేఖరా! నీసమాఖ్య సు ♦ స్థిరతఁగాంచె! ధన్యతమమయ్యె నీకవి ♦ తా ప్రవణత!
తళుకు నగిషీలులేక ము ♦ స్తాబులేక, చికిలి చిత్తారి జిలుగు బ ♦ చ్చెనలులేక,
మెఱుఁగు మఱుఁగులు, గులుకుల♦మురువులేక, కసరతుల పల్లటీల్ లేక,♦గతి మలఁపక,
తాత-ముత్తాతనాఁటి ఛాఁ♦దసములేక ప్రాత-క్రొత్తల నడిమిత్రో ♦ వల ఘటించి
వస్తువునకౌ పదార్థ సం ♦ పత్తిఁగూర్చి వ్రాయఁబడినది ప్రకృతిప్ర ♦ బంధ మిద్ది!
సానఁదీరిన మెఱుఁగు వ ♦ జ్రాలమాలఁబోలు: సారళ్యమున నీప ♦ దాలచాలు;

సహజధారకుఁ బొసఁగెఁ బ్ర ♦ సాదగుణము: భవ్యనవ్యానురూప దాం ♦ పత్యసరణి.
నుఱుఁగుఁదరగలఁ బొర్లెత్తి ♦ తొరఁగు గాంగనిర్ఝరము గెల్వ సఱచు బం♦దెమ్ము! నీదు
భావవీచీసమాలోల ♦ వాక్స్రవంతి! ప్రస్తుతి కతిక్రమించె ధా ♦ రాప్రసక్తి!
వీరరస మేకధారగా ♦ వెడలఁ గ్రాయు "హాల్దిఘాట్" మున్నుగా భీక ♦ రాహవ ప్ర
కరణములు విన్నఁ జదివిన ♦ నరుని గుండె: నడికడలి నుప్పెనన్ సుడి ♦ వడెడు పడవ
వడువు నోడి-దుడుకులఁబడి ♦ యడలవలయు.
ఆలు పిల్లలతోఁ బ్రతా ♦ పావనీశుఁ డడవులం బడ్డ యిడుమలఁ ♦ దడవు నపుడు
కంటఁ దడివెట్టవలె నెట్టి ♦ కటికమైన: ముదముఁ దెల్పితి నిటు మనః ♦ పూర్వకముగ.

ఏలూరు. మున్నంగి-లక్ష్మీనరసింహశర్మ.

సీ॥ ఈకాలమునఁ గవు ♦ లింతయుద్గ్రంథమ్ము పూని రచించుటం ♦ తైన గొప్ప!
ఇంత గ్రంథములోన ♦ నెచటనైన రసంబు చిప్పిలుచుండుట ♦ గొప్పగొప్ప!
కన్నీరు పులకలు ♦ గ్రమ్మనై కరుణమ్ము వీరరసము వెల్లి ♦ విరిసె నౌర!
జీవకళల్ గల్గి ♦ యీవీరచరితమ్ము సరిగ భారతమును ♦ జ్ఞప్తిఁదెచ్చు!
గీ॥ నవ్యభారతసృష్టి రా ♦ ణాప్రతాప! భావపుష్టి పదౌచితి ♦ పద్యగతియు
దివ్యముగఁ దోఁపఁ గృతి దిద్ది ♦ తీర్చినాఁడు రాజశేఖరకవి! కవి ♦ రాజమౌళి
సీ॥ పంచపాండవులొక్క ♦ ప్రభువయి రాణాప్రతాపసింహుండు ప్ర ♦ త్యక్షమయ్యె!
ఢిల్లీశ్వరుని గూడి ♦ యల్లరాధేయు వైఖరి మానసింహుండు ♦ గానఁబడియెఁ!
దక్కయోధులు రెండు ♦ దిక్కుల గుణకర్మ యోజనల్ భారత ♦ యోధులట్లు!
యుద్ధముల్ భారత ♦ యుద్ధంబులట్లు: "రెండవ భారతంబ" రా ♦ ణాప్రతాప!
గీ॥ ధర్మమర్మములను వీర ♦ కర్మములను జక్కఁగృతిగూర్చి తిక్కనన్ ♦ సాటిచెప్ప
నొప్పుననఁగ నాంధ్రావళి ♦ కుపకరించె రాజశేఖరకవి! కవి ♦ రాజమౌళి!

ప్రొద్దుటూరు.
17—12—33 కవిరత్న. కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి.

రాణాప్రతాపసింహచరిత్ర ప్రత్యేకవైలక్షణ్యముగల యొక యద్వితీయకావ్యము. భారతము-భాగవతము విడిచినఁ బలుమాఱు చదువఁదగ్గ గ్రంథములు లేక యాంధ్ర విద్యార్థుల మంగలార్చు చుంటిమి. మీ రా కొఱఁతఁ దీర్చితిరి.

గ్రంథము మొదటినుండి తుదివఱకు 1800 పద్యము లొక్కఁడే లిరికుగా (Lyric) వ్రాసిన మీ యపూర్వము నలౌకికము నగు నావేశము నెట్లు ప్రశంసింపవలెనో యేర్పడకున్నది. మన పూర్వకవులేమైన మానసింహు నెంత యధమునిగా మార్చియుందురో! అతని యుదాత్తత, యౌద్ధత్యము, శౌర్యము కన్నులఁ గట్టినట్లు చిత్రించిన మీరు "Poet is the noblest specimen of his Age" అనిన కార్లైలుగారి పలుకు సత్యము గావించితిరి. ఏండ్ల పర్యంతము లోపలనే కుములుచుండి హఠాత్తుగ నగ్నిపర్వతమునుండి పొంగి నిరాఘాటధాటితోఁ బ్రవహించు "లావా"వలెనున్న మీ కావ్య మాంధ్రదేశమునఁ బ్రసరించి హృదయముల నుడికింపఁ గలదు.

తెనుఁగున గణింపఁదగిన గ్రంథములఁగూడ "రహీ-మహీ" జాబితానుండి యన్ని పదము లవిచ్ఛిన్నముగా స్వీకరింపఁ బడినవి. అట్టి లోప మొక్కఁడును లేక విమర్శకుల యెదురఁ దలయెత్తి చరింప మీ రవకాశము గలిగించితిరి. మూలేతిహాసమునఁ బదునాలుగు పేజీలున్న యితివృత్తము గ్రహించి మూలాతిక్రమణము చేయక వీరకరుణములరెంటినే గైకొని జీవరస మొలికించి పాఠకునకుఁ బరమాణువంత వినుగుకూడఁ దోఁపకుండునట్లు రచించిన మీ యద్భుతశక్తి కొనియాడఁ దగియున్నది.

ప్రొద్దుటూరు.
17–12–35.

వి. ఉమామహేశ్వరుఁడు, బి. ఏ.

సీ॥ "తెలిసె! తెలిసె! నిప్పుడు తేట ♦ తెల్లమయ్యె! నేలరాఁడో మా యన్నయ్య ♦ యిల్లు గదలి
యేలపాల్గొనఁడో ప్రజా ♦ హితములైన పనులయం"దని నామనం ♦ బునఁ దపింతు!
నా తపసు పండె! హేతు వీ ♦ నాఁడు తెలిసె! నే ననుకొను రీతిగ గుడి ♦ లోన దేవుఁ
డున్నటుల మిన్న కింటఁ గూ ♦ ర్చుండ లేదు! మేలు మేలు! చిత్తోడ్గడు ♦ నేలుచుండెఁ!
దివిరి స్వాతంత్ర్యరక్షణ ♦ దీక్షతోడ దుర్నిరీక్ష తేజమున శ ♦ త్రువు నెదిర్చి
ప్రబల శత్రు వక్బరు ఢిల్లి ♦ పాదుషాయె యెత్తివచ్చిన తొణకక ♦ కత్తి గట్టి
ధైర్యలక్ష్మితోడ కొలంది ♦ దండుతోడ లావు మెఱసి యసంఖ్య బ ♦ లంబుగలుగు
శత్రువీరుల గుండియల్ ♦ జలదరింపఁ జైతకాశ్వముఁ వైరి వ ♦ క్షములపైన
గొరిజ మోవఁగ దుముకించి ♦ యురవడించి యొర దిగిచి కత్తి కుత్తుకల్ ♦ నరికి నరికి
నెత్తురు వసంతమాడి లో ♦ కోత్తరముగ హల్దిఘూటాదిగా సమ ♦ రాంగణముల
నిలిచి వీర విహారము ♦ సలిపి మేనఁ దొరగు రక్తముల్ జడివాన ♦ గురిసి రాజ
పుత్ర కాయము లొగి గాయ ♦ ములుగ మాఱఁ జెట్టునీడ సొధము ♦ గడ్డి-రొట్టెతిండి

పట్టుపాన్పై శిలాతలి! ♦ యట్టె పండి పట్టపుం దేవి బిడ్డలు ♦ చుట్టుఁగొలువ
నబ్బురంబుగఁ దాను సిం ♦ హంబువలెనె యడ్డులేని యరణ్యరా ♦ జ్యము వరించి
యక్బ రీఁజూచు నీవుల ♦ కాస పడక యేక్షణమ్మును స్వాతంత్ర్య ♦ దీక్ష విడక
చాలునని పాదుపాయె వే ♦ సారువఱకు "అన్న యక్బరు తోడఁ బో ♦ రాడుచుం
ఎల రాఁడో మా అన్నయ్య ♦ యిల్లు గదలి! ఇందుకేసుమి రాఁడని♦యిపుడు తెలి
తప్పని సరిగ రాణాప్ర ♦ తాపసింహుఁ డిచటఁ గవిసింహమై పుట్టె! ♦ నిది నిజం
సిద్ధముగ దొడ్డ యీ రాజ ♦ శేఖరుండు! ఇపుడు డీ. రాజశేఖర ♦ మే సుమండీ!
కత్తి కలమయ్యె! విశ్రాంతి ♦ గాంచి శ్రమముఁ బాసి స్వీయచరిత్రము♦వ్రాసెనను
భావపుష్టి, పదాచితి, ♦ పద్యగతుల నితరు లేగుణముల మెత్తు ♦ రేని నేను
మని శతవధాని పూర్వజ ♦ న్మంబులోని చర్య మఱువని జ్ఞాపక ♦ శక్తి మెత్తు!

ప్రొద్దుటూరు.
17—12—33

ఇట్లు, మెచ్చుకొను
ఏ. కె. ముని.

చ॥ తెనుఁగున భారతంబు మఱి ♦ దిక్కన దాఁటినమీఁద నీప్రతా
పుని చరితంబుఁ బోల్ రచన ♦ మున్ నినుఁబోలిన సత్కవీంద్రునిన్
గని విన దాంధ్రభూమి సుమి! ♦ గ్రంథము రెండవభారతంబె! నీ
వు నపరతిక్క యజ్వవని ♦ పూజ్యులు వల్కుట తథ్యమే యగున్.

ఉ॥ ఈయఖిల ప్రపంచమున ♦ నెందును లేనివి భారతంబు రా
మాయణమట్టి కావ్యములు! ♦ నందలి వీరులకన్న మిన్నయై
పాయని ధైర్యశౌర్యగుణ ♦ వైభవధూర్వహు నొక్కనిన్ మహా
నాయకసార్వభౌము జత ♦ నంబున నిచ్చితి వెట్టి ప్రోడవో!

గీ॥ పరమగీతా రహస్యంబు ♦ భాతి దీని ముప్పదైదుకోటులు హైంద ♦ వులు దినం
భక్తిఁ బారాయణముచేయ ♦ భరతఖండ మఖిల విశ్వోన్నతైశ్వర్య ♦ మందు టక

సి. సుబ్రహ్మణ్యశర్మ.

ఎచ్చటఁ జూచినను శైలి కరము మనోహరమై యనర్గళధారా విలసితంబై శాంధ్ర పదయుతంబై యలరారు చున్నది. చరిత్రవిషయముల నింత లలితముగా వ్ర
ట కడింది. అయినను గ్రంథకర్తగారు దీనిని మిక్కిలి నైపుణ్యముతో వీరరస ప్రధాన
రచించి యునికి శ్లాఘనీయము. "కావ్యకళానిధి" బిరుదమునకుఁ గవిగా రెంతయు నర్హ

ఈ గొప్పకావ్య మన్నివిధములఁ బ్రశంసనీయము. ఆంధ్రభాషాయోష కొక యనుత్తమ భూషణంబై విలసిల్లు చున్నది. గ్రంథమంతయు నొకేస్థాయిగా రసవంతముగా వ్రాయుట చాలఁగష్టము. కవిగారతిచమత్కారముగా నిర్వహించి యున్నారు.

"విమర్శ కాగ్రేసర"
నాగపూడి-కుప్పుస్వామయ్య బి. ఏ.

గీతాపారాయణమునకువలె నడుగడుగునకు ద్విగుణీభూతోత్సాహంబున ధారాళ దాక్షిణ్యపాకంబునఁ వెలసిన భవదపారస్వాతంత్ర్య వీరప్రబంధముఁ బఠించి నాయనుభవించిన యానందమునకు మేరయే లేదు. అనర్గళధారాశుద్ధి గలిగి యుపమాసందర్భములఁ గాళిదాసుని దలపించుచు, నుభయభాషాప్రవేశగాంభీర్యముఁ దెల్పుటకో యన సాంస్కృతికంబుల నటనటఁ బచరింపుచుఁ దెలుఁగునుడికారంపుఁ దీయందనంబులఁ దిక్కయజ్వ కుద్దియనిపించుచు లోకజ్ఞతం దెల్పు నుడుల ననల్పంబుగఁ గురియించుచు మీకావ్యరచన మపారప్రతిభావైశద్యమును వెల్లడించినది. ఉత్తమములగు జాతీయములు జానుదెనుఁగు నుడికారములు చక్కనినాన్నుడుల్లు మనోహరాలంకారములు గుంపులు గుంపులై తమంతవచ్చి దూఁకినట్లు గ్రంథమంతయు రససమాకీర్ణమై శ్లాఘనీయమై యున్నది. ఈగ్రంథము భారతమునకుఁ బై చేయి. ఈగ్రంథము వ్రాసి మీరు ధన్యులై యాంధ్రలోకము ధన్యతఁ బడయఁ జేసితిరి. ఈగ్రంథముఁగూర్చి యెంతదూరము ప్రశంసించినను కొఱఁతయే యగును.

యస్. విశ్వనాథశర్మ,
లెక్చరర్, నైజాంకాలేజి,

ఉ॥ కాంచితి నీదుపాత్రము న ♦ ఖండపు టోపికతోడఁ! బూర్తిగా
మంచిది శుద్ధి! కూర్పు కడు ♦ మంచిది! మంచిది శయ్య! పాకముఙ్
మంచిది! రీతియుఙ్ మిగుల ♦ మంచిది నీకృతియందుఁ! గాన ని
న్మించు కవీశ్వరుల్ ధర జ ♦ నింతురు నూటికిఁగోటి కొక్కరై!

5—8—1935.

కాశీ-కృష్ణాచార్యులు,
శతావధాని.

మీకావ్య మిప్పటి కబ్బపుంబలుకులమ్మకుఁ గులుకుందోడవు. చూచి పరమానందము ననుభవించితిని. జాతికి వార్తకుఁ గని. సహృదయహృదయముల రంజింపఁజేయుచున్నది. మొగల్ చక్రవర్తులఁ దబ్బిబ్బుపఱచినప్రతాపసింహుని చరిత్రమును వర్ణించుటకు మిమువంటి కవిసింహులే సమర్థులు. మీ రచన నవకవుల కాదర్శకమై ముద్దులొలుకు చున్నది.

ఉభయభాషాప్రవీణ జి. జాషువా.

ఆనంద మందితి. ప్రతాపుని పాత్రముఁ జక్కఁగఁ బోషించితిరి. ఆనాయకుని మును బ్రౌఢచర్యలు నమోఘముగ వర్ణించితిరి. కాలస్థితి ననుసరించి వలయు సోఁ యుఁ బెద్దలయెడ గౌరవము నద్భుతముగ వివరించితిరి. కులగురువులగువారికెల్ల నీతిఁ గలిగిన "భామాసాహి" శిష్యవాత్సల్యము త్యాగము వివరించునెడ నానందభావ కెంతయు నడ్డులేకపోయె. జోషీబాయి-పృథ్వీరాజు-అబ్దూరహిమానుల ధీరోదా_ గుణసంపత్తియు సార్వభౌమునియుంగల జరపు సంభాషణమును క్షత్రియకులమున కు వన్నెపెట్టుచున్నవి. అది యిది యననేల! గ్రంథమంతయు రసమున నుట్టూతలూ న్నది. పిప్పి వెదకినను గానరాదు. కడుదీనదశఁగూడ బిడికెడు మన్నైతి మేవాడ మాతృభూమిని శిరసావహించి ప్రకటించిన దేశమాతృభక్తితత్పరత నిరుపమానముగ పఁగలిగితిరి.

గా. రామేశ్వరరావు.

కావ్యములలో ప్రత్యేకలక్షణములతో శోభిల్లునవి అరుదు. ఏకావ్యమును ను ఒక్కఁఅచ్చులోనుండి తీసినకమ్మి. ఒక ఫోటోకు నకలు. కావ్యశిల్పమున ప్రతే క్షణ్యమును గలిగినవి శ్రీతిరుపతి వెంకటకవుల గ్రంథములు. తరువాత అట్టి ప్రతే కాశముతో వచ్చినది ఈ 'రాణాప్రతాపసింహచరిత్ర' యని చెప్పిన సాహసముకా

ఎంత ఛందోయాత్ర చేసినను భాషావాహిని భావవాహినితో సమగతిని ప నడిగాని కుంటువడలేదు. అలయులేదు. వెనుబడలేదు.

ప్రతాపునివలెనే యీకవియు వీరవ్రతుఁడేమో యనిపించునట్లు ఎంతకాలః యో అంతర్హితమైయున్న ప్రతాపవహ్ని ఒక్కమారుగాఁ బైకుబికి వచ్చినదా ర నడిచినది కావ్యము: ప్రతాపుని అతని ప్రతిస్పర్ధులనుగూడ సమదృష్టితోఁ గాపా నది కవి మనీష. పిడికెడు మట్టిని జేకొని మేవాడవీరులు మాతృభూమిని శిరసావహిం చిత్రించిన యీకవి చాతుర్యము వర్ణనాతీతము.

18-8-34. "కృష్ణాపత్రిక."

బహుకాలమున కొక గొప్ప పురాణమును జూడఁ గలిగితిమి. ఈ పురాణ మైన ఐతిహాసికము. ఈ గ్రంథము భారత-భాగవతాదుల సంతతిది. ఇఁక ముంగ పల్లెయందును భారత-భాగవతములవలె దీనిని గూడఁ బౌరాణికులు జనులకుఁ ? పింపవలెను. తిక్కన-పోతనల నామము లెంతకాలము ఆంధ్రులందు స్మృతిపథముః నో యంతకాలము మన కవిశేఖరుని నామమును స్మరింపఁ బడుచుండుఁగాక. ₄

ము భారతమున కెందును దీసిపోవనిది ఆధునికులలో నింతకన్నఁ బెద్ద గ్రంథములు (పురాణములు) వ్రాసినవారు లేకపోలేరు. కాని వానికన్న నీగ్రంథమే పూజనీయమైనది. మాతృదేశభక్తి, స్వాతంత్ర్యరక్తి, సాహసౌదార్య ధైర్యకార్యోద్యమ ప్రవృత్తి వీనిని బుటబుటయుందును బద్యపద్యమందును బ్రకటించి యా యా రసములఁ జక్కఁగాఁ బోషించి యాంధ్రులను సంతతాఖండ మృదుమధుర మధుధారాకవిత్వ రసానుమోదకులగాఁ జేసిన మనకావ్యకళానిధిగారి జన్మము ధన్యమైనది.................వీరరస మొక్కఁడే యిందు గ్రహింపఁబడినది. అదియే మన కిప్పు డవసరమైనది. అది చచ్చుటచే మనమును జచ్చినట్లే యున్నాము. ఇఁక ముం దాలంకారికులు "ఏకోరసో వీరఏవ" యని నియమింతురుగాక.

గ్రంథమంతయు నిర్వచనమేయైనను కవిత యొక్కచోటనైనను కుంటువడక శ్రుతి కటువు జబ్బుయల్లిక పులిమిపుచ్చుటకై తెచ్చుకొనిన పాదపూరణములు. ఎందును గానరావు. బెందడి బిలుకులులేక తీర్చి మలిచిన రాళ్ళతోఁ గట్టిన కవితాపున్యాలయ మిది. మంచి సామెత లిముడ్పఁబడియున్నవి. ప్రతాపుని గుణము లనంతములుగా వర్ణింపఁబడినవి. ఇట్టి యుత్కృష్టగ్రంథము సర్వాంధ్రలోకమందు శాశ్వతముగ నాదరణీయమై వెలయుఁగాతమని కోరుచున్నాము.

0-1-44 ఫసలీ. "గోలకొండ పత్రిక."

ఈ కవిగారు 1900 పద్యములుగల బ్రహ్మాండమైన చరిత్రమును రచించిరి. దేశచరిత్రములలోనుండి యిదివర కెన్నడు నెవ్వరు నింత గ్రంథమును బద్యములుగ రచియించియుండలేదు. రసానుగుణవర్ణనములతోఁ బద్యములు నిర్దుష్టముగఁ జక్కని నడకతో నొప్పుచున్నవి. పలువురు తలంచునట్లు వీరిని యతిప్రాసలేమియుఁ గష్టపెట్టలేదు. శంకరకవి చెప్పిన ట్లిందుఁ దాముతామే యుచితస్థితి వచ్చి నిలిచి కష్టపెట్టునని భయపడువారిని నవ్వుచున్నవి. కవిగారి కవిత్వశైలి కిప్పటి ప్రసిద్ధకవులు హర్షజలరాశిఁ దేలెదరు. సంస్కృతమునుండి యాంధ్రీకరించుటకును ఇతర భాషలలోనుండి తీసి యాంధ్రగ్రంథ మార్గమునకుఁ దెచ్చుటకును జాల భేద మున్నది. రెండవది మిగులఁ గష్టము. కవిగారి నింతవఱకుఁ బ్రస్తుతింతుము.

భావనామ సం॥ర "ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక."
శ్రావణ-భాద్రపదములు.

ఇతర వర్ణనములతో నెంతయుఁ బ్రొద్దుపుచ్చక వీరకరుణములతోనే విశేషించి గ్రంథము నింపిన యీ కవిగారిశక్తి విద్వత్కవుల మనస్సును హరింపఁ జాలియున్నది. గ్రంథమంతయు మృదుమధురపదభూయిష్ఠము. ధార ధారాళము. ద్రాక్షాపాకము. కృతి నిర్దుష్టము.

పండిత పామరజనరంజకము. పూర్వకవులు భారతభాగవతాది పురాణేతిహాసములలోని చరిత్రములు లిఖించియున్నారు. ఈ కవి యట్లుగాక యధునాతన చరిత్రమును వ్రాసి యున్నాఁడు. అందును కథానాయకుఁడు హిందువైనను బ్రతివీరుఁడు యవన చక్రవర్తి యయిన యక్బరు. ఈపేరుతోపాటితని పక్షమునఁ జేరినవారందఱుపేర్లును నిట్టి తురుష్క భాషకుఁ జేరినవే. వీరియుద్ధము భారతాది యుద్ధములవలె నస్త్రశస్త్ర ధనుస్సాధనముగాక ప్రాకృతసాధన భూయిష్ఠము. ఇట్టిదానిఁ బ్రాచీనకవితాధారలో నడిపించి గ్రంథమునకు వన్నెతెచ్చిన యిక్కవిప్రౌఢిమ కడుంగడు శ్లాఘ్యము. రంగారాయచరిత్రాదుల వంటివి కొన్నియున్నను నవి యతిప్రౌఢములై కేవల పండితైకవేద్యములేకాని యాంధ్ర భాషావిదుల కందఱకును సులభములుగావు. కనుక దేనఁజూచినను నీ గ్రంథము మిక్కిలి కొనియాడఁ దగియున్నది. ఇట్టి చరిత్ర రచించి తన యసాధారణ ప్రతిభనేకాక దేశభక్తిని సనాతన ధర్మతత్పరత గ్రాంథిక భాషాభిమానము వెల్లడించిన యీ రాజశేఖరముగారు కడు ధన్యులు.

భావ. మార్గశిరము "అభినవ సరస్వతి"

ఈ మహాకవి విద్యాశేఖరుఁడైన సంపన్న గృహస్థువు. అనేక గ్రంథములు రచించిన కవిలోక శిఖామణి. గ్రంథము సర్వోత్తమమైనది. నవరత్నములను ప్రసిద్ధికలదు. కాని యిం దన్ని పద్యములు రత్నములే యనవలయు. ప్రతాపసింహుఁడు ధనబలముమాత్రము లేకున్నను దేశాభిమానబల మపారముగఁ గలవాఁడగుటచేఁ బోరాడుచు సైనికుల కుత్సాహము గలిగించుచున్న తావులఁ గల పద్యములఁ జదివినచో దుఃఖాశ్రుబిందు సందోహము ప్రవాహరూపము దాల్పకపోదని మా విశ్వాసము. ఉదాహరింతమని యేభాగమును జది విన నం దొక్క పద్యమైన వదలఁ దరముగాదు. ఏభాగము చూచిన యతిప్రాసములకై కక్కురితిపడిన జాడ గానరాదు. శైలి గంగాప్రవాహమువలె నున్నది.

ఆషాఢ బ ౧౧ లు "త్రిలింగ"

టాడ్డుదొర గ్రంథము పూర్ణచరిత్రాత్మకము. ఆ బంగారమున కీకవి సువాసన యబ్బించినాఁడు. కవీశ్వరుఁడు ప్రతాపుని ప్రతాపము నుగ్గడించుటలో వైరివీరుల విశేష మును మఱవలేదు. అక్బరు ముఖ్యమంత్రి "యబ్దూరహిమాను" శీల మప్రతిమానము. అతఁడు మహాత్ముఁడేసరి. యజమానినే ధిక్కరించి ప్రతాపుని సర్వస్వతంత్రునిఁజేసిన నిరుపమానశాంతచిత్తుఁ డీయబ్దూరహిమాను. భామాసాహి శీలము ప్రతాపసింహుని శీలమున కెనయనఁ దగును. కవిత్వము కేవలము భావప్రధానమైనదేకాక ఘట్ట-ఘట్టమును గర్ణ

రసాయనంబై యనర్గళధారా ప్రవాహ పరిపూర్ణంబై మృదుమధుర పద భూయిష్ఠమై శైలి శ్లేష-ప్రసాద మహిమలఁ జెన్నొందుచు యుద్ధపుఁబట్టుల దిక్కన-సోమయాజిశైలిని దలపించుచుఁ గొన్ని యెడలఁ బోతన—కంకంటి పాపరాజప్రధానుల స్మరణకుఁ దెచ్చుచున్నది. ప్రస్తుతాంధ్రకవికుంజరులలో నీ కవి యసమాన విఖ్యాతి వహించి యున్నాఁడు.

శ్రావణ శు॥ ౧ు.   "కౌమోదకి"

వీరి కృతులు దిగంత విశ్రాంత కీర్తివహించి జయపతాకము నెలకొలిపినవి. కవికుల కోటిలో వీరి కగ్రతాంబూల మీయక తప్పదని "ఢంకా" వాయించినది వీరి "రాణా ప్రతాపసింహ" చరిత్ర. ఈగ్రంథ ప్రాశస్త్యము వివరించి చెప్పఁదలఁచిన నీగ్రంథమంత గ్రంథము వ్రాసినఁగాని తేటపడదు. ఏ యే సమయమం దే యే పదము ప్రయోగించిన రస ముట్టిపడునో యా యా సమయమున నా యా పదమునువాడి జిలిబిలి ముద్దుపలుకుల తో, ధారాళమైన ధారతో, లలితములైన పదములతో, సరళమైన శైలితో, గ్రంథమంతయు నొకే తీరున నడిపించిన వీరి యద్భుతశక్తి సంశ్లాఘ్యము. ఆంధ్రులపాలిటి కల్పవృక్ష మిది. కవిత్రయము వారు భాషా గురువులై యాంధ్రకవిత్వమునకు మార్గదర్శకులైనట్లు నవీన ప్రబంధములకు వీరు మార్గదర్శకు లగుచున్నారు......వేయేల! యీ గ్రంథము వ్రా యునపుడు వీరే రాణాప్రతాపసింహులైరో, రాణాప్రతాపసింహుఁడే కవిసింహులగు వీరి రూపముఁ దాల్చెనో యనిపించినది. అరుగరాచిన కొలంది పరిమళ మతిశయించు శ్రీగంధపుఁ జెక్కవలె నీగ్రంథము చదివినకొలంది నమృతరస మొలుకు చున్నది. ఈగ్రంథము మహా భారతమువలె నైతిహాసికు లితిహాసమనియుఁ గవి వృషభులు మహాకావ్యమనియు శ్లా ఘింపవలెను. అన్ని గ్రంథము లొకయెత్తు. రాణాప్రతాపసింహ చరిత్ర మొక్కయెత్తు. ఆంధ్రభాషా రామామణి కిది శిరోభూషణము. ఆంధ్రవాఙ్మయక్షేత్రమున ఫలించిన పారి జాతము. ఆంధ్రలోకమున నవతరించిన మహారత్నము. రాజశేఖరు నింట వెలసిన వాగ్దేవి. కవి గావించిన యాంధ్రసారస్వతకృషినుండి యుద్భవించిన యమృతకలశము......... ఓమహాకవీ!

గీ॥ నీదు కావ్యంబునం దెంత ♦ నిగ్గు గలదో! వ్రాయుచో భారతం బంత ♦ గ్రంథ మగును!
సారమును గాంచఁ గొన్ని వ ♦ ర్షములు పట్టు నన్న! దీని గుణంబెన్న ♦ నలవియగునె!

నూజివీడు.   "వైజయంతి"

……ఈ వీరచూడామణి (ప్రతాపసింహుఁడు) భారతీయులకు నిత్యోపాస్యుఁడు. ఈతని యుదాత్తచరిత్రము నిరంతరపారాయణయోగ్యము. వస్తుగౌరవమునను గ్రంథవిస్తృతిని యీకాలమున వెలువడుచున్న కావ్యములలో దీనికి మహత్త్వము సమధికమై యొప్పినది.

ఈ కవి వీరసత్త్వ సంపన్నుఁడు. ఈయన కృతులు వీరరస ప్రతికృతులు. వీరవరుల గాథ లీవీరసత్త్వుని హృదయమునకు సాక్షాత్కారము నొసఁగి వీరరస ప్రవాహినులగు పృథుల కావ్యములై వెలసినవి. ఇట్లు అగ్గలించిన అలవాటునను పెంపుగనిన నేరుపునను, చేయి వడిదిరిగిన యీయన నేఁడు రచించిన యీ రాణాప్రతాపసింహచరిత్రమీయన రచనములకు మేల్బంతి. దీనిని వెలయించి యిప్పు డీయన కావ్యకళానిధియైనాఁడు. ఈయఖండ కావ్యమున కవితాసామగ్రి గ్రంథకర్తృ సామర్థ్యమున కుద్దిగ నున్నది. ఈ గ్రంథమున కవితా సామగ్రికిఁ గొఱంతయే లేదు. ఉపమాలంకారము లిం దసంఖ్యములుగఁ గలవు. వానిలోఁ బెక్కింటి కపూర్వతయు నబ్బినది. గ్రంథమున నవిరళముగనున్న నవ్య కల్పనములు గ్రంథకర్త కల్పనా కౌశలమునకుఁ జక్కని తెలివిడి. కవితాధార ఉత్కూలముగఁ బొంగిన వర్షాకాలమునందలి మహానదీ ప్రవాహమువలె నిరాఘాటముగ పరువులు వారుచుండును. అందందు దానఁ బూర్వకవుల ధోరణియు పొడకట్టుచుండును.

* * *

కవి తనస్వతంత్రశక్తి నన్నింటను గనబఱచినాఁడు. అది యిందలి విశేషము. ఇట్టి గ్రంథములు కేవల చరిత్రాత్మకములు వీరరస ప్రధానములు నయినవి ఆంధ్రవాఙ్మయమునకుఁ గ్రొత్తలు. వెనుకటివారి కట్టివానిపయి రుచి పుట్టినదికాదు యే యిద్దఱు-ముగ్గురకో తప్ప. నేఁటివారిలోఁ గొందఱు కట్టి రచనములు గిట్టినను అఖండత అవునుగాని దయిపోయినది. అఖండముగ నట్టి గ్రంథములఁ బెక్కింటిని రచియించి యాంధ్రమున కర్పించిన యాతఁ డిప్పటి కీరాజశేఖరకవియే కనుపించునది. ఈయన రచనములవలన నాంధ్రసాహిత్యము బలుపుఁ గనినది. దీనికై యీకావ్యకళానిధి నెంత కొనియాడినను దీఱదు.

డిశెంబరు 1934. “భారతి”

కావ్యకళానిధి, కవిసింహ & అవధానిపంచానన,

దుర్భాక రాజశేఖరశతావధాని.

విషయసూచిక.

ప్రథమాశ్వాసము.

విషయము.	పుట.
భారతదేశముపై మహమ్మదీయులదాడి.	3
దూలారావు యుద్ధము.	,,
గజినీమహమ్మదు దండెత్తి వచ్చుట,	,,
ఘోరీమహమ్మదు దండెత్తి వచ్చుట.	6
సంయుక్త స్వయంవరోత్సవము.	8
చిత్తూరు మొదటి ముట్టడి.	11
హమీరుసింహుని పరిపాలనము,	14
కుంభుడు మేవాడదేశము నేలుట.	15
మేవాడదేశముపై బేబరు దండెత్తి వచ్చుట.	17
చిత్తూరు రెండవ ముట్టడి.	19
కర్ణావతీదేవి పంపిన తోరమును హుమయూను గ్రహించుట.	21
హుమయూను రాజ్యభ్రష్టుం డగుట.	25
అక్బరు జననము.	27
హుమయూను మరల రాజ్యము గ్రహించుట. అక్బరు పట్టాభిషేకము.	28
అక్బరు దిగ్విజయములు.	30
చిత్తూరు మూడవ ముట్టడి.	32
ఉదయసింహుఁ డుదయపురముగట్టి కాపుర ముండుట.	38
ఉదయసింహుఁడు జగమల్లుని రాజుఁజేయఁ గోరుట.	39
ఉదయసింహుడు దివంగతు డగుట	41
ఝలుంబ్రాకృష్ణసింహుఁడు జగమల్లుఁడు పట్టభద్రుఁడగుట ననుమతింపకపోవుట.	42
కృష్ణసింహుఁడు కోపోద్దీపితుం డగుట.	45
కృష్ణసింహుఁడు సింహాసన మధిష్ఠింపుమని ప్రతాపసింహు నర్థించుట.	46
ప్రతాపసింహుని పట్టాభిషేకమహోత్సవము.	48
ప్రతాపసింహుని సాగరసింహుఁ డాక్షేపించుట.	50
కృష్ణసింహుఁడు సాగరసింహునకు హితము నుపదేశించుట.	51
సాగరసింహుఁడు ప్రతాపసింహుని నిలువరించుట.	55
ప్రతాపసింహుఁడు సాగరసింహుని దేశము వీడిపొమ్మని యాజ్ఞాపించుట.	57
ప్రతాపసింహుఁ డనుచరులఁగూడి 'అహేరియా' వేఁటకు బోవుట.	58

ద్వితీయాశ్వాసము.

ప్రతాపసింహుఁడు శక్తుని రాజధాని కంపుమని కృష్ణసింహు నర్థించుట.	60
కృష్ణసింహుడు ఉగాదికానుకలు గొనితెచ్చుట.	61

విషయము. ... పుట.

ప్రతాపసింహుఁడు వేఁటకు వెడలుట. 62
రాజపుత్రసైన్యమధ్యమునకు వరాహము వచ్చుట. ప్రతాప-శక్తులు వాదించుట. 64
కృష్ణసింహుఁడు శక్తునకు బుద్ధిచెప్పుట. 65
శక్తుఁ డవినయము చూపుట. 66
ప్రతాపసింహుఁడు కృష్ణసింహునకుఁ గోపోపశమనము చేయుట. 67
హరభట్టు శక్తునకు నీతి గఱపుట. 68
ప్రతాపశక్తులు పోరయత్నించుట. హరభట్టారకుఁ డాత్మార్పణము గావించుట. 69
ప్రతాపసింహుఁడు శక్తుని దేశభ్రష్టుని గావించుట. 71
ప్రతాపసింహుఁ డనుచరులతోఁ గర్తవ్య మాలోచించుట. 72
కృష్ణసింహుఁడు తన నిశ్చయము నెఱింగించుకొనుట. 77
ఖానుసింహుఁడు తన నిర్ణయము దెలుపుట. 78
మనస్సింహ-శ్యామసింహుల యభిప్రాయము. 79
తేజసింహుఁడు తన తెఱం గెఱింగించుట. 80
రామచంద్రదేవుఁడు తన మనోగతము తెలియఁజేయుట. 82
భీమచాందు తన సాయము వివరించి చెప్పుట. 83
ప్రతాపసింహుని నిర్ణయము-నిబంధనములు. 85
మేవాడదేశమంతయుఁ బాడువడి యరణ్యముగ మారుట. 88
అక్బరు రణస్తంభపురదుర్గము గొనుట. 89
అక్బరు ఘూర్జరదేశము జయించుట. 90
అక్బరు వంగదేశము జయించుట. 91
అక్బరు-మానసింహుల మంత్రాంగము. 92
అక్బరుచక్రవర్తికి మానసింహుఁడు మనస్తాపోపశమనము చేయుట. 95
మానసింహుఁడు ఘూర్జరమునకు వెడలుట. 96
మానసింహుఁడు ప్రతాపసింహుని దర్శించుకొనుట. 97
ప్రతాపసింహునితో మానసింహుఁడు సంధిమాటలు జరుపుట. 99
కృష్ణసింహుఁడు మానసింహు నధిక్షేపించుట. 109

తృతీయాశ్వాసము.

అక్బరు మేవాడపై సైన్యముల నంపుట. 115
హల్దీఘాటు కనుమవర్ణనము. 116
మానసింహుఁ డనుచరులను హల్దీఘాటుకనుమఁ జేర నియోగించుట. 117
కృష్ణసింహుఁడు కనుమ నాక్రమించుట - యవనులు రాత్రి దండు విడియుట. 118
రాజపుత్రసైన్యము లెదిగివచ్చి హల్దీఘాటుకనుమఁ జేరుట. 121
సూర్యోదయము. 123
ప్రతాపసింహుఁడు సూర్యోపాసనము చేయుట. 124

విషయము.	పుట.
ప్రతాపసింహుఁ డనుచరులతోఁ జేయు యుద్ధప్రశంస.	125
ప్రతాపసింహునితోఁ గృష్ణసింహుఁడు తన పట్టుదల నెఱింగించుకొనుట.	126
తేజసింహుఁడు తన శక్తి యుక్తు లెఱింగించుకొనుట.	127
భీమచాందు పరాక్రమవాక్యములు.	128
మొగలు సైన్యంబులు యుద్ధమున కాయత్తమగుట - ప్రతాపసింహుఁడు యుద్ధసన్నద్ధుఁడగుట.	129
ప్రతాపసింహుని విషాదము.	131
ప్రతాపసింహుఁడు సైన్యాధిపతుల యుద్ధమునకుఁ బురికొల్పుట.	133
రాజపుత్ర సేనాధిపతులు యవనసేనలను దాఁకుట.	134
ఖేల్వాపతి-యబ్దుర్ రహిమానుతోఁ జేయు యుద్ధము.	135
తేజసింహుఁడు యవనసైన్యముపైఁబడి ధ్వంసముచేయుట.	137
కృష్ణసింహుఁ డాసఫ్ఖానుపైఁ గవియుట.	138
ప్రతాపసింహుఁడు తోడరమల్లు సైన్యములను దాఁకి చీకాకు గావించుట.	139
శ్యామసింహ-ఖానింఖానుల యుద్ధము.	141
భానుసింహుఁడు యవనసేనలను దాఁకుట.	142
రామచంద్రదేవుని యుద్ధము.	143
ఖండేరావు యుద్ధము.	144
బేల్డా-గోబేరియా ప్రభువుల యుద్ధము.	,,
భిల్లులు యవనులతోఁ జేయు యుద్ధము.	145
మధ్యాహ్నవర్ణనము — మానసింహుఁడు పిరంగులు ప్రేలిపించుట.	146
చంద్రభట్టు రాజపుత్రులకు రణోద్రేకము కలిగించుట.	147
తేజసింహుఁడు విజృంభించి పిరంగులపై నేగుట.	151
తేజసింహునకుఁ గృష్ణసింహుఁడు తోడగుట.	,,
యవనసేనాపతు లొక్కుమ్మడి రాజపుత్రసేనలఁ దాఁకుట.	153
ప్రతాపసింహుని ద్వితీయ యుద్ధము.	155
యవనులవారణబలముతో రాజపుత్రులకైన యుద్ధము.	157
భీమచాందుయుద్ధము. బుడుతకీచులు పిరంగులు ప్రేల్చుట.	158
ఖండేరావుయుద్ధము.	159
భానుసింహ-వీరబలుల యుద్ధము.	160
రామచంద్రదేవుని ద్వితీయయుద్ధము.	162
శ్యామసింహాదుల యుద్ధము.	163
ఖండేరావు రణరంగమునఁ గూలుట.	164
చంద్రభట్టారకుఁడు యవనులపైఁ గవియుట.	165
తేజసింహుని మూఁడవ యుద్ధము.	166
తేజసింహుని నిర్యాణము. ప్రతాపసింహుఁడు విజృంభించి యవనసైన్యముఁ దాఁకుట.	170
ప్రతాపసింహుఁడు మానసింహ-సలీములఁ దగులుట.	172

విషయము.	పుట.
రణరంగము వీడిపోవు ప్రతాపసింహుని యవనసేనాధిపతులు వెన్నంటుట.	176
సూక్తుఁడు ప్రతాపుని మన్నన వేఁడుట.	177
చైతకాశ్వము వీరస్వర్గమున కేగుట.	180
సూక్తుని దండింపవలదని యబ్దూరహిమాను వాదించుట.	181
బదోని డిల్లీకి వెళ్లి హాదుహాఘ యుద్ధఫలముఁ దెలుపుట.	182
అక్బరు మానసింహునితో నిష్ఠురోక్తు లాడుట.	183

చతుర్థాశ్వాసము.

ప్రతాపసింహుఁడు వీరస్వర్గమున కేగిన సామంతులఁగూర్చి యాలోచించుట.	185
ప్రతాపసింహుఁడు సేనాధిపతుల సత్కరించుట.	187
సూక్తుఁడు ప్రతాపసింహుని జేరవచ్చుట.	188
ప్రతాపసింహుఁ డనుచరులతోఁ గర్తవ్యము నాలోచించుట.	,,
కండవసంవత్సరము యుద్ధము.	191
కుంభల్‌మియర్ యుద్ధము.	191
ప్రతాపసింహుఁడు చేవందాదుర్గమును జేరుకొనుట.	193
చంద్రభట్టారకుఁడు భానుసింహునకుఁ దోడుపడుట.	194
మానసింహుఁడు "ధర్మతి-గోకుండా" దుర్గమును జేకొనుట.	195
ఫరీదుఖాను ప్రతాపసింహునితోఁ జేయు యుద్ధము.	,,
అక్బరు కైలావారా సీమయందలి ఫలవృక్షములు గొట్టించుట.	197
ప్రతాపసింహుఁ డనుచరులకు 'దోనా' పంచిపెట్టుట.	199
యవనసైన్యములు మేవాడపై నెత్తివచ్చుట.	200
దేవేరీయుద్ధము.	201
ప్రతాపసింహుఁడు యుద్ధరంగమువీడి శైలగుహ కరుగుట.	204
పాటేశ్వరి ప్రతాపసింహుని విచారమునకుఁ గారణ మడుగుట.	207
పాటేశ్వరి ప్రతాపసింహునకు రణోత్సాహము గలిగించుట.	209
యవనుల నోడించి రాజపుత్రులు ప్రతాపసింహునిఁ జేరుట.	211
భిల్లుఁడు డిల్లీపురమున కరుగుట.	212
అక్బరు డిల్లీపురంబు నలంకరింపఁ జేయుట.	213
అక్బరు సభా-భవనము.	214
అక్బరు కొలువుఁగూటమునకు వచ్చుట.	220
అక్బరు పృథ్వీరాజునకు బహులు చెప్పుట.	224
పృథ్వీరాజు మానసింహుని మాటలను ఖండించుట.	225
పృథ్వీరాజు భిల్లుని దోడ్కొని యింటి కరుగుట.	227
అబ్దూరహిమాను పృథ్వీరాజును దర్శింప వచ్చుట.	228
భిల్లుఁడు డిల్లీపురమునుండి వచ్చుట.	232

విషయము.	పుట.
ప్రతాపసింహునకు ఢిల్లీనుండివచ్చిన లేఖ.	233
కృష్ణసింహుఁడు ఢిల్లీలేఖను గొనియాడుట.	240
పంచమాశ్వాసము.	
యవనులు రాజపుత్రుల దుర్గములను గొనుట.	243
సూర్యమహాల్ దుర్గ యుద్ధము.	244
యవనులు భీమదుర్గమును ముట్టడించుట.	245
పాటేశ్వరి తన భర్తనుగూర్చి భిల్లు నడుగుట.	247
ఏకలింగేశ్వరాలయ వర్ణనము.	250
ప్రతాపసింహుఁడు దేశత్యాగముచేయఁ దలఁచుట.	251
ప్రతాపసింహు ననుసరింతునని కృష్ణసింహుఁడు చెప్పుకొనుట.	256
ప్రియా - ప్రయాణము - భామాసాహి మేవాడకు వచ్చుట.	261
భామాసాహి ప్రతాపసింహునకు ధర్మోపదేశము చేయుట.	264
భామాసాహి ప్రతాపసింహునకు రాజనీతి నుపదేశించుట.	266
భామాసాహి రాజపుత్ర సైనికులను బురికొల్పుట.	268
రాజపుత్రులు భీమచాంద నివాసమునకు వచ్చుట.	270
రాజపుత్రసైన్యములువచ్చి ప్రతాపసింహునిఁ జేరుట.	,,
ప్రతాపసింహుఁడు యుద్ధసన్నద్ధుఁ డగుట.	271
పాటేశ్వరి - ప్రతాపుని విజయయాత్రకుఁ బంపుట.	272
దేవేరీదుర్గ ద్వితీయయుద్ధము.	273
కుంభల్మియర దుర్గమును జేకొనవలెనని ప్రతాపసింహుఁ డాలోచించుట.	276
అక్బరుసార్వభౌముని విషాదము.	,,
మానసింహుఁ డక్బరునకు మనస్తాపోపశమనము చేయఁబూనుట.	280
అబ్దూరహిమాను ప్రతాపసింహుని గుణములఁ గీర్తించుట.	282
మానసింహుఁడు యవనసభను తృణీకరించి మాటాడుట.	285
పృథ్వీరాజు మానసింహు నధిక్షేపించుట.	,,
అక్బరు శాంతవచనములు పలుకుట.	287
అక్బరు నిర్ణయమును మానసింహుఁడు సమ్మతింపక పోవుట.	288
అక్బరు మానసింహుని శాంతింపఁ జేయుట.	289
రాజపుత్రులు మరలఁ దమదుర్గములను బట్టుకొనుట.	290
ప్రతాపసింహుఁడు మాల్పురమును గొల్లగొనుట.	,,
స్వాతంత్ర్య దినోత్సవము.	291
ప్రతాపసింహు డంద రనుచరులను సత్కరించుట.	293
భామాసాహి ప్రతాపసింహు నాశీర్వదించుట.	29
ఉపసంహారము.	296

గ్రంథమునందలి పాత్రములు.

ప్రతాపసింహుఁడు = మేవాడ్దేశ ప్రభువు. కథానాయకుఁడు.

ఉదయసింహుఁడు = ప్రతాపసింహుని తండ్రి.

సూక్తుఁడు-సాగరుఁడు-జగమల్లు = ప్రతాపసింహుని యనుజులు.

కృష్ణసింహుఁడు = సలుంబ్రాధీశ్వరుఁడు-ప్రధానమంత్రి-సర్వసైన్యాధీశ్వరుఁడు.

హరభట్టారకుఁడు = ప్రతాపసింహుని పురోహితుఁడు-కులగురువు.

చంద్రభట్టారకుఁడు = ప్రతాపసింహు నాస్థానకవి-వీరుఁడు.

రామచంద్రదేవుఁడు. (కుమారుఁడు ఖండేరావు) గ్వాలియరురాజు = ప్రతాపసింహు నాశ్రితుఁడు.

ఖేల్వాపతి = చోండావద్వంశజుఁడు. సామంతనృపుఁడు.

భానుసింహుఁడు = సోనెగుర్జరమహీపతి. ప్రతాపసింహునకు మామవరుసవాఁడు.

తేజసింహుఁడు-మనస్సింహుఁడు-శ్యామసింహుఁడు-దూదాసింగు-
బేడ్లా-కొటేరియానృపులు-షాపురాబునేరాధీశ్వరులు-దుర్జయుఁడు-
హరిదాసు-ముకుందదాసు- ... ... } సామంతనృపులు.

అమరసింహుఁడు = ప్రతాపసింహుని ప్రథమపుత్రుఁడు.

పాటేశ్వరీదేవి = ప్రతాపసింహు నర్ధాంగలక్ష్మి-పట్టమహిషి.

భీమచాంద = శబరలోకసార్వభౌముఁడు. ప్రతాపసింహుని మిత్రుఁడు. స్వతంత్రుఁడు.

భిల్లుఁడు = సేవకుఁడు.

అక్బరు = మొగలుచక్రవర్తి. ఢిల్లీశ్వరుఁడు.

సలీము = అక్బరు కుమారుఁడు-యువరాజు.

మిర్జా అబ్దూరహిమాను (ఖాన్ ఖానన్) = అక్బరు ప్రధానామాత్యుఁడు.

హరివిజయసూరి = జైనుఁడు-అక్బరు గురువు.

పర్థ్వీరాజు = అక్బరు నాస్థానకవి-సేనాధిపతి.

ధనసేనుఁడు = గాయకసార్వభౌముఁడు.

భగవాన్దాసు-కున్వార్మానసింహుఁడు-తోడరమల్లు-వీరబలుఁడు-
రాయసింహుఁడు-రాయశీలుఁడు-అబ్దుల్లా-షాబాజుఖాన్-ఆసఫ్ఖాన్-
ఖాసింఖాన్-మహబత్ఖాన్-ఫరీముఖాన్-ఫయూజి- } మొగలు సేనాధిపతులు.

అబుల్ఫజల్-ఫెరిస్తా-బదోనీ-సూరిదాసుఅబ్దు-స్సమాద్ = కవులు, చరిత్రకారులు, చిత్రకారులు.

శ్రీ

కామేశ్వర్యై నమః.

రాణాప్రతాపసింహచరిత్ర.

పూర్వపీఠిక.

నాథాబ్జభవాదు లెవ్వని మ్రుదు ♦ శ్రీపాదపంకేరుహ
ధ్యానానందరసాబ్ధిఁదేలి కృతకృ ♦ త్యత్వంబుఁ బ్రాపించుచుం;
ద్రా నీహార నగాత్మజాప్రియుఁడు ని ♦ త్యానందుఁ డారోగ్యవి
జ్ఞానశ్రీ లిడి చంద్రశేఖరుఁడు వి ♦ శ్వంబెల్ల రక్షించుతన్. 1

సీ॥ అజ్ఞాతనయనుని ♦ యత్తవారిల్లైన కలశపాథోరాశి ♦ గర్భమందు
వజ్రమౌక్తికపంక్తి ♦ పరువని పరుపులై తేజరిల్లెడు మణి ♦ ద్వీపమందు
రవిరశ్మి నింత చొ ♦ రంగనీని కదంబ తరురాజవనము మ ♦ ధ్యంబునందుఁ
బ్రాభాతసూర్యప్ర ♦ భాభాసమానమౌ చింతామణీ భద్ర ♦ సింహపీఠి
గీ॥ ద్రిదశకోటీ కిరీటసం ♦ దీప్త రత్నరాజి నీరాజిత పదాబ్జ ♦ యై జగంబుఁ
బాలనమొనర్చు మాయమ్మఁ ♦ బ్రస్తుతింతు రమ్యగుణధన్య శైలాధి ♦ రాజకన్య. 2

సీ॥ పుంజీభవించి యు ♦ ప్పొంగి శైలములు శృంగములెత్తి దివిని బ్రా ♦ కంగఁజనిన,
రంగదుత్తుంగ త ♦ రంగసంఘములతో నీరధి కలఁగి ఘూ ♦ ర్ణిల్లుచున్న,
హోమకుండముల న ♦ హోరాత్రముల నూర్ధ్వశిఖల నగ్ని తపంబు ♦ సేయుచున్నఁ,
గులశైలములు పెల్ల ♦ గిలఁ బ్రభంజనుఁడు జృంభించి భీకరధాటి ♦ వీచుచున్న,
గీ॥ శబ్దగుణరూఢి నవ్యయ ♦ సరణి నభము విష్ణుపదమై తనర్చిన, ♦ వీసమైన
నేజనని శక్తిమాహాత్మ్య ♦ మెఱుఁగ; వట్టి భవుని కొమ్మను మాయమ్మఁ ♦ బ్రస్తుతింతు.

సీ॥ ఏమహామహుఁడు సం ♦ స్కృతపాండితిని గొప్పపర్వతంబని నుతుల్ ♦ వడయఁగలిగె!
నేఘనుం డాంధ్రమం ♦ దెల్లపండితులచే దిగ్దంతియనుచుఁ గీ ♦ ర్తింపఁబడియె!
నేసద్గుణార్ణవుం ♦ డెల్లెడఁ దర్కసింహుఁడటంచుఁ బెనుకీర్తి ♦ నొందఁగలిగె!
నేకళావిదుఁడు వై ♦ యాకరణుల నిట్టి ఘనుఁడు లేఁడనుచు వి ♦ ఖ్యాతిఁగాంచె!

గీ॥ సట్టి కందాళ్లవంశ సు ♦ ధాంబురాశి చంద్రుఁడైన దాసాచార్య ♦ సత్తముండె
గురుఁడు దైవంబు; తత్పాద ♦ సరసిజములు స్వాంతమున నెంచువాఁడ న ♦ పారభక్తి. 4

మ॥ తననాథుం డొనరించు సత్కృతుల కు ♦ త్సాహమ్మునన్ దోడుసే
యను గాంక్షించి సహస్రహస్తముల శి ♦ ష్యశ్రేణిఁ బోషింపనే
ర్చిన మత్సద్గురు మానినీతిలక మా ♦ "శ్రీరంగమాంబా మహా
జననీరత్నముఁ" గొల్తు నెల్లపుడు సా ♦ క్షా దిందిరాదేవిగన్. 5

మ॥ తనసౌజన్యము సజ్జనుల్ పొగడ ని ♦ త్యంబున్ సదాచార వ
ర్తన మొప్పార, గురుండు దైవమగుచున్ ♦ బ్రహ్మోపదేశాది పా
వనకృత్యంబులు నాకొనర్చిన ఘనున్ ♦ బ్రఖ్యాతచారిత్రు మ
జ్జనకున్ వెంకటరామయార్యు మదిలో ♦ సద్భక్తి భావించెదన్. 6

గీ॥ "మాతృదేవోభవ" యటన్న ♦ మహితసూక్తి మఱువరానిది; నిరతము ♦ మజ్జననిని
దొడ్డముత్తైదువను మన ♦ స్తోయజమునఁ గొలిచెదను సుబ్బమాంబ స ♦ ద్గుణాకదంబ. 7

మ॥ నను గారామునఁ జేర్చి యాంధ్రమున 'నో ♦ నామాలు' మెట్రిక్యులే
షనుపై నాంగ్లము నేరిపించి తనచా ♦ సర్వస్వ మర్పించి పెం
చిన కారుణ్యరసార్ద్రమానసుఁడు మా ♦ చిన్నయ్య 'సంజీవరా
యని' దుర్భాకకులాబ్ధిసోముని మదిన్ ♦ ధ్యానింతు నెల్లప్పుడున్. 8

గీ॥ భారతీనాథు నపరావ ♦ తారములనఁ గావ్యజగము సృష్టించి లో ♦ కముల మనుపు
నన్నయాది కవీంద్ర మం ♦ దారతరుల నాంధ్రభాషాగురుల నిత్య ♦ మభినుతింతు. 9

గీ॥ ప్రకృతితత్త్వరహస్య స ♦ ర్వస్వ మెఱిఁగి నవనవోన్మేషమైన ప్ర ♦ జ్ఞయుఁ దనర్పఁ
గృతులు విరచించి లోకోప ♦ కృతులు పెంచు నార్యకవికోటి నిత్యవి ♦ ద్యార్థిగణము.

గీ॥ నూతనోజ్జీవమిచ్చు ప్రా ♦ భాత దక్షిణానిలము సోకఁగా మేడ ♦ పైన "టాడ్డు"
దొర రచించు రాజస్థాన ♦ చరిత మెత్తి యొక్కనాఁడేను జదువుచు ♦ నున్నయపుడు."

సీ॥ సంస్కృతాఖండ భా ♦ షాకావ్య సాహిత్య సామ్రాజ్య సర్వస్వ ♦ చక్రవర్తి,
యఖిలాంధ్రభాషా మ ♦ హాకావ్యవిరచన వ్యంగ్యవైభవ పట్ట ♦ భద్రకీర్తి,
బహుళవిద్వద్బృంద ♦ పరిషదర్చిత పుష్ప మాలా మనోహర ♦ మహితమూర్తి,
తేజంబు నెఱపు జ్యో ♦ తిశ్శాస్త్రవిద్యాంగనా నవ్య రుచిర భా ♦ వానువర్తి,
గీ॥ శత శతవధాన హర్షితా ♦ స్థాన దత్త కనక జయఘంటికా సింహ ♦ కంకణా రవ
ముఖరితాశాంతసద్యశః ♦ స్ఫూర్తి సుకవి సింహబిరుదుండు వెంకట ♦ శేషశాస్త్రి; 12

కం॥ చనుదెంచి నన్నుఁగని వందనమని వచియించి నిలువఁ ♦ దమ్ముఁడ రార
మ్మని కౌఁగిటఁజేరిచి చెంతను నేఁగూర్చుండుమన న ♦ తఁడు కూర్చుండెన్. 13

గీ॥ స్వాంతమునఁ బొంగి పొరలెడు ♦ హర్షభరము వికసిత ♦ ముఖాబ్జములపైన ♦ వెల్లివిరియ
మాటలాడితి మలపును ♦ మలపులేని కుశల సంప్రశ్నములఁగూర్చి ♦ కొంతతడవు. 14

చ॥ చిఱునగ వాస్యసీమ విక ♦ సింపఁగ వెంకటశేషశాస్త్రి "సో
దర! మును నన్నయాది కవి ♦ తల్లజు లెల్లపురాణసంతతుల్
సరస పదార్థ భావ గుణ ♦ సంభృతమై తగు మంచి శైలిలో
విరచన చేసియుండి రవి ♦ విశ్వజగన్నుతమై తనర్చెడున్. 15

కం॥ పిదపఁ బురాణాంతర్గత విదిత వివిధకథలు గొనుచుఁ ♦ బెద్దన్నాదుల్
పదునెనిమిది వర్ణనములు గదియించి రచించి రఖిల ♦ కావ్యశ్రేణుల్. 16

ఉ॥ కాలము కొంత యిప్పగిదిఁ ♦ గావ్యయుగంబుగ సాఁగె; దానిలోఁ
బూలవనంబు లయ్యమృత ♦ పూర్ణసెలయేఱులు నిగ్గుటాణి ము
త్యాలబెడంగు మేల్గొడుగు ♦ లచ్చపు వెన్నెల సోగలో యనన్
జాలిన మేటికావ్యము ల ♦ సంఖ్యముగా జనియించె ప్రేల్మిడిన్. 17

ఉ॥ ఆవలఁ గొన్నినాళ్లరుగ ♦ నంతట నంతట సారవంతమా
త్రోవలు తప్పి కాంతి చెడి ♦ దుర్గమ దుర్గములట్లు భీకరా
శీవిషమున్న పేటికల ♦ చెల్వునఁ గాననరాజి మాడ్కిఁ గా
వ్యావళులున్ వికాసగుణ ♦ మంతయుఁ గోల్పడె బీడువోవుచున్. 18

కం॥ పెక్కామడ కొక్కఁడుగా నక్కడలిని గల్గు దీవు ♦ లట్టులు కైతల్
చక్కఁగ లిఖించు వార్గల రిక్కాలంబునను నొక్క ♦ రిరువురు పెద్దల్. 19

మ॥ ప్రతిభాపూజ్యులు వారువ్రాసిన మహా ♦ గ్రంథంబు లత్యంత పు
ణ్యతమంబుల్ గద! వానిఁనట్లునిచి య ♦ న్యగ్రంథముల్ చూచినన్
మితియో మేరయొ యేమనన్ వలయు! స్వా ♦ మీ! వద్దు చాల్ చాల్ సర
స్వతికిన్ వాఁతలు పెట్టినట్లలరుఁ 'బా ♦ పం శాంత' మిప్పట్టునన్. 20

చ॥ యతులు వనాళిఁ, బ్రాసములు ♦ నాయుధశాలల, లక్షణంబు ల
క్ష్యతతి, రసంబు వైద్యుకడఁ; ♦ బాకము వంటలలోన, నయ్యలం
కృతులు పడంతులందు, మఱి ♦ రీతులు రోఁతల, శయ్య మేడ, ని
ట్టతికిన కావ్యముల్ గనిన ♦ నయ్య! యొడల్ దహియించినట్లగున్. 21

శా॥ ఈవిన్నాణము లెన్నియేని గల వా ♦ యీ యంశముల్ కొంతమే
లై వర్తించు ముసల్లపండువది ముం ♦ దైయున్నదన్ మాడ్కిఁజె
ల్లైవ విశ్వం బగలించుచున్నయది యా ♦ హా! గ్రాంధికగ్రామ్య భా
షావాదంబు క్షణక్షణంబునకు హె ♦ చ్చన్ జొచ్చె నీవేళలో. 22

గీ॥ దేశమంతటఁ బాఱు న ♦ దీమతల్లి వంటిదగు వ్యావహారిక ♦ భాష; దాని
నచ్చటచ్చట దేశంబు ♦ నలముకొనిన మంచియును జెడ్డయును నాశ్ర ♦ యించియుండు.

ఉ॥ ఊరకభాషకేమిటికి ♦ నుత్తమ సంస్థితి గల్గు! దాన సం
స్కారబలంబు గల్గి యథ ♦ కారము దాల్చిన ప్రాజ్ఞకోటి భా
షారచనంబుఁ బూని కృషి ♦ సల్పినఁ గల్గెడి; రిక్తులూనినన్
బారము ముట్టునే! గజము ♦ పైఁజవృషోలు ఖరంబు మోయునే! 23

క॥ అంతస్సారములేక యవాంతరభాషలను గల్గు ♦ పదజాలములన్
దొంతరగఁ గలుప బాసయుఁ గంతులు గలవాని మేను ♦ కైవడిఁ బోలుచున్. 24

క॥ క్రమమునకు బాస లోనయి యినుడమి, బుధకోటులెల్ల ♦ 'నెవరికి వారే
యమునాతీరే' యనుగతి భ్రమగొని దెసలకును విఱిగి ♦ పారుచు రొకటన్ 25

ఆ॥ సరసశబ్ద మిట్టి ♦ సబ్బండు బాసలోఁ దక్కఁబోవ దింకఁ ♦ దమవి కొన్ని
తాళ్లపాకవారి ♦ తప్పులు మఱికొన్ని యనఁగఁ దప్పుఁగుప్పు ♦ లై రహించు. 26

ఉ॥ భావకవిత్వ మొక్కఁడట; ♦ భావములేని కవిత్వమింక నాం
ధ్రావనిఁగా దికేయవని ♦ నైనను గల్గునె!. కల్గెనేని యా
ప్రోవు కవిత్వమంచు బుధ ♦ పుంగవు లెంతురె! యేటిమాటలో
భావ మభావమా కవిత ♦ ప్రాణములేని శవంబు గాదొకో! 27

ఉ॥ పేరెది యైననేమి మఱి ♦ పేరున యోగ్యత వచ్చునే! రసం
బూరెడు నట్టి కైత మది ♦ యుత్తము; మన్య మయోగ్య; మెల్లెడన్
సౌరభపూరముల్ దెసలఁ ♦ జల్లెడు తామరపూవుఁ జూచి యే
పేరునఁ బిల్చినన్ గుణము ♦ వీసము హెచ్చునో! లేక తగ్గునో! 28

గీ॥ అలరుఁదేనెల మఱపించు ♦ పలుకుఁబొంపు, పలుకుఁబొందుకుఁ దగినట్టి ♦ భావపుష్టి,
భావపుష్టికిఁ దగు రస ♦ వైభవంబు, కూర్చు ధన్యుండె పో కవి ♦ కుంజరుండు 29

చ॥ పరువడిఁ బద్యకావ్యములు ♦ వ్రాయుట మోటదనంబటంట, నా
గరకత కెంతొ లోపమఁట, ♦ గద్యమొ గేయమొ సద్రసోత్తర

స్ఫురణను మించునంట, మఱి ♦ పాత్రము పెద్దదిగాఁగ నుండినన్
బరువఁట, చిన్నిపాత్రములు ♦ నాడెముఁ గూర్చునటంట, వింటివే. 29

సీ॥ భాషామహాదేవి ♦ వాహ్యాళి యొనరించు మానితనందనో ♦ ద్యానచయము!
సాహిత్యలక్ష్మి వి ♦ శ్రాంతికేర్పఱచిన హాటక వివిధ సౌ ♦ ధాగ్రతతులు!
బహుళవిద్యాధన ♦ ప్రకరంబు నింప దీపించు భాండాగార ♦ సంచయములు!
బాగోగు బోధించి ♦ ప్రజ నుద్ధరించెడు విజ్ఞానసర్వస్వ ♦ వేశ్మవితతి!
గీ॥ పద్యకావ్యసమూహ సౌ ♦ భాగ్యగరిమ మిట్టిదని వివరింపఁగా ♦ నెవ్వఁ డోపు!
లోకకల్యాణ విజయ సు ♦ శ్రీకదివ్య పారిజాత ప్రసూనైక ♦ హారసమితి. 30

గీ॥ ప్రకృతసారస్వతస్థితి ♦ వఱలునిట్లు; మాటవరుస కంటెనిగాక ♦ మనకు నేల
దానిఁజర్చింప" ననుచు మం ♦ దస్మితంబుఁ గొలుపు నాతని వదన మేఁ ♦ గలయఁజూచి,
గీ॥ "పూర్వకాలఁపుఁ బాండిత్య ♦ పుంప్రశస్తి కావ్యముల యున్నతాదర్శ ♦ గౌరవంబు
కొఱతవడ నిష్టపడనట్టి ♦ గొప్పసుకవి వగుట నింతగఁ బరితాప ♦ మందె దీవు. 32

చ॥ తల కొకబుద్ధి, బుద్ధికిని ♦ దగ్గ తలంపు, తలంపులోపలన్
వెలువడు భిన్నభిన్నగతిఁ ♦ బెక్కులు యోజన, లింక నేగతిన్
బలుపుర నైకమత్య మది ♦ పట్టు! స్వతంత్రత ముఖ్యమైనమై
నిలిచిన నేఁటికాలమున ♦ నీహితబోధ మెవండు చేకొనున్! 33

చ॥ తెలిపెగలట్టి బాలుఁ డొక ♦ తీఱు పఠించుచు మాతృభాషలో
పలఁ దగుజ్ఞాన మొందెడు ప్ర ♦ బంధము లియ్యెడ నాలుగేనియున్
వెలువడ వెట్టిపాపమొకొ! ♦ నేర్పెడు విద్యయుఁజూడ, నూటికిన్
నలువదికన్నఁదక్కువ గు ♦ ణంబులు వచ్చిన వాఁడు నెగ్గెడిన్. 34

గీ॥ వాలి వాల్మీకి కేమికా ♦ వలయు ననుచుఁ! గైక కైకసి చెల్లెలు ♦ గాదెయనుచుఁ!
గర్ణుఁ డాకుంభకర్ణుని ♦ కడపటికొడుకగుఁగదా! యని యడుగు వి ♦ ద్యార్థులుంద్రు. 35

ఉ॥ క్రూరమృగంబు, వాడియగు ♦ కోఱలు, పెద్దది తోక, యాఫ్రికా
తీరవనంబులన్ దిరుగు, ♦ దీనిని మర్త్యులు పట్టలేరటం
చాఱవ "ఫారమున్" జదువు ♦ నర్భకుఁ డొక్కరుఁ డావిభీషణున్
గూరిచి వ్రాసె; నెట్టులు ♦ కనుంగొననేర్చెద విట్టిరోఁతలన్! 36

క॥ ఇది మొతగఁజెప్పిన నున్నది; ప్రకృతము ననుసరింత; ♦ మన్మనమం
దుదయించినట్టి కోరిక నిదె తెలిపెద నాలకింపు ♦ మీ! శ్రద్ధమెయిన్. 37

గీ॥ సప్తసంతానములఁ బ్రశ ♦ స్తమయి ఖిలముగాని దొకకృతి యన్న స ♦ త్కవులమాట
కలికి పడియాఱువన్నె బం ♦ గారుమూట రమ్యతరమైన రతనాల ♦ రాచబాట. 38

సీ॥ జ్ఞానంబునకు మూల ♦ సారమా నాత్మ కావ్యకవిత్వమని "వర్డ్సు ♦ వర్తు" నుడివె;
సత్యంబునకు సౌఖ్య ♦ సంగంబు చేకూర్పఁ జాలిన కళ యంచు ♦ "జాన్స" ననియె;
నతుల సంగీతర ♦ సాత్మకంబయిన భావాలాపమనుచుఁ "గా ♦ ర్లైలు" తెలిపెఁ;
బ్రతిభావిలాసంబు ♦ వాక్యదేహంబుఁ దాల్చిన రూపమనుచు 'షె ♦ ల్లీ' వచించె;

గీ॥ 'హడ్స'నాదిగ నెందఱో ♦ యాంగ్లకవులు పద్యకవితకుఁ గల గౌర ♦ వప్రశస్తి
యట్టిదిట్టి దనంగ రా ♦ దని సహస్ర ముఖముల నుతింప విన మొకో ♦ పూర్వమందు.

గీ॥ దేశభక్తియుతంబు నీ ♦ తిప్రబోధకము ఘనాదర్శమగు పద్య ♦ కావ్యమొకఁడు
సరసజనములుమెచ్చ ర ♦ సంబు హెచ్చ సృష్టిసేయఁగ నిపుడు యో ♦ జించుచుంటి.

⊕ క॥ విరచించునెడలఁ గల్పన పెరయకయును నతిశయోక్తి ♦ పెంపొందకయున్
జరిగినది జరిగినట్టులు మెఱయుటచే దేశచరిత ♦ మెప్పు వహించున్. 41

§ క॥ అదిగా నార్యావర్తము త్రిదశులకును బావనమగు ♦ దేశము; దానన్
బాదలెడు నృపులు మహేంద్రుని మదిమెచ్చగు పుణ్యవిభవ ♦ మాన్యతలందున్.

⊕ Is it to be imagined that a nation so highly civilized as the Hindus, amongst whom, the exact sciences, flourished in perfection, by whom, the fine arts, architecture, scripture, poetry, music, were, not only cultivated but taught and defined, by the nicest and most elaborate rules, were totally unacquainted, with the simple art of recording the events of their history, the charactors of their princes and the acts of their reigns. Where such traces of mind exist, we can hardly believe that there was a want of competent recorders of events, which synchronical authorities tell us were worthy of commemoration. The cities of Hastinapoor and Indraprastha, of Anhulwara and Somanath, the triumphal columns of Delhi and Chittoor, the shrines of Aboo and Girnar, the cave temples of Elephanta and Ellora., are so many attestations of the same fact. Nor can we imagine that the age in which these works were erected, was, without an historian. In the heroic history of Prithwi Raj, the last of the Hindu sovereigns of Delhi, written by his bard Chund, we find notices, which authorise the inference that works similar to his own, were then extant, relating to the period between Mahammad and Shahbuddin (A. D. 1000-1193) but these have disappeared

"Annals & Antiquities of Rajasthan."

§ The splendour of the Rajput states however, at an early period of the history of that country, making every allowance for the exaggeration of the bard, must have been great. Northern India, was rich from the earliest times, that

సీ॥ మేవాడరాజ్య ల ♦ క్ష్మీ పదాంభోజాత ములను గొల్చిన ద త్త ♦ పుత్రకుండు!
బాలగోవింద వి ♦ ప్రస్వామి శిష్యుండై తవిలి మ్రొక్కిన మేటి ♦ ధర్మమూర్తి!
స్వర్ణరక్షాబంధ ♦ బద్ధుండై బూందీమహారాజ్ఞి సేవించు ♦ ననుంగుదమ్ముం!
డఖిలప్రజాగణం ♦ బభినుతుల్ గావించు రామసింహుని రాజ ♦ రత్నకుండు!
గీ॥ తీవ్రరుజ పెచ్చుపెరిగి బా ♦ ధించుచున్నం బ్రదటియు మేవాడ విడంబోని ♦ దొడ్డమనసు!
భరతఖండాభిమాని స ♦ త్పురుషవతంస మాస్తమణి టాడ్డుదొర నిత్య ♦ మభినుతింతు.

మ॥ సరసాగ్రేసర చక్రవర్తియును నా ♦ 'స్కాట్లండు' సంవాసియుఁ
వరకారుణ్య రసార్ద్ర మానసుఁడు క ♦ ర్నల్ జేమ్సు టాడ్పండితుం
డిగనై రెండగునేండ్లు హైందవమునం ♦ దింపార నుద్యోగినై
చరియించెఁ గిరులుఁ బురంబులును రా ♦ జస్థానదేశమ్మునఁ. 43

---

portion of it situated on either side the Indus, formed the richest satraphy of Darius. It has abounded in the more striking events which constitute the materials for history. There is not a petty state in Rajasthan that has not had its Thermopylae or scarcely a city that has not produced its Leonidos. But the mantle of ages, has shrouded from view what the magic pen of the historian might have consecrated to endless admiration; Somanath might have rivalled Delphos; the spoils of Hind might have vied with the wealth of the Lybian King; and compared with the array of the Pandus, the army of Xerxes would have dwindled into insignificance. But the Hindus either never had or have unfortunately lost their Herodotus and Xenophon. If the moral effect of History depends on the sympathy it excites, the annals of these states possess commanding interest. The struggle of a brave people for independence, during a series of ages, sacrificing whatever was dear to them for the maintainance of the religion of their forefathers and sturdily defending to death, and in spite of every temptation, their rights and natural liberty, form a picture which it is difficult to contemplate without emotion. Could I impart to the reader but a small portion of the enthusiastic delight with which I have listened to the tales of times that are past amid scenes where these events occured, I should not dispair of triumphing over the apathy which dooms to neglect almost every effort to enlighten my native country on the subject of India.

"Colonel James Tod."

§ There is something magical in absence, it throws a deceitful medium between us and the objects we have quitted, which exaggerates their amiable qualities and curtails the proportions of their vices. I look upon Mewar as the land of my adoption and linked with it, the associations of my early hopes and their actual realisation, I feel inclined to explain with reference to her and her unmanageable children. "Mewar! with all they faults, I love thee still."

§ ఉ॥ వీరరసార్ద్రమా కథలు ♦ వీనులు సోఁక నమస్కరించి పూ
జారతి వీరులఁ గొలుచు ♦ సజ్జనుఁడౌటను రాజపుత్ర ధా
త్రీరమణాళి సత్కథలు ♦ రేయుఁబవల్ గడియించి యాంగ్లభా
షా రమణీయకావ్యముగ ♦ శ్రద్ధమెయిన్ రచియించె నాతఁడున్. 42

❀ సీ॥ సర్వసన్నుతము రా ♦ జస్థానదేశంబు మాతృదేశము మించి ♦ మహితభక్తిఁ
గొలిచి తద్దేశ వా ♦ సుల బాంధవులపోల్కిఁ బ్రేమించుటను జేసి ♦ పృథ్వీజనులు

I dipped the middle finger of my right hand and made the tilac on his head. I then girt him with the sword and congratulated him in the name of my government, declaring aloud that the British government would never cease to feel a deep interest in all that concerned the welfare of Boondi and the young prince's family.

The mother of the young prince sent me by the hands of the family priest the bracelet of adoption as her brother, which made my young ward, henceforth my bhanji or nephew.

§ His annals of Rajasthan show the result of his administration as restorer of Rajputana. The people were deeply attached to him as Heber continues to observe "His name appears to be held in a degree of affection and respect by all the upper and middling classes of society, highly honourable to him." Speaking of Bhilwara which Tod had almost recreated, he says "It ought to be called Todgunge but there is no need, for, we shall never forget him." The fact is, that the place was called Todgunge but the name was withdrawn at the instance of Tod himself. In the year 1822 after two and twenty years of service, eighteen of them spent among the Rajaputs of Western India and five as Political agent, Colonel Tod's shattered health called upon him imperatively to suspend his toils and quit the climate of India. But the ruling passion forbade him to proceed direct to the port of embarkation. In 1819, he had completed the circuit of Marwar, visiting, its capital, Jodhpur [via] Kumbhalmere thence returning by Mairtra and Ajmir to Udaipur. Next year, he visited Kotah and Boondi the latter of which he revisited in 1821 having received the intelligence of the death of his friend the 'Rao Raja Ram Singh,' who had left Colonel Tod guardian of his infant son, the prince of Haras. He returned to Udaipur in March 1822 and took final leave of the valley in June of that year. He procceded across the Aravali to Mount Aboo and inspected the wonders of that sacred place——and embarked for England at Bombay in the early part of 1823.

❀ The religious feelings of the Rajput will not permit him to see the axe applied to the noble peepul or unbrageous burr (ficus indica) without execrating the destroyer. Unhappy the constitution of mind which knowingly wounds religious prejudices of such ancient date. Yet, is it thus with our countrymen in the East, who treat all foreign prejudices with contempt, shoot the bird sacred to

పాశ్చాత్యులైన ని ♦ ప్పటికి టాడ్దొర రాజపుత్రుఁడే యనుచు స ♦ మ్మోదమంది;
రతఁడును రాజపు ♦ త్రోపనికొఱకుఁ బ్రాణములైన నిచ్చు చం ♦ దమున మెలఁగె;
గీ॥ నమ్మహాత్మునందు వ్రాయు గ్రం ♦ థమ్మునందు వీరరసతరంగములతో ♦ క్షీరజలధి
కరణి మాధుర్యములు పెంచు ♦ చరితలెన్నొ కలవు కలవారియిండ్ల బం ♦ గారమట్లు. 43
శా॥ ఆ కర్ణద్వయపావనంబగు చరి ♦ త్రాంశంబు లందెల్లఁ గ
న్నాకై దివ్యరసాలవాలమయి స ♦ త్యన్యాయ సంపూరితం
బై కన్పట్టెడి నాపవిత్రాపు చరితం! ♦ బద్దాని నే గోస్తనీ
పాకంబొప్పఁగ నొక్క దొడ్డకృతిగా ♦ వ్రాయన్ బ్రయత్నించెదన్." 44
మ॥ అన "నీమాటలు వేదవాక్యము; లవ ♦ శ్యంబిప్డు రాణాపవిత్రా
పుని గీర్తింపు; మతండు వీరజనతా ♦ పూర్వాభిగణ్యుండు; క
మ్మని నీకైతకు నమ్మహాప్రభుని ధ ♦ ర్మ శ్రీరతుల్ హాటకం
బునకున్ సౌరభపూరముల్ గలుపు సొం ♦ పున్ గాంచి వాసిన్ గనున్." 45

---

the Indian Mars, slay the calves of the Bal and fell the noble peepul before the eyes of the native without remorse. He is unphilosophic, and unwise who treats such prejudices with contumely, prejudices beyond the reach of reason. He is uncharitable who does not respect them; unpolitic who does not use every means to prevant such offence by ignorance or levity. It is an abuse of our strength and our ungenerous advantage, over their weakness. Let us recollect who are the guardians of these fanes of Bal, his Peepul and sacred bird (peacock) the children of Surya and Chandra and the descendants of the sages of yore; they, who fill the ranks of our army and are attentive though silent observers of all our actions, the most attached, the most faithful and the most obedient of mankind. Let us maintain them in duty obedience and attachment by respecting their prejudices and conciliating their pride. On the fulfilment of this, depends the maintenance of our sovereignty in India. But the last fifteen years have assuredly not increased theair devotion. Let the question be put to the unprejudiced whether their welfare has advanced in proportion to the dominion they have conquered for us, or, if it has not been in the inverse ratio of this prosperity. Have not their allowances and comforts decreased?......................

For the good of the ruler and servant, let these be rectified. With the utmost solemnity I aver, I have but the welfare of all at heart in these observations. I loved the service. I loved the native soldier. I have proved what he will do, where devoted, when, in 1817, twenty two fire locks of my guard, attacked defeated and dispersed a camp of fifteen hundred men slaying thrice their numbers. Having quitted the scene for ever, I submit my opinion dispassionately for the welfare of the one and with it, the stability or reverse of the other. "Tod."

క॥ అని ప్రోత్సహించుమతి ననియెను వెంకటశేషశాస్త్రి; ♦ యేసంతఁ బ్రతా
పుని చరిత కావ్యరూపముగను వెలయింపంగ వ్రాయఁ ♦ గా మొదలిడితిన్. 46

క॥ ఉత్తమ మితివృత్తము! సముదాత్తము చిత్తూరుపురి! ప్ర ♦ తాపుఁడు ధీరో
దాత్తుఁడు! కైతము మెత్తని! దిత్తటి మెత్తురని తలఁతు ♦ నెల్లబుధేంద్రుల్. 47

శా॥ నా ధారాళ కవిత్వమందుఁ గల వి ♦ న్నాణంబు లట్లుండ, నీ
గాథల్ కర్ణయుగంబుఁ బట్టుకొని యా ♦ కర్షించు లోకంబు; వి
ద్యాధుర్యుల్ విని చిట్టు బుస్సనక యా ♦ హ్లాదింత్రు; విశ్వైక కీ
ర్త్యాధారంబులు రాజపుత్రనృప శౌ ♦ ర్యావార్య హేలాకళల్. 48

శా॥ ఈవృత్తంబునఁ గొంచెమేనియు గుణం ♦ బొందేనిఁ బెంపొంద శ్లా
ఘాపీఠంబది 'జేమ్సుటాడ్డు'దని లో ♦ కంబెంచి హర్షించుఁగా!
కేపట్టైన వికాసమూడి రసమొం ♦ తేఁ దక్కువైయున్న నా
లోపంబంతయు నాదిగాఁ దలఁపఁ గే ♦ లుల్ మోడ్చి ప్రార్థించెదన్. 49

మ॥ వినమే మున్ను ప్రతాపునంతటి మహా ♦ వీరుండు లోకంబునన్
గనుపింపండని పూజ్యులెల్లఁ బలుకం ♦ గా; నట్టి రాణాప్రతా
పుని గీర్తించెడుపట్లు నెట్లు కవనం ♦ బున్ సాఁగఁగాఁ జేతువో
నిను సేవింతు విరించిరాణి! సుమహా ♦ ణీ! వాణి! నన్నోమవే. 50

సీ॥ రచియించియుంటి వీ ♦ రమతీచరిత్రంబుఁ దిరుపతివెంకటే ♦ శ్వరులు మెచ్చఁ!
గృతియొనర్చితిఁ జండ ♦ నృపమౌళికథ దేశచరితముల్ శోధించి ♦ సరసు లలరఁ!
దగఁగూర్చియుంటిఁ బ ♦ ద్మావతీవిజయంబు వీరంబు హాస్యంబు ♦ వెల్లి విరియ!
వ్రాసియుంటి సమగ్ర ♦ రామాయణము నాటకములుగా విబుధలో ♦ కములు పొగడ!
గీ॥ నిన్ని యొకయెత్తు! మఱి ప్రతా♦పేంద్రుచరిత మొక్కయెత్తు! సుధారసం♦బొలుకుచుండ
నొక్కచూ పెక్కుడుగఁ జూచి ♦ యుద్ధరింపు శైలరాజేంద్రకన్య! సా ♦ జన్యధన్య! 51

మ॥ జననం బందిన దాది యేఁడునెల ల ♦ స్మద్గేహసీమన్ వినూ
తన కల్యాణ దరస్మితప్రభలు ని ♦ త్యంబున్ బ్రసాదించి దే
వుని సాన్నిధ్యముఁ జేరఁగాఁ జనిన మా ♦ త్పుత్రుండు కామేశ్వర
య్యను మత్ప్రాణసమాను నేఁదలఁతు లో ♦ కాహ్లాది సద్విగ్రహున్. 52

చ॥ కుమరగు ప్రేమ నొక్కలత ♦ కూనను గాచితిఁ జైత్రవేళ; న
య్యది పొడిగెన్ హొయల్ గులుకు ♦ నర్మొలి మొగ్గను; దానిఁ గాంచి నా

మొద మొలిచెఁ మనోరథము ♦ లెన్నియొ; గాలికి నూడి దేవి శ్రీ
పదముల రాలె మొగ్గ! యది ♦ వంద్యమె, తజ్జని ధన్యమాటచే. 53

ఆ॥ పూర్ణచంద్ర మూర్తి ♦ పుత్రుఁ డుద్భవమొంద నమరుతైన వలవ ♦ దసరు సరియె!
యిచ్చినట్టి దేవుఁ ♦ డెత్తి కొంపోయినఁ బొగుల నేల! వగపు ♦ మిగుల నేల! 54

గీ॥ అవగుణంబులు మిగుల మా ♦ యంగఁజేసి సుగుణములను వేయంత లె ♦ చ్చుగనుజేసి
ప్రణయరతులైన నరుల దే ♦ వతలఁజేతు వోవియోగమ! నీవృత్త ♦ ముత్తమంబు. 55

మ॥ జననీ! నీవు దయాసముద్రమవు! యు ♦ ష్మద్భక్తు నేవేళలం
దున నేరీతిని గష్టసౌఖ్యముల యం ♦ దఁ దేల్పఁగానుండు వా
పనులఁ నీవయి తీర్పఁగా ననుభవిం ♦ పఁ నంతగుఁగాక! వ
ల్దన నే నెంతటివాఁడ! నాకెపుడు నీ ♦ యాజ్ఞల్ శిరోధార్యముల్. 56

సీ॥ స్థిరమగు వానిలో ♦ స్థిరతమంబగు చోటఁ! జిరపుణ్యరతులు వ ♦ సించు చోట!
నాశమెప్పుడును గ ♦ నంగఁ బోవని చోట! నానందనిలయమై ♦ యలరు చోట!
వ్యాధు లించుకయును ♦ బాధ సేయని చోట! సత్యంబు స్థాయిగా ♦ జరుగు చోటఁ!
కైవల్య లక్ష్మికిఁ ♦ గాపురంబగు చోటఁ! జిత్తంబునకు శాంతి ♦ చెడని చోటఁ!
గీ॥ ప్రేమ యమృతరూపమున వ ♦ ర్షించు చోట! నామణిద్వీప రత్న సిం ♦ హాసనమున!
శ్రీభవానీపదంబుఁ జే ♦ రితివి! గాన నేల నీకయి వగవఁ! గా ♦ మేశ్వరయ్య! 57

గీ॥ జర నమలుచున్న యస్థిపం♦జరము నాది! యింక సుఖమొందఁ గల యాస♦లెందు లేవు;
మధుర దరహాస వదన ప ♦ ద్మంబు నీది మఱచిపోవుద మన్నను ♦ మఱపు రాదు.

సీ॥ కలశపాథోరాశి ♦ గర్భమందు జనించు నలల బంగారు టు ♦ య్యాల లందు!
నలచతుర్దశలోక ♦ ములను బావనమాచుఁ దనరు మణిద్వీప ♦ తటము లందు!
గొడుగులు వంచిన ♦ ట్లడరు కదంబ వృక్ష వితాన శీతల ♦ చ్ఛాయ లందుఁ!
శ్రీలఁ జెన్నారెడి ♦ చింతామణీ భద్ర సింహాసనము పార్శ్వ ♦ సీమ లందుఁ!
ఆ॥ బాల కదలి చలువఁ ♦ దేలు తెమ్మెరలందు! నీడు లేని పసిఁడి ♦ మేడ లందు!
గౌరి లోకజనని ♦ కామేశ్వరస్వామిఁ ద్రిప్పి కూర్మి నాద ♦ రించుఁ గాక! 59

క॥ ఈమహనీయ గ్రంథముఁ గైమోడ్చుచు నంకితమ్ము ♦ గా నిచ్చెద నే
ప్రేమఁ బెనుప నోచని నా కామేశ్వరు నెత్తి పెంచు ♦ కామేశ్వరికిన్. 60

డి. రాజశేఖరం.

శ్రీ

కామేశ్వర్యై నమః.

రాణాప్రతాపసింహచరిత్ర.

ప్రథమాశ్వాసము.

శ్రీ మత్కుండుకమట్లు గుంద్రమయి వా ♦ ర్ధిన్ రెండుపార్శ్వాల-పాల్
భూమిన్ నిండియు నూఱునర్వదియుఁ గో ♦ ట్లున్ మర్త్యులొప్పారఁగా,
వ్యోమంబంటు నగాధిరాజ నివహం ♦ బుల్ మీఱ, విశ్వంబు శో
భామూల్యస్థితి నొప్పు నీశ్వరు సనం ♦ తైశ్వర్యముల్ చాటుచున్.

సీ॥ కాంచన శృంగ భా ♦ గము కిరీటముగాఁగఁ! గాశ్మీర మాస్య పం ♦ కజము గాఁగ!
సింధుగంగానదుల్ ♦ చేఁదోయి గాఁగ! నార్యావర్తదేశం బు ♦ రంబు గాఁగ!
వింధ్యాచలేంద్రంబు ♦ బెడఁగు మధ్యము గాఁగ! గౌతమి కనక మే ♦ ఖలయుఁ గాఁగ!
మలయసహ్యాద్రు ల ♦ ఙ్ఘ్రులు గాఁగ! సింహళద్వీప మంభోరుహ ♦ పీఠి గాఁగ!
గీ॥ లవణ రత్నాకరము సరః ♦ ప్రవరమగుచుఁ బెలఁగు భారతదేశ ల ♦ క్ష్మి సమగ్ర
భాగ్య సౌభాగ్య విగ్రహ ♦ ప్రాభవమ్ము లిట్టివని వివరింపఁగా ♦ నెవరి తరము! 2

శా॥ జానొందన్ బహుళాంబు పూరము వనా ♦ శా శంబళల్ నింప, స
స్యానీకంబు సమృద్ధమై యెదిగి భా ♦ గ్యస్ఫూర్తి హెచ్చింప, ల
క్ష్మీ నిత్యోత్సవ మందిరంబయి తన ♦ ర్చిన్ విశ్వ సర్వోన్నత
స్థానం బంది సమస్త వైఖరుల రా ♦ జస్థాన మవ్వేళలో. 3

సీ॥ ఇట్టి రాజస్థాన ♦ మెపుడు స్వతంత్రులౌ జనపాలమణుల పా ♦ లనము నొందు
దేశంబు లిరువది ♦ దీపింప వెలుగొందు; వానిలో నెల్ల మే ♦ వాడ దేశ
మగ్రగణ్యము; దాని ♦ యధిపతి యగువాని 'రాణా' యని జనులు ♦ ప్రస్తుతింతు;
రతఁడు మతాధిప ♦ త్యమున నెల్లరకు జగద్గురుండగుచు వి ♦ ఖ్యాతిఁ గాంచు;
గీ॥ నగరములలోనఁ గాశికా ♦ నగర మట్లు చిరయశము గాంచుఁ జిత్తూరు ♦ పురవరంబు;
నచటి రాణాయు నందఱ ♦ నగ్రపూజ్యుఁ! డెల్ల సురలందుఁ గాశి వి ♦ శ్వేశు మాడ్కి.

§ సీ॥ హారావళీ పర్వ ♦ తావళి విరివిగా నింద్ర నీల శిలల ♦ నీను చుండ!
సాంబారు లూనీ వి ♦ శాల ప్రదేశముల్ సహజమా లవణం బా ♦ సంగు చుండ!
గను లెల్లెడల మర ♦ కతములు రత్నముల్ సౌవీరమును మంచి ♦ స్ఫటికములు,
జంద్రకాంతశిలలు ♦ స్వర్ణ రౌప్యంబులు నెడతెగకయు యొప్ప ♦ డిచ్చు చుండ!
గీ॥ భాగ్యము లొసంగి యేలిన ♦ వారి యిండ్లు బంగరున్ గొండలట్లు సే ♦ యంగఁ గలిగి
'రత్నగర్భ' యటన్న సా ♦ ర్థకపదంబుఁ బడసి మేవాడదేశంబు ♦ పరిఢవిల్లు.
శా॥ ఆవిశ్వోన్నత పుణ్య వైభవ యశో ♦ హారాళి హారావళీ
గ్రావోత్తంసము తూర్పునన్ సరసిజా ♦ రామంబునన్ బొల్చు ల
క్ష్మీవాసమున్ బలె రాజధానియగుచున్ ♦ జిత్తూర్పురం బొప్పఁగా
మేవాడ్ దేశము వీరఖండమగుచున్ ♦ మించున్ ధరాస్వర్గమై.
❁ సీ॥ సచరాచర ప్రపం ♦ చప్రాణమగు సూర్యభగవానుఁ డాదిమ ♦ వంశకర్త!
త్రిజగతీ ధానుష్క ♦ దీపకుండయిన రాముని సుతుండు లవుండు ♦ మూలపురుషుఁ

---

§ The tin mines of Mewar were once very productive and yielded, it asserted, no inconsiderable portion of silver, but the caste of miners is extinc and political reasons, during the Mogul domination led to the concealment of suc sources of wealth. Copper of a very fine description is like wise abundant ar supplies the currency. Soorma or oxide of antimony is found on the wester frontier. The garnet amethystine quartz, rock crystal, the chrysolite and inferi kinds of emerald family are all to be found within Mewar, and though I have see no specimens decidedly valuable, the Rana has often told me that according tradition his native hills contained every species of mineral wealth.

Such the pride of these small Kingdoms in days of yore and such thei resources, till reduced by constant oppression. But their public works speak wh they could do and what they have done; witness the stupenduous work of marbl and its adjacent causeway, which dams the lake of Raysumund at Kankarowli ar which cost upwards of a million. When the spectator views this expanse of wat this (Royal sea) on the borders of the plain; the pillar of Victory towering ov the plains of Malva, erected on the summit of Chitor by Rana Mokul, their palac and temples in this ancient abode, the regal residence erected by these Prince when ejected, must fill the observer with astonishment at the resources of th state. They are such as to explain the metaphor of my ancient friend Zalim Singl who knew better than we, the value of the country; 'every pinch of the soil Mewar contains gold.' "Annals of Mewar."

❁ These are styled 'Ranas' and are the elder branch of Sooryavansi o 'Children of the Sun.' The Hindu tribes yield unanimous suffrage to the princ of Mewar as the legitimate heir to the throne of Rama and style him 'Hindu

డల యగస్త్యాశ్రమ ♦ ఖ్యాత మాంబూగిరి యేకలింగేశ్వరుం ♦ డిష్టదైవ!
మతిపావనము లహో ♦ ఖ్యా వల్లభీ సీమ లాదికాలము నాఁటి ♦ యాటపట్టు!
గీ॥ లాశిలాదిత్య కనకసే ♦ నాది రాజ రాజ పరమేశ రణ విహా ♦ ర ప్రతిష్ఠ
ఖండఖండాంత నగర వి ♦ ఖ్యాతిహేతు వట్టి మేవాణ్ణృపుల నెన్న ♦ నలవి యగునె! 7

మ॥ సమమై యొప్పు విశాల శైల శిఖర ♦ స్థానంబునన్ రాజపు
త్రమహీకాంతకు వజ్రభూషణమటుల్ ♦ రాణించుఁ జిత్తూరు సం
ద్రముమధ్యంబునఁ గోటలేదు శామరాం ♦ దన్ బైకిఁ గన్పట్టు దు
ర్గమ లంకాపుర పూర్వవైభవము జో ♦ కల్ జ్ఞప్తికిన్ దెచ్చుచున్. 8

గీ॥ ప్రక్కప్రక్కనఁ బదిబండ్లు ♦ వరుస గాఁగ నరుగ ననువైన వైశాల్య ♦ మతిశయిల్ల
నహిత దుర్భేదమగు గోడ ♦ లలరు కోట లేమచట్లు చిత్తూర్పురి ♦ కెసఁగి యుండు. 9

* సీ॥ విపణిమార్గములతో! ♦ వీధుల తుద నొప్పు శివకేశవాలయ ♦ శ్రేణి తోడ!
నారామములతోడ! ♦ నపరంజి దాఁపిన సముదార భవనాంగ ♦ ణముల తోడఁ!
జతురంగములతోడ! ♦ నతివిశాలంబైన వివిధాయుధాగార ♦ వితతి తోడ!
మణివితర్దికలతో! ♦ మధుర నానాజాతి ఫలమహీరుహ కదం ♦ బకము తోడ!
గీ॥ సౌధముల తోడ!బహుసర♦స్సమితి తోడ!రచ్చగమి తోడ!వారి యం♦త్రముల తోడ!
భరత ఖండైక లక్ష్మి ని ♦ వాసభూమి నగరమాత్రంబె చిత్తూరు ♦ నగర వరము!

Soorag' or Sun of the Hindus. He is universally allowed to be the first of the 'thirty six royal tribes,' nor has a doubt been raised respecting his purity of descent.

(Succeed) "Annals of Mewar."

It is well known that the Rajas of Udaipur are exalted over all the princes of Hind. Other Hindu princes before they can succeed to the throne of their fathers must receive the Khuska or tilac of regality and investiture from them. This type of sovereignty is received with humility and veneration.

"Lakshmi Narayana Shufeek Arangabad."

* Chittor is within the grasp of no foe, nor can the vassals of its chief know the sentiments of fear. Its towers of defence are planted on the rock nor can their nmates even in sleep know alarm. Its kotars are well filled and its reservoirs, fountains, and wells are overflowing. There are eighty four bazars many schools for children and colleges for every kind of learning, many scribes of the Beedur tribe and the eighteen varieties of artisans. Of all, the Ghelote, is the sovereign, served by numerous troops both horse and foot and by all the thirty six tribes of Rajputs of which he is the ornament. Of all the royal abodes of India none could

మ॥ వనితాశీలము నిల్ప శత్రువులఁ ద్రుం ♦ పన్ నేఁడు చిత్తూరు ద
ప్పిన నీలోకము శూన్యమంచుఁ గరముల్ ♦ వేమెత్తి ఘోషించెనో
యన సూర్యధ్వజకోటు లెల్లెడ సహా ♦ స్రాంశుల్ పిసాళించి న
ర్తనమాడున్ మృదులానిలంబు తమమీఁ ♦ దన్ సోఁక హేలాగతిన్. 11

సీ॥ నవ్వనేర్వకమున్నె ♦ క్రొవ్విన రిపుకోటిఁ బాఱఁగఁ దోలి న ♦ వ్వంగ నేర్తు!
కూర్చుండుటకుమున్నె ♦ క్రోధోగ్ర శత్రు వక్షో దేశమెక్కి కూ ♦ ర్చుండ నేర్తు!
నడువకమున్నె చం ♦ డ విపక్ష మకుట సంతతులఁ బాదము లుంచి ♦ నడువనేర్తు!
పరువులెత్తకమున్నె ♦ పరిపంథితతి నోంచి తఱుముచు వెనువెంటఁ ♦ బఱవనేర్తు!
గీ॥ ఆడుటకుమున్నె ఘోర ర ♦ ణాంగణముల నరిశిరంబులతో బంతు ♦ లాడ నేర్తు!
శూర! చిత్తూర్పురి జనించి ♦ నట్టివారు శైశవము దాఁటుటకు మున్నె ♦ శౌర్యమహిమ!

శా॥ ఇంద్రప్రస్థము గాదు! ద్వారకయుఁ గా! ♦ దే కాశియున్ గాదు! ని
స్తంద్ర ప్రాభవ కీర్తి శోభిత మయో ♦ ధ్యా పట్టణంబేని గా!
దింద్రోపేంద్రసమానులౌ నృపులు తా ♦ మేలంగఁ జిత్తూర్ మహా
సాంద్ర శ్రీలను గుత్తకున్ గొనిన యా ♦ చందంబు దీపించెడున్. 13

సీ॥ హారిత మౌనీంద్రు పా ♦ దాబ్జాతయుగళికి శిష్యుఁడై శుశ్రూష ♦ చేయఁగలిగె!
వ్యాఘ్రశైలంబు తా♦పసు కూర్మిఁగని ద్విధారా ఖడ్గమును బొంది ♦ రాణ మెఱసెఁ!
బ్రబురుల గెల్చి 'భా ♦ రత సూర్యుఁ'డనియు 'విశ్వపతి' యనియుఁ గీర్తి ♦ పడయఁగలిగె!
'ఖాండహారిస్పహాన్' ♦ 'గాఫరి' స్థానాది మ్లేచ్ఛ సీమల గెల్చి ♦ మెప్పుగాంచె!
గీ॥ వందలకుఁబైనఁ బుత్రులఁ ♦ బడసి సూర్యవంశమును నిల్పి సౌవర్ణ ♦ పర్వతమునఁ
దపము గావించి ముక్తికాం ♦ తను వరించె! 'బప్పరావు' మేవాడ్భూప ♦ వంశకర్త. 14

సీ॥ తమ యుపనదుల సం ♦ తతులెల్ల వెండిరేకులు వోలె నెల్లెడ ♦ నలము కొనఁగ,
జహ్నుకన్యా సింధు ♦ సలిల పూరమ్ములు సారతఁ గూర్ప, బం ♦ గారు పండు
రసఖండమై, పచ్చ ♦ రా బయలుల మాడ్కి లలిత సస్య శ్యామ ♦ లంబు నగుచుఁ,
బిడికెడు చోటైన ♦ వెలిఁబోవ నట్టి యార్యావర్త బహుళ భా ♦ గ్యాంక కథలఁ,

---

compete with Chittor before she became a widow. ... ... Near the temples are two reservoirs built of large blocks each one hundred and twenty five feet by fifty feet wide and fifty deep, said to have been excavated on the marriage of the "Ruby of Mewar" to Achil Keechie of Gogrown and filled with oil and ghee which were served out to the numerous attendants on that occasion.

"Tods' Rajasthan Vol. II"

గీ॥ చెవులు చిల్లులుపోఁ బార ♦ సీక యవన ఖాండహా రిస్పహాను బా ♦ గ్దాదు మొగలు
గజ్నిపతులు మిడుతదండు ♦ క్రమ్మినట్లు దాడివెడలిరి తండోప ♦ తండములుగ. 15

గీ॥ ఎనిమిదవ శతాబ్దారంభ ♦ మునఁ గలీఫు 'వాలిదు' తొలుత ఖాసిముఁ ♦ బంపె; నతఁడు
సింధుదేశమ్ము దాఁటి కా ♦ శీపురంబువఱకుఁగల సీమలన్నియుఁ ♦ బాడు చేసె. 16

మ॥ ఒకబాగ్దాదు నరేంద్రచంద్రుఁడు "కలీప్ ♦ ఓమార్ "అబుల్‌హాసు సే
నకధీశున్ బొనరించి హైందవముపై ♦ నన్ బంపఁగా దూరమెం
చక యే యావడ యడ్డుగా నడిచి రా ♦ జస్థానమున్ జేరి భూ
పకులారణ్యములన్ దహించె నతఁడున్ ♦ వైశ్వానరప్రక్రియన్. 17

గీ॥ అతని నజమీరు'తా'రాగ్ర ♦ హా'ధిపతియుఁ దొడరిమడిసె దూలారావు!♦కొడుకు సప్త
వర్షముల లాటుఁ డరిఁగూల్చి ♦ వానివెంట నరిగె నభిమన్యుపై చేయి♦యన జగంబు.

సీ॥ లాటసింహుఁడు మహో ♦ గ్రాటోపనిధియంచు నజరామరంబైన ♦ యశముఁగాంచెఁ;
జోహాణు లా బాల ♦ శూరుని విగ్రహంబులు రచింపించి దే ♦ వుని విధానఁ
బ్రతివత్సరము భక్తి ♦ వఱల జ్యేష్ఠద్వాదశీదినమందుఁ బూ ♦ జించు చుందు;
రాలాటుఁ డనిచేయు ♦ నపు డున్న కాలిగజ్జెల నెల్లజనులు ద ♦ ర్శించిపోదు;
ఆ॥ రాదినంబునుండి ♦ యీదినంబునకుఁ జోహాణకులంబువార ♦ లాత్మజులకుఁ
గాలిగజ్జియలను ♦ గట్టరు; లాటునియెడల వారిభక్తి ♦ యెట్టిదొక్కొ! 19

సీ॥ భాగ్యసౌభాగ్య సం ♦ భావ్యముల్ సింధుఘూర్జరదేశములను వ ♦ ర్తకముపెంప
'టైగ్రిస్'నదీ కృపీ ♦ టపవిత్రమైన 'యరాబియా' పాలించు ♦ రాజలోక
మణి కలీప్ ఉస్మాను, ♦ మఱి కలీప్ ఆలి, యేజీదు ఖొరాసాను ♦ క్షితిపవాళి,
యబ్దుల్‌మలీకు సై ♦ న్యసముద్రములను బొంగించి హైందవమును ♦ ముంచి తేల్చ;
గీ॥ రటుపయిని "హారూన్ ఆల్‌రాశ్చి♦దను కలీప్ అరాబియా మొదల్ కాశిప♦ర్యంతమేలె;
నవ్వల "సెబాక్టజిను"వచ్చె!♦నతఁడు ప్రళయభైరవుని మహమ్మనుఁదెచ్చె♦వానికొడుకు.

మ॥ తడవింతేనియులేక వీరభటసం ♦ తానంబు తన్గొల్చి వెం
బడిరా సింధునదిన్ దరించుచు మహ ♦ మ్మద్‌గజ్ని గజ్నీవిభుం
డడువుల్‌గాల్చుచు భస్మమున్ సలుపు దా ♦ వాగ్ని క్రియన్ బొంగుచున్
దుడిచెన్ భారతదేశ పట్టణము లం ♦ దున్‌గల్గు సర్వస్వమున్. 21

మ॥ కడుసౌభాగ్యము గల్గు రాష్ట్రముల వం ♦ కన్ సుంత కన్నెత్తి చూ
డఁడు; బంగారము పండు నేలలను జూ ♦ డం దట్టె పేర్వాసిగాం

చెడు దేవాలయలింగముల్ పెకికి గ ♦ జ్జీసౌధసందోహ మె
క్కొడు సోపానచయంబుఁ జేసె విహితుల్ ♦ కీర్తింప వేభంగులన్.

మ॥ అనయోత్సాహముతో మహమ్మదు చలం ♦ బారంగ సౌరాష్ట్రము
దున విచ్ఛేయుచు సోమనాథపురమం ♦ దున్ సోమనాథేశ్వరా
దినిలింప ప్రకర ప్రపూజ్యమగు జ్యో ♦ తిర్లింగ సంఘాతమున్
దునియల్ చేయుచు ద్రవ్యరాసులను దో ♦ తుల్ దొంతులున్ జేకొనెన్.

సీ॥ భువనవీరసమూహ ♦ మున మేటి యితఁడంచు యశమొందఁగనిన మ ♦ హాభుజుం
కొండపల్లెను మార్చి ♦ గొప్పసామ్రాజ్యసంస్థగఁ జేయు రాజతం ♦ త్రజ్ఞమాళి!
కన్నకొడుకునైనఁ ♦ గడికండలుగఁ జీల్చి ధర్మంబు నిలుపు ను ♦ దారబుద్ధి!
విశ్వకళాశాల ♦ వెలయించి దేశదేశముల విద్యనునించు ♦ జ్ఞానమూర్తి!

గీ॥ కవుల పాలిఁటి ముంగిటి ♦ కల్పకంబు! విగ్రహారాధనముపైన ♦ వెగటువలన
గజినిమహమూదు దండెత్తెఁ! ♦ గాకయున్న నంతవాఁడెట్లు జనహింస ♦ కనుమతిం

గీ॥ ఇటుల పండ్రెండుమార్లు దం ♦ డెత్తి వచ్చి ధనకనకవస్తుతతిఁ గొని ♦ చనుటె కాని
భరతఖండంబు శాశ్వత ♦ వాసముగను జేయఁదలఁపక నిజసీమఁ ♦ జేరుకొనియెను.

ఉ॥ ఆ కడగండ్లు తీఱె భర ♦ తావని కొంతకుఁ గొంత కోల్కొనన్
బోకయమున్నె వేఱొక రి ♦ పుండు మహమ్మదు పేరివాఁడు ఘో
రీకులుఁ డాత్మవాహినులు ♦ క్రిక్కిరియంగను గోరుచుట్టుపై
రోఁకటిపోటునాఁ బ్రళయ ♦ రుద్రునికైనడి వచ్చె నుద్ధతిన్.

శా॥ ఆకాలమ్మున సార్వభౌముఁడయి యా ♦ ర్యావర్తమున్ బృథ్వీరా
జేకచ్ఛత్రముగాఁగ నేలె; నతఁ డ ♦ య్యైంద్రాత్మజున్ బోలె సు
శ్రీ కల్యాణపరాక్రమోన్నతుఁడు; ఘో ♦ రీవంశజున్ దాఁకి చీ
కాకై పాఱఁగఁజేసెఁ దత్ప్రబల సే ♦ నానీకమున్ బల్మరున్.

గీ॥ చేరి హమ్మీర-గంభీర ♦ సింహనృపులు 'కాకసస్' పర్వతమునుండి ♦ కాశిదాఁక
నాటమొనమంద్రు క్షితిపుల ♦ మాటమాత్రఁ బిలిచికొనివచ్చి పృథ్వీశుఁ ♦ గొలుతురెప్పు

❁ మ॥ అతితేజోబలధాముఁ డా సమరసిం ♦ హక్ష్మాతలేంద్రుండు వం
దిత నానాజనపాలలోకుఁడగు పృ ♦ థ్వీభర్తకున్ సోదరీ

❁ Samarasimha proceeded to Delhi. His arrival at Delhi is hailed with songs joy as a day of deliverance. Prithwi Raj and his court advanced seven miles to me him and the description of the king of Delhi and his sister and the chiefs on eithe

పతి, వజ్రాయుధకోటి క్రిందఁగల మే ♦ వాడ్దేశ రాహుత్తులుఁ
కృతహస్తుల్ దనుఁగొల్వ వచ్చె నని శో ♦ కీభూత చేతస్కుఁడై. 29

గీ॥ భరతఖండంబు నాక్రమిం ♦ పంగఁ దలఁచి యేడుమాఱులు ఘోరి దం ♦ డెత్తి వచ్చె;
మఱఁదియును బావయును దారు ♦ మారు చేసి యతని వెనుకకు నంపించి ♦ రాజుమాన్లు.

సీ॥ 'తువార్వంశ సంజాత ♦ ధరణీతలేశ్వరుల్ పూర్వ మింద్రప్రస్థ ♦ పురిని సార్వ
భౌములై యేలి; ర ♦ వ్వారిలోన ననంగపాలుండు కడపటి ♦ వాఁ; డతండు
పుత్రసంతతి లేక ♦ పుత్రికలను నిర్వురను గాంచె; మొదటి దా ♦ నిని గనూజి
బీజపాలునకును ♦ బిదపటి దాని సోమేశున కజమీరు ♦ దేశ పతికి

గీ॥ నిచ్చె; వారికి జయచంద్ర ♦ పృథ్వివిభులు గలిగి; రయ్యనంగుఁడు కొంత ♦ కాలమునకు
వ్యాధి పీడితుఁడగుచు ని ♦ జాత్మజలను మనుమలను బిల్చుకొని చెంత ♦ నునిచికొనియె.

గీ॥ ఒక్కనాఁడు పట్టాభిషే ♦ కోత్సవంబు జరుప సామంత నృపుల నం ♦ దఱను జేర్చి
యయ్యనంగుఁడు "ఢిల్లి సిం ♦ హాసనంబు నెక్కుమ"న నెక్కి కూర్చుండెఁ ♦ బృథ్వియపుడు.

సీ॥ 'ఇరువుర మేము దౌ ♦ హిత్రుల మైయుందు! మప్పసెల్లెండ్రకు ♦ నాత్మజులము!
పదియు నెన్మిది యేండ్ల ♦ ప్రాయమందున్న నన్ వదలి యెనిమిదేండ్ల ♦ బాలుఁ బృథ్వి

---

side who recognize ancient friendship is most animated. Samarsi reads his brother-in-law an indignant lecture on his unprincely inactivity and throughout the book divides attention with him.

In the planning of the campaign and march towards the Caggar, to meet the foe. Samarsi is consulted and his opinions are recorded. The bard represents him as the Ulyses of the host; brave cool and skilful in the fight, prudent wise and eloquent in council, pious and decorous on all occasions; beloved by his own chiefs and reverenced by the vassals of the chohan. In the line of march no augur or bard could better explain the omens, none in the field could better dress the squadrons for battle, none guide his steed or use his lance with more address. His tent is the principal resort of the leaders after the march or in the intervals of battle, who were delighted by his eloquence or instructed by his knowledge. On the last of three days desperate fighting Samarsi was slain together with his son Calyan and thirteen thousands of his household troops and most renowned chieftains. His beloved Pritha. on hearing the fatal issue, her husband slain, her brother captive, the heroes of Delhi and Chittor 'asleep on the banks of Caggar' in the wave of the steel, joined her lord through the flame.

"Annals of Mewar."

సింహాసనాసీనుఁ ♦ జేయు టధర్మ! మీతని యధికార. మే ♦ ననుమతింప!
నాక్షేపణ మొనర్తు" ♦ నని ధిక్కరించి యాజయచంద్రుఁ డేగె నా ♦ సభను వీడి

గీ॥ యతనితోడ నాబూపర్వ ♦ తాధికారి వ్యాఘ్రరాజేంద్రుఁడును బట్ట ♦ ణాధినాథు
డసమబలుఁడు భోళాభీముఁ ♦ డాక్షణంబ కదలిపోయి రాస్థాన రం ♦ గంబు వదలి

సీ॥ తుహినాద్రి నుండి సే ♦ తువుదాఁకఁ దనరు నఖండ భారతఖండ ♦ మండలంబు
సకల మేకచ్ఛత్రి ♦ సామ్రాజ్యముగ ధరిత్రీ రాజ్యమేలెఁ బృ ♦ థ్వీనృపాలుఁ!
డామహావీరుని ♦ యసమ సంగ్రామ జయంబు సామంత ధ ♦ రాధిపతుల
పౌరుష విక్రమ ♦ ప్రాభవంబులు ధర్మసంస్థాపనాచార్య ♦ చతురతలును

గీ॥ జంద్ర భట్టారక సుకవి ♦ చక్రవర్తి వ్రాయు శతసహస్రాధిక ♦ గ్రంథమందు
రససమృద్ధిని బర్వ ప ♦ ర్వంబునకును జీవకళ లుట్టిపడఁగ రం ♦ జిల్లుచుండు!

చ॥ అమిత విశాలమై సిరు ల ♦ నంతముగాఁ దగి కాన్యకుబ్జరా
జ్యము మును దక్షిణాపథము ♦ నందును వ్యాపన మొందె; రాజసూ
యము నలధర్మనందనుని ♦ యవ్వల నీజయచంద్రుఁ డొక్కఁ డు
కుక్కమిగిలి చేయనేర్చె నృప ♦ కోటి యొనర్ప సమస్త కార్యముల్.

గీ॥ అధ్వరము చేసి యతఁడు ని ♦ జాత్మజాత పరిణయ మొనర్పఁగా స్వయం ♦ వరము చా
సకల దిగ్దేశవర్తి రా ♦ జన్యులకును బంపె నైవాహి కాహ్వాన ♦ పత్రములను.

సీ॥ తనకెకా దింక భూ ♦ స్థలి రాజులకు నెల్లఁ బెద్దయౌ రారాజు ♦ పృథ్వీరాజ
మహాళి కాహ్వాన మం ♦ పమి యట్టులుండ, నావిభు విగ్రహము రచిం ♦ పించి, సేవ
కుని దుస్తులిడి, తీసి ♦ కొనిపోయి యాస్థానమున మహాద్వారంబు ♦ ముంగల నిడె!
నాస్వయంవరమున ♦ కరుగుదెంచిన సర్వభూమీశ్వరులు ద్వార ♦ సీమ నిలువఁ

గీ॥ బడిన యాతనిఁ జూచి సం ♦ భ్రమముభయమునొంది గుసగుసల్ వోవుచు ♦ నొదిగియొంటి
కూరుచుండిరి; మందార ♦ హారముఁ గరమందుఁ గొనివచ్చె సంయుక్త ♦ యచటి కపుడు.

మ॥ విమతుం డాజయచంద్రుఁడున్ నృపుల వే ♦ ర్వేఱన్ నిరూపించి వా
రి మహావైభవ ముగ్గడింప విని నీ ♦ రేజాస్య కన్నెత్తి చూ
డమి నుద్యోగులఁ జూపెఁ; గాంతయును దాఁ ♦ టన్ జొచ్చె; నాస్థానరం
గమునం దండఱఁ జూపెఁ దండ్రి; సతియున్ ♦ గాంక్షింపలే దెవ్వరిన్. 3.

మ॥ పెనుకోపమ్మున మండి యాతఁడు సుతన్ ♦ బృథ్వీశు బింబంబు ద్రో
వను గేల్పట్టియు నీడ్చుకొంచరిగి "నా ♦ బంటీతనిన్ జూడు; మి

మ్మనఁజన్ గూడు" మటంచుఁ ద్రోయఁ జెలియున్ ♦ మందారహారంబు వే
సి నమస్కారము చేసి నిల్చె నెదురన్; ♦ సిగ్గంతలోఁ బైకొనన్. 39

మ॥ సుమహారంబు గళంబునన్ బడిన య ♦ చ్చో విగ్రహం బట్టె మ
ధ్యమునన్ వ్రీలుచుఁ బృథ్వీరాజతిలకం ♦ బావిర్భవం బంది య
క్కమఁ జేరన్ గొని యశ్వ మెక్కి "యిదిగో ♦ కొంపోవుచున్నాఁడ! ధై
ర్యము మీకుండిన నన్నుఁ దాఁకుఁ"డని చే ♦ రన్ బోయె ఢిల్లీపురిన్. 40

మ॥ 'సమరోర్వీతల ఫల్గునుం డితఁ'డనన్ ♦ సత్కీర్తి దిగ్దేశ భా
గములం దల్లిన యామహాప్రభుని దాఁ ♦ కన్ ధైర్యముల్ లేక యె
ల్ల మహీంద్రుల్ తల లట్టె వంచుకొని యుం ♦ డన్ జేరి; రా తోఁక ద్రొ
క్కు మహాహిన్ బలె నక్కనూజిపతియున్ ♦ క్రుద్ధాత్ముఁ డయ్యెన్ గడున్. 41

గీ॥ ఎందఱనొ యాశ్రయించి మె ♦ న్నెన్నొ గతులఁ గుట్రలు కుతంత్రములు పన్ని ♦ కోటియత్న
ములను జయచంద్రుఁ డొనరించి ♦ ఫలముగానఁ; డరులు బెగడొందఁ బృథ్వీంద్రుఁ ♦ డవని నేలె

సీ॥ ఇంకొక్కమాఱు దం ♦ డెత్తిరా జయచంద్రుఁ డర్థించె ఘోరీమ ♦ హమ్మదు విభు!
నావార్త విని యసం ♦ ఖ్యచమూతతుల్ గొల్వ నరుదెంచె సమరసిం ♦ హప్రభుండు!
మూఁడు క్రోసుల దూర ♦ మునకేగి పృథ్వీంద్రుఁ డనుగులకును మ్రొక్కి ♦ యతనిఁ దెచ్చెఁ!
'గగ్గార్'నదీ తట ♦ క్ష్మాసీమ యవనసైన్యము లుండె! ఢిల్లిసై ♦ న్యములు చేరె! [పోయి

గీ॥ నాప్తులును దాను జయచంద్రుఁ ♦ డాయవనులఁ గదిసె; నుదయ మయ్యెదిచూచి ♦ కదలి
తండ్రి మృదుపాదములకు వం ♦ దన మొనర్చి యొప్పుమెయి మహారాజ్ఞి సం ♦ యుక్త యపుడు

సీ॥ "భారత స్వాతంత్ర్య ♦ భరము మాపఁగ వైరు లరుదెంచి! రదినిల్ప ♦ నరుగుదెంచె
నాప్రాణవిభుఁ డఖం ♦ డ ప్రాభవుండు! నేనుండ వేర్వేఱ మీ ♦ కుండఁ దగదు!
ధర్మపక్షము మాది! ♦ దయచేయవయ్య! పృథ్వీవిభు నర్థాంగిఁ ♦ బిలుచుచుంటిఁ!
జెడుగులే దీవు వ ♦ చ్చిన! సత్కరించు నాభర్త! నిన్ వైరము ♦ వదలదేని

గీ॥ యేగుము కనూజి; కటులు పో ♦ వేని భారతావనిని దాస్యమునఁ ద్రోయు ♦ నపయశంబు
లనుభవింతు వాచంద్ర తా ♦ రార్క"మనుచు మ్రొక్కి సాగిలపడఁ గడుఁ ♦ గ్రుద్ధుఁడగుచు

సీ॥ కమనీయ భారత ♦ ఖండ సామ్రాజ్య సౌభాగ్యలక్ష్మి విధానఁ ♦ బరగు మంగ
ళోదారమూర్తి సం ♦ యుక్త సాగిలపడియుండ భూదేవ మం ♦ త్రోక్తిపూత
కంధిజలాభిషే ♦ క పవిత్ర మామెమూర్ధము నట్టె వామపా ♦ దమునఁ దన్ని
"కదలిపో! నాసము ♦ ఖమున నుండకు"మంచుఁ ద్రోసిన లేచి యా ♦ దొడ్డతల్లి

గీ॥ "తెలిసినది విన్నవించితి! ♦ దీన నీదు హృదయము కలంగకున్న నే ♦ నేమిసేతు"
ననికదలివచ్చె! నుభయ సై ♦న్యములకును రణంబుఘోరంబుగా మూఁడు♦నాళ్లుజరిగె
గీ॥ సమరసింహుండు పడియె; సై ♦న్యములు చెడియె; రాజపరమేశ్వరుండు వీ♦రప్రభుండు
పృథ్వీరాజేంద్రుఁడును ఢిల్లి ♦ రిపుల బారిఁ బడిరి; భారతదేశ దౌ ♦ ర్భాగ్యకలన!
మ॥ తొలుతన్ సాయముచేసి నట్టి జయచం ♦ ద్రున్ దాఁకె ఘోరీయు; దు
ర్బలుఁడై రాజ్యము వాఁడు వీడిచనెఁ; దా ♦ ర్తార్ వీరులున్ వెంబడిన్
గలయన్ దాఁకిరి; దిక్కులేక తఁడు గం ♦ గావాహినిన్ దూఁకి య
వ్వలి కేగన్; దలఁ దుంచి చంపిరి రిపుల్ ♦ వైవస్వతప్రాయులై. 47
సీ॥ "తత రమాఖండ భా ♦ రతఖండ గగనాగ్రరంగ మధ్యాహ్న మా ♦ ర్తాండమూర్తి!
బప్పరాయాన్వయా ♦ భరణ షట్త్రింశ న్నృపాలక కుల భూరి ♦ వజ్రమకుట!
యరిగితీ ననుఁబాసి; ♦ చెఱవడె నాపృథ్వి; మఱఁది లెందరిగెనో ♦ యెఱుఁగరాదు;
పదమూఁడువేల్ దొరల్♦కదలఁ గల్యాణుండు పుష్పాస్త్రసముఁడు నా♦ముద్దుకొడుకు
గీ॥ తన స్వయంవరమునకట్లు ♦ చనియె దివికి; నిచటఁ బనియేమి మీరింద ♦ తెగుపిదప!"
నని పృథాదేవి వగచి ని ♦ న్ననుగమింప సమపితే శత్రుగజసింహ! ♦ సమరసింహ! 48
సీ॥ "ప్రార్థింతు వలవ దీ ♦ పని" యంచు సంయుక్త కొనకాళ్లఁ బడి వేడు ♦ కొనిన వినక
ఘోరీని బిలిపించి ♦ కొంప కగ్గి ఘటించి నృపచంద్రు సమరసిం ♦ హేంద్రుఁ ద్రుంచి
పృథ్వీశు నట్టేట ♦ నిడి కుంకుమూడ్చి సంయుక్త వైధవ్య సం ♦ యుక్తఁ జేసి
యుర్వి యున్నంతకు ♦ నుగ్రాపకీర్తిమై రాజ్యంబుఁ బారతం ♦ త్ర్యమున నిడితె!
గీ॥ కటకటా! కోటియుగములు ♦ గడచుఁగాక పృథ్వివిభువంటి రాజరా♦జెటులఁ గలుగు!
నతనికన్నులు దీయించె ♦ యవననృపతి! చెనఁటి జయచంద్ర! నిబిడదు ♦ ష్కీర్తిరుంద్ర!
గీ॥ "చెట్టుపైఁ బక్షిశిరమును ♦ జెండు"మనినఁ బృథ్విరాజు మూఁడుశరంబు ♦ లెత్తి పక్షి
కంఠమును, వెంటనే, ఘోరి♦గళముఁ ద్రుంచి, యాత్మహృదయంబు భేదించి♦యరిగెదివికి.
గీ॥ పృథ్వినృపమౌళి కులము, ఘో♦రీ కులంబు, సమరసింహు కులము, జయ♦చంద్రు కులము
నాల్గుకులములు మొదలంట ♦ నాశమయ్యె దుష్టుఁడగు నొక్కదేశవి ♦ ద్రోహికతన.
క॥ "కుతుబుద్దీన్" సేవకసంతతివాఁడు! సమర్థుఁడౌటఁ ♦ దగునని ఘోరీ
పతి భారతసామ్రాజ్యం బతని వశము చేసియుండె ♦ నంతకు మునుపే!
ఉ॥ జంభవిరోధి వైభవ వి ♦ శాలత భూప్రజ నేలి శాశ్వతో
జ్జృంభితకీర్తిచంద్రికలఁ ♦ జిమ్ముచు వాఁడు 'కుటుబ్మినార్' శిలా

స్తంభము నొక్కదాని జయ ♦ సంభృతమై పొలుపొంద నిల్పె; వి
శ్వంభరఁ బొల్పు నయ్యదియు ♦ సప్తవిచిత్రములందు నొక్కఁడై.

మ॥ పరిపాలించిరి వానివెన్క ధరణీ ♦ భాగంబుఁ బెక్కుర్ నృపా
లురు; ఖిల్జీకులుఁ డొక్కఁ డాదట జెలా ♦ లుద్దీను కుస్తంత్రము
ష్కరుఁ దఘ్నుండెడు ఢిల్లిరాజు శిరముఁ ♦ ఖండించి యేతత్పురీ
వరముఁ జేకొని రాజ్యమేలఁ దొడఁగెఁ ♦ బట్టాభిషిక్తుండునై. 53

క॥ అవల నలాయుద్దీనను యవనుండు పరాక్రమక్ర ♦ మాటోపుఁడు పా
ర్థివుఁడయ్యె! మొగలులు దండువిడియసాగిరి కడుంగ ♦ దుర్ యత్నమునన్. 54

మ॥ ఉరుశౌర్యంబునఁ బెక్కుమాఱులు నలా ♦ యుద్దీను మొగల్ రిపూ
త్కరముఁ బాఱఁగఁ దోలి హైందవము నే ♦ కచ్ఛత్రమై యుండఁగా
జరపన్ గోరుచు రాజ్యతృష్ణమెయి రా ♦ జస్థాన దేశంబుపైఁ
బరతెంచెన్ యమదూతలట్టి సుభట ♦ వ్రాతంబు తన్గొల్వఁగన్. 55

సీ॥ కడుఁ జిన్నవాఁడు ల ♦ క్ష్మణసింగు రాజౌట భీమసిం గాతని ♦ పిన్నతండ్రి
పాలించుచుండె మే ♦ వాడ్దేశ; మతఁడు సేనలతోడ యుద్ధ స ♦ న్నద్ధుఁడయ్యె;
యవనసేనలు కోట ♦ కవ్వల రాజపుత్ర చమూచయంబు దు ♦ ర్గమున నుండె;
సంవత్సరంబు మా ♦ సము లాఱు ముట్టడి సాఁగె; నయ్యుభయ ప ♦ క్షంబు లందు

గీ॥ వందలున్ వేలు నై వీర ♦ భటులు మ్రగ్గి; రంతకంతకు విజయోచ్ఛ ♦ యతిశయించెఁ
బ్రాణములపైని యాస ల♦వ్వలకుఁ ద్రోసి రణము గావించి రాత్మ గౌ ♦ రవముఁగోరి.

సీ॥ "వెలఁదిఁ బద్మినిఁజూప ♦ విడఁతు ముట్టడి"నని యవనేంద్రుఁ! "డద్దంబు ♦ నందుఁ జూడఁ
దగు"నని రాజపు ♦ త్రకులు దెల్పిరి; వాఁడు విచ్చేసి సతిఁ జూచి ♦ వెన్కకరుగు
నప్పుడు భీమసిం ♦ గరిగె వీడ్కొల్పుమఁ; గోట దాఁటఁగఁ దురు ♦ ష్కులు నతనిని
బట్టి "పద్మిని నియ్య ♦ వదలెద"మని; రేడు వంద లాందోళిక ♦ లందు భటులు

§ గీ॥ గొలువఁ బద్మిని చనెఁ; దురు♦ష్కులను దాఁకి రాజపుత్రులు పోరి ర♦బ్రంబుగాఁగఁ!
బద్మినీ-భీమసింహు ల ♦ వ్వలికి వచ్చి చేరిరి సురక్షితులయి చి ♦ త్తూరు కోట.

---

§ Bheemsi had espoused the daughter of Hamir Sank [chohan] of Ceylon, the cause of woes unnumbered to the Sesodias. Her name was Pudmini a title bestowed only on the superlatively fair, and transmitted with renown to posterity by tradition and the song of the bard. Her beauty, accomplishments, exaltation and destruction, with other incidental circumstances, constitute the subject of one of the most popular traditions of Rajwara. The Hindu bard recognizes the fair,

మ॥ స్థిరమౌ సత్ప్రభుభక్తియుక్తి నిజరా ♦ జ్ఞీ మానసంత్రాణ ధ
ర్మరసావేశము పొంగి పైఁబొరల గో ♦ రాసింగు బాదూలుసిం
గు రణాగ్రంబున వైరివీరుల తలల్ ♦ కోటానఁగోట్లున్ వసుం
ధర రాలన్ విహరించి రయ్యెడఁ గృతాం ♦ తప్రాయులై యిర్వురున్. 58

మ॥ అమితోత్సాహముతోడఁ బోరెసఁగఁగా ♦ నానాఁడు మేవాడ రా
జ్య మహాసౌధమునందు స్తంభముల యో ♦ జన్ బొల్చు లోకైక వి
క్రమధౌరేయు లొకండయేని మిగులం ♦ గాఁబోక సంగ్రామ రం
గమునన్ వీరవిహారముల్ నెరపి స్వ ♦ ర్గంబేగి రొక్కుమ్మడిన్. 59

❁ క॥ బాదూలుసింగు బాలుఁడు ద్వాదశవర్షములవాఁడు ♦ తనపూర్వుల మ
ర్యాదను జెడనీయక ధీరోదాత్తత రణ మొనర్చి ♦ యొందె యశంబున్. 60

చ॥ పడతులు వేలు తన్గొలువఁ ♦ బద్మిని వహ్నిని జొచ్చె; వైరులున్
గుడులును రాజసౌధములు ♦ గోపురముల్ బురుజుల్ గృహంబులున్
బుడమిఁ బడంగజేయఁ బుర ♦ మున్ సిరి దప్పె గజంబులున్ జొరం
బడి కలఁపన్ గలంతపడు ♦ పద్మసరః ప్రకరంబు చాడ్పునన్. 61

మ॥ అనహుల్వారయు బూంది దేవగిరి ధా ♦ రావంతులున్ మారువా
రును మండూపుర మాజసల్మియరు గో ♦ గ్రోన్ దేశమున్ బెక్కు లో
య్యన నొక్కొక్కఁడు గాఁ దురుష్క నరపా ♦ లాధీశ్వరున్ గొల్చి యా
తని రారాజుగ సమ్మతించెఁ బరతం ♦ త్రత్వంబుమైఁ గ్రుంగుచున్. 62

---

in preference to fame and love of conquest as the motive for the attack of Allaudin who limited his demand to the possession of Pudmini, though this was after a long and fruitless siege. At length he restricted his desire to a mere sight of the extraordinary beauty and accepted to the proposal of beholding her through the medium of mirrors. Relying on the faith of the Rajputs he entered Chittor slightly guarded and having gratified his wish, returned. The Rajputs, unwilling to be outdone in confidence, accompanied the King to the foot of the fortress amidst many complimentary excuses from his guest at the trouble he thus occasioned. It was for this that Alla risked his own safety; relying on the superior faith of the Hindu. Here he had an ambush. Bhimsi was made a prisoner, hurried away to the camp, and his liberty made dependent on the surrender of Pudmini.

❁ Badul was but a strippling of twelve but the Rajput expects wonders from this early age. He escaped though wounded, and a dialogue ensues between him and his uncle's wife, who desires him to relate how her lord conducted him-

❁ సీ॥ ప్రక్కనఁగల భిల్ల ♦ పతులతో సంతత సంగ్రామముల నెట్లొ ♦ జరుపుకొనుచు
నుర్విని నజయసిం ♦ హుండు కొన్నేండ్లేలి యొక్కెడలగంబూని ♦ యొక్కనాఁడు
తనయులఁ గని "భిల్ల ♦ జనపతి మూంజుని వలని భయము నాకుఁ ♦ దొలఁగ దెన్న;
నిదురలో నతఁడె క ♦ న్పించు; నాచింతచే సగమైతి; వలసిన ♦ సైన్యముఁ గొని

గీ॥ వాని బరిమార్చి నాభీతిఁ ♦ బాపఁదోలుఁ" డనినఁ 'బెండ్లి పేరంటము ♦ లనక యూఁక
కరుగుఁడన నెట్లు నోరాడె" ♦ ననిరి వార లంతఁ; జెంత నాడెడు 'హమీ ♦ రకుఁ' డెంచి,

మ॥ "ఒకయశ్వం బొకఖడ్గ మొప్పఁజని నే ♦ నుద్దండతన్ మూంజు మ
స్తకమున్ దెచ్చెద" నన్న "నీపలుకు హా ♦ స్యంబిచ్చె నోతండ్రి! పో
వకుమం" చాడెడు పెద్దతండ్రిఁ గని "దే ♦ వా! మూంజు మస్తంబుఁ బూ
నికఁ దెత్తుంజుమి; లేనిచో నిటకు రా ♦ నేరా" నటం చాడుచున్. 64

---

self before she joins him. The strippling replies "He was the reaper of the harvest of battle; I followed his steps as the humble gleaner of his sword. On the gory bed of honor he spread a carpet of the slain, a barbarous prince his pillow, he laid him down and sleeps surrounded by the foe." Again she said "Tell me Badul! how did my love behave!" "O mother! how further describe his deeds, when he left no foe to dread or admire him." She smiled farewell to the boy and adding "my lord will chide my delay," sprung into the flames.

"Annals of Mewar."

❁ Mewar was now occupied by the garrisons of Delhi and Ajeysi had besides, to contend with the mountain chiefs amongst whom Moonja Balaicha was the most formidable, woh had on a recent occasion, invaded the Shero-Nalla and personally encountered the Rana whom be wounded on the head with the lance. The Rana's sons Sujansi and Ajimsi though forteen and fifteen, an age at which a Rajput ought to indicate his future character, proved of little aid in the emergency. Hamir was summoned and accepted the fued against Moonja, promising to return successful or not at all. In a few days he was seen entering the pass of Kailwara with Moonja's head at his saddle bow. Modestly placing the trophy at his uncle's feet, he exclaimed "Recognize the head of your foe" Ajeysi kissed his beard and observing that fate had stampt empire on his forehead, impressed it with a teeka of blood from the head of Balaicha. This decided the fate of the sons of Ajeysi, one of whom died at Kailwara and the other Sujansi was sent from the country. He departed for the Dekhan, where his issue was destined to avenge some of the wrongs the parent country had sustained and eventually overturned the monarchy of Hindustan, for, Sujansi was the ancestor of Sivaji, the founder of the Satara throne.

"Annals of Mewar."

గీ॥ అందఱును జూడ నొకఖడ్గ ♦ మశ్వముఁగొని గాలికన్న హమీరు శీ ♦ ఘ్రముగఁ బోయె
జనె దినములు వారములు మా ♦ సములు గడచెఁ నతఁడుచను పేరికిని జ్ఞప్తి ♦ యుం దెలేదు

సీ॥ కొన్నాళ్ల కవ్వలఁ ♦ గొండలోయను గద వంటి యాయుధమును ♦ బట్టి యొంకర-
యాశ్వికుం డరుదేర ♦ నజయసింహుఁడు వాని కొలువువాకును జూచి ♦ గొలిపి; రా
నాహమీరుఁడు బల్లె ♦ మవనిపై నిడి తండ్రి శ్రీపాదముల నమ ♦ స్కృతి యొనర్చి
'గుఱుతింపు నీమాంజు ♦ శిరమన్న' ఁడు పుత్రకుని ముద్దాడి యె ♦ త్తుకొని సింహ

గీ॥ పీఠమెక్కించి తిలకంబు ♦ పెట్టి రాజు సలిపి నిజపుత్రయుగము దే ♦ శమును వీడి
యరుగుమనిపంపెఁ; నంతఁ గా ♦ లాంబువాహ భూరి గంభీర రుతిని హ ♦ మీరవిభుఁడు

సీ॥ "తఱుచుగా వేఁటల ♦ కరుదెంచునని స్వాద్రి నీమాటవుల నేను ♦ జేరియుంటిఁ;
బందిఁ దఱుముకొంచుఁ ♦ బరివారములు లేక మూంజుఁ డొక్కఁడె వనం ♦ బునఁ గనఁబడె;
నడిగె "నీవెవ్వఁడ" ♦ వని నన్ను; "నీవెవ్వఁ"డని యంటి; "మూంజుఁడ" ♦ నని నంత
దల నాదు ఖడ్గధా ♦ రల నూడి యిలరాలెఁ; గుంతంబుకొనఁ దలఁ ♦ గ్రుచ్చి యొత్తి

గీ॥ శీఘ్రముగ నీపదంబులు ♦ చేరవచ్చి నాఁడ" నన నెల్లరపుడు సం ♦ తసము నొందె;
రిట్టు లఱువదియును నాలు ♦ గేండ్ల దాఁకఁ బాలన మొనర్చె నతఁడు మే ♦ వాడ సీమ.

చ॥ అతని కుమారుఁడున్, మనుమఁ ♦ డౌ లఘుఁ, డవ్వల రాజు లాచు శా
శ్వత బహుళాభివృద్ధి కొన ♦ సాగఁగ నేలిరి దేశమున్; లఘు
క్షితిపతి 'జావురా' ఖనుల ♦ సీసము వెండియుఁ దామ్రమాది ధా
తుతతులు త్రవ్వఁజేసి తటి ♦ తో ధనరాసులఁ జేర్చె మెండుగన్. 68

మ॥ జనకుం డాడిన యొక్కమాటకయి త ♦ త్సామ్రాజ్యమున్ దాని ప
జ్జను లావణ్య నిధానమై వెలయు హం ♦ సాదేవినిన్ వీడి త
మ్ముని రారాజు నొనర్చి భీష్మచరిత ♦ మ్మున్ దాఁ బ్రదర్శించెఁ జం
❁ డనృపుం డీలఘురాజు పుత్రుఁడు ప్రచం ♦ డ ప్రాభవోద్దండుఁడున్. 70

క॥ ముకుళుఁడు లఘురాజు కుమారకుఁ; డాతని వెనుక నేలె ♦ రాజ్యము; తత్పు
త్రకుఁడగు విదళిత రిపుహస్తికుంభుఁడౌ కుంభనరప ♦ తి శ్రేష్ఠుండున్. 70

❁ Discussing with Chonda his (Laghu's) warlike pilgrimage to Gya, from which he might not return, he sounded him by asking what estates should be settled on Mokul. "The throne of Chittor" was the honest reply; and to set suspicion at rest, he desired that the ceremony of installation, should be performed previous to Lakha's departure. Chonda was the first to pay homage and swear

మ॥ జనముల్ మెచ్చఁగ నేఁబదేండ్లుగను రా ♦ జ్యంబేలి; మేవాడ్ క్షి
త్రిని నయ్యేన్బది నాల్గు కోటలను ద్వా ♦ త్రింశ న్మహాసాధ్వసం
తనిచే నిర్మిత మయ్యె; నన్నిఁటఁ గడుఁ ♦ దార్ఢ్యంబు నై శాల్యముఁ
గాని యవ్వీరవతంసుపేర నిలుచుఁ ♦ గుంభల్ మియర్ నాగ్నముఁ. 51

సీ॥ మాళవపతి మహ ♦ మ్మద్ ఖిల్జి వార్ధి తరంగముల్ వలెఁ [illegible] ♦ [illegible]
గొలువ ఘూర్జరరాజుఁ ♦ గూడి దండెత్తిరా నొకలక్ష యు [illegible] ♦ [illegible]
పదునాల్గువేలు కా ♦ ల్బలముతో నరుదెంచి యెదిరించి వారి [illegible] ♦ [illegible]
ధరణీశుఁ దనరథ ♦ స్తంభంబునకుఁ గట్టుకొనుచుఁ [illegible] ♦ [illegible]

గీ॥ కాపుగా సైన్యముల నిచ్చి ♦ కానుక లిచ్చి తగిన [illegible] నిచ్చి [illegible] ♦ [illegible]
యెడఁదఁ గరుణకుఁ జోటిచ్చి ♦ విడిచి పుచ్చెఁ గుంభరాణా సమాను [illegible] ♦ [illegible]

⊛ మ॥ తన సంపూర్ణ జయంబుఁ దెల్పఁగ జయ ♦ స్తంభంబులఁ [illegible]
పును సూచింపఁగఁ గోవెలల్ నిలిపె నా ♦ బూ [illegible]

---

obedience and fidelity to his future sovereign reserving as the recompense of his renunciation, the first place in the councils and stipulating that in all grants to the vassals of the crown, his symbal (the lance) should be superadded to the autograph of the prince. In all grants the lance of Saloombra still preceeds the monogram of the Rana. "Annals of Mewar"

⊛ The only thing in India to compare with this is the Kutub Minar at Delhi, but though much higher, it is of a very inferior charactor. This column is one hundred and twenty two feet in height, the breadth of each face at the base is thirty five feet and at the summit, immediately under the cupola, seventeen feet and a half. It stands on an ample terrace, forty two feet square. It has nine distinct stories, with openings at every face of each storey.........While the Sun continues to warm the earth so long may the fame of Khoombo endure. Seven years had elapsed beyond fifteen hundred when Rana Khoombo placed this ringlet on the forehead of chittor. Sparkling like the rays of the rising Sun is the toran, rising like the bridegroom of the land.............................What does it resemble which makes chittor look down on Meru with derision. Again what does Chutterkot resemble from whose summit the fountains are overflowing; the circular diadem on whose crest is beauteous to the eye; abounding in temples to the Almighty planted with odoriferous trees to which myriads of bees resort and where soft zephyrs love to play. This impregnable fortress was formed by Maha Indra's own hands. "Annals of Rajasthan."

బున; వ్యాఖ్యానమొకండు వ్రాసి యనయం ♦ బుల్ గీత గోవిందముల్
జను లాబాలము నేర్వఁజేసెఁ గవితా ♦ సంద్రైక సంధాతయై.

గీ॥ కలముచేఁ గత్తిచే రెండు ♦ గతులఁ గీర్తికాంతఁ గొలిచిన మేటి భూ ♦ కాంతు లుంరు
నింత దొడ్డవాఁ డున్నవాఁ ♦ డే యటంచు క్షోణిజనులెన్న మనియె నా ♦ కుంభనృః

సీ॥ సాధ్వి మీరాబాయి ♦ సౌజన్యధన్య కుంభవసుధరాధీశు ♦ పట్టమహిషి;
జగదేక పావిత్ర్య ♦ సంపద కిలేమ పర్యాయపదము; గో ♦ పాలకృష్ణు
నమగుఁలు తలఁచి భ ♦ క్త్యావేశమునఁ బొంగి యమృతగీతములు పె ♦ క్కాలపించెఁ;
దన్మాధురికి సాక్కి ♦ తలలూచి యాతల్లి స్మరియింపనట్టి య ♦ న్నరులు లేరు;

గీ॥ ద్వారకాపురి మొదలుగా ♦ వారణాసి వఱకు దేవాలయముల గో ♦ పాలదేవుఁ
గూర్చి కీర్తించి యాయమ్మ ♦ కూరుచున్న చోటులను నేఁటికిని గూడఁ ♦ జూపుచుం

మ॥ చరితార్థుండగు కుంభు పౌత్రుఁ డవలన్ ♦ సంగ్రామసింహుండు భూ
వరుఁడయ్యెన్; రణమన్నఁ బండుగవలెన్ ♦ భావించు శౌర్యాఢ్యుఁడీ
పురుషశ్రేష్ఠుని కాలమం దరిచయం ♦ బుల్ వచ్చె జాక్సార్టిస్
సరసన్ వెల్గెడు క్రూర ముష్కర తురు ♦ ష్కస్థాన మందుండియున్.

శా॥ చెంగిస్ఖాను కుమార్తె సంతతి జనిం ♦ చెన్ ముందు తైమూరు; స
ర్వాంగీణ స్ఫుటశక్తితో సమరఖం ♦ డాధీశుఁడై, దానఁ దృ
ప్తింగాంచంగనుబోక భారతమహా ♦ దేశంబునున్ గెల్చె; స
త్సంగుం డీతని రాజ్య మింతని వచిం ♦ చన్ జాల రెవ్వారలున్.

శా॥ "తైమూర్నామ" ప్రపౌత్రుపౌత్రుఁ డతిశి ♦ ష్టస్తుత్య సౌజన్య లీ
లామందారము ద్వాదశాబ్దముల కా ♦ లంబందె "బేబర్" నృపుం
డై మోగల్క్షితి నేలఁబూని రిపుగో ♦ త్రాధీశులన్ దాఁకి యు
ద్దామప్రౌఢిని వారిఁ బోఁదఱిమి సం ♦ స్థాపించెఁ దద్రాజ్యమున్.

సీ॥ "జాక్సార్టిసు శ్రే ♦ ష్ఠతమంబె కాని జాహ్నవియొ! లోకైక పూ ♦ జ్యతకు తావు!
టర్కి ప్రశస్తమం ♦ డల మౌను గాని యార్యావర్త మమృత ర ♦ సాత్మకంబు!
సమరఖండ మతియో ♦ గ్యమ కాని ఢిల్లీపురము స్వర్గమునకు స్వ ♦ ర్గమగు తావు
తురకలు స్వజనులౌ ♦ దురు కాని భారతప్రజలు లోకోత్తర ♦ ప్రాభవాంకు!

గీ॥ ఇంటనుండిన విశ్రాంతి ♦ నొసఁగుఁ గాని రామమాంధాత లేలిన ♦ భూమి గెలువ
ఘనతరైశ్వర్యములు గల్గి ♦ గణన గల్గు" ననుచు బేబరు దండెత్తి ♦ యరుగుదెంచె.

శా॥ ఆకాలమ్మున ఢిల్లిపట్టణనృపుం ♦ డా యిబ్రహీంలోడి తా
నాకర్ణించుచు వీనిరాక దశల ♦ త్రాసికినుల్ త్రస్తస్థలం
బాకంపింపఁగఁ జేరవచ్చి యని సే ♦ యన్ జొచ్చె; బేబర్విభుం
డాకాలాంతకునట్లు శాత్రవులఁ జెం ♦ డాడెన్ మహోదగ్రుఁడై. 80

మ॥ గడియల్ మూఁడగు నంతలో రణము త ♦ గ్గన్ సాగె; నా యిబ్రహీం
పడియెన్; సేనలు భిన్నభాండగతులన్ ♦ బ్రాపించె; బేబర్ మహీం
ద్రుఁడు ఢిల్లీపురి నాక్రమించుకొనె; హిందూదేశ సర్వస్వ మ
ప్పుడు దాసోహమటంచుఁ దత్పదయుగం ♦ బున్ గొల్చె నిర్వీర్యమై. 81

మ॥ అరులన్ గెల్చుచు సార్వభౌముఁడయి రా ♦ జ్యంబేలి సంగ్రామభూ
వరు సంగ్రామతలంబునన్ గెలిచి మే ♦ వాడ్దేశమున్ జెందఁగా
నురు మత్తద్విపరాజ వీర్యులగు నా ♦ యోధుల్ తనున్ గొల్వఁగా
నరిగెన్ బేబరు; సూర్యవంశమణి యు ♦ ద్ధాయత్తుఁడయ్యెన్ వడిన్. 82

సీ॥ డోంగరీశుఁడు బలో ♦ త్తుంగుం డుదయసింగు, రత్నసింహుఁడు సలుం ♦ బ్రా విభుండు
రణమల్లనృపుడు మా ♦ ర్వారు నాయకమాళి, మేత్రావిభుండగు ♦ క్షేత్రసింగు
ఝాలానృపాలుఁ డు ♦ జ్జయసింగు సోనెగుర్జమహీంద్రుఁడైన యా ♦ రామదాసుఁ
డల ప్రమరుండు గో ♦ కులదాసు చంద్రభానుండు మాణిక్యచం ♦ ద్రుఁడు. శిలాదుఁ
గీ॥ డును హుసేనిబ్రహీంషాహి ♦ తనయుఁ డొకఁడు స్వామి సంగ్రామసింహు వెం ♦ బడినిబోరి
"చచ్చుటో గెల్చుటో వేఱు ♦ జాడ లే"దటంచు సేనలతో వచ్చి ♦ రని దొనర్ప. 83

సీ॥ రెండువాహినులు కా ♦ ర్తికశుద్ధపంచమి నాబయానాప్రాంత ♦ మునఁ గలిసె;
రాజపుత్రులు మృగ ♦ రాజులట్టులు దాఁక యవనసేనలు వెన్క ♦ కరుగఁ జొచ్చె;
బేబ రాగ్నేయాస్త్ర ♦ వితతిఁ బ్రయోగించె; హైందవాశ్వికకోటి ♦ యడ్డె దానిఁ;
బులులమాడ్కిని రాజ ♦ పుత్రవీరులు ముందు దూఁకి డీల్పఱచిరి ♦ తురకదండు;
గీ॥ తనబలముఁ దూఁచుఁ; గెలుపుకై ♦ కనులు వాచు; నాత్తతతి నేచు; దిగ్గన ♦ నట్టె లేచు;
విసివి తలరాచుఁ; జేతులు ♦ వెలికిఁ జాఁచు; నకట! బేబ రెవ్వఁడు గాచు ♦ ననుచుఁ జూచు!

గీ॥ స్వామి పదసీమఁ దెగి నిజ ♦ ప్రాణమైన ధారపోయు పవిత్ర హైం ♦ దవులయందు
నకటకట! శిలాదుఁడు గాక ♦ యన్నము దిను నాతఁడెవఁడు స్వామిద్రోహ ♦ మాచరించు!

గీ॥ కడపటి దినంబు నిరుమొనల్ ♦ గలిసి నపుడు బలముతో శిలాదుండు జే ♦ బరును గలిసె;
నని తుములమయ్యెఁ; బెక్కు గా ♦ యములు తగిలి యవల సంగ్రాముఁ డరిగెఁ; సై ♦ న్యములు విఱిగె.

మ॥ కడుఁదీక్ష్ణంపుఁ బిరంగిగుండొకఁడు మో ♦ కాలన్ బ్రవేశించె; మం
డెడు నుగ్రింపుఁ దుపాకి సోఁకి కను లూ ♦ టన్ జెందె; నెమ్మోనిపైఁ
బొడమెన్ గాయములెన్న; దిట్లు రుధిర ♦ మ్మున్ జిమ్మి పుష్పించి యుం
డెడు బంధూక మహీజమున్ దెగడె క్షో ♦ ణీనేత సంగ్రాముఁడున్.

మ॥ చనఁ జిత్తూరికి గెల్పులేకయని బు ♦ స్సాప్రాంత మందుండె; న
ప్పెనుగాయంబులఁజేసి శక్తిచెడి ని ♦ ర్వీర్యంబునై దేహ మ
జ్జననాథేశ్వరుఁ డొక్కవత్సరమునన్ ♦ స్వర్గస్థుఁడయ్యెన్ విక
ర్తనుఁ డస్తంగతుఁడైన కైవడిఁ బ్రజల్ ♦ దైన్యంబునన్ గ్రుంగఁగన్.

క॥ అరిరాజాంతకుఁడై బేబరు సంగర జయము నొంది ♦ భారత ధరణీ
శ్వరులకును రాజరాజయి పరిపాలింపందొడంగె ♦ వసుధా తలమున్.

చ॥ ఒకసమయంబునందు హుమ ♦ యూనును వ్యాధియు సోఁకి యంతకం
తకుఁ జెలరేగ; బేబరును ♦ "సన్గొని నాసుతుఁ గావు దేవ" యం
చకుటిలబుద్ధి వేఁడుకొనె; ♦ నట్టులె వ్యాధియు వాని సోఁకి పు
త్రకుఁడును వ్యాధిఁబాసె; నొక ♦ రాతిరి ప్రాణము వాసె బేబరున్.

క॥ ఘనశౌర్యుఁడు సంగ్రాముని వెనుక నతని సుతులు రత్న ♦ విక్రమసింహుల్
మనుజేంద్రులై మహీతలమును బరిపాలించి రధిక ♦ మోదముతోడన్.

---

§ On the 16th March the attack commenced by a furious onset on th centre and right wing of the Tartars and for several hours the conflict wa tremendous. Devotion was never more manifest on the side of the Rajpu attested by the long list of noble names amongst the slain as well as the bulleti of their foe, whose artillery made dreadful havoc in the close ranks of the Rajpu cavalry, which could not force the entrenchments, nor reach the infantry whic defended them. While the battle was still doubtful, the Tuar traitor, who led th van went over to Baber and Sanga was obliged to retreat from the field which i the onset promised a glorious victory; himself severely wounded and the choice of his chieftains slain. Sanga Rana was of the middle stature but of great muscula strength. He was celebrated for energetic enterprise, of which his capture c Muzaffar, King of Malwa, in his own capital is a celebrated instance; and hi successful storm of the almost impregnable Rinthum-bhor, though ably defende by the imperial general Ali, gained him great renown. Had he been succeded b a prince of his foresight and judgment, Baber's descendants might not hav maintained the sovereignty of India. A cenotaph long marked the spot where th fire consumed the remains of this celebrated prince. "Annals of Mewar.

మ॥ అనలాస్త్రంబులు వాడినన్ జయము త ♦ థ్యంబంచు నావిక్రముం
డును గొన్నింటిని దెచ్చె; వీరభటులెం ♦ తో మూర్ఖులై "వీనిఁ జే
కొన మశ్వంబుల నుండియున్ దిగము నీ ♦ కున్ గూర్చు నెవ్వారినై
న నియోగింపుము వీనిఁబూన్ప" నని మం ♦ దప్రజ్ఞులై యాడుచున్, 92

చ॥ పెడమొగమైన నన్యులను ♦ విక్రముఁడున్ నియమించె; సేనలున్
జెడ నిరుపాయులై యొకరి ♦ నిన్ మఱియొక్కరు మెచ్చకుండ; నీ
దుడుకుఁదనం బెఱింగి 'బహ ♦ దూర'ను ఘూర్జరదేశ భర్తయున్
వెడలె మహాచమూతతులు ♦ వెంటఁ జనంగను జిత్తురిన్ గొనన్. 93

మ॥ తమ శత్రుండొకఁ డిప్డు చిత్తురిపయిన్ ♦ దండెత్తునన్ మాట శ్రో
త్రములన్ సోఁకిన రాజపుత్రనృపులున్ ♦ జాదవ్వ లందుండి సై
న్యములన్ దోడ్కొని వచ్చి రొండొరువు లం ♦ తర్భేదముల్ లేక; డెం
దములన్ జిత్తు రనంగ నెంత యభిమా ♦ నం బున్నదో వారికిన్! 94

సీ॥ రౌద్రకేసరి కేస ♦ రముల నువ్మెలలూఁగు నతిబలాఢ్యులు దేవ ♦ రాధిపతులు
కులపర్వతముల డీ ♦ కొని పిండిగాఁజేసి యంబుధిఁ గలుపు ఝూ ♦ లావనీంద్రు
లుంకించి తాఁకిన ♦ నుర్వీతలంబు పై కెగిరించు సోనెగు ♦ క్షత్రేశ్వరులును
ఫాలాక్షుతో మెడ ♦ పట్టులు పట్టి గెల్వంగఁ జాలిన హార ♦ వంశ్యమణులు

గీ॥ జగము సర్వసంహారము ♦ సలుపఁ గలుగు నసమ శౌర్యులు చోండావ ♦ దన్వయులును
నడచు సంద్రంబు లనఁగ సై ♦ న్యములఁ గొనుచు వచ్చి చేరిరి చిత్తూరు ♦ పట్టణమ్ము.

గీ॥ పదము వెన్క మఱల్పని ♦ పటు పరాక్ర మైకధన్యులు గొలువ సు ♦ రేశమల్లు
సుతుఁడు భాగ్జీ తరలివచ్చె; ♦ నితఁడు బాడబానలముఁ బొఱ్ఱమింగు మ ♦ హాభుజుండు.

గీ॥ అఖిల జగములలోని శౌ ♦ ర్యంబు ముద్దచేసి దుర్గంబునిండ నుం ♦ చినను గాని
క్రూరులగు పరంగుల పిరం ♦ గులకు ముందుఁ దూఁచుకొన రాయి నిలుచుట ♦ దుర్గభంబు.

సీ॥ లాబ్ఖిఖాన్ బిరుద మ ♦ లంకరించెను ప్రోడ గోతులు త్రివ్వించి ♦ నూరి మందు
వహ్ని రవుల్ కొల్పి ♦ పగిలించె; నితఁడు బహదూరుశాహి సే ♦ వలను దనుపు
పోర్చుగీసు పరంగి; ♦ మునుపు వాస్కోడిగామా వెంట నరుదెంచె; ♦ నూను గుణము
పరగించి యగ్నిష ♦ ర్వతము పొంగినయట్లు పొంగించి బహునర్గ ♦ ములను గూల్చె;

గీ॥ వైరి దుర్భేద్యమైన చి ♦ త్తూరుకోట దక్షిణపు గోడ పగిలి రం ♦ ధ్రంబు పడియె;
❀ నూర్జిత జగన్నుత పరాక్ర ♦ మార్జునుం డరాతులను దాఁకి యర్జున ♦ రావు మడిసె.

గీ॥ ఐదు వందలు హారవంశ్య ♦ లతని తోడఁ బడిరి; మధ్యాహ్నమార్తాండు ♦ పగిది మండి
యరులఁ దాఁకి దుర్గారాయఁ ♦ డస్తమించె సఖుల చోండావదన్వయు ♦ లనుసరింప.॥

గీ॥ అవల దేవరభటులు ఝూ ♦ లాన్వయులును జీవము లొసఁగి; రంత భా ♦ గ్జియు వచ్చి
ప్రళయకాలాంతకునిఁబోలు ♦ భటులఁ గూడి కదన మొనరించి పండె నా ♦ గండిదండ.

సీ॥ తరువాత రాజమా ♦ తయు జవాహిరిభాయి రాఠోడుసుత తను ♦ త్రాణ ఖడ్గ
ములనూని యాస్థలం ♦ బునఁ బోరి మడిసె; నవ్వేళఁది క్కిరి జరి ♦ త్రల సువర్ణ
పరమాక్షరముల వా ♦ సిరి పూజ్యు లాదినం; బంతలో దుర్గమా ♦ వంత యవల
విడిగె; లోపలి వీర ♦ వరుల సంఖ్యయుఁ దగ్గె; నుదయసింహకుమారుఁ ♦ డొకఁడు తప్ప

గీ॥ రాజవంశ మంతయు రణా ♦ గ్రమున ద్రుస్గె; నతని సురధాని రాయల ♦ కప్పగించి
వెలికి దాఁటించి మిగిలిన ♦ వీరులొక్క స్థలము చేరిరి కార్య ని ♦ శ్చయము కొఱకు.

సీ॥ గందపుఁ జెక్క మంచి చె ♦ క్కల నొక్క ప్రోవుగాఁ గూర్చి తైలము పోసి ♦ కుప్పలుగను
గర్పూరరజము పైఁ ♦ గప్పి యగ్ని రగిల్చి వెలఁదులు పదమూఁడు ♦ వేలమంది
జలకంబు లాడి దు ♦ వ్వలువలు సొమ్ములు దాలిచి పూచిన ♦ తంగేడు లటు
వెడలి పెండ్లికిఁ బోవు ♦ విధమున గుంపులై చిఱునవ్వు మోముల ♦ సిరుల నింప

గీ॥ బంగరు సలాక లట్టు పా ♦ వకునిఁ జొచ్చి; రీవెలఁదులఁ గర్ణావతీ ♦ దేవి నడిపె;
నామె యుదయసింహకుమారు ♦ ననుఁగుఁ దల్లి మృగయార్జునరాయని ♦ తోడఁబుట్టు.

మ॥ తమ కాంతామణులెల్ల వహ్నిఁ బడి భ్రమం ♦ దఱ దేవరస్వామి దు
ర్గమునందుండిన యోధులన్ గొనుచు సూ ♦ ర్యద్వారమున్ దీసి సిం
హముమాడ్కిన్ వెలిదూఁకి శాత్రవులు చీ ♦ కాకొంద వర్తించి సై
న్యములన్ దానును నిర్విశేషముగ నం ♦ తంబొందె నవ్వేళలో. 103

❀ Rao Arjun was this prince, who was blown up at the Chitore boorj. The Boondi bard makes a striking picture of this catastrophe in which the indomitable courage of this prince is finely imagined "Seated on a fragment of the rock disparted by the explosion of the mine, Arjun drew his sword and the world beheld his departure with amazement.

"Annals of Rajasthan"

⊕ చ॥ దురము భయంకరంబగుచు ♦ దుర్గము నిల్వదటంచుఁ దోఁచు ముం
దర, నవరత్న సంతతులు ♦ దాఁచిన తోరము, రాజ్ఞి, ఢిల్లి భూ
వరు కడ కంపెఁ; గష్టములు ♦ వచ్చిన యప్పుడు రాజపత్ని లీ
కరణి నొనర్చి సాయమును ♦ గాంచుట వాడుకయై తనర్చెడున్. 104

శా॥ వీరుల్ ముప్పదిరెండు వేలు సమరో ♦ ర్విన్ వ్రాలి ప్రాపించి ర
వ్వీరస్వర్గము; దుర్గమున్ యవనభూ ♦ భృన్మాళియున్ జొచ్చి శౌ
ర్యారూఢిన్ నివసించె; నంతటను "సై ♦ న్యంబున్ మఱల్పించి చి
త్తూరు వీడు"మటంచు వచ్చెను హుమా ♦ యూన్ పాదుషా యాజ్ఞయున్. 105

సీ॥ పరిసరగ్రామ సం ♦ వాసినులగు వెలందులు వేయిమంది యా ♦ తోరము నొక
కనకపుం బళ్లెరం ♦ బున నుంచి పూవు లక్షతలుచు బెట్టి పూ ♦ జల నొనర్చి
నడచుచు వెళ్లి యం ♦ దఱు ఢిల్లిఁ జేరిరి; హుమయూను వంగదే ♦ శమున నుండె;
నటకేగి దర్శించి; ♦ రతఁడు హర్షించి హస్తమున రక్షాబంధ ♦ నము నొనర్చి
గీ॥ "సారస దళాక్షులార! యీ ♦ తోర మంది నపుడె కర్ణావతీదేవి ♦ కన్ననైతి;
నామె నాచెల్లె; లుదయసిం ♦ గల్లుఁడయ్యె; వారి సేమమె నా సేమ ♦ మై రహించు. 106

గీ॥ భువన వంద్యుండు సంగ్రామ ♦ భూపమణికి ముందు మాతండ్రి కూర్చిన ♦ కుంద దీఱ
నతని దేవేరిని గుమారు ♦ నాదరించి నా మొగల్ వంశమును బావ ♦ నం బొనర్తు. 107

⊕ The Rajpoot dame bestows with the Rakshi the title of adopted brother and while its acceptance secures to her all the protection of a Cavaliar Servante, scandal itself never suggests another tie to his devotion. He may hazard his life in her cause, and yet never receive a smile in reward. for he cannot even see the fair object, who, as brother of her adoption, has coustituted him her defender... ... ... The acceptance of the pledge and its return is by the katchli or corset of simple silk or satin or gold brocade and pearls. In shape or application there is nothing similar in Europe and as defending the most delicate part of the structure of the fair it is peculiarly appropriate as an emblem of devotion. A whole province has often accompanied the katchli and the monarch of India was so pleased with this courteous delivery in the customs of Rajasthan on receiving the bracelet of Karnavati which invested him with the title of her brother and uncle and protector to her infant Udai Singh, that he pledged himself to her service "even if the demand were the castle of Rinthumbhor." Humayun proved himself a true knight and even abandoned his conquests in Bengal.

"Annals of Mewar."

గీ॥ అఖిల నృపులకుఁ బాదుషా ♦ యనుటకన్న రాజపుత్ర మహాదేశ ♦ రాజమ
కన్న యనుటయె కడు గౌర ♦ వాస్పదంబు; పయనమై వత్తు; బహదూరు ♦ ష

మ॥ స్ఫురదిందీవరనేత్రలార! యిఁక నా ♦ పుణ్యాంబు వర్ణింపఁగాఁ
దరమే! నేఁటి విపత్తు దీర్చుటకు నిం ♦ ద్రప్రస్థమేయైన భా
గ్య రమాక్రాంతము నాదు రాజ్యమయినన్ ♦ గాదేని నాప్రాణ మ
ప్పరమోత్కృష్టగుణాఢ్య పాదముకడన్ ♦ భక్తిన్ సమర్పించెదన్."

మ॥ అని శీఘ్రమ్ముగ వచ్చి చూచి "యిటఁ గా ♦ ర్యం బంతయున్ మించిపో
యెను; దుర్గం బరిచేతఁ జిక్కెను; బలం ♦ బెల్లన్ నశించెన్; కృపా
ఖని నన్గోరిన దొడ్డతల్లియగు నా ♦ కర్ణావతీదేవి యే
మని చింతించెనొ; మందభాగ్యునకు నే ♦ లా దక్కెఁ దత్సేవనల్.

మ॥ అకటా! సూర్యుఁడు వంశకర్తయఁట; శ్రీ ♦ రాద్ధిన్ వలెన్ బూజ్యమై
యకలంకంబగు గొప్పవంశమట; ధ ♦ న్యాత్ముండు సంగ్రామసిం
హు కుటుంబంబఁట; సుంత సాయపడఁగా ♦ నొక్కింత తావున్నఁ బా
యక మత్కీర్తి వెలింగియుండుఁగద బ్ర ♦ హ్మాండైక సుస్థాయిగన్.

సీ॥ "ఆతల్లిమాటు త ♦ దాత్మజుఁ గొలిచి దేహము ధన్య మొనరింతు" ♦ నని త
'చిత్తూరుపురి విస ♦ ర్జించి ఘూర్జర మేగు' మని బహదూరుషా ♦ కాన తి
నామూర్ఖుఁడు తదాజ్ఞ ♦ నొదలఁదాల్పక సమర సన్నాహముల్ ♦ జరుపఁ
బాదుషా తుదిలేని ♦ బలములతో దుర్గమును నాల్గువైపుల ♦ ముట్టడించె;
గీ॥ నామహాసేనఁ జూచి భ ♦ యంబు లేచి నీరు పోఁకు నుప్పటులఁ గ ♦ న్పింప
బలముతో బహదూరు; మాళ్వమును ఘూర్జరము హుమాయూన్ జయిం
[మ

గీ॥ వెదకి విక్రమసింహుని ♦ విభుని జేసి యాహుమాయూను ఢిల్లీకి ♦ నరిగె; విక్ర
మావనీశుని పిదపఁ బ్ర ♦ జాళు లెల్లఁ బృథ్వివిభుని జేసిరి వన ♦ వీరసింహు

సీ॥ జననంబు క్రూర ము ♦ ష్కర తురుష్కకులంబు! భావమో రాజ్య సం ♦ ప్రా
ప్రాయమో సకలప్ర ♦ పంచంబు తనదని పోరాడ వలసిన ♦ పూర్ణ వయసు
నరిది రాజస్థాన ♦ మాకర్షకము! కాని రాణి యర్థింప సా ♦ భ్రాతృ మహా
వంగభూమిని దన ♦ పనిమాని యొకవేయి మైళ్లీగు దెంచి ధ ♦ ర్మము వరించి

గీ॥ స్వకులు బహదూరు శిక్షించి ♦ పంచి దేశమందు భయమును డించి సౌ ♦ ఖ్యంబు నించి
పట్టిచేతుల వెనుకకు ♦ వచ్చె! నెట్టి సరళ హృదయుండో! హుమయూను ♦ చక్రవర్తి!

సీ॥ వనవీరనృపుఁడు పా ♦ లన మశాత్రవముసేయ నుదయసింహుఁ గూ ♦ ల్పను దలంచెఁ;
బన్నా యనెడి దాది ♦ ముందెట్లొ సడివట్టి యొకపూలబుట్టలో ♦ నుదయసింహు
నుంచి భటులచేత ♦ నూరివెల్వల కంపెఁ; దనపుత్రు నుంచెఁ ద ♦ త్స్థానమందు;
వనవీరుఁ "డుదయసిం♦హుని జూపు"మని వచ్చెఁ; సతి నిజాత్మజుఁ జూపె; ♦ నతఁడు పొడిచెఁ;

గీ॥ బుత్రశోకము దిగమ్రింగి ♦ పన్న వెడలి స్వామి నొకనుంచి దేశదే ♦ శములు తిరిగి
వర్తకుం 'డసాసా' కడ ♦ వానిఁ జేర్చి సకలలోకైక విఖ్యాతి ♦ సంతరించె. 115

క॥ తను నెంత కాచి కుడిపినఁ దనసుతుఁ బరుసుతుని కొఱకు ♦ దారుణ ఖడ్గా
బునఁ జీల్చఁ గనిన వెలఁదులఁ వినియుంటిమె! పన్నఁ దప్ప ♦ వేఱొకదానిన్. 116

మ॥ వనవీరుండు ప్రజావిరుద్ధముగ భూ ♦ భాగంబుఁ బాలింపఁ దీ
రని కష్టాంబుధిలో మునుంగుచు జన ♦ వ్రాతంబు సంగ్రామసిం
హునిపుత్రుం డతిదూరగుం డుదయసిం ♦ హున్ దెచ్చి చిత్తూర్పురం
బున రాణా నొనరించెఁ బూర్వవిభవం ♦ బున్ నిల్పఁ గాంక్షించుచున్. 117

§ మ॥ సమరోత్సాహము లేదు; విక్రమకళా ♦ సంపత్తియున్ లేదు; దు
ర్దమధైర్యోన్నతి లేదు; చిత్తురుమహా ♦ రాజ్యంబుఁ బాలింపఁ బూ

---

§ Rana Udai Singh ascended the throne in A. D. 1541-1542.

... ...

"Woe to the land where a minor rules or a woman bears sway" explains the last of the great bards of Rajasthan; but where both were united as in Mewar, the measure of her griefs was full. Udai Singh had not one quality of a sovereign; and wanting martial virtue, he was destitute of all. Yet he might have slumbered life away in inglorious repose during the reign of Humayun or the contentions of the Pathan usurpation; but unhappily for Rajathan, a prince was then rearing, who forged fetters for the Hindu race, which enthralled them for ages; and though the corroding hand of time left but their fragments, yet even now though emancipated, they bear the indelible marks of the manacle; not like the galley slaves, physical and exterior; but deep mental scars, never to be effaced. Can a nation which has run its long career of glory be regenerated? Can the soul of the Greek or the Rajpoot be reanimated with the spark divine, which defended the Kangras of Chitore or the pass of Thermopylae? Let history answer the question.

"Annals of Mewar"

జ్యమయా సద్గుణమొక్కఁడేనియు రహిం ♦ చన్ బోదు; వైయాఘ్రుగ
ర్భమునన్ మేకవిధంబునన్ బొడమె సం ♦ గ్రామేంద్రు గర్భమ్మునన్. 118

❁ మ॥ ఉదయాస్తాచల మధ్యగంబగు జగం ♦ బుబ్బ్రూఁతలూఁగించె బె
ట్టిదుఁడా పుత్రుఁడు; ఘోర సంగర కిరీ ♦ టిప్రాయుఁడై కీర్తిసం
పద నార్జించెను దండ్రి; యెట్లెతఁడు మే ♦ వాడ్రాజ్య మందారశా
ఖిఁ దినంజొచ్చిన పుష్పియట్లు వాడమిన్ ♦ గీర్తిన్ గళంకించుచున్. 119

చ॥ వరుసగ ముప్పదేండ్లితఁడు ♦ పాలనమున్ బొనరించె; నందులో
నిరువదియైదు శాంతముగ ♦ నెట్టులొ సాఁగె; ననంతరమ్మునన్
దరతరముల్ తపింపఁదగు ♦ దారుణ ఘోర విపత్తు దేశమున్
బొరిగొని గౌరవంబు నుడి ♦ పోవఁగఁజేసె నరుంతుదమ్ముగన్. 120

మ॥ అనఘున్ విక్రమసింహు భూరమణుఁ జే ♦ యన్గ్గి ఢిల్లీపురం
బున కేగెన్ హుమాయూను; వంగమున రా ♦ ణ్మొఘ్యుండు సామంతుఁడై
చను షేర్ఖాను స్వతంత్రరాజ్యమును సం ♦ స్థాపింప యత్నించినాఁ
డను వార్తల్ విని పాదుషా వెడలె సై ♦ న్యాయత్తుఁడై వానిపై. 121

ఉ॥ అంతములేని సైన్యముల ♦ నంబుధి చాడ్పున నిల్పియున్న సా
మంతుని దాఁకి పోరుట ప్ర ♦ మాదకరంబని సంధి గోరి వృ

❁ But the magnitude of the peril confirmed the fortitude of Pratap, who vowed in the words of the bard to make his mother's milk resplendent: and he amply redeemed his pledge. Single handed, for a quarter of a century did he withstand the combined efforts of the empire; at one time carrying destruction into the plains, at another flying from rock to rock feeding his family from the fruits of his native hills, and rearing the nursling hero Umra amidst savage beasts and scarcely less savage men, a fit heir to the prowess and revenge. The bare idea that the son of Bappa Rawal should bow the head to the mortal man was insupportable; and he spurned every overture; which had submission for its basis or the degradation of uniting his family by marriage with the Tartar, though lord of countless multitudes...The brilliant acts he achieved during that period live in every valley, they are enshrined in the heart of every true Rajput, and many are recorded in the annals of the conquerors. To recount them all, or relate the hardships he sustained, would be to pen what they would pronounce a romance, who had not traversed the country where tradition is yet eloquent with his exploits, or conversed with the descendents of his chiefs who cherish a recollection of the deeds of their forefathers and melt as they recite them, into many tears.

"Annals of Mewar".

త్త్రాంతము నంపె; 'షే'ర్ఖాలుఁడు ♦ తానును సమ్మతి చూపెఁ; గ్రుంకెఁ బ్రొ
ద్దంతట; రెండుసైన్యములు ♦ నచ్చట నిల్చెను నిద్ర నొందఁగన్. 122

చ॥ కొసరి కసాయి మేకలను ♦ గొంతులు గోయు విధాన, మాఱియున్
మసఁగిన యట్లు, మృత్యువది ♦ నాలుక సాఁచిన భంగి, ఢిల్లిసై
న్యసమితిపైన వ్రాలి తును ♦ మాడఁగఁ జొచ్చిరి నిద్రవోవుచుం
డు సమయమందె వంగసుభ ♦ టుల్ తమనాథుని యాజ్ఞ పెంపునన్. 123

మ॥ హుమయూ నంతటఁ బాఱె ఢిల్లి దెస; క ♦ త్యుగ్రుండు షేర్ఖాన్ ససై
న్యముగా వెంటను దాఁకె; నేమియును జే ♦ యన్ లేక యందంద మా
ర్గమునన్ జిక్కిన వారిఁ జేర్చుకొని పా ♦ ఱన్ జొచ్చెఁ; బాంచాలదే
శము డాయంగనె రెండుసైన్యములకున్ ♦ సంగ్రామ మయ్యెన్ వడిన్. 124

సీ॥ రణమంచు వినిన మ ♦ రణమంచు బెదరి దిఙ్మార్గంబులకుఁ గొంత ♦ మంది నడువ!
సమద శాత్రవ పరా ♦ గము దృష్టిగతమైన మది కలంగియుఁ గొంత ♦ మంది పాఱ!
విమతసైన్యము దర్శ ♦ నము దండధరదర్శనంబని యడలి కొం ♦ దఱు తొలంగ!
మొదటి పిరంగి చ ♦ ప్పుడయినంతనె గుండె లవిసి నీరయి కొంద ♦ ఱవలి కుఱుక!

గీ॥ నాహుమాయూను త్రోవలో ♦ నడ్డమైన జనులఁ జేరిచి చేసిన ♦ సైన్యమెల్లఁ
జేయి జారిన కడవయై ♦ ఛిన్నమయ్యె! షేరుఖాన్ ఢిల్లిఁ బట్టాభి ♦ షిక్తుఁడయ్యె! 125

మ॥ చమువుల్ లేక మహామహీవలయ రా ♦ జ్యం బూడిపోవంగ నా
హుమయూనున్ వెనువెంటనే తగిలి లా ♦ హోర్ దాకఁ బోనీక సై
న్యములన్ జేకొని, షేరుఖాను తఱిమెన్; ♦ వాడంతటన్ దేశదే
శములన్ గ్రుమ్మరె నెచ్చోటేనిఁ దలదా ♦ చన్ వచ్చు సంచాసతో. 126

మ॥ స్తిమితత్వంబు వహింపకేగి యొకచో ♦ 'షేకల్లి'యన్ బారసీ
క మహాయోగిని గాంచి యాతఁ డడుగం ♦ గాఁ దెల్పె నాత్మీయవృ
త్తముఁ; దత్సన్నిధినున్న వానిసుత "యు ♦ ద్వాహమ్ము గావించుకొం
దు మహాభాగుని వీని నే"నన, నతం ♦ డున్ వాని కిచ్చెన్ సుతన్. 127

సీ॥ ఏలుటకు మహామ ♦ హీతలంబది లేదు! కొలువుసేయఁగ భట ♦ కోటి లేదు!
కాంచనాదిక ధన ♦ గ్రామంబులును లేవు! సముదార దివ్య భో ♦ గములు లేవు!
వసియింపఁగా మేటి ♦ భవనంబులును లేవు! తాల్ప నసర్ఘ్య వ ♦ స్త్రములు లేవు!
వాహ్యాళి యొనరింప ♦ వాహనంబులు లేవు! శ్రమదీఱఁగంట వి ♦ శ్రాంతి లేదు!

గీ॥ కేవలము హుమాయూను వడు♦క్లేశమెంచి మనసు గరగించు సౌజన్య♦మహిమఁ గాంచి
కోరి యర్ధాంగమును బంచు♦కొనియె! నెట్టి పావనాత్మికయో 'హమీ♦దా'వధూటి.

మ॥ వనితన్ యోధులఁ గొంచు యోధపుర భూ♦పాలున్ సమీపింప, వ
ద్దనె నాతండు; జసల్ మియుర్ ప్రభుఁడు పొ♦మ్మంచాడె; మర్వార్ నృపుం
డును బంధింపఁగఁ జూచెఁ; గొన్ని నెల లి♦ట్లున్ జెల్ల రారాజు చే
రెను దూరమ్మున సింధుదేశపు టెడా♦రిన్ దైవమున్ దూఱుచున్. 129

సీ॥ వైశ్వానర జ్వల♦జ్జ్వాలాసమూహంబు చిమ్మి సూర్యుఁడు ప్రకా♦శించుచుండ!
నుర్వీతలంబెల్ల♦నుష్ణాతలూఁగ జృంభించి వాయువు వెల్లు♦వీచుచుండఁ!
సుడికట్టి మండుటి♦సుక లేచి మిన్నంది వ్రాలి పాంథుల ముంచి♦వైచుచుండఁ!
పెక్కుయోజనములు♦వెడలిన నాల్కపైఁ జేర్పఁ జుక్కయు నీరు♦చిక్కకుండ!

గీ॥ నరులు దఱుమంగ! ననుచరు♦లంత మొంద! స్వర్ణసౌధంబుల వసించి♦పరమ సుఖము
మీఱఁదగు నిండుపూలా లె♦డారి యందు నాహమీదాలతాంగి యె♦ట్లరుగ నేర్చె!

గీ॥ రాచఱికమది బరువయ్యె♦రాజమౌళి; కనుచరత్వంబు బరువయ్యె♦ననుచరులకు;
నున్నవారెల్ల బరువైరి♦యొంటియలకు; నొక హమీదా మాత్రము చలిం♦పకయె నిలిచె.

మ॥ హుమయూ నెక్కిన యొంటెయున్ మడిసె న♦త్యుగ్రాతపవ్యాప్తిఁ; గూ
రిమి భృత్యుండని యొంటె నిమ్మనుచు టా♦ర్డిబేగు నర్థించెఁ; గూ
రమతిన్ వాఁడు తిరస్కరించెనె; నిం♦ద్రప్రస్థరాజ్యంబుఁ బూ
ర్ణముగా నేలినమేటి నీరమున క♦న్నన్ బల్చనయ్యెన్ గటా! 132

గీ॥ తురకజేనికిఁ గష్టముల్♦పెఱిఁగెఁ గాని పెక్కు విశ్వయత్నములు స♦ల్పినను గాని
కానరాదయ్యె వట్టివె♦క్కసము తక్క! నిండుదప్పి నార్పఁగ నొక్క♦నీటిచుక్క. 133

గీ॥ చూలుపండిన యాహమీ♦దాలతాంగిఁ జిచ్చుటెండ కెడారిలోఁ♦దెచ్చు టెల్లఁ
బూఁపపిందెల క్రొమ్మావి♦మొక్క నకట! తీవ్ర దావాగ్నిలో నిడ్చి♦తెచ్చుటయ్యె.

సీ॥ తడిలేక యెండి కొ♦ఱను గట్టి నాల్క నాభినిఁ జేర దిగఁగుంజు♦కొనుచుఁబోవ!
నెంతేని జలియించి♦హృదయకోశంబట్టె కుత్తుక కెకతొట్టు♦కొనుచురాగ!
మెదడు నీరసమయి♦ప్రిదిలి పైత్యోద్రేకమునను బ్రలాపసం♦ధిని వెలార్ప!
క్షితితలంబెల్ల భ్రమిం♦గినఁగాని తీరఁబో దనిపించు మరణవే♦దన కలంప!

గీ॥ నున్న కష్టంబు లట్టులే♦యుండ యవనభటులు దాహంబునకు నీరు♦వడయలేక
పిచ్చియెత్తియుఁ గేకలు♦వేసికొనుచుఁ బొఱి రెల్లెడ నిసుకయె♦డారి నడుమ. 135

❁ చ॥ కనిరొక బావి వేఁకువనె ♦ కన్నులపండువు గాఁగ; దాన మో
టనిడి జలంబు దోలెదు నె ♦ డఁగ వడి నెద్దులఁ దోలుకొంచుఁబో
వుసతని కొక్కచోఁ 'బయికి ♦ బొక్కెన వచ్చె'నటంచు మాటలున్
వినఁబడఁబోమిఁ బెద్ద రణ ♦ భేరిని గొట్టు టవశ్యమై తగెన్. 136

సీ॥ అతిదాహమున నోరు ♦ లట్టె తెఱచియున్న జనులు బొక్కెన నూయి ♦ కొనను నిలిచి
నిలువకమున్నె దా ♦ నిపయిన్ బడి జలంబుఁ ద్రావఁబోవఁగ దాని ♦ త్రాడు తెగుచు
బావిలో బొక్కెన ♦ పడె; దానివెంటఁ గొందఱు నూతఁ బడిరి; కొం ♦ దఱు మహోగ్ర
తాపమోర్వక సైక ♦ తస్థలిఁబడి ద్రుగ్గి; రిఁకఁగొంద ఱానూయి ♦ నెక్కి దూఁకి;
గీ॥ రంతఁ గొందఱు చేదితో ♦ యంబుఁద్రావి గుండె బరువెక్కి కూలిరి; ♦ కొంద ఱిట్లొ
'యమరకోట'కు నాఁటి సా ♦ యంతనంబు నడచి కన్గొని రచటి రా ♦ ణా ప్రహారు 137

మ॥ మనుజాధీశుఁడు వారినందఱును స ♦ న్మానించె సౌఖ్యంబెల
ర్పను; నైదున్ బదివందలున్ నలువ దా ♦ పై నింక రెండైన యే
టను నాకార్తిక జీవవారము 'హమీ ♦ దాభానుబీగంబు' పు
త్రుని సీల్గాడె నుదాత్తలక్షణయుతున్ ♦ దుర్వార తేజోనిధిన్. 138

§ శా॥ పెద్దల్ గోత్రజు లక్కుమారకునకున్ ♦ బ్రీతిన్ "మహమ్మజ్జలా
లుద్దీ నక్బరు" నామ ముంచిరి; హుమా ♦ యూన్ పాదుషా చూచి యా

❁ On the fourth day of their retreat they fell in with another well, which was so deep that the only bucket they had, took a great deal of time in being wound up and therefore a drum was beat to give notice to the cassilas when the bucket appeared that they might repair by turns to drink. The people were so impatient for the water that as soon as the first bucket appeared, ten or twelve of them threw themselves upon it before it quite reached the brim of the well by which means the rope broke and the bucket was lost and several feel head long after it. When this fatal accident happened the screams and lamentations of all became loud and dreadful. Some lolling out their tongues rolled themselves in agony on the hot sand while others precipitating into the well met with immediate death. 'Annals of Mewar'.

§ On this Humayun ordered the musk bag to be brought and having broken it on a China plate he called his nobles and divided it among them as the royal present in honor of his son's birth. This event, adds Jowher, diffused its fragrance over the whole habitable world. "Colonel G. B. Malleson C. S. I."

ముద్దుంగుఱ్ఱని కీర్తివల్లి దెసలన్ ♦ బుష్పింపఁ గాంక్షించుచున్
ముద్దుల్ముద్దులు పంచె నాప్తులకు స ♦ మ్మోదమ్ముమైఁ గస్తురిన్.

చ॥ తనుఁ గడుఁజేరఁదీసి తల ♦ దాఁచుకొనన్ నెలవిచ్చి పేర్మి నె
క్కొనఁగ మెలంగు నయ్యసుర ♦ కోటనృపాలునియొద్ద నాత్మమో
హనసతియౌ హమీడను ని ♦ జాత్మజు నక్బరు నుంచి వెంట న
య్యనుచరులేగుదేరఁగఁ బ్ర ♦ యాణమొనర్చె నతండు వెండియుః.

మ॥ త్వరమై నాతఁడు పారసీకమును గాం ♦ ధారంబు కాబూల్వసుం
ధరలన్ జేకొనెఁ గాని రాజ్యము స్థిర ♦ త్వం బూనఁకే సాఁగె; నీ
కరణిన్ దాఁ బదునాలుగేడులు మహా ♦ కష్టంబులన్ బొంది వం
దురె; నీలోపలఁ గొన్నిమార్పు లచటన్ ♦ దోతెంచె ఢిల్లీపురిన్.

మ॥ అల షేర్ఖాన్ బలశౌర్యశోభితుఁడు రా ♦ జ్యంబెల్లఁ గౌశల్యముల్
వెలయన్ బాలనచేసె; వానిపిదపన్ ♦ బృథ్వీశ్వరుల్ చాలదు
ర్బలులున్ గ్రూరులు నౌట రాజ్యమది స్థై ♦ ర్యంబూడెఁ; గొన్నేండ్ల క
వ్వల రాజయ్యె 'సికంద'; రీతఁడు సురా ♦ పానక్రియాలోలుఁడౌ.

మ॥ స్థితి యిట్లుండుటెఱింగి దండుగొని డా ♦ సెన్ దా హుమాయూను; శూ
రతముం డుగ్రపరాక్రమక్రముఁడు బై ♦ రాంఖాను వచ్చెన్ జమూ
పతి; పండ్రెండవయేటనున్న సుతుఁ డ ♦ క్బర్ గూడ నేతెంచె; ను
ద్ధతిమై యుద్ధము సాఁగె ఢిల్లిని సికం ♦ దర్షా చమూపాళితో.

మ॥ కడులేఁబ్రాయపుఁ జిన్నికుఱ్ఱఁడగు న ♦ క్బర్ ముందు నిల్చుండి యె
క్కుడు శౌర్యం బుసిగొల్పి పూన్ప సుభటుల్ ♦ ఘోరంబుగాఁ దాఁకి ర
య్యెడ ఢిల్లీపతి యోడి పాఱె; విజయం ♦ బింపారఁ బట్టాభిషి
క్తుఁడునయ్యెన్ హుమయూన్ నిజాప్తులును సం ♦ తోషించి యుప్పొంగఁగన్.

సీ॥ 'షేర్మండలం'బను ♦ స్నిగ్ధసౌధంబున హుమయూను గూర్చుండి ♦ యొక్కనాఁడు
పొత్తముల్ చదువున ♦ ప్పుడు ప్రార్థనముచేయు కాలంబుఁ దెలుపుచు ♦ గంట మ్రోఁ
వడివడి దిగిరాఁగ ♦ దొడఁగె నాతఁడు; నునుపైయున్నమెట్లపై ♦ నడుగు జాఱెఁ;
బైనుండి క్రిందికిఁ ♦ బడుట గాజువిధానఁ దలయెల్ల వేయి వ్ర ♦ క్కలుగఁ బగిలె;

గీ॥ నవలఁ బంజాబునందున్న ♦ యక్బ రటకు వచ్చె; బదునైదువందలేఁ ♦ బదియు నాఱ
నగు శరత్తున నతనిఁ గ ♦ ల్యాణపురిని ఢిల్లి పతిఁజేసి రుద్యోగు ♦ లెల్లఁ గలిసి.

మ॥ ప్రవిశేషోగ్ర సమగ్రవిక్రముఁడు “బై ♦ రాంఖాను” క్షాత్త్రైకధ
ర్మవిదుం! డాహూమయూనుకోడలు సలీ ♦ మాదేవిఁ బెండ్లాడి బాం
ధవుఁడై యక్బరు బాల్యమూడి తరుణ ♦ త్వం బొందునందాఁక రా
జ్యవిధానంబును నిర్వహింపఁదొడఁగెన్ ♦ సంరక్షకుండై తగన్.

॥ కాశ్మీరమందు సి ♦ కందరుశాహి సైన్యము ప్రోవుచేసి ర ♦ ణంబుఁ గోర,
నచటఁ గాబూలులో ♦ నక్బరు ప్రతినిధి తరుణంబు వీక్షించి ♦ తిరుగఁబడఁగ,
మాళ్వదేశాధీశ ♦ మణి ఢిల్లిపైఁబడు టెప్పు డెప్పుడటంచు ♦ నెగురుచుండఁ,
బులివంటిప్రోడ హే ♦ ముఁడు క్షణక్షణమును దండెత్తిరాఁ గాలు ♦ ద్రవ్వుచుండ,

॥ నల్ల కాబూలుకొఱకేఁగ ♦ ఢిల్లి పోవు; ఢిల్లికై చూడఁ గాబూలు ♦ చెల్లిపోవు;
వెనుక నూయి ముందర గోయి ♦ యనుటయయ్యె శౌర్యధనుఁడు బైరాంఖాను ♦ సైన్యపతికి

॥ తొలుత సికందరుశాహిని గలియుచు బైరాముఖాను ♦ కల్యాణూరన్
స్థలమున నోడింపఁగ నతఁ డలఘుగతి శివాలకద్రు ♦ లందున డాగెన్. 148

॥ లక్ష పదాతి ద ♦ ళంబు కరుల్ వేయి తనవెంట నేతేర ♦ దండు వెడలి
హేముఁ డాగ్రాపురి ♦ కేఁగి చేకొనె దాని; నవల ఢిల్లీపురం ♦ బాక్రమించె;
బైరాముఖానుఁ డ ♦ క్బరు ససైన్యముగ సిద్ధంబైరి పానిప ♦ ట్టంబు నొద్ద;
నుభయసైన్యములకు ♦ యుద్ధం బెసఁగెఁ; దురుష్కులు శత్రుసేన వ్ర ♦ య్యలుగఁజేసి

॥ హేము బంధించుకొనుచు బై ♦ రాముఁ జేర్చి; రతఁడు కారుణ్యమును మాని ♦ యక్బరుఁ గని
“శత్రుశేష ముపద్రవ ♦ సమితిఁ దెచ్చు! శీఘ్రముగ వీనిమస్తంబుఁ ♦ జెండు”మనియె.

శా॥ “నా మేల్గూర్చి వచించు నీనుడిఁ దలన్ ♦ దాల్పంగనౌఁ గాని, యీ
హేముం డోడినవాఁడు; పట్టువడినాఁ; ♦ డీనాఁ డవధ్యుండు; నా
కై మన్నింపు”మటంచు నక్బ రనె; ఖ ♦ డ్గంబెత్తి ఖండించె బై
రాముం డత్తఱి హేముమస్తమిలపై ♦ రాలన్ భటుల్ భీతిలన్. 150

సీ॥ క్షాత్రప్రధాన ని ♦ శాతవర్తనుఁడౌట నావేశ మది కొంత ♦ యలరుఁ గాని!
బైరాముఖానుఁ డ ♦ క్బరుఁ బెక్కుగురువుల వేర్వేఱ నియమించి ♦ వివిధవిద్య
లభ్యసింపఁగఁజేసె; ♦ నాతని వేయికన్నులఁజూచి వేయుచే ♦ తులను గాచి
ధరణిరాజ్యం బూర్జి ♦ తము చేసెఁ; గాబూలు చేకొనె; గాంధార ♦ సీమ గెలిచె; [చె;

గీ॥ జాన్పురం బజమీర్ ప్రదే ♦ శములు గొనియె; గ్వాలియరు పట్టుకొనియె; మా ♦ ర్వారునొం
క్షణము విశ్రాంతిఁగొనక రా ♦ జ్యములు గెలిచె నక్బరున్నతి పరమ ల ♦ క్ష్యముగనుంచి.

మ॥ అరుదెంచెన్ బదునెన్మిదేఁడులగు ప్రా ♦ యంబు; బప్పు డక్బర్ వసుం
ధరఁ దానేలఁ దలంచె; సేవకతతిన్ ♦ ద్రవ్యంబు నర్పించి సం
బరమొప్పారఁగ నాత్మరక్షకుని నా ♦ మక్బాకుఁ బంపించెఁ ద
న్నలు “సబ్దూరహిమాను” దత్సుతుని వే ♦ డ్కన్ జేర్చి పోషించుచున్.

సీ॥ ఆజాను దీర్ఘ బా ♦ హార్గళయుగళుఁ! డుద్యత్పద్మపత్ర నే ♦ త్రములవాఁడు!
ఘన సార్వభౌమ ల ♦ క్షణలక్షితుండు! ప్రసన్న మనోహరా ♦ స్యంబువాఁడు!
బలశోభితారోగ్య ♦ వచ్ఛరీరుండు! నీరదతుల్య గంభీర ♦ రవమువాఁడు!
శాంతిప్రధాన వ ♦ ర్చశ్శోభితుండు! దయాపూర్ణ మృదుహృద ♦ యంబువాఁడు!

గీ॥ కష్టము సహింపఁగలధైర్య ♦ గరిమవాఁడు! వితరణ వికాసములవాఁడు ♦ వేయునే
భరతఖండ మేలిన సార్వ ♦ భౌములందు నింతవాఁ డింక లేఁడను ♦ నంతవాఁడు.

సీ॥ అంచెల మార్చుచు ♦ నశ్వంబులను, స్వారి యిరువదై దామడల్ ♦ పఱచియుండె!
ఘూర్జరమ్మునఁ ద్రోవ ♦ గొప్పబెబ్బులి రాఁగ నద్దానిఁ జేతఁ జో ♦ ప్పడఁచియుండె!
పిడక “ఖండేరా” వ ♦ నెడి మత్తకరి నెక్కి యైదామడల దూర ♦ మరిగియుండె!
నాఁడుసింగము పిల్ల ♦ లైదు మందు లెడారియందుఁ బైఁబడఁ బీచ ♦ మణఁచియుండె!

గీ॥ నిపుణరను దన సందిట ♦ నిఱికికొనుచుఁ గోటగోడలపై నెక్కి ♦ దాఁటియుండె!
నప్రతీపప్రతాప ధై ♦ ర్యములు దేహబల మితని సొమ్మనుచు మెచ్చ ♦ మెలఁగియుండె!

మ॥ భగవాన్దాసునిపుత్రి యొక్కరిత న ♦ క్బర్ కోరి పెండ్లాడె; నా
భగవాన్దాసుని సోదరాత్మజుఁడు “కు ♦ న్వార్” మానసింహుండు వీ
రగరిష్ఠుండయి ఢిల్లిఁజేరి పరరా ♦ ష్ట్రశ్రేణులన్ గెల్చి కీ
ర్తిగుణత్వంబు వహించి యక్బరుకడన్ ♦ దీపించె సేనానియై. 15

సీ॥ మహమ్మదీయప్రజ హైంద ♦ వులుగాన వారిసేమము తనకెప్డు నే ♦ మమని తలఁచె;
నసి ఖయిదీయఁ బట్టు ♦ కొనినవారిని బానిసలఁ జేయుచట్టంబు ♦ నిలిపివైచె;
యాత్రలకేగు భ ♦ క్తావళితోఁ బన్నుఁ గొనరాదనుచు దానిఁ ♦ గొట్టివైచెఁ;
జిరకాలముగను వే ♦ సెడు జుట్టపన్ను న్యాయవిరుద్ధమని దాని ♦ నవలఁద్రోసె;

సీ॥ హైందవ జన యవనరా ♦ జ్యంబు నిలుప నెన్నియత్నముల్ వలయుఁ దా ♦ నన్ని చేసె;
మహమ్మదులనుండి కన్యాకు ♦ మారి దాఁక వసుధనెల్లఁ బాలింప న ♦ క్బరు దలంచె.

క॥ కొనె మేవాడుదుర్గము; చేకొనె గోగొండకోట; యింక ♦ గోవిందవనం
బును జెలియు గెలిచెను; కోటను నాగాపురమునన్ దృ ♦ ఢమ్ముగఁ గట్టెన్. 157

॥ శరణని మాళవపతి దరి కరుదేరఁగఁ గూర్మిఁగని స ♦ హస్రహయాధీ
శ్వరసేనాధీశుగ నాదరమున నాస్థానమున న ♦ తనిఁ జేర్చుకొనెన్. 158

॥ తపతీనదిపైఁగల బ్రహ్మపురంబును విజయగృహము ♦ నతిరయమారన్
నృపకులదీపకుఁ డక్బరు కృపకును లోనగుదుమనుచుఁ ♦ గ్రేళ్లురికె వడిన్. 159

॥ రావలపిండి సమీపములో విలయాంతకునకైన ♦ లొంగని గక్కా-
రావీరుల కావర ముడివోవఁగఁ బంజాబుదేశ ♦ మును గెల్చుకొనెన్. 160

॥ తూరుపుసీమల దృష్టిని సారింప నడేల్‌కులుండు ♦ చానాన్ దుర్గ
ద్వారములు దీసి యక్బరు భూరమణుని పాదకమల ♦ ములు పూజించెన్. 161

॥ నరసింగపూరు చౌరాఘురు మఱి హాసంగబాదు ♦ క్రమ మొప్పఁగ న
క్బరుబాదుశాహి చరణాంబురుహంబులు శరణమనుచుఁ ♦ బొగడుచు నిలిచెన్. 162

॥ 'రండో పురుషోత్తమ!' యని ఖాండీషునృపుండు కాళ్లు ♦ గడిగి తనూజన్
మండలరాజ్యంబు నృపా ఖండలునకు నప్పగించెఁ ♦ గడుభక్తి మెయిన్. 163

॥ చతురనంతబలంబులు ♦ సందడింప సింధు గంగా నదుల మధ్య ♦ సీమలందుఁ
జైత్రయాత్రాపరంపరల్ ♦ సలిపి దిగ్విజయము సాగించె నక్బరు ♦ చక్రవర్తి. 164

॥ "భరతఖండైకభాగ్యమై ♦ పరగు రాజ పుత్రరాజ్యమేలని వాని ♦ పొడవు వృథయె"
యని నడిపె సేన;తద్భార ♦ మాగలేక యురగనాయకు ఫణము లు ♦ ఱ్ఱూఁతలూఁగె.

॥ మహిత ధైర్యుండు తోడర ♦ మల్లు మేరు శిఖరమట్టి ఖాసింఖాను ♦ సింహమట్టి
బిరుదు'ఖాన్ ఖానను'పిడుగుల్ ♦ వ్రేళ్ల నలుపు భయదశౌర్యులు నిలిచి ర♦క్బరును గొలిచి.

మ॥ అలఘుప్రాభవకీర్తివిక్రమయుతుం ♦ డా మానసింహుండు కొం
డలఁ బిండిన్ బడఁగొట్టు మేటి భగవాన్ ♦ దాసిందుసందున్న యో
ధులకున్ వృద్ధపితామహుం; డిరువురున్ ♦ దోతెంచి కీతంద్రికొ
డ్కులు దర్పించిన నట్టుపాటు గలదే ♦ క్షోణీతలంబందునన్! 167

క॥ ఈమెయి నక్బరు నడుపు చమూమానం బింతయనఁగ ♦ బుద్ధిచోరదు; బు
స్సా మొదలుగఁ బాండోలీ సీమవఱకుఁ బదియుమైళ్లు ♦ సేనలు నిండెన్. 168

సీ॥ జలధులంతటి సర ♦ స్సులు పెక్కులుండెఁ; గ్రిందట వనాశానది ♦ నడచుచుండెఁ;
దరఁగని బహువిధ ♦ ధనధాన్యతతులుండెఁ; బైరు క్రొత్తఁగ నెక్కి ♦ వచ్చుచుండెఁ;
గోటలేదును జుట్టు ♦ కొని దృఢమ్ముగనుండె; సప్తమహాద్వార ♦ సమితియుండె;
గురుతరాయుధపరం ♦ పర చెంతనుండె; యోధతతి చిత్తములందు ♦ ధైర్యముండె;

గీ॥ నక్బరునకెకా దవ్వాని ♦ యబ్బకైనఁ దగ్గక రణంబు సాగింపఁ ♦ దగ్గ యన్ని
సాధనము లుండె; లేమి మొ♦చ్చటనుగలుగ దుదయసింహరాణా లేమి♦యొకఁడుంటె

ఉ॥ అంగడినున్న వన్ని శని ♦ యల్లునినోర నటన్నమాట వా
సిం గనఁజేసి యాయుదయ ♦ సింహుఁడు యుద్ధమటన్న భీతిచేఁ
గ్రుంగుచు రాజపిప్పలిని ♦ గోహిలువంశ్యులయొద్ద డాఁగె; నై
నం గనరాదు లోపము ర ♦ ణం బొనరించెడు యోధకోటికిన్.

⊛ సీ॥ అల సలుంబ్రాధీశుఁ ♦ డగు సాహిదాసు, శౌర్యాన్వితుండగు దేవ ♦ రాధిపతి
ఖేల్వాప్రభుఁడు శుద్ధ ♦ కీర్తి 'పుత్త' నృపుండు, బేడ్లా కొఠేరియా ♦ పృథ్వివర
నింక మడేరియా ♦ నృపతి దూడాసింగు, పావనాత్ముండు ఝూ ♦ లావిభుండు
ఝూలూరినేత యీ ♦ శ్వరదాసు, సోనెగుఱ్ఱేంద్రుఁడైన కరుణా ♦ సాంద్రరాజ

గీ॥ గ్వాలియరుదేశపతి లోను ♦ గా మహీపులు పగిలెడు పిరంగిగుండుకు ♦ వక్షము
ధైర్యహేమాద్రులు విశేష♦దక్షము లలరఁ బోయినిల్చిరి గెలుపు చా♦వో యనుచు

క॥ అల్ల యమభటులఁగేరెడు బల్లిదులగు భటులు గొలువ ♦ వైరుల మనముల్
తల్లడిలఁగ వచ్చెను జయమల్లుఁడు రణరంగపార్థ ♦ మహితయశుండై.

⊛ It (Chitor) lacked not however brave defenders. Sahidass at the head of a numerous band of the descendants of Chonda was at his post (the gate of the S… there he fell resisting the entrance of the foe, and there his alter stands on the brow of the rock which was moistened with his blood. Rawut Dooda of Madaria led the sons of Sanga. The feudatory chiefs of Baidla and Kotario, descended from the Prithwi Raj of Delhi, the Pramar of Bijoli the Jhala of Sadri inspired their contingents with their brave example; these were all home chieftains. Another … of Deola again combatted for Chitore with the Sonegurra Row of Jhalore. Eswaradass Rahatore, Karamchand Katchwaha with Dooda Sadani and the Tuar prince of Gualior were distinguished among the foreign axiliaries on this occasion... ... But the names which shine brightest in this gloomy page of the annals of Mewar which are still held sacred by the bard and the true Rajaput and immortalized by Akbar's own pen, are Jaimall of Bednore and Putta of Kailwa., both of the sixteen superior vassals of Mewar. The first was a Rahtore of the Mairtea house, the bravest of the brave clans of Marwar, the other was head of Jugawats another grand shoot from Chonda. The names of Jaimall and Putta are as. household words inseperable in Mewar and will be honored while the Rajput retains a shred of his inheritance or a spark of his ancient recollections.

"Annals of Mewar"

సీ॥ ఇతఁడు మార్వార్మహీ ♦ పతి మాళదేవుని సుతుఁడు; బాల్యమునందె ♦ శూరలోక
చూడామణియన వి ♦ శుద్ధకీర్తి గడించెఁ; దండ్రి కీతనికి భే ♦ దంబు వచ్చి
చిననాఁడు తనదేశ ♦ మును వీడి వెడలె; నీతని భుజాటోప దు ♦ ర్దాంతత విని
చిత్తూరిరాణాయుఁ ♦ జేయిచ్చి మన్నించి బదనూరు సంస్థాన ♦ పతి నొనర్చె;

గీ॥ మహితధైర్యంబు వజ్రవ ♦ ర్మంబుగాఁగఁ దనదు రాఠోణ్మహావీర ♦ తతులఁ బూన్చి
తగిలి బ్రహ్మాండమైనఁ బిం ♦ డిగనొనర్చు రౌద్రితరధాటిఁ గాలాగ్ని ♦ రుద్రుఁడితఁడు.

క॥ కృప నాదరించు చిత్తూర్ నృపచంద్రుని పనులు మేని ♦ నెత్తురు కండల్
విపులముగ ధారవోసి జరుపు స్వామిస్నేహబంధు ♦ రుల్ వీరెల్లన్. 174

సీ॥ సమర మనేకమా ♦ సము లయ్యె; నక్బరు పెక్కురుపనివాండ్రఁ ♦ బిలువనంపె;
దుర్గంబుక్రింద గో ♦ తులను ద్రవ్వించి చొప్పించి యగ్నిరజంబు ♦ ప్రేలిపించెఁ;
జిత్తూరిసేన కా ♦ చిననూనియలు శిలల్ గుప్పుచు వైరులఁ ♦ గూల్చుచుండె;
యవనులు తలలపై ♦ శవకోటిఁగప్పి దుర్గము క్రిందఁద్రోయంగఁ ♦ గడగుచుండి;

గీ॥ రెప్పుడునుగాని యాగోడ ♦ లెచటఁగాని పగులుటయుఁగాని సేన లోఁ ♦ బడుటగాని
కానరాదయ్యె! నక్బరు♦గడియగడియ కెటులెటులటంచు విసుగు నొం♦దుటయకాని.

సీ॥ ఉన్నమందంతయు ♦ నొకమాటె పెక్కుతావులఁ బోసి కూరి ని ♦ ప్పును ఘటింప
నొకగని ప్రేలె; ముం ♦ దుండిన మొగలుల్ గూలిరి; గోడయుఁ ♦ గొంత యురలె;
దానితోఁ గొంద అం ♦ తమునొంది; రీవ లావలివారు ముందుకుఁ ♦ గలయదూఁకి;
రంత బ్రహ్మాండంబు ♦ నగలించు నొకపెద్ద ధ్వనితోడ నొండొక్క ♦ గనియుఁ బ్రేలె;

గీ॥ దాన యవనహైందవులగా ♦ త్రములు గాలిఁగలిసె శతశ స్సహస్రశః ♦ ఖండములయి,
విఱిగె నొకగోడ;యచటఁ బె♦క్కు రుయవనులు హైందవులు చేరి,రయ్యె ఘో♦రాహవంబు.

క॥ రణరంగమ్మృగేంద్రులు చోహణవీరులతో. నొకేరి ♦ యా-బేడ్లారా
ణ్మణు లాసమ్మర్దరణాంగణమునఁ దెగి స్వర్గసీమఁ ♦ గట్టిరి గృహముల్. 177

క॥ హారవంశ్యుల నడుపుచు నీశ్వరదాసును దేవరాధి ♦ పతియును ఝూలే
శ్వరుఁడును బెండ్లికి నడిచిన కరణిని ననికేగి మడిసి ♦ కనిరి యశంబుల్. 178

క॥ దురమున దూదాసింగును గరుణాసాంద్రుండు వైరి ♦ గణమ స్తములన్
దఱుగుచు రాసులు వోసిరి పరలోక ద్వారసీమ ♦ వఱ కవ్వేళన్.

క॥ భండన శతఘ్ను లనఁదగు చోండావద్భటులతో వి ♦ శుద్ధ యశస్సాం
ద్రుండైన సాహిదాసుఁడు ఖండితుఁడై యొరగె భటులు ♦ కళవళ మందన్. 179

⊕ క॥ చండ నృపాఖండలు కులమండనుఁ డరిదండధరుఁ డ ♦ మాత్యుఁ డితండున్
బండినయెడ నీనాఁటి కఖండ స్తంభం బాకండు ♦ గనస్తై యుండున్.

సీ॥ సాహిదా సేగ నా ♦ స్థానంబు మఱలఁ జొండావత్కులుండె చెం ♦ దవలెఁ; గాన
భారమ్ము పుత్రుపై ♦ వ్రాలెఁ; బ్రాయము పదునాఱేండ్లు; తండ్రి లేఁ; ♦ డమ్మ్రైపై
నిందుకు మూన్నాళ్ల ♦ ముందె పెండిలియయ్యెఁ; బసపుగుడ్డలతోడ ♦ వచ్చి సేన
కధిపతియాచు సూ ♦ ర్యద్వారమున విజృంభించుచు నాక్రొత్త ♦ పెండ్లికొడుకు

గీ॥ గాత్రియులమందఁ జొచ్చి గ ♦ గ్గోలుపఱచు బెబ్బులివిధానఁ దురకల ♦ పింపు న
నామహాబాహు బాహుశౌ♦ర్యంబుఁ గాంచి యుభయసైన్యంబులును దల♦లూఁచిని

⊛ గీ॥ నవ్వు చవ్వీరు జనని చోం ♦ డావదన్వయము యశము పెంచు తాఁ గ్రొవి♦రావ
కోడలిని వెంబడిని బిల్చి ♦ కొనుచు వచ్చి వైరిశిరములు రాసులు♦ వడఁగ న

సీ॥ ముద్దుమోమున నాణి ♦ ముత్తెంపుబాసికం! బద్దంపుఁజెక్కిళ్ల ♦ యందు మెఱుఁగు
గాటుకచుక్కయుఁ! ♦ గాళ్లఁ బారాణియుఁ! బసపువన్నియ పెండ్లి ♦ వస్త్రములును
సకల కల్యాణ భూ ♦ షణరాజితోఁ! దనుత్రాణంబుఁ దొడిగి హ ♦ స్తమున ఖ
మరలఁ బ్రాణేశ్వరు ♦ నండ నిల్చుచు సత్య నరకుసేనల నట్లు ♦ నఱికె రిపుల;

⊕ The Rajput premier is the military minister, with the political Gove ment of the fiefs; the civil minister is never of this caste. At Udaipur he is ca Bhanjgurh. His influence, necessarily gives him unbounded authority over military classes with unlimited power over the inferior officers of the state...... When "Rana" of Udaipur leaves the capital, the Salumbra. -Chief is invested w the government of the city and charge of the palace during his absence. By hands the sovereign is girt with the sword and from him he receives the mark inauguration on his accession to the throne. He leads by right the van in bat and in case of the siege of the capital his post is the Suryapol (the gate of the and the fortress which crowns it in which this family had a handsome palace wh is now going fast to decay. "Annals of Mewar"

⊛ When Salumbra fell at the gate of the Sun, the command devolved Putta of Kailwa. He was only sixteen, his father had fallen in the last shock his mother had survived but to rear this the sole heir of their house. Like Spartan mother of old, she commanded him to put on the 'Saffron robe' and to for Chitore. but surpassing the Grecian dame, she illustrated her precept example; and lest any soft compunctious visitings for one dearer than herself m dim the lustre of Kailwa she armed the young bride with a lance, with her desc ded the rock and the defenders of Chitore saw her fall fighting by the side of Amazonian mother. "Tod's Rajasthan."

గీ॥ "వెన్నముద్ద పిరంగియై ♦ వెడలివచ్చె! హరిణశాబము బెబ్బులి ♦ యగుచు దూఁకె!
నబ్జినీలత బ్రహ్మాస్త్ర ♦ మగుచుఁ దాఁకె"నన రణమొనర్చె నాపుత్త్రి♦యనుఁగుఁ బడఁతి.

గీ॥ పుత్త్రియు-నవోఢ-తల్లియు ♦ ద్వృత్తిఁ బోరి దస్యుగళరక్తముల వసం ♦ తమ్ము లాడి
తల్లి చిత్తూరులక్ష్మిపా♦దముల నొఱగి సమసి రుభయసైన్యములు బా♦ష్పములు విడువ.

సీ॥ ధన ధాన్య వసన వా ♦ హనము లియ్యఁగవచ్చుఁ; గోరిన తిండి చే ♦ కూర్పవచ్చు;
గందంబు మెయినిండ ♦ గా రాయఁగావచ్చుఁ; బెక్కు-భూషణములు ♦ పెట్టవచ్చుఁ;
కడలేని విద్యలు ♦ చదివింపఁగా వచ్చు; విభవంబు లెన్నేనిఁ ♦ బెంపవచ్చుఁ;
క్రిందపన్నని శిర ♦ మందుఁ జేర్పఁగవచ్చు; నమరాద్రి తెచ్చి యి♦య్యంగవచ్చుఁ;

గీ॥ గాని రణదుర్గ కర్పింపఁ ♦ గన్నకొడుకుఁ గోడలిని బంపి దీవించి ♦ తోడు వచ్చి
శత్రుశవకోటిపై వీర ♦ శయన మందెఁ; బుత్త్రి! నీతల్లి యెంతటి ♦ పుణ్యవతియొ! 186

సీ॥ క్షాత్రధర్మైకని ♦ ష్ఠులుఁడు రాఠోడ్వంశజులకెల్ల ఘనయశో ♦ జ్యోతియైన
జయమల్లుఁ డవ్వలి ♦ క్షణమె సూర్యద్వారసీమకు నడచుచుఁ ♦ జిచ్చువోలెఁ
బరసేనఁ దాఁకి కొ ♦ బ్బరకాయలవిధానఁ దలలు కుప్పలుగాఁగ ♦ నిలను రాల్చి
దక్షాధ్వరధ్వంస ♦ దారుణాకృతిఁ బెంచు వీరభద్రుఁడువోలె ♦ వెలుఁగఁజొచ్చె;

గీ॥ "నకట! నాభాగ్యమున సూర్యుఁ♦డస్తమించి యాగె రణ; మీతనికి గంట♦వ్యవధియున్న
సేన సర్వసంహారంబు ♦ చేసియుండు" ననుచు నక్బరు వెఱగొందె ♦ నతని కృతికి.

మ॥ ప్రళయారంభమునాఁడు లోకముల గూ ♦ ల్చన్ వచ్చు నారుద్రునిన్
దలఁపన్ జేయుచు దుర్నివారబలవ ♦ ద్ధాటీసమారంభమై
యలఘూద్యజ్జయమల్ల మందర మది ♦ తా సైనికీవారిధిన్
గలఁపన్ జొచ్చెను! బ్రొద్దు గ్రుంకి రణ మం ♦ తం బాదె నానాఁటికిన్. 188

§ చ॥ పలుచని పాలవెన్నెలలు ♦ పైనొలయన్ జయమల్లుఁ డాత్మయో
ధులఁగొనుచున్ బరాహ్ణమున ♦ దుర్గముగూలినచోట రాలు సం
దులనిడి బాగుసేయుటను ♦ దూరమునన్ గని యక్బ రంతలోఁ
గొలిపెను గుండు 'సంగ్ర'మను ♦ గొప్పతుపాకిని బట్టి పేల్చుచున్. 189

---

§ By the light of the torches Akber recognised the Rajput general and believing him to be within distance, he fired and killed him on the spot. The Rajputs rallied indeed subsequently but it was too late and though they exerted to the utmost they could not regain the lost advantage. When the day dawned Chitore was in the possession of Akber. "G. B. Malleson"

మ॥ విదితాగ్నిప్రభలొప్ప మండుచుఁ గడున్ ♦ వేగంబ హృత్కోకశమం
దది దూఱెన్ జయమల్లసూర్యుఁ డకటా! ♦ యస్తంగతుండై భయా
స్పదదుఃఖాంధతమంబునన్ విడిచె మే ♦ వాడ్భూప్రపంచంబు; నె
ల్లదళంబుల్ స్పృహతప్పి బెండువడి నే ♦ లల్ వట్టె సైన్యంబునన్. 190

మ॥ అకటా! సింధుకు బ్రహ్మపుత్రకును మ ♦ ధ్యన్ గల్గు నీసర్వధా
త్రికి రారాజవు! యుద్ధ మాఁపుతజి! రా ♦ త్రిన్! గార్యనిర్మగ్నుఁ! జౌ
ర్యకృతిన్ జంపితి వెచ్చరింపకయె వీ ♦ రవ్రాతశార్దూలు; నే
టికి నీగొప్పతనంబు ధర్మమును బా ♦ టింపంగ లేకున్నచో. 191

చ॥ విలయకృతాంతమూర్తు లిటు ♦ పెక్కురు నాథులు గూల ధైర్యముల్
నిలువక యోధు లందఱును ♦ నిల్చిరి జీవము లేని బొందులన్
వలెఁ; దరుణీజనుల్ పడిరి ♦ వహ్నిని; నెన్మిదివేలు రాజపు
త్రు లపుడు తమ్ములమ్ముఁ గొని ♦ తోడ వసంతములాడి ముందటన్, 192

క॥ సూర్యద్వారము ధైర్యాహార్యములై యపుడు తెఱచి ♦ యవనుల విజయా
వార్యుల నఱకుచుఁ దామును శౌర్యము రాజిలఁగఁ బోరి ♦ సమసిరి వరుసన్. 193

ఉ॥ కూలిరి వేల కంగనలు! ♦ కూలిరి నూర్లకు రాజబంధువుల్!
కూలిరి వీరపుంగవులు ♦ గొబ్బున ముప్పదివేలమంది! య
వ్వేళను బెక్కువంశముల ♦ పెద్దలు గూలిరి! త్వారువంశుఁడా
గ్వాలియరీశుఁ డొక్కరుఁడె ♦ ప్రాణముతో మనియుండె! నేమనన్! 194

సీ॥ సంవత్సరంబు క ♦ ష్టముచేసి గెలిచిన చిత్తూరిలోఁ బ్రవే ♦ శించి యచటి
సౌధరాజములు ప్రా ♦ సాదంబులును గుళ్లు గొప్పకట్టడములు ♦ కూలఁద్రోసి
పెదపెద్దవగు రణ ♦ భేరులు డంకాలు గొని భవానిదేవి ♦ కోవెలఁ గల
స్వర్ణదీపస్తంభ ♦ సమితియుఁ జిత్తూరునగరమ్ము ద్వారబం ♦ ధములు గొనుచుఁ
గీ॥ గుంభవిశ్వంభరాధీశ ♦ జంభవైరి దగు జయస్తంభ మాదిగా ♦ నచట నున్న
పూర్వరాజ విక్రమచిహ్న ♦ ముల నఖిలము వీడ కక్బరు బగ్గము ♦ పాడు చేసె. 195

§ గీ॥ తనకు లొంగక తవిలి మా ♦ ర్కొనిన రిపుల కన్నివిధముల సాయమై ♦ రనుచు దుర్గ
వాసులందఱ నఱికి ము ♦ ప్పదియువేలు పంతువంటి సంసారముల్ ♦ పాడుచేసె.

---

§ Akber entered Chitore, when thrity thousand of its inhabitants became victims to the ambitious thirst of conquest of this "Guardian of mankind." All the

మ॥ తనచుట్టుఁ గల రాతిగోడ హిమవం ♦ తంబట్లు దుర్భేదమౌ
నని శత్రుల్ భయమొందిపాఱ నొకవే ♦ యబ్దంబులుఁ గీర్తిమో
సిన విశ్వోన్నత పట్టణప్రవర మా ♦ చిత్తూర్ కటా! కాంతుల
ల్లను గోల్పోవుచుఁ గాడుగా నిలిచెఁ! గా ♦ లం బింక నెబ్బాగిదో! 197

సీ॥ చిగురైనఁ జిమ్మ నో ♦ చ్చెడుచోట ముప్పదివేలపౌరులఁ గూల్చుఁ ♦ జాలి తెల్లు!
కలవె భేరులు! నీకుఁ! ♦ గడుపు నిండెనె! ప్రాతతోల్చుక్కలే! కాని ♦ దొరకఁగలదె!
దివ్యకంబముఁ గొంటె! ♦ తీఱెనే నీదరిద్రత! కటా భూరి సా ♦ మ్రాజ్యపతివె!
కోట గెల్చితిగాక! ♦ కుంభు జయస్తంభ మేల కూల్చితి! లాభ ♦ మేమి నీకు!
గీ॥ గుడుల దివ్వెలార్చెదు పచ్చి ♦ కూళలైనఁ జేకొనరె! యెట్లు చేయాడెఁ ♦ జిత్తురుపురి
ద్వారబంధముల్ గొనఁ! జల్ల♦పడెనె కనులు! సరస గుణధామ! యక్బరు♦సార్వభౌమ!

సీ॥ చిత్తూరునగర ల ♦ క్ష్మీభాగ్య సౌభాగ్య మానాఁటితోడనె ♦ యంతమొందె;
నవల మేవాడ రా ♦ జ్యమున కయ్యది రాజధానిగామై విభవ మం ♦ దంగ లేదు;
కోటల నెవరు బా ♦ గుపడఁ జేయఁగ లేదు; భేరీధ్వనులు విని ♦ పింపలేదు;
పుడమితేం డెప్పుడం ♦ దడుగిడినదియు లేదు; దొకయింట దీపంబు ♦ నుండలేదు;
గీ॥ యవనపతి చేసిచనిన మ ♦ హాపకార మనుదినము చాటు చిప్పటి ♦ కళ్లె భయద
మృగములకుఁ గంటకావృత ♦ వృక్షములకు వాసమైయున్న! దెంతటి ♦ పాతకంబొ!

గీ॥ మహిత చిత్తూరునగర సా ♦ మ్రాజ్యభవ్య నాటకాభ్యంతరమున నీ ♦ నాఁటి కకట!
కట్టకడతెర వ్రాల మం ♦ గళముపాడె ననఁగ ధ్వని లేపుచుండు వి ♦ హంగతతులు!

---

heads of clans both house and foreign, fell; and seventeen hundred of the immediate kin of the Prince sealed their duty to their country with their lives. The Tuar chief of Gualior appears to have been the only one of note who was reserved for another day of glory. Nine Queens and five Princesses with two infant sons and the families of all the chieftains not at their estates, perished in the flames or in the assualt of this ever memorable day. Their divinity had indeed deserted them, for it was on Auditwar (the day of Sun) he shed for the last time a ray of glory on Chitore. The rock of their strength was despoiled; the temples, the palaces dilapidated; and to complete her humiliation and his triumph, Akber bereft her of all the symbols of regality; the nakaras whose reverberations proclaimed for miles around, the entrance and exit of their Princes, the candelebras from the shrine of the Great Mother and in mockery of her misery, her portals, to adorn his projected capital Akberabad. The abode of regality which for a thousand years reared her head above all the cities of Hindusthan is become the refuge of wild beasts which seek cover in her temples. "Annals of Mewar."

క॥ 'పదునైదువందలును నర్వదియొనిమిది' యనిన సకల ♦ పరిభవముల కా
స్పదమని మేవాడ్ప్రజ లాపదమును నేఁటికిని వినఁగఁ ♦ బొల్పడ రకటా! 201

సీ॥ ఆరణంబున నక్బ ♦ రజరామరఖ్యాతిఁ గను శౌర్యధను లిద్ద ♦ ఱనుచు మెచ్చి,
జయమల్లు పుత్తల ♦ సత్కీర్తికై వారి విగ్రహంబులు రచిం ♦ పించి, ఢిల్లి
లో మహాద్వారంబు ♦ సీమ నిర్వంకల వాని రెండేన్గుల ♦ పైన నుంచి
హితులును బంధులు ♦ నేతేరఁ జూపి వారల శౌర్యకథనముల్ ♦ దెలుపుచుండుఁ!
❀ గీ॥ గొండలట్లుండు నమ్మేటి ♦ కుంజరములు వానిపై నున్న యవ్వీర ♦ వరులు నేఁటికి
కటకరిగి చూచువారల♦స్వాంతసమితి నెంత వెఱపుగూర్తురో! దేవుఁ♦డే యెఱుంగు.

——*) ఉదయసింహుఁ డుదయపురముఁగట్టి కాపురముండుట. (*——

చ॥ కదనము నిల్చిపోయెననఁ ♦ గ్రమ్మరి వచ్చి తటాకముక్ ముదా
స్పదముగఁ గట్టి పే 'రుదయ ♦ సాగర'మం చిడి చెంతనే వసిం
చెదనని కట్టె ని ల్లుదయ ♦ సింహుఁడు; పెక్కురు కట్టిచేరి రం;
దుదయపురాభిధానమున ♦ నొప్పెఁ బురంబది వానిపేరునక్. 203

క॥ చిత్తూరి రాజ్యమంతయు ముత్తునియలుగాఁగ నుదయ ♦ పురరాజమె స
ర్వోత్తమము చాలునంచని యిత్తఱి నయ్యుదయసింహుఁ ♦ డేలఁదొడంగెక్; 204

❀ I find nothing remarkable at the entry but two great elephants of stone which are in the two sides of one of the gates. Upon one of them is the statue of Jaimall, that famous raja of Chitore and upon the other Putta his brother. These are two gallant men that together with their mother who was yet braver than they, cut out so much work for Akber; and who in the seiges of towns which they maintained against him gave such extraordinary proofs of their generosity, that at length they would rather be killed in the outfalls with their mother than submit and for this gallantry it is, that even their enemies thought them worthy to have these statues erected to them. These two great elephants together with the two resolute men sitting on them, do at the first entry into this fortress make an impression of, I know not what greatness and awful terror.

Letter written at Delhi 1663.

Such the impression made on a Persian, a century after the event, but far more powerful the charm to the author of these annals, as he pondered on the spot where Jaimal received the fatal shot from Singram, or placed flowers on the ceneteph that marks the fall of the son of Chonda and the mansion of Putta whence issued the Sesodia matron and her daughter. Every foot of ground is hollowed by ancient recollections. "Annals of Mewar"

క॥ సుతు లిరువదియైదుగురై సతతము బహుపుత్రకులకు ♦ జనకుండని సం
స్తుతికెక్కెఁ; గాని రాజ్యోన్నతికేమియుఁ జేయఁ డితఁ డ ♦ నామకుఁడగుచున్. 205

సీ॥ ఉదయసింహుఁడు పూర్వ ♦ మొకనాఁడు కొలువుండ నొకకత్తి లోహకా ♦ రకుఁడు దెచ్చెఁ;
నది పదనైనదో ♦ యనిచూడ నొకపుల్లఁ గొంచెము చివ్వ యం ♦ దుంచెఁ గత్తి;
యచటనుండిన సూక్తుఁ ♦ డై దేండ్ల బాలుండు 'కత్తు లోరుల నఱు ♦ కఁగనె కాని
పుడకలుచివ్వ నే ♦ ర్పడ'వంచుఁ దనదు హ స్తము చీల్చెఁ; దాన గొ ♦ ట్టమునఁ జిమ్మి
గీ॥ నట్లు వేడినెత్తురు గాఱె ♦ యచటి రత్నకంబళంబంత రక్తసి ♦ క్తముగ నయ్యెఁ;
నందఱాశ్చర్యమగ్నులై; ♦ రక్కుమారుఁ డచలుఁడై చూపు తండ్రి యా ♦ స్యముననిలిపె.

మ॥ తను నెట్టైనను జంపు నీతఁడని భీ ♦ తస్వాంతుఁడై ఱేఁడు "ఏ
నిని గొంపోయి వధింపుఁ"డంచు భటులన్ ♦ నేమించె; వారున్ మహా
వనమున్ జేర్చిరి; త్రోవవచ్చెడు సలుం ♦ బ్రాకృష్ణుఁ డీక్షించి యా
తనిఁ దోడ్తెచ్చుచు నింటఁ జేర్చుకొని పు ♦ త్రప్రేమఁ బెంచెన్ వడిన్. 207

—*) ఉదయసింహుఁడు జగమల్లుని రాజుచేయఁ గోరుట. (*—

సీ॥ చిత్తూరుదుర్గంబు ♦ చెడిన నాల్గేండ్లకు వసుధేశునకు గొప్ప ♦ వ్యాధి గలిగె;
మఱఁదులు సచివసా ♦ మంతబాంధవజనుల్ గనుఁగొనవచ్చి; రొ ♦ క్కదినమందు
నుదయసింహుఁడు వారి ♦ నొద్దకుఁ బిలిచి "నే మనఁబోను; నానోట ♦ మాటయున్న
యపుడె నావెన్క మీ ♦ రాచరింపఁగఁదగ్గ పనులు దెల్పినను మే ♦ లనుచుఁ దోఁచెఁ!
గీ॥ కొడుకు లిర్వదైదుగురు నా ♦ కుం గలిగిరి; సూక్తుఁడు ద్వితీయుఁ; డై దేండ్లు ♦ చొచ్చినపుడె
చేరఁగొనిపోయి యాకృష్ణ ♦ సింగు పెంచుఁ బరమవాత్సల్యమున సలుం ♦ బ్రాపురమున.

గీ॥ చందురునినిండ జ్యోత్స్న యిం ♦ పొందినట్లు నగవు మొగమునఁగులుకఁ సుం ♦ తయుఁగలఁగక
తనగళంబున వేఁడిర ♦ క్తంబునైన నేఱు పాఱింపఁగల కడుఁ ♦ గ్రూరుఁ డతఁడు. 209

క॥ అదయుం డతఁ డిలువెడలుట పదికోట్లని యుంటె; వానిఁ ♦ బార్థివుగాఁ జే
యఁదగునె? దేశము సర్వంబు దహించు నొకింత యనల ♦ మును లేకుండన్. 210

ఉ॥ మూఁడవనాడు సాగరుఁడు; ♦ మూర్ఖులలోఁ బ్రథముండు! నిర్వదో
నేఁడులు వచ్చె; నుండఁ డెపు ♦ డేనియు నాకడ; నాల్కవేఁడి; యే
నాఁడును ద్రవ్య మిచ్చియయి ♦ నన్ రణమున్ గొనితెచ్చి పెట్టు; మే
వాడధరిత్రి నాకొఱవి ♦ పాలనచేసిన మీకు నచ్చునే! 211

చ॥ నరహరి! వీడు నాసుతుల ♦ నాల్గవవాఁడగు; వింటఁ బెట్టినన్
గురియదు వాన; నేలనిడఁ ♦ గోల్కొనఁబోవదు పైరు; పిల్చినన్
దరియఁడు; చెంతకేగిన క్ష ♦ ణంబునఁ బర్విడు; వట్టి యగ్గియౌ;
నరహరిగాదు ప్రాణహరి ♦ నా కతఁ డియ్యిల నేల నర్హుఁడే! 212

సీ॥ సకలమేవాణ్మహీ ♦ చక్రభారము దాల్చి పాలింపవలసిన ♦ ప్రథమపుత్త్రుఁ
డా ప్రతాపుం డెప్డు ♦ డతిసాహసికుఁడు! యుద్ధంబన్న విందని ♦ తలఁచుచుండు!
నోరులతోఁ బలుకఁడు! ♦ పరులను బిలువఁడు! నవ్వఁడు నొవ్వఁ డే ♦ నాఁడుగాని!
యనుకొన్న పనిని జే ♦ సినదాఁక విడువఁడు! నామాటయనిన సుం ♦ తయును జెల్ల

గీ॥ దిల్లనక వాకిలనక శే ♦ యెల్లఁ దిరుగు! మనరిపులు భిల్ల పతులతో ♦ మైత్రిసేయు!
నిది పెదవిదాటు పల్లని ♦ యెపుడొ విడిచి! తేమిచేయును! నాభాగ్య♦మిట్టు లుండె!

చ॥ ఇరువదినైదు పుత్త్రకుల ♦ నిర్వదినల్వురు మాది యిట్టులుం
డిరి! జగమల్లుఁడొక్కఁ డిడి ♦ నీదని నాదని కొంత కాపురం
బెఱిఁగిన బుద్ధిశాలి; యెపు ♦ డింటనె యుండి సమస్తకార్యముల్
జరుపుచునుండు; నందఱను ♦ జక్కఁగఁ బిల్చియు మాటలాడెడున్. 214

చ॥ అదియును నాఁడువారని య ♦ నాదర మూనక యమ్మ యప్పయుం
చెద గరఁగన్ జరించు; నెపు ♦ డేనియు శౌర్యము గిర్యమంచునున్
వదరఁడు; బైటఁబోఁడు; భయ ♦ భక్తులు గల్గిన ప్రోడ; సద్గుణా
స్పదుఁడని మీరెఱుంగుదురు ♦ వాని నొకించుక సేపు చూచినన్. 215

చ॥ కొడుకుల శ్రేయమున్ దలఁచి ♦ గొప్పగఁ దాత్రులు చెప్పఁగూడ, దా
తఁడె సకలావనీభరముఁ ♦ దాల్పఁగ యోగ్యుఁడు; నాదు మాటలన్
బెడచెవిఁ బెట్ట కాదరము ♦ పెంచుమ నాదు ననంతరమ్మ మీ
రుడుగక సింహపీఠమున ♦ నుంచుచు వానిని రాజుఁ జేయుఁడీ! 216

మ॥ మఱియొక్కం! డధికారమంతయు సలుం ♦ బ్రానాథుఁడున్ నాయనం
తరముదున్ వహియించి యేర్పఱచు రా ♦ ణా నొక్కనిన్ గాన; ని
త్తఱి నాతో జయమల్లు రాజుగను సం ♦ స్థాపింతునం చాతఁడిం
దఱిలోఁ జెప్పుచుఁ జేతఁజేయిడినచో ♦ నాయాత్మ శాంతిన్ గనున్." 217

మ॥ అనుచున్ బల్కఁగఁ గృష్ణసింగుదయసిం ♦ హాధీశ్వరున్ "నీయను
జ్ఞను బాలించిన మేటిభాగ్యమగు; రా ♦ జస్థానసింహాసనం

బునఁ జూతున్ జగమల్లు; నేకొఱ మనం ♦ బున్ జేరఁగానీకు; దే
వుని ధ్యానించుచు శాంతి నొందుమ"ని సం ♦ బోధించె నయ్యందఱున్. 218

చ॥ త్వరపడి కృష్ణసింగు వసు ♦ ధాపతిమాటల కొప్పెనంచు నం
దఱును నతృప్తిగాంచి వగ ♦ దారఁగని కుందిరి; కాని, కత్తివా
దరకరణిన్ బ్రతాపగుణ ♦ తన్మయుఁ డప్పలిరాజుబ్రమోల నె
వ్వ రిదియుఁ గాదు కూడదని ♦ పల్కఁగ నేర్తురు ధైర్యమూనుచున్! 219

మ॥ శిరముల్ వంచుచుఁ బ్రక్కప్రక్కలకు వి ♦ చ్చేసెన్ మహామండలే
శ్వరసంఘంబు; ప్రతాపుమామయగు నా ♦ ఝాలూరిరా వల్లుఁడ
ద్దిర! రాజౌనను నాస లూఁడెనని చిం ♦ తించెన్; మహారాజ్ఞియున్
గరమున్ శోషిలె; బంధు లందఱును బొ ♦ క్కన్ జొచ్చి రవ్వార్తకున్. 220

మ॥ "అవురా! పుత్రులలోన జ్యేష్ఠుఁడు ప్రతా ♦ పాలంకృతుం డాప్రతా
పు వృథాచేసెనె రాజ్యహీనునిగ నీ ♦ భూమీశుఁ! డాకృష్ణసిం
గవలీలన్ దలమెట్టులూఁపె! నెటుచే ♦ యన్ వచ్చు! నెద్దినె న
న్న వెనన్ గొట్టమునందుఁ గట్టుఁడను చం ♦ దంబయ్యె! నేఁడెంతయున్. 221

మ॥ కమలాప్తాన్వయమా! భవత్కృతమహా ♦ ఘంబేమొ! రాముండు పూ
ర్వము కొన్నేఁడులు మానియుండసలసెన్ ♦ బట్టాభిషేకంబు; చం
డమహీనాథుఁడు లేకయే చనియె; నీ ♦ నాఁడీప్రతాపుండు స
ర్వముఁగోల్పోయెను; దుర్బలుల్ జనకు లా ♦ రా! యెంతకున్ గర్తలో." 222

—*) ఉదయసింహుఁడు దివంగతుఁడగుట. (*—

చ॥ అని వగనొంది బంధుజను ♦ లంద ఱరుంతుదమా విషాదవే
దనలను బొంది కుందిరి; ప ♦ దంపడి యజ్జననాథు జబ్బు హె
చ్చెను; మఱునాఁటికే యుదయ ♦ సింహుఁడు తాఁ బరలోకయాత్రకే
గెను, సుతులున్ సతీజనము ♦ కేవల దుఃఖపయోధి మున్గఁగన్. 223

క॥ అవనిపతులు మరణించిన శవముఁ బురోహితుని యింటఁ ♦ జక్కవిడువ నం
త్యవిధుల నతండు దీర్పుట యవ్వుఁ బూర్వాచార మచటి ♦ యధిపుల యిండ్లన్. 224

క॥ వరసౌధము 'సౌచోకి' నగరులోఁ బట్టాభిషేక ♦ కార్యక్రమముల్
జరుగఁగఁ దొడఁగె; ముహూర్తము త్వరపడి జగమల్లుఁడలరఁ ♦ దఱియఁగవచ్చెన్. 225

—*) పట్టాభిషేక ప్రయత్నము. (*—

సీ॥ పన్నీరు పునుఁగు జ ♦ వాది యత్తరు దెచ్చి యెల్లవీథులయందుఁ ♦ జల్లినారు!
ప్రతిగృహాంగణము కం ♦ బముల రంభాస్తంభనివహంబులను దెచ్చి ♦ నిలిపినారు!
సౌరభంబొలుకు మం ♦ దారమంజులమాలికలు తోరణంబులు ♦ గట్టినారు!
'భువనగురుండొందుఁ ♦ బూర్ణవైభవ'మంచు స్వాగతాక్షరములు ♦ వ్రాసినారు!
గీ॥ దివ్యమగు రంగవల్లులు ♦ దీర్చినారు! పెక్కెడలఁ జల్వపందిరుల్ ♦ వేసినారు!
బీదలకు నన్నమేర్పాటు ♦ పెట్టినారు! సిరులఁజిమ్మంగఁ బురమెల్లఁ ♦ జేసినారు! 22

సీ॥ సౌభాగ్యలక్ష్మి కా ♦ స్థానమొక్కొ! యనఁ బలువిధాలంకార ♦ ములను గూర్చి
నిత్యజయోత్సవ ♦ నిలయమై యలరార నాస్థానమండపం ♦ బలవరించి
సమచతుష్కోణ వి ♦ శాలవితర్దిపై నవరత్నదివ్యసం ♦ తతులు గలిగి
కనకమయంబు ను ♦ త్కటకాంతి మంతమౌ నొక్కసింహాసనం ♦ బొనరనునిచి
గీ॥ దానికవ్వల శోభాప్ర ♦ ధానమైన పీఠపంక్తులు వరుసగాఁ ♦ బెక్కునిలుప
నింద్రుని సుధర్మయోయన ♦ నెసఁగె! సుప్రభాస్థలంబగు రాణాస ♦ భాస్థలంబు. 22

గీ॥ సమచతుష్కోణవేదికాం ♦ తమునఁ దూర్పు కొనను సింహాసనమునకు ♦ వెనుక నొక్క
వేయిపరంజికిరణముల్ ♦ వెలుఁగ నలరె నతితరానందదంబు సూ ♦ ర్యధ్వజంబు 22

సీ॥ గ్వాలియర్ పతి మొదల్ ♦ గాఁగలిగిన రాజపరమేశ్వరులు కుడి ♦ ప్రక్కఁ దనరఁ!
జిత్తూరిరాణాల ♦ సేవించు సామంతజనపతుల్ వామపా ♦ ర్శ్వమున వెలయ!
నున్నతోద్యోగసం ♦ పన్నులై శూరులౌ రాజబంధులు వెనుక ♦ ప్రక్క వెలుఁగఁ!
గవులు వైవజ్ఞులు ♦ గాయకుల్ చారణుల్ సింహాసనముముందుఁ ♦ జెలఁగుచుండ!
గీ॥ బహుళసంఖ్యాకులగుచు భూ ♦ ప్రజలు వికసితాస్యములతోడ వచ్చి యం ♦ దందనిలువ!
నిత్యకల్యాణమందిర ♦ నియతి నొప్పి యాసభామందిరం బప్పు ♦ డందగించె.! 22

—*{ జగమల్లు సింహాసనము నెక్కరాఁగా సలుంబ్రా కృష్ణసింహవిభుఁ డనుమతింప కపోవుట. }*—

మ॥ అరుదెంచెన్ జగమల్లు నూత్నతరది ♦ వ్యాలంకృతుల్ మేనన
చ్చెరువుగ్ గొల్పఁగఁ దాల్చి; తత్క్షణమె యా ♦ సింహాసనం బెక్క భా
స్వరశోభాకరరాజదండమును హ ♦ స్తంబందుఁ గీలించి "యం
దఱు నన్గొల్వఁడు మీకు నెల్లరకు రా ♦ ణానైతి నే నిత్తఱిన్. 23

మ॥ అని యొంతో యధికారయుక్తవలె నం ♦ దాసీసుఁడావాని బో
రనఁ జేరన్ జని బుజ్జగించుచు సలుం ♦ బ్రా కృష్ణసింహుండు తా
నను వా మాటల "సింహపీఠమిది దే ♦ వా! నీదిగా దాప్రతా
పుని; దర్పీరుఁడు వచ్చు; లేచి యిటు నీ ♦ వున్ రమ్ము దూరమ్ముగన్. 231

క॥ అదియు నృపుఁడు కాఁదగువాఁ డుదయం బభిషేకమై ము ♦ హూర్తము దరియన్
గదియఁదగు సింహపీఠం; బిది తగునే! ముందెవచ్చి ♦ యిటఁ గూర్చుండన్." 232

మ॥ అని పల్కన్ జగమల్లుఁ "డేమనెద వా ♦ హా! నాఁడు మాతండ్రి చె
ప్పినయాచొప్పున సమ్మతించియును నీ ♦ వేళన్ ననున్ లేచిపొ
మ్మని యెట్లాడెదు! ధర్మసూక్ష్మముల నా ♦ వంతైనఁ బాటింప! వె
వ్వని రాజున్ బొనరించెఁ దండ్రి యతఁడే ♦ పాలింప నర్హుండగున్. 233

ఉ॥ ముప్పదియేఁడు లేలి చనె ♦ భూమిని! దండ్రియనుజ్ఞగాక నీ
విప్పుడు చెప్పినన్ వినెద ♦ నే! యివి యేటికి వెఱ్ఱిమాట! లే
నొప్పను! నన్ను వీడి చను ♦ మూఱక! వద్దని గద్దరింప నీ
కెప్పుడు గల్గె బాధ్యత! యి ♦ సీ! జగమల్లుఁడు నీకలంతిసే!" 234

మ॥ అని కోపమ్మునఁ బల్కు నాతని సలుం ♦ బ్రాధీశుఁడున్ చూచి "నీ
జనకుం డక్కట! ధర్మమున్ విడిచి రా ♦ జ్యంబందు నిన్నుంచుమీ!
యన నాఁడో మఱునాఁడొ చచ్చు; నపు డే ♦ లా యామహీనాథు నా
జ్ఞ నిరోధింప నటంచు మంచిదని శీ ♦ ర్షంబూఁచి దాఁటించితిన్. 235

మ॥ అటుగాకుండిన నాప్రతాపుఁ డఖిల ♦ క్ష్మాధీశ్వరుల్ గొల్వఁగాఁ
బటుదర్పంబున సార్వభౌముఁడగుచున్ ♦ బాలించునన్ మాట నీ
కెటులన్ జ్ఞప్తిని లేదు! బంధువులు భూ ♦ మీశుల్ హితుల్ భూజనం
బెటుమాన్పన్ గల! రమ్మహాత్ముని బలం ♦ బేమంచు భావించితో! 236

మ॥ అతిపూజ్యంబని తండ్రియానతికి శీ ♦ ర్షంబొగ్గి కూర్చుండెఁగా!
కతఁడే రేఁగిన దేవదైత్యులకు శ ♦ క్యంబౌనె వారింప! ని
చ్చతురంభోనిధి సంవృతాఖిలమహీ ♦ చక్రంబునున్ భస్మసా
త్కృతమున్ జేయఁడె! కుయ్యొ మొఱ్ఱొయనినన్ ♦ దిక్కుండ దామీఁదటన్. 237

సీ॥ జననమాదిగ వేయి ♦ కనులతో నాతని వీరవర్తనముఁ గ ♦ న్పెట్టియుందు!
రవికులోద్భవ రాజ ♦ రాజశిరోమణి కాఁదగ్గ గుణకోటి ♦ కల దతనికి!

మేవాడఖనిని జ ♦ న్మించిన మణులలో నింతతేజముగల ♦ దేదిలేదు!
చిత్తూరురాజ్యల ♦ క్ష్మిభాగ్యవశమున నేకలింగేశుఁడే ♦ యిట్లు వొడమె!
గీ॥ నుర్వి రవిచంద్రతారక ♦ లుండుదాఁక నవతరింపఁబోఁ డట్టి మ ♦ హామహుండు!
కోటి బ్రహ్మాండములనైనఁ ♦ గోట మీటి పట్టభద్రుని జేతు! నా ♦ ప్రాణమాన. 2

మ॥ అనిశోత్సాహపరాక్రమస్ఫురణ రా ♦ జ్యంబేలె! సంగ్రామసిం
హుని వెన్కన్ బలహీనుఁ డయ్యుదయసిం ♦ హుం డెక్కి రాకుండఁ దీ
ప్రవితాంతాప్రతిమప్రతాపుఁడు ప్రతా ♦ పస్వామి సింహాసనం
బునఁ గూర్చుండియెయున్నఁ జిత్తురుపురిన్ ♦ బోఁగొట్టి యిట్లేస్తుమే! 2

ఉ॥ ఏమని రాజ్యభారము వ ♦ హించెనో, నాఁటనుగోలె ముప్పులే
సీమకుఁ దెచ్చె; యుద్ధమునఁ ♦ జేసెడు గుండెలుగాఁగఁ బొత్తె నూ
ఱామడ; కాలమెట్లొచనె; ♦ నాతఁడు మేలనిపింతువీవు; నీ
తో మహిరాజ్య మాఱటవి ♦ తోఁ దలఁగోఁకిన యట్టులుండదే! 2

ఉ॥ ఇప్పటి దేశకాలముల ♦ నెంచిన నప్రతిమానశౌర్యుఁడా
యొప్పులకుప్ప సర్వసుగు ♦ ణోన్నతుఁ డింకఁ బ్రతాపుఁడొక్కఁడే
తప్పక రాజుగా నిలువ ♦ దార్ఢ్యము గల్గిన బుద్ధిశాలి! ని
న్నిప్పుడు నిల్పినన్ జెఱతు ♦ వేమియుఁ జేతికిఁ జిక్కకుండఁగన్. 2

ఉ॥ కాన మదీయబోధనముఁ ♦ గైకొని ప్రక్కకురమ్ము; మాఢ్యమున్
మాను"మటన్న లోకమున ♦ మంచియుఁ జెడ్డ యెఱుంగనట్టి య
జ్ఞాని యతండు "నీనుడులు ♦ సాఁగవు; పొమ్మిక నన్నువీడి; యే
మైనను సింహపీఠి విడి ♦ యవ్వలికేఁగ నొకింతయేనియున్.

మ॥ జనకుం డాజ్ఞయొసంగె; నక్కటతన రా ♦ జస్థానసింహాసనం
బునఁ గూర్చుండఁగ నేనె యర్హుఁడ; ననున్ ♦ బోనాడుచున్ బ్రక్కకం
పిన సామంతులు భూజనుల్ కినిసి యి ♦ ష్టైన నిన్ను శిక్షింతు; రో
క్కనిపీ వింద లేమిచేసెదవొ! చ ♦ క్కన్ జూతుగా కిమ్మొదన్. 24

శా॥ ఏమయ్యా! యిటు చూచుచుండెద రిదే ♦ మీ చోద్య! మాడంగులెం
తో మేలే! యొకయక్రమంబు తలఁక ♦ న్నుల్ చూడఁగా సాగనీ;
రేమో యీతఁడు ప్రేల భీతిఁగొనఁగా ♦ నేలా! యదల్పుండు; మీ
కేమేఁ బ్రాణభయంబు గల్గినను నే ♦ నిందుండి కాపాడెదన్. 24

ఉ॥ ఈనిన సింహమట్లు పయి ♦ కీతఁడు దూఁకెడి నమ్మచెల్ల! వృ
ద్ధైన యొకండు తా నె బల ♦ మంతగఁ జూపిన మీఁదు పల్వు రెం
తేనియుఁ బట్టుపట్టినను ♦ నెంతలు పుట్టునొ! వ్రేలు వాఁచి రో
లైనను రోలు వాఁచినఁ గ ♦ టా! మితియున్ మఱి మేర యుండునే." 245

—*) సలుంబ్రా కృష్ణసింహవిభుఁడు కోపోద్దీపితుఁడగుట. (*—

మ॥ అని పీఠమ్మున వెన్కనానుకొని సా ♦ ఖ్యాసీనుఁడౌ నాతనిన్
గని కృష్ణుండును "మేలు, తాతకును ద ♦ గ్గన్ నేర్పు ధీశాలివౌ
మనుమం డైతివి; వీరలందఱు నినున్ ♦ బట్టాభిషిక్తున్ బొన
ర్చి ననున్ దాఁకెడువారె! నీకుఁబలె వా ♦ రిన్ వెట్టియున్ సోఁకెనే! 246

శా॥ రాణాలన్ బొనరించు బాధ్యత సలుం ♦ బ్రావారిదన్ మాట యీ
క్షోణిన్ గల్గిన వారెఱుంగఁగల; రి ♦ చ్చో నేఁ బ్రతాపున్ మహా
రాణాగా నొనరింతుఁ; గూడదను ధీ ♦ రగ్రామణుల్ గల్గినన్
బాణిన్ బైకెగనెత్తుఁ; డిప్పుడె యెవ ♦ ర్వున్ వత్తు నత్యుద్ధతిన్. 247

మ॥ ఇది నాయింటికి నాదువాకిలికినై ♦ యోఁజేయు కార్యంబె! యి
య్యదనన్ యోగ్య సమస్థ భూధవుని జే ♦ యన్ నిత్యకల్యాణముల్
పొదలన్ రాజ్యము సౌఖ్యమున్ గనెడి; న ♦ ట్లున్ గానిచోఁ జెందు నా
పద; యప్పాపము పెద్దపే ర్లలరుటన్ ♦ వ్యాపించు మాబోంట్లకున్. 248

మ॥ పనియే మొక్కరితోడ నాకిఁక! సలుం ♦ బ్రాకృష్ణుఁ డన్యాయముల్
తనమ్రోలన్ జరుగంగ నోర్వఁడని పె ♦ ద్దల్ చేయు నాశీస్సుకే
వినయం బూనెద; నిన్నుఁగాని మఱియున్ ♦ వేఱెవ్వరిన్ గాని మ
న్ననలన్ జేయఁ; బ్రతాపునిన్ బలిగ సం ♦ స్థాపింతు మేవాడకున్. 249

ఉ॥ మెత్తని మంచిమాట లివి; ♦ మేలని వైళమ లేచి రమ్మ; లే
దిత్తఱి లేవనన్న నిను ♦ నెత్తుచు దూరము చేర్తు" నన్న న
య్యుత్తముఁ డింతయున్ గదల ♦ కుండినఁ గృష్ణవిభుండు చేతితో
నెత్తి మృగేంద్రపీఠి విడి ♦ యేగఁగఁ జేసెను బట్టి త్రోయుచున్. 250

ఉ॥ త్రోసిన నేమి చేయుటకుఁ ♦ దోఁపక యాజగమల్లుఁ డీసునన్
రోసము తన్గలంప వడి ♦ రోఁజుచుఁ గేసరిరాజుచేతిలో

నాకిలి వాఁడఁదప్పుకొను ♦ కైవడిఁ గానని గొత్త్రమాడ్కి నా
లో నళపడి యప్రశుతత ♦ లోచనుఁడై చనె బీదమోముతో. 251

మ. "అప్పుడా యొంతటి పూజ్యచిత్తుఁడు సలుంబ్రాధీశుఁ! డీవేళలో
కనకాకాంక్షల లభించుమాత్రమున న ♦ న్యాయంబు వారించి ని
క్కముగ మేవారఁగ 'సింహపీఠముపయిన్ ♦ గూర్చుండ యోగ్యుండు భూ
మిపనందనుండు ప్రతాపుఁడే' యనియె ని ♦ ర్దాక్షిణ్యచిత్తంబునన్. 252

మ. అమృతంబున్ మలయాద్రిమందపవనం ♦ బద్దంబులున్ స్వచ్ఛభా
వము నొందిపోయినఁ బోవవచ్చును! సలుం ♦ బ్రాకృష్ణు మాలిన్యలే
శమునున్ సోఁకదటం చెఱింగియు నజ ♦ న్రస్వచ్ఛ మాధీరు చి
త్తమునున్ దప్పఁదలంచియుంటి! మహరా ♦ ధంబయ్యె! నెంతేనియున్. 253

చ. వనితలఁ జేరి వంటయిలు ♦ వాయని యాజగమల్లు వీడి మా
యనదు సాహించినట్టి యభి ♦ మానధురంధరు విక్రమైకవ
ర్తను కవివంశవర్ధనుఁ బ్ర ♦ తాపు ధరాధిపుఁ జేయనుండెడిన్!
మరిమొకఁగాత మీతఁ డతి ♦ మానుషకీర్తి సహస్రవర్షముల్" 254

—* { సలుంబ్రాకృష్ణసింహవిభుఁడు సింహాసన మధిష్ఠింపుమని ప్రతాపసింహుని బ్రార్థించుట. } *—

మ. అని సామంతులు భూప్రజాళులు సలుం ♦ బ్రాధీశు వేనోళ్లఁ గీ
ర్తనముల్ సేయ "శుభాభిషేకము నొన ♦ ర్పన్ బోదమం" చందఱన్
జనవెంటన్ గొని కృష్ణసింహుఁడును నా ♦ స్థానంబునందుండి భూ
వనివాసంబును జేరి యచ్చటఁ బ్రతా ♦ పస్వామికిన్ మ్రొక్కుచున్, 255

సీ. కష్టసౌఖ్యము లొక్క ♦ గతిఁజూతు! యుద్ధముగాదిపండుగయట్లు ♦ గాంచుచుందు!
సాహసికాగ్రత ♦ స్సుఁడవు! పరులబాధలు చూచి యోర్వనీ ♦ తరముగాదు!
నీకపూజ్యము నీయు ♦ దారత దేవ! నీతండ్రి మార్గ్యముగాఁగ ♦ దప్పఁదలంచి
తేనేషపుత్రుఁడవాటఁ ♦ జెందఁగావలయు మేవాడ్దేశసామ్రాజ్య ♦ భరముఁబాపి
గీ. తనువుచు నెత్తికెత్తుకు ♦ మాఱుఁడనుచు నల్లజగమల్లునకొసంగు ♦ మనిమె! నప్పు
డజుక వాఁడేల యని తల ♦ యూఁచియుంటి! సమయమైనప్డు చూచుకొం♦దమనితలఁచి
ఆరాధంబుననుండి నీవయిన నా ♦ యాశాభరంబెల్ల దై
వారన్; నాడను విన్నపంబుఁగొని రా ♦ జ్యశ్రీని దోస్తంభకే

శ్రీరంగంబున నిల్పి ధర్మమునఁ బా ♦ లింపన్ బ్రయత్నింపు పు
ష్పారామంబటు సౌఖ్యసౌరభములన్ ♦ వ్యాపింప దేశమ్మునన్." 257

మ॥ అని వాక్రుచ్చిన నాప్రతాపుఁడు సలుం ♦ బ్రాధీశు వీక్షించి "మ
జ్జనకాభీష్టముఁ దీర్పకుండినను నా ♦ చంద్రార్క ముగ్రాపకీ
ర్తిని నేనొందనె! ధర్మదూరగుఁడనై ♦ దేవేంద్రభోగంబులన్
గనుకంటెన్ నిరుపేదనై మనుట యో ♦ గ్యంబంచు భావించెదన్. 258

ఉ॥ ధారిణిరాజ్యమున్ స్థిరమె! ♦ ధర్మము దేవునియట్లు సుస్థిరం
బై రహియించు; ధర్మమును ♦ నాదట మీఱఁగనోపఁ! దండ్రికిన్
మారటతండ్రి! వందనము ♦ మాన్యుఁడ నీవొనరించు నాజ్ఞలన్
దూరముసేయనోప! నెటు ♦ లోఁపక చిత్తము తత్తరించెదున్. 259

చ॥ మృదుహృదయుండు మాజనకుఁ ♦ డెప్పుడు నీదుమహాభుజంబె యా
స్పదముగ రాజ్యమేలెను! భ ♦ వత్కృప సుంత తొలంగియున్న ని
య్యుదయపురంబునన్ నిలిచి ♦ యుండను! మేమును నిల్చియుండ! మో
సదయ! భవన్మహోపకృతి ♦ సర్వజగన్నుతిపాత్రమై తగున్." 290

చ॥ అని యెటుచేయఁదోఁప కిటు ♦ లాడు ప్రతాపుని జూచి "దేవుఁడే
నిను సృజియించె సర్వధర ♦ ణీస్థలికిన్ బతిగాఁగ జ్యేష్ఠనం
దనునిగ; నీవు రాజగుటె ♦ ధర్మము; భూప్రజ యే యుదాత్తవ
ర్తను వరియించునో యతఁడె ♦ రాజుగ నిల్చుట యెందుఁ గ్రొత్తయే!" 261

మ॥ అని కృష్ణుండు వచించిచూడఁగనె య ♦ ♦ ష్టందున్న సామంతులున్
జను లొక్కుమ్మడి నైకకంఠ్యముగ "రా ♦ జస్థానసింహాసనం
బునఁ గూర్చుండి ప్రతాపుఁడే నృపతియై ♦ పూర్ణప్రజామోదమున్
గని పాలించెడుఁగాక నిర్మలయశః ♦ కల్యాణముల్ చేకురన్. 262

శా॥ మేమై కోరు ప్రతాపునిన్ విడుచుచున్ ♦ మేలంచు నీవల్ల సు
త్రామున్ దెచ్చిన శౌరిఁ దెచ్చిన సమా ♦ ధానంబు మాకుండ దే
మో! మమ్మందఱ నుద్ధరించుననుచున్ ♦ ముందెంతకాలంబుగా
నో మాకున్నవి కోర్కె! లిప్డితని నో ♦ హో! వీడఁగా నేర్తుమే. 263

ఉ॥ ఎప్పు డితండు రాజగునొ! ♦ యెప్పుడు కన్నులవిందుగాఁగ మా
యప్పను జూతుమో! యనెడి ♦ యాసలు కొండలువోలె నుండు! నీ

యొప్పమి నేమియుఁ బలుక ♦ నోడితి: మింతకు నీప్రతాపుఁడే
తప్పక రాజుగావలయుఁ! ♦ దప్పదు! తప్ప"దటంచుఁ బల్కినన్, 264

చ|| "కనుఁగొనినాఁడవే ప్రజల ♦ కౌతుక! మిందఱకోర్కె ద్రోసివే
యనగునె! సన్ముహూర్తము ర ♦ యంబున డాసె! శుభాభిషేకముం
బొనరుతు! మాజ్ఞ సేయుఁ"డని ♦ మ్రొక్కి వచించెడు కృష్ణసింహు ప్రా
ర్థనమును ద్రోయఁజాలక ప్ర ♦ తాపుఁడు సమ్మతిఁజూపె నయ్యెడన్. 265

—*) ప్రతాపసింహుని పట్టాభిషేక మహోత్సవము. (*—

క|| కొంగులముడి యలరారఁగ బంగరుపీటల విభుండు ♦ పాటేశ్వరియున్
జెంగటను నమరసింహుఁ డనంగనిభుఁడు గూరుచుండి ♦ రతిహర్షమునన్. 266

మ|| హరభట్టారకముఖ్యభూసురులు మం ♦ త్రానీకముల్ పల్కి బం
గరు కుంభంబులనుండు వార్థిజలముం ♦ గంగాపవిత్రాంబు ల
బ్బురముం గొల్వఁ బ్రతాపసింహునకునై ♦ మూర్ధాభిషేకంబు చే
సిరి సంపూర్ణ విశుద్ధచిత్తముల నా ♦ శీర్వాదముల్ చేయుచున్. 267

సీ|| సౌరభసురభిళ ♦ వారిపూరమ్ముల జలకంబుఁ దీర్చి, ♦ జిలుఁగుఁబట్టు
వలువలు ధరియించి, ♦ తలను ముత్తెపుసరుల్ కలకలలాడు పా ♦ గా ధరించి,
విలువవజ్రాల సొ ♦ మ్ములు మేననిడి, సుగంధద్రవ్యములను గా ♦ త్రమున నలఁది,
మందారకుసుమదా ♦ మము వక్షమునఁ దాల్చి, సూర్యదేవుని మ్రొక్కి, ♦ స్తుతులొనర్చి,
గీ|| యేకలింగేశ్వరుపదంబు ♦ లెదఁ దలంచి, భక్తిమెయి భవానీదేవిఁ ♦ బ్రస్తుతించి,
గురుల హరిచంద్రభట్టార ♦ కులను గొలిచి, యాప్రతాపుఁడాస్థానము ♦ నందుఁజేరె.

క|| పరిఫుల్ల రుచిర సరసిజ పరంపరలు నెఱపి నటు స ♦ భాభవనం బ
ప్పురజనముల నెమ్మోములఁ బరమామోదమున నపుడు ♦ భాసిలుచుండెన్. 269

సీ|| దైవజ్ఞమణులు త ♦ దేవలగ్నంబంచు సమయంబు చూచి హె ♦ చ్చరిక చేయ!
వేదభూసురులు దే ♦ వీంవాచమను మంత్ర ముచ్చైస్స్వనమున వా ♦ క్రుచ్చుచుండఁ!
జారణుల్ పూర్వమ ♦ హీరమణాభిషేక ప్రసంగములు వే ♦ డ్కను బఠింప!
వందులు జయజయ ♦ ధ్వానపూర్వముగఁ బ్రతాపశబ్దమ్ము సం ♦ దడిగఁబొగడఁ!
గీ|| జంద్రభట్టారకుండు ర ♦ సంబుగురియు పెక్కుకల్యాణ వృత్తముల్ ♦ ప్రీతిఁజదువ!
నెంతసంతోషభరమొకో! ♦ యెవరెఱుఁగుదు! రందఱును మేను మఱచుచు ♦ నవశులైరి.

కలనాదం బలరఁగ, మంగళతూర్యము లెల్ల మ్రోఁగ, ♦ గాయకులును బా
టలు పాడ, నాప్రతాపుఁడు కొలువున సింహాసనమునఁ ♦ గూర్చుండె నొగిన్. 271
ఆమహోన్నతశుభసమ ♦ యమున హర్షసరభసములైన బహుళ హ ♦ స్తములనుండి
యాసభాస్థలి నపుడె పె ♦ ల్లాక్రమించి కురిసె మెఱుఁగారు బంగారు ♦ విరులవాన. 272
బంగరుపు బళ్ళెరమున జ ♦ వాది పునుఁగు పచ్చకస్తురి మెదిపియుఁ ♦ దెచ్చి యియ్యె
నాప్రతాపుని వికసితా ♦ స్యంబునందుఁ దిలకమును సలుంబ్రాభర్త ♦ దిద్దె నపుడు.
అమితోత్సాహముతో ఫణీశ్వరుని చా ♦ యన్ వెల్గు దుర్గాంతఖ
డ్గము మధ్యంబునఁ గట్టి రత్ననివహా ♦ క్రాంతంబునౌ రాజదం
డము హస్తంబున కిచ్చి హాటకకిరీ ♦ టంబున్ దెసల్నిండు తే
జముతోడన్ మిఱుమిట్లుగొల్పఁగను సం ♦ స్థాపించె మూర్ధమ్మునన్. 274
"భరియింపన్ గలఁ డీప్రతాపుఁడిఁక మే ♦ వాడ్దేశసామ్రాజ్య; మి
త్రతతి రాణానొనరించితిన్; బ్రజలు శ్ర ♦ ద్ధాభక్తులేపార ని
ప్పురుషశ్రేష్ఠుని గొల్వుఁడీ"యని కరం ♦ బుల్ మోడ్చి ముమ్మాఱులున్
నరపైఁ జాగి నమస్కృతుల్ సలిపె నా ♦ నందాబ్ధినిర్మగ్నుఁడై. 275
'గొడుగు పట్టినట్టులు చల్వ ♦ గూర్పనేర్చు! రామరాజ్య మీతని"దని ♦ పరిచురపఱుపఁ
బట్టిరి సితాతపత్రి; మ ♦ ప్పట్లఁ గదలెఁ జామరగ్రాహిణుల హేమ ♦ చామరములు.
నాథకేంద్రపుత్రికఁబోలు ♦ పుణ్యసతులు దొడ్డముత్తైదువలు హస్త ♦ తోయజముల
వరుస బంగారు దీపాల ♦ పళ్లెరములతో నివాళించి రపుడు భూ ♦ జాని నచట. 277
రత్నముల నొక్క కనకపా ♦ త్రమునఁబోసి హారతుల నెత్తి యంగన ♦ లవనిఁ బోసి;
రవి వెలిఁగె నాకసమునిండ ♦ నలముకొనిన వివిధ తారకా కోరక ♦ వితతి మాడ్కి.
అంతట నొక్క రొక్కరుగ ♦ నానృపశేఖరు పాద పంకజ
ప్రాంతముఁ జేరఁబోయి విన ♦ యమ్మలరార నమస్కరించి సా
మంతులు భూజనంబులు క్ర ♦ మమ్మున వస్త్రములున్ విభూషలున్
గొంతరలాడఁ గాన్కలిడి ♦ తోరపు హర్షము లొంది రయ్యెడన్. 279
హరభట్టారకుఁ జంద్రభట్టకవి వ ♦ స్త్రాలంకృతుల్ పెట్టుచున్
పరితోషింపఁగఁజేసి యల్లన సలుం ♦ బ్రా స్వామికిన్ మ్రొక్కి "యీ
చరణాబ్జంబులు నాకు సేవ్యములు మా ♦ చండక్షమానాథు శ్రీ
చరణంబుల్ వలె" నంచుఁ బీఠమున హ ♦ ర్షం బొప్పనాసీనుఁడై,

మ॥ "పువ్వులుఁ బూచి సమస్తభూతలము న ♦ వ్వుఁ గొల్పెనఁ మాడ్కి నూ
త్నవికాసస్ఫురణంబు వెంటఁగొని చై ♦ త్రంబుఁ బ్రవేశించె; రా
ణ్ణివహంబుల్ ప్రజ లేగుదేరఁగ భవా ♦ నీమాతకుఁ బ్రీతిగాఁ
గ వరాహంబుల వేటలాడ నరుగం ♦ గా నెంచితిఁ గానకుఁ." 2

మ॥ అని తేఁడాడినఁ గృష్ణసింహుఁడును "దే ♦ వా! చైత్రమాసోదయం
బున నూత్నంబుగఁ బట్టభద్రులయిన ♦ ప్డుఁ వేటకై కానకుఁ
జను టాచారము తొల్లినుండియు; భవ ♦ చ్చాపంబునఁ నేఁడు గూ
లిన సత్వంబులఁ బట్టి భావిఫలముఁ ♦ లెక్కింతురు క్షోణిజనుల్. 2

—*) పట్టభద్రుఁడయిన ప్రతాపసింహుని సాగరసింహుఁ డాక్షేపించుట. (*—

చ॥ ఇది శుభసూచనం బిపుడె ♦ యేగుద"మంచన నెల్లవారు నొ
ప్పెదమనునంత గోడపయిఁ ♦ బిల్లి విధంబున దూఁకి సాగరుం
డెదురయివచ్చి "యేటిపని! ♦ యెచ్చటి కేగెదు! రాజ్యలాభముల్
గుదిరెనటంచు సంతసము ♦ గొప్పగఁ గల్గెనె! నీకు నిమ్మెడఁ. 28

మ॥ అరరే! యీజగమల్లుఁ బోఁదరిమి య ♦ న్యాయంబుమై ధారుణీ
భరముఁ గొంటివి; మంచి చెడ్డ లవి దోఁ ♦ పఁ లేదె! యేచట్టఁపుం
బరిపాటిఁ వహియించి చేసితివో! వ ♦ హ్వా! నేటి నీసేత యె
వ్వరికిఁ శక్తి యొసంగు వారె నృపులఁ ♦ భంగిఁ నిరూపించెడిఁ. 29

చ॥ ఇది కొలుమాలినట్టి పని! ♦ యింతటి దుర్ణయముఁ గనంగ నా
హృదయము నిల్వలేదు; నిను ♦ నింకనుండియు నింత యవ్వలఁ
గదలఁగనీను; నన్నుఁ గడ ♦ గాఁ దొలఁగించి యభీష్టకార్య మిం
పొదవఁగ దీర్పు; మేను మని ♦ యుండిన సాగవు నీప్రయత్నముల్." 28

మ॥ అని యాతండు సరోష దృష్టిని సలుం ♦ బ్రాధీశ్వరుఁ జూచి "యే
మనఁగావచ్చును నిన్ను! నేఁడిచట న ♦ న్యాయంబు నీవల్ల నే
జనియించెఁ జుమి; యిప్పు డేమనుచు మె ♦ చ్చుఁ జేతో! లోకం బిసీ
యనదే నిన్నని; స్వామిభక్తి యునఁ గ ♦ ట్టా! యిట్టిదై యుండునే!

సీ॥ ప్రాసపూర్వాక్షరమునందు ♦ వతె సమస్త గుణగణంబులు నీయందుఁ ♦ గొఱంత లేక
యలరవలెఁగాక! యిఱక ని ♦ న్ననుసరించు నతని ననఁ నేటి కోసలుం ♦ బ్రాధినాథ!"

—*) సలుంబ్రాకృష్ణసింహవిభుఁడు సాగరసింహునకు హితము నుపదేశించుట. (*—

చ॥ అనుచుఁ బ్రతాపుఁ జేరఁ జను ♦ నాతనిఁ గన్గొని కృష్ణసింగు "స్వ
వనుజుఁడ వమ్మహాప్రభున; ♦ కాయన నిందఱిలోన నిప్పు డి
ట్లనుచు నిరోధమున్ సలుప ♦ న్యాయమె! శత్రువులెవ్వ రిప్పు కా
దని యెదిరింపఁ నియ్యెడియు ♦ నార్యులు మెచ్చెడి మేటికార్యమే! 288

చ॥ కలకలలాడుచున్న సభఁ ♦ గల్గిన లోకుల మోములెల్ల మం
గలములమాడ్కి నైన వివె ♦ కన్గొను దారుణమైన నీదు మా
టలు విని నంత; కోపము వి ♦ డన్ జను నిత్తఱి; శాంత మూనఁగాఁ
గలిగిన మేలు సుమ్మిపుడు; ♦ గడ్డము పట్టి వచింతు సాగరా! 289

మ॥ మనమందున్ గల క్రౌర్యమున్ విడువు; నా ♦ మాటన్ మది న్నిల్పు; పా
వన గంగాఝుర వారిపూరముల వి ♦ ప్రశ్రేణి మూర్ధాభిషే
చనమున్ జేసిన యిమ్మహాత్ముని పదా ♦ బ్జంబుల్ తలన్ సోఁక నో
క్కనమస్కారము చేయు; మీతఁడు నమ ♦ స్కారార్హుఁ డెవ్వారికిన్. 290

క॥ సరళమతిన్ యోజింపుము; పొరవడకుము; వినవె! 'పితృస ♦ మో జ్యేష్ఠ' యనన్;
గురుఁ డుదయసింహుతో నిప్పురుషవరుఁడు సముఁడు నీకుఁ ♦ బూర్వజుఁ డగుటన్. 291

చ॥ కలుగఁగఁ జేయఁబోకుసుమి ♦ గందరగోళము; విన్మ నీదు మా
ట లితని సద్గుణంబుఁ బొగ ♦ డన్ దగు; నిందకుఁ బక్కరావు; చే
తు లితనిపాదముల్ నిలుపఁ ♦ దోరఁపుఁ బాదుకలైనఁ జెల్లుఁ; గ
త్తులుగొని తాఁక దోషమగుఁ; ♦ దోఁచిన యంతయు నీకుఁ జెప్పితిన్." 292

చ॥ అని వినయమ్మునన్ నయము ♦ నాదర మొప్పఁగఁ గృష్ణసింగు ప
ల్కిన విని సాగరుండును జ ♦ లింపక "ధర్మ మొకండె నేను గో
రిన; దది వీడి వీను లల ♦ రించెడు నీతు లివేల! తెల్పు మే
మనెదో ప్రతాప! నీ విపుడు ♦ న్యాయము నిల్పెదో! ప్రక్కకేగెదో! 293

చ॥ స్థిరగుణమాన్యుఁ డయ్యుదయ ♦ సింహమహీరమణాగ్రగణ్యుఁ డం
దఱను సమంబుగాఁ గనిన ♦ తండ్రి; కుమారుల యోగ్యతాపరం
పరల నెఱింగి రాజు జగ ♦ మల్లును జేయఁగ నాన తిచ్చె; న
ప్పరమపవిత్రమానసుని ♦ పల్కును నిల్పుట పుత్రధర్మమా. 294

గీ॥ ఇరువదై దుగురైన భ్రాతృవరులందు జ్యేష్ఠుఁడవు! ప్రపంచముత్రోవ ♦ నెఱుఁగువాఁడ!
వనుచితంబని తోఁపక ♦ యనుజు సొమ్ము నపహరించితి! వింత య ♦ త్యాశ తగునె!

సీ॥ కనుమూసి గుడ్డక ♦ ట్టిన దేమి లేదు; సమస్తభూప్రజయు సా ♦ మంతనృపులు
పరికించు నెడఁ బట్ట ♦ పగటివేళను దండ్రి "జగమల్లు రారాజు ♦ సలుపుఁ"డనుచు
గొంతెత్తి యనె; నందుఁ ♦ గూడిన వారెల్లఁ దల లూఁచి; రిపుడు నీ ♦ దండఁ జేరి
ప్రియభాషలాడు నీ ♦ కృష్ణసింగనాఁడు చిత్తంబని కరంబు ♦ శిరము వంచె;
గీ॥ నేఁడుగద రాజరాజుల ♦ నిర్ణయించు దొడ్డయధికార మితని చే ♦ తులకుఁ జిక్కె!
మీర లిరువు రేకతమున ♦ మెదిపి మెదిపి కార్య మిటు త్రిప్పియుంటిరి ♦ కట్టకడకు. 296

చ॥ ఇఁక నొకవేయిమాటలఁ బ ♦ నేమి! యిదే జగమల్లు రాజుఁ జే
యక జనకాజ్ఞ మీఱుచు దు ♦ రాశ ధరేశత సంగ్రహించు నీ
వకట! మదీయవాక్యముల ♦ నాదృతి నుంతువె! తల్లిఁ జంపు వా
నికిఁ బినతల్లి చేతులు గ ♦ ణింపఁ జివుళ్ళను చొప్పెఱుంగవే! 297

ఉ॥ ముందొకఁ డాడి వెన్కకును ♦ బోయి మఱొక్కగతిన్ జరించు నా
చందము లెస్స నే నెఱుఁగ; ♦ స్వాంతము విప్పి వచింతుఁ; దండ్రియా
జ్ఞం దలఁదాల్చి భూరమణు ♦ సల్పుము మా జగమల్లు; లేనిచో
నిందలు గల్గుఁ; గష్టములు ♦ నీకును బెక్కులు వచ్చు నిమ్మెయిన్." 298

చ॥ అని బిరుసెక్కు చూపులను ♦ నందఱఁ జూచెడు తమ్మునిన్ గనుం
గొనుచుఁ బ్రతాపుఁ "డో కొమర! ♦ కూడునె తొందర! మంచి చెడ్డలన్
మనమున నిర్ణయించి జగ ♦ మల్లుని యోగ్యత నెంచి పౌరు లె
ల్ల నుడువు మాటలెంచి యిటు ♦ లన్ బొనరించితి సుమ్ము సాగరా! 299

సీ॥ ఎఱుఁగుదు నే మన ♦ మిరువదైదుగురలో జగమల్లునకుఁ దండ్రి ♦ మిగులఁ గూర్చు!
టెఱుఁగు దాతని వసు ♦ ధేశుఁ జేయుఁడటంచు మనతండ్రి నృపులతో ♦ ననిన తెఱఁగు!
నెఱుఁగుదు నెదురాడ ♦ కెల్లరు మంచిదం దొకమాట యూఁదల ♦ లూఁచుటయును!
నెఱుఁగుదు జగమల్లుఁ ♦ డెట్లైన మేవాణ్మహోర్వి నేలెదనంచు ♦ నూఁగుటయును!
॥ నిన్ని యెఱిఁగియె నాపైన ♦ నెసఁగు భార మవలఁ జనెనంచు నాభ్రూశి ♦ ఖాగ్రసీమ
నేకలింగేశు చరణనా ♦ ళీకయుగము నెడఁదఁ గొలుచు నుపాయంబు ♦ నెఱిఁగియుంటి.

॥ అతిపూజ్యుఁ డుదయసిం ♦ హ క్ష్మావరోత్తంసు కొడుకులలోఁ బెద్ద ♦ కొడుక నౌట!
మారట తండ్రి స ♦ న్మాన్యుఁడీ కృష్ణ భూజాని యానతి మీఱి ♦ రాని దగుట!

సామంత మండలే ♦ శముఖు లేకగ్రీవముగను సింహాసనం ♦ బునకుఁ గోరఁ!
బ్రస్తుతస్థితిని నీ ♦ పాలన లేకున్నఁ జెడుదు” మంచని పౌరు ♦ లడలు చుండ!
గీ॥ నిన్నికష్టసుఖంబుల ♦ నెంచి యెంచి విముఖమై యున్న మనసును ♦ వెనుకఁ ద్రిప్పి
యన్నరో! పట్టభద్రుండ ♦ నైతిఁ; గాని కోరి భారంబు తలను గై ♦ కొనఁగలేము. 301

చ॥ మన జనకుండు ధాత్రి జగ ♦ మ్మల్లున కిచ్చె నటంచు విన్నయం
తనె “తొలఁగెఁ దలఁగలుగు ♦ తద్దయు భారము; నే స్వతంత్ర జీ
వనమును నెందుఁగాని జర ♦ పఁగల; దేవుఁడు కూర్మిఁ జూచెఁ గొ”
మ్మని మది యుబ్బి పోవునటు ♦ హర్షముఁ గాంచితి సుమ్ము సోదరా! 302

శా॥ ఈ మేవాడ నివాసముఁ దవిలి నే ♦ నిందున్న క్షోణీజనం
❀ బేమాడ్కిఁ దలపోయునో మది నటం ♦ చే ‘పక్షియా’ చేరి యా
‘భామాసాహి’ పదాంబుజంబులకడఁ ♦ వర్తింపఁ గాంక్షించి యి
ష్టే మున్ముందు ప్రయాణముఁ సలుప నుం ♦ టిఁ గంటకుఁ ముందటఁ. 303

ఉ॥ అప్పుడు కృష్ణసింహుఁడు ప్ర ♦ జాళి నృపాళియు వెంటరాఁగ నే
ర్పొప్పఁగ వచ్చి “యూరకిటు ♦ లుండఁగ నేటికి! లేచి రమ్ము! నీ
విప్పృథివీతలంబుఁ గొని ♦ యేల వలెఁ జుమి! నీవు తప్ప మా
యప్ప! యొరుల్ మహీరమణు ♦ లైనను రాజ్యము నిల్వదీయెడఁ.” 304

చ॥ అని యభిషేకముఁ సలిపి ♦ యగ్రమకూలముఁ గట్టఁజేయుచుఁ
గొని యిటు తెచ్చెఁ; బౌరులును ♦ “గూడను కాదిక సింహపీఠమం

❀ It has been said that the brahmanical religion was foreign to India, but as to the period of importation we have but loose assertion. We can easily give credit to various creeds and tenets of faiths being from time to time incarporated ere the present books were compcsed; and that previously the sons of royalty alone, possessed the office. Authorities of weight inform us of these grafts for instance, Mr. Colebrook gives a passage in his "Indian classes." "A chief of the twice-born tribe was brought by Vishnu's eagle, from 'Saca Dwipa.' By Saca-Dwipa, Scythi is understood of which more will be said hereafter. Ferista also translating fror ancient authorities says to the same effect, that in the reign of Mahrage, King Kanooj, a brahmin came from Persia, who introduced magic, idolatry and worship of the stars, so that there is no want of authority for the introductioı new tenets of faith. "Annals of Mewar."

దున వసియింపుమీ” యనినఁ ♦ దోడ్రియఁగఁజాలక విఘ్ను లాజ్ఞ చే
సిన యటు సింహపీఠిని వ ♦ సించితి దేశము సేమ మెంచుచున్. 30

మ॥ పరమోత్కృష్టమృదుస్వభావుఁడు సలుం ♦ బ్రాస్వామి! యీధన్య భా
స్వర కారుణ్య కళా విశేషమున మే ♦ వాల్లక్ష్మి శోభా పరం
పరలన్ గోల్పడ కున్న దిప్పటికి! రా ♦ ణ్మాందారుఁ డిప్పుణ్యసా
గరునిన్ దూఱుచు వ్రేల్లుచూపి యఱవం ♦ గాఁ బాడియే! నీకిటన్. 30

మ॥ ఎఱుఁగకయుండువారొక్క! పుర ♦ టింటినిఁ బాయనిదాది తండ్రినిన్
మఱువఁగఁజేసి యీభువన ♦ మాన్యుఁడు నన్నును నిన్నుఁ దమ్ములం
దఱుఁ గొని యంతవారలను ♦ దద్దయుఁ బెద్దలఁ జేసి పెంచె; నో
కృరుఁ డెవఁడైన నేఁటికిని ♦ గాఁగిటఁ జేరుచుఁ దండ్రి భంగిగన్. 30

గీ॥ దుర్గమారణ్యములు చేర్చి ♦ త్రుంపుమనుచుఁ దండ్రిపంపఁడె సూక్తు! నా ♦ తఁడవు చిరాయు
వై సలుంబ్రాపురమున సౌ ♦ ఖ్యమునమనుట యెవరిబలమూని! యీధన్యు ♦ కృపను గాక

క॥ పౌరుల సేమంబును క్షోణీరాజ్యము సేమములును ♦ నీ సేమం బా
క్షేమఁడెఱుంగు; నెఱుంగఁగనేర! వతఁడె తల్లి తండ్రి ♦ నీకున్ నాకున్. 30

మ॥ మనముత్తాత యొకప్డు చండవిభుఁ డా ♦ త్మాత్యాగమున్ జేసి త
మ్మునికై రాజ్యము వీడెఁ; దజ్జనకుఁ డ ♦ ప్పూజ్యున్ సలుంబ్రాధిభున్
గానరించెన్; దమదారవంశము యశం ♦ బున్ బొంద జన్మించె ని
య్యనఘుండున్ మనతాతచందమునఁ బూ ♦ జార్హుండు మున్నాటికిన్. 31

చ॥ హితకరునందుఁ గందుగల! ♦ దీశు గళంబున నల్పెసంగుఁ! బం
కము కనులంబు నంటుకొనుఁ! ♦ గాని జగంబులు క్రుంగినన్ గిరీం
ద్రము లవి బెండుదేలినను ♦ ధన్యచరిత్రుఁడు కృష్ణసింగు స్వాం
తమునను గంటొకించుకయుఁ ♦ దార్కొననేరదు! కోటి చెప్పినన్. 31

గీ॥ నేను నృపుఁడనై యీతని ♦ నెత్తిఁ బెద్ద మకుట మిడలేను; మఱి జగ ♦ మ్మెల్లఁ డవని
నాథుఁడయి తీయునది లేదు; ♦ నడుమఁజిక్కి పరులచే నాఱుదూఱును ♦ బడుట తక్క

చ॥ జనకుఁడు పెద్దకాలము రు ♦ జా పరిపీడితుఁడౌట నెట్టులన్
మనమున నిర్ణయించెనో! కు ♦ మారులలోఁ బ్రథముండు తండ్రి పో
యిన పిదపన్ ధరావలయ ♦ మేలుట యొందును లేదె! వైపరీ
త్యవిమతి నేఁడు పుట్టెనె! క ♦ టా! యిది లోకము పాడియే కదా! 31

చ॥ ఇది జనకోటి కిష్టమని ♦ యెక్కితి నిత్తఱి సింహపీఠి; ని
య్యెడనను నీకు నొక్కనికి ♦ స్వాంతము సమ్మతిఁగాంచకున్న నే
వదలుట యెట్లు సాధ్యమగు! ♦ బాలక! నేనిదె శక్తివంచనల్
గొదుకఁగనీక కష్టపడి ♦ క్షోణిని నేలఁ బ్రయత్నమూనెదన్.'' 314

—*) సాగరసింహుఁడు రాణాప్రతాపసింహు నిలువరించుట. (*—

చ॥ అనుచుఁ బ్రశాంతరీతిని న ♦ యంబును వత్సలతానిరూఢి నె
క్కొనఁగఁ బ్రతాపసింహుఁడనఁ ♦ గోపము పట్టఁగలేక సాగరుం
"డనుజుఁడ వంచు మేల్దలఁచి ♦ యాడిన నీతలకెక్క దయ్యె; రా
జ్యనియతిముందు నీతులు వి ♦ నంబుగఁ దోఁచెను నీకు నేఁడిటన్. 315

సీ॥ బహుకాలముగను మే ♦ వాడ్దేశమేలిన జనకుండు దీర్ఘరు ♦ జా ప్రపీడఁ
బై యెట్టులో నిర్ణ ♦ యమొనర్చెనట! నతఁ డన్యాయవర్తనుం ♦ డంట! యణువు
మొదలుగా బ్రహ్మాండ ♦ మును మ్రింగి త్రేఁచెడు నీకృష్ణసింహుఁ డ ♦ స్తోక ధర్మ
నిరతుఁడౌనట! మీర ♦ లిరువురొక్కండయి ధర్మదేవత భార ♦ తంబు నుండి
గీ॥ లేవఁగొట్టంగఁ బుట్టు క ♦ లిస్వరూపులని తెలిసెఁ! బట్టపగలు ప్ర ♦ జాళియెదుట
నింద్రజాలమునొనరించి ♦ యిట్టులుకనుఁ బ్రామఁగలిగితి! రేమన ♦ వచ్చు మిమ్ము.

మ॥ సదయుం డాజగమల్లునిన్ బిలిచి రా ♦ జ్యంబిమ్ము; కాదేని నేఁ
గదనంబందునఁ దాఁకి లోకములరం ♦ గా ద్వంద్వయుద్ధంబు చే
సెద నీతోడ; మదీయమానసము కిం ♦ చిత్తైన ధర్మంబు మీ
ఱదు; ప్రాణంబు లశాశ్వతంబులగు; ధ ♦ ర్మంబే చిరస్థాయిరా. 317

మ॥ అవనీరాజ్యము నిత్తువో! వివిధశ ♦ స్త్రాస్త్రంబులన్ దాల్చి యా
హవరంగంబున నన్నుఁ దాఁకెదవొ! యీ ♦ యర్థద్వయంబందు నీ
వవలంబింపు మొకండు; లేనియెడ శౌ ♦ ర్యస్ఫూర్తి నిట్టట్టులున్
లవమేనిన్ గదలంగనీ! నిపుడె తె ♦ ల్పన్ బోలు నీభావమున్." 318

క॥ అని బిఱ్ఱబిగిసి తనమోమునఁ జూడ్కులు నిలిపి యుద్ధ ♦ మును గోరెడు త
మ్ముని గనుఁగొనుచుఁ బ్రతాపుం డనె గాంభీర్యప్రధానుఁ ♦ డై జనులు విన్. 319

మ॥ "అడుగైనన్ గదలంగనీని క్రమమే ♦ లా! రాచపుట్టొండు నె
వ్వఁడుగానీ రణమన్నఁ బండుగనుచున్ ♦ భావించు; నీయందఱున్

గడుహర్షంబునఁ దెచ్చి నాపయినఁ జ ♦ క్కన్ నిల్పి రీరాజ్యముఁన్;
గడఁద్రోయఁన్ జన; దట్టు లౌట రణమే ♦ కర్తవ్యమై కన్పడున్." ౨

మ॥ అని యప్డప్పుడె మధ్యమంమన సలుం ♦ బ్రాధీశుఁడున్ గట్టియుం
చిన నాగేంద్రసమానఖడ్గమునకై ♦ చేసాచె; నాసాగరున్
గని సామంతులు భూపరిజానివహముల్ ♦ "కట్టా! యితండేడవ
చ్చెనో! పిడ్గున్ బలె మామనోరథము శు ♦ ష్కీభూతమై పోవఁగన్. ౨

చ॥ కనికరమన్నమాటను జ ♦ గమ్మున నీతఁడు విన్నయట్టులన్
గనఁబడ; దిందుఁజేరియు ర ♦ ణంబు రణం బనుచున్ క్షణక్షణం
బు నుడువు; స్థానమో సమయ ♦ మో గ్రహియింపఁడు; వాని కేమి! గె
ల్చిన సకలావనీభరము ♦ చేపడునన్న దురాశ తక్కఁగన్. ౨

మ॥ అమితప్రాభవమొప్ప నిప్పుడు సలుం ♦ బ్రాధీశుఁ డాస్యంబు నం
దమునొందన్ నెలకొల్పు నాతిలకమున్ ♦ మట్టారదే! ద్వంద్వయు
ద్ధము రానేల! ప్రతాపుఁడేటికి సమా ♦ ధానంబు సూచింపఁ! గ
ష్టములన్ దెచ్చు నితండు! వల్దనుచు నా ♦ జ్ఞాపింపఁగా రాదొకో! ౩

మ॥ కులశైలోపమ ధైర్యభూధనశిరః ♦ కోటీర కోటీ మణి
జ్వలదారక్తరుచుల్ పదంబులు నహిం ♦ చన్ జూచుచున్నట్టి క
న్నులతో దారుణసంగరాంగణమునం ♦ దన్ ఖడ్గముల్ చీల్పఁగా
వెలికిన్ దూఁకెడు క్రొత్తరక్తములనున్ ♦ వీక్షింపనా నేమొకో!" ౩

మ॥ అని యిట్లాడుచు వచింపరాని కడుఁజిం ♦ తావేశ దైన్యంబులన్
గని దుఃఖింపఁగఁ గృష్ణసింగు "రణమే ♦ కర్తవ్యమే! వేఱుత్రో
వ నిరూపింపఁగరాదె! యిప్పు డిపుడే ♦ పట్టాభిషేకంబు శో
భనమై సాగెను; యుద్ధమెట్లయిన ని ♦ ల్పన్ భావ్యమా నియ్యెడన్." ౩

చ॥ అనఁగఁ బ్రతాపసింహుఁడు "మ ♦ హాత్మ! భవద్వచనంబు మాననీ
యనియతి నొప్పు; నైన నొరుఁ ♦ డాహవమున్ బొనరింపఁగోరి పి
ల్చినను నిరాకరింపఁగల ♦ లేఁతమనం బది లేదు; కాని మీ
రనినటు లిట్టిసౌఖ్యసమ ♦ యంబున నెట్టని చింత కల్గెడున్. ౩

క॥ దండించుట కార్యమ్మగు; దండింపమి దుర్బలతకుఁ ♦ దావగు; నవనీ
శుండనయి నాపరిస్థితి యెుండేటికి! సున్నితముగ ♦ నున్నది తండ్రీ! ౩

మ॥ సరి; యీమంగళవేళయందు రణమున్ ♦ సాగింప కొండొక్కఁడౌ
కరణిన్ గార్యముఁ ద్రిప్పి యాతనిఁ దోలం ♦ గన్ జేతుఁ బొమ్మంచు "సా
గర! చిత్తూర్పురరాజ్యమెల్ల మదుద ♦ గ్రస్ఫార బాహాబల
స్ఫురణన్ రక్షణసేయనెంచితి శుభం ♦ బుల్ నేఁడు సంధిల్లఁగన్. 328

మ॥ అనిశప్రేమ వెలుంగ నయ్యుదయసిం ♦ హక్ష్మావరుం డీమహా
వనిఁ బాలించి యశంబు గాంచెను; సలుం ♦ బ్రానాథుఁ డానేత పో
యినవెనుకన్ దనకున్ లభింపఁగల పి ♦ త్ర్యైకాధికారంబు పే
ర్మిని నన్నిడకుఁ దోడితెచ్చుచును ధా ♦ త్రీనాథుఁ జేసెన్ నడిన్. 329

మ॥ ఎవఁడో యొక్కఁడు రాజుగా నిలిచి యి ♦ ప్పృథ్వీస్థలిన్ వాని శ
క్తివిశేషమ్మున నేలు టొప్పుఁ; బ్రజ భ ♦ క్తిన్ వాని యాజ్ఞాబలం
బవలంబించుట యొప్పు; లేనియెడఁ జీ ♦ కాకై విపత్కోటిచే
నవరుద్ధంబగు రాజ్య మెవ్వనికి వాఁ ♦ కై యేలఁగాఁ బూనినన్. 330

ఉ॥ ఓరువరాని కార్యమిది; ♦ యూఱక కావర మూని నీతివి
ద్యారమణుండు కృష్ణవిభు ♦ నాడితి నోరికి వచ్చినట్లు; నా
తో రణమాచరింపుమని ♦ త్రుళ్లుచు నాదు మహాధికార ధి
క్కారము చేయుచుంటి; వికఁ ♦ గాదు సహింప భవత్ప్రవర్తనల్. 331

—*) రాణాప్రతాపసింహుఁడు సాగరసింహుని దేశమువీడి పొమ్మనుట. (*—

మ॥ నిను వీక్షించుచు మత్ప్రజల్ సుగుణని ♦ ర్నిద్రుల్ భవద్దుష్ట వ
ర్తనమున్ నేర్చిన నేర్త్రు; కావున నినున్ ♦ దండింపఁగా నొప్పు; వే
చను నాదేశమువీడి యిప్డె పరరా ♦ ష్ట్రశ్రేణులన్ జేర; నో
ర్వ నిమేషం; బట నాలసించినను; శీ ♦ ర్షచ్ఛేదమున్ జేసెదన్. 332

మ॥ ఇది నాయాజ్ఞ! బహిష్కరించితిని ని! ♦ న్నీదేశమం దెచ్చటన్
మెదలన్ బోక'' న సాగరుండు నగి "స్వా ♦ మీ! చాల సంతోషమై
నది! రాజ్యంబది యొంతతీపనుచు డెం ♦ దంబందు భావించితో
విదితంబయ్యె సమస్తభూజనులకున్! ♦ బెక్కేల వాక్రువ్వఁగన్. 333

మ॥ ఇది నాయూరిది నాదురాష్ట్రమనుచున్ ♦ హీనుల్ మఱిన్ దుర్బలుల్
మది నూహింతురు; కాని విక్రమకళా ♦ లంకారులా వారి క

య్యుదయాస్త్రాచలమధ్యగంబయిన స ♦ ర్వోర్వీతలంబుఁ ముదా
స్పదమౌ కొంగుపసిండివోలెఁ దమదై ♦ భాసిల్లు నెల్లప్పుడున్.

మ॥ పరపుష్పోద్భవ మొప్పు నీదయిన మే ♦ వాడ్రాజ్యమందుండఁగా
నెఱియున్ నామది; నీవు శత్రుఁడగుటన్ ♦ నీవారలున్ శత్రులా
దురు; నీకెప్పుడు గర్భశత్రువులు మి ♦ త్రుల్ నాకు; నట్లాట మ
చ్చరణంబుల్ క్షణకాలముంచుచుఁ జరిం ♦ చన్ నీదు దేశంబునన్.

సీ॥ పనియేమి పరభూమి ♦ పతులసీమల కేగ! మేవాడ నెప్పుడు ♦ మ్రింగుదుననని
కనువిచ్చియుండు న ♦ క్బరుధరామండలాఖండలుం! డాతని ♦ కడకుఁ బోవుదుఁ;
ద్వంద్వకలప్రవ ♦ ర్తనమున నతనికి మిత్రలాభము గల్గ ♦ మేర యెద వె;
నిప్పుడె పయనించి ♦ యేగెద ఢిల్లీపురమునకుఁ గొన్ని ది ♦ నములలోన!

గీ॥ హెచ్చరికగల్గి రాజ్యంబు ♦ నేలుచుండు! మిదియె శాశ్వతమనియుండ! ♦ కెప్పు డె
చటఁ నేరీతి నిన్ను జ ♦ యించి దాని నపహరింతురో! తెలియఁబో ♦ దజాన్సైన."

—*) రాణాప్రతాపసింహుఁ డనుచరులతో వేఁటకుఁ బోవుట. (*—

మ॥ అని గాంభీర్యమెలర్పఁగాఁ బలికి య ♦ శ్వారూఢుండై పోయె! నా
తని వీక్షించుచుఁ గొంతసేపటికి యో ♦ ధశ్రేష్ఠులున్ బెక్కురున్
దనవెంటన్ జనుదేర నయ్యెడ నర ♦ ణ్యప్రాంతమున్ జేరఁగాఁ
జని వేఁటాఁడ ప్రతాపసింహుఁడు జనుల్ ♦ సంతోషమున్ బొందఁగన్. 3

ఉ॥ కొమ్ములులేని యమ్మహిష ♦ కోటులు, తొండములేని భద్రనా
గమ్ములు నాఁగనొప్పు వనిఁ ♦ గల్గిన మత్తమహావరాహ పో
తమ్ముల నాప్రతాపుఁ డతి ♦ దారుణ లీలల నీఁటియన్ శరీ
రమ్ములు గాడఁగాఁ బొడిచి ♦ రాసులురాసులువోసె నేలపై. 3

మ॥ అరుణాంశుచ్ఛటలీన నేత్రములు, శౌ ♦ ర్యాటోప మేపార, ను
గ్రరసోద్రేకమునన్ ప్రతాపధరణీ ♦ కాంతుండు సత్రాత్రసం
భరితుండై త్రినయనుఁ జెందింపక మహా ♦ మాయాకిరాతుండట్టుల్
నిరతోదగ్రవిహారముల్ నెరపి ఖం ♦ డించెన్ వరాహమ్ములన్. 33

మ॥ మొఱి సామంతులు వీరయోధనివహం ♦ బుల్ వారి దోశ్శక్తి కిన్
దగు చందంబున నొక్కమైఁ గదిసి కాం ♦ తారమ్మునన్ గల్గు న

మ్మృగసంతానములన్ క్షణంబునను భూ ♦ మిన్ గూల్చి పెక్కింటిఁ గు
ప్పగఁ దా మొక్కెడఁజేర్చి రారుధిరముల్ ♦ పాఱంగఁ బెన్కాల్వలై. 340

చ॥ అరిది ముదంబు మీఱ మృగ ♦ యారతి సాగఁగఁజేసి నిల్పి స
త్వరముగ లెక్కసేయఁగఁ బ్ర ♦ తాపుఁడు గూల్చు వరాహపంక్తి యం
దఱు సమయించు నమ్మృగవి ♦ తానము మీఱుటఁ జూచి హర్షముల్
వఱలఁగ మించి కాలనుది ♦ వచ్చె' నటంచుఁ దలంచి రందఱున్. 341

మ॥ శివముత్తైదువ ప్రీతి కేకలములన్ ♦ జెండాడి చెండాడి యో
ధవితానంబులు నూతనోత్సవసము ♦ ద్యత్స్వాంతులై భూమియున్
దివియున్ గ్రక్కదలంగ నార్చుచుఁ గడున్ ♦ దేజంబు దీపింప ను
గ్రవనంబున్ విడి రాజధానిని జొరం ♦ గాఁబోయి గొక్కుమ్మడిన్. 342

సీ॥ చిత్తూర్పురము శత్రు ♦ చేఁబడి రాజ్యభాగము తద్దపెద్దది ♦ గాకయున్నఁ!
దమదేశసామంత ♦ ధరణీశు లొక్కరొక్కరు పోయి యక్బరుఁ ♦ గలియుచున్నఁ!
గడలేని యుద్ధసం ♦ ఘర్షణంబులఁ దమదేశమాతయుఁ బిప్పి ♦ తేలియున్నఁ!
బరిపంథియో నభో ♦ భాగభూభాగముల్ తలక్రిందు చేసెడు ♦ బలియుఁడైనఁ!

గీ॥ దమమది హరించు ఘనుఁడు దు ♦ ర్దాంత తేజుఁ డర్కకులవర్ధనుఁడు సుగు♦ణాంబురాశి
యాప్రతాపుఁడు రాజౌట ♦ హర్షమొంది మించి మిన్నంది ప్రజ రమి ♦ యించెనపుడు.

గద్య:— ఇది శ్రీమత్కామేశ్వరీ కరుణా కటాక్ష వీక్షా సమాసాదిత రసవత్కావ్య
నిర్మాణ చాతురీధురీణ, సుగుణగణపారీణ, దుర్భాకవంశదుగ్ధాంభోరాశి
రాకాకైరవమిత్ర, శాలంకాయనగోత్ర పవిత్ర, సుజనజనాను
గ్రహపాత్ర, వెంకటరామార్యపుత్ర, కవిసింహా ऽ వధాని
పంచానన కావ్యకళానిధీత్యాదిబిరుద విఖ్యాత, సుకవి
రాజశేఖర, రాజశేఖరకవి ప్రణీతంబయిన
"రాణా ప్రతాపసింహ చరిత్రం" బ
ను పద్యకావ్యమునం
దుఁ బ్రథమా
శ్వాస
ము

సంపూర్ణము.

శ్రీ

కామేశ్వర్యై నమః.

రాణాప్రతాపసింహచరిత్ర.

ద్వితీయాశ్వాసము.

మ॥ వరసౌఖ్యంబులకున్ నిరోధమగు నే ♦ ర్పాటుల్ దొలంగించి సు
స్థిరతన్ బెంచు వ్యవస్థలన్ దిటముగాఁ ♦ జేకూర్చుచున్ సత్యధ
ర్మరతుల్ మీఱఁగ రాజ్యమేలుకొనుచున్ ♦ రాణాప్రతాపావనీ
శ్వరమందార మొకానొకప్పుడు సలుం ♦ బ్రాధిభర్త నీక్షించుచున్,

—*{ సూక్తసింహుని రాజధాని కంపుమని ప్రతాపసింహుఁడు కృష్ణసింహు నర్థించుట. }*—

మ॥ “మొదలన్ నెత్తురు పంచుకొం చనుజుఁడై ♦ పుట్టెందె; నాపైన బా
ల్యదశన్ బైనను బ్రక్కనున్ బడుచుఁ దు ♦ ల్యప్రేమతో మైత్రి కా
స్పదమై వర్తిలె; సూక్తుఁ డొక్కత్రుటి నన్ ♦ బాయం; డొకప్పైనఁ ద
ల్లిదరిన్ జేరఁడు; ప్రాణమొక్కఁడు నొడల్ ♦ రెండైన యట్లుండెడిన్.

గీ॥ రాము నుపమ నాయెడఁ బల్క ♦ రాదు! గాని తెప్పవాల్పక కనుపెట్టి ♦ రేయుఁ బవలు
ననుచరుండయి నన్గొల్చు ♦ నపు డతఁడు నిజంబు మూఁడుమూర్తులకు ల ♦ క్ష్మణుఁడె సుమ్ము

గీ॥ సూర్యవంశప్రదీపుఁడా ♦ సుతువిపత్తుఁ బాపి కాపాడితనుచు నీ ♦ భవ్యయశము
నలుదెసలఁ బ్రాకె! సూక్తుఁడ ♦ నంతకోటి జనవిజయసూక్తుఁడగుచుఁ దే ♦ జమునఁ బెఱిఁగె.

గీ॥ అతఁ డడుగు మోపు సమయభా ♦ గ్యమునఁ జేసి మొంతకాలము సంతాన ♦ మెఱుఁగకున్న
కడుపు ఫలియించి కొమరులఁ ♦ గనిరొ నీను దొడ్డయిల్లాలు జగము సం ♦ తోషమందె

చ॥ ఎఱుఁగుదురెంతొ సౌమ్యముగ ♦ నేను వచించిన వాక్యమూని సా
గరుఁడు సభాముఖంబుననె ♦ కాఱులు ప్రేలుట; దానఁ గోపవి
స్ఫురణను దేశమున్ విడచి ♦ పొమ్మని పంపితిఁ! గాని కూర్మిసో
దరు నెడఁబాటుచే మది య ♦ థాయథలైచనె నేమి తెల్పుదున్!

గీ॥ సూక్తు నంపుము; చెంతనుం ♦ చుకొననెంతు; నచటనున్న నీవాఁడు గాఁ ♦ డే యతండు!
నేను మొదలుగ నీరాజ్య ♦ మెల్ల యుష్మ దమృతహస్తాభిరక్షితం ♦ బగును గాదె!”

మ॥ అని మొత్తేనిఁ బ్రతాపసింహుఁడును ద ♦ న్నర్థింపఁగాఁ గృష్ణసిం
గను మోముల్ వికసింప "దేవ! నిను ని ♦ త్యంబుల్ మహాభక్తి నె
క్కొనఁగాఁ గొల్చుటకన్న నొండుపని నా ♦ కుల్ హర్షదంబౌనె! మొ
దను నీయానతి వేదతుల్యమని తా ♦ ల్తున్ నేను శీర్షమ్మునన్. 8

శా॥ నామాటల్ గ్రుడిదేల; నేను సుతులున్ ♦ నాబంధులున్ నాసఁబం
ద్రామఃఖ్యావనిరాజ్యలక్ష్మియును స ♦ ర్వస్వంబు నీచేతిదే;
యీమే నియ్యెలలోన నుండువఱ కి ♦ క్లే సాఁగినన్ జాలు; నా
స్వామిస్నేహము బ్రేమలఁ దుచ్ఛములు స ♦ ప్తద్వీపసామ్రాజ్యముల్. 9

గీ॥ వత్సరమున నాల్గెల్లు తా ♦ వకసమక్షమందు నేనుండు; నాసమ ♦ యంబునందు
దేవ! నీమృదుపాదరా ♦ జీవయుగము సూక్తు వదనారవింద మే ♦ జూడఁగందు." 10

చ॥ అనుచుఁ బ్రతాపసింహవసు ♦ ధాధిపసింహు ననుజ్ఞ నొంది శో
భనతర లక్షణాన్వితము ♦ వార్వము నెక్కి నిజాప్తయోధులున్
దను గొలువంగ నాత్మసద ♦ నంబును జేరి లతాంగిసమ్మతిన్
గొని కొనివచ్చె సూక్తు రిపు ♦ కుంజరసింహుఁ బ్రతాపుఁ జేరఁగన్. 11

గీ॥ తావియును బూవు కరణి సో ♦ దరు లిరువురు కలిసి రాగరసాతిసం ♦ కలనఁ బెరసి
యేకమతు లేకవాక్కులై ♦ యెల్లరలర నొండొరులు పాయ కొక్కఁడై ♦ యుండిరపుడు

—*) వసంతోదయము. (*—

గీ॥ పల్లవవ్యాప్తి పుష్పవ ♦ ద్వైభవంబు ఫలనవోదయభూతి కొ ♦ మ్మలకుఁ గూర్చి
మాధవగృహీతయగు మధు ♦ మాసలక్ష్మి యఖిలజగము పూఁదోటయ♦ట్లలరఁజేసె.

—*) సలుంబ్రాకృష్ణసింహుఁడు లుగాదికానుకలు గొనివచ్చుట. (*—

మ॥ తలపైనన్ మగఱాఁడురాయి వెలుఁగొం ♦ దన్, ధాళధళ్యంబు రం
జిలు ఖడ్గంబులు వ్రేల, దొడ్డ నునుతే ♦ జీలెక్కి యోధాళి చెం
తల నేతేరఁ, బ్రతాపసింహుఁ గొలువన్, ♦ నానామహీమండలేం
ద్రులు పంచేసి రుగాదికానుకలు దొం ♦ తుల్ దొంతరల్ దెచ్చుచున్. 14

⊕ As Vasanti or Spring personified, the consort of Hur is worshipped by the Rajput, who opens the season with a grand hunt led by the prince and his Vassal chiefs when they chase slay and eat the boar. Personal danger is disregarded on this day as want of success is ominous that the great Mother will refuse all petitions throughout the year. "Annals of Mewar."

శా॥ లోకైక స్థిర విక్రమక్రముఁడు సు ♦ శ్లోకుండు చండేశ వం
శాకల్పుండు శిశోదియాభిజన దు ♦ గ్ధాంభోధిచంద్రుండు ని
ష్కైకస్వాంతుఁడు స్వామిభక్తమణియన్ ♦ పేర్గన్నవాఁ డాసలుం
బ్రాకృష్ణుం డరుదెంచె స్వామిచరణ ♦ ద్వంద్వంబు సేవింపఁగన్.

గీ॥ ధీరలోకైకమౌళి ఝా ♦ లూరినృపతి సోనెగుర్జరకులాంభోధి ♦ సోముఁడైన
భానుసింహుఁడు వేంచేసెఁ ♦ గానుకలుగఁ జానవరత్నదివ్యభూ ♦ షలను గొనుచు.

గీ॥ ముందుఁ జిత్తూరురణమున ♦ భూమి వడఁక మెలఁగు జయమల్లసుతుఁడు దో ♦ ర్బలయుతు
తేజసింగు రాఠోడ్వంశ ♦ దీపకుండు తరలె బదనూరునుండి ప్ర ♦ తాపుఁ గొలువ.

క॥ ఝాలాకులేంద్రుఁడు మహో ♦ త్తాలమగు రుమాలుఁదాల్చి ♦ తపనీయవిభూ
షాలిఁగొని శ్యామసింహుఁడు హేలాగతి సాద్రినుండి ♦ యేతెంచె వడిన్.

ఆ॥ స్వామిభక్తి యుగ్గు ♦ పాలతో మఱిఁగిన పావనుండు ధేల ♦ వార నృపతి
యరుగుదెంచె నప్పు ♦ డామనసింహుండు కందులేని మనసు ♦ కాన్కఁ జేయ.

గీ॥ మదన-మాధవులటు గాథ ♦ మైత్రితోడ వెలయు బేడ్లా-కొఠేరియా ♦ పృథ్వినాథు
లా ప్రతాపమహీంద్రు పా ♦ దాంబుజములఁ జేరి సేవింప నెంచి వేం ♦ చేసి రపుడు.

మ॥ విమలారణ్యమనోజ్ఞ వస్తువితతుల్ ♦ పెక్కుల్ రహింపన్ స్వతం
త్రమహీరాజ్యరమాధురంధరుఁ డహో ♦ రస్థైర్యుఁ డావిద్విష
త్సమదవ్యాఘ్రమహాకిరాతుఁడు కిరా ♦ తస్వామి యాభీమచాం
దమలస్నేహమెలర్ప వచ్చెను ప్రతా ♦ పాధీశ్వరున్ జూడఁగన్.

మ॥ తనసామంతుల గారవించి ముదమం ♦ దన్ జేసి యాబాల్యమి
త్రుని భిల్లేశ్వరు భీమచాందుఁ గడు సం ♦ తోషంబు నొందించి య
న్ననలన్ దన్ని ప్రతాపుఁడంతట "నప ♦ ర్ణాదేవికిన్ బ్రీతిగా
వనికిన్ బోవలె వేఁటలాడ" ననియెన్ ♦ వారంద "రౌనౌ" నన్.

—*) సామంతరాజ సహితుఁడై ప్రతాపసింహుఁడు వేఁటకు వెడలుట. (*—

సీ॥ చైతకంబనెడు నా ♦ జానేయమున మహోదాత్తుండు రాణాప్ర ♦ తాపసింహుఁ!
డాతనికడ నుత్త ♦ మాశ్వంబుపై ధీరుఁ డినకోటితేజుఁడౌ ♦ కృష్ణసింహుఁ!
డితని చేరువ వాజి ♦ నెక్కి గ్వాలియరు మహామహీనాథుండు ♦ రామచంద్రుఁ!
డతనిపక్కన సము ♦ ద్ధతహయారూఢుఁడై శూరశిఖామణి ♦ శక్తసింహుఁ!

గీ॥ ఇతని చెంతను భానుసిం! ♦ గతని పొంతఁ దేజసింహుఁ. ఈతని కుడి ♦ దెసను శ్యాను
సింహుఁ! ఇతని పిఱుఁద మన♦స్సింహుఁ! ఇవలఁ దరతమస్ఫూర్తి వెడలి రం♦దఱును గలిసి.

మ॥ నుదుటన్ దొడ్డవిభూతిరేఖ కటియం ♦ దున్ శాటి కంఠంబునన్
రుదురాకల్ గల పేరులున్ ముఖమునం ♦ దున్ బ్రహ్మతేజోగతుల్
పొదలన్ రాజపురోహితాగ్రణి జగ ♦ త్పూజ్యస్వభావుం డవా
ర్యదయుండై హరభట్టునన్ వెడలె ది ♦ వ్యాందోళికారూఢుఁడై. 24

చ॥ వెలిజిగివల్వలన్ దొడిగి ♦ శ్వేతహయంబుల నెక్కి విచ్చుక
త్తుల తెలికాంతిపుంజముల ♦ తోఁ జను నాశ్వికు లొప్పిరయ్యెడన్
గొలకున గుంపుకట్టి చను ♦ కోమల రాజమరాళముల్ వలెన్!
బలుచనిగాలిసోఁకుల శు ♦ భంబుగఁ దూఁగెడు పూలగుంపటుల్! 25

గీ॥ పణవరవము భేరీభాంక ♦ రణరవంబు తప్పెటల బూరగొమ్ముల ♦ ధ్వానములును
బూరటిలి రోదసిఁ బగిల్చి ♦ నీరధులను గలఁచుగతి మిన్ను మన్ను నే♦కముగ మ్రోసె.

గీ॥ వనము వలయాకృతిగఁ జుట్టు ♦ కొనుచు నిలిచి యలబలంబుల నొనరించి♦యలబలంబు
భీకరాట్టహాసములతోఁ ♦ బిలిచి పిలిచి తట్టి తట్టి మృగాళి నం ♦ తటను లేపె. 27

గీ॥ భయద వార్షుక మేఘగ ♦ ర్భంబు వెడలి వివిధముఖములఁ బరతెంచు ♦ పిడుగులట్లు
చిమ్మచీఁకట్లు క్రిమ్మ న ♦ సమ్మనుండి ఘాతుకమృగాళి నానాము ♦ ఖముల వెడలె.

ఉ॥ ఎత్తిన హస్తయుగ్మముల ♦ నీఁటెల ముందుకుఁ దూలఁబట్టి య
త్యుత్తమ మంజులాశ్వముల ♦ నూల్కొని పాఱఁగ హెచ్చరించి రే
కెత్తు మహోత్సవస్ఫురణ ♦ నెల్లరు నొండొరుఁ బిల్చుకొంచు రా
హుత్తులు ముందుకున్ వెడలి ♦ రుగ్రమృగావళులన్ వధింపఁగన్. 29

చ॥ సకల దిశావకాశముల ♦ శాత కృపాణ ముఖోజ్జ్వలాయుధ
ప్రకరముతోడ దూఁకు భట ♦ వర్గముఁ దప్పుకొనంగలేక దా
మొకఁడును రెండు మూఁడిటుల ♦ నుగ్రమృగంబులు గుంపులై యొకా
నొకభటుమీఁదికిన్ గవయు ♦ చుండుట చూడఁగ వేడుకై తగెన్. 30

మ॥ ఒకపర్యాయమె యొక్కచోటనె మహా ♦ యోధుం డొకొక్కండు కుం
తకృపాణాదులఁ బర్వఁజేసి మృగసం ♦ తానమ్ములన్ గూల్చి యీఁ
టెకొనన్ వాని గుదుల్గుదుల్గొనుచు న ♦ ట్లేవచ్చు నాదృశ్య మిం
చుకచూడన్ గనులున్న భాగ్యమని తోఁ ♦ చున్ గాదె యెవ్వారికిన్! 31

—*) వేటచాలించి కూర్చుండిన రాజపుత్రసైన్యమధ్యమునకు వరాహము వచ్చుట. (*

మ॥ తనుకుంతంబులు దీర్ఘశూలములు వ్య ♦ ర్థంబింతయుఁ గాక సా
ర్థములై యొప్ప మృగంబులన్ దునిమి వీ ♦ రశ్రేష్ఠు లక్కాన నా
క్రమమున్ బోలె రచించి వేట నపుడే ♦ చాలించి; రంతన్ వరా
హ మొకం డయ్యెడ కేగుదెంచి జనమ ♦ ధ్యంబందు దూఱెన్ వడిన్.

మ॥ ధనురస్త్రంబులు పట్టి ఖడ్గములు చే ♦ తన్ దాల్చి యుత్సాహవ
ర్ధనులై యెల్లరు చూచుచుండఁగ సమం ♦ దస్ఫూర్తి నద్దానిఁ గూ
ల్చను సూక్తుండు ప్రతాపుఁ డశ్వములపై ♦ లఘించి; రాక్రోడమున్
జనియెన్ గుమ్మరసారెయట్లు భటులన్ ♦ బల్మాఱునున్ జుట్టుచున్. !

చ॥ ఒకమొగమై పెనంగుచు మ ♦ హోన్నతరోమముతోడ భీకరాం
బకములు పర్వఁజేసినను ♦ బందియు నక్షత భూరిగాత్రమై
సుకముగఁ బాఱుచుండె; నది ♦ చూచి సహింపక వార లిర్వు రొ
క్కొక నొకమోముగాఁ దిరిగి ♦ యుగ్రతఁ దాఁకిరి క్రోడపోతమున్. 3

॥ వెనుక ధనంజయవిక్రము ఘనుఁడగు సూక్తుండు ముందు ♦ గా ఫాలవిలో
చనసదృశుండు ప్రతాపుఁడు చని మోదిరి సూకరము ని ♦ శాతాస్త్రములన్. 3

—*) సూక్తసింహుఁడు ప్రతాపసింహునితో వాదించుట. (*—

। ముడుచుకొని పంది పుడమినిబడి నీల్గెఁ; బ్రతాపసింహ ♦ వసుధావరుఁ డ
య్యెడఁ జేరెఁ; దత్క్షణము సూక్తుఁడు దూఁకెను "బంది నాది ♦ తొలఁగు" మటంచున్.
"కాదిది నాచేఁబడెఁ; నీయేదు ముఖము పగిలి కూలె; ♦ నిదె కనుఁగొనుమీ!
నామదెస పురోభాగము; నీది వెనుకు; ముందుఁ దగులు ♦ నే! నీశరముల్" 37

అని విభుఁడన సూక్తుఁ "డ♦యారె! పంది యెపు డెచట నెట్లు తిరిగెనో♦యెవరెఱుంగుదు!
రిందు నీదని వ్రాసితే ♦ యేమిగుఱుతు! నాది గాదన దృష్టాంత ♦ మేది" యనియెన్. 38
"పనికిమాలిన పందికై ♦ యనృతమాడె; దిలయుఁ గ్రుంగెనె! యంభోధు ♦ లింకిచనెనె!
వెలగలుగు వస్తువేమైన ♦ వెనుకఁబడెదె! కోటి యనృతమ్ములేనిఁ బ ♦ ల్కుటకుఁ గాని."
అని నిలుచున్న ప్రతాపునిఁ గని సూక్తుఁడు "పంది నేమి ♦ గాఁ దలఁచితివో!
మును దానికై కదా పార్థునితోఁ బోరాడె శంక ♦ రుఁడు ఘోరముగన్! 40

గీ॥ తలఁపు లోకఁడైన లవము శో♦దమునురాదు; కౌస్తుభంబైనఁ జనుఁ జిల్లి♦గవ్వమాడ్కిఁ!
పౌరుషము మాటపట్టింపు ♦ వచ్చినపుడు గడ్డిపోఁచయె మేరువై ♦ గణుతిఁగాంచు. 41

మ॥ పలుకన్ బూనిన విల్వనున్ గుఱిఁచి మే ♦ వాడ్ రాజ్యమున్ బోలఁగాఁ
గల భాగ్యం బిలలేదు; సోదరకృత ♦ ఘ్నత్వంబునున్ మీఱఁగాఁ
గల పాపంబును లేదు; నీతులను బ ♦ ల్కఁగన్ వచ్చు; నెవ్వారు వా
రలతప్పుల్ గ్రహియింతురే! జనుల మ ♦ ర్యాదల్ కడున్ జిత్రముల్. 42

సీ॥ విశ్వస్తుతాఖండ ♦ విక్రమక్రమునిసా మ్రావనిరాజ్యవిభూతి ♦ యంద్రు బుధులు;
మనలోన విక్రమ ♦ మహిమఁ బూజ్యుండెవఁ డతఁడె మేవాల్లక్ష్మి ♦ కర్హభర్త;
కాని నీవొకఁడవే ♦ గళమునఁదాళిఁగూర్చిన భర్తగావు; నిన్ ♦ మించఁగలుగు
పోటరు లుండక ♦ పోరు; నీనెత్తిని బొడవైన యొకకొమ్ము ♦ పుట్టెనొకొ!

గీ॥ యేను దప్పిన నీరాజ్య ♦ మేలు ఘనుఁడు పుట్టఁడని యెంచినావు! నీ ♦ ముఖమునందె
ప్రొద్దుపొడుచునె! యిటు లేని ♦ పోని దురభిమాన మూనితి; వికనైన ♦ మానుటొప్పు.

క॥ పదికోట్లమాటలేటికిఁ! గుదురుగ వాదంబు మాని ♦ క్రోడంబు నొసం
గుదువో! నాతో మార్కొని కదనము చేసెదవో! తెల్పఁ ♦ గావలె” ననినన్. 44

చ॥ “కలఁగెనొ ప్రజ్ఞ! లేక చెడు ♦ కాలమె వచ్చెనొ! స్నేహమెంతయున్
వెలసిన యన్నఁదమ్ములకు ♦ నిప్పువిధాన మనోవిభేదముల్
గలిగెను జూచుచుండఁనె; య ♦ కారణవైరము లిట్టివేకదా!
ప్రళయము వచ్చె; మాన్పఁగను ♦ పాయము దోఁపద-యేమిచేతుమో!” 45

క॥ అని పుట్లకొలఁదిగా విసమును గడుపులఁ బోసినట్లు ♦ పొగులుచు దృష్టుల్
మొనయించి రంద ఱొకమొగమునను సలుంబ్రాధినాథు ♦ ముఖకమలముపై. 46

—*) సలుంబ్రా కృష్ణసింహుఁడు సూ'క్తసింహునకు బుద్ధిచెప్పుట. (*—

ఉ॥ అతఁడు లేచి సూక్తు దరి ♦ యన్ జనుదెంచి “శిశోదియాకులో
ద్భూతులు పూర్వజుల్ గనిన ♦ ప్రొక్కఁగ నేర్తురు కాని యెన్నఁడున్
నీతితొలంగి కొట్టఁగను ♦ నేరరు; క్రొత్తలు తెచ్చి పెట్టి మా
చేతములన్ దహించితివి; ♦ చెప్పెడి దేమిక నీప్రవర్తనల్! 47

చ॥ శివశివ! యెట్టిపాపకము ♦ చేసితి; దేవుని దిట్టకొట్టు దా
నవులయినన్ మహోన్నత గు ♦ ణంబులఁ బొల్చిన యగ్రజన్ము పా

దవనజముల్ భజించి నుతిఁ ♦ దన్పుదుకే! గురుతుల్యు జ్యేష్ఠు ని
ట్లవినయబుద్ధివౌచుఁ దెగ ♦ నాడుచు ధర్మముఁ బూదిఁగల్పెదే!

మ॥ అనురాగాంబుధి స్వామికార్యఁబడుచున్ ♦ బ్రార్థించి మూన్నాళ్ల నీ
వనుతాపమ్మునఁ గ్రాఁగి పస్తువడి ప్రా ♦ యశ్చిత్తమున్ జేయకుం
డిన మేవాడధరిత్రి నెందరిగినన్ ♦ 'నీవిందురా; కూరుచుం'
తనువా రుందురె! యెవ్వరోర్చెదరు క ♦ ట్టా! స్వామిధిక్కారమున్.

మ॥ మనవంశంబున నెన్నఁడున్ గలుగ దీ ♦ మర్యాద; యన్నన్న! నే
మనియున్నప్పుడె నాసమక్షమున స ♦ స్మత్స్వామి నిందించు నీ
వనుకంపార్హుఁడవౌదె! వధ్యుఁడవు! బా ♦ ల్యంబందు నిన్నెత్తి పెం
చిన దోషంబున నోర్చుకొంటిఁ! గడునో ♦ ర్చెన్ జేత మిప్పట్టునన్."

—*) సలుంబ్రా కృష్ణసింహునెడ సూక్తసింహుఁ డవినయము జూపుట. (*

మ॥ అని వాత్సల్యముఁదుర్ంపలేక యిటు న్యా ♦ యంబాడు నాకృష్ణునిన్
గని సూక్తుండును "బిల్లికిన్ జ్వరమనం ♦ గాఁజెల్లె; నీమాటలన్
వినఁగా నోపను; నీప్రతాపవిభవన్ ♦ నేమ్రొక్కఁగానోపఁ; బం
ది నెటుల్ వీడఁగనోప; నోప రణమొం ♦ తేనిన్ విసర్జింపఁగన్.

ఉ॥ గుట్టుగ మీరలిర్వురును ♦ గూడుచు నాజగమల్లు బాధ్యతల్
మట్టినిబెట్టి రాజ్యరమ ♦ లాగుకొటుంగదె లోక! మందఱన్
గుట్టెదు తేలు ధర్మమిది ♦ గోయని చూపిన యట్టులయ్యె; నీ
కిట్టటులాడె బుద్ధి; కదు ♦ వృద్ధవు; నోరు మెదల్పకుండుమీ.

మ॥ సిరి వీరున్ వెదకున్; ఘనుల్ బెదరి యి ♦ స్సీ! మూలలన్ దాఁగఁబో;
రురుశౌర్యోజ్జ్వలు లిందుఁ గల్గు మగలం ♦ దొక్కొక్కమా ఱొక్క రె
వ్వరినేఁ బూన్పుము చెండివై చెదఁ! బ్రతా ♦ పస్వామి మద్విక్రమం
బెఱుఁగున్; బైఁబడఁ; డీవు సాయమయి ర ♦ మ్మో! చూతు నాయుద్ధతిన్."

మ॥ అని గర్వించెడు సూక్తునిన్ గని సలుం ♦ బ్రాధీశుఁ "డేమంటివి! ని
న్ననఁబాపం! బిసుమంత యోర్వ గురుధి ♦ క్కారాఘమున్! నిన్నుఁ బెం
చిన వాత్సల్యమునైనఁ జూడక శిర ♦ శ్ఛేదంబు గావింతు ని"
ష్టని ఖడ్గంబుఁ గొనన్ బ్రతాపుఁడు రయం ♦ బారన్ సమీపించుచున్,"

—*) ప్రతాపసింహుఁడు సలుంబ్రాకృష్ణసింహునకుఁ గోపోపశమనము చేయుట. (*—

48 మ॥ "గురుతుల్యుండవు! మాకు వంద్యుఁడవు! సూ ♦ క్తుండాడు గర్వోక్తులన్
దరుణార్కాబ్జాత దళాతికోమలము స్వాం ♦ తం బెంతగా నొచ్చెనో
స్థిరకారుణ్యసముద్ర! వానిబదు ల ♦ ర్థింతున్ క్షమాభిక్ష! యే
కొఱలేకుండఁ బ్రసన్నమూర్తివయి నా ♦ కున్ దర్శనం బీయవే! 55

49 గీ॥ గురుని దండన తన్ను మే ♦ ల్వఱచు ననుచు నెఱుఁగ కితఁడాడు నుడుల వం ♦ దుఱఁగఁబోకు!
వాఁడు నాచేత నిపుడు త్రో ♦ వకునువచ్చు సస్త్ర మస్త్రేన శామ్యతి ♦ యనెడు నట్లు."

క॥ అని సూక్తుఁ జూచి "కొమరా! కనుచుండనె యెంతవఱకుఁ ♦ గడపితి నుడులన్!
నిను నీవెఱిఁగితొ లేదో! యనుచితమని నీకుఁ దోఁప ♦ దా! యిపుడైనన్. 57

50 ఉ॥ తండ్రికిఁ బంగనామములు ♦ తద్దయుఁ దీర్చెడు పుత్త్రుఁడండ్రె పె
క్కం! డొకపుంచి పేర్గొనుట ♦ కష్టము; మస్తుఁడటంచుఁ బేరు చే
కొం డ్రవివేకు లూఱకయ; ♦ కూడిన వీరవరేణ్యు లింద తే
పుండ్రనిదైన నెంచ కిటు ♦ లాడుచు నిందలఁ గట్టుకొందువే! 58

మ॥ జనకప్రాయు మహాత్ముఁ గృష్ణవిభు సు ♦ స్వాంతంబు నొప్పించి న
51 న్ననురాగార్ద్రుని జ్యేష్ఠు భూరమణు హా ♦ స్యంబాడ నూకించి; తిం
కను గన్విచ్చుచు మంచిచెడ్డల నెఱుం ♦ గన్ లేక యిట్లున్న నే
మని నీభావము నెంచఁగానగును! గ ♦ ట్టా! యిట్లు వర్తింతువే! 59

గీ॥ గురు లమృతహస్తములతోడఁ ♦ గొట్టినపుడు విసముగా నది తోఁచుట ♦ విలయమునకె;
52 యెందఱను గొట్టెదీవు! నేఁ ♦ డేల యిట్టి తలబిరుసుమాట! లిపుడైనఁ ♦ దెలివిఁగనుము.

మ॥ ఉరుశౌర్యుల్ మననెత్తిపై నడచువా ♦ రున్నారు బ్రహ్మాండ ము
క్కఱఁజేయంగల విక్రమప్రకటు: లే ♦ లా నీదు గర్వోక్తు లిం
దఱలోఁ! దాడిని దన్నువాని తలపై ♦ దన్నంగలాఁడుండు! నీ
53 గరువంబున్ సకలంబు డింపఁగల నొ ♦ క్కండౌ నిమేషంబునన్." 61

గీ॥ అనిన "ముంజేతి మణిఁజూడ ♦ నద్దమేల! కుడువఁబోయి కూరలరుచి ♦ యడుగనేల!
చేయి చేయిని గలుపు! నీ ♦ శీర్ష మెగిరి యవలఁబడకున్న నను సూక్తు ♦ డనఁగఁబోకు!

గీ॥ ఇంక నొక్కఁ డిందున్నవా ♦ రెవ్వరైన నందఱైనను నన్ను మా ♦ ర్కొందురేని
54 మిన్నుల హర్షించి ప్రళయభై ♦ రవునిమాడ్కి సర్వసంహార మొనరింతు ♦ క్షణములోన."

—*) హరభట్టారకుఁడు సూక్తసింహునకు నీతిఁ గఱపుట. (*—

మ॥ అని మీసంబునఁ జేయిమోపుచును గ ♦ ర్వావేశమున్ జూపు సూ
క్తుని వీక్షించి ప్రతాపసింహుఁడు కడున్ ♦ క్రుద్ధాత్ముఁడై "నెత్తికిన్
గనులెక్కెన్ జుమి నీకు; నిప్పుడె భవ ♦ ద్గర్వాంధతన్ డింతు ర"
మ్మనునంతన్ హరభట్టు వారలను డా ♦ యన్ బోయి దీనాస్యుఁడై, 64

ఉ॥ "నాయనలార! సూర్యకుల ♦ నాశకరమ్మగు ఘోరకృత్యమున్
జేయఁగ నుంటిరేల! పగ ♦ చే రిపులన్ సమయింపవచ్చుఁగా!
కీమెడ నన్నఁదమ్ము లటు ♦ లీసున రోసము నూని పోరు ట
న్యాయమటంచుఁ బూజ్యులన ♦ రా! వినరా! రణధర్మపద్ధతుల్. 65

మ॥ ఒకకాడన్ జనియించు రెండుపువుల ♦ ట్లొప్పారి మీరెప్డుఁ గూ
ర్మికినిన్ బేర్మికిఁ దావులై మెలఁగినన్ ♦ మిన్నంది మాబోంట్ల మూ
ఱక హర్షింతుము! కాని యుద్ధము లోన ♦ ర్వన్ బూనినన్ మానసం
బకటా! వ్రయ్యలు వ్రయ్యలై చనదె! క ♦ ట్టా! చూచి యెట్లోర్తునో! 66

చ॥ అదియును నాశ్రితుండగుట ♦ నందఱు మెచ్చఁగ నిచ్చకంబులన్
వదరె నితండటంచుఁ దలఁ ♦ పన్ వలదు; దింటిపురోహితుండ న
భ్యుదయమె మీయెడన్ దలఁచు ♦ చుండుట క్రొత్తయుఁగాదు; క్షేమసం
పదఁ బరికింప నాకుఁ గడు ♦ బాధ్యత యుండు నెఱుంగు లోకమున్. 67

చ॥ తరములకొద్ది మిమ్ము వసు ♦ ధాపతులంచని మేము మమ్ములన్
గురువులటంచు మీరలును ♦ గొల్చి పరస్పరభేదలేశముల్
పొరయఁగనీక కాలమును ♦ బుచ్చితి; మట్టులుగాన మిమ్ములన్
దరియు విపత్తు లేశమయి ♦ నన్ మఱి మేరువుగాఁ గనంబడున్. 68

ఉ॥ మంచియుఁ జెడ్డయున్ దెలుప ♦ మాన్యులు లేరు; గతించెఁ దండ్రి; ప్రా
పంచక పద్ధతుల్ తెలియు ♦ ప్రాయముగా; దిఁక రాజ్య మొంటి భా
రాంచితమౌ; రిపుల్ బలియుఁ; ♦ డాహవ మర్హముగాదు; మిమ్ముఁ బ్రా
ర్థించెదఁ దండ్రులార! విన ♦ రే! గురువాక్యము మీఱరాదనన్. 69

మ॥ వల దాత్మక్షయకారకంబయిన యీ ♦ వ్యాపార; మిందుండియున్
దొలఁగన్ బొం; డిది సోదరత్వమునకున్ ♦ దూరంబు; నాయానయున్

గల" దంచాడిన నవ్వి సూర్యుఁడు "నమ ♦ స్కారంబు గైకొంచు న
వ్వలెన్ బొం డిఁక; నడ్డువచ్చి కలిగిం ♦ పన్ బోకుఁ డాలస్యమున్. 70

గీ॥ అపజయమొ లేక జయమొ యి♦ప్డుం దఁగోరి చావు బ్రదుకుల నున్నాము! ♦ మీవచించు
చప్పనగు మాట లూఁకొట్ట ♦ మొప్పఁబోవ! మేమిటికిఁ గష్టపడఁగ! నిం♦కేల వగవ!

మ॥ తనదౌ శక్తికి మీఱు కార్యములకున్ ♦ దార్కొన్నచో ముప్పు వ
చ్చును; మాయిర్వురలోన నొక్కఁడు రణ ♦ క్షోణిన్ మృతిన్ గన్న మీ
రును రావచ్చును! నేడ్వవచ్చు! మఱిఁ బా ♦ రోహిత్యమున్ జేయవ
చ్చును! లబ్ధిన్ గొనవచ్చు! నిష్ఠ చనవ ♦ చ్చున్ దాఁటి దూరమ్ముగన్." 72

క॥ అనిన హరభట్టు నిలువెల్లను నీరయి యడుగు నవ్వ ♦ లన్ వైచి ప్రతా
పుని వంకను దీనముగాఁ దనదృష్టులు వఱపె; నాప్ర ♦ తాపుండంతన్, 73

క॥ "గురుఁడనక దైవమన కెవ్వరి నైనను దెగడు వీని ♦ పై నభిమాన
స్ఫురణము మాను; మెఱుంగవె! యరసికులన్ బలుకరింప ♦ నగు ముప్పనుచున్. 74

క॥ మలినమును జలముకై వడి నిల నలమిన పాపసమితి ♦ నింకించు రణం
బు; లవశ్యము కరణీయంబులు నృపవంశమునఁ బుట్టు ♦ పురుషుల కెల్లన్. 75

క॥ ఏవేళ కేదివచ్చునొ యేవెరవునఁ బరిణమించు ♦ నెవరెఱుఁగఁగలా!
రీవేళ మమ్ముఁ గూఱిచి భావమునను నొవ్వ"కనుచుఁ ♦ బలుకుచు వెడలెన్. 76

—*) సూర్యసింహ-ప్రతాపసింహు లొండొరు పోర యత్నించుట. (*—

మ॥ కమలాప్తాన్వయ మీఁదినం బపయశః ♦ కాలుష్యమున్ బొంది పూ
ర్ణముగాఁగన్ జెడనున్న! దీప్రళయమున్ ♦ దప్పింపఁగా నిష్ఠ మా
ర్గ మొకం డున్నదె; తెప్పపాటదను మీ ♦ రన్ బోయినన్ వీరి దే
హములున్ జేతికిఁ జిక్కునే! యకట! ప్ర ♦ య్యల్ ప్రయ్యలై రాలవే." 77

మ॥ అని యందుండిన వారలందఱును దుః ♦ ఖావేశ దైన్యంబులన్
గని శోషిల్లఁ బ్రతాపసూర్యులు నిజో ♦ గ్రస్ఫార ఖడ్గంబులన్
గొని వేగమ్ముగఁ ద్రిప్పు చొండొరుల ను ♦ గ్గున్ నూచమున్ జేయ ముం
దున కొక్కుమ్మడి దూఁకి! రేమనఁగ నుం ♦ డున్ మీఁది కార్యంబులున్! 78

—*) హరభట్టారకుఁ డాత్మార్పణము గావించుట. (*—

చ॥ మెఱుపు తటాలునన్ మెఱయు ♦ మెల్పున నాహరభట్టు తత్క్షణ

స్ఫురిత మనోవికాసమున ♦ భూరి-కృపాణము నెత్తి వక్షమున్
బరియలుగాఁగ జీల్చుకొని ♦ వారల మధ్యను నేల వ్రాలుచున్
బోరిపోరిఁ బ్రాణముల్ విడిచె ♦ ముక్కున నోరను నెత్తు రొల్కఁగన్.

❁ మ॥ తనసేవించు నృపాలనందనులు కృ ♦ ద్ధత్వంబుమై నొందఁగన్
దననేత్రమ్ముల వ్రేల మార్కొనుచు నం ♦ తంబొందఁ జూడఁగన్ సహిం
పని పుణ్యాత్ముఁడు! నాఁటి కష్టదశఁ దీ ♦ ర్పన్ బూని యాత్మార్పణం
బు నొనర్చెన్ హరభట్టు త్యాగనిధియై ♦ ముల్లోకముల్ మెచ్చఁగన్.

మ॥ వనధిధ్వానగభీరఘోషము రహిం ♦ పన్ బ్రక్కకున్ వచ్చి సూ
క్తుని వీక్షించి ప్రతాపుఁడున్ "నినుఁ గనుం ♦ గొన్నన్ గడున్ బాపముల్
జనియించున్! గలుగంగరాని యిడుముల్ ♦ సంధిల్లె! క్షీరాబ్ధిఁబో
లిన సూర్యాన్వయమొందె నీకతన మా ♦ లిన్యంబు లీనాఁటికిన్.

ఉ॥ ఒత్తిడిచేసి కోరకుము ♦ యుద్ధము వద్దని కృష్ణసింహుఁడున్
నెత్తిన నోరుపెట్టుకొని ♦ నీకు వచించె; వినంగనైతి వ
య్యుత్తము బోధ మించుకయు; నూఱక ప్రేలితి; నేఁడు నీతలన్
గ్రొత్తలు పుట్టె; మిట్టిపడి ♦ కొంపకుఁ జేటును దెచ్చి తెంతయున్.

మ॥ సమరంబున్ బొనరింపనుండఁగ వసి ♦ ష్ఠప్రాభవాఖ్యుండు పు
ణ్యమయుం డీహరభట్టు తా నుదయసిం ♦ హక్ష్మాతలాధీశు చం
దమునన్ వంద్యుఁడు ముందు దూఁకి మనమ ♦ ధ్యంబునన్ వ్రాలి జీ
వము లర్పించి త్యజించె దేహముఁ దృణ ♦ ప్రాయంబుగా నెంచుచున్.

చ॥ ఇతఁడును వేదరాశి! శత ♦ వృద్ధు! కుమారులభంగి నిన్ను, నన్
సతతము పెంచె; నిట్టి సుగు ♦ ణవ్రతుఁడున్ బలియయ్యె నీకు మా

❁ As they (Pratap and Sookta) took their ground and agreed to together, the purohit (family priest) rushed between the combatants and in them not to ruin the house. His appeal however being vain, there was b way being left to prevent the unnatural strife, the priest drew his dagg plunging it in his breast, fell a lifeless corpse between the combatants. A at the horrid deed "the blood of the priest on their head" they desisted fror infuriated aim. Pratap waving his hand commanded Sookta to qu dominions who, bowing, retired and carried his resentments to Akbar.

"Annals of Mewar

క్షతవలనన్; గనుఁగొనుము ♦ కాలువ గట్టుచు నమ్మహాత్ము శ
క్షతతులు పాఱఁజొచ్చె! నెటు ♦ కన్గొని యోర్చెద నిట్టిదృశ్యమున్. 84

మ॥ పలుకష్టమ్ములఁ గూడు నీళ్లు గొనక ♦ బ్రహ్మాండ మున్నంతకున్
దలక్రిందౌచుఁ దపంబు చేసిన గురు ♦ ధ్వంసాఘపుంజంబులున్
దలఁగన్ బాఱునె! తన్మహానలశిఖల్ ♦ దర్పించి నిన్నున్ సనున్
గులమున్ దేశముఁ గాల్పవే! యెటుల నా ♦ కున్ దప్పు! నిప్పాపముల్. 85

చ॥ గురురుధిరంబు దాఁటఁగను ♦ గూడను; కావున నిష్ఠు సంగర
స్ఫురణము మానుటన్ బ్రదికి ♦ పోతివి; నీవిదె నాదు రాజ్యమున్
గ్వరగఁ ద్యజించి యిష్టమగు ♦ తావునకున్ జను; మాలసించినన్
శిరము నిమేషమాత్ర ధర ♦ ణిన్ బడు" నంచు వచింప సూక్తుఁడున్, 86

—*) ప్రతాపసింహుఁడు సూక్తసింహుని దేశభ్రష్టుని గావించుట. (*—

మ॥ "హరభట్టారకమూర్తి పుణ్యతముఁ; డ ♦ య్యాచార్యుఁ డిట్లాటకున్
నెరియున్ నామది; కాన నేఁడు రణమున్ ♦ నేఁగోర; భీతిల్లి నే
నరుగన్ బూనితినంచు నెంచకుము; నీ ♦ యాద్ధత్యబాహాబల
స్ఫురణన్ వమ్మొనరింపకుండినను నే ♦ సూక్తుండనే కాదుపో! 87

చ॥ ఇరువుర నెవ్వరో యొకరుఁ ♦ డీజగతిన్ విడునంతకున్ బర
స్పర ముఖదర్శనంబు కొన ♦ సాఁగక యుండెదుఁగాత ఘోరసం
గరములఁదప్పు; ప్రాణమును ♦ గాచి మెలంగు"మటంచుఁ బల్కి తా
నరిగెను ఢిల్లితోవకుఁ గు ♦ లాంతకు లందఱు పోవు తావునన్. 88

మ॥ "సమయన్ జేసి కృతాఘపుంజములఁ బ ♦ శ్చాత్తాపదీప్తాగ్ని, శు
ద్ధమతిన్ వచ్చినఁ జోటులేదనదు వా ♦ త్సల్యంబువారాశి కో
పము జన్మింపని దొడ్డతల్లి మనమే ♦ వాణ్మాత! దాక్షిణ్యహ
స్తము పైఁగప్పు శతాపరాధికయినన్ ♦ సద్భక్తిఁ బ్రార్థించినన్." 89

మ॥ అని తా నింటికి వెళ్ళి యయ్యుదయసిం ♦ హస్వామికిన్ బోలె న
య్యనఘాచార్యున కంత్యసత్క్రియలు చే ♦ యన్ బంచి యాత్మోపశాం
తిని బెంపన్ జపహోమదానములు సం ♦ ధింపన్ మొదల్ పెట్టి య
జ్జననాథాగ్రణి యిచ్చెఁ దత్సుతునకున్ ♦ సారాగ్రహారంబులన్. 90

గీ॥ హారగురుం డనంతత్యాగ ♦ మాచరించి సట్టియెడ నొక్క సత్రంబు ♦ గట్టఁబనిచె
శాశ్వతాన్నదానంబును ♦ జరుపఁదలఁచి దుర్మరణదోష మతనిని ♦ దొరయకుండ. 91

క॥ ఆమఱునాఁడు కిరాత గ్రామణి సామంతనృపులు ♦ గ్వాలియరు మహా
భూమీశ్వరుఁడు ప్రతాపస్వామికడకు వచ్చి రతని ♦ సందర్శింపన్. 92

మ॥ పసఁజెన్నారు చిరత్నరత్నతతి శో ♦ భల్ గుల్కు క్రొమ్మేడపై
నసమానంబగు వ్యాఘ్రచర్మమున న ♦ ధ్యాసీనుఁడై రాజయో
గసమాధిస్థితినున్న భూపమణియున్ ♦ గన్నెత్తి వీక్షించి చెం
త సమాసీనులు గండటంచుఁ గనుస ♦ న్నన్ జేసి యత్యాదృతిన్, 93

——*) ప్రతాపసింహుఁ డనుచరులతోఁ గర్తవ్యము నాలోచించుట. (*——

సీ॥ "తనదేశలక్ష్మి సం ♦ తతభోగభాగ్యవైభవములఁ దులఁదూఁగ ♦ వలయుననుచుఁ!
దనప్రజ లీతిబా ♦ ధలులేక బహువిధైశ్వర్యంబులు వహింప ♦ వలయుననుచుఁ!
దనయిల్లు పూర్వాగ ♦ తప్రతిష్ఠాభరంబుల వృద్ధినొందంగ ♦ వలయుననుచుఁ!
దనపేరు పరుల నిం ♦ దల కాస్పదంబీక స్వచ్ఛమై యెపు డుండ ♦ వలయుననుచు!

గీ॥ వసుధపై జన్మమెత్తిన ♦ ప్రతిమనుజుఁడు జీవితమునిండ యత్నంబు ♦ చేయుటొప్పుఁ!
గాని మనదేశమందభా ♦ గ్యమునఁజేసి యదియుఁ దలపోయ దుర్ఘటం ♦ బై రహించె.

మ॥ కనుఁ డామధ్యధరాసముద్రముమొదల్ ♦ కాబూలుపర్యంత మొ
ప్పిన విస్తారసమస్తదేశముల వ్యా ♦ ప్తిన్ గన్న తౌరుష్క భూ
పనికాయంబులు పూర్వ మేడవశతా ♦ బ్దంబాదిగా భారతా
వని కేతేరఁదొడంగె నాహవకళా ♦ ప్రత్యర్థిదుర్వారమై. 95

క॥ ఏఁటేఁట వారు లక్షలుఁ గోటులుఁగా సైన్యములను ♦ గొనివచ్చు మహా
ఘాటికి భారతదేశము బీటలువాఱిన విధంబు ♦ వెలి పొనఁగూర్చున్. 96

సీ॥ ఆఖొరాసా నిస్ప ♦ హా నాఫ్గనిస్థాన మాబెలూచిస్థాన ♦ మాయిరాను
టర్కీ యిరాకు బా ♦ గ్దాదు మెసపొటోమియా శిరియా సీమ ♦ లందునుండి
వసుధ యీనినయట్లు ♦ బహుసంఖ్యగలుగు యావనవీరభటకోటి ♦ బయలుదేఱి
పలుశతాబ్దములుగాఁ ♦ బరతెంచి పైఁబడి భరతఖండంబు డీ ♦ ల్పడఁగఁజేసె!

గీ॥ నందనోద్యానమట్టులుం ♦ డఁగఁదగిన భూమి పారతంత్ర్యమహాబ్ధి ♦ మునిఁగి, కఱవు
వ్యాధు లీతిబాధలు గల్గి ♦ బలముతఱిగె! మనభరతఖండపాప మే ♦ మని వచింతు!

సీ॥ కోటిసూర్యప్రభాం ♦ కుండు పృథ్వీసార్వభౌముఁ డీయవనుల ♦ బారి మడిసె!
సర్వజ్ఞతుల్యుఁడా ♦ సమరసింహనృపుండు తురకలతోఁ బోరి ♦ తొఱఁగెఁ దనువు!
సమవర్తిమూర్తి దు ♦ ర్దమశౌర్యుఁడా హమీరాయువున్నంత కా ♦ హవమొనర్చెఁ!
గుంభుండు రాజది ♦ కుంభి తదర్థమై తనజీవితము నెల్ల ♦ ధారపోసె!
గీ॥ నింక సంగ్రామసింహ భూ ♦ మీశ్వరాదు లప్రతీపప్రతాపులు ♦ యవనసేన
నాపి మొండొడ్డి దేహంబు ♦ ప్రాణములను గోరువెట్టి స్వాతంత్ర్యంబుఁ ♦ గొలిచిరపుడు.

మ॥ ఒకనాఁడా! యొకమాసమా! మఱియుఁడా ♦ నొక్కబ్దమా! వేయియేం
డ్లకుఁ జైనయ్యె మహమ్మదీయసుభటుల్ ♦ లక్షోపలక్షల్ లయాం
తకులై పైఁబడసాగి; యెంత జనబృం ♦ దంబున్న మేవాడమా
తకునై నన్ దలమున్కలై బ్రను కసా ♦ ధ్యంబుచుఁ దోఁపించదే! 99

శా॥ ఉద్ధారించుచు సైన్యముల్ గొని యలా ♦ యుద్దీను చిత్తూరుపై
నొక్కెన్ ముట్టడి; వానిధాటికి జగం ♦ బూటాఁడె; వాఁడెంతఁగాఁ
జెడ్డల్ చేసెనొ దేవుఁడే యెఱుఁగు: ని ♦ స్సీ! ధర్మమో సత్యమో
యడ్డంబుండునె! నాస్తికాధముల దు ♦ ర్వ్యాపారముల్ మాన్పఁగన్. 100

మ॥ అరుదెంచెన్ బహదూరుశాహి బహుసై ♦ న్యానీకముల్ గొంచుఁ జి
త్తురుపైనన్; ప్రళయాగ్నిఁ బోలె నతఁ డు ♦ ద్ద్యోతించి దుర్గంబు రూ
పఱ నస్త్రాస్త్రములన్ నిగుడ్చుచు స్వహా ♦ పధ్వంసమున్ జేసె; వీ
రరసాంభోనిధు లెందఱో మడిసి రా ♦ రా! నాఁటి యుద్ధంబునన్. 101

గీ॥ ఆ లలాటాక్షుమూర్తులో ♦ యనఁదగు హరకులజు లైదువందలమంది ♦ కొలుచుచుండ
దుర్జయుడు మాపితామహి ♦ తోడఁబుట్టు రణము సాగించి యర్జున ♦ రావు మడిసె. 102

సీ॥ నాదు ముత్తాత చం ♦ దనృపాలు సంతతివాఁడు దుర్గారావు ♦ ప్రళయభైర
వారావుఁడై వైరు ♦ లడలి పాఱఁగఁ బోరి పడియెఁ జోండావద ♦ న్వయులఁ గూడి!
యాపైనవచ్చి మా ♦ యవ్వ జవాహిరిబాయి గాయంబులు ♦ వేయుఁగాఁగ
మహిషాసురేశ్వర ♦ మర్దనివలె రేఁగి విమతుల నోర్చి ప్రా ♦ ణములు విడిచెఁ!
ఆ॥ బదియుమూఁడు వేలు ♦ పడతులు గొలువఁ గర్ణావతియును నాదు ♦ నాయనమ్మ
రోహితాశ్వశిఖల ♦ జోహారు గావించె! నిట్టి వీరమూర్తు ♦ లెందుఁ గలరు! 103

సీ॥ కడకు మూఁడవమాఱు ♦ గా నక్బరేతెంచె నంతములేని సై ♦ న్యములఁ గొనుచు!
వీరులందఱుఁగూడి ♦ విశ్వపూజ్యంబైన చిత్తూరుకోట ర ♦ క్షింపవచ్చి!

రల పరంగుల పిరం ♦ గులమ్రోల దుర్గంబు గాజువిధాన వ్ర ♦ క్కలయి కూలె!
మేవాడ వీరల ♦ క్ష్మావజ్రమకుటముల్ జయమల్ల ముఖవీర ♦ సమితి మ్రగ్గెఁ!

గీ॥ గనుదెఱచి కావురని కూయఁ ♦ గాఁ దెలియని శిశువులాదిగ జగదేక ♦ జేతృశౌర్య
పరులవఱ కందఱును బట్టి ♦ నఱకె నక్బ! రెటులు చిత్తూరురను తల ♦ యెత్తిబ్రదుకు!

గీ॥ ఆచతుశ్శాల! లాభవ ♦ నాంగణమ్ము! లాజయస్తంభతతులు! దే ♦ వాలయమ్ము!
లూఁచముట్టుగఁ జెడిమెఁ! జి ♦ త్తూరుపురము కాదుగామాఱి పాండవ ♦ బీడు దేఱె.

సీ॥ తలపైనఁ గొమ్మున్న ♦ ధైర్యమేరువులు ఝూలావసింద్రుల సేన ♦ లడఁగిపోయె!
నహిరాజు కోఱల ♦ నైనఁ బట్టి పెకల్చు చోహాణబలములు ♦ చొప్పుదప్పెఁ!
బాతాళ మఱచేతఁ ♦ బగిలించు ప్రమర లేవలన స్రుక్కిరొ సుంత ♦ తెలియరాదు!
గగనధాత్రుల నేక ♦ ముగఁజేయఁజాలిన రాఠోడ్కులంబు పే ♦ ర్మాఱువసయ్యె!

గీ॥ నల చతుర్దశలోకముల్ ♦ గలిసెనేని సమయఁజేయు చోండావతుల్ ♦ సన్నగిలిరి!
నలుగు రెదిరించినను దాఁకి ♦ నిలువరించు పోఁడిమికిఁ దప్పి మేవాడ ♦ వాడు దేలె!

ఉ॥ వైరులు మూసమూసమును ♦ బైరులఁ గోసెడు నట్లు వీరులన్
నూఱులు వేలు గోయఁగ, మ ♦ నోజ్ఞ సువర్ణ శలాకలట్లు లం
గారశిఖాచయంబులను ♦ గాలుచు వేలకు వేలు స్త్రీలు జో
హారులు చేయు, దేశ మక ♦ టా! జనశూన్యము గాక నిల్చునే!

సీ॥ తనదు కండలును ర ♦ క్తము క్రుమ్మరించి మేవాణ్మాత వీరసౌ ♦ భాగ్యలక్ష్మి
యొకవేయియేండ్లుగా ♦ నోర్చె! నోర్చుచునుండె! శాత్రవతతిపోటు ♦ సడలదయ్యెఁ!
దద్ఘాతములకు నా ♦ తల్లి శరీరమ్ము కుమ్మలు పోవుచుఁ ♦ గుట్టు పట్టె!
నుపచారశతముల ♦ నోర్లుపెట్టను! చిక్కి చిద్రుపలై శల్యావ ♦ శిష్టమయ్యె!

గీ॥ నమ్మహామాత గతి తలఁ ♦ పైనయప్పు డొడలు పరవశమై రక్త ♦ ముడుకు లెత్తుఁ!
గడుపు చుమ్మలుచుట్టు! నే ♦ కరణి నామెఁ దేర్తునని రేయుఁబవలు చిం ♦ తింతు మూ!

మ॥ తన లోకావన కచ్ఛవాహాన్వయము పా ♦ తాళంబునన్ గ్రుంగఁ బు
త్రిని ఢిల్లీశునకిచ్చి వియ్యమును బ్రీ ♦ తిన్ గూర్చి తత్పుత్రి నా
తని కర్పించెను మానసింహు, భగవాన్ ♦ దాసుండు తోల్దొల్త; నే
మని వర్ణాశ్రమ ధర్మ పద్ధతి తిరం ♦ బై నిల్చు! లోకమ్మునన్.

❀ సీ॥ తనయంతరాజు లేఁ ♦ డనిపించి విస్తారభూమి మార్వారేలు ♦ భూపమౌళి
యుదయసిం గక్బరు ♦ నెదురేగి తోడ్తెచ్చి తనరాజ్యలక్ష్మి సా ♦ తంత్ర్యలక్ష్మి
నొసంగుచు సోదరి ♦ జోధబాయి నొసంగి యేకసహస్రహ ♦ యేశుఁడయ్యె!
ననుజుని జంద్రసే ♦ నుని నిజాత్మజు శూరసింహు ఢిల్లిని సేవ ♦ చేయఁబనిచె!
గీ॥ బనులుగా నక్బ రొకకొన్ని ♦ పల్లె లియ్య నతని సామంతుఁడగుచు రా ♦ జ్యంబొనర్చె!
ధీరుఁడెవఁ! డధీరుఁడెవండు! ♦ వీరనృపులె సిగ్గుచెడి తగ్గుకూటి కా ♦ సించినపుడు.

మ॥ బికనీరీశ్వరుఁడుఁ జసల్మియరు పృ ♦ థ్వీనాథుఁడుఁ వారి క
న్యకలఁ ఢిల్లికిఁ గాన్కఁగాఁబనిచి సే ♦ నాధీశ సామంతులై
సుకముఁ గోరుచు నక్బరుఁ గొలువఁగాఁ ♦ జొత్తెంచి! రెల్లొందఱో
యకటా! సోదరభూపతుల్ చెడిరి! హే ♦ యంబైన దాస్యమ్మునన్. 111

మ॥ వడకించెన్ సచరాచరావనిఁ బ్రతా ♦ పస్ఫూర్తిఁ జిత్తూరును
ట్టడియ ప్రస్తుసరావు; శూరధనుఁ డి ♦ ష్టశ్రేష్ఠుఁ డమ్మాన్య పు
త్రుఁడు! మాతంద్రికి మేనమామకొడు! కెం ♦ తో కూర్చువాఁడయ్యె నన్
విడి ఢిల్లీశ్వరుఁ జేరె! నీకథలు వి ♦ న్పింపంగ సిగ్గయ్యెడిన్! 112

మ॥ దురదృష్టంబదియెల్ల నాపయిని గం ♦ తుల్ వెట్టెఁ! గాదేని సా
గరుఁ డప్పద్మహితాన్వయం బపయశః ♦ కాలుష్య మొందంగ న
క్బరు పాదాబ్జముఁగొల్వ నేలచను! హా ♦ ద్బంధుల్ హితుల్ సోదరుల్
పరునిన్ జేరిరి! మందభాగ్యమున కె ♦ బ్బంగిన్ వగన్ గాంతునో! 113

❀ Raja Udai Singh of Marwar, surnamed the fat, chief of the Rahtore held but the munsub of one thousand, while a scion of this house Raj Singh c Bikanir had four thousand. The independent prince of Chanderi kerow Duttea with the tributary fewdatories of the larger principalities and membe of the Shekavati Federation were enrolled on the other grades from four to seve hundred. In short it became general and what originated in force or pursuatic was soon coveted from interested motives and as nearly all the states submitted time to give queens, to the empire, few were left to stigmatize this deralicti from Hindu principle.

Akbar thus gained a double victory, securing the good opinion as well the sword of these princes in his aid. A judicious perseverance would h rendered the throne of Timoor immoveable, had not the tolerant principles a beneficence of Akber Jahangir and Shah Jahan been lost sight of by the bigot and blood thirsty Aurangzeb. "Annals of Mewar."

మ॥ అకటా! సూక్ష్మం దకారణంబుగనె క ♦ య్యంబెంచి వాదాడి ఢి
ల్లికి వేంచేసెను నిన్ను; శత్రుజనపా ♦ ళి౯ మన్ని మాఁటాడు సిం
హకిశోరంబులు తమ్ము లిట్లగుటకై ♦ యస్మన్మంబెట్టి బా
ధకు లోనయ్యెనొ దేవుఁడే యెఱుఁగు! ని ♦ ద్ర౯ గాన రేయంతయు౯. 117

సీ॥ సువిశాలదుర్గసిరీ ♦ శువికాస మక్బ రాస్థానరంగప్రభా ♦ తతికి బ్రమసి!
యాశ్రయించినవారి ♦ యాసలన్నియుఁ దీర్చు నతని వింతగు వదా ♦ న్యతకు సలరి!
తమ పేరు జగమునం ♦ దకుఁ బెద్దరారాజు పేరుతో జతగూడు ♦ పెంపు నెంచి!
కనకసౌధాగ్రభా ♦ గములందుఁ దెరలలో విహరించు తురక బి ♦ బ్బీలఁ దలఁచి!
గీ॥ సేతుశీతనగాంతర ♦ సీమఁ గలుగు మనుజపతులెల్ల మతిచెడి ♦ కనులు తిరిగి
విడని పేరాస నక్బరు ♦ విజయరథము కాడి మోసిరి స్వాతంత్ర్య ♦ ఘనత మఱచి.

మ॥ కనుసన్న౯ ననుఁగొల్చు భూపతులు మో ♦ గల్ జేని గుఱ్ఱాలు గా
యను వేంచేసి! రనేకదుర్గవితతుల్ ♦ హారావళీపర్వతా
వనిదక్క౯ రిపుచేతఁజిక్కెఁ! జముపుల్ ♦ వమ్మయ్యె! భాండారముల్
ధనశూన్యంబు! లికెట్లు నిల్పనగు! స్వా ♦ తంత్ర్యంబు మేవాడకు౯. 118

సీ॥ స్థానమా! విశ్వవి ♦ శ్వంభరాదేవికి వజ్రభూషణము మే ♦ వాడసీమ!
యన్వయమా! జగ ♦ దారాధ్యదశదిశా వ్యాప్త కీర్తియుతంబు ♦ భానుకులము!
పూర్వులా! లోకైక ♦ పూజ్యు లిక్ష్వాకు హరిశ్చంద్ర మాంధాతృ ♦ నృపతిమణులు!
ప్రజలా! జగజ్జైత్ర ♦ పరిపూర్ణవిక్రమ ప్రాభవోద్దాము లా ♦ రాజపుత్రు!
గీ॥ లాత్మలో క్షాత్రగుణ మణు ♦ వంతయైనఁ గలుగువాఁడెవఁ డుఱికి గా ♦ జులు ధరించి
చల్లఁగా నింటఁగూర్చుండ ♦ సాహసించుఁ! దనను సర్వస్వ మర్పింపఁ ♦ దలఁచుఁగాని.

సీ॥ క్షామగోళమును ముంచు ♦ గాఢాంధతమసంబుఁ గరదివ్వెతో నార్పఁ ♦ గడఁగునట్లు!
లత్యగాధము సాగ ♦ రానంతజలముల కేతమ్మ వేయు నూ ♦ హించునట్లు!
వసుధ బొగ్గుగఁగాల్చు ♦ ప్రళయాగ్ని హోత్రంబుఁ గన్నీటిచే నార్ప ♦ నున్నయట్లు!
క్షయకాలమున రేఁగు ♦ సప్తమారుతఘాటి, తేటి రెక్కల నాపఁ ♦ దివురునట్లు!
గీ॥ లని జగము నన్నుఁ బరిహాస ♦ మాడుఁగాక! యొక్కటిని నిల్చి బలమెల్ల ♦ నెదురు వెట్టి
విధికి మాఱొడ్డి స్వాతంత్ర్య ♦ విజయలక్ష్మి యడుగులకు నిత్తుఁ గల్యాణ ♦ హారతులను.
॥ ఎట్టి బ్రహ్మప్రయత్నంబు ♦ నేనిఁజేసి యుదయపురలక్ష్మికిఁ గిరీట ♦ ముంతుఁ దలను!
గాక దైవోపహతుఁడనై ♦ కడిమిచెడిన రక్తతతిఁ గూర్తు రతనాల ♦ రావిరేక. 119

శా॥ నా కొక్కించుకయైనఁ గష్ట మెదురై ♦ నన్ మేరువుఁగాఁగఁ జే
కొనన్ జెందు మృదుస్వభావులరు! మీ ♦ యాశీస్సు శ్రీరామర
క్షాకల్పంబగు! ధర్మసూక్ష్మముల నీ ♦ సందిగ్ధకాలమ్మునన్
నాకున్ జెప్పి కృతార్థుఁజేసి కడుఁ బు ♦ ణ్యంబొందఁ బ్రార్థించెదన్." 120

క॥ అని వెండికొండ సింహాసనమున శివుఁబోలె శాంతి ♦ సదనంబగు స్వా
మినిగని భక్త్యావేశంబునను సలుంబ్రామహీశ ♦ పుంగవుఁ డంతన్, 121

—*) సలుంబ్రా కృష్ణసింహవిభుఁడు తన నిశ్చయము నెఱిఁగించుకొనుట. (*—

మ॥ "ఇవియున్ వీరరసార్ద్రవీచికలు గా ♦ నీ మాటలున్ గావు; హైం
దవమం బెందను సత్యధర్మములు సం ♦ స్థాపింప మేవాడభా
గ్యవిశేషంబునఁ బుట్టువున్ గనిన సా ♦ క్షాద్విశ్వనాథుండవౌ
దువు; మర్త్యుఁడవు గావు; నిన్గొలుచు టెం ♦ తో మాకు శ్రేయంబగున్. 122

మ॥ తెలియున్ దేశము నాదు స్వామిపదభ ♦ క్తిస్థైర్యలీలల్; చతు
❀ ర్జలరాశిప్రమితావనీతల మహా ♦ సామ్రాజ్య మర్పింప దా
పలికాలన్ దగులంగ నొల్లను; భవ ♦ త్పాదాబ్జముల్ భక్తిమైఁ
దలపైనన్ ధరియించి నామనుగడన్ ♦ ధన్యంబు గావించెదన్. 123

గీ॥ నాదు భటకోటి ధనము ప్రా♦ణంబు రాజ్యరమయు నర్పింతు! మఱియు నా♦ప్రాణమిత్త్రుఁ
దండ్రి! నీమస్వాతంత్ర్యర ♦ థంబు మోయఁ గుడిబుజం బప్పగించుట ♦ గొప్పయగునె!

మ॥ తమగర్జారవధాటి నెల్లెడల గో ♦ త్రక్ష్మాధరశ్రేణి ఖం
డములై త్రెళ్ళఁగఁజేయు దోర్బలులు చోం ♦ డావన్మహావీరసిం
హములన్ దోడ్కొనివచ్చి నిల్పెద! విప ♦ క్షారణ్యముల్ గాల్చి భ
స్మముగావింత్రు సమగ్రవిక్రమకళా ♦ సంరంభపారీణతన్. 125

మ॥ పదివేలేన్గులయంత దార్ఢ్యమున మ ♦ ద్భావంబు నీపాదముల్
గదియున్ నిక్కము! దేవదానవులు లా ♦ గన్ జూచినన్ సుంతయున్

❀ It is a rare thing for a Rajput to betray his Thacoor. Fidelity to the chief, 'Swami Dharma.' is the climax of all virtues. The Rajput is taught from his infancy in the song of the bard to regard it as the source of honor here and of happiness hereafter.

"Annals of Mewar."

గదలన్ బో! దనిలోన శత్రులను ద్రు ♦ గ్గన్ జేతుఁ! గాదేని నీ
పదపద్మంబుల మ్రోల వ్రాలి విడుతున్ ♦ బ్రాణంబు లో యీశ్వరా!

మ॥ తనువుల్ నశ్వరముల్; విశుభ్రయశమున్ ♦ ధర్మంబు సుస్థాయిద్వై
తనరారున్; వెనుకంజవేయకు; పవి ♦ త్రంబైన దీకార్య; మే
యనుమానంబును లేదు; వేగమె రణ ♦ ప్రారంభమున్ జేయుమీ!
నిను సేవించెద; నీకుముందు రిపుశం ♦ క్తిన్ జించి చెండాడెదన్."

—*) భానుసింహుఁడు ప్రతాపసింహునితోఁ దన నిర్ణయము దెలుపుట. (*—

ఆ॥ అనుచుఁ గేల్మోడ్చి విరమించు ♦ నతనిమాట నందుకొని భానుసింహుఁ "డో ♦ యధిప! మ
స్వామిభక్తియె రక్తమా ♦ పముసఁ బాఱు; నిన్ననుసరింప కేరితి ♦ నిలువఁగలము.

సీ॥ స్వామి! స్వాతంత్ర్యపరి ♦ భావనోజ్జ్వలంబు నీవదనమ్ము భువనసే ♦ వ్యమ్ముగాదె!
యకలుషస్వామిభ ♦ క్తికిని మాచిన్ని రాష్ట్రమ్ములు పూర్వకా ♦ లమ్మునుండి
సూతికాగృహముల ♦ శోభఁ జెన్నారు! నిందుకుఁ దోడుగా నీమ ♦ నోజ్ఞనామ
సంస్మరణంబు దు ♦ స్సాధ దుర్భేద దుర్గముగాఁగ మమ్ము ర ♦ క్షణము చేయుఁ!

ఆ॥ గంఠమునఁ బ్రాణవాయువుల్ ♦ గలుగుదాఁక ముందునకెకాని వెనుకవై ♦ పునకుఁజూ
మరుల కలవాలములు పూల ♦ సరములట్లు కంఠములు కౌఁగిలించిన ♦ కాలమం

చ॥ ముదుసలినైన మోగలు చ ♦ మూవిసరంబు ముఖంబు, భూస్థలిన్
గదియుచుఁ జీల్చు నాగఁటివ ♦ గన్ బగిలించుచు, రెండుపాయలై
చెదరఁగఁ జేతు; బాణములు ♦ చిచ్చుఱపిడ్గులువోలె వైతుఁ! గ
ల్గను లవమేనియున్ బిఱికి ♦ కండ మదీయశరీరమందునన్.

ఉ॥ క్రూరతురుష్కసంతతుల ♦ కున్ మఱి నీకు ఘటిల్లు నామహా
భారతయుద్ధరంగమున ♦ ఫల్గునతుల్యుఁడవౌచు నీవు చె
న్నారఁగ నీపదంబులు హృ ♦ దబ్జతలంబున నిల్పి మత్స్యధా
త్రీరమణుండొకోయన న ♦ రిప్రతతిన్ గడతేర్తు నాజిలో.

మ॥ దివియున్ భూమియు నొక్కఁడై పడిన నా ♦ దేహంబునన్ బ్రాణవా
యువు లున్నంతకుఁ గన్నులెత్తి యహితుం ♦ డొక్కండు నిన్ జూడఁగా
నవకాశంబు నొసంగఁబోవ; సముద ♦ గ్రాటోప మేపార న
య్యవనాంభోనిధిఁ ద్రచ్చివైచెద జగం ♦ బానందమున్ బొందఁగన్.

క॥ వినిపింపనేల పెక్కులు! నినుమ్రొక్కి వచించువాఁడ ♦ నీప్రాణము వె
న్కను మాప్రాణంబులు ముం”దనిన మనస్సింహుఁడప్పు ♦ డందఱు వినఁగన్. 133

—*) మనస్సింహుఁడు తన యభిప్రాయము వెల్లడించుట. (*—

క॥ “ఝాలానృపతులు శౌర్యోత్తాలులు పరిపంథి గహన ♦ దహన జ్వలన
జ్వాలాభు లనెడు కీర్తిని నేలఁగలుప సాహసింతు ♦ నే! నీమ్రోలన్. 134

సీ॥ శూరులౌ గ్వాలియర్ ♦ సోనెగుర్జేశ్వరుల్ ద్రుపద మాత్స్యక్షితీం ♦ ద్రులనుగాఁగ!
సకలసంగరమర్మ ♦ సర్వజ్ఞమూర్తి యాభీమచాందును యదు ♦ స్వామిగాఁగ!
శ్రీసలుంబ్రాకృష్ణ ♦ సింహుండు దోర్బలోద్దండసాహసుఁడు భీ ♦ ముండుగాఁగఁ!
దేజసింహుఁ డమాను ♦ షాజేయ విక్రమగురుకీర్తిఘనుఁడు ఫ ♦ ల్గునుఁడుగాఁగ!

గీ॥ శ్యామసిం గేను కవలమై ♦ యండవుండ! ధర్మరాజవై నిలిచి స్వా ♦ తంత్ర్యరథము
స్వర్ణజయఘంట మ్రోయించి ♦ జయముగాంచి ధర్మసంస్థాపనాచార్య ♦ తను వహింపు.

గీ॥ దస్యుశవకోటిపైన మ ♦ ద్భటులు నేను దనువులను వాల్చి, నీవు స్వా ♦ తంత్ర్యలక్ష్మి
కలవఱచు రత్నదేవాల ♦ యమ్ముఁ జేరఁ బరచఁగలమయ్య! కనక సో♦పానపంక్తి. 136

మ॥ ‘పనులెల్లన్ సమకూరె మీవినయసే ♦ వల్ తృప్తి సంధించె స్వ
స్వనివాసంబుల కేగుఁ’ డంచు భవదా ♦ జ్ఞల్ వచ్చుదాఁకన్ దినం
బును భూశయ్యయు నేకభుక్తము వ్రతం ♦ బున్ బూని వహ్నిన్ జొరుం
డనినన్ దక్షకుఁ బట్టుఁడన్న వెఱదీ ♦ యన్ బోము రాజేశ్వరా!” 137

—*) శ్యామసింహుఁడు తన నిశ్చయ మెఱిగించుకొనుట. (*—

క॥ అని వచియించిన నుగ్రశనితుల్యుఁడు శ్యామసింగు ♦ సాద్రీశ్వరుఁ “డో
యినవంశాభరణా! నాయనుజుని మార్గమునె నేను ♦ ననుసరింతున్. 138

ఉ॥ ప్రాణము తీపుగాదు, కర ♦ వాలభుజంగికిఁ గ్రూరశాత్రవ
ప్రాణసమీరమిచ్చి విజ ♦ యంబు యశంబు గడించి నిత్యక
ల్యాణము లొందుటొక్కఁడు; మ ♦ హాహవరంగములందు వ్రాలి ని
ర్వాణమునొందు టొక్కఁడు ప ♦ రాక్రమపూజ్యము రాజకోటికిన్. 139

సీ॥ విశ్వంబు నగలించు ♦ వేడిపిడుగులనైనఁ బువ్వులవలె శిరం ♦ బున వహింతు!
శేషాహిపతినైనఁ ♦ జేనెత్తి ముత్యాల హారంబువలెఁ గంఠ ♦ మునఁ దాల్తు!

హిమవత్కుధరశీర్ష ♦ 'మెవరెస్టు' పై నుండి దూఁకెదఁ బాతాళ ♦ లోకమునకు!
నాత్మగర్జాస్ఫూర్తి ♦ నడవి మార్మ్రోయించు మృగరాజు నశ్వము ♦ క్లిక్క నేర్తుఁ

గీ॥ క్రూరతౌరుష్కతతుల నీ ♦ మ్రోలఁ బట్టి కసిమసఁగనేర్తు మననేర్తుఁ ♦ గాని నిన
విడువనేర్తునె! ప్రాణముల్ ♦ విడిచియైన నరుణకేతనచ్ఛాయలఁ ♦ దిరుగనేర్తు.

మ॥ మిడియెండైనను నర్ధరాత్రమయినన్ ♦ మిట్టైన గుంటైన నె
క్కుడువాఁడైనను లొచ్చువాఁడయిన మీ ♦ కున్ దోఁచిన ట్లాజ్ఞ పె
ట్టుఁడు! ముందున్ మఱి వెన్కచూడక యెపి ♦ ప్లున్ బోరి వైరివ్రజం
బనఁగన్ బాఁకెదఁ! జూడు వేయునుడులే ♦ లా! ముందుఁగార్యంబులన్.

మ॥ కడప్రాణంబులు బొందివీడి చనుదాఁ ♦ కన్ నిన్ను సేవింతు; నె
క్కుడు దర్పోన్నతి సంగరాంగణములన్ ♦ ఘోరారి సంఘంబులన్
దొడరన్ బోయెద; వీడ కందఱును గొం ♦ తుల్ గోసి త్వద్రక్తముల్
మడవల్ గట్టెద దేశమంతట; యశో ♦ మందారముల్ పెంచెదన్."

క॥ అని వచియింపఁ బ్రతాపుఁడు తనచెంతను ధైర్యపర్వ ♦ తమువోలె వసిం
చిన బదనూర్ నరపతిఁ జూచిన వదనంబెత్తి తేజ ♦ సింహుండంతన్,

—*) తేజసింహుఁడు తన తెఱం గెఱింగించుకొనుట. (*—

మ॥ "అవనీభారము హెచ్చి ధర్మములు వ్య ♦ త్యస్తంబులై పోవఁ బూ
ర్వవికాసం బలరింప నీశ్వరుఁడు స ♦ ర్వజ్ఞుండు మీవంటి మా
నవమూర్ధన్యుల రూపమొంది యిల జ ♦ న్మం బెత్తు; నీదర్శనా
దివిశేషంబులు లోకమంతటికి సం ♦ ధించున్ మహాశ్రేయమున్.

సీ॥ ఒకమెత్తు నీవు వే ♦ ఱొకమెత్తుగా దైవకోటి నిల్చిన నిన్నె ♦ కోరుకొందు!
స్వామి! యీనీపద ♦ ద్వయి విశ్వపూజ్యంబు! నడుమ తోవను నీవు ♦ నడచుచునఁ
డడుగు సోఁకిన ధూళి ♦ యణుమాత్ర మంటిన నఖిలలోకముఁ గాల్చు ♦ హాలహాలః
చేదంతయును దగ్గి ♦ శీతమై తీయనై నిమిషమ్ములో నమృ ♦ తముగ మాఱుఁ!

గీ॥ త్వత్పదము లెంత కొలిచినఁ ♦ దనివి లేదు! నీయనఘనామ మెంత ధ్యా ♦ నించుచుచు
విసుగు గనుపింప! దింకను ♦ విడక కొలువ ధ్యానమొనరింపఁగాఁ గోర్కి ♦ యగుచునుండె

సీ॥ ధర్మసంస్థాపనా ♦ క్షమము ధాత్రి మెలఁగు దేవా! యేకలింగాప ♦ రావతార
పదినాఱు లేఖ్లయా ♦ వనన్నృపుల్ భరతఖండమునకుఁ గూర్చు బ ♦ న్నములుచు,

వారింపఁగాఁ బూర్వ ♦ వీరుల త్యాగంబు, ప్రస్తుతకార్య క ♦ ర్తవ్యములను
నెఱిఁగించుచో నీదు ♦ మృదులాతిమృదుల భావం బెంతనొచ్చె దై ♦ వమ యెఱుంగు!
గీ॥ వినుకొలఁది చిచ్చుదరికొన్న ♦ విధముతోఁచె! సైన్యబల మల్పమనె కాని ♦ చాలియున్నఁ
దలను బూవాడ కింత ని ♦ న్నిలిపి నేనె రిపుల సర్వనాశన మాచ ♦ రించియుందు.
సీ॥ భువనపావన! నీవు ♦ పూనినకృతి జగద్వంద్య! మందఱము దో ♦ డ్పడఁగఁగలము!
రణమహోత్సాహవ ♦ ర్ధనమైన సుముహూర్త మెంచి సూర్యధ్వజం ♦ బెత్తి నిలుపు!
కలికి బంగరు చిఱు ♦ గజ్జెల మ్రోఁత మోఁగలులు యామ్యమహిష ♦ కంఠ కాంస్య
ఘంటానినాదంబు ♦ గా వినెదరు గాక! ధ్వజము చుట్టుందుము ♦ బలిసి కొలిచి
గీ॥ పులులఁ బోలిన చరణదా ♦ సులముమేము! కడకు మేవాడ నొకచిన్న ♦ కత్తి పట్టు
మగనిసువుగల్గ నది రాల ♦ కెగుగఁగాక! యమరులు నుతింత్రుగాక! నీ ♦ విమల యశము.
సీ॥ 'ప్రాభవంబిత్తు రా ♦ ష్ట్రమునిత్తు ధనమిత్తు రాణాను విడనాడి ♦ ర'మ్మటంచు
ఢిల్లీపురంబునుం ♦ డి దినంబు వచ్చు లేఖల నొక్కకొట్టంబుఁ ♦ గప్పవచ్చుఁ!
ద్యాగైకమూర్తి! ధ ♦ ర్మావతారా! నీముఖము నొక్కమాఱు దూ ♦ రమునుండి
కనువిందుగాఁగఁ జూ ♦ చినవాఁ డెవండైన నీనీచతరమార్గ ♦ మెట్లు సొచ్చుఁ!
గీ॥ ప్రాణములతోడ నిన్నెడఁ ♦ బాయఁగలుగు వాఁడొకఁడు లేఁడు నీదు సే ♦ వకులలోనఁ!
జెంతఁ జింతామణిని వీడి ♦ చిల్లిగవ్వ కెగుబుజము చూప నెవ్వాని ♦ మొగము వాఁచె.
సీ॥ హారావళీ భూధ ♦ రావతంసప్రాంత సానుభాగము యజ్ఞ ♦ శాలగాఁగఁ!
భావనాత్ముఁడు చంద్ర ♦ భట్టారకు కవిత్వధారలు వేదమం ♦ త్రములుగాఁగ!
నల సలుంబ్రాకిరా ♦ తాధీశు లసమానవిక్రమక్రములు ఋ ♦ త్విజులుగాఁగ!
శార్ఙ్గసన్నిభ బల ♦ స్థాల్యశోభితము నీపటుమహాధనువు యూ ♦ పంబుగాఁగఁ!
గీ॥ బ్రిబల యవనసేనలు పశు ♦ ప్రతతిగాఁగ! యాయజూకుఁడవై దీక్ష ♦ నవధరించి
సవనమును దీర్చి జగము ని ♦ ర్యవనముగను జేసి త్రైలోక్యనుతుల రం ♦ జిల్లవయ్య!
శా॥ 'ఔరా! శాత్రవకోటిపాలిటికిఁ బ ♦ శ్యత్కాలమూర్తుల్ గదా
యీరాణ్మౌళు'లంచుఁ జిత్తురురణం ♦ బం దందఱెన్నన్ రవి
ద్వారంబందునఁ జేసె శాత్రవకుల ♦ ధ్వసంబు మాతండ్రి; యా
వీరాగ్రేసరచక్రవర్తి యదుగుల్ ♦ వేయేండ్లు సేవించెదన్. 150
మ॥ "పదివేల్ వీరుల బాహుశౌర్యయుతుఁడీ ♦ బాలుం"డటం చెన్నఁగాఁ
గదనం బెచ్చట భీమహా నచటఁ జ ♦ క్కన్ వ్రాలి దుర్దాంత శ

తుత్రిదళచ్ఛేదము చేసి నిన్ను జయయు ♦ క్తుగఁ జేయ యత్నింతు! నీ
బదనూర్ సింహము తేజసింహము నుడుల్ ♦ వ్యర్థంబు గాకుండఁగన్!

శా॥ నింగిన్ ముట్టెడు కోటకొమ్మగుములున్ ♦ దేవాలయమ్ముల్ జయో
త్తుంగ స్తంభము లొప్ప; స్త్రీపురుషు లెం ♦ దఱు బుత్రపౌత్రాప్తి నొం
దంగా. మాదృశభూపతుల్ గొలువఁగన్ ♦ ద్వత్పాదముల్ మోయఁగా,
సింగారించిన తేరియ ట్లలరు నా ♦ చిత్తూర్పురిన్ గాంతునే!”

మ॥ అని వాక్రుచ్చి హృదంతరాళమున వీ ♦ రావేశ ముప్పొంగ, వి
చ్చిన కెందామరలైన కన్నులతుదిన్ ♦ జెన్నారు లేమంచుబొ
ట్టన నొక్కశ్రుకణంబు జాఱఁగను వీ ♦ రాగ్రేసరుండుండె; వె
న్కను గూర్చుండిన గ్వాలియర్ విభుఁ డనం ♦ తత్యాగ సంశోభియై,

—*) రామచంద్రదేవుఁడు తన మనోగతము దెలియఁజేయుట. (*—

సీ॥ “దరిలేని జల మగా ♦ ధస్థాయి వెలుఁగొందు కడలికి నొకతోయ ♦ కణముఁ వట్లు!
బ్రహ్మాండమంత గొ ♦ ప్పగనున్న పెనుసైకతాద్రికి నొకచిన్న ♦ యణువు వట్లు!
శాఖాచయంబు ది ♦ శాకోణములఁ బ్రాకు నవనీజమున కొక్క ♦ యాకు వట్లు!
భూదేవి మకుటమై ♦ పొడవు నెత్తున్న పర్వతరాజమున నొక్క ♦ రాయి యట్లు!

ఆ॥ లేబలంబు లేని ♦ యేకాంగి బహువాహినీశు నీకు సాయ ♦ మేమి చేతు!
హృదయకుసుమ మొక్కఁ ♦ డే నాదు సర్వస్వ! మదియె నీపదముల ♦ సమ్మగించు

చ॥ అజిత పరాక్రమంబున మ ♦ హాహవసీమలఁ గత్తిమోసి నా
బుజములు కాయగాఁచెఁ! గడుఁ ♦ బూర్వుఁడ వృద్ధుఁడ నైతిఁగాని, నీ
విజయరథంబు మోయ భుజ ♦ వీర్యము పట్టున లోటులేదు! నే
గజిబిజిచేసి శాత్రవుల ♦ కండలు ముందుగ రాల్తు మేదినిన్.

శా॥ చండారాతి కులాటవీ దహన శ ♦ శ్వత్కీర్తి! సర్వస్వ మీ
తండొక్కండె ప్రపంచమందుఁగల మ ♦ ద్భాగ్యంబు నాకూన! యీ
ఖండేరావు కురంగముల్ దునుము వ్యా ♦ ఘ్రస్వామిపోలెన్ బలో
ద్దండుండై తెగటార్చు వైరులఁ గృతాం ♦ తప్రాయుఁడై యాజిలో.

సీ॥ కరుణావిహీనుఁ డ ♦ క్బరు సర్వభక్షకుండయి గ్వాలియరును గొ ♦ న్నయది మొద
నెట్టిసాయము లేక ♦ యొదొ రెక్కలులేని పక్షినై పడిన యీ ♦ బడుగునన్ను

మేవాడఁ జేరిచి ♦ మీతండ్రిగారు సహస్రహస్తములతో ♦ నాదరించి!
రతని యనంతరం ♦ బభిమానమెనయఁ దండ్రివిధాన నోమితి; ♦ నీఋణంబు
గీ॥ వేయిజన్మంబులెత్తి నీ ♦ విమతనృపుల నసమరణభూమిఁ జీల్చి చెం ♦ డాడియైనఁ
దీర్పఁజాలమి సత్య! మీ ♦ దేహ మెపుడు త్వత్పదసమర్పితంబు భూ ♦ ధవకులేంద్ర!
సీ॥ నిత్యకల్యాణమం ♦ దిరము చిత్తూరుమండలము వివాహమం ♦ డపముగాఁగ!
రంగుగుల్కు ననేక ♦ రాజపుత్రస్యందనమ్ములై కేనికుం ♦ డలునుగాఁగ!
గృష్ణసింహాది పీ ♦ శేశ్వర దోఃప్రతాపస్ఫూర్తి రత్నదీ ♦ పతతిగాఁగ!
యవనభూధవ కికీ ♦ టాళి నిర్గతమణుల్ వజ్రరంజిత రంగ ♦ వల్లిగాఁగ!
గీ॥ దస్యుగళరక్తముల వసం ♦ తమ్ములాడి నీదుకరవాల మెచటఁదా ♦ నైదనర్చి
సకలమును దీక్ష నాగప ♦ సానిగాఁగ! విజయలక్ష్మి వరించి నిన్ ♦ బెండ్లియాడు."
గీ॥ అని యుపరమించె; నంత నాతనిసమీపమున మహోన్నతరూపుఁడై ♦ మూర్తిఁగొనిన
వీరరసవార్ధియో యనఁ ♦ గూరుచున్న భిల్లలోకైకనాథుఁ డా ♦ భీమచాంద, 159

—*) భీమచాంద తన సాయమును వివరించి చెప్పుట. (*—

సీ॥ "కాంద్రుకాంద్రని పెద్ద ♦ గా మ్రోతల నిగిడ్చి గబ్బిబెబ్బులిపిండు ♦ బొబ్బరించు!
శైలముల్ పగిలి ప ♦ చ్చడిగాఁగ ధ్వనిచేసి సింహపోతములు గ ♦ ర్జించుచుండుఁ!
జేయెత్తు లేచి ప ♦ చ్చివిసంబు వెదచల్లి కోడెనాగులు బుస ♦ కొట్టుచుండు!
వసుధ యిట్టటులాడ ♦ బరువై పరువులెత్తి యేనుంగుగుములు ఘీం ♦ కృతులుసేయుఁ!
గీ॥ బ్రహ్మజాతాండమంతలై ♦ భయము గొలుపు గండశిలలఁ గొండలు చుట్టు ♦ నిండియుండుఁ!
బ్రమథయుతుఁడైన కైలాస ♦ భర్తకైనఁ జాలునే గుండె! నాదు రా ♦ జ్యంబుఁ జొరఁగ
సీ॥ భూలోకనాకమా ♦ బోయెపాళెంబుండుఁ! జందనతరువర ♦ చ్ఛాయలుండుఁ!
గొలువుకూటంబుండుఁ! ♦ గోడెగుబ్బతగముల్ వింజామరమ్ములు ♦ వీచుచుండ్రు!
బొమిడికంబుల భిల్ల ♦ పుంగవుల్ నడదివ్వె లగుదు! రందఱును నీ ♦ యాజ్ఞనుంద్రు!
నాయాత్మకెంతో యా ♦ నందమా! నాదు సింహాసనంబాదు నీ ♦ వధివసింపు!
గీ॥ మండఁ గూర్చుండి తృణమైన ♦ నవలఁ బోక కొలిచి దేవునకట్లు సే ♦ వలు ఘటింతు!
నడుగు మన్నాట కోర్వ! నా ♦ హస్తయుగము జాళువా పట్టుదిండుగా ♦ సంతరింతు!
మ॥ సరియంచుర్ వలయూఁచిచూడు మఱి! నా ♦ స్వర్గంబు నందైన ని
ర్ఝరులున్ ముప్పదిమూఁడుకోట్లెపుడు పూ ♦ జల్ చేసి సేవించు న

ప్పురుహూతుండును జూచియుండని సుఖం ♦ బుల్ భోగముల్ వచ్చి దొం
తరలై చుట్టునుజేరి కొల్చు నిను! మ ♦ ద్వాక్యంబు నాలింపుమా!

మ॥ అకటా! నీయెడ నెయ్యపుం బలిమి నే ♦ నట్లాడితిం గాక యే
టికి నాప్రార్థన మియ్యకొందు! వెపుడుం ♦ డెందంబునం దేశమా
తకు వాటిల్లు విపత్తులై వగచి చిం ♦ తం గ్రాఁగు నీ వగ్గి క్రిం
గక స్వాతంత్ర్యము దక్కుదాఁక నొకచోఁ ♦ గాలూని కూర్చుండు వే!.

సీ॥ జాతియు జన్మదే ♦ శమును భిన్నములైన! మనపూర్వులకు మైత్రి ♦ దనరకున్న,
నాకన్న వయసు సుం♦తగఁ దక్కువైన, బాల్యమున నొండొరుఁజూచి♦నది మొదల
నీపైన నవ్యాజ ♦ నియతి నామదినిల్చె! రెండవదేవుఁడం ♦ రీతిఁజూతుఁ!
గడఁబోదు నీకు జా ♦ గ్రన్మంగళాకృతి కలనైన హృత్ఫల ♦ కముననుండి!

గీ॥ నీవు పాల్గొనఁనట్టి యీ ♦ నిఖిలలోక సార్వభౌమత నరకవా ♦ సముగ రోతుఁ:
నుండ నీవున్న నంబలి ♦ నైన నమృత మట్లు సేవించి యానంద ♦ మొంద నేర్తు!

సీ॥ అహితులై తేయ ప ♦ శ్చాత్యాలమూర్తులా శౌర్యమూర్జయు లొక్క ♦ జాతివారు
తరతరంబులుగ స్వా ♦ తంత్ర్య లక్ష్మీమహోదయముఁ గోరి విదేశ ♦ ధరణిపతుల
మాజోద్ధి బాహుశుం ♦ భత్ప్రతాపము చూపి ధనధాన్య వస్తువా ♦ హనయుతము
సర్వార్పణ మొనర్చి ♦ శాశ్వత ధన్యత్వ మొందు రెవ్వరికి వం ♦ ద్యంబుగారు!

గీ॥ హృదయముగలట్టి మానవుం♦డెవఁడు వారియడుగులను గొల్చి, యహితుల♦నణఁచి జ
పావనముసేయఁ డాతని ♦ బ్రతుక దేల! బల మదేల! నిర్థకై ♦ శ్వర్య మేల! 1

మ॥ అకటా! ముప్పదికోట్ల హైందవులు మో ♦ యఁ దగ్గ భారంబుఁ గొం
కక నీవొక్కఁడ వెత్తికోఁ దలఁచి! తిం ♦ కక నిన్ను సేవించి గొం
తుక లర్పించెదువారు పూజ్యులగు భ ♦ క్తుల్! నీపతాకంబు క్రిం
దికి రానొల్లనివార లందఱును మా ♦ తృద్రోహులుం వంచకుల్. 1

ఉ॥ పొదలం వెల్వడు దొడ్డక్రోలుపులు లే ♦ పుం జూపు నాసింగపుం
గొదమల్ పీరని శాత్రవుల్ బెదరు ను ♦ క్కుండుట లున్నార తేఁ
బది వేల్లెంకలు భిల్లవంశజులు నీ ♦ పాదాబ్జముల్ గొల్వ నే
కొదలేకుండఁగ నందఱుం బనిచి నీ ♦ కుం బ్రీతి గావించెదం. 1

వెమరు పొదలనుండి ♦ ప్రిదిలిన యాణిముత్యములు కుప్పలు కుప్ప ♦ లై రహించు!
ఫణిఫణాగ్రములందుఁ ♦ బండి రాలిన మణుల్ పరుపులు పరుపులై ♦ పడిదవిల్లు!

గనుల మొల్చిన యన ♦ ర్ఘస్వర్ణ రౌప్యాది లోహముల్ పెనుకొండ ♦ లుగఁ దనర్చు!
శైలసానువులలోఁ ♦ జంద్రికాంతశిల లీజగమంతటికి నైనఁ ♦ జాలియుండు!
గీ॥ చెరుగుటయె కాని తఱుఁగుట ♦ యెఱుఁగనట్టి రత్నగర్భ సార్థముగ నా ♦ రాజ్యసీను!
యాఁచముట్టఁగ నాయొద్ద ♦ నున్నసిరులు నాథ! నీమ్రోల సర్వార్ప ♦ ణం బొనర్తు.

మ॥ రవిబింబధ్వజ మొప్ప నీ వనికిఁ జే ♦ రన్ నీకు మున్మున్నె యా
రవికన్యున్ మునుదోఁచు నప్పొడుపుఁదా ♦ రన్ బోలె జృంభించి యా
హావరంగాభ్రముఁ జొచ్చి శాత్రవ కుల ♦ ధ్వాంతంబుఁ జీల్చున్ బ్రతా
పవిభుండన్న పిరంగి కీఘనుఁ డయః ♦ ప్రస్ఫీత గోళంబనన్. 169

సీ॥ పారతంత్ర్య మడల్చి ♦ స్వాతంత్ర్యమునునిల్పు బవరమ్ము వచ్చె! సం ♦ వత్సరాది
పండుగుఁబోలె నీ ♦ భారతప్రజకెల్ల సమభాగమైన యు ♦ త్సాహవేళ!
యండఱ మొక మొగం ♦ బై నిల్చి యరుల గెల్చితిమేని స్వాతంత్ర్య ♦ సిద్ధియొదవు!
ననిలోనఁబడినఁ గ ♦ ల్పాంతంబువఱకు శాశ్వత నాకలోక వా ♦ సంబు గలుగు!
గీ॥ రెంట నేదిగల్గినఁ గృత ♦ కృత్యు లగుదు! మింతకన్నను జిరపుణ్య ♦ మేది గలదు!
మీనమేషంబులను బ్రొద్దు ♦ మించకుండ నిపుడె ప్రస్థానభేరి మ్రో ♦ యింపవయ్య!”

—*) ప్రతాపసింహుని నిర్ణయము—నిబంధనములు. (*—

మ॥ అన గాంభీర్యము పూరుషాకృతిని దృ ♦ శ్యంబౌచు నిండుండెనో
యనఁ గూర్చున్న బ్రతాపసింహుఁడు “మహా ♦ త్మా! నీ కసాధ్యంబు గ
ల్గునె! యీనాఁటి కిరాతవేషమునఁ జె ♦ ల్వంబోటి వెన్వెంట లే
దనుశేకాని పురాకిరాతుఁడవు గా ♦ వా! శత్రుపూర్ణాహుతా! 171

గీ॥ త్యాగమూర్తులు వీరధ ♦ ర్మైకనిరతు లిందఱుండఁగ జయసిద్ధి ♦ కేమికొఱఁత!
యాకసము వ్రాలుఁగాక చే ♦ యప్పళించి యాపఁగలము! విపత్కోటి ♦ నోపఁగలము!

సీ॥ సమరముల్ నిష్కార ♦ ణము రేగి రత్నగర్భయు రక్తగర్భయా ♦ వనికిఁ జాల!
నొకచీమకైన నిం ♦ చుకహాని గలిగినఁ గనలేను; భారతా ♦ వనిని గలుగు
తరు లతా గుల్మ భూ ♦ ధర గహ్వరములఁ బ్రేమింతుఁ బ్రాణమును బ్రే ♦ మించునట్లు!
నాదుహృద్బంధు లిం ♦ దఱ మిమ్ముఁగొనిపోయి రణరంగమునను శా ♦ త్రవుల కత్తి
గీ॥ వాదరల కప్పగింపఁగా ♦ వలయు ననిన మేరువంతటి బాధ జ ♦ నించు నాకుఁ!
గటకటా! కోరరాని దు ♦ ష్కార్యముల రణంబునంతటి ఘోరకృ ♦ త్యంబు గలదె!

గీ॥ అలఘుమేవాడ లక్ష్మి ము ♦ ఖాబ్జమునకుఁ గుంకుమంబట్టి చిత్తూరు ♦ గుఱుతుఁబాపి
యిపుడు హారావళీసీమ ♦ నెల్లఁ గొనఁగ నక్బరు తలంచినటు తెలి ♦ యంగనయ్యె.

గీ॥ రాజ్యలక్ష్మి సేనాలక్ష్మి ♦ శౌర్యలక్ష్మి లంచములుచూపి యతఁడు వం ♦ చించితీఱు
నెంత బలవిక్రమములున్న ♦ నిపుడు మనకు నాత్మనిగ్రహమును ద్యాగ♦మవసరంబు.

గీ॥ ఏను మొదలుగ సామంతు ♦ లెల్ల ప్రజలు రజత సౌవర్ణరత్నపా ♦ త్రములు విడిచి.
ప్రకృతియర్పించు పచ్చని ♦ పళ్లెరములు చనుదుటాకు లందున మెస ♦ వుదముగాక

గీ॥ తలఁచిన మనోరథప్రాప్తి ♦ గలుగుదాఁక వ్రతము నడిపిన దశరథ ♦ రాము కరణి
హంసతూలికాతల్పమ్ము ♦ లవల విడిచి మృదుల దర్భాసనముల నుం ♦ డుదముగాక.

క॥ పెరుగునుగావుత చికురో త్కరము శిర శ్ముబుక గండ ♦ తలముల; భద్రా
కరణము సేయింపకయుండుదురుగాత మహర్షి కోటి ♦ తో నెన యగుచున్. 178

క॥ మొరయునుగావుత ముందఱ మొరసెడు దుందుభులు వెనుక ♦ మొగమై యనిలో!
నఱనిదురయు నఱకడుపును బొరయుఁగఁ బూనుదము వీర ♦ పూర్ణవ్రతమున్. 179

సీ॥ ఈశ్వరపరభక్తి ♦ యెప్పుడు మానఁగరాదు! మధుమాంససేవన ♦ మఱగరాదు!
బంగారు పట్టుప ♦ ల్వాలు గట్టఁగారాదు! భోగకోటులవంకఁ ♦ బోవరాదు!
కామాది శత్రువ ♦ ర్గము లంటరాదు! సత్యంబు శౌచము విడ ♦ నాడరాదు!
త్యాగంబుఁ గలనైనఁ ♦ దగ్గనీయంగరా! దాత్మనిగ్రహము పో ♦ నాడరాదు!
గీ॥ మాన ముత్తమధనమాట ♦ మఱువరాదు! ధర్మమే దైవమనుబుద్ధి ♦ తలఁగరాదు!
నిఖిలజగములు మాఱొడ్డి ♦ నిలుచుఁగాక దేశభక్తిని విడనాడి ♦ తిరుగరాదు! 180

సీ॥ స్వాతంత్ర్య ధర్మవాం ♦ ఛాశీలురగువారి దారిఁగష్టంబులు ♦ చేరియుండు!
నావిపత్కోటితో ♦ నడలక వీరులు శాశ్వతయుద్ధంబు ♦ సలుపవలయు!
ననుపమత్యాగస ♦ మారాధనములతో ధర్మదేవతఁ గొల్చి ♦ తనుపవలయుఁ!
దద్భక్తజన జీవి ♦ తమ్ము దుర్దమ తపోమయమై సురక్షితం ♦ బయి తనర్చు!
గీ॥ మహితకష్టానుభూతి ధ ♦ ర్మంబు పొలుచు! నపజయంబుల నది తగ్గ ♦ కతిశయిల్లుఁ
గాన విజయంబె ముఖ్యంబు ♦ గాదు మనకు! ధర్మనిర్వహణంబు క ♦ ర్తవ్యమెపుడు!

సీ॥ ఉదయమే లేచి జే ♦ పుదయపురమువీడి కుంభల్మియర్కోట ♦ కును జనుదము;
పదివేలపల్లెల ♦ ప్రజలు స్వస్వనివాసములు వీడి యచటికే ♦ పోవవలయుఁ;
పొలములుదున్న నాఁ ♦ గలి మోపఁగారాదు; పసుపుల నెచట మే ♦ పంగరాదు;
బాటల నెవ్వరు ♦ పయనింపఁగారాదు; కూపముల జలంబుఁ ♦ గ్రోలరాదు;

గీ॥ వనమృగం బొక్కఁడైనఁ జం♦పంగరాదు; మఱచియో తప్పియో చెట్టు♦నఱుకరాదు;
కేల నొకగడ్డిపోఁచయు ♦ గిల్లరాదు; గిరులు విడనాడి బయళులఁ ♦ దిరుగరాదు.

శా॥ నీరంధ్రద్రుమ పుంజ రంజితమునై ♦ నిద్రాణ నానామృగ
స్ఫారంబై భయదాంజనాచల మిటుల్ ♦ వ్యాపించెనాఁ జీకటుల్
బారై యంబరుదేశమాదిగ సలుం ♦ బ్రాసీమయున్ దాఁక బ్ర
హ్మారణ్యం బగుఁగాక దేశము జనం ♦ బం దేగరాకుండఁగన్. 183

క॥ తనకించుకయును లాభము దనరదనుచు నక్బ రెఱిఁగి ♦ దండెత్తక యుం
డిన నిరుదెగలకు మేలగు! మన ముందము కొన్నినాళ్లు ♦ మానముతోడన్. 184

క॥ తనపట్టు విడక సంగర మునకున్ దొరకొనినఁ దడిసి ♦ ముప్పందుము మో
యును! నిక్కము మనకున్న దతనికున్నది! తప్పదపుడు ♦ ధారణి క్రుంగున్. 185

సీ॥ తతహరిశ్చంద్ర మాం ♦ ధాత్రాదులు చరించు వజ్రాలబాట నా ♦ భానుకులము!
నరమాత్రుఁ డొకని కే ♦ శిర సొగ్గి యిక్ష్వాకులకు మసిపోఁక నో ♦ ప్పుకొనలేను!
భరతఖండంబు కం ♦ పము పట్టి మేవాడ మునిఁగి క్రిందికి గ్రుంగి ♦ పోవుఁగాక!
యవనులతోడి బాం ♦ ధవ మూన! నిన్నాళ్లు మని తురుష్కులకూడు ♦ తినఁగఁజాలఁ!

గీ॥ గాన బలమెల్లఁ జూపి సం♦గర మొనర్చి గెలిచి స్వేచ్ఛాభి మానముల్ ♦నిలుపుకొనుటో!
దురమునను వ్రాలి మరణమొం♦దుటో నిజంబు! కలుగదెందును మధ్యమా♦ర్గంబునాకు.

క॥ ఇది నానిర్ణయ"మనె "మంచిది యెల్లర కనుసరింపఁ ♦ జెల్లు నటులె చే
యుదు"మని యందఱు గదలుచు సదనములకు వెళ్లి రధిక ♦ సంతోషమునన్. 187

మ॥ "పరివారంబులతో ధనావళులతో ♦ వస్తుప్రపంచంబుతో
⊕ నరుగన్ గావలె నేఁడె యందఱుజనుల్ ♦ హారావళీగహ్వరో

⊕ Pratap commanded his subjects on pain of death to retire into the mountains. During the protracted contests the fertile tract watered by the Bunas and the Beris, from the Aravalli chain west, to the eastern table-land was be-cheragh (without a lamp.)

Many tales are related of the unrelenting severity with which Pratap enforced obedience to this stern policy. Frequently with a few horse he issued forth to see that his commands were obeyed. The silence of the desert prevailed in the plains. Grass has usurped the place of waying corn; the high ways were choked with thorny babul and beasts of prey made their abode in the habitations of his subjects. In the midst of this desolation a single goat-herd trusting to elude observation disobeyed his prince's injunction and pastured his flock in the

త్కారముల్ చేరఁగ; నెవ్వ డాజ్ఞను దిర ♦ స్కారంబు గావించినన్
ధరపై రాలుఁ దదీయశీర్ష" మని ప్రమో ♦ తల్పెట్టె ఢక్కాధ్వనుల్. 198

గీ॥ అట్టి హారావళీపర్వ ♦ తాంతరమునఁ బరిణయము లోకలక్షయు ♦ జరిగెనేని
§ యంత జనబృంద ముండఁబో ♦ దనఁగఁదనరె! నఖిలదేశంబుప్రజయెల్ల ♦ నచటనుండె.

—*) మేవాడ్దేశమంతయుఁ బాడువడి యరణ్యముగ మాఱుట. (*—

సీ॥ రాజులు నివసించు ♦ ప్రాసాదములు గూలి వనమృగంబులకు ని ♦ వాస మయ్యెఁ!
బొలములలోన వి ♦ త్తులు రాలి మొలిచి చెట్లాకాశమును దాఁకు ♦ నట్లు పెరిగెఁ!
గొలఁకులలోఁ గూప ♦ ములలో జలము నిల్చి వాడుక లేమిని ♦ బాడువడియె!
నరులు పోఁకమి స్వేచ్ఛఁ ♦ బెరుగుచు నొకటికి వేయిగా మృగములు ♦ వృద్ధినొందె!
గీ॥ నలఘు రావీ-వనాశాంత ♦ రావనీతలము లతావృక్షమృగవిహం ♦ గమవృతమయి
దేవదానవులకు నైనఁ ♦ దేరి చూడరాక చొరరాక మృత్యువ ♦ క్త్రముగఁ దనరె.
గీ॥ తరులు రాపాడుమ్రోత, వా♦తములమ్రోత, మృగవితతిమ్రోత, పలుసెల♦యేళ్ల మ్రోత,
ఖగతతులమ్రోత, గలిసి యోం♦కారనాద మెపుడు నల్దెసలందుఁ బై ♦ కెగయుచుండె.
మ॥ ఒకమా ఱా 'బదనూ'రరణ్యములలో ♦ నుద్దండులై శత్రు సై
నికు లేతేరఁగ నాప్రతాపవిభుఁడున్ ♦ వీక్షించి యాత్మీయ సై
న్యకదంబాబులతోడ వచ్చి మదశుం ♦ డాలమ్ములన్ జీల్చి సిం
హాకిశోరంబటు దాఁకి కూల్చెను జగం ♦ బారా యటంచెన్నఁగన్. 192
ఉ॥ వేఱొకసారి యిట్లె పడి ♦ వేలభటుల్ షహబాజుఖాను చి
త్తూరికి వెళ్ళుచుండఁగ మ ♦ హాగ్రివనంబున ముట్టడించె; వా

---

laxuriant meadows of Ontolla on the banks of the Bunas. After a few questions he was killed and hung up in terrorum. By such patriotic severity Pratap rendered the garden of Rajasthan of no value to the Conqueror.

"Annals of Mewar."

§ Without a capital, without resources, his kindred and clansmen dispirited by the reverses of his house, yet sympathising with him in his refusal to ally himself with a muhammadan, Pratap Singh had established himself at Kumbhalmer in the Aravallis and had endeavoured to organize the country for renewed struggle.

G. B. Malleson C. S. I.

రూఁటక నిల్చిరందఱు; ద ♦ యోదయుఁడౌచుఁ బ్రతాపుఁ డంత సం
హారముసేయకే విడిచె, ♦ నద్దిర! యాతని ధర్మ మెట్టిదో! — 193

సీ॥ గొల్లలు మేకలఁ ♦ గొని మేపుదురటంచు బచ్చికబయళులఁ ♦ జొచ్చి చూచుఁ!
గాపు పొలాన నాఁ ♦ గలి మోపునోయంచు దూరప్రదేశముల్ ♦ తొంగిచూచు!
వేటరుల్ మెకముల ♦ పిండుఁ జంపుదురంచు ఘోరవనంబులు ♦ దూరిచూచుఁ!
దరుల బోయలును వా ♦ గుర లొడ్డుదురటంచుఁ గొండపేటెక్కి యం ♦ దుండిచూచు!
గీ॥ నాసలుంబ్రాధిపతి వెంట ♦ నంటియుండ దేశమెల్లెడఁ దిరిగి శో ♦ ధించుచుండుఁ!
దనదు నాసతి లవమైనఁ ♦ దప్పెనేని ప్రళయమగుఁగాక! యెవ్వాఁడు ♦ బ్రతుకఁగలఁడు!
గీ॥ భోగసన్న్యాసమున వీర ♦ పూర్ణదీక్ష పట్టి యిటఁ బ్రతాపుఁడు కష్ట ♦ పడుచునుండ!
రాజ్యతృష్ణాభరైక పూ ♦ ర్ణవ్రతంబు దీక్షగొని యక్బరచట సా ♦ ధించుచుండె.

—*) అక్బరుసార్వభౌముని దిగ్విజయములు. (*—

సీ॥ అంబరుదేశమం ♦ దా రణస్తంభపురము నాథనుఁడు పాల ♦ నము నొనర్చె;
నల శమంతకసింహుఁ ♦ డనువీరుఁ డాదుర్గమును వానికడనుండి ♦ కొనుచు "నుదయ
పురికి సామంతుఁడై ♦ పరిపాలనముసేయు" మని తనపతి శూర ♦ ధనునకిచ్చెఁ;
గోటవాఁకిటనున్న ♦ గొప్పపల్లె శమంతకుఁడు గొని తా నేలు ♦ కొనుచునుండెఁ;
గీ॥ గొండకన్న దుర్భేద మా ♦ కోటఁగానఁగ దండువిడిసి యక్బరు నిల్చె ♦ రెండు నెలలు;
చెంతనున్న మందంత పో ♦ సినను గాని జయమొదవునన్న యాస లే ♦ శమును లేక.
సీ॥ తురకలు సంధిగో ♦ రిరి; దుర్గపతి యొప్పె; సేవకుఁడును మాన ♦ సింహుఁ డరిగి;
రంద ఆస్థానము ♦ నందుఁజేరిరి; శూరధనరావు పినతండ్రి ♦ తనకెదురుగ
మానసింహుని పీఠ ♦ మాని నిల్చిన భటుఁ గను తెప్పపెట్ట కొ ♦ క్కగతిఁజూచి
యక్బరని గ్రహించి ♦ యతని చేతులుపట్టి సింహపీఠమున నా ♦ సీనుఁజేసె;
గీ॥ నక్బరును శూరధనరావు ♦ నాదరించి కాశికామండల మొసఁగి ♦ గారవించెఁ;
⊕ గోటవెలికి రాఁదలఁపఁ గ ♦ వాటసీమ నతనిఁ దాఁకె శమంతకుం ♦ డతిరయమున.

⊕ But this dereliction of duty was effaced by the rigid virtue of the brave Sawunt Hara who as already stated had cojointly with the Kotario Chohan obtained Rinthumbhor. He put on the saffron robes and with his small but virtuous clan determined inspite of his sovereign's example, that Akbar should only gain possession over their life-less bodies. Previous to this useless explosion of fidelity he set up a pillar with a solemn anathema engraved thereon on "what-

మ॥ "పురముల్ పోయిన రాజ్యముల్ చెడిన నే ♦ ఫుర్ణఁ మాకు రాణాయె సు
స్థిరదైవంబగు; నట్టిస్వామిపదభ ♦ క్తిఁ మాని మోగల్ ధరే
శ్వరు పాదంబులు గొల్చె శూరధనుఁడుఁ ♦ భాగ్యంబు నాసించి; యో
హారవంశ్యాగ్రిణులార! యీయధము దు ♦ ర్వ్యాపారముల్ మెత్తురే." 198

మ॥ అని తానుఁ దనయైదునూర్లు హారవం ♦ శ్యశ్రేష్ఠులౌ సద్భటుల్
చని యొక్కుమ్మడి వారలఁ దగిలి యా ♦ స్వాతంత్ర్యయుద్ధంబునఁ
దనువుల్ వీడుచు నిత్యనాకసుఖమొం ♦ దఁ బోయి; రాదేశభ
క్తిని లోకంబులు మెచ్చి వారియశముఁ ♦ గీర్తించె వేనోళులఁ. 199

గీ॥ రామచంద్రుఁడు రీవాను ♦ హామహీంద్రుఁ డలఘు కాలంజరి దుర్గ ♦ మప్పగించె!
ఖాజబహదూ రొసంగె మా♦ళ్వము! సహస్రవాజిపతులాచుఁగొలిచి ర♦క్బరును వారు.

గీ॥ జోధబాయి మార్వార్మహీ ♦ శునితనూజ కనె జహాంగీరు; తక్కిన ♦ కాంతలందు,
నక్బరు 'మురాదు' 'దనియాలు' ♦ ననెడు సుతులఁ బుత్రికామణు లొక్కరి♦ర్వురనుబడసె.

—*) అక్బరుసార్వభౌముఁడు ఘూర్జరదేశము జయించుట. (*—

❀ మ॥ జనసమ్మర్దము ఘూర్జరంబు 'ముజఫర్ ♦ షా' యన్న దుర్మార్గుఁ డా
ఘనుఁడుఁ బాలనసేయఁగా నచటి క ♦ క్బర్ కొంతసైన్యంబుతోఁ
జనె; వాఁడెంతయు భీతుఁడై యతని ప ♦ జ్జఁ జేరె; ఢిల్లీశుఁ డా
తని సీమఁగొని కొన్నిపల్లె లొసఁగెఁ ♦ దజ్జవనార్థంబుగఁ. 202

---

vrr Hara of gentle blood should ascend the castle of Rinthumbhor or who should
ait it alive." Sawunt and his kin made the sacrific to honor, they gave up their
'e's blood to maintain their fidelity to the Rana albeit himself without a capital;
id from that day no Hara ever passes Rinthumbhor without averting his head
om an object which caused disgrace to the tribe.

"Annals of Mewar."

❀ The possession of numerous ports and the resulting extensive maritime
mmerce made Guzarat the richest kingdom in India. Ahmadabad the capital
s justly reputed to be one of the finest cities in the world, while the manufacture
salt, cloths, paper and other commodities flourished in many localities.
sovereign consumed as Akbar was by the lust of conquest and the ambition of
pire, could not possibly allow, such a delectable land on his frontier to continue
the enjoyment of unfettered independence.

"Akber the great Mogul."

మ॥ మును బైరాముఁడు రాజరక్షకుఁడు! త ♦ త్పుత్త్రుఁ బదాషేండ్లవా
నిని నబ్దూరహిమాను సైన్యపతిగా ♦ నేమించి యాఘూర్జరం
బునకుఁ బెండవమాఱు సేనల రణం ♦ బుఁ జేయఁగా నక్బరుఁ
గొనిపోయెన్ సచరాచరావని వడం ♦ కుఁ బొంది శోషిల్లఁగన్. 203

సీ॥ ఉభయసేనలకు మ ♦ హోద్ధతయుద్ధంబు వడిమె నహమ్మదా ♦ బాదు పొంత!
నక్బరుపతి ఘూర్జ ♦ రాధిపు రణరంగమందుఁ బెల్లుగఁదాఁకి ♦ బందె గొనియె!
సమర మంతమునొందె! ♦ జయ మక్బరు వరించె! ఖాండీషు కైరాయుఁ ♦ గథియవాడ
కాంబె బ్రోచియు రివా ♦ కాంత మాహీకాంత, రాధాపురంబు సూ ♦ రతు బలిస్న
గీ॥ పయి బరోడా యహమ్మదా ♦ బాదు మఱియుఁబాలనపురాది బహుమండ♦లాలియవన
సార్వభౌముని మృదుపదా ♦ బ్జములు చేరి యేఁబదియులక్షలధనంబు ♦ నియ్యఁదొడఁగె.

—*) అక్బరుసార్వభౌముఁడు వంగదేశమును జయించుట. (*—

మ॥ వరుసన్ వంగవిహారముల్ కొనఁగ న ♦ క్బర్ కోరె; నాసీమలన్
బరిపాలించె సుఖప్రదమ్ముగ సులే ♦ మాన్ ఖానుఁ; డావీరుఁడున్
మరణంబొందినమీఁదఁ దత్సుతుఁడు స ♦ మ్రాట్టయ్యె దావూదు; ము
ష్కరుఁడై లోకుల బాధపెట్టుచును రా ♦ జ్యంబేలె వాఁ డయ్యెడన్. 205

సీ॥ ధనము లక్షలు కోట్లు ♦ దనరె; నర్వదివేల యాశ్వికుల్ మూఁడువే ♦ లాఱునూఱ్ల
ద్విరదంబు లిర్వది ♦ వేల్ పిరంగులును లక్షయును నల్వదివేలు ♦ కాలిబంట్లు
పదినూర్లు యుద్ధనా ♦ వలు గల్గి దావూదు చక్రవర్తిని లెక్క ♦ సలుపఁబోక
సరిహద్దునందున్న ♦ 'జామేనియా' దుర్గమును సేనలను గొంచు ♦ ముట్టడించె;
గీ॥ నదియుఁ గోపకారణమయ్యె ♦ నక్బరునకు; మానసింహుఁడు తోడర ♦ మల్లు వీర
బలుఁడు ఖాసిముఖానాది ♦ ప్రబలవీరు లండఁ గొలువుండ వెడలె బ్ర♦హ్మాండమద్రువ

మ॥ అమర ద్వీపవతీ తటాంతరమునన్ ♦ హాజీపుర ప్రాజ్య దు
ర్గమునన్ జేకొని పాటలీనగర దు ♦ ర్గంబున్ గొనెన్! బెక్కుయు
ద్ధములన్ జేసి విహారవంగముల నా ♦ తర్వాత నోఢ్రంబునున్
గ్రమమొప్పన్ గ్రహియించె నక్బరు సమి ♦ ద్గాండీవి యాతండనన్. 207

క॥ పరిపూర్ణవిజయమున నక్బరు ఢిల్లీపురముఁ జేరి ♦ కడు సంతోష
స్ఫురణమున మానసింహుని సరసకుఁ బిలిపించి గోష్ఠి ♦ సలిపెడువేళన్, 208

—*{ అక్బరుసార్వభౌముఁడు కున్వార్ మానసింహప్రభువుతో మంత్రాంగము చేయుట. }*—

మ॥ పదమూఁడేడులు దాఁటిదాఁటకయె లేఁ ♦ బ్రాయంబునన్ దండ్రియున్
ద్రిదివం బేగెను; నాఁటనుండియు ధరి ♦ త్రీ రాజ్యభారంబు నన్
గదిసెన్; దేవునికూర్మి సర్వమును జ ♦ క్కన్ దాల్చి కల్యాణసం
పదలన్ లోపము గల్గకుండ నెపుడున్ ♦ వర్థిల్లఁగాఁ జేసితిన్. 2

సీ॥ తెగినహారమున ము ♦ త్తియములువోలె భారతరాజ్యమది పెక్కు ♦ వ్రక్కలగుచు
జినచిన్నపాయలై ♦ చెడె; రాష్ట్రపతులలో నొండొరులకు మైత్రి ♦ యొదవ దెపుడు
నిత్యలక్ష్మీ శుభ ♦ నిలయములై యుండవలయు రాజ్యములు శా ♦ శ్వత రణముల
ధనజనవస్తువా ♦ హనశూన్యమై పాడువడి శ్మశానములట్లు ♦ ప్రభఁదొలంగె!
గీ॥ నిట్టి కుబ్జావతారంబు ♦ లెల్లఁబోయి భరతఖండ మఖండైక ♦ భాగ్య విభవ
నిలయమైయుండఁ జూడఁగా♦వలయుననుచుఁ గడుపులోఁ గొండయంతాస♦గలిగెనా

సీ॥ సింహాసనం బధి ♦ ష్ఠించినదాది నీభావమే మది వేరు ♦ పాటియుండె!
నాగ్రా మొదల్గాగ ♦ ననుదినం బొక్కొక్క రాజ్యంబు గెలిచి రా ♦ ష్ట్రమునఁ జేర్చి
పారిజాత మృదుగంధ ♦ వహునట్లు భారతమేదినీతల మాకరి ♦ మించి ప్రజల
కామోదసౌభాగ్య ♦ మలవరించుచు రామరాజ్యవిఖ్యాతిఁ గూ ♦ ర్పంగఁగంటి!
గీ॥ నెందొ యొకరిరువురు రాజ్య ♦ తృష్ణచేత నక్బరును దిగ్జయ మొనర్చు ♦ నంద్రుడు! గా
సత్య మీవెఱుంగవె! ధాత్రి♦జను లెఱుఁగరె! భువనములనేలు నాదిదే♦వుండెఱుఁగ

సీ॥ సహగమనము భీతి ♦ సడలించుచుంటి, నన్యాయమౌ పన్నుల ♦ నణఁచియుంటి;
మధుమాంససేవన ♦ మాన్పితి; భారతనృపులతో వియ్యంబు ♦ నెరపుచుంటి;
నొకకంట నమృత మిం ♦ కొకకంట సున్నంబు గలిగి వీక్షింప; మొ ♦ గలులు హై
వులటన్న భేదంబు ♦ గలుగదు; మీలోన మత్ప్రాణసము లెంత ♦ మంది లేరు!
గీ॥ భారతాభ్యుదయముఁ గూర్చి ♦ పవలు రేయు నేను పడుబాధ లాదేవుఁ♦డే యెఱుంగు
నీకుఁ జెప్పిన దప్పున్న ♦ దే! కనులకు క్షణము సేపైన నిద్దుర ♦ గదియరాదు. 2

శా॥ రాణాపై మితిలేని సౌఖ్యభరమున్ ♦ బ్రాపించి యున్నాఁడటం
చీరెన్నందగుఁగాక; నాదు హృదయం ♦ బెన్నొక్క చింతాగ్నిచే
క్షీరాంభోనిధి క్రూరబాడబమహా ♦ గ్నిజ్వాలచేఁబోలెఁ గం
గారొందుచును; దాని బాధలకుఁ గ్రుం ♦ గన్ సాగితిన్ బెల్లుగన్. 2

మ॥ అది యెవ్వారల తోడనేఁ దెలుపరా! ♦ దద్దాని నెవ్వారు తీ
ర్చెదమన్నన్ మఱి తీరఁబోవ! దెపుడున్ ♦ జింతించి చింతించి నేఁ
దుదిదాఁకన్ మది నోర్వసేవలయు; నెం ♦ తో కూర్చు మిత్రుండ! వ
య్యది నేఁజెప్పిన నీవు మానసము చిం ♦ తాయత్తమై కుంగెదున్. 214

చ॥ ఇరువదియేండ్లుగాఁగ సహి ♦ యించుచునుంటిని; యెన్నిమార్లొ నీ
వెఱుఁగవుగాని యేకతమ ♦ యిర్వుర ముండినయప్డు నావ్యథా
భర మిటులుండెనంచుఁ దెలు ♦ పన్ గమకించితి; నంతలో హృదం
తరము కలంగి మాటయయి ♦ నన్ వెలిదాటక నిల్చిపోయితిన్. 215

చ॥ ఒకయెడ సింధువాహిని మ ♦ హోత్కటఁ బూజ్యము బ్రహ్మపుత్ర యిం
కొకయెడ వింధ్యభూమిధర ♦ ముత్తరమందు హిమాలయంబు వీ
నికి నడుమన్ గలట్టి యవ ♦ నీస్థలి నాపరిపాలనమ్మునన్
వికసన మొంది భూప్రజయు ♦ నేనును సౌఖ్యము గంటి మొంతయున్. 216

మ॥ అరులెల్లన్ నశియించి; రక్బరన నా ♦ హా! యంతరాజేఁడి యం
దురు; గర్భంబు ఫలించి పుత్రికలు పు ♦ త్రుల్ గల్గి; రత్యంతభా
గ్యరమల్ పొల్చెడి; కోటిమంది హితు; లిం ♦ కన్ బ్రాయమో స్వల్ప; మే
కొఱఁత ల్లేవు; మహోన్నతస్థితులె నా ♦ కున్ జెల్లె నీనాఁటికిన్. 217

మ॥ అమరాధీశుఁడుగూడ నాసవడు నా ♦ ర్యావర్తదేశంబు స
ర్వము నాఛత్రము క్రిందికై నడిచె; మే ♦ వాడ్ రాజ్య మొక్కండు మా
త్రము స్వాతంత్ర్యరమాభిమానముల మ ♦ త్సామ్రాజ్యాధికారంబు లే
శము మన్నింపక గర్వముల్ బలిసి శీ ♦ ర్షంబెత్తి క్రేణించెదున్. 218

చ॥ నను గడుఁబేర్మిమైఁ గనుచు ♦ నాప్రభుతన్ మదిమెచ్చి కన్యని
చ్చిన మిమువంటివారి వెలి ♦ చేసి ప్రతాపనృపుండు పంక్తిభో
జనములకైన నించుకయు ♦ నైపక తేలికచేసి చూచె; మీ
ఘనతకు హానివచ్చినను ♦ గల్గవె నాకు విషాదవేదనల్! 219

చ॥ కలుగఁగరాదు లాభ మొక ♦ కాసును నాకని దేశమందు లో
కులఁ బురముల్ త్యజించుచును ♦ గొండలనుండఁగఁ బిల్చి సంపదల్
వెలసెడి దేశమెల్లఁ బెను ♦ బీడుగఁజేసె; వివేక మున్నదే!
యెలుకల దాడి కోడి తన ♦ యింటికి నిప్పిడు కూళలుందురే! 220

ఉ॥ ఆదిమసూర్యవంశభవుఁ ♦ డంట; తురుష్కులఁ జేరి కొల్వఁగా
రాదఁట; నల్వురెవ్వరో ప ♦ రాక్రమవాక్యము లాడినంత మా
మీఁదికిఁ గాలు దువ్వునఁట; మేము భయంపడి దూరమున్న మ
ర్యాదఁట; కాక రేఁగినను ♦ నంతముచేయు నటంట; వింటివే! 22

మ॥ మఱి నాయొద్దను జేరు భూమిపతులన్ ♦ మర్యాదతోఁ జూడనో!
ధరణీభాగము లియ్యనో! పిలిచి బాం ♦ ధవ్యంబు చేకూర్పనో!
చిరమైత్రిన్ విహరింపనో నృపులు నన్ ♦ సేవించి చే దేమి మే
సిరి! తానింతటి మూర్ఖ్యమేమిటికిఁ దా ♦ ల్చెన్! జెప్పఁగాఁ జాలుదే! 22

సీ॥ నేఁగోరునది యెల్ల ♦ నిఖిలభారతఖండభాగ మొక్కఁడ నేల ♦ వలయు ననియె!
యెపు డిర్వురు స్వతంత్రు ♦ లిటనుండఁ జోటుండరాదు! లోకము పెద్ద ♦ రాజననుచు
నంగీకరించె న! ♦ న్నాతఁ డంగీకరించిన దాన నిసుమంత ♦ చేటు గలదె!
తనకిరీటంబు క్రిం ♦ దను వ్రాలునే! వట్టి పెడసరకట్టె య ♦ న్పించుకొనుటె

ఆ॥ కాని! నేఁ రేఁగినను నాపఁ ♦ గలుగువార లేరి! తానెంత! తనదేశ ♦ మెంత! తనదు
సేనయది యెంత! హృద్బంధు ♦ లైన మిమ్మువంటివారలఁ గని యూర ♦ కుంటిఁగాక.

సీ॥ నిజము చెప్పుట కేమి! ♦ నీవాతనినిగూర్చి పలుమాఱు గడుఁగార ♦ వంబు నెరపి
పలుకుటఁ జేసి నీ ♦ భావమెచ్చటనొచ్చునో యంచు నెట్టులో ♦ యోర్చియుంటి!
"నీవాఁడ" ననమను! ♦ నేనేల నీకిష్టమైనట్టు లతని మ ♦ ర్యాద చేయు!
మతఁడు స్వతంత్రుఁడై ♦ యలరరాదనికాదు! దేశమొక్కటిగ వ ♦ ర్ధిల్లవలయు

తే॥ ననుచు నింతగఁ జింతింతు; ♦ నతని మూర్ఖ్య మంతకంతకుఁ బెరిగె; రా ♦ జ్యంబు పాడ
వడియె; నేమనఁగూడక ♦ యెదురుపడితి హృదయశల్యము పాయు చో ♦ ప్పెఱుఁగనైతి.

చ॥ విను కడమాటగా వినుతుఁ! ♦ బెద్దయుఁగాలముగా శరీరమున్
డనియెడి రాచపుండువలెఁ ♦ దీరని వ్యాధియుఁబోలె నాపరితా

⊛ It is not necessary to adduce any particular incident as supplying a [m]otive for the attack on the Rana Pratap, who is represented by Abul Fazl as [de]serving chastisement by reason of his alleged arrogance, presumption, disobe[di]ence, deceipt and dissimulation. His patriotism was his offence. Akbar had [w]on over most of the Rajput chieftains by his astute policy and could not endure [th]e independent attitude assumed by the Rana, who must be broken if he would [no]t bend like his fellows. The campaign of 1576 was intended to destroy the Rana [ut]terly and to crush finally his pretentions to stand outside the empire. The

పునిఁ బెనసైన చింతఁ దను ♦ వున్ మనసున్ వ్రణ మయ్యె; నేఁగతిన్
దినములు దాఁటుఁ! దీఱ దిది ♦ దేహముతోఁ జతఁగాని యాజనిన్. 225

మ॥ అకటా! చల్లఁగ నింట నన్నిలిపి య ♦ య్యస్త్రాద్రియందుండి చూ
డ్కికి వేగ్రా నుదయాద్రిదాఁకఁగల ది ♦ గ్దేశమ్ములన్ గెల్చి లా
భకళల్ నించెదు నీవు నాప్తమణివై ♦ వర్తించినన్ జింతఁబా
యక నేనిప్పుడు క్రుంగిపోవలసెఁ! గ ♦ ట్టా! దైవ మెబ్భంగిదో!" 226

—*) అక్బరుచక్రవర్తికి మానసింహప్రభువు మనస్తాపోపశమనము చేయుట. (*—

మ॥ అని యాస్యంబును వాల్చి చూపు ధరపై ♦ వ్యాపింపఁగాఁజేసి చిం
తను సూచింపఁగ మానసింహుఁడు ప్రచం ♦ డప్రాభవోద్దండుఁ డా
తని వీక్షించుచు "దీని కింతవడిఁ జిం ♦ తన్ బొందఁగా నేటి! కీ
పని నీకోరినయట్లు తీర్పఁగను మ ♦ ద్భారంబు! నీ కేటికిన్! 227

ఉ॥ ఇంతకు నీవు కోరుపని ♦ నెవ్వరికేనియుఁ దప్పుపట్టఁ గా
సంతయుఁ జోటు లేదు! జగ ♦ మంతయు సేమమునొందు సౌఖ్యసి
ద్ధాంతమె చూపినావు! తఱి ♦ మైనపు దమ్మహనీయుఁ జూచి త
త్స్వాంత మెఱింగి వీలయిన ♦ యట్టులు కార్యము నిర్వహించెదన్. 228

సీ॥ అతఁడు మాకులముల ♦ కధిపతి; యతని శ్రేయముఁ జూడ మాధర్మ♦మంత్రము; కాని
యెప్పటిమాటలో! ♦ యెన్నటిజోలియో! వినుటయే యతని నేఁ ♦ గని యెఱుంగ!
ధ్వజినీపతిత్వసం ♦ బంధంబు సామంతభావంబు వియ్యంబు ♦ బాంధవంబు
నేండ్లుపూండ్లును దాటు ♦ హితవృత్తి యెల్లప్డు సముఖమ్మున మెలంగు ♦ చనువుకలిమి
గీ॥ పయిని నొకవేయి సంబంధ♦బంధములును దొడరి పూలసంకెలలు నా♦మెడనుబడుచుఁ
గట్టుపడినాఁడ నీపాద ♦ కమలములకు! నాతనికిఁ గూర్తు నే! నిన్నె ♦ యనుసరింతు.

సీ॥ ఉదయపురిపైన దండెత్తి ♦ కదియఁబోకు! స్వల్పరాజ్యము! నీఘాక ♦ సైపలేదు!
మృదుశిరీషపుష్పమ్ము! తు♦మ్మెదయెవ్రాల నోర్వదు!ఖగేశ్వరుఁడు త్రొక్క♦నోర్వఁగలదె!

---

failure of the effort caused deep disappointment to Akbar The emperor desired the death of the Rana and the absorption of the territory in the imperial dominions. The Rana while fully prepared to sacrifice his life if necessary was resolved that his blood should never be contaminated by inter-mixture with that of the foreigner and that his country should remian a land of freemen. After much tribulation, he succeeded and Akbar failed.

"Akber the great Mogul."

చ॥ అన "సరి యట్లుచేయు"మని ♦ యక్బరు "పెక్కురు కార్యదక్షులన్
బనిచితి! రెండుసారులుగ ♦ వారలు ఘూర్జరదేశ మేగి యం
దునఁగల రాజ్యకార్యములు ♦ తోఁచినయట్టులు తీర్చి! రైనఁ బా
లనము స్థిరత్వమున్ గనిన ♦ లాగగుపింపదు పెక్కులేండ్లకున్." 231

—*) మానసింహప్రభువు ఘూర్జరమునకు వెడలుట. (*—

క॥ అనిన "నదియెంతపని లెమ్మ"ని పలుకుచు మానసింహుఁ ♦ డామఱునాఁడే
తనవెంటఁ గొంతసైన్యముఁ గొనుచుఁ బ్రయాణంబొనర్చె ♦ ఘూర్జరమునకున్. 232

చ॥ చని యటనున్నకార్యములు ♦ సర్వముఁ దీఱిచి యుత్తమవ్యవ
స్థను నెలకొల్పె; రాజ్యరమ ♦ సర్వసుఖంబులు గాంచి వృద్ధినొం
దెను; బలవంతుఁడున్ బ్రబల ♦ నిర్ఝర మెంతటి దుర్గమస్థలం
బునయినఁ జీల్చి చొచ్చుకొని ♦ పోవు నటంచను పల్కు నిల్పుచున్. 233

మ॥ తనయంబప్పురిఁ జేరఁగామఱలి మ ♦ ధ్యన్ గల్గు మార్గంబునన్
జనుచో నొక్కెడ మానసింహుఁడు "కదున్ ♦ సద్భక్తి నీపాద ద
ర్శనమున్ జేయఁగఁ గోర్కెకల్గె! నిదె యా ♦ జ్ఞన్ వేగఁ బాలింపవే"
యని మామన్ జయమల్లు బంచెను బ్రతా ♦ పాధీశు నర్థింపఁగన్. 234

చ॥ కదిసి ప్రతాపసింహనృపుఁ ♦ గార్య మతం డెఱిఁగించె; సమ్ముదా
స్పదుఁడయి భూవిభుం 'డుదయ ♦ సాగరసీమకు జూతు' నన్న వా
ర్తఁదెలిపె నాతఁ; డిచ్చటఁ బ్ర ♦ తాపుఁడు వచ్చుట మానసింహుఁ డ
య్యుదయపురంబుఁ జేర గమ ♦ నోన్ముఖులై చని చేరి రిర్వురున్. 235

గీ॥ అన్నియును బర్ణశాలలే, ♦ యంతరమున నన్ని దర్భాసనంబులే, ♦ యన్నిచోట్ల
నతినిరాడంబరత్వమే, ♦ యందఱి ముఖముల నమాయికత్వంపు ము ♦ ద్రలె, రహించె.

గీ॥ అచటి యందఱు భోగస♦న్న్యాసిమణులు! పరమహంస ముఖ్యుఁడు ప్రతా♦పప్రభుండు!
పజ్జనున్న గంభీరాస్ర ♦ వంతి వోలెఁ బరమగంభీర మందఱి ♦ భావవృత్తి. 237

గీ॥ అతుల సువిశాల పర్ణశా ♦ లాంతరమున మృదుల దర్భాసనంబులు ♦ పది దనర్ప
నొక్కదానిపైనఁ బ్రతాపుఁ ♦ డుండె! నతని చెంతనే సలుంబ్రాకృష్ణ♦సింహుఁడుండె.

—*) మానసింహప్రభువు ప్రతాపసింహుని దర్శించుకొనుట. (*—

§ సీ॥ వజ్రదీధితులు శు ♦ భ్రకపోలములపైన నాట్యమ్ము సలుపు కుం ♦ డలము లలరఁ!
బరమదుర్లభమహా ♦ భాగ్యరేఖ లెసంగు రమణీయ దీర్ఘ నే ♦ త్రములు దనర!
సౌందర్యదేవతా ♦ సదనమై సంపూర్ణ చంద్రుని గేరు నా ♦ స్యంబు వెలుఁగ!
క్షితినెల్లఁ ద్రుటిని వ ♦ శీకృతి గావించు భూరిలక్షణదివ్య ♦ మూర్తి యమర!
గీ॥ మంచి చందురుకావి రు ♦ మాలుపైన రాజచిహ్నమా మగఱా తు ♦ రాయిగులుకఁ!
మానసింహుండు ప్రబలాభి ♦ మానధనుఁడు హయముడిగి పర్ణశాలకు ♦ నరుగుదెంచె.

మ॥ కరముల్ రెండును మోడ్చి భూమిపుని మో ♦ కా లూని కూర్చుండుచున్
శిరమున్ వంచి నమస్కృతుల్ సలిపి ని ♦ ల్చెన్ మానసింహుండు; సా
దరచిత్తుండు ప్రతాపసింహవిభుఁ డు ♦ త్సాహంబుతో "సంబరే
శ్వర! రమ్మిచ్చటఁ గూరుచుండు"మని సం ♦ భావించె సంప్రీతిమై. 240

గీ॥ "రాజపుత్రభూస్థలిఁగల ♦ రాజులందు నాయనా! నిన్నుఁబోలు రా ♦ ణ్మణులు గలరె!
ప్రాభవమునందు యశమునందు ♦ బలమునందు నింతవాఁ డింక లేఁడన ♦ నెసఁగినావు!

చ॥ ఒకతృటియేనియున్ వ్యవధి ♦ యుండను; భారతదేశకార్యముల్
సకలము నీపయిన్ బడి తొ ♦ లంగవు; వేసవియందు మండుటెం
డకుఁ గడుదూర మిట్లు పయ ♦ నం బొనరించితి; వెట్టి దొడ్డ కా
ర్యకరణ మూనియో! తెలుప ♦ నర్హమయైనను విందు" నావుఁడున్. 242

మ॥ "నిజధర్మాచరణం బొనర్పఁ బురమున్ ♦ దేశంబు సర్వస్వమున్
స్వజనంబున్ విడనాడి యెప్డు ప్రబల ♦ స్వాతంత్ర్యమున్ గొల్చి బే

---

§ Mann singh the nephew and the successor of Bhagavandoss was the most brilliant character of Akbar's court. As the Emperor's Lieutenant he was entrusted with the most arduous duties and added conquests to the empire, from Khotam to the Ocean. Orissia was subjugated by him; Assam humbled and made tributary; and Kabul maintained her allegiance. He held in succession the governments of Bengal and Bihar the Deccan and Kabul. Raja Mann soon proved to Akbar that his policy of strengthening his throne by Rajput alliance was not without hazard; these alliances introducing direct influence in the state which frequently thwarted the views of the sovereign. "An account of the life of Raja Mann would fill a volume. There are ample materials at Jaipur.

"Annals of Amber"

రజ మొక్కింత యెఱుంగకుండెడు మహా ♦ రాజర్షి! నీపాదపం
కజముల్ గొల్చుటకన్న నిష్ట మఱి యే ♦ కార్యంబు నాకుండెడిన్! 243

సీ॥ హారావళీపర్వ ♦ తాటవి రాజ్యంబు! కొండగుహాలు కొల్వు ♦ కూటములును!
బూచిన పెనువృక్ష ♦ ములు సితచ్ఛత్రమ్ము' లాగండశిలలు సిం ♦ హాసనములు!
విరులగుచ్ఛమ్ములు ♦ వింజామరమ్ములు! పంచాస్యవితతి సే ♦ వకగణంబు!
ప్రకృతిసౌందర్యంబు ♦ భాగ్యసౌభాగ్యంబు! జ్ఞానమే మోక్షల ♦ క్ష్యంబుగాఁగ!

గీ॥ ముప్పదియునాఱు కులముల ♦ భూపమణులు పాదములు గొల్వఁదగు జగ ♦ త్పావనుండ
వడవిఁ బడరాని యిడుమలు ♦ పడుచునుంటి! ధర్మనిష్ఠుర వీర వ్ర ♦ తంబుఁ బూని."

క॥ అని మానసింహభూవరుఁ డనఁగఁ బ్రతాపుఁడును "మత్కు ♦ లాభరణులు పూ
ర్వనృపాలుర ధర్మము నే ననుసరణ మొనర్చుచుంటి ♦ నతిదృఢనిష్ఠన్. 245

మ॥ స్థిరదీక్షన్ గొని ధర్మదేవత నుపా ♦ సింపన్ బ్రయత్నించు వా
నరులన్ గష్టములెల్ల మార్కొను! ననం ♦ తత్యాగధైర్యంబు ల
క్కరయన్ వారికిఁ! జీకటుల్ బలియఁ జు ♦ క్కల్ తేజమున్ బెంచు నా
కరణిన్ ధీరులు పెంచుచుందురు విప ♦ త్కాలంబునన్ ధైర్యమున్. 246

సీ॥ దృక్పథంబున భేద ♦ మే కాని దైవదత్తములెకా కష్టసౌ ♦ ఖ్యములు రెండు!
రెంటిలోఁ గష్ట ము ♦ త్కృష్టము! ద్రది దాను వలగొన్నవారి పా ♦ పములు గడిగి
ప్రకృతివిజ్ఞానసం ♦ పదలఁ బెంపొందించి శమదమాదిగుణాళి ♦ సంతరించి
యఖిలజగం బీశ్వ ♦ రాధీనమని తెల్పి యుత్తమజ్ఞానంబు ♦ నొందఁజేయు!

గీ॥ నిరత మాత్మశోధనచేసి ♦ నిశితశిక్ష పెంచి కష్టానుభూతి ప్రా ♦ పించి గాక
మనుజుఁ డొకకోటియోగముల్ ♦ మరగినైన నుత్తమోత్తమపురుషత్వ ♦ మొందఁగలఁడె!

మ॥ అమరోద్యానముఁబోలె నెల్లెడ సమ ♦ గ్రానందమున్ బెంచి లో
కముఁ గల్యాణపుమండపంబటు వెలుం ♦ గన్ జేయు స్వాతంత్ర్యధ
ర్మమహాదేవత మున్గెఁ గిల్బిషసము ♦ ద్రంబందునన్; రక్తహ
స్తములన్ లేపిన లేచు; లేవ దణుమా ♦ త్రన్ రిక్తహస్తంబులన్. 248

మ॥ పొడమొందైనను సోఁకఁగా నెఱుఁగ కె ♦ ప్డున్ శీతలచ్ఛాయలన్
బడినన్, దుఃఖము మాటెఱుంగక సుఖ ♦ ప్రాబల్యభావంబు లే
ర్పడినన్, నొప్పి రవంతయున్ దెలియ క ♦ శ్రాంతంబు భోగంబు చొ
ప్పడినన్, మానవుఁ డాత్మజీవితపు శో ♦ భాలాభముల్ చెందునే! 249

క॥ నాకష్టంబులఁ గూర్చి వాకొనకుము; కష్టములకు ♦ భయపడ" నన "నాఁ
గాక"నుచు మానసింహుఁడు "నాకొక్కఁడు తోఁచుఁ! దెల్పి ♦ నగ నగలకుఁడీ! 250

—*) ప్రతాపసింహునితో మానసింహప్రభువు సంధిమాటలు జరుపుట. (*—

❀ సీ॥ కాబూలు మొదలు వం ♦ గముదాఁక వ్యాపించు సకలభూతలమేలు ♦ చక్రవర్తి!
యవనహైందవులందు ♦ లవము భేదములేక సమదృష్టిఁజూచు వి ♦ జ్ఞానశాలి!
యడుగరేకాని త ♦ న్నడిగిన రాజ్యమైన నొసంగఁగల వదా ♦ న్యప్రభుండు!
తనమూపుపాటు ది ♦ క్కునఁ నెందపజయంబు వినరాని రణరంగ ♦ విజయమూర్తి!
గీ॥ కాలిబంట్లేఁబద్దైదు ల ♦ క్షలును బదియు నైదులక్ష లాశ్వికదళం ♦ బైదువేలు
హస్తితతి గల్గి యెవ్వలో ♦ కైకభర్త! యక్బరున్నృపాలుతుల్యు లీ ♦ యవనిఁ గలరె!
సీ॥ భూదేవి పూలమే ♦ ల్ముసుఁగూనెనోయన వటులు నుద్యానముల్ ♦ పెరుగఁజేసె!
ఛత్రిముల్ వలె వంగి ♦ చలువ నిచ్చెడు చెట్ల రాజమార్గముల నే ♦ ర్పాటు చేసె!
ద్వాదశవర్షముల్ ♦ వర్షంబు లేకున్నఁ దఱుఁగని చెఱువులఁ ♦ ద్రవ్వఁజేసె!
మహియెల్ల నీశ్వర ♦ మయమంచుఁ జాటఁ గోవెలలు దీపములట్లు ♦ వెలయఁజేసె!
గీ॥ సకలభాషాకవీంద్రుల ♦ సత్కరించి కృతులు వ్రాయించి బహుబహూ ♦ కృతులుచేసెఁ!
బదియు నాఱునూఱులు సైన్య♦పతులుగొలువ మీఱె మధ్యములోకమం♦దారుఁడగుచు.
సీ॥ క్ష్మాచక్రమెల్ల నే ♦ కచ్ఛత్రమైయుండ నాసించి దిగ్విజ ♦ యము లొనర్చుఁ!
దనచేఁ బరాభూతిఁ ♦ గనిన రాజులనెల్ల సమగౌరవమ్మున ♦ సత్కరించుఁ!
దనయేలుబడిని నా ♦ దలఁదాల్తు మనిపించి వారిదేశమ్ముల ♦ వారి కిచ్చు!
నీకఁగొంత రాజ్యంబు ♦ నిచ్చు! నాస్థానము దరసి సేనాధిప ♦ త్యంబు నిచ్చు!

❀ Students well versed in European History seldom, if, ever, realise the fact that the empire ef Akber during the last quarter of the sixteenth century, undoubtedly was the most powerful in the world and that its sovereign was immeasurably the richest monarch on the face of the earth. Proof will be given later, that when he died in 1605 he left behind him in hard cash not less than fifty millions of pounds sterling equivalent in purchasing power to at least two hundred millions at the present time and probably to much more. Even in 1576 the amount of his hoarded riches must have been stupendous and none but the bravest of the brave could have dared to match the chivalry of poverty-striken Mewar, against the glittering hosts of rich Hindustan.

" Akber the great Mogul "

గీ॥ నెయ్యమునకుఁ దోడుగఁ దన ♦ వియ్యమిచ్చు! నడుగ లేదనఁజాలఁ! డే ♦ మైన నిచ్చు
కల్పకము మేరుగిరి కామ ♦ గవియుఁజేరి యతనియాకృతి నిల జన్మ ♦ మందె నిజము

⊛ మ॥ అలబృందావనమేగి యందలి మునీం ♦ ద్రానీకముఁ గొల్చి గో
కులపాలాన్వయవార్ధి చంద్రుఁడగు నా ♦ గోవిందు భావించి కో
వెలలఁ నాలుగు గట్టినాఁడు! యవనో ♦ ర్వీనాథు లీభారతీ
యులకై వంబుల ద్రొక్కి దేవళము లో ♦ హా! కట్టి సేవించిరే!. ॥

సీ॥ ప్రజ బానిసలుచేయఁ ♦ బడు చట్టమును నిల్పె' జుట్టుపన్నును దుద ♦ ముట్టఁజే...!
బరమేశుఁగొలువ నం ♦ దఱును సమానార్హులని యాత్రికులపన్ను ♦ నణఁచినై ...!
ప్రతిదినోదయము త ♦ ల్పమునుండి లేచినయంతఁ బరబ్రహ్మ ♦ మాత్మఁ దలఁచు!
నాత్రిమూర్తులకన్న ♦ నాదిదేవునికన్నఁ బూతంబులంచుఁ గో ♦ వులకు మ్రొక్కు!

§ సీ॥ నాల్గువిధి సూర్యభగవాను♦నర్చసేయుఁ! దెల్లగడ్డయు మాంసంబుఁ♦దినఁగఁగోయు
నింకఁ జెక్కుల నీకాల ♦ మీగుణమ్ము లుత్తమబ్రాహ్మణులకైన ♦ నున్నచెపుడ

గీ॥ స్వామి యాతండు! సద్గురు♦స్వామివీవు! నిహ మతఁ డొసంగుఁ! బరసౌఖ్య♦మీవొసఁగ
దివ్యురును రెండుకనులు నా ♦ కేకరీతిఁ గొలుతు నిరువుర పాదముల్♦తల ధరించి.

⊛ The most notable examples of the eclectic style of Akber's age, wi[th] a predominance of Hindu elements, outside Agra and Fatepur Sikri are to be foun[d] at Brindaban in the Madhura District, the reputed residence of the Demig[od] Krishna. Local tradition affirms that in 1573, the year of the conquest [of] Guazarat, Akber was induced to pay a visit to the gosains or holy men of Bri[n]daban and was taken blindfold into the sacred enclosure of the Nidhbban (Gro[ve] of the nine treasures) where a vision was revealed to him so marvellous that [he] was constrained to admit that he had been permitted to stand upon holy groun[d]. The Rajahs who bore him company expressed a desire to commemorate the vis[it] and do honour to Krishna by the erection of four temples which were construct[ed] in due course.

"Akber the great Mogul."

§ He (Akber) performed private devotions four times a day, at sun rise noon, sunset and midnight spending a considerable time over them. In his latte[r] days these devotions consisted largely of acts of reverence to the sun, fire an[d] light............Akbar's action in abstaining almost wholly from eating meat and i[n] issuing strongest prohibitions resembling those of Asoka restricting to the narrow est possible limits, the destruction of animal life, certainly was taken in obedienc[e] to the doctrine of his Jain teachers.

"Akber the great Mogal"

మ॥ భవదత్యుత్తమధర్మదీక్ష త్రిజగ ♦ ద్వంద్యంబయా! దేశకా
లవిధుల్ చూచియు సుంతమార్పుకొనినన్ ♦ లగ్గయ్యెడిన్; రాజనీ
తివికాసం బఖిలార్థసిద్ధులను సం ♦ ధించున్; వృథాకల్పన
ప్రవిచారంబులు పెంచుపట్టుల నను ♦ ష్ఠానంబు మార్పన్ దగున్. 256

సీ॥ నీవీరధర్మంబు ♦ నెపమున లోక మెంతగ బాధనొందుచు ♦ న్నదియొ చూడు!
ప్రజలు నిల్వంగ నీడ ♦ పడయక తినఁగూడు కట్ట బట్టయులేక ♦ గాసిపడిరి!
పాడుపడె ధరిత్రి! ♦ బలియురౌ మగలు కంకాళమ్ములోయనఁ ♦ గానఁబడిరి!
భాగ్యదేవతలట్టి ♦ పడతులు దుర్భరదారిద్ర్యదేవత ♦ ల్గా రహించి!

గీ॥ రనుదినం బేకభుక్తంబు ♦ నవనిశయ్యఁగొని ప్రపంచోన్నతుండవై ♦ మనఁగఁదగిన
నీవు సన్న్యాసివేషాన ♦ నిలువ గుండె దిటవు చెడియెఁ! గొండంత సం ♦ కటముగలిగె!

ఉ॥ నీరవివంశగౌరవము ♦ నిల్పుట పూర్వమునుండివచ్చు నా
చారము మాకు; వందనము ♦ సల్పి వచించెద; నట్టివానితో
వైరము మేలుగా; దెపుడుఁ ♦ బాలును నీరునుబోలె నొక్కఁడై
మీరు మెలంగినన్ జగము ♦ మేలు గనున్; సుఖమగ్గలంబగున్. 258

మ॥ గురువైరాగ్యకళాసముద్రుఁడవు నీ ♦ కున్ బూర్ణసౌభాగ్యభా
గ్యరమాసేవధి యక్బరీశ్వరునకున్ ♦ కల్లోల గంభీర సు
స్థిర పాథోధులఁగూర్చు చిన్ని జలసం ♦ ధిన్ బోలె నే సంధినిన్
వఱలన్ జేసెద! శంభుమాధవుల శే ♦ వన్ మైత్రి వర్తింపరే!. 259

క॥ సిరులఁ దులఁదూగ వలసిన ధరణిని యుద్ధములు లేపి ♦ దారుణవధలన్
జరిపించి రక్తబలులను నెఱపఁ దలఁపఁ బోకుమనుచు ♦ నిన్నర్థింతున్." 260

క॥ అన మోముమందహాసము చినుకఁ బ్రతాపుఁడును మాన ♦ సింహు వదనమున్
గని "నీవచించు హితములకును నామది నెంతయేనిఁ ♦ గుతుకంబయ్యెన్. 261

సీ॥ సచరాచరప్రపం ♦ చము పుట్టుటాది యాత్మస్వేచ్ఛ ప్రథమబా ♦ ధ్యత నరునకు!
నొకమానవుండు వే ♦ ఱొకనికి లోఁబడి మనుటయు దైవస ♦ మ్మతముగాదు!
ధన రాజ్య విభవ సా ♦ ధనము లాసగఁజూపువారు వానికి నాస ♦ పడెడువారు
సఖముగాఁ గలుషభా ♦ జనులు! లైహికాముష్మికసుఖముల్ వారికిఁ ♦ గలుగఁబోవు!

గీ॥ స్వేచ్ఛ మదినెంచి స్వజనంబు ♦ నెల్లసిరులు ప్రాణమును సర్వమును బాయు ♦ వారియెడల
దైవమే లేకయున్న నీ ♦ ధరణియందు సత్యమే లేదు! పైన నీ ♦ శ్వరుఁడె లేఁడు. 262

26207
25.3.73.

సీ॥ రాజనీతియును ధ ♦ ర్మం బిద్దియని నీతి తఱుచుగా లాభప్ర ♦ దముగఁ దోఁచుఁ!
గాని కామోపభో ♦ గముల కైశ్వర్య సంపాదనకే యది ♦ పనికివచ్చు!
ధర్మం బఖిలలోక ♦ తత్వంబులకు నెల్లఁ దల్లియుఁ దండ్రియుఁ ♦ దైవమగును!
నీతియో గౌరవ ♦ స్వాతంత్ర్యముల కడ్డుపడనంతవఱకె సం ♦ భావనీయ!
గీ॥ మాత్మగౌరవహాని డా ♦ పైనయపుడు మానధనులకుఁ ద్యాగసం ♦ పదయుఁ బౌరు
షమును సాహసమును గాక ♦ శరణయోగ్యమగు పథం బొక్కఁడుండదీ ♦ యవనియంద
సీ॥ పలువురు నీవంటి ♦ వారు ఢిల్లీశ్వరుం డగణితగుణశాలి ♦ యనఁగ వింటి;
నతఁడు ఘనుండుకాఁ ♦ డనను నేఁగూడ; నక్బరు దెసఁ గడుగౌర ♦ వం బెసంగు;
నతఁ డమానుషసద్గు ♦ ణాఢ్యుం డనను; గాని యవనభూపతుల యో ♦ గ్యతముఁ డందుఁ
గొన్నిమంచిగుణంబు ♦ లున్నవి నిజము; శాత్రవుఁడైన గుణమున్న ♦ దాఁపరాదు;
గీ॥ పరులవృత్తి విమర్శించి ♦ పాఱఁబట్టి లేని పోని దుశ్శంకలు ♦ లేవనెత్తి
పలుపులు గణించి లేని నిం ♦ దలుఘటించు టభిమతముగాదు నాకు బా ♦ ల్యంబునుం
సీ॥ జగమునందిప్పున్న ♦ సమ్రాట్టులం దెల్ల నక్బరు పెద్దవాఁ ♦ డగుట నిజము!
నీవనినట్లు సే ♦ నావారములు లక్షలుం గోటు లతనికుం ♦ డంగవచ్చుఁ!
బట్టిన దంతయు ♦ బంగారు గావచ్చు! గోపాలదేవునిఁ ♦ గొలువవచ్చు!
సర్వేశ్వరుని కటా ♦ క్షమున శ్రీమంతుఁడై జనియించె! నతఁడు సం ♦ శయము లేద
❀ గీ॥ కాని నరుఁడాల నిష్పాక్షి ♦ కముగఁ జూడ నుండనే యుండు లోపమ్ము ♦ లొకఁడు రెం
మనకును దురుష్కులకును ధ ♦ ర్మములు వేఱు! మనది వేదంబు! వారిదై ♦ చను ఖోరా
మ॥ తనచే నిర్జితులైన భూపతులు క్రో ♦ ధంబుల్ విసర్జించి యె
ష్లను ప్రేమంబునఁ దన్నుఁ జుట్టుకొని కొ ♦ ల్వఁ జేయఁ గాంక్షించి యొ

❀ He never gave anybody the chance to understand rightly his inmost se timents or to know what faith or religion he held by; but in whatever way could best serve his own interests, he used to feed one party or the other with t hope of gaining him to itself, humouring each side with fair words and protesti that he had no other object with his doubts than to seek and find out by the answers the simple truth till then hidden from him! And in all business this w the characteristic manner of king Akbar a man apparently free from mystery a quite as honest and candid as could be imagined but in reality so close and se contained with twists of words and deeds so divergent one from the other a most times so contradictory that even by such seeking one could not find the cl to his thoughts.

"Bartoli."

దును దేశంబు మతంబు వేఱయిన బం ♦ ధుత్వంబుఁ గల్పించు నా
పనికిఁ డిగ్గె; నిగూఢ మాతని మనో ♦ వ్యాపార లీలాగతుల్. 266

గీ॥ అల్లుఁడై బావయై మామ ♦ యైన తన్ను వెలితి గనసీక శ్రీమహా ♦ విష్ణునట్లు
భారతీయులు గొలుతురఁ ♦ భావ మెఱిఁగి యక్బ రిటుచేసె; హేతు వ♦న్యంబు గలదె!

§ సీ॥ తనకెదురుండరా ♦ దను దీక్ష కకట! దుర్గావతితోడి సం ♦ గరము సాక్షి!
చాందేలు వంశాబ్ధి ♦ కిందిరాసతి! మహాంబా గన్న పుణ్యసం ♦ పన్నమూర్తి!
యామహాజనని రా ♦ జ్యము సంపదలతోడ వేదనాదముతోడ ♦ విద్యతోడ
వ్యాపారములతోడ ♦ వస్తువ్రజముతోడ నానందసదనమై ♦ యతిశయిల్లె!
గీ॥ రాజ్యతృష్ణాభరైకకా ♦ రణముగాక తొడరి చంపంగనేటి కా ♦ దొడ్డతల్లి!
జగము కటకటపడె; స్వదే ♦ శప్రభువులమైన మాకెల్లఁ దలవంపు ♦ లై దనర్చె.

సీ॥ అఖిల ప్రజా హృద ♦ యక్షేత్రముల సత్య ధర్మబీజములుంచు ♦ ధన్యచరిత!
యాబాజబహదూ ర్న ♦ యానాపతుల గెల్చి పరిభూతి మొఱఁగని ♦ బలిమికర్త!
పల్లెలపైఁ బులి ♦ పడెనన్నఁ జని చంపుదాఁక నుపవసించు ♦ ధర్మమూర్తి!
వివిధ వర్ణాశ్రమ ♦ విధులు తూచా తప్పకయె ప్రతిష్ఠించిన ♦ గౌరవాఢ్య!
గీ॥ యట్టి క్షాత్రతపస్విని ♦ నరులుదాఁక ♦ బ్రాణముల నియ్యలేక భా ♦ రతమహీశు
లంగనలకన్న దుర్బలు ♦ లైరటంచు దేశదేశముల్ తిట్టు దు ♦ ష్కీర్తులు వచ్చె. 269

సీ॥ సిరి పుట్టినిల్లు ఘూ ♦ ర్జరదేశమును దవానలముకోయన క్షామ ♦ మలముకొనియె;
మ్రింగ మెతుకులేక ♦ మేదినీప్రజ తినరానిజంతుల శరీ ♦ రములు దినియు
నాకలి చల్లార ♦ కట్టె కుప్పలు కుప్పలై కూలెఁ; దక్కువా ♦ రా శనములఁ
గాకులు గ్రద్దల ♦ కరణిఁ బైబడి పీకి తినఁజొచ్చి; రక్బరు ♦ దిగ్విజయము

---

§ That country was then governed by a gallant lady Rani Durgavati who, fifteen years previously had become regent for her minor son. She proved herself worthy of her noble ancestry and governed her adopted country with courage and capacity doing great things by dint of her far seeing abilities. It was her custom that when she heard that a tiger had made his appearance, she did not drink water until she had shot him. She carried out many useful public works in different parts of the kingdom and deservedly won the hearts of her people. Her name is still remembered and revered. Akbar's attack on a princess of a charactor so noble was mere aggression wholly unprovoked and devoid of all justification other than the lust of conquest and plunder.

"Akbar the great Mogul"

❁ గీ॥ చల్లఁగా సాగ వంగదే ♦ శమున నుండెఁ! గాని త్రుటిమైనఁ జింతించు ♦ కరణి లేక
జగము సర్వంబు గెలిచిన ♦ సౌఖ్యమేమి! ప్రజ కెడరు లేక పాలింప♦వలయుఁగాక

§ మ॥ పదిపండ్రెండు వసంతముల్ గడచిపో ♦ వఁ లేదె సన్న్యాసులన్
గదనంబుస్ బురికొల్పి యందు నొకప ♦ క్షంబూని తా నందఱన్
దుదముట్టించి ధనేశ్వరంబునను గ ♦ న్నుల్ చల్లఁగాఁ జూచుచున్
మదిమోదింపఁడె; దొడ్డవారి కుచితం ♦ బా! యిట్టి హింసారతుల్!. 27

మ॥ ఘనదుర్గంబులు వాహినీతతులు భా ♦ గ్యశ్రేణులన్ బట్టి యె
ప్లను దేశోన్నతి నెన్నరాదు; గుణసం ♦ పూర్ణత్వముస్ నిగ్రహం
బును ధర్మాచరణంబు సత్యము యశం ♦ బున్ ద్యాగముస్ గల్గిన
య్యనఘస్వాంతుల సంఖ్యఁ బట్టి యెపుడా ♦ యౌన్నత్య మేపారెడున్. 27

క॥ తనతల్లియుఁ దనదేశము తనకా స్వర్గమునకన్నఁ ♦ దత లక్ష్మీవ
ర్ధనములు పూజ్యతమంబులు నను నిది సత్యమును సహజ ♦ మై పొలుపొందున్. 27

సీ॥ అచలవృత్తివహింతు ♦ నాధర్మమూని! లోకము పుట్టినాది యీ ♦ క్షణముదాఁక
మాభానువంశంబు ♦ మానవమాత్రున కెవనికిఁ దలయొగ్గి ♦ యెఱుఁగ దెప్పు!
డస్వతంత్రము మేరు ♦ వైన లక్ష్యము చేయ! స్వేచ్ఛ జీవింప నూ ♦ హింతుగాని!
యక్బరు తనరాజ్య ♦ మంత యిచ్చెదనన్న నదియేల! క్రీఁగంట ♦ నైనఁ జూడ!

❁ The ruling passion of Akbar was ambition. His whole reign was
dicated to conquest. His aggressions made without the slightest regard to
oral calculations were not determined in any instance by desire to better the
ndition of the people attached. In reality, a more aggressive king never existed.
is attacks on Gondwana, Kashmir, Sind were aimed avowedly at destroying the
dependence of every state on his borders and of securing the material gains of
nquest. We may be tolerably certain that the people of Gondwana were
ppier under Rani Durgavati than they were under Asaf Khan.

"Akbar the great Mogul."

§ It is disappointing to find that a man like Akbar could encourage such
nguinary spirit and even wantonly sacrifice the lives of his own soldiers who
d no interest in the quarrel. In his youth he certainly had no qualms of
nscience about bloodshed. The story does not stand alone as a proof that the
ocity of his Turk and Mogul ancestors was an essential element in the charactor
Akbar, kept under control as a rule, but occasionally given free play.

"Akbar the great Mogul."

గీ॥ వల్కలముఁ గట్టి స్వాతంత్ర్య♦వైభవమున నిట్లు సన్న్యాసినై యున్న ♦ నిదియె చాలు!
నాకు భోగభాగ్యముల కేం ♦ తయును దూర! మాస విడిచిన వానికా♦యాసమున్నె!

సీ॥ అఖిలభోగములున్న ♦ నాత్మతృప్తియులేక దారిద్ర్యజలధి నా ♦ తఁడు మునుంగు!
నేసంపదయులేక ♦ యే స్వతంత్రతనుండి యీశ్వరుకృప గడి ♦ యింపనేర్తు!
గౌరవమునకు భం ♦ గము దెచ్చు నక్బరుతో సంధి నాకు సం ♦ తోష మిడదు!
మేమిర్వురము దూర ♦ మై మనుటయె శ్రేయ! మిది దైవసంకల్ప! ♦ మింతమాత్రి

గీ॥ భారతావని కెట్టి లో ♦ పమును రాదు! కాలచక్రము తిరిగినా ♦ కలిమి తిరుగుఁ
దిరుగదా యుండనిమ్ము! సా ♦ ధింపరాని పనికి వగపేల! యాయాస ♦ పడఁగ నేల!

శా॥ ఆకాపట్యము! లాదరస్మితము! లా ♦ యౌదార్య! మావియ్య! మా
మోకాల్ మ్రొక్కులు! నాచమావిభవ! మా ♦ ముప్పొద్దు సేవించుటల్!
నాకెత్తుగ దలకొప్పి పట్టణముల ♦ న్నన్; మీకు నెట్లుండునో!
నా కీ కొండలువోలె సౌఖ్యమిదు శాం ♦ తస్థానముల్ లేవు పో! 276

శా॥ ఈ సర్వంసహయెల్ల లోఁబడకపో ♦ యెన్ నాకటం చెప్పుదున్
గాసిన్ బొందఁ; బొగడ్తపై మదినిడన్; ♦ గష్టంబు లెక్కింపఁ; బే
రాసన్ ద్రవ్యముఁగోర; నిట్టి తృణశ ♦ య్యల్ పర్ణశాలల్ సుధ
ర్మాసింహాసన వైజయంతముల మే ♦ రన్ జూచి యుప్పొంగెదన్." 277

గీ॥ అనుచుఁ దనమాట మోమునీ ♦ యమిని జేసి మో మొకింత విపర్ణతఁ ♦ బొంగుచుండ
నెట్లో సవరించుకొని ప్రతా ♦ పేంద్రుఁజూచి మానసింహుఁడు కార్యంబు♦మఱువలేక,

సీ॥ "క్రొత్తఁగా నేఁజెప్ప ♦ గొనఁగ నేమిటికి! నీ యెఱుఁగని ధర్మంబు ♦ లెందు లేవు!
మేవాడరాజ్యల ♦ క్ష్మిదేవిపైన నొక్క కనువైచియుండు న ♦ క్బరునృపాలుఁ!
డెప్పుడు శేఁగునో! ♦ యేపైన వచ్చునో! యెట్లుచేయునో! యెవ్వ ♦ రెఱుఁగఁగలరు!
పట్టుపట్టెనయేని ♦ వానిచలంబును బౌరుష మింతని ♦ పలుక వశమె!

గీ॥ లేడిపయి దూఁకు సింగంబు ♦ జాడవచ్చు! నెంత విక్రమోన్నతియున్న ♦ నేమిఫలము!
వాని పౌరుషధాటి కో ♦ ర్వంగలేక బాధ పడెదవు; బలవద్వి ♦ రోధ మేల! 279

చ॥ పెరనృపులెల్ల లోఁబడెడు ♦ వేళలఁ గొన్ని నిబంధనంబు ల
క్బరు విధియించుచుంటుట జ ♦ గంబెఱుఁగున్ గద! మైన నిన్ను నా
తెఱఁగునఁ బొమ్మనన్ గలనె! ♦ దేవునియిల్లొ మఱొక్కచోటొ నే
నెఱుఁగనె! యెల్లకార్యముల ♦ నే సమకూర్చెద నీకుఁ దృప్తిగన్. 280

సీ॥ నీకన్నియల బాద్షా ♦ హా కిచ్చుటయు లేక! జుట్టుప ట్టేనాఁడు ♦ గట్టకుండ!
బనిమీఁద సింధువా ♦ హిని దాటుటయు లేక! యాస్థానమున కెప్పు ♦ డరుగకుండ!
జాతియు మతము లే ♦ శము వీడుటయు లేక! సేనాధిపత్యంబు ♦ చెందకుండ!
మోఁకాలిపై వ్రాలి ♦ మ్రొక్కి నిల్చుటలేక గుఱ్ఱంబులను దెచ్చు ♦ కొనకయుండ!
గీ॥ వత్సరారంభపు నవరా ♦ త్ర్యుత్సవముల సంతలకు రాణివాసమ్ము ♦ చనుటలేక!
కడుపులోఁ జల్ల యిటునటు ♦ గదలకుండ! సమత దైవార మీకు నే ♦ సంధిఁ గూర్తు.
సీ॥ నీకగౌరవమైన ♦ నాకైనయట్లె! నీదివ్యచిత్తము సుఖ ♦ స్థితిని నుంచు!
మీపన్నశాలలో ♦ నేకాంతముగనుండు! మిచటికి నొరులెవ్వ ♦ రెఱుఁగకుండ
మెలమెల్లఁ జీకటుల్ ♦ మొలుచువేళకుఁ దెత్తు! నక్బరుచెవిని ర ♦ హస్యముగను
"సరియె పొమ్మ"ను! మొక్క ♦ క్షణమున నాతని నేను గొంపోయి ఢి ♦ ల్లీని జేర్తు!
గీ॥ నుదయపురినేలుకొనుము! చి♦త్తూరుపురము బాగుపఱుపంగఁ బట్టు ద్ర♦వ్యంబుఁ బెత్తుఁ!
గొదువ యనిపించినను మాళ్వ ♦ ఘూర్జరములు తీసికొన నాజ్ఞ నెత్తిపై ♦ మోసి తెత్తు!
సీ॥ ముప్పదిమూఁడు రా ♦ ణ్ముఖ్యవంశములు పాదములు గొల్చెడు గురు ♦ స్థానమీవు!
నీపాదపాంసుల ♦ నిరత మూఁదలఁ దాల్చు నేను నీయున్నతి ♦ నెగ్గఁ జేతు!
సంధి సంగరములే ♦ శరణమై కనుపించు; సంధిఁ ద్రోసినను ని ♦ శ్చయము రణము!
ప్రస్తుతస్థితుల న ♦ క్బరువీడి నినుజేరి దుర మొనర్చుట నాకు ♦ దుర్లభ మగు!
గీ॥ నతఁడు విడఁ డీవు లోఁబడ ♦ వంతమేది! మకర గజరాజముల పోరు ♦ మాడ్కి సాగుఁ!
బుష్పవనమట్టి భారత ♦ భూమియెల్ల నగ్గి పెట్టితిరంచు దు ♦ ర్యశము గలుగు. 283
ఉ॥ భారమశేంద్రులందఱును ♦ బోయిన మార్గమె యోగ్య! మింతకున్
వేఱగు త్రోవలేదు; పృథి ♦ విన్ గల సర్వము వెంటఁగొంచు నీ
యే ఱిటు పాఱఁజొచ్చె నెదు ♦ రీద నెవండు సమర్థుఁడౌ; వృథా
పౌరుషమున్నదంచు బడ ♦ బాజ్వలనంబును బాఱమింగదే" 284
గీ॥ అన ముసిముసి నగవులు మోమునకుం జెంగావిరంగు ♦ మొనయింపఁ బ్రతా
పనృపతి యంబర్పతి యాననముదెసను గాంచి "ముగిసె ♦ నా! నీమాటల్. 235
॥ కోమటి యొకచిలుకఁ ♦ గొని కొన్నియేండ్లకుఁ బంజరంబును గొంచు ♦ వనికిఁ బోయె!
నడవిచిలుక "చుట్ట ♦ మా! బంధిగొనిరె! స్వాతంత్ర్యమ్ము చెడె! నెట్లొ ♦ తప్పుకొనుచు
నేగుదె"మ్మనె! స్వేచ్ఛ ♦ యెఱుఁగని తొలిచిలుక "గాలిలో నెట్టులు ♦ తేలుచుంటి!
క్రిందఁ బడవె! యేమి ♦ తిందువీ యడవి! నెవ్వరు సాకెదరు! శత్రు ♦ భయము లేదా!

గీ॥ పంజరమునఁ జోటిత్తు! నా ♦ పజ్జనుండు! కోమటియుఁ దియ్యమామిడి ♦ గుజ్జువెట్టుఁ!
బిల్లి కరువదు! పామును ♦ బీక దిచట; భయములేక కాలముఁ గడ్ప ♦ వచ్చు"ననియె.

సీ॥ ఆది సెల్యూకసుం ♦ డరుదెంచినపుడు సర్వబలంబు లుండె భా ♦ రతధరిత్రి!
కాచంద్రగుప్తుఁ డా ♦ హవమందుఁ దాఁకి వానిని మూఁడుచెఱువుల ♦ నీళ్లుదాపె!
నాపిమ్మట నరబ్బు ♦ లరుదెంచి! రప్పుడు దార్ఢ్యతేజము కొంత ♦ తగ్గి పోయె!
నవలఁ బఠానులు ♦ యవనులు వచ్చి! రయ్యెడ దేశవీర్య మె ♦ క్కుడుగఁ జెడియె:

గీ॥ నిపుడు భారతలక్ష్మి తా ♦ నెట్టు లుండెఁ! గోట్లకొలఁదిగ జనులెల్ల ♦ గూడులేక
పరమదారిద్ర్యజలధి ము ♦ న్గిరి; కనుఁగొను మినుపసంకెలల్ మనకాళ్ల ♦ కెక్కియుండె!

సీ॥ పదివేల పల్లెలు ♦ పాడుగాఁ బడియుండె; రాష్ట్రమంతయు మహా ♦ రణ్య మయ్యె;
నొకకాని ధనమేని ♦ నొకచిట్టి ధాన్యమేఁ గరగతమా నట్టి ♦ వెరవు లేదు;
పడమటికొండల ♦ బ్రహ్మవానులమాడ్కి బీదలమగుచు జీ ♦ వితముఁ దీర్తు;
మిట్టిదేశముపైన ♦ నీపట్టుదలయేల! మము గెల్చి యేమి లా ♦ భము వచింపు!

గీ॥ పరుల కావంత కీడొన ♦ ర్పంగలేని హరిణశాబము హింసించు ♦ నతఁడు రెండు
కొమ్ములును జర్మమును గాక ♦ కోట్ల కట్టె పడగలెత్తెడు భాగ్యంబుఁ ♦ బడయఁగలఁడె.

సీ॥ స్వాతంత్ర్యలక్ష్మి వి ♦ శాల సేవలకు జీవితమును నేఁదీసి ♦ పెట్టినాఁడ;
బ్రహ్మాండమంత వి ♦ పత్తు వచ్చిన నోర్తు; నించుకయేని జం ♦ కించఁబోను;
మఱినెందుఁగాని ని ♦ ర్మాణమ్మునకు ముందు విధ్వంసనము ముఖ్య ♦ విధిగనుండుఁ;
బరతంత్రగతి నొందు ♦ వైభవంబునకన్న స్వాతంత్ర్యమున వచ్చు ♦ చావు మేలు;

గీ॥ మాశిశోదియా వంశ సం ♦ భవులు బ్రదికి స్వేచ్ఛమై నుండవలె; లేని ♦ యెడలఁ జచ్చి
స్వర్గముననైన నుండఁగా ♦ వలయుఁ; గాని మధ్య వేఱొండు మార్గంబు ♦ మాకు లేదు.

సీ॥ ఆర్త రక్షణము చే ♦ యఁగబూని మేని కండలు చెండియిచ్చు వి ♦ జ్ఞాననిధులు!
సత్యంబుకొఱకు యో ♦ షాపుత్రకుల నమ్మి మాలనిఁ గొలిచిన ♦ మానధనులు!
పితరులకై పూని ♦ క్షితియెల్ల మేలొంద స్వర్గంగ దెచ్చు దీ ♦ క్షానిరతులు!
జనకాజ్ఞకై పెక్కు ♦ సంవత్సరము లరణ్యములఁ గష్టములొందు ♦ విమలయశులు!

గీ॥ భానుకులమునెకాక స ♦ ర్వప్రపంచమును యశశ్చంద్రికలఁ బూత ♦ పూయఁగలిగి!
రట్టి పూర్వుల దొడ్డపే ♦ రగ్గిఁ గలుప నోర్తునే! ప్రాణములు వీడ ♦ నేర్తుఁగాక. 290

సీ॥ మానసింహా! యభి ♦ మానసింహుఁడవుగా కగునని యిట్లాడఁ ♦ దగునె నీకు!
నుర్వి యెప్పుడు పుట్టె ♦ నో యప్డె మాభానువంశంబు పరిభవించి ♦ వాసిఁగాంచె!

నెన్నియుగంబులో! ♦ యెన్నియుద్ధంబులో! యిందాఁక దలవంప ♦ కెత్తి నిలిచె!
మావంశనృపతుల ♦ మహిమ నూహించి నే బరవశత్వమున నై ♦ మఱచుచుందు!

⊛ గీ॥ నట్టి విశ్వోన్నతంబైన ♦ యన్వయమున కకట! యేనీచుఁడైన దు♦ర్యశముఁగూర్పఁ
బూనినను బ్రాణములతోడఁ♦బోవఁగలఁడె! ప్రకటులై శీర్ష మది నేల♦ వ్రాలుఁగాక.

సీ॥ అప్రతిహతముగా ♦ నక్బరొక్కఁడె యేల క్షితిని దేవుఁడు సృష్టి ♦ సేయలేదు;
వితత ప్రజాకోటి ♦ యతనిచేఁ దునుమాడఁబడుటకై పుట్టింపఁ ♦ బడఁగలేదు;
సకలభూపాల క ♦ న్యక లాఘనుని భోగపరత కుద్దేశింపఁ ♦ బడఁగలేదు;
ధరణీశులెల్ల నా ♦ తనిఁజేరి కొలిచి పాదము లొత్తఁ బుట్టువం ♦ దంగలేదు;

గీ॥ తనయొకనిరాజ్యతృష్ణకై ♦ ధరణిఁగలుగు ప్రజయు స్వాతంత్ర్యమును బాసి♦ పారతంత్ర్య
మున మునుఁగుచెల్లఁ బాడిగా ♦ దనుచు నక్బరెంత యెఱిఁగిన జగమున ♦ కంత మేలు.

మ॥ "అకటా! కష్టము! నాకుఁ దోడుపడుమీ;" ♦ యం చొక్కనిఁ వేఁడు పా
తక మే నేరను; మీఁదుమిక్కిలి భవ ♦ త్సాహాయ్యముఁ నాదు కు
త్తుకయుఁ బోయెడు నప్పుడైన నడుగఁ; ♦ దొల్డొల్లఁ దారుష్కు నిం
టికి ని న్నిల్లటపల్లుగా విడిచి, పా ♦ డిఁ దప్పి వర్తింతునే! 29

సీ॥ తెలివ లఖండ పా ♦ తివ్రత్యబలమున జ్వలదగ్నిశిఖల తే ♦ వను రహింత్రు!
పురుషులు వీరధ ♦ ర్మరసావతారులై వితత ఘోర శతఘ్ని ♦ పిండములటు
లొక్కొక్క రొకదుర్గ ♦ మోాయన నుందురు; వైరుల దృష్టి మే ♦ వాడసీమ
చిన్నదై కానుపిం ♦ చినను దుర్భేదమౌ; దేశ నైసర్గిక ♦ స్థితులఁబట్టి

⊛ From the most remote periods we can trace nothing ignoble nor any vestige of vassal origin. Reduced in power and circumscribed in territory compelled to yield much of their splendour, and many of the dignities of birth they have not abandoned an iota of pride and high bearing arising from a knowledge of their illustrious and regal descent. On this principle, the various revolution in the Rana's family never encroached and the mighty Jahangir himself the Emperor of the Moguls, became like, Caesar, the commentator on the history of the tribe of Sesodia. The potentate of the twenty two satraphies of Hind, dwell with proud complacency on this Rajput King, having made terms with him. He praises heaven that what his immortal ancester Baber, the founder of the Mogul dynasty failed to do, the project in which Humayun had also failed and in which the illustrious Akber his father had but partial success, was reserved for him. It pleasing to peruse in the commentaries of these conquerors Baber and Jahangir their sentiments with regard to these princes. "Annals of Mewar."

గీ॥ యెంతమేరయు గెలిచిన ♦ నంతె కాని! యంగుళంబైన ముందున ♦ కరుగు టరిది!
శతశతాబ్దముల్ యుద్ధముల్ ♦ జరిపియైన నక్బ రఖిలంబుఁ గొనుట సాధ్యంబె కాదు.

మ॥ నను నారాజ్యము దూరముంచి తనన ♦ న్నాహంబు లెచ్చోటనై
నను సాగించిన నాకునేమనుచు మా ♦ నంబూనఁగావచ్చు; నా
ఘనుఁడుణ్ నాదెసఁ జిన్నిప్రేలొకఁడు ని ♦ క్కన్ బెట్టినన్ మాటలన్
బని యేమున్నది! దేశమున్ బ్రళయమై ♦ దన్ జేతు నిక్కంబుగన్. 295

క॥ వినుతుల ఖడ్గము హృదయాబ్జముఁ జొచ్చునుగాక యచటి ♦ స్వాతంత్ర్యపు బీ
జముఁ జంపుట మాత్ర మసాధ్యము; నెఱవేఱదు జగంబు ♦ తల క్రిందైనన్. 296

మ॥ పుడిసెండూపిరి మేన నున్నవఱకున్ ♦ బోరాడి యీప్రోవనే
నడతున్; గాదని యాకసంబురలుచున్ ♦ నాశక్తికిన్ మీఱిన
ప్పుడు ఢిల్లీపురిఁజేరి యక్బరు సభా ♦ భూమిన్ బ్రవేశించి కే
ల్మొడుతున్ బొమ్మిక; నంతదాఁకను విసన్ ♦ బో నేరి సందేశమున్." 267

గీ॥ అనుచు గంభీరముద్రయా ♦ స్యమునఁ దోలకరింపఁగానుండె నంతలోఁ♦గృష్ణసింహుఁ
డాత్మభావ మించుక తెలి ♦ యంగఁజేయ మానసింహుని వదనప ♦ ద్మమును గాంచి.

—*) సలుంబ్రొ కృష్ణసింహుఁడు మానసింహు నధిక్షేపించుట. (*—

సీ॥ "సాటిరాజుల భుజా ♦ శౌర్యవంతుఁడవు! ధైర్యబలంబు సాహసం ♦ బలరు ప్రోడ!
వఖిలదేశమ్ము దా ♦ స్యాంధకారమ్మునఁ బడి దుర్గతుల మున్గి ♦ చెడెడువేళ
భుజమిచ్చి లేపక ♦ మొగలురాజులఁ జేరి సేవించుచుంటకై ♦ సిగ్గుపడక
తగుదు ననుచు వచ్చి ♦ ధర్మదేవతవంటి యిమ్మహాప్రభు సము ♦ ఖమ్మునందుఁ

గీ॥ బిరికినుంను పోయఁగ నీట్లు ♦ పెనఁగుచుంటి వౌర! యిన్నాళ్లు బ్రదికి నీ ♦ సిరసొక్క
లాలకింపఁగనయ్యెఁగా ♦ యనుచుఁ జింత హెచ్చె! నేమందు! నీభాగ్య ♦ మిట్టిలుండె.

సీ॥ నవ నిబంధనముల ♦ నవలనుంచుదువంట; చీఁకటిలో సంధి ♦ చేతువంట;
యక్బరుచెవి నేమొ ♦ యూడఁగావలెనంట; యెవరిని బ్రదికింప ♦ నిన్నిపాట్లు!
టాటోటువిద్దెలు ♦ బూటకం బీమహావిభుఁ డొప్పునని యె భా ♦ వించినావె!
మాయమెఱుంగని ♦ మహనీయులకు రహస్యములతో నెపుడైన ♦ నవసరంబె!

గీ॥ కనులు కర్ణంబు లొకవేయు♦గలిగి జగము నిండియుండెడు దేవుండు♦నిజ మెఱుఁగఁడె!
ధర్మతత్త్వైకమూర్తి ప్ర ♦ తాపుఁడేడ! జగముల్నయు రోయు నీ ♦ సంధియేడ! 300

§ గీ॥ యవనుల పదంబుఁ గొలిచి వి♦య్యంబు వలచి కుశమహారాజు కులకీర్తి♦ గంటఁగలిపి
చెడుపవచ్చితె మమ్ము! దాఁ♦ జెడ్డ కోతి వనము నంతయుఁ జెఱచునట ♦ భంగిదోఁప.

క॥ ఉరగమును వృశ్చికమ్మును గరళక్రూరగములు; పాము ♦ కన్నను మేలం
దురు తేలు; నిన్నుఁగన నక్బరు మేలనవచ్చు స్వకుల ♦ వర్ధనుఁడౌటన్. 302

శా॥ పావిత్ర్యంబున కాటపట్టు! పరిశు ♦ భ్రంబైన సత్కీర్తికిన్
దా! వాసత్యము నూఁతకోల! యగు నీ ♦ ధర్మాత్మతో నూఱులున్
వేవే లక్బరులైనఁ దూఁగుదురొకో! ♦ నీ కేటికీ వెఱ్ఱి! కా
శీవిశ్వేశ్వరుఁ డొక్కఁడే సవతుగాఁ ♦ జెప్పంగఁబోలున్ జుమీ! 303

మ॥ లవమున్ నీదగుబోధ మొప్పఁడన నే ♦ లా! యేకలింగేశుఁ డీ
యవనీచక్ర సమగ్ర రాజ్యమును నీ ♦ కర్పింతు నన్గార్పి య
య్యవనాధీశ్వరు మైత్రిచేయుమనఁగా ♦ నౌనం చనన్ బోఁడు; మా
నవుఁడీ ధైర్యసురాద్రి పట్టుదల మా ♦ న్పన్ నేర్చునే యెవ్వఁడున్. 304

మ॥ సకలస్థావర జంగమాత్మక మహీ ♦ చక్రంబునన్ సత్యధ
ర్మకళల్ నించు ప్రతాపసింహవిభుఁ! డీ ♦ రాజర్షి కాలుంచు పా
దుకలున్ మోయఁగ యోగ్యతల్ మనకు నెం ♦ దున్ గల్గునే! యట్టివా
నికి ధర్మంబులు నేర్పఁజాలుదుమొకో! ♦ నీవున్ మఱిన్ నేనునున్. 305

చ॥ కరఁగిన లక్కపైన నదు ♦ కన్గల ముద్రికవోలె మాకుసం
దఱకు మనోంబుజంబులఁ బ్ర ♦ తాపుఁడు తాండవమాడు; నీతఁడొ
క్కరుఁడని యెంచెనేమొకొ మొ ♦ గల్పతి; యిర్వదిరెండు వేల యు
ద్ధురబలులుండు మించుకయుఁ ♦ ద్రొట్టిలఁబోని శతఘ్నులున్ బలెన్. 306

మ॥ కరముద్రేకముతోఁ దరంగతతు లా ♦ కాశంబునున్ సోఁక సా
గరమధ్యంబున శీర్షమెత్తి లవమున్ ♦ గంపింపఁగాఁబోని దు
ర్భర భీతిప్రద గండశైలమువలెన్ ♦ రాణాప్రతాపేంద్రుఁ డ
క్బరు సేనాంబుధి చుట్టినప్డు నిలువం ♦ గానేర్చు శౌర్యోగ్రుఁడై. 307

§ From Kush descend the Cutchwaha princes of Nirwar and Amber. and their numerous clans. Amber, though the first in power is but a scion of Nirwar transplanted about one thousand years back, whose chief, the representative of the celebrated Prince Nala, enjoys but a sorry district of all his ancient possessions.

"The Rajput tribes."

మ॥ ధరణిం గల్గిన రాజులందఱు బలా ♦ ద్ధత్యప్రభారేఖ న
క్బరు మన్నాథుఁడటందు; వీశ్వరకటా ♦ క్షంబున్న నాస్వామి యొ
డ్డారుఁ డవ్వానినిఁ బట్టి గావుగొను; భూ ♦ కంపంబు దుర్వారభూ
ధరముం జెప్పయు మాయులోపలని పా ♦ తాళంబునం దింపదే! 308

మ॥ ఘనుఁ డయ్యక్బరు మాట యేమిటికి; న ♦ క్బర్ వానిసేనల్ స్వదే
శన్నృపాలుర్ మఱి భారతక్షితియు వి ♦ శ్వంబెల్ల బైనెత్తివ
చ్చినఁ దానొక్కఁడటంచుఁ గొంచమయినం ♦ జింతింపఁ డువ్వెత్తుగాఁ
గొని జృంభించి రసాతలంబునకుఁ ను ♦ గ్గానూకఁగాఁ ద్రొక్కెడున్. 309

మ॥ కనులన్ మూసియు నూఱకుండినను మే ♦ ల్లగ్గున్! ప్రతాపప్రభం
జనుఁడున్ రేఁగిన సర్వవస్తుతతులున్ ♦ శైలంబులున్ భారతా
వనియున్ సప్తసముద్రముల్ చెదిరి స ♦ ర్వం బేకమై చూర్ణమై
చను; నీయక్బరు నెచ్చటన్ వెదకెదో ♦ సందేహ! మామీఁదటన్. 310

మ॥ రవి యస్తాద్రిని మొల్చుఁగా! కఖల పా ♦ రావారముల్ క్రుంగుఁగా!
కవనీచక్రము వ్రీలుఁగాక! చెడుఁగా ♦ కాకాశ! మయ్యుగ్రభై
రవుఁడై విశ్వముఁ గాల్చుఁగాని! లవముం ♦ రాణాప్రతాపుండు గా
రవముం గోల్పడి మర్త్యమాత్రునకు శీ ♦ ర్షంబొగ్గఁ డెప్పట్టునన్! 311

గీ॥ పెద్ద పిన్న మర్యాదల ♦ విధము లెఱుఁగు టభ్యుదయము గోరెదు వాని ♦ కత్యవసర!
మట్టి తొందరపడకు"మ ♦ టంచుఁ దెలిపి యాప్రతాపాధినాథు నా ♦ స్యంబుఁ జూచి,

సీ॥ "వసుమతీదేవి కీ ♦ శ్వరుఁడిచ్చు మణిభూషలగుచుఁ బుష్పము లుండు ♦ నంతదాఁక!
క్షణమైన విడక జ ♦ గత్ప్రాణుఁడును జగత్ప్రాణమగుచు నుండు ♦ నంతదాఁక!
సమరసన్నుతము స ♦ త్యంబు చిరస్థాయియై లోకమున నుండు ♦ నంతదాఁక!
స్వాతంత్ర్యధర్మ శ ♦ బ్దము ధీరహృదయాభ్రమందు మ్రోయుచునుండు ♦ నంతదాఁక!

గీ॥ నో ప్రభూ! నీమహార్ఘగు ♦ ణోజ్జ్వలతయు భావపరిశుభ్రతయు సత్య ♦ వైభవంబు
ధర్మసంత్రాణకీర్తి యీ ♦ ధరణి నిండి యారవి సుధాకరం బౌచు ♦ నలరుఁగాక." 313

గీ॥ అని పలుకునంత నొక్కసే ♦ నాధినాథుఁ డరుగుదెంచి "జగద్గురూ! ♦ యారగింప
వేళ యయ్యె" నటంచని ♦ విన్నవించి నిలువ నందఱు లేచి లో ♦ పలికిఁ జనిరి. 314

మ॥ అటఁ జుట్టుంగల తావులందుఁ బడిపే ♦ లాకుల్ దగన్ వేయఁగా
భటులెల్లన్ వడిఁ జేరి; రొంటొక యెడన్ ♦ బ్రత్యేకమర్యాదఁ గొ

న్నిఁటెనిన్ వేయుచుఁ గూడుఁగూరలును బా ♦ నీయంబు వడ్డించి; ర
తటఁ గూర్చుండిరి మానసింహుఁడును జెం ♦ తన్ వానిసైన్యప్రభుల్. 315

సీ॥ అచటికప్డు ప్రతాపు ♦ నాత్మజుఁ డమరసింహుఁడు వచ్చి మానసిం ♦ హునిఁగనుఁగొని
“ప్రొద్దయ్యె; భోజనం ♦ బునకుఁ గూర్చుండుఁడు పరిషేచనం బొన ♦ ర్పంగఁదొడఁగుఁ”
డన నంబరేశ్వరుం ♦ డమరసింహునిఁ జూచి లోకగురుం డింక ♦ రాక పోమె”
ననుఁడు, వా రారోగ్య ♦ మనువుగాలేమి నన్ బనిచిరి మీకు స ♦ పర్యసేయ”
గీ॥ ననిన మానసింహుఁడు ముఖ♦మస్త్రయెత్తి “యతిథినైయున్న నాకు మీ♦యయ్యగారు
స్వయముగా వచ్చి పంక్తిభో♦జనముపెట్టి ప్రియము దోఁచుకాడఁగా గార♦వించుటొప్పు.

మ॥ తనమర్యాదకు నాయశంబునకు నిం ♦ దల్ దెచ్చెఁ! దా వచ్చి చెం
తను గూర్చుండకయున్న నొక్కమెతుకై ♦ నన్ దాఁక; నాపిమ్మటన్
బను లేలాగున సాగునో తెలియఁగా ♦ వచ్చున్ జుమీ! పోయి యా
యన రప్పింపుము! తప్పదో యమరసిం ♦ హా!” యంచు వాక్రుచ్చినన్; 317

సీ॥ అంతలోనఁ బ్రతాపుఁ ♦ డక్కడి కేతెంచి “యయ్యా! నీవెఱుఁగని ♦ యదియుఁ గలదె!
యవనులతోడ బాం ♦ ధవమూను వారల సరసఁ గూర్చుండి భో ♦ జనముసేయ
నని నియమమ్మునా ♦ కగుట నీచెంత భుజింపలేమిని దద్ద ♦ చింత యొదవె!
నేనేమి చేయుదు! ♦ నీధర్మ మిట్లుండె; నియమంబు విడనాడ ♦ నేర నేను;
గీ॥ పంక్తిభోజన మది తప్ప ♦ వలయురీతిఁ గోటిమర్యాదలను గూర్తుఁ! ♦ గొదువగలుగ!
దయ్యా! భటులును నీవు విం ♦ దారగించి చల్లఁగాఁ బొండు దేపు మీ ♦ ఢిల్లిపురికి.”

మ॥ అనుచున్ బల్కినఁ దోఁక ద్రొక్కిన భుజం ♦ గాధీశు మర్యాద బో
రన శృంగంబులు భంగమై చనిన గో ♦ రాజంబు చందంబునన్
గినుకన్ దాల్చుచు మానసింహుఁ “డరరే ♦ నీయున్నతిన్ బెంపుసే
యనె తౌరుష్కనరేంద్రబాంధవము చే ♦ యన్గల్గె నాబోంట్లకున్. 319

ఉ॥ నేఁడును నక్బరీశ్వరుని ♦ నేను భరంపడి నిల్పకున్న న
వ్వాఁడు ప్రచండవారినిధి ♦ భంగములో యన సేన లంపి మే
వాడ రసాతలంబునకుఁ ♦ బంపుచు నిన్నును బట్టి తున్మిఁకూ
టాడకపోయియుండఁ! డిపు ♦ డైనను గండము తప్పిపోయెనే! 320

మ॥ తలతో నీపదపద్మముల్ గొలువఁ జెం ♦ తన్ జేరు నన్నున్ మహా
బలదర్పోద్ధతుఁ బంక్తిబాహ్యుఁడనుచున్ ♦ వాక్రుచ్చె! దిక్కైనచో.

నిలువన్ జేర్చునొకో భుజద్వయిపయిన్ ♦ నీశీర్షమున్! గన్నులన్
దలకెక్కంజూమి! నీదు గర్వమును డిం ♦ దన్ జేతు నేకత్రుటిన్. 321

గీ॥ తెగిమె నేటికిరువురను బం♦ధించియున్న స్వామిభృత్యధర్మము! లాహ♦వములు పెంచి
నిలువ నీడ లేకుండ గు ♦ ట్టలఁజరింపఁ జేయలేకున్న నను మాన♦సింహుఁడనకు."

సీ॥ అని కోపమునఁ బల్క ♦ నాప్రతాపమహీంద్రుఁ "డీ నిష్ఠురోక్తుల ♦ నేమి లాభ!
మున్నమాటాడిన ♦ నులుకు నొందెదవేల! యిట నీకుఁ బరిభవ ♦ మేమిగలిగె!
నేనయి నినుఁబిల్చి ♦ యిటుచేసియున్న లోపంబెల్ల నాసత్తి ♦ పయిన నుండు!
నీవె వచ్చితివి! సం ♦ భావించి దర్శనం బిచ్చితి! భేదమిం ♦ తేని లేక

గీ॥ చేయఁదగిన మర్యాదలు ♦ చేసియుంటిఁ! బూర్వనియమానుసారము ♦ భోజనమును
విడిచితిని; వేఱుగతిని భా ♦ వించి కినుకఁజెంది యేమేమొ పలుకఁజొ ♦ చ్చితివి నీవు.

గీ॥ నేను కోపంబు నొందను! ♦ గాని మానసింహు రణమందు సంధించి ♦ చేయిచేయి
గలిపి బలము తూఁచుకొనంగఁ♦గలిగెనేని యదియు పదివేలటంచు స♦మ్మదముఁగాంతు"

మ॥ అని మందస్మితరోచులన్ నెఱపఁగా ♦ నయ్యంబరీశుండు "నీ
మనియున్నంతకు నామనామము జపిం ♦ పన్ జేసి రే నిద్రయున్
దినమం దన్నము బుద్ధికిన్ లవము శాం ♦ తిన్ గల్గఁగానీక నే
ఘనుకష్టంబులు పెంచి డిల్పఱచి నిన్ ♦ వెన్నంటి వేటాడెదన్." 325

మ॥ అని శేషాసివిధాన రోఁజుచు సమ ♦ గ్రావేశుఁడై యన్నదే
వుని ప్రీత్యగ్రముగాఁగ సైదుమెదుకుల్ ♦ బోసేసి చేగడ్డి ప్రో
లనె నిల్పుండిన యాత్మసైనికుల నె ♦ ల్లన్ శీఘ్రమే లేచి రం
డని తా నానతి యిచ్చి వచ్చి జవనా ♦ శ్వారూఢుఁ డయ్యెన్ వడిన్. 326

మ॥ పరమోల్లాస హృదంతరుండగు నలుం ♦ బ్రౌపస్వామి "యోయంబరీ
శ్వర! నీమాట యటుండనీ; నగరిలో ♦ వర్తించు నీబావ న
క్బరు నీవెంటనె తేవలెన్! మఱచిపో ♦ వన్ రా''దటంచాడ నం
దఱు నొక్కుమ్మడిఁ జప్పటల్ చఱచి రు ♦ త్సాహమ్ము దైవారఁగన్. 327

గీ॥ మండిపడి వెన్కచూచి యం♦బరువిభుండు "భవునికడ నున్న బసవన్న♦వలెఁ బ్రతాపు
గొలిచి తలయూఁప మఱఁగిన ♦ పలుకుబండ! నిన్ను లక్ష్యపెట్టుదునె! నే♦నెన్నఁడైన

క॥ కనుఁగొందువులే నీగతి'' యనుచు నెలుంగెత్తి పలికి ♦ యాత్మీయదళం
బును గొంచు ఢిల్లిదెసకై చనె మదిఁ శౌర్యమ్మున నీసు ♦ సందడిగొనఁగన్.

మ॥ అవనీదేవులఁ బిల్వఁబంచుచును బు ♦ ణ్యాహమ్ముల్ చేయించి ప్రో
ల వెలుంగొందు నదీజలంబుల నచే ♦ లస్నానముల్ చేసి పూ
జ్యవిధానమ్మునఁ బంచగవ్యమును బ్రా ♦ యశ్చిత్తముం బొంది మ
హోత్సవమై నందఱు పోయి చేరుకొని రా ♦ 'కుంభల్మియర్' దుర్గముం. 330

గద్య:- ఇది శ్రీమత్కామేశ్వరీ కరుణా కటాక్ష వీక్షా సమాసాదిత రసవత్కావ్య
నిర్మాణ చాతురీధురీణ, సుగుణగణపారీణ, దుర్భాకవంశదుగ్ధాంభోరాశి
రాకాకైరవమిత్ర, శాలంకాయనగోత్ర పవిత్ర, సుజనజనాను
గ్రహపాత్ర, వెంకటరామార్యపుత్ర, కవిసింహావధాని
పంచానన కావ్యకళానిధీత్యాది బిరుద విఖ్యాత, సుకవి
రాజశేఖర, రాజశేఖరకవి ప్రణీతంబయిన
"రాణా ప్రతాపసింహ చరిత్రం" బ
ను పద్యకావ్యమునం
దుఁ ద్వితీయా
శ్వాస
ము
సంపూర్ణము.

శ్రీ

కామేశ్వర్యై నమః.

రాణాప్రతాపసింహచరిత్ర.

తృతీయాశ్వాసము.

మ॥ జలపూరం బడుగంటి కూపములు కా ♦ సారంబులున్ వీడి సం
దులఁ బాతాళము లోఁతు చూప; ధరయున్ ♦ దుర్వార ఘోరాగ్నిమం
డలమై మండుచుఁ బేలగింజవలెఁ బె ♦ ట్లన్ జంతుజాలంబు శో
షిల గ్రీష్మంబది నిప్పులన్ జెఱఁగి డా ♦ సెన్ సర్వమున్ గాల్చుచున్. 1

—*) అక్బరు సార్వభౌముఁడు మేవాడపైఁ దన సైన్యముల నంపుట. (*—

⊕ సీ॥ స్థిరవైరియముఁడనన్ ♦ జెల్లు తోడరమల్లు! రణమర్మము లెఱుంగు ♦ రాయసింగు! §
చండారి విపినాన ♦ లుండు వీరబలుండు! ప్రబలకీర్తినిదేలు ♦ రాయశీలుఁ!
డుల్లాసమతియు న ♦ బ్దుల్లాచమూపతి! పౌరుషంబూను షా ♦ బాజుఖానుఁ!
డభిమానసంధానుఁ ♦ డబ్దూరురహిమానుఁ! డసమశౌర్యనిధానుఁ ♦ డసపుఖాను!
గీ॥ మఱియు ఖాసిముఖాన్ ముఖుల్ ♦ మహితశౌర్య రేఖ ముల్లోకములఁ జప్ప ♦ రింపఁగలుగు
యవనసరపాలమాలి సై ♦ న్యాధినాథు లేకముఖమునఁ గదలి దం ♦ డెత్తిరపుడు.

మ॥ అరిసంత్రాసకరోగ్ర సత్వయుతమై ♦ హారావళీ పర్వతాం
తరమందున్ జెలరేఁగుచున్ జగమునం ♦ తన్ గాల్చు స్వీయాగ్రసో

⊕ Todar Mal was born in Oudh and after serving in subordinate offices received his first important commission by being entrusted with the Revenue assessment of Guzarat. He proved himself to be good and valiant soldier when serving in Bengal with old Muniam Khan and in 1577—1578 received his reward by being appointed as Vizier.

"Akbar the great Mogul"

§ Raja Rai Singh led a gallant band of his Rahtores in all the wars of Akbar, the emperor obtained for Prince Selim, Rai Singh's daughter for wife. The unfortunate Purvez was the fruit of the marriage.

"Annals of Rajasthan."

దర శౌర్యప్రబలాగ్ని నార్పఁగ మహా ♦ ధారాధరస్ఫూర్తి సా
గరసూక్తద్వితయంబు లేచెను దు ♦ రుష్కశ్రేణి మేల్మేలనన్.

సీ॥ యువరాజమణి సలీ ♦ ముకమదించిన కొమ్ముటంబారియేన్గుపై ♦ నధివసించె!
⊛ నతివిక్రమోద్భాసి ♦ యగు మానసింహుండు యవనదేశమహోన్న ♦ తాశ్వమెక్కె!
నతనితో నిర్వది ♦ మైదువే లాశ్వికుల్ గదలి! దుర్వర గడ ♦ గడ వడంకె!
నక్బరు సర్వసే ♦ నాధిపత్యముభార మంబరేశ్వరు శిర ♦ మందు మోపె!
గీ॥ జలనిధితరంగములఁబోలు ♦ సైన్యములును దత్తదధినాయకులుగూడి ♦ తరలిపోవ
ఢిల్లీపురి జనశూన్యమా ♦ లేవఁ దనరె! నరిగి యంద 'అంబరు'దాటి ♦ రతిరయమున

గీ॥ మాండలగృహంబను పురంబు ♦ దండఁ గనుమ కరిగి హారావళీ పర్వ ♦ తాంతరమున
లోయలఁబడి పయనంబు ♦ చేయసాగి రతిభయంకర విపిన మ ♦ ధ్యంబుఁ జొచ్చె.

—*) హాల్దీఘాటు కనుమ వర్ణనము. (*—

సీ॥ హారావళీపర్వ ♦ తాంత ముత్తరము 'కుంభల్‌మియర్,' దక్షిణ ♦ పార్శ్వమందు
రుకనాథమ్ము, తూ ♦ రుపు సతుల్లా, పశ్చిమము మేరుపురము, లీ ♦ మధ్యసీమఁ
బొడ వెనుబదిమైళ్లు ♦ వెడలు పెన్బదిమైళ్లు గలుగు హాల్దీఘాటు ♦ కనుమ తావు
పాషాణములతోఁ బ్ర ♦ పాత సంతతులతో లతలతో నిబిడ గు ♦ ల్మములతోడఁ
గీ॥ బాడలతో గండశిలలతో ♦ నదులతోడఁ గంటకమ్ములతోడ వృ ♦ క్షములతోడఁ
నీఁగకైనను జొరఁగ సం ♦ దీయనట్టి భీకరారణ్య శైలదు ♦ ర్భేద తలము.

⊛ Raja Mann who had succeeded to the throne of Amber was the mos[t] [c]elebrated of his race and from him may be dated the rise of his country. This prince exemplified the wisdom of the policy which Baber adopted to strengthen his conquest, that of connecting his family by ties of marriage with the Hindu. It has been already related that Humayun espoused a daughter of Bhagawandoss, consequently Raja Mann was brother-in-law to Akbar. His courage and talents well seconded this natural advantage and he became the most conspicuous of all the generals of the empire. To him, Akbar was indebted to half his triumphs. The Cutchwaha bard found a delightful theme in recounting his exploits from the snowclad Cacasus to the shores of the golden Chersonese. Let the eye embrace these extremes of his conquests, Cabul and the Parapomisan of Alexander and Araccan on the Indian Ocean; the former reunited; the latter subjugated to the empire by a Rajput prince and a Rajput army.

"Annals of Mewar."

సీ॥ కుండలీంద్రుఁడు చుట్టు ♦ కొని పండెనోయన వలగొనియున్న ప ♦ ర్వతపుఁబంక్తి!
నిలువుగా నఱికిన ♦ ట్టులు ప్రాకఁగారాక చక్కఁగా నిలుచు పా ♦ షాణసమితి!
ప్రకృతి నైసర్గిక ♦ భంగిఁ బ్రోవుగనిడ్డ కొండపేటులమీఁది ♦ కోటగములు!
మలిచి కొలిచియుంచు ♦ మాదిరియై యేటవాలగు పర్వత ♦ పార్శ్వములును!
గీ॥ శకటములు రెండు సుఖముగాఁ ♦ జనుటకైన నను వొసంగనట్టి యొకచిన్న ♦ కనుమగలిగి
§ యల సురాసురులకుఁ జొర ♦ నలవిగాని కఠినతలము 'హల్దీఘాటు' ♦ కనుమ సీమ!
ఉ॥ ముందుగ మ్రోఁగు దుందుభుల ♦ మ్రోఁతలు నిల్పుచు సైన్యకోటి నం
దందును నిల్వఁజేయుచు ర ♦ యంబునఁ దా నొకచోటఁ జేరి య
య్యందఱు వాహినీపతుల ♦ నచ్చటఁ జేరిచి మంతనంబు చె
ల్వొందగ మానసింహవిభుఁ ♦ డాదర మేదుర చిత్తమేర్పడన్, 8

—*) మానసింహుఁ డనుచరులను హల్దీఘాటుకనుమఁ జొర నియోగించుట. (*—

సీ॥ "ఇఁక దుర్గమము మార్గ; ♦ మిా మీఁదటి ప్రయాణ మతికష్టతరము; భ ♦ యాస్పదంబు;
కంటకుఁ డక్కఁడ ♦ గాఁ బ్రొద్దు నిలిచె; 'కుంభల్‌మియ' రిటకు ని ♦ ర్వదియుమైళ్లు
గలదు! హల్దీఘాటు ♦ కనుమ కట్టెదురఁ గన్పడి మృత్యుముఖమట్లు ♦ భయముఁగొలిపె!
మెలమెల్లఁ జీకటుల్ ♦ ముసురుచు వేళకునైనఁ గనుమ నెట్టులొ దాఁటి ♦ చనెదమేని
❀ గీ॥ యర్ధరాత్రము కుంభల్‌మి ♦ యరును జేరఁగలము! జయమొందఁగల! మటు ♦ గాకరిపులు
మనకుముందుగఁ గనుమ దూ ♦ రినను బిదప నంగుళంబైన ముందున ♦ కరుగు టరిది.

---

§ Pratap trusted to his native hills and the valour of twenty two thousand Rajputs to with-stand the son of Akber. The range to which Pratap restricted was the mountainous region around, though chiefly to the west of the new capital. From north to south Kumbhalmir to Ricumnath about eighty miles in length and in breadth from Merpur west to Satolla east about the same. The whole of this space is mountain and forest, valley and stream. The approaches to the capital from every point to the north, west and south are so narrow as to merit the term of defile; on each side lofty perpendicular rocks with scarcely breadth for two carriages abreast, across which are those ramparts of nature termed (col) in the mountain scenery of Europe which occasionally open into spaces sufficiently capacious to encamp a large force. Such was the plain of Huldighat, at the base of a neck of mountain which shut up the valley and rendered it almost inaccessible

"Annals of Mewar."

❀ Kumbhalmere (Kumbalgarh) is situated on a mountain near the western border of Mewar about 40 miles to the north of Udaipur City.

"Akber the great Moghul."

సీ॥ ఈగిరులెల్ల రా ♦ ణాగారికి సమీప; మెపు డెందు దూఁకునో ♦ యెఱుఁగరాదు;
మనగాలి సుంత సోఁ ♦ కినను సింహంబులవంటి శిశోదియా ♦ భటులు గొలువ
సీనినపులి యట్టు ♦ లెగిరి పైవ్రాలు; నాతని నోర్వ నుదుట నే ♦ త్రమ్ముఁ గలుగు
నా గజాసురవైరి ♦ కైన దుర్భర; మెంత యప్రమత్తుల మైన ♦ నంత మేలు;
గీ॥ కాన వాద్యంబు లెల్లను ♦ గట్టిపెట్టి పెదవి గదలింపకయె మౌన ♦ విధి వహించి
వడివడిగఁ దూఁటి కనుమ నెం ♦ బడిని సాఁగి యవలఁ జేరంగవలయు నే ♦ ర్పతిశయిల్ల."

మ॥ అనుచున్ నల్వురు నల్వురై నిలువ సై ♦ న్యం బంతయున్ దీర్చి యీ
పని సంద్రంబున కేత మెత్తు టనుచున్ ♦ భావించియున్ మానసిం
హనృపాలుండు ప్రతాపునిన్ గెలుచు న ♦ త్యాశా బలా కృష్ణుఁడై
చనుఁడం చాజ్ఞ నొసంగె ముందునకుఁ ద ♦ త్సైన్యాధిపుల్ భీతిలన్.

—*) సలుంబ్రా కృష్ణసింహుఁడు హఠాత్తుగాఁ గనుమ నాక్రమించుట. (*—

సీ॥ కడ గానరాని దీ ♦ ర్ఘశరీరమున మహోరగము నికుంజగ ♦ ర్భంబు వెడలి
వంకరగా సాఁగి ♦ పైకిఁ బ్రాకెడురీతి యవన సేనా దండ ♦ మల్ల నల్లఁ
గదలి హల్దీఘాటు ♦ కనుమ డాయుచు నందు మొదటినల్వురు కాలు ♦ మోపునంతఁ
బిడుగులచప్పు డె ♦ ల్లెడ రేఁగ మూఁడు వేలాశ్వికోత్తములు త ♦ న్ననుసరింపఁ
గీ॥ దటములేకతట్టుకొని మహో ♦ ద్ధతిని దూఁకు పరమ గంభీర గంగాప్ర ♦ వాహ ధాటి
నాకనుమఁదూఁటి యాద్యంత ♦ మలమి నిలిచె సింహమటు సలుంబ్రాకృష్ణ ♦ సింహవిభుఁడు.

చ॥ అనుపమ వాయువేగమున ♦ నద్రి ప్రతిధ్వను లీన నుద్ధతిన్
గనుమమొగంబు చొచ్చుకొని ♦ కట్టెదురన్ లయకాలరుద్రుఁడో
యనఁ బయిదూఁకు కృష్ణవిభు ♦ నా మొగలుల్ గని భీతిఁ గ్రుంగుచున్
వెనుకకు ద్రొగ్గి రగ్గరుఁడు ♦ నిన్ గని తగ్గు నహివ్రజం బనన్.

—*) యవనసైన్యంబులు రాత్రికి దండువిడియుట. (*—

మ॥ సమయం బెంతయుఁ బ్రాతికూల్యము వహిం ♦ చన్ గట్టునన్ జిక్కి తా
లిమివో రోఁజెడు నాదిశేషువలె ని ♦ ల్చెన్ మానసింహుండు వై
రము సాధించెదనంచు; నంతఁ జతుర ♦ శ్రవ్యూహమున్ బన్ని ప
శ్చిమదిఙ్న్యస్త ముఖంబుతోడ వసియిం ♦ చెన్ బాదుషా సైన్యముల్.


రాయశీలుడు. జయసింహుడు
50000 తుపాకి ఫౌజులు
50000
వైద్యశాలలు, అంగళ్లు
కున్వార్ మానసింహుని
కవులు
2500
25000
50000

§ మ॥ బలుసింగంపుఁ గడానికేతనము శో ♦ భల్ నల్దెసల్ నిండు గ్రొం
జిలుఁగుల్ బట్టు జిరా గుడారమున ని ♦ ల్చెన్ దా జహంగీరు; ముం
గలి బ్రక్కన్ నును పంచవన్నియ పతా ♦ కం బొప్పు గ్రొమ్మించు చ
ల్వల డేరాకడ మానసింహుఁడు వసిం ♦ పన్ బోయె నారాత్రికిన్.

క॥ ఇరువుర గుడారముల నలుతెఱఁగుల యువరాజు నింటి ♦ తెరవలు గణికల్
మఱి కవులు గాయకులు విడిసిరి తత్తద్దత్త రుచిర ♦ శిబిరములందున్.

క॥ నలుదెసల నీగుడారంబులచుట్టును మానసింహ ♦ భూవరు నంబర్
బల మిరువదియైదగువే లలరారె నరాతివిక్ర ♦ మాపహలీలన్.

మ॥ అలసైన్యంబులచుట్టు వీథులను జే ♦ యన్ బంచి పానీయశా
లలు గోశాలలు నాఁటి ధాన్యధనశా ♦ లల్ చేర్చి సద్వైద్యశా
లలు నెక్కొల్పియుఁ జెక్కులంగడులు ని ♦ ల్వన్ జేయుచున్ మద్యశా
లలు స్థాపింపఁగ గొప్పపట్టణము లీ ♦ లన్ గ్రాలెఁ జో టంతయున్.

క॥ ఈవీథుల వెలివరుసను యావనపాదాతిదళము ♦ లాశ్వికులును దం
తావళసమితి పిరంగుల ప్రోవులు నందంద భీతి ♦ పొడమఁగ నిలిచెన్.

సీ॥ మొనసి హల్దీఘాటు ♦ కనుమకు నెదుర యావనచమూ పశ్చిమ ♦ పార్శ్వ మెల్ల
ముగురుసేనాధీశ ♦ ముఖ్యు లయ్యెడఁ బంచుకొని వారివారి యు ♦ క్కువల నుండి
రవ్వాలిలో మధ్య ♦ మందున నేఁబదివేల యాశ్వికులు సే ♦ వించుచుండఁ
బరిభూతి యెట్టిదో ♦ యెఱుఁగని విక్రమమహితుండు తోడర ♦ మల్లు నిలిచె;

గీ॥ ఘనుఁ డసఫ్ ఖాను ఖాసిము♦ఖాను ప్రబల బాహుబలు రొక్కరొక్క రి♦ర్వదియున్నై
వేల యాశ్వికుల్ గొలువ న ♦ వీరవర్యు నుభయపార్శ్వదళంబుల ♦ నుండి రప్ప

మ॥ అదయాక్రాము దరాతివీరభట శౌ ♦ ర్యాగ్ని చ్ఛటా వార్ధికాం
బుధ మబ్దుల్ రహిమాను వీరబలుఁ డా ♦ పూర్ణప్రభారాసు లేఁ
బదివేల్ కాల్వురతో నొక్కరుఁడు ప్రా ♦ గ్భాగంబునన్ నిల్చి రా
త్మదళంబుల్ జయనాదముల్ సలుప ను ♦ త్సాహంబు దీపింపఁగన్.

---

§ The great banner of Mewar exhibits a golden Sun on a crimson fi
hose of the chiefs bear a dagger. Amber displays the Panch-Ranga or five-colou
lag.

"Annals of Mewar."

మ॥ చలదంభోధి గంభీర ధీర గుణు లా ♦ షాబాజుఖాన్ రాయసిం
హులునన్ దక్షిణమందు; నుత్తరము శా ♦ ర్యోదగ్రులై క్రోలుబె
బ్బులులన్ బోలిన రాయశీలుఁడును న ♦ బ్దుల్లాయుఁ బౌరుష్కసే
నల నొక్కొక్కరుఁ దర్ధలక్ష గొనుచున్ ♦ దాముండి రా యా యెడన్. 22

సీ॥ రాత్రికాలమ్ము శా ♦ త్రవవాహినీ సమూహమున కతిసమీప ♦ మగుటఁజేసి
పడమటిదెసయందు ♦ వాయవ్య నిరృతికోణములఁ బిరంగితం ♦ డములు నిలిపి
తూరుపు తరులతా ♦ దుర్గమారణ్యంబు గానఁ దద్భాగర ♦ క్షణము మదిని
వలచి యీశాన మై ♦ శ్వానర కోణంబులందు వారణసమూ ♦ హంబు నిలిపి
గీ॥ పనులు పదివేలకనులతో ♦ భద్రపఱచి మానసింహుఁడు శిబిరంబు ♦ లోని కరిగె;
గాయకుల గేయములు గణి ♦ కాచయముల యాటలును సాగఁగాఁ జేసె ♦ నాసలీము.

—*) రాజపుత్రసైన్యము లెదిగివచ్చి హల్దీఘాటు కనుమచేరుట. (*—

సీ॥ కల్ప నిర్ఘాత సం ♦ కాశ రాఠోడ్వంశ దీపకుల నడపెఁ ♦ దేజసింహుఁ!
డతులవిక్రములఁ జో ♦ హాణవీరులను గొంచుఁ బరతెంచె బలియుండు ♦ భానుసింగు!
ఘేలవారా సుభ ♦ టాళుల నడిపించె సింహశౌర్యుఁడు మన ♦ స్సింహవిభుఁడు!
పులిపిల్లలని శాత్ర ♦ వులు భీతినొందు ఝూలాన్వవాయులఁ దెచ్చె ♦ శ్యామసింగు!
గీ॥ హారకులోద్భవులును దేవ ♦ రాన్వయులును బ్రమరభటులు; హారావళ్ ♦ పర్వతంబు
ముక్కముక్కలై పడఁ బెడ ♦ బొబ్బ లిడుచు వెడలి రప్డు డిర్వదిరెండు ♦ వేలదొరలు.
గీ॥ సకలయవనుల కాల మా ♦ సన్నమైనఁ బూని సంయమనికిఁ గొని ♦ పోవ వచ్చు
యముఁ డతనిభటుల్ వీరని ♦ యరులు వెఱవ భిల్లభటులతో ముందుండె ♦ భీమచాందు.

❁ సీ॥ సర్వ సర్వంసహా ♦ స్వాతంత్ర్యధర్మ మంత్రోపదేశ గురూత్త ♦ మోత్తముండు!
నియతేశ్వర ధ్యాన ♦ నియతి బ్రహ్మైక్య సంధానంబు నెఱపు నా ♦ నందవార్థి!
కారణమాత్ర సం ♦ సార మంటియు నంటకుండు నుత్తమరాజ ♦ యోగిమౌళి!
సచరాచర ప్రపం ♦ చమునెల్లఁ దనుఁబోలె సమబుద్ధిఁ జూచు వి ♦ జ్ఞానశాలి!

❁ It is worthy the attention of those who influence the destinies of states in more favoured climes to estimate the intensity of feeling which could arm this prince (Pratap) to oppose the resources of a small principality against the then most powerful empire of the world; whose armies were more numerous and far more efficient than any ever led by the Persians against the liberties of Greece. Had Mewar possessed her Thucydides or her Xenophon, neither the wars of Pelepo-

గీ॥ ధర్మ సంస్థాపనార్థ ము ♦ ధ్రువము నొందు దేవతాదివ్య తేజం బు ♦ దీర్ణమూర్తి!
యాప్రతాపుఁడు "చైతక"♦హయముసెక్కి తరలె నమరులు మెచ్చి యరాఁ♦దలలనూఁ

సీ॥ రాజపుత్ర భటోత్క ♦ రంబు దొంతరలుగాఁ గనుమకు రెండుప్ర♦క్కలను జేరెఁ;
ప్రబల శిశోదియా ♦ వంశ్యవీరులతోడ దానికి నడుమఁ బ్రి ♦ తాపుఁ డుండె;
నతని దక్షిణపార్శ్వ ♦ మందుఁ జోండావద్వ్రకేణ్యులతో నిల్చెఁ ♦ గృష్ణసింహుఁ;
డవ్వలఁ దేజసిం ♦ గాతని చెంత ఖేల్వాపతి నిల్చిరి ♦ భటుల తోడ;

గీ॥ నాప్రతాపుని వలపట ♦ శ్యామసింగు భానుసింహుండు గ్వాలియర్ ♦ పతియు ఖేల
వార భూపతి బేజ్లా-కొ ♦ టేరియా నృపాలకులు నిల్చి రహిత దు ♦ ర్వార లీల. 2

మ॥ తళుకు న్నిద్దఁపు జాళువా కళికి పూఁ ♦ తల్ గుల్కుచుర్ వేయి వె
ల్గులు నల్దిక్కులఁ బిక్కటిల్లఁ బలుని ♦ గ్గుల్ దేలు బంగారు గ
జ్జెలు వాతాహతి మ్రోఁత లెత్తఁగఁ జలిం ♦ చెఁ వైరిసైన్యంబు గుం
డెలు ప్రీలంగ రవిధ్వజోత్తమము హా ♦ ల్దీఘాటు సీమోపరిన్. 2

సీ॥ పరిసర భూభృచ్ఛి ♦ ఖర కోటిపైనను! నుగ్రముశైన ప్రకృతిదు ♦ ర్గములపైనఁ!
గడునెత్తుగానున్న ♦ గండశిలలపైన! మధ్య నుండెడు నితం ♦ బములపైన!
నేలవాలగు కొండ ♦ పేటులపైనఁ! జెంగటనున్న గొప్పవృ ♦ క్షములపైనఁ!
గ్రింద మీఁదనుగల్గు ♦ సందుగొందులలోన! గుమురులై తగు నికుం ♦ జములలోన!

గీ॥ నెందుఁ గనుఁగొనినను నేల ♦ యీనినట్లు భీమచాందు తోడ్తెచ్చిన ♦ భిల్లభటులు
సింహనాదంబుతోఁ బోయి ♦ చేరుకొనిరి పర భయంకర శర ధను ♦ ష్పాణు లగుచు

సీ॥ హైందవాంగనల నా ♦ ట్యము సాఁగె రుచిరమై రాయశీలుని గుడా ♦ రమ్ములందు;
నమృత మూరెడు గాన ♦ మలరారె నబ్దూరురహిమాను పటకుటీ ♦ రములయందు;

nessus nor the retreat of the "Ten thousand" would have yielded more diversified incidents for the historic muse, than the deeds of this brilliant reign, amid the many vississitudes of Mewar. Undaunted heroism, inflexible fortitude, that which keeps honour bright perseverence, with fidelity such as no nation can boast, were the materials opposed to a soaring ambition, commanding talents, unlimited means and the fervour of religous zeal; all however insufficient, to contend with one unconquerable mind. There is not a pass in the Alpine Aravali that is not sanctified by some deed of Pratap. Some brilliant victory or oftener more glorious defeat. Haldighat is the Thermopalae of Mewar, and the field of Davier her Marathon.

"Annals of Mewar."

మొగలు నపుంసకా ♦ పూర్వ నృత్యపుగోల చెలఁగె నాసప్ఖాను ♦ శిబిరములను;
ద్రాక్షారసంపుఁ బా ♦ త్రలు సల్పె నర్తన ల్షాబాజుఖాను వే ♦ లములయందు;
గీ॥ నవల మిగిలిన యవనసే ♦ నాధిపతుల విడుదులను బ్రొద్దుపోకకై ♦ వెలసె మద్య
పానమును ధూమపానమ్ము ♦ పచ్చి నల్లమందు విందులు నందుపై ♦ సందడులును. 30

మ॥ యవనాశ్వంబులు హైందవాశ్వము లసం ♦ ఖ్యాకంబు లొండొంటిఁ జూ
చి విరోధమ్మునఁ గాలు దువ్వ రజనీ ♦ సీమంతినీ కర్ణరం
ధ్ర విదారంబుగ హేషలన్ సలిపెఁ గాం ♦ తారంబు భేదిల్ల; ని
క్కువలన్ నిల్చుచుఁ గొండకొమ్మ గుములున్ ♦ గూసెన్ విశేషార్భటిన్. 31

మ॥ సగర్వన్ వెన్నెల మోముచందురునితో ♦ నాసొంపుఁ బావాలతో
సొగసున్ జందురుకావి నిద్దపు జిరా ♦ చొక్కాయతోఁ గాంతులన్
బగడీన్ గూర్చు కృపాణితో నటుఁ బ్రతా ♦ పస్వామి శైలంబుదం
డ గుడారంబులలోఁ జమూపతులఁ జూ ♦ డన్ బోయె శీఘ్రమ్ముగన్. 32

సీ॥ తల్లి పుత్రకుల నా ♦ దరమునఁ జూచున ట్లనురాగ పూర్ణుఁడై ♦ యధిపుఁ డరయ
వీరులందఱు భక్తి ♦ వివశులై "మాదేవుఁ డిట మమ్ముఁ బ్రోవ ని ♦ ల్వేఁగుదెంచె!
మందహాసజ్యోత్స్న ♦ లందమై వర్షించు నీమోము చూచిన ♦ నైల్లలోక
సామ్రాజ్య మిడిన హ ♦ స్తము సోఁకనిత్తుమే! యీతని పదసేవ ♦ యింద్రభోగ"
గీ॥ మనుచుఁ గన్నులఁ గని హృద♦యములఁ దలఁచి భూవిభుని సద్గుణంబులు♦పొగడుచున్న
యంత నుదయ ధరాధర♦మందు మొలిచె వెలుఁగు గములకుఁ బలునిక్క♦వేఁగుఁజుక్క

మ॥ "కలనాదంబు లొనర్చెఁ బక్షితతి; చు ♦ క్కల్ వీడె వజ్రంపుశో
భలు; ప్రాచీదిశఁ గాంతిపూర మలమెన్; ♦ బ్రాభాత మందానిల
మ్ములు వీతెంచె" నటంచు మంజులరవ ♦ మ్ముల్ మీఱఁ దారుమక్కయో
ధులకున్ బాడిరి మేలుకొల్పు లపు డెం ♦ తో రక్తి వైతాళికుల్. 34

—*) సూర్యోదయము. (*—

మ॥ "కులమున్ బ్రోచెడు ధర్మమూర్తులకు నె ♦ గ్గుల్ కల్గరా దీ తురు
ష్కులబారిన్ బడకుండఁ బ్రోచెద" నటం ♦ చున్ వేయి బంగారుచే
తులు పైఁగప్పుచు నాదరించె ననఁ బ్రా ♦ దుర్భావమున్ బొంది తొ
ల్పొలుతన్ సూర్యుఁడు దోఁచెఁ దూర్పుమలయం ♦ దున్ రాజపుత్రాళికిన్. 35

—*) ప్రతాపసింహుఁడు సూర్యోపాసనము చేయుట. (*—

శా॥ "వీరుల్ పోయిన రాజ్యముల్ చెడిన ను ♦ ర్వీశ దేశదేశప్రజా
వారం బేగిన నూత్నజీవ మిడు శో ♦ భారాశివై విశ్వమం
దారప్రాయుఁడవై నభోగతి ననం ♦ త బ్రహ్మకల్పంబుగా
మీరఁ గల్గిన బ్రహ్మమూర్తివి! నినుఁ ♦ బేర్కొందు ఛాయాధిపా! 36

సీ॥ నగరమందలి ప్రధా ♦ నద్వార మెల్లప్డు సూర్య మహాద్వార ♦ శోభఁ గాంచు!
మాహార్మ్యమున రాజ♦మణులు కొల్వుండు భాగము సూర్యభవన వి♦ఖ్యాతిఁ గాంచు!
జనులకు నృపులు ద ♦ ర్శనమిచ్చు పైమేడ సూర్య శిఖర మంచు ♦ స్తుతి వహించు!
సింహాసనము వెనుకఁ ♦ జికిలి బంగరు మేటి సూర్యబింబము మూర్తి ♦ సొబగు నొందు!

గీ॥ ధ్వజములు సితాతపత్రముల్ ♦ తనరు నీదు పేర నే; నిన్ను మించిన ♦ వేల్పు లేదు;
తలఁపులను గదలికలను ♦ బలుకులందు నీ వెపుడు గోచరించుచుం ♦ డెదవు మాకు.

ఉ॥ జననం బందినవాఁడ నీకులమునన్! ♦ స్వాతంత్ర్య ధర్మంబు ని
ల్పను గాంక్షించితి; నేఁడు వైరుల నద ♦ ల్పన్ గూల్ప యత్నింతు; నీ
మునుమున్నుండ మదీయ గౌరవయశం ♦ బుల్ నిల్వ దీవింపుమీ''
యని ప్రార్థించెఁ బ్రతాపుఁ డర్యముని భ ♦ క్త్యావేశ ముప్పొంగఁగన్. 38

॥ ఆపయి నేకలింగవిభు ♦ నవ్వలఁ బర్వతసార్వభౌమ పు
త్రీ పదపద్మ యుగ్మము మ ♦ దిన్ గడుభక్తి భజించి ధర్మశీ
లాపరులైన పూర్వనృప ♦ సత్తములన్ దలఁచెన్ బ్రతాపుఁ డెం
తో పరిశుద్ధమౌ హృదయ ♦ తోయరుహంబున భక్తిఁ బెంచుచున్. 39

పదపడి దుందుభి ♦ ధ్వానంబు చెలరేఁగె; రాజపుత్రులు తను ♦ త్రాణములను
ధరియించి దీర్ఘకుం ♦ తములు ఖడ్గములు హస్తములఁ దాలిచి శిర ♦ స్త్రాణములను
వహియించి యున్నతా ♦ శ్వము లెక్కి ఖండనోచిత మండనములు రం♦జిల్లుచుండ
సమర సన్నద్ధులై ♦ తమతమ సేనాధిపతులవైఁ గన్నించి ♦ పజ్జ నిలువఁ
గృష్ణసింహాది బహువాహి ♦ నీశ్వరులును వీరరస పూరుపాకృతుల్ ♦ వెడలి వచ్చి
యాప్రతాపుని యడుగుల♦యందు వ్రాలి 'యుద్ధ మొసరింపఁగా సెల♦వొసఁగు' మనిరి.

—*) ప్రతాపసింహుఁడనుచరులకు యుద్ధముచేయ సెలవొసంగుట. (*—

మ॥ తలఁగన్ బోవని దేశభక్తిమెయి స్వా ♦ తంత్ర్యంబు భావించి యీ
ధర మున్నెవ్వరు పూనియుండని మహా ♦ ధర్మవ్రతం బూని భో
గ రమావైభవముల్ త్యజించితిరి! ని ♦ ష్కామ క్రియాయోగు! లిం
దఱ మిమ్మున్ గనుఁగొన్న నాహృదయ మా ♦ నందాబ్ధి నోలాడెడిన్. 41

శా॥ నా మేవాడఁ గలట్టి వీరరస స ♦ న్నాహంబు సర్వస్వ మీ
భూమిధ్రంబున నేఁడు చేరినది పూ ♦ వుల్ పూచు చందాన! ‘మీ
రా మేమా’ యని ముందు దూఁకవలె వీ ♦ రశ్రేష్ఠు! లీనాఁటిసం
గ్రామంబట్టి మహావకాశ మిఁక గ ♦ ల్గన్ బోవ దెన్నేండ్లకున్. 42

సీ॥ అక్బరు సకలలో ♦ కాతిశాయిబలుండు: లక్షలున్ గోట్లు కా ♦ ల్బంట్లు, లక్ష
లాశ్వికుల్ గలధీరుఁ! ♦ డఖిలజగం బొక్క నిమిషమే పిండిపిం ♦ డిగను జేయఁ
గల పిరంగులు వేలు ♦ గలవాఁడు! నడకొండ లట్టి వారణబలం ♦ బలరువాఁడు!
వేయేటి కీసర్వ ♦ విశ్వంబు ప్రతికూలముగ మనపైఁ ద్రిప్పి ♦ పూన్చినాఁడు!

గీ॥ మనము నిరుపేదలము! విక్ర ♦ మం బొకండె మనకుఁ గల సర్వసమరసా ♦ మగ్రి; కాన
జంకకయు వెత్తిఁగనక యు ♦ త్సాహ మంది పోరు సలుపుద మపకీర్తి ♦ పొరయకుండ.

సీ॥ రాజ్య తంత్రములు కా ♦ ర్యస్వతంత్రత వైభవంబులు చతురంగ ♦ బలము లొకట!
ధర్మంబు దైవత ♦ త్పరతయు స్వాతంత్ర్యవాంఛ యాత్మబలోప ♦ పత్తి యొకటఁ!
దమతమ శౌర్యవీ ♦ ర్యములతో మొనకట్టి యొండొంటి డీకొన్న ♦ యుద్ధ మిదియు!
నేపక్ష మిచట జ ♦ యించునో యని ప్రపంచమువారి కన్ను లి ♦ చ్చటికిఁ దిరిగె!

గీ॥ నాత్మవంచన లేక యా ♦ హవము నడిపి జయముఁ గైకొన్న స్వాతంత్ర్య ♦ సౌఖ్యమబ్బుఁ!
బశుబలము నిల్వలే దాత్మ ♦ బలముమ్రోల ననెడి సిద్ధాంతమును నిల్పు ♦ యశముగలుగు.

సీ॥ కల్లోల భయద సా ♦ గరమధ్యమున నిల్చు గండోపలము మాడ్కిఁ ♦ గష్టవేళఁ
గంపమొందని భట ♦ గ్రామణి వీరుఁ! డాతనికన్న మేటి యీ ♦ ధరణిఁగలుగఁ!
డాతని వైభవం ♦ బాత్మగౌరవ దీక్ష! ప్రఖ్యాతి యతని సం ♦ పాదనంబు!
తలఁగని కష్టవే ♦ ళల స్వదేశీయుల దృష్టు లాతనిదెసఁ ♦ దిరుగుచుండు!

గీ॥ దేశ భక్తాగ్రగణ్యుఁడౌ ♦ ధీరు బ్రదుకు వేయునేండ్లైన క్షణమైన ♦ వెలితి యున్నె!
కాలగర్భంబునందుఁ రాఁ ♦ గలయుగముల నతనికీర్తి దివ్యజ్యోతి ♦ యై వెలుంగు. 45

శా॥ నా యీ సైన్యములందు నొక్కభటుఁడై ♦ నన్ భీరుఁడై యున్న ని
ష్ఠే యుద్ధాంగణమున్ దృజించి యెటకే ♦ నేగంగ లగ్గా; జిగీ
షాయత్తుల్ భయమే యెఱుంగని యుద ♦ గ్రాటోపులే నేఁడు నా
కా యీ పార్శ్వములందు నిల్చి జయమున్ ♦ హర్షంబు నీయన్ దగున్.

క॥ సమయమున భీతిగొని శౌర్యముఁ గోల్పడి లోకపూజ్య ♦ మగు మీ సంతా
నము దాస్యశృంఖలా బద్ధము చేయకుఁడనుచు మిమ్ముఁ ♦ దగ నర్థింతున్.

సీ॥ నాల్గు దిక్కులఁ జుట్టు ♦ నభము సోఁకెడు మహోద్దండ శైలము లొప్పు ♦ కొండ
మనల నెవ్వరు చూతు ♦ రని తలంపకుఁడు! జగచ్చక్షుఁడైన యా ♦ కర్మసాక్షి
పై నుండిచూచు లో ♦ పలి తలంపులు! విపక్షచ్ఛేద మొనరించి ♦ సమయు వారి
నభినందనము చేసి ♦ యశము నిల్పిరటంచుఁ గడుప్రైఁ జేరిచి ♦ గారవించుఁ!

గీ॥ దాతలకుఁ దాతయైన యా ♦ ధన్యతముని బొజ్జపై కెక్కి మాహేంద్ర ♦ పురము
తొలిమహాద్వారమున దేవ ♦ దూతలెల్ల మ్రొక్కఁగలభాగ్య మొందు ట ♦ ద్భుతము

సీ॥ శత్రులు నాల్గుల ♦ క్షులకుఁ బైఁబడియుండ్రు! ద్వావింశతిసహస్ర ♦ దళము మన
యొక్కఁ డిర్వదిమంది ♦ యోధుల నోర్చిన జయమున కింక సం ♦ శయము గ
యాపాటి సాహసం ♦ బలరనివాఁడు మీయందఱిలో నొక్కఁ ♦ డైనఁ గలఁడె!
కవచఖడ్గములుండఁ ♦ గా రాజపుత్రుఁ డిర్వదిమందిఁ గూల్ప దు ♦ ర్ఘటమె యె

గీ॥ నైదువేల పిరంగులు ♦ నంతసంఖ్య ద్విరదతతియున్న భయమేమి! ♦ వేఁడి వేఁడి
పిడుగు లురలెడు మనచూపు ♦ లడర గజము లజములు పిరంగులవి బొంగు ♦ లగుచు

సీ॥ వనచరసాహాయ్య ♦ మున రాముఁ డొక్కఁడే యసురబలంబుఁ జ ♦ క్కాడ లేదె
గోగ్రహణమునాఁడు ♦ కురువీరకోటుల ఫల్గును డొకఁడె డీ ♦ ల్పఱుపలేదె!
మూజుని భిల్లచ ♦ మూసమూహము నెల్ల హమ్మీరుఁ డొకఁడె తు ♦ న్మాడ లేదె
నామముత్తాత చం ♦ డనృపాలుఁ డొక్కఁడె చిత్తూరిసేన ని ♦ ర్జింపలేదె!

గీ॥ యాత్మతేజోబలాఢ్యు లి ♦ య్యఖిలజగము లెత్తివచ్చినఁ ద్రుటిని జ ♦ యింప
రండ జేకాగ్రమనముల ♦ నహితభటుల నూఁచముట్టుగఁ దాఁకంగ ♦ నొప్పు నిపు

—*) ప్రతాపసింహునితోఁ గృష్ణసింహుఁడు తన పట్టుదల నెఱిఁగించుట. (*—

గీ॥ అనిన రాణానుగని సలుం ♦ బ్రాధినేత "యిచటి భటుల భీరుం డొకం ♦ డేని తె
కట్టకడపటి భటుఁడైనఁ ♦ గట్టితెచ్చి మృత్యుదేవతఁ జెఱసాల ♦ నిడఁగఁ గలఁడ

సీ॥ ఒక్కొక్కఁడును సమ ♦ స్తోర్వీతలమునిండ నిరుపమామోదంబు ♦ నెఱపునట్టి
పూవు లసంఖ్యముల్ ♦ పూచె రాజస్థాన నందన దేవమం ♦ దార తరువు!
తడ వొకింతయులేని ♦ తౌరుష్కవాహినీ జైత్రయాత్రా ప్రభం ♦ జనముధాటిఁ
గూఁకటివ్రేళ్ళతోఁ ♦ గూడఁ గంపించెఁ జె! ట్టా పూవు లన్నియు ♦ నవని రాలె!
గీ॥ నీవనెడు దొడ్డపూవైన ♦ నిలుచుఁ బొలుచు విశ్వవిశ్వంభరామోద ♦ విజయలక్ష్మి
నలుదెసల నించునంచని ♦ తలఁచుచుండ నక్బరనెడి జంఝానిలం ♦ బలమె నేఁడు! 52

శా॥ పోనీ రాజ్యము; భోగభాగ్యవితతుల్ ♦ పోనీ; సతీపుత్రులున్
బోనీ; ప్రాణము పోవనీ; మఱియు నీ ♦ భూచక్రమే పిండియై
పోనీ; చండనృపాలు పావనకులం ♦ బున్ దాస్యమున్ మోయఁగాఁ
బోనీయన్ ద్రిదివాధిపత్యవిభవం ♦ బుల్ దక్కిన ట్లుండినన్." 54

క॥ అనుచు సలుంబ్రాకృష్ణుం డనినంతనె తేజసింహుఁ ♦ డమలస్మిత శో
భన వదనం బెత్తి ప్రతాపుని గని సైన్యంబులెల్ల ♦ మోదంబుఁ గనన్, 55

— *) తేజసింహుఁడు తన శక్తి యుక్తు లెఱిఁగించుకొనుట. (* —

సీ॥ "శతశతాబ్దములు క ♦ ష్టముచేసి కట్టిరి వంశపావనులు మే ♦ వాడరాజ్య
సౌవర్ణసౌధరా ♦ జము; దుర్బలులమైన నిమిషంబులో నది ♦ నేల వ్రాలుఁ;
బరతంత్రగతి సార్వ ♦ భౌములై బ్రహ్మాండ మున్నంతకు బ్రదికి ♦ యుండుకంటె
దారిద్ర్యయుక్త స్వ ♦ తంత్రజీవన మొక్కగంటయుఁ గడకొక్క ♦ క్షణము చాలు;
గీ॥ దేశధర్మరక్షాదీక్ష ♦ ధీరవృత్తి మీఱెదముగాక! రిపులఁ జం ♦ పెదముగాక!
భీతి మృత్యుమహావృక్ష ♦ బీజ మగుటఁ బిరికిచేతి బల్లెం బది ♦ బెండుగాదె! 56

సీ॥ తనపాటు తోఁప దు ♦ ర్గమగండశిలలైనఁ దునియలుతునియలై ♦ తొరగునట్టు
లతితరోన్నత పర్వ ♦ తాగ్రంబునుండి యప్రతిహతధాటితో ♦ వచ్చి దూఁకు
నచలసరిత్ప్రవా ♦ హము ముందునకెకాని వెనుకను మఱలని ♦ విధముతోఁ బ
జృంభించి రేఁగి యే ♦ కైకధాటిఁ దురుష్కవీరుల నిపుడె యు ♦ వ్వెత్తుగొందు!
గీ॥ మొక్కఁ డిరువండ్ర నేటికి! ♦ నొక్కవేయి మందినైనను దొడరి చం ♦ పంగనేర్తు!
మేము విహరించు చోటెల్ల ♦ మృత్యుదేవతా విహారస్థలంబయి ♦ తనరుఁగాక. 57

మ॥ యవనుల్ నాలుగు లక్ష లుందురని యే ♦ లా చూడ! మద్బాహుసం
భవ శౌర్యోగ్ర విహారమారుతము శుం ♦ భద్ధాటికిన్ వైరి యో

ధవితానంబులు వృక్షసంతతుల ప ♦ త్రశ్రేణులు౯ బోలెని
య్యవని౯ దుల్లఁగఁజూతు! నీమదికి నా ♦ హ్లాదంబు చేతు౯ బ్రభూ! 5

క॥ శ్రమమేల; యగాధసముద్రముఁబోలిన యీ యపార ♦ తౌరుష్కవ్యూ
హమునందు వామభాగార్ధము లేదని యింతనుండి ♦ తలఁపుము దేవా!” 5

క॥ అన భీమచాందు “భళి! నీజనకుని మఱపింపఁగలవు ♦ శౌర్యోటోపం
బున” నని ప్రతాపసింహునిఁ గనుఁగొని లయకాలమేఘ ♦ గర్జారభటి౯, 6

—*) భీమచాందు యుద్ధమునుగూర్చి యుత్సాహవాక్యము లాడుట. (*—

సీ॥ మనువులు పదునాల్గు ♦ మంది పుట్టకమున్నె! భరతోర్వ నార్యు లే ♦ ర్పడకమున్నె!
రామాయణంబు భా ♦ రతము వ్రాయకమున్నె! వేదముల్ భాగముల్ ♦ విడకమున్నె
రాజాధిరాజు లే ♦ ర్పడుటకుమున్నె! నాగరకత భువిని బ్రా ♦ కకయ మున్నె!
యీ యేరు లీ కొండ ♦ లీ గండశిలలు నీ వనములు మాభిల్ల ♦ వంశజులవి!

గీ॥ యీతురుష్కులెకాదు మ ♦ హేశుఁడైన సరుగుదెంచినఁ బ్రాణ ము ♦ న్నంతలోన
శిరములను ఖండఖండముల్ ♦ చేతుఁగాని మిగులనిచ్చిన నిదియొక్క ♦ మీసమొక్క

సీ॥ గొలుసులనున్న బె ♦ బ్బులిపిల్లలనఁగ యావనవీరమృగముల ♦ పైన వ్రాలి
కడికండలొలుచు యో ♦ గం బెప్పు డెప్పుడం చదె భిల్లభటులు ము ♦ ప్పదియువే
కొండకోటలపైన ♦ నుండి గుప్పునదూఁక నుత్సాహభరమున ♦ నున్నవారు!
రణమం దరుల డీల్ప ♦ అచి గెల్చుటో లేక చచ్చుటో మూఁడవ ♦ జాడ గలుగ!

గీ॥ దింక మేవాడపైన దం ♦ డెత్తు టనిన మృత్యుముఖముఁ జొచ్చుటెయంచు ♦ నెడఁదఁద్రి
యక్బరును భీతిఁగొనఁగ నా ♦ హవము సేతు నీపదములాన ప్రాణంబు ♦ తీపుగాదు. 6

మ॥ మదమాతంగ సమూహమట్లు బలసం ♦ పన్నాన్య లోకాక్కక క్రేఁ
బదిశైలంబుల నెత్తి సంభ్రమునఁ ద్రో ♦ వ౯ జాలు వారల్లము
ప్పదివేల్ భిల్లుల నింటికి౯ మఱలిపో ♦ వ౯ గోరఁ డొక్కండు! నే
డుడిప్రాణంబులు మేన నుండువఱకు౯ ♦ వోడుంకు నీముందట౯.” 6

॥ అనిన నాభానుసింహుఁడు ♦ లందఱొక మొగమున “నేఁడు హల్దీఘాటు ♦ కనుమనిండ
వైరిరక్తప్రవాహముల్ ♦ పాఱఁజేతు” మనిన నంద ఱౌఁదల లూఁపు ♦ నంతలోన, 6

మ॥ “అరిసంఘుంబులఁ గూల్చి గెల్చిఁగొన నా ♦ యత్తంబు గం” డంచు నం
దఱకు౯ దెల్పుచు యావనాయస బృహ ♦ న్నాళాస్త్ర శుంభద్గళాం

తరమందుండియుఁ బ్రేలె గుండాకఁడు ది ♦ గ్దంతిశ్రవోయుగ్మగ
హ్వరవిచ్ఛేది కఠోర దుస్సహ మహా ♦ ధ్వానంబు సంధించుచున్. 65

—*) మొగలు సైన్యంబులు యుద్ధమున కాయత్త మగుట. (*—

శా॥ బారుల్ బారులు తీర్చి యావనభట ♦ వ్రాతంబు లశ్వంబులం
దారోహించుచు నిల్చెఁ గట్టెదుర! బా ♦ హావిక్రమప్రాభవో
దారుల్ తోడరమల్లముఖ్యులు తను ♦ త్రాణాదులన్ దాల్చి యా
మేరుక్ష్మాధరశృంగముల్ వలెఁ గదున్ ♦ బెంపారి రత్న్యగ్రులై! 66

శా॥ ధీరశ్రీ లయకాల మృత్యుముఖ స ♦ ధ్రీచీన ఘోరంబులై
నోరుల్ విచ్చు శతఘ్నులన్ నిలిపి యం ♦ దున్ శ్వేతసూచీముఖుల్
క్రూరాత్ముల్ భృతిపాలితుల్ జగము సం ♦ క్షోభింపఁగా నిల్పి రా
ఘోరుల్ పంచసహస్రముల్ బుదుతకీ ♦ చుల్ నిప్పులన్ గుప్పుచున్. 67

మ॥ సమసస్త్రంబులు నగ్నిచూర్ణయుతముల్ ♦ షట్త్ర్యంగుళక్రూరనా
ళములున్ భీకరతిర్యగూర్ధ్వబిలమూ ♦ లమ్ముల్ తుపాకుల్ విశా
లములౌ బొమ్మల కాన్చి పచ్చితురకల్ ♦ బహాబలాటోపదు
ర్దములై నిల్చిరి దీర్ఘకాయులు రణా ♦ రంభక్రియాలోలురై. 68

సీ॥ ధవళ ధూసర హరి ♦ ద్ర శ్యామ లోహిత పింగవర్ణ తనుత్ర ♦ వితతిఁ దొడిగి
కరవాల పరశు ము ♦ ద్గర భిండివాలాది సమరోచితాయుధ ♦ సమితిఁ దాల్చి
మూఁడులక్షలభటుల్ ♦ మూఁగిరి; మృగ మిశ్ర భద్ర మంద్రవిభేద ♦ వారణములు
నాకర్ష దీర్ఘ ము ♦ ఖాభీల కఠిన శాతాంకుశహస్తులౌ ♦ హస్తిపకులు
గీ॥ నిలువ వివిధబలంబుల ♦ యలబలంబు యుగసమయఘూర్ణమాన ప ♦ యోధిరవము
ననుకరింపంగ యవనసై ♦ న్యప్రపంచ మొక్కమొగి విజృంభించె మ♦హోగ్రగతుల.

—♦) ప్రతాపసింహుఁడు యుద్ధసన్నద్ధుఁ డగుట. (♦—

గీ॥ శుభద గోధూమసమ్మిత ♦ స్థూలలోహ వర్మమును దాల్చి యాప్రతా ♦ పప్రభుండు
తనరె భారతభూమి స్వా ♦ తంత్ర్యలక్ష్మి వీరయోధావతారమై ♦ వెలిఁగె ననఁగ. 70

సీ॥ నలువదియంగుళం ♦ బుల దీర్ఘవదన మంతకును మూఁడంత లౌ ♦ న్నత్య మలరి
మాయూరకంఠస ♦ మగ్రీవమును హ్రస్వకుక్షియు నత్యల్ప ♦ ఖురపుటమును

మేఘనిస్స్వనము న ♦ మేయసారము కాంతకాంతిమంతమ్ము సు ♦ గంధరుచిర
మాకాశనీలవ ♦ ర్ణామోఘమును సర్వతోభద్ర పద్మ భ్ర ♦ మాభిరామ
గీ॥ ముత్తమోత్తమ లక్షణ ♦ యుతము పూర్ణహర్షము సువర్ణరత్నభూ ♦ షాంచితంబు
నైన చైతకాజానేయ ♦ మధిపుఁ డెక్కె నఖిల సామంత మండలి ♦ యభినుతింప. 7

శా॥ హారావ శ్వచలప్రపంచము నితం ♦ బాపత్యకోపత్యకాం
తారామాశ్మగుహాధునీయుతముగా ♦ నాకంపమొందన్ మహా
దారప్రాభవుఁ డాప్రతాపుని మహా ♦ ద్యద్దక్షిణావర్తశం
ఖారావంబులు భూనభోంతరము వ్ర ♦ య్యల్ గాఁగ మోసెన్ వడిన్. 72

సీ॥ తపనీయవజ్రసూ ♦ త్రములు నాల్గంచులెక్కిన శంఖమూదెను ♦ కృష్ణనృపతి!
సౌవర్ణచిత్రపు ♦ ష్పమనోజ్ఞశంఖంబు మ్రోయించె గ్వాలియర్ ♦ భూమివిభుఁడు!
మెఱుఁగారు మగఱాల ♦ మిసిమిగజ్జెలసరుల్ దెమరు శంఖంబొత్తెఁ ♦ దేజసింహుఁ!
డాణిముత్తియముల ♦ హారముల్ తుదివ్రేలు శంఖంబుఁ బూరించె ♦ శ్యామసింహుఁ!
గీ॥ దుఃక్షమావర్త మర్థహ ♦ స్తోన్నతంబు పశ్చిమాంభోధిభవము సౌ ♦ వర్ణవృంత
మగు మహాశంఖ మొత్తె స ♦ ర్వాతిశాయి వీరలోకైకమాళి యా ♦ భీమచాందు. 73

సీ॥ అచలోపమాన దే ♦ హాభీల యావన ద్విపసమూహము భూరి ♦ బృంహితములు!
జగదేకవిక్రమో ♦ జ్జ్వల రాజపుత్రవీరకదంబ సింహగ ♦ ర్జా విరావ!
మహితసైంధవదర్ప ♦ నాతిరోషిత తురుష్కతురంగబహుళ హే ♦ షాస్వనంబు!
లనిలధాటీచలి ♦ తాసంఖ్య సూర్యకేతన జాత పటపటా ♦ త్కారరవము!
గీ॥ తురకల పిరంగిగుముల యు ♦ ద్ధురరవంబు! భిల్లసుభటకోదండ మౌ ♦ ర్వీధ్వనులును
రెండుసైన్యాంబులను రేఁగు ♦ డిండిమరవ! మట్టె మిన్ను మ న్నేకమౌ ♦ నట్లు మ్రోసె

—*) రణమున కుపక్రమింపుమని చంద్రభట్టారకుఁడు ప్రతాపసింహుని హెచ్చరించుట. (*—

ఉ॥ "వైరులు సర్వసన్నహన ♦ భారముఁ దీర్చి రణంబుసేయ ను
న్నారలు; వారలన్ బలిగొ ♦ నన్ మనవారలుగూడఁ బూనియు
న్నార; లుపక్రమింపుము ర ♦ ణంబు క్షణంబున" నంచుఁ జంద్రభ
ట్టారకుఁ డాప్రతాపు నిక ♦ టమ్మునకున్ జని తెల్ప నాతఁడున్, 75

—*) ప్రతాపసింహుని విషాదము. (*—

మ॥ శిరమున్ వంచి నమస్కరించి "సుకవి ♦ శ్రేష్ఠా! సుఖావాప్తి సం
బరమున్ గష్టమునన్ విషాదమును బెం ♦ పం బోని యస్మన్మహా
స్థిరచిత్తంబు నిమేషమాత్రము చలిం ♦ చెన్ ముందుఁ గన్పట్టు నా
పరిపంథి ధ్వజినీ సమూహమును స ♦ ర్వం బిప్డు వీక్షించుటన్. 76

§ సీ॥ స్వచ్ఛజాంబూనద ♦ చంద్రహాసధ్వజప్రభలు నల్దిక్కులఁ ♦ బర్వుచుండ
యావనసేనా ము ♦ ఖాగ్రభాగమున లక్షలులక్ష లాశ్విక ♦ సమితి తనదు
కనుసన్నల మెలంగఁ ♦ దనరు తోడరమల్లు మాయయోధ్యాపుర ♦ మండలభవుఁ;
డితని పితామహు ♦ లెపుడు మాపూర్వుల కాంతరంగికులయి ♦ యలరువారు;
గీ॥ కాల మించుక ప్రతికూల♦గతిని దాల్ప నక్బరున్నృపాలు పదము సే♦వ్యమనిపోయి
యసమమేధాబలమున సై♦న్యపతియగుచు నిదిగొ మనమీఁది కిపుడు దం♦డెత్తివచ్చె.

మ॥ అనియంద్రైనను దేవతార్చనము సే ♦ యన్ బోక నీరైన ము
ట్టని యాచారపరుండు! సజ్జనుఁడు! తో ♦ డర్మల్లు! సద్వంశవ
ర్ధనుఁ! డీయుత్తమభారతీయుఁడు స్వధ ♦ ర్మచ్ఛేదమున్ జేయుచున్
మనపై వచ్చె స్వదేశమిప్డు పరతం ♦ త్రత్వంబుమైఁ బ్రింగఁగన్. 78

సీ॥ ఆవైపు కాంచన ♦ వ్యాఘ్రకేతన మూని కడుపొడవైన పా ♦ గా ధరించి
సువిశాలపాదాతి ♦ నివహంబు నడపు నా రాయసింగు బికనీర్ ♦ రాజమౌళి!
మాపూర్వులకును సా ♦ మంతుఁడై కల్యాణసింహుఁ డీతనితండ్రి ♦ సేవ చేసె!
నప్పుసెల్లెండ్రఁ బెం ♦ డ్లాడి యీతం డక్బ రన్నదమ్ములవాఁడి ♦ యలరుచుండు!
గీ॥ నొక మహారాజ్యమేలుచు ♦ నుండవలయు నితఁడు నాల్గువేల్హాయముల♦కీశ్వరుఁడయి
తురకలనుగొల్చి మనతోడఁ ♦ దొడరవచ్చె! నింక స్వామిభృత్యన్యాయ♦మెందుఁగలదు

---

§ The chief adviser of Akber in matters of revenue, finance and currency was the Raja Todar Mall, of whom I have spoken in the last chapter, He was a man of great ability and of tried integrity. Though attached to the court of a Muhammadan sovereign, he was an earnest Hindu and performed faithfully all the ceremonies of his religion. On one occasion when accompanying Akber to the Punjab, in the hurry of department he forgot his idols. As he transacted no business before his daily worship, he remained for several days without food or drink and was at last with difficulty consoled by the Emperor.

"G. B. Malleson C. S. I."

సీ॥ ఆయుత్తరదిగంత ♦ మందుఁ దుపాకిపౌజులనెల్ల సంగ్రామ ♦ సుముఖులుగను
⊛ జేయుచుండెడి రాయ ♦ శీలుఁ డంబరునృపుండగు భగవాన్దాసు ♦ నంకితుండు!
వానిపజ్జఁ దురుష్క ♦ పాదాతిదళము మందారమహీజకే ♦ తనముక్రిందఁ
బూన్పుచున్న జాం ♦ బూనదకవచుండు జయమల్లుఁ డంబరే ♦ శ్వరుని మఱఁది!
గీ॥ యోధపురరాజమౌళియౌ ♦ నుదయసింహు ప్రియతనూజను జేకొన్న ♦ పెండ్లికొడుకు!
మానసింహుని దనకూర్మి ♦ మేనయల్లు మొన్ననేగద దర్శన ♦ మునకుఁ దెచ్చె. 80

మ॥ కడఁజూడఁగాఁబడనట్టి దుర్దమ తురు ♦ ష్కప్రాజ్యసైన్యాధినా
థుఁడై సంగరచక్రముం గరములం ♦ దుం ద్రిప్పు నామానసిం
హుఁ డెవం! డన్నియుఁ జక్కనుండినను న ♦ త్యుల్లాసియై యెప్డు నా
యడుగుల్ గొల్చెడు నాశ్రితుండెకద! యా ♦ రా! కాల మెబ్భంగిదో! 81

సీ॥ అంద జొక్కవిధంబు ♦ ముందున్నది ముసళ్ళపండుగ యన్నట్టి ♦ భంగిదోఁప
నిదిగో తోడరమల్లు ♦ నిరుదెస సింహమ్ముఁ జేరి కొల్చెడు వ్యాఘ్రి ♦ శిశువులట్లు
సూక్తసాగరులు నా ♦ సోదరు లిరువురు గనుపింతు! రకట! ర ♦ క్తంబుఁ బంచు
కొని యేకగర్భంబు ♦ నను బుట్టితిమి! ఛాయయట్లు నన్నెప్పుడు ♦ ననుసరింత్రు!
గీ॥ నాకు వారికి భేదమిం ♦ తయును గలదె! కదలినంతనె వారలే ♦ యెదురుపడుదు!
రిది యవనసేనతోఁ జేయు ♦ కదనమో! స్వజనముతోఁ జేయు కదనమో! ♦ శంక గలిగె.

చ॥ బవరము లోకపావనము; ♦ భ్రాతలు మిత్రులు తండ్రులైన నా
హవమునఁ దాఁక బోరుట నృ ♦ పాళికి ధర్మమటందు; రట్టి ధ
ర్మవెఱుఁగలేక కాదు; మొగ ♦ ముల్ గని సోదర బంధు మిత్రకం
ఠవిదళనం బొనర్చుట క ♦ టా! కడుఁగ్రూరమటంచుఁ దోఁచెడున్." 83

॥ అనఁ గవి "లేవాత్మ ♦ కయ్యవస్థాభేదనాశముల్ దేహంబు ♦ నకును బోలె!
నాత్మ నిత్యంబు! దే ♦ హం బనిత్యము! వీరుఁడగువానికిని స్వధ ♦ ర్మాచరణము

⊛ Raisi accompanied his proper liege lord the great Raja Mann of Amber gainst the heroic Rana Pratap of Mewar. Jaimall had been a great favourite ith Akbar, for, of all the Rajapootana nobles, he had been the first to pay his espects to him and had ever rendered his true and loyal service. He had arried a daughter of Raja Udai Singh of Jodhpur a princess possessing great trength of will.

"G. B. Malleson C. S. I."

తల్లిదండ్రులకన్నఁ ♦ దనకన్న మిత్రులకన్నఁ జుట్టంబుల ♦ కన్న మిగుల
నుత్తమంబగు! క్షత్రి ♦ యుం డెప్పు డుత్తమోత్తమకర్మనీరుఁడై ♦ తనరవలయు!
గీ॥ సమధికాత్మైకతత్త్వవి ♦ జ్ఞానమయుఁడ! వోటు గెలుపుల సమబుద్ధి ♦ నూహసేతు!
నీకు ధర్మంబులను నేర్ప ♦ నేనెవండ" ననిన దిటవూని నృపతి సై ♦ న్యములఁజూచి;

——*) ప్రతాపసింహుఁడు సైన్యాధిపతుల యుద్ధమునకుఁ బురికొల్పుట. (*——

సీ॥ "హారావళీపర్వ ♦ తాగ్రిగణ్యము విశ్వపావనమైన మే ♦ వాడసీమ
యీ కోన లీలోయ ♦ లీ నదు లీ వను లీ భానుమండలం ♦ బిన్ని మనవి!
పూర్వు లెన్నియొ యుద్ధ ♦ ములుచేసి వారిరక్తములతో నీభూమిఁ ♦ దడిపినారు!
ప్రాణ మున్నంత కీ ♦ యవని విదేశీయు లాక్రమింపంగ నీ ♦ యంగరాదు!
గీ॥ కట్టకడయూపి రున్నంత ♦ కట్టె తనదు పట్టి బిగఁబట్టి పరులకుఁ ♦ బట్టియీని
జననికరణి హల్దీఘాటు ♦ కనుమ నాని పూని కాపాడుఁడో రాజ ♦ పుత్రులార! 85
సీ॥ ఇంతవిస్తారమం ♦ చెఱుఁగరానిది కాలపాథోధి! యలలు సం ♦ వత్సరమ్ము!
లా కాలగర్భంబు ♦ నం దెందఱు నృపాలు! రెన్నెన్ని దేశంబు! ♦ లెన్ని రణము!
లెన్నెన్ని జాతులో! ♦ యెందఱు గెలిచిరో! యెందఱు మడిసిరో! ♦ యెఱుఁగఁగలమె!
యందఱలో నొక్కఁ ♦ డైన నేఁడున్నాఁడె! యశమె చిరస్థాయి ♦ యయ్యెఁగాక!
గీ॥ మాటలనుగట్టి యాయువు ♦ బుట్టకెత్తి శాశ్వతబ్రహ్మకల్ప మీ ♦ జగతినుండు
మో! యరులఁదాఁకి గెలుపొ యో ♦ టో గ్రహింత! మంద జేకమనస్కులై ♦ యనికిఁజనుఁడు
ఉ॥ ఆవడగండ్లవానవలె ♦ నంతట విశ్వములోని దుష్టవా
తావరణంబు శుద్ధమగు ♦ నట్లొనరించెడు యుద్ధముల్ జగ
త్పావనముల్; విపక్షబల ♦ భంజనులై గెలుపొందివచ్చినన్
బూవులసోనవానలను ♦ భూజనముల్ గుఱియింత్రు మీపయిన్. 87
సీ॥ వనిని బూవులు రాలి ♦ పడును! వసంతుఁ డాదటవచ్చి మఱల న ♦ న్నిఁటినిదెచ్చుఁ!
జెడ నెండఁబాఱిన ♦ చెట్టులు క్రొక్కాఱుచినుకుల మఱల లేఁ ♦ జివురు దాల్చుఁ!
గొందఱో మనలోన ♦ నందఱో మడిసిన మనతావు చేకొండ్రు ♦ మనతనయులు!
నాయంతకేమొ యం ♦ తమునొందుదు నటన్న భయమింతయైనఁ గ ♦ న్పడఁగఁబోదు!
గీ॥ సాహసంబునఁ బోరి వి ♦ శ్వప్రపంచమునఁ బ్రజాహృదయముఁ జూఱఁ ♦ గొనెదమేని
మాట లేటికి! మనకింక ♦ మరణ మేది! క్షితిఁ జిరంజీవులమయి ని ♦ ల్చెదముగాక."

చ॥ అను విభువిక్రమోక్తులను ♦ నంతట నంతట నిల్చి తేజసిం
గును మఱిఁ గృష్ణసింహుఁడును ♦ గొండొక పైపున భానుసింగు యో
ధ నికర కర్ణపేయముగఁ ♦ దద్రస మింత తొలంగకుండఁగా
వినిచిరి యక్షరాక్షరము! ♦ వీరరసంబున నూఁగె సైన్యముల్. 89

సీ॥ గగనభాగంబెల్లఁ ♦ బగిలించి పరతెంచు పిడుగుతండముల స ♦ వ్వడులఁబోలి!
ప్రళయకాలాభీల ♦ వనదముల్ రాపాడ జనియించు మేఘగ ♦ ర్జనము మించి!
రంగ దుత్తుంగ త ♦ రంగపంక్తులు రేఁగు వనరాశి ఘోర ని ♦ స్వనముఁ గేరి!
సచరాచరప్రపం ♦ చము తూలిపడ వీచు ప్రకటప్రభంజను ♦ ధ్వనిని మీఱి!
తే॥ దిగ్గజంబులు చెవు డెత్తి ♦ తెలివి దప్ప నట్టి హారావళీశైల ♦ మంత నిండి
యంబకేశ్వరు శిబిరంబు ♦ నచుత మ్రోగె సంగరారంభ దుందుభి ♦ స్వనభరంబు. 90

—*) రాజపుత్ర సేనాధిపతులు యవనసేనలను దాఁకుట. (*—

సీ॥ అద్రి నెల్లెడ 'హర! ♦ హర! మహాదేవ!' యను సమరనాదం బాక ♦ సంబు నిండ
శ్రీసలుంబ్రాకృష్ణ ♦ సింహుఁ డాసఫ్ఖాను మూఁడువేల్ భటులతో ♦ మొదటఁ దాఁకె!
బదనూరుభర్త షా ♦ బాజ్ఖాను రాయసింహుల కడ్డుపడె నంత ♦ బలముతోడ!
నాశ్వికత్రిసహస్ర ♦ మమర ఖేల్వాపతి యబ్దూరురహిమాను ♦ నని నెదిర్చె!
తే॥ నప్రతీపప్రతాపాంకుఁ ♦ డా ప్రతాపుఁ డతులకాలాగ్నిసమమూర్తు ♦ లగు శిశోది
యాన్వయులు మూఁడువేలతో ♦ యవనసైన్య మధ్యముననున్న తోడర ♦ మల్లుఁ దాఁకె!

సీ॥ రెండువేలాశ్వికు ♦ లండఁ గొల్వుండ ఖాసింఖానుతో శ్యామ ♦ సింహనృపతి!
యంతటి బలముతో ♦ నద్రిధైర్యుఁడు రాయశీలునితో భాను ♦ సింహభర్త!
పూని యబ్దుల్లా చ ♦ మూపతితో రామచంద్ర మనస్సింహ ♦ శౌర్యఘనులు!
విక్రమ ప్రకటు లా ♦ వీరబలునితోడ బేడ్లా-కొఠేరియా ♦ పృథ్వినాథు!
తే॥ లాహవారంభ మొనరింప ♦ నలఘుబలుల నాత్మసుభటులఁ గొనుచు బ్ర ♦ హ్మాండమద్రాన
వీరగీర్జారవ మెలర్ప ♦ భీమహాంము భీకరాస్త్రంబులు నిగుడ్చి ♦ తాఁకె రిపుల. 92

చ॥ వనధుల్ రెండును దాఁకి ఘూర్ణిలెడు తే ♦ వన్ గొండతోఁ గొండ డీ
కొనున ట్లంబుదమాలికల్ దొడరి సం ♦ క్షోభించుచందాన యా
వనసైన్యంబులు రాజపుత్రచముపుల్ ♦ వైరంబు వీర్యంబు నె
క్కొన నొండొండు కలంగఁదాఁకె సమర ♦ క్రోధప్రవృద్ధంబులై. 93

హల్దీఘాటుకనుమ.

				...	...	...	...	... భిల్లులు
షేల్వాపతి 3000 ఆశ్వికులు	రాథోడు తేజసింహుఁడు 3000 ఆశ్వికులు	సలుంబ్రా కృష్ణసింహుఁడు 3000 ఆశ్వికులు	మహారాణా ప్రతాప సింహుఁడు 3000 ఆశ్వికులు	శ్యామ సింహుఁడు 2000 ఆశ్వికులు	భానుసింహుఁడు 2000 ఆశ్వికులు	రామచంద్రుఁడు ఖండేరావు మనస్సింహుఁడు 2000 ఆశ్వికులు	బేడ్లా-కోఠేరి యా నృపులు 4000 ఆశ్వికులు	భీమ చాంద 30000 భిల్లులు

అబ్దుల్ రహిమాను 50000 కాల్వురు	సాబాజుఖాన్—రాయ సింహుఁడు 100,000 కాల్వురు	ఆసఫ్‌ఖాను 25000 ఆశ్వికులు	తోడరమల్లు-సూర్తుఁడు-సాగరుఁడు. 50000 ఆశ్వికులు	ఖానింఖాను 25000 ఆశ్వికులు	రాయశీలుఁడు 50000 తుపాకి ఫౌజు	అబ్దుల్లాఖాన్ 50000 కాల్వురు	వీరబలుఁడు 50000 కాల్వురు

కున్వార్ మానసింహుఁడు-సలీము అంబరు బలము 25000 ఆశ్వికులు.

మ॥ బెడఁగుంగత్తుల మేల్తళ్తళల ద్యో ♦ వీథిన్ దటిత్పుంజముల్
పొడమన్; వీరరసావతారులగుచున్ ♦ మోగల్భటగ్రామణుల్
కడుశౌర్యమ్మున రాజపుత్రకులపై ♦ లంఘించి దోర్దర్పమే
ర్పడ నొక్కుమ్మడిఁ దాఁకి యార్చిరి రణ ♦ ప్రారంభ సంరంభులై. 94

—*) ఖేల్వాపతి—యబ్దురహిమానుతోఁ జేయు యుద్ధము. (*—

ఉ॥ తారకదైత్యనాథు ననిఁ ♦ దాఁగొని యొంచు కుమారుభంగి ఖే
ల్వారమణుండు బాహుబల ♦ వైభవుఁ డా లయకాలభైరవా
కారుల యోధులన్ గొనుచు ♦ గాఢరయంబున నేగి తాఁకె న
బ్దురహిమాను మోగలులు ♦ తోడనె వెన్కకుఁ దూలి యార్వఁగన్. 95

ఉ॥ ఆతఁడు శైలముల్ పగుల ♦ నార్చుచు నేఁబదివేలు వీరపా
దాతుల హెచ్చరించుచు గ ♦ దా కరవాల పరశ్వధాయుధ
వ్రాతములన్ ధరించి గిరి ♦ వర్గము ఖేదిలఁ దాఁకు నాబలా
రాతివిధానఁ దాఁకె నతి ♦ రౌద్రభరమ్మున రాజపుత్రులన్. 96

మ॥ ఇరువైయేఁడుల ప్రాయమున్ జెలువమున్ ♦ హెచ్చింప వారిర్వురున్
స్మరుఁడున్-శంబరు నట్లు సాత్యకియు-న ♦ శ్వత్థామయున్ బోలె నొం
డొరు వెన్నీక హయాధిరూఢులగుచున్ ♦ యుద్ధంబు సాగింప న
య్యిరువాగున్ భటులెల్ల నిల్చిరి దిదృ ♦ క్షైకాగ్రచేతస్కులై. 97

సీ॥ ఉభయకూలంబుల ♦ నుప్పొంగి యుల్లోలకల్లోలమాలికల్ ♦ గడలుకొనఁగ
నతితరధాటితో ♦ నరుగు నఖండగంగాప్రవాహభరంబు ♦ కరణి దూఁకు
రాజపుత్రచమూభ ♦ రంబు డాకకు మొగల్కాండముల్ పులినోటి ♦ కండలయ్యె;
నెంత ఖండించిన ♦ సుంతయుఁ జెడక సముద్రతరంగముల్ ♦ పోలెఁ బొంగి
గీ॥ పొరలి పైకెత్తివచ్చిన ♦ మొగలుపక్ష వాహినీభూరిపరిమాణ ♦ భార మప్పు
డతులిత పరాక్రమోపేతు ♦ లైన రాజపుత్రసైనికులకుఁ దల ♦ మునక లయ్యె. 98

మ॥ కుదురొంచున్ మహబాజుఖానుఁడు తుపా ♦ కుల్ ప్రేలిపింపంగ నేఁ
బదివేల్గుండులు లేచి ధూమము నభో ♦ భాగంబుఁ గప్పంగఁ దు
మ్మెదలున్ బోలె దటాలునన్ వెడలి క్ర ♦ మ్మెన్ రాజపుత్రాస్యప
ద్మదళంబందునఁ! జేతఁ దట్టి యవి క్రిం ♦ దన్ గొట్టి రవ్వీరులున్! 99

—*) తేజసింహుఁడు యవనసైన్యముపైఁ బడి ధ్వంసముచేయుట. (*—

మ॥ పెడబొబ్బల్ నికటాద్రిశృంగములఁ ద ♦ బ్బిబ్బై పడఁ జేయు. బ
ల్విడిఁ దౌరుష్కపదాతివర్గము విజృం ♦ భించెఁ; మహావీరయో
ధుఁడు రాణ్మణి తేజసింగు భటులన్ ♦ దోడ్కొంచు వైరివ్రజం
బడఁగన్ దాఁకెను శంఖమూఁదుచును బ్ర ♦ హ్మాండంబు భేదిల్లఁగన్. 100

సీ॥ ఒకమాఱు ముందున ♦ కుఱికి సంధానరించి యవనయోధుల శిరం ♦ బవియ మోదు!
నొకమాఱు దాపటి ♦ కుగ్రుఁడై దూఁకి యందిన వారినెల్లను ♦ ద్రెళ్లఁ జేయు!
నొకమాఱు వలపటి ♦ కురవడి లంఘించి యందఱుఁ దున్మి తూఁ ♦ టాడి వైచు!
నొకమాఱు పిఱుఁది కిం ♦ చుకతగ్గి తనచుట్టు వెనుక నుండెడివారిఁ ♦ బిలుకుమార్చుఁ!
గీ॥ దీఁగమెఱుపట్టు లశ్వంబుఁ ♦ ద్రిప్పికొనుచు మృత్యుదేవత చందాన ♦ మెలఁగె! నపుడు
యవనపాదాతిదళముల ♦ చెవుల మ్రోసె యమ మహిష కంఠ ఘంటా మ ♦ హాస్వనంబు.

చ॥ అడరి మహాగ్నికీలలను ♦ నంతటఁ జిమ్ము తుపాకిగుండులున్
గడుపునఁజొచ్చి చుట్టుతిరు ♦ గన్ బలువేదన నొందు మర్త్యులై
పడి నల తేజసింగు భట ♦ వర్గము దానును గర్భముఁ జొరన్
బడఁగఁ దురుష్కసైన్యములు ♦ బగ్గముపాడుగఁ గూలె నేలకున్. 102

ఉ॥ ఆపహబాజుఖాను సుభ ♦ టాళులఁ గొందఱఁ గొంచు విద్విష
ద్భీషణబాహుగర్వమునఁ ♦ దేజిని ముందుకుఁ బూన్చె; నంతలో
రోషకషాయితాక్షుఁడు గు ♦ రుస్థిరశౌర్యుఁడు రాయసింహుఁ డా
శేషఫణీంద్రుమాడ్కిఁ గవి ♦ సెన్ రథసమ్మునఁ దేజసింహుపై. 103

శా॥ ఆవీరుల్ హయముల్ గదల్చుకొని శౌ ♦ ర్యాయత్తులై మీఁదికిన్
రా వీక్షించి గజంబులన్ గనిన హ ♦ ర్యక్షప్రభుండో యనం
గా విచ్చేసెను సింహనాదము వెలుం ♦ గన్ దేజసింహేంద్రుఁ డా
ప్రావృట్కాల పయోద గర్భగత గ ♦ ర్జాస్ఫూర్తిఁ గ్రేణించుచున్. 104

సీ॥ కల్పాంతకాల మే ♦ ఘము గర్భముననుండి వెడలు సౌదామనీ ♦ వితతి మించి
తతమండలాగ్రదీ ♦ ధితులు దిక్కులఁబర్వఁ ద్రిప్పుకొంచును బోయి ♦ తేజసింగు
వార లిర్వురమధ్య ♦ వ్రాలి పోరొనరింప జ్యోతిర్లతలు చుట్టు ♦ చుట్టినట్లు
కనులు కానఁగరాక ♦ వెనుకకుఁ దిరిగి భీకరహయంబులు త్రిప్పి ♦ మాఱులాడెఁ!

గీ॥ రంత రాఠోడ్కులుండు క ♦ ల్పాంతరుద్రు శూలమునుబోలు కుంతంబుఁ♦గేలఁ బట్టి
"తెగితి రింకెందుఁ బోదురో ♦ ధీరులార!" యనుచు సింహనాదమునఁ బై ♦ కరుగుదెంచె.

మ॥ ఉదయద్భాను సహస్ర బింబగత ర ♦ క్తోదగ్ర కాంతిచ్ఛటల్
వదనం బీనెడు తేజసింగు నెదిరిం ♦ పన్ ధైర్యముల్ లేక పైఁ
గదియుండంచు భటాళికిన్ దెలిపి చ ♦ క్కన్ బాటి రాయిర్వుఁ; ర
య్యదనన్ గాల్చెను దేజసింహదహనుం ♦ డావైరి సైన్యాటవిన్. 106

గీ॥ అసమ దక్షాధ్వర ధ్వంస ♦ మాచరించు నుగ్రశివుఁబోలెఁ దేజసిం ♦ హుండు పొదివి
వ్రచ్చి-వందఅల్లాడ, వి ♦ పక్షసైన్య మాక్షణం బకాండప్రళ♦యమున మునిఁగె. 107

—*) సలుంబ్రాకృష్ణసింహుఁడు — ఆసప్ఖానుతోఁ దలపడుట. (*—

శా॥ ఆసంరంభ విజృంభణంబు నఖిలం ♦ బాలించి కోపోగ్రుఁడై
యాసప్ఖానుఁడు పంచవింశతి సహ ♦ స్రానీకినిన్ బూన్చుచున్
డాసెన్ ముందుకు; మూఁడువేలు భటు లం ♦ దన్ గొల్వఁగా నాసలుం
బ్రాసింహం బెదిరించె నాతని భుజా ♦ వష్టంభ సంరంభమై. 108

సీ॥ ఎనిమిదంతలు బలం ♦ బెక్కుడై యున్నఁ జోండావతుల్ విక్రమా ♦ డంబరమునఁ
జిచ్చఱపిడుగులై ♦ చెలరేఁగి యావనాశ్వికులపై వ్రాలి ని ♦ ర్జింపఁ జొచ్చి;
రాతురుష్కులు విజ ♦ యాతురుల్ సంఖ్యాబలమున నొక్కఁడుగఁ గ ♦ లంగఁదాఁకి;
రుభయసైన్యంబు లొం ♦ డొంటి సోఁకినఁ దోఁచె నుదధిద్వయము పొంగి♦యొరసినట్లు;

గీ॥ ప్రళయకాలాంతకోగ్ర జి ♦ హ్వా కరాళ దీర్ఘకుంతంబురుచులు న ♦ ల్దెసలఁ బరవ
నాసలుంబ్రాధినాథుండు ♦ యవనవీర సుభటవక్షమ్ములను గ్రుమ్మఁ ♦ జొచ్చె నపుడు.

క॥ కడు నున్నతాశ్వమును గుడి యెడమలకున్ ద్రిప్పుకొనుచు ♦ నినతేజుఁడు కృ
ష్ణుఁడు రిపులగాత్రములు పచ్చడిమైపడ నఱికె శౌర్య ♦ సాహసవృత్తిన్. 110

చ॥ అదిగని యోర్వలేక జ్వలి ♦ తాగ్రహుఁ డాసపుఖాను కృష్ణునిన్
గదిసిన నాతఁ డశ్వమును ♦ గ్రక్కున వెన్కకుఁదీసి యొక్కపె
ట్టదరఁగఁ దాఁకి పార్శ్వఁడగు ♦ నాసపుఖానుని గొంచుఁబోయెఁ బె
ల్లెదిగి తృణంబు నెత్తుకొని ♦ యేగెడు నా సుడిగాలి కైవడిన్. 111

ఉ॥ సాహసవంతులున్ సమర ♦ శౌర్యనిధానులు రాజపుత్రు లు
త్సాహభరంబుతోడ రిపు ♦ సైన్యములన్ జొరఁబారి చీల్పఁ ద

ద్వాహిని పట్టుదప్పి నలు ♦ వంకలకున్ జెడఁబాఱె! నట్టి కో
లాహల మాకసంబు పగు ♦ లన్ గవిసెన్ నలుదిక్కులందునన్. 112

—*) ప్రతాపసింహుఁడు — తోడరమల్లు సైన్యముఁ దాఁకి చీకాకుగావించుట. (*—

మ॥ తనసూర్యధ్వజ మొక్కచేత నొకచే ♦ తన్ శేషనాగేంద్రుఁబో
లిన దుర్వారకరాళఖడ్గము రుచుల్ ♦ నింపన్ జగజ్జాలమున్
దునుమాడన్ జనుదెంచు నాప్రళయ రు ♦ ద్రుండో యనంగాఁ బ్రతా
పనృపోత్తంసుఁడు కొండ డిగ్గి యహిత ♦ వ్రాతంబు డాసెన్ వడిన్. 113

ఉ॥ ఎత్తుననుండి వచ్చు కడు ♦ నెత్తగు సత్త్వము! దానిపైన లో
కోత్తర శౌర్య సాహస స ♦ మున్నతమూర్తి ప్రతాపదేవుఁ! డా
యుత్తమువెంట నొత్తుకొని ♦ యుగ్రబలాఢ్యులు సూర్యవంశ్యరా
హుత్తులు! మొత్తమై గదలి ♦ రుర్విసమస్తము కంప మొత్తఁగన్. 114

క॥ ఆరాజపుత్రసుభటుల యారభటులు యవనసైని ♦ కాళుల పృథుగ
ర్జారావంబులు నిబిడంబై రోదసినిండిఁ బొంగి ♦ యవలికిఁ బర్వెన్. 115

మ॥ త్వర లంఘించుచు వచ్చి సింహములు మా ♦ తంగోత్తమాంగంబులన్
ఖర నిర్ఘాత నఖాగ్రసంతతుల వ్ర ♦ క్కల్ చేయుచుందాన భా
స్వరశౌర్యాఢ్యులు రాజపుత్రులు తురు ♦ ష్క శ్రేణిపై వ్రాలి నె
త్తురునన్ గండలు కాల్వలై ధరణియం ♦ దున్ బార్చి రొక్కుమ్మడిన్. 116

ఉ॥ శృంగము భంగమైన వృష ♦ భేంద్రనిచందము దోఁపఁ దోఁకఁ ద్రో
క్కంగనె పైకిఁదూఁకు భుజ ♦ గప్రభుమాడ్కి సరోషసాహసా
భంగురమై తురుష్కభట ♦ వర్గము రేఁగుచు రాజపుత్ర సే
నాంగము వెన్కకున్ బడ మ ♦ హాబలధాటిని దాఁకె నయ్యెడన్. 117

ఉ॥ కత్తులు తాఁకు చప్పు! మెయిఁ ♦ గప్పిన జోడులు చిన్గు చప్పు! డా
హుత్తులు వ్రాలు చప్పుడు! హ ♦ యోత్తమముల్ ధరఁగూలు చప్పుడుల్!
దుత్తలఁబోలె నెత్తురులు ♦ దూఁకెడు చప్పుడు! గాయ మొంది యె
ల్గెత్తినవారి చప్పుడులు! ♦ నెల్లెడ రేఁగె రణాంగణంబునన్. 118

ఉ॥ ఒక్కొకరాజపుత్రకుల ♦ యోధుని బెక్కురు చుట్టుముట్టి యు
క్కెక్కిన మొగలుల్ గవిసి ♦ యెల్లెడ నొంపఁగసాఁగి రౌర! వా

రొక్కరున్ బ్రతాపనృపు ♦ నుజ్జ్వలమూర్తులనంగ వైరులన్
సుత్రెక్కఁగఁజేసి! యెంతటి య ♦ శోనిధులో కదా! శిశోదియాకులుల్. 119

మ॥ పొడిమై తాఁకెదు రాజపుత్రుల బలం ♦ బుల్ పుష్కలావర్తనీ
రదముల్ గాఁగఁ, బ్రతాపభూవరుఁడు ప ♦ ర్జన్యుండుగాఁగన్, బ్రభా
స్వదవర్మంబులు చంచలాతతిగ, శుం ♦ భత్ఖడ్గ తీవ్రాశనుల్
గుదులై రాల్పఁ దురుష్క సైన్యములు ను ♦ గ్గున్ నూచమై సోలినన్; 120

మ॥ విరియన్ బారెడు వాహినీనికరముల్ ♦ వీక్షింపఁగాలేక తో
డరమ ల్లందఱ హెచ్చరించుచుఁ బ్రచం ♦ డస్ఫూర్తిమైఁ దాఁకె; సా
గరుఁడున్ సూర్తుఁడు కోపఘూర్ణిత కటా ♦ క్షశ్రీలు రంజిల్లఁ గే
సరియుగ్మంబువలెన్ బ్రతాపుపయి ను ♦ త్సాహంబుతోఁ దూఁకఁగన్. 121

సీ॥ త్రిజగద్విరోధులౌ ♦ త్రిపురాసురులతోడఁ దొరయు కైలాసమం ♦ దిరుఁ డనంగ!
విలయకాలమున జృం ♦ భించు త్రేతాగ్నుల ముంచెడు వరుణదే ♦ వుం డనంగ!
మాల్యవన్మాలి సు ♦ మాలిముఖ్యులఁ బట్టి వేధించు శ్రీమహా ♦ విష్ణుఁ డనఁగ!
ఖరదూషణాది ర ♦ క్షశ్శ్రేష్ఠులన్ గోపమునఁ దాఁకు శ్రీరామ ♦ మూర్తియనఁగ!
గీ॥ నసమ విక్రమ రణ సాహ ♦ సాంకమూర్తి యాప్రతాపుఁడు సర్వసం ♦ హారలీల
సాఁగి సూర్త తోడరమల్ల ♦ సాగరులను ముంచి కలగించి యొంచి డ♦య్యించెనపుడు.

మ॥ బరువై యొప్పెడు దీర్ఘఖడ్గము ప్రతా ♦ పస్వామి పైకెత్తి తో
డరమల్లున్ బడమోది కంకటము గా ♦ డన్ జీల్చి సూర్తున్ ధరన్
బొరలన్ దప్పఁగఁద్రోసి సాగరు శిరం ♦ బున్ జూచి వేయంగ, ము
వ్వురు నవ్వీరునిమ్రోల నిల్వక పరీ ♦ భూతాత్ములై పాఱినన్, 123

మ॥ ఉరగవ్రాతము సంహరింపఁగ మహో ♦ గ్రోత్సాహముల్ బెంచు నా
గరటామంతుఁడు వానిచుట్టములవీ ♦ కన్ రాజరాజేశ్వరుం
డరుగన్ డెంచెఁ బ్రతాపుఁడున్ భటయుతుం ♦ డై! యావనశ్రేణి దు
ర్భర తద్ఘోర కఠోరధాటికిఁ జలిం ♦ పన్ సాగె నాద్యంతముల్. 124

❀ మ॥ కడుశాంతంబు నగాధమై పొలుచు నా ♦ గంభీరవారాశిలో
నుడుకున్ నీళ్ల ప్రవాహ మొక్కమొగమై ♦ యుప్పొంగుచున్ బాఱు నై

❀ It emerges from the gulf as the famous Gulf Stream and is joined by the c r.h Equatorial current. At first the Gulf-Stream is a rapid current of dark

పడి రాణాయు శిశోదియాభటులు గ ♦ ర్భంబుగఁ బ్రవేశించి య
య్యెడఁ దౌరుష్క-చమూసమూహము బలం ♦ బింకించి రత్యుగ్రులై. 125

ఉ॥ మందరశైల మంబునిధి ♦ మధ్యము జొచ్చి కలంచునట్లు చు
ట్టుం దళమొందు మోగలు భ ♦ టుల్ పదులున్ శతముల్ సహస్రముల్
చిందఁ బ్రతాపసింహుఁడు బ ♦ లస్థిరు లాతని యోధవీరు లం
దందఁ బరాక్రమస్ఫురణ ♦ మచ్చుపడన్ విహరించి రయ్యెడన్. 126

—*) శ్యామసింహ — ఖాసింఖానుల యుద్ధము. (*—

మ॥ ఇరువై మొదగు వేల యాశ్వికబలం ♦ బిర్వంకలన్ గొల్వ సు
స్థిర దుర్వార పరాక్రమక్రముఁడు ఖా ♦ సింఖానుపై శత్రుసం
హారణోద్యోగుఁడు శ్యామసింహవిభుఁ డా ♦ సాదిప్రశుఁడున్ వీరకే
సరియో నాఁగఁ బరాక్రమించి నడిచెన్ ♦ ఝూలాన్వయుల్ గొల్వఁగన్. 127

మ॥ క్రతుకాలమ్మున యాయజూకుఁడు హవి ♦ ర్వ్రాతంబులన్ వహ్ని నా
హుతులన్ జేసెడునట్లు శత్రుభటులన్ ♦ యుద్ధంబునన్ దాఁకి శీ
ర్షతతిన్ దుంచుచు శ్యామసింహుఁడు గుహా ♦ సంఘాతముల్ వ్రక్కలై
క్షితిపై రాలఁగ సింహనాదము నొన ♦ ర్చెన్ వీరశౌర్యోర్జటిన్. 128

ఉ॥ దండధరోపమాన భయ ♦ దస్థిర మేచక దీర్ఘదేహు లు
ద్దండ కృపాణపాణులయి ♦ దర్ప మెలర్ప మహమ్మదీయు లా
ఖండనసీమ వైరిభట ♦ ఖండనమున్ బొనరింప, గాలిచేఁ
బండులు భూమిపైఁ బొరలు ♦ భంగి శిరంబులు దుల్లెఁ బెల్లుగన్. 129

శా॥ బాహాశౌర్యులు శ్యామసింహుఁడును ఖాన్ ♦ పర్యందు శౌర్యోగ్రులై
బాహా-బాహి కచా-కచిన్ బల మెల ♦ ర్పన్ బోరఁ దద్దర్శనో
త్సాహశ్రీరతులౌచు రెండు మొనలన్ ♦ దైవారు రాహుత్తు లెం
తో హర్షంబున మాన మూని రణమం ♦ దున్ నిల్చి రవ్వేళలో. 130

---

blue warm water. The average is three miles an hour or five miles in the coldest and warmest seasons. This is about equal to the speed of the Ganges or Irrawady. The current speeds out and becomes the North Atlantic Drift, flowing right across the Atlantic and keeping warm the shores of the British Isles and north western Europe generally.

"L. Dudley Stamp"

ఉ॥ అత్తఱి విక్రమించి భయ ♦ దాహవశౌర్యుఁడు శ్యామసింహభూ
భృత్తిలకుండు శీర్షకము ♦ భేదిల మోదుచు ఖాను ఖడ్గము
ద్వృత్తి వియత్తలంబునకుఁ ♦ ద్రెవ్వఁగఁగొట్టి హయంబుఁ గూల్ప నో
రెత్తక వాఁడు మానము వ ♦ హించుచుఁ బాఱెను నేల దూఱుచున్. 131

—*) భానుసింహుఁడు – యవనసేనల నుఱుమాడుట. (*—

మ॥ దెసలెల్లన్ దన కేతనప్రభలు సం ♦ దీప్తంబులై వెల్గ సా
హసశౌర్యాంకుఁడు భానుసింహవిభుఁ డ ♦ య్యాదిత్యుఁడున్ బోలె వె
క్కసమౌ తేజముతోడఁ బొంగుచు విప ♦ క్షవ్రాతమున్ జీల్చ వీ
రసమూహంబును మోహరించుకొను సం ♦ రంభంబు వీక్షించుచున్; 132

చ॥ యవనులవైపు యోధులను ♦ నాజయమల్లుఁడు రాయశీలుఁ డా
హవమున కెచ్చరింప రయ ♦ మారఁ దుపాకులు గాల్చి రందఱున్;
బవనము వీపఁ దుమ్మెదలు ♦ పద్మములన్ విడివచ్చునట్లు గుం
డ్లు వెడలి రాజపుత్రభట ♦ లోకముపైఁ బడియెన్ మహోగ్రమై. 133

చ॥ పిడుగులు గుంపులై పడెడు ♦ వీఁకను నిప్పులు రాలునట్లు పైఁ
బడెడు తుపాకిగుండ్ల జడి ♦ వానలపెల్లున కోర్వఁజాలమిన్
దడఁబడి రాజపుత్రభట ♦ తండము ముందును వెన్క దోఁప క
య్యెడ స్పృహలేక నిల్వఁబడె ♦ నెచ్చటి గుంపచటన్ స్థిరంబుగన్. 134

మ॥ "అకటా! శత్రులు వేయఁ బెల్లెగయు న ♦ య్యాగ్నేయ మాహేంద్ర నా
గ కఠోరాస్త్రచయంబుఁ జూపులనె వ్ర ♦ క్కల్ సేయువారయ్యు రా
జకులాగ్రిణ్యులు స్వల్ప మియ్యనలవ ♦ ర్షంబున్ భరింపంగఁజా
లక ముం దేగక వైరిఁగూల్ప కిటు ని ♦ ల్వన్ బాడియే! యియ్యెడన్." 135

చ॥ అనుచును భానుసింహవిభుఁ ♦ డాడి హయంబుఁ గదల్చి వెంటరం
డని కదలన్ భటాళి నిబి ♦ డాతప మారవివెంట నేగు న
ట్లనుపమధాటి లేచి యన ♦ లాస్త్రపరంపర కోర్చి శత్రుసే
న నెదుగఁ బాఱె; నంతట ర ♦ ణంబు చెలంగె భయానకస్థితిన్. 136

చ॥ కడువడి రాజపుత్రులు ము ♦ ఖాముఖిఁ జెంతకువచ్చి దూఁకి పైఁ
బడఁగ మహమ్మదీయులు తు ♦ పాకులు గాల్పఁగ వీలులేక యా

బడెలను ద్రిప్పి మోదిరి; కృ ♦ పాణ భయంకర తీక్ష్ణ ధార తె
ల్లెడ నిగుడంగ వారి నల ♦ యించి కలంచిరి రాజపుత్రకుల్. 137

చ॥ తరణి నభంబునన్ దిరుగు ♦ దారి మెలంగుచు భానుసింహుఁడ
త్తఱి జయమల్లు శీర్షకము ♦ ధాత్రిని వ్రాలఁగ మోది ముందుకున్
బరచుచు రాయశీలు ఘన ♦ వక్షము నుద్ధతి వ్రేయ నాతఁడున్
సరగునఁ బాఱె ఖడ్గము భు ♦ జంబున సోఁకుచు నెత్తు రొల్కఁగన్. 138

మ॥ ఖురసంఘట్టన రేఁగు ధూళి సమర ♦ క్షోణిన్ దివిన్ జేరఁగా
హరిశౌర్యాఢ్యులు రాజపుత్రకులు కో ♦ పాటోప మేపారఁ ద
త్కరవాలోగ్ర భుజంగకోటికిఁ దురు ♦ ష్కప్రాణవాతంబు ల
త్తఱి భక్షింపఁగఁ బెట్టి యార్చిరి వియ ♦ ద్ధాత్రుల్ ప్రకంపింపఁగన్. 139

—*) రామచంద్రదేవుని యుద్ధము. (*—

మ॥ సమరోత్సాహ విజృంభమాణ పటుగ ♦ ర్జాస్ఫూర్తితోఁ గొండనుం
డి మనస్సింహుఁడు రామచంద్రపతి ఖం ♦ డేరావు దోస్సారులై
బొమవిండుల్ ముడిదేలఁగా వెడలి య ♦ బ్దుల్లా చమూశ్రేణి స
ర్వము చీకాకుపడంగఁ దాఁకి సమయిం ♦ పన్ జొచ్చి రాచెంగటన్. 140

శా॥ తోఁకన్ ద్రొక్కు భుజంగరాజువలె న ♦ బ్దుల్లా ఖొరాసాన్ భటా
నీకంబున్ బురికొల్పి గ్వాలియరుక్షో ♦ ణీనాయకున్ దాఁకె; ము
క్కాఁకల్ దీఱిన యానృపోత్తముఁడు ఖ ♦ డ్గం బెత్తి సింహంబటుల్
కేకల్ వేయుచు వానిమస్తముఁ బగి ♦ ల్చెన్ మొగలుల్ బెగ్గిలన్. 141

శా॥ పెల్లై రక్తము దూఁకి మూర్ఛిల, భటుల్ ♦ వీక్షించి శీఘ్రంబె య
బ్దుల్లాఖానుని మోసికొంచవలికిన్ ♦ బోవన్ మనస్సింహుఁ డ
త్యుల్లాసంబునఁ బొంగుచున్ రిపులపై ♦ నుద్వృత్తి లంఘించుచున్
ద్రుళ్ళన్ జేసెఁ దురుష్కవీరభటసం ♦ దోహంబు నిర్వంకలన్. 142

మ॥ ఒకమూల్తానువిభుండు దుర్దముఁ డలా ♦ యుద్దీనుఁడన్ వీరుఁ డో
ర్వక యుద్ధాంగణమందు నద్దెసలకున్ ♦ బాఱన్ బ్రయత్నించు సై
న్యకదంబంబుల హెచ్చరించుచు దద ♦ ధ్యక్షత్వమున్ బూని యా
జికి ధైర్యం బిగురొత్తఁజేసి మరలిం ♦ చెన్ బూన్చి యవ్వేళలో. 143

—*) ఖండేరావు యుద్ధము. (*—

సీ॥ పదునాఱువర్షముల్ ♦ పాయని పూఁపలేఁబ్రాయంబు సౌకుమా ♦ ర్యము వెలార్పఁ!
దరుణారుణాబ్జప ♦ త్ర విశాలమగు తేట కనుఁగవ పరమభా ♦ గ్యంబుఁ దెలుపఁ!
దనమూర్తి సొబగు మ ♦ దన వసంత జయంత సౌందర్యములకు సి ♦ గ్గందఁ జేయ!
నిజ తనుత్రాణ కాం ♦ తిచ్ఛట లఖలభాగములందు దుర్నిరీ ♦ క్షతను బెంప!
గీ॥ నసమ వజ్రాభరణశోభి ♦ యై తనర్చు దోర్దండకాంభోజహయము ముం ♦ దునకుఁ ద్రిప్పి
రామచంద్రుఁడు ఖండేరావు ♦ రణముఖమునఁ దాఁకె విక్రాంతి వఱల మూ ♦ ల్తానుదొరల.

మ॥ పులిపిల్లల్ చెలరేఁగి పైబడునటుల్ ♦ మూల్తాన్ ఖొరాసాను యో
ధులు కౌక్షేయక కుంత ముద్గర గదా ♦ దుల్ దాల్చి శౌర్యంబు వా
టిల నొక్కుమ్మడి వచ్చి పైఁబడిరి; ఖం ♦ డేరాయఁడున్ దుర్భర
జ్వలనుండోయన యుద్ధసీమఁ జరియిం ♦ పన్ సాగె వీర్యాఢ్యుఁడై. 145

మ॥ నికటారామఫలాళిఁ బాలకుఁడు ఖం ♦ డింపన్ మొదల్ పెట్టు నా
రకమై పాచకసార్వభౌముఁడును గూ ♦ రల్ గోయు నట్లెంచఁ బూ
నికమై వీరవిహారముల్ నెఱపి ఖం ♦ డేరావు తౌరుష్కయో
ధకదంబంబుల మస్తముల్ దునిమె దు ♦ ర్దాంతక్రియాభీలుఁడై. 146

మ॥ వరుసన్ భీమ-ఘటోత్కచా-ర్జును లద ♦ ల్పన్ భీతిమైఁ బాఱు న
క్కురుసైన్యంబుల భంగిఁ బాఱిరి తురు ♦ ష్కుల్ రామచంద్రుండు సు
స్థిరశౌర్యుండు తదీయపుత్రుఁడు మన ♦ స్సింహుండు దుర్దాంతవీ
రరసావేశముతో నరాతిభటశీ ♦ ర్షంబుల్ విదారింపఁగన్. 147

—*) బేడ్లా - కొటేరియా ప్రభువుల యుద్ధము. (*—

గీ॥ ప్రణయబద్ధులు చోహాణ ♦ వంశ్యమణులు వీరమూర్తులు బేడ్లా-కొ ♦ టేరియా ప్ర
పతులు నాల్గువేలాశ్వీక ♦ బలము గొలువ యవనులను దాఁకి రపుడు భ ♦ యంకరముగ.

ఉ॥ గండశిలాప్రపంచము న ♦ గంబుననుండియు దొర్లినట్టు లు
ద్దండమహోన్నతాశ్వికవి ♦ తానము నాలుగువేలసంఖ్య పై
నుండియు మీఁదరా నిలువ ♦ నోపక యావనసేన లన్నియున్
బండిన పైరునాఁ దలలు ♦ వాల్చుచు మ్రొగ్గె రణాంగణంబునన్. 149

మ॥ కవలున్ గౌరవసేనలన్ బొదివి ద్ర ♦ క్కుల్ చేయుచుందాన దా
నవసైన్యంబుఁ గలంచు దంతిముఖ-సే ♦ నానుల్ వలె౯ వచ్చి శౌ
ర్యవికాసంబునఁ జోహణప్రభుకుమా ♦ రద్వంద్వ మవ్వేళ శా
త్రవసైన్యంబుల కంఠలుంఠన మొన ♦ ర్చ౯ సాగె వేభంగుల౯. 150

—*) భిల్లులు - యవనులతోఁ జేయు యుద్ధము. (*—

మ॥ కడు నెత్తుండెడు కోటకొమ్మగుముల౯ ♦ గండోపలశ్రేణిపై
నడిఁ గూర్చుండిన భిల్లులు౯ ధనువుల౯ ♦ బాణాళి సంధించి సం
దడిగా నార్చుచు వేయఁగాఁ దొడరి; రే ♦ తద్బాణసందోహముల్
జడివానల్ వలెఁ బెల్లు ముంచెను దురు ♦ ష్క ప్రాజ్య సైన్యంబుల౯. 151

చ॥ అచలనితంబభాగముల ♦ యందు రహించెడి గొప్పగుండుల౯
బ్రచురబలుల్ కిరాతభట ♦ వర్యులు నూఱులు వేలు పట్టి పూ
నిచి కదలించి, దొర్లెడు ధ్వ ♦ నిన్ గిరు లన్నియు వ్రీల శత్రుహ
స్తిచయము నిల్చుచోటికిని ♦ జెచ్చెరఁ ద్రోసిరి గుంపుగుంపుగ౯. 152

॥ ఆపయినుండి దుర్గమ మ ♦ హాబలధాటిని దాఁటివచ్చు గం
డోపలకోటి మార్గమున ♦ నున్న పదార్థములెల్ల నజ్జుగు
జ్జై పడ వ్రాలి మోగలు గ ♦ జావళిఁ జొచ్చి పదుల్ శతంబుల౯
రూపఱ దొర్లసాఁగె యవ ♦ నుల్ ప్రళయంబున ముగ్గి కూలఁగ౯. 153

ఉ॥ హనుమద్వానరభర్త శైలముల బా ♦ హాశక్తిమై తెచ్చి వై
చిన రామాయణయుద్ధమందు నసుర ♦ శ్రేణుల్ వలె౯ వ్రాలి యా
వనదంతావళకోటియు౯ శిలలపై ♦ వ్రాల౯ ధర౯ వ్రాలి యొ
క్కనిమేషంబున మ్రగ్గె నట్టలవలె౯ ♦ గాత్రంబులు౯ నుగ్గుగా౯. 154

చ॥ వెఱచుచుఁ గాలిమూఁకలును ♦ బిక్కబలంబునఁ బాఱె; నాశ్వికుల్
పరచిరి నోరుల౯ దెఱచి ♦ ప్రక్కలకు౯ గిరి నెక్కలేక; యు
ద్ధురతఁ దుపాకివాజులును ♦ దోడనె కాల్చిరి; కాని గుండు లా
గిరిపయినున్న భిల్లతతి ♦ క్రేవకుఁ బోక పడె౯ ధరిత్రిపై. 155

శా॥ ఆమాయాశబరస్వరూప మనఘుం ♦ బై యింద్రకీలాచలో
ద్దామప్రస్థముల౯ జరించు గజదై ♦ త్యధ్వంసి చందంబున౯

భీమాటోపుఁడు భీమచాందు ధరణీ ♦ భృచ్ఛృంగమందుండి యు
గ్రామోఘప్రదరాళిఁ గూల్చెను విప ♦ క్షారణ్య సత్వంబులన్. 160

గీ॥ అలరి యలరించు నొక్కమా♦ఱా ప్రతాపుఁ! బరుల నొకమాఱు కనుసన్న ♦ భ్రమియఁ జేయు!
విడక యుభయసైన్యముమధ్య ♦ విజయలక్ష్మి యబ్జనాళపుఁదూఁగుటు♦య్యాలనూఁగె!

—*) మ ధ్యా హ్న వ ర్ణ న ము. (*—

శా॥ మెండై యొండలు నిండె; నల్దెసలఁ గ్ర ♦ మ్మెన్ నిప్పులన్ గుప్పు చు
ద్దండ గ్రీష్మసమీరముల్; నిఖిల స ♦ త్వంబుల్ గడున్ డస్సె; బ్ర
హ్మాండంబందుఁ బొగల్ సెగల్ తుటుములై ♦ వ్యాపించె; మధ్యాహ్నమా
ర్తాండుం డుజ్జ్వలకాండుఁడై గగన మ ♦ ధ్యంబందు వెల్గొందఁగన్. 158

ఉ॥ ఆతప నాతపోద్ధతికి ♦ నాయసవర్మములెల్లఁ గ్రాఁగి సం
జాతకృశానుకీలలు భృ ♦ శమ్ముగఁ జిమ్ముటఁ జేసి యోధసం
ఘాతము దేహముల్ బడలి ♦ కల్ గని సేనలు రెండువైపులం
దాతఱి సుంత కన్మొగిచి ♦ నట్టులు కూర్కె నిమేషకాలమున్. 159

సీ॥ తలలపై బొమిడికం ♦ బుల యిన్పరేకుల నలమి దహించు సూ ♦ ర్యాతపాగ్ని!
నలుదెసల మిడుంగు ♦ రులు చిమ్ము రక్తదీర్ఘాక్షులఁ గోపభ ♦ యంకరాగ్ని!
ప్రాభాతసంగర ♦ వ్యాయామమున రేఁగి జగము మ్రింగఁగఁగోరు ♦ జాఠరాగ్ని!
భువనసంతతినెల్లఁ ♦ బొడిపొడిగావించు బహుబృహన్నాళాస్త్ర ♦ భైరవాగ్ని!
గీ॥ యన్నిఁటిని మించి లోకభ ♦ యంకరమయి యతిశయిల్లు బాహుప్రతా♦పాగ్ని! వెలుఁగ
భటులు పంచాగ్ని యోగ భా♦వనల మెదిగి మఱలఁ దలఁపక రనికి ని♦ర్జరులు పొగడ.

—*) మానసింహుఁడు పరంగుల నుసికొల్పి పిరంగులు ప్రేలిపించుట. (*—

చ॥ "ఇరువదిరెండువేల భటు ♦ లెల్లెడ నాలుగులక్ష లున్న మ
మ్మరవఱచేయఁ జొచ్చి రక ♦ టా! గతియే"మని కుంది దక్షిణో
త్తరముల మానసింహుఁడు శ ♦ తఘ్నుల సంతతధార నిప్పులన్
గురిసి విపక్షసైన్యములఁ ♦ గూల్పఁగ నాజ్ఞ యిడెన్ భటాళికిన్. 161

సీ॥ మొగలాయి సేనా స ♦ ముద్రాంతరమునుంచి పొడతెంచు బడబాగ్ని ♦ మూర్తులనఁగ!
రాణా ప్రభంజన ♦ రాజి మొగల్శాఖి నిలువ కూడెము తాళ ♦ ఫలము లనఁగ!

రణదుర్గ వీరశా ♦ ద్రమునఁ జేతికొలంది గుప్పు నిప్పులగొప్ప ♦ కుప్ప లనఁగఁ
దురకదండను తోఁటఁ ♦ దోడిమ యూడుచు దోర్లు పరిపక్వకూష్మాండ♦ఫలము లనఁగ!
గీ॥ సమయమాంత్రికమాళి భూ♦తములఁ దనుప నడుపు రక్తాన్న నిబిడ పిం♦డంబులనఁగ!
నల పరంగులు పెనుపిరం ♦ గులను బేల్ప రాలె జెసలఁ దప్తాయస ♦ గోళతతులు. 162

మ॥ అవి లోకంబులఁ గాల్పఁగాఁ దొడరు బ్ర ♦ హ్మాస్త్రాళినా నిప్పులన్
దివికిన్ జిమ్ముచు వ్రాలి యోధులను ఛే ♦ దింపంగ రాణాచమూ
నివహం బుబ్బట లూఁగి యెత్తువడి భ్రాం ♦ తిన్ జెంది వెల్వెల్లఁబో
యి వితాకొందిన లేఁతమోముల విధం ♦ జేమాచు వాక్రువ్వఁగన్. 163

⊕ మ॥ గుములై నిల్చి గుభా ల్గుభా లని పిరం ♦ గుల్ మ్రోగుటే కాని స
ర్వము నిశ్శబ్దతఁ దాల్చె; యోధతతి చా ♦ వన్ జూడఁగా లేక డెం
దమునన్ గుందుచు చాంపుభ ట్టోక మహా ♦ దంతావళం బెక్కి యు
త్తమ గంభీర మనోజ్ఞ నిశ్చల గళ ♦ ధ్వానంబు శోభిల్లఁగన్, 164

—*) చంద్రభట్టారకుఁడు రాజపుత్రసేనలకు రణోద్రేకముఁ గలిగించుట. (*—

ఉ॥ "ఓయసమాన సాహస స ♦ మున్నత శౌర్య సమగ్రమూర్తులా
రా! యడలంగఁబోకుఁడు పి ♦ రంగుల గుండ్లు! కఖండయుద్ధవి
ద్యాయుతులైన మీకుఁ గర ♦ మందు ధరింపఁగఁ బూలచెండ్లు గా
వే యవి! యొక్కమై దగులుఁ ♦ డీ! పొడిపైపడ సర్వలోకముల్. 165

సీ॥ మొన్నగాఁ జిత్తూరి ♦ మూఁడవ ముట్టడి! పదియునాఱేండ్ల లేఁ ♦ బ్రాయమందె
కరకంకణములు మం ♦ గళవస్త్రములతోడఁ బెండ్లిపీటలనుండి ♦ వెడలి వచ్చి
పుత్త సూర్యద్వార ♦ మున శాత్రవులఁ గూల్చె! భార్య పంద్రెండేండ్ల♦పడుచు రిపులఁ
గుప్పగూరగఁ ద్రుంచెఁ! ♦ గోమలి త్యాగవిక్రమములు సకలలో ♦ కములు మెచ్చె!
గీ॥ నా యరుంధతీదర్శన ♦ మపుడె స్వర్గమునకు నచ్చరల్ కనుసన్న ♦ లను బొనర్చ
వలచు శౌర్యైకధనులు మీ♦కొలమువార! లతుల మతులార! ఖేల్వా భ♦టాళులార!

⊕ In the sacred bardai of the Rajput, we have the bard of our Saxon ancestry; those reciters of warlike poetry of whom Tactus says "With their barbarous strains they influence their minds in the day of battle with a chorus of military virtue."

"Annals of Mewar."

సీ॥ గౌతమగోత్రంబు! ♦ గాధిపురము రాజధాని! యాచార్యుండు ♦ దైత్యగురుఁడు!
వంశంబుకర్త వి ♦ శ్వామిత్రుఁ! డాస్వర్గమర్త్యముల్ మునుపు స్తం ♦ భన మొనర్చె!
బదునాల్గులోకముల్ ♦ పైకి నచ్చిన సుంత కీడెఱుంగనిది రా ♦ ఠోడు కులము!
బిగఁబట్టి తెచ్చి ని♦ల్పినఁ దురుష్కులు మీముఖముఁ జూడ వెఱతురఁ♦ఖ్యాతిగలిగె!
గీ॥ నఖిలభారతవీర మ ♦ హాభవనము గోపురమున నెత్తిన పూర్ణ ♦ కుంభతుల్యుఁ
డగుచు మీతండ్రి జయమల్లు♦యశముఁగాంచె! ద్విణ్మదేభేంద్రసింహ! యో♦తేజసింహ!
సీ॥ సామ్రాజ్యమఖిలంబు ♦ సవతితమ్మునకిచ్చె సంతతత్యాగి యా ♦ చండనృపతి
యా బయానాసీమ ♦ నరుల తలల్ వేలు రాలఁగా విహరించె ♦ రత్నసింగు!
చిత్తూరుకోట డు ♦ స్సినచోట నిలిచి దుర్గారావు ప్రళయకా ♦ ద్రమునఁ బోరె!
నెనిమిదేడుల క్రింద ♦ నీరేడులోకముల్ జయపెట్ట వర్తించె ♦ సాహిదాసు!
ఆ॥ సకల పూజ్యమైన ♦ చండేశు వంశంబు స్వామిభక్తి యుగ్గు ♦ పాలఁ బెఱిఁగె!
నాకులంబు వీరు ♦ లందు నాయకమణి కృష్ణసింహవిభుఁడు ♦ కృష్ణనిభుఁడు. 16
సీ॥ జగదేకమర్ని రీ ♦ క్షుప్రకాశు లటన్నఁ జూపు నూర్లకొలంది ♦ సూర్యకులము!
నిత్యసత్యవ్రత ♦ నిష్ఠాపరు లటన్నఁ జూపు వేలకొలంది ♦ సూర్యకులము!
కండ లొలిచియిచ్చు ♦ ఘనవదాన్యు లటన్నఁ జూపుఁ లక్షకొలంది ♦ సూర్యకులము!
లోకంబులెల్ల గె ♦ ల్చు ధనుర్ధరు లటన్నఁ జూపుఁ గోట్లకొలంది ♦ సూర్యకులము!
గీ॥ క్షోణి వెలయు నసంఖ్యాక♦కులములందు సురలకును సాయమొనరించె♦సూర్యకులము
సూర్యకులము దూరం బుంచి ♦ చూచునెడల నఖిలభువనంబు లంధకా♦రావృతములు
సీ॥ ఇక్ష్వాకు వెటు లోక ♦ హితుఁడు! కాకుత్థ్సత్రిశంకులు మఱి హరి ♦ శ్చంద్రుఁ డెట్టి
వారు! మాధాంత ప్రా ♦ భవ మెంత! నాభాగుఁ డంబరీషభగీర ♦ థాది నృపులు
సామాన్యులే! యిఁక ♦ సగర-దిలీప-రఘుక్షితీశులకీర్తిఁ ♦ గొలువఁ గలమె!
బ్రహ్మాండమంతయుఁ ♦ ద్రాసున నిడిన నిందుల నొక్కఁడొక్కఁడే ♦ తూఁగఁగలఁడు!
గీ! భువనసామ్రాజ్యలక్ష్మి కా ♦ పురముచేయు వజ్రహర్మ్యరాజంబు మీ ♦ భానుకులము
శతశత నమస్కృతులు చేసి ♦ సకలజగము నీపదముఁ గొల్చు టరుదె ప్ర ♦ తాపదేవ!
సీ॥ కాఫరిస్థాన్ ప్రజా ♦ గణము నేఁటికిఁగూడ బప్పరాయుల ఖడ్గ ♦ పటిమఁ బొగడు!
నాఖొరాసాన్ దేశ ♦ మందు ఖోమనసింహు నాణెంబు లింకను ♦ నడచుచుండు!
సమరసింహేంద్రు వి ♦ క్రమగాథలెల్లప్డు ఘోరీజనులు కొడు ♦ కులకుఁ దెలుపు!
గుంభరాణా శౌర్య ♦ జృంభణం బేవేళ దేశదేశములు గీ ♦ ర్తించుచుండు!

గీ॥ భారతీయుల యొడళులఁ ♦ బ్రాణముండ మఱువనేర్తు రె రవివంశ ♦ మహీపు లెపుడు!
ధర్మసంస్థాపనార్థ మే ♦ తత్కాలమున దేవుఁడై పుట్టితి వ్రతాప ♦ దేవ! నీవు. 171

సీ॥ భరతఖండక్షమా ♦ భరము నిజోద్దండ బాహుదండంబున ♦ వఱలఁజేసి
జగమెల్ల జయపెట్ట ♦ శకము నిల్పినమేటి విక్రమాదిత్య పృ ♦ థ్వీవిభుండు!
సతత మింద్రప్రస్థ ♦ సామ్రాజ్యమున సార్వభౌమపరంపరఁ ♦ బొదుకొలిపి
బహుకాల మేలి శా ♦ శ్వతకీర్తిఁ గనిన యనంగపాలాది రా ♦ ట్పుంగవులును!
ఆ॥ సకలసుగుణగణవి ♦ శాలు రే వంశసాగరము గనిన దొడ్డ ♦ కౌస్తుభమ్ము!
❁ లట్టి మేటివంశ ♦ మపకీర్తిఁ బడకుండఁ బోరరయ్య! త్వారు ♦ వీరులార! 172

సీ॥ పావకాన్వయ సంభ ♦ వక్షత్రియులకెల్ల నాధారయష్టి చో ♦ హాణకులంబు!
మున్నెడవ శతాబ్ద ♦ మునఁ దురుష్కులను ఖండించె లక్షులుగ మా ♦ ణిక్యరాయఁ!
డితని యన్నకుమారుఁ ♦ డేఁడేండ్లు లాటుండు దస్యుకోటిని ద్రుంచి ♦ తాను మడిసె!
సకలవీరక్షుపం ♦ చము మాళివెలయు దివ్యజ్యోతి యితఁడను ♦ ఖ్యాతిఁగాంచె!
గీ॥ నతనితండ్రి దూలారావు ♦ యవనవీర వాహినీ వార్థి కుంభసం ♦ భవమహర్షి!
§ మిమ్ముఁ గనినంత జగము కం♦పించుచుండు! బాహుబలులార! చోహాణ♦ప్రభువులార!

❁ If it had to boast only of Vikramaditya, the paramount lord of India, whose era established fifty six years before the Christ, still serves as the grand beacon of Hindu chronology, this alone would entitle the Tuar to the highest rank But it has other claims to respect. Delhi the ancient Indra-prastha, founded by Udisthira and which tradition says, lay waste for eight centuries, was rebuilt and peopled by Anangpal Tuar (A D 792) who was followed by a dynasty of twenty princes which concluded with the name of the founder, Anangapal [1164] when contrary to the Salic Law of the Rajputs he abdicated [having no issue] in favour of his grand child the Choban Prithwi Raj.

"Annals of Mewar."

§ Chohan: This is the most valiant of the Agniculas and it may be asserted, not of them only, but of the whole Rajput race. Actions may be recorded of the greater part of each of the Chateeskula which would yield to none in the ample and varied pages of history. Its branches have maintained all the vigour of the original stem and Haras the Keechees, the Deoras, the Sonegurrahs and others of the twenty four, have their names immortalized in the song of the bard.........There were several princes whose actions emblazon the history of the Chohan. Of these was Manikya Rao who first opposed the progress of the Muhammadan arms. Even the history of the conquerors record that the most

సీ॥ ఆ యనంగు నను౦గు ♦ టాఁడుబిడ్డకొడుకు! కింద్రప్రస్థపురము పు ♦ ణ్యము౹లపంట!
సోమేశు కులవార్ధి ♦ శుభ్రమరీచి! రుక్మాంగర్భ శుక్తి ము ♦ క్తాఫలంబు!
సమరసింహుని స్నేహ ♦ సౌహృదప్రతిమ! పృథామహాదేవి సౌ ♦ దర్యధనము!
కల్యాణు మేనటి ♦ కపు ముద్దుమామ! సంయుక్తా మనోజ్ఞ భా ♦ నూదయంబు!
గీ॥ సమర జయచంద్ర జలద జం♦ఝామరుత్తు! ఘోరి గజ సింహ! మితనిఁబోల్♦వీరు లేరి!
యీచతుర్భుజరాజేంద్రు ♦ నెన్నఁదరమె! పృథ్విరాజై చతుర్భుజుం ♦ డెసఁగెఁగాక.
శా॥ సౌరాష్ట్రంబుననుండి వచ్చుచుఁ దురు ♦ ష్క శ్రేణిఁ జక్కాడుచో
మారాణాలను దొల్తనుండి బలసం ♦ పన్నాన్వయులై కొల్చు దో
స్సారం బెల్ల జగంబున౯ బొగడె! మీ ♦ ఘూలామహావంశ మా
ధార స్తంభము భారతాభ్యుదయ సౌ ♦ ధస్థాయిత౯ నిల్వఁగ౯. 175
శా॥ ఐదారేఁడుల చిన్నకుఱ్ఱలయిన౯ ♦ హర్యక్షశాబంబుల
ట్లాదస్యుప్రకరంబుఁ గూల్చు కులము ♦ ర్యాదల్ వెలుంగ౯ రిపు
చ్ఛేదంబు౯ బొనరించి వారితలల౯ ♦ జెండాడి చెండాడుఁడీ!
యేదీ చూతము మీభుజాబల మహా ♦ హేలా కళా దీధితుల్! 176
ఉ॥ తొమ్మిదినూఱులేండ్లు ధృతి ♦ తో నెలకొల్పు మతాభిమానభా
వమ్మును మాతృభక్తి ఫల ♦ పాకము వమ్మగు వైరి నోర్చు టా
కమ్మునఁ దక్కువైన; నటు ♦ గావున నిష్ఠుర దీక్షఁ బూని శౌ
ర్యమ్మఖిలంబు చూపి రిపు ♦ లందఱ నోంపరె! కీర్తి నింపరే!" 177
మ॥ అని విప్రోత్తముఁ డంబుదస్వనముతో ♦ నందందున౯ నిల్చియుం
డిన యవ్వీరుల వంశగౌరవము వ ♦ ర్ణింప౯ శ్రవఃప్రీతిగా
విని యాద్యంతము సైన్యమంతయు విజృం ♦ భించె౯ సముద్రంబు పొం
గినచందమ్మున భూరి వీర రస సం ♦ కీర్ణ ప్రభావమ్మున౯. 178
ఉ॥ అంతట మానసింహవిభు ♦ నాజ్ఞఁ బరంగులు పెటపిరంగు ల
త్యంతజవంబు రౌద్రమును ♦ దార్కొనఁ ద్రిప్పుచుఁ జెంతనున్న మం

---

obstinate opposition which the arms of Muhammad of Ghazni encountered, was from the prince of Ajmir who forced him to retreat, foiled and disgraced from this celebrated stronghold in his destructive route to Sourashtra.

"Annals of Mewar."

దెంతయుఁ దొంటికన్న నిపు ♦ డిబ్బడి ముబ్బడిగాఁగఁ బ్రేల్వఁ గ
ల్పాంత మహాశనిప్రతతి ♦ య ట్లవి యాత్మబలంబుఁ జూల్పఁగన్, 179
గీ॥ హరుని నయనాగ్నిఁ బొడమి ది♦గంతరములఁ గ్రమ్ము చండాగ్నికణముల♦కరణి యవన
సైనిక ముఖాబ్జ నిర్గత ♦ చంచరీక పటలములు పైన వ్రాలెఁ దు ♦ పాకి గుండ్లు. 180

—*) రాథోడ్తేజసింహుఁడు విజృంభించి పిరంగుల పై కేగుట. (*—

సీ॥ ఆజానుదీర్ఘ బా ♦ హార్గళయుగళంబు సమధికోదాత్త ల ♦ క్షణముఁ దెలుప!
నతనుసింహాసనం ♦ బైన వక్షము మహారాజన్య పట్టభ ♦ ద్రత వెలార్ప!
నరుణరేఖామనో ♦ హర దీర్ఘనేత్రముల్ సతత లక్ష్మీనివా ♦ సతను బెంప!
దర్శనీయంబైన ♦ తనమూర్తి నవకోటి మన్మథసౌందర్య ♦ మహిమ నింప!
గీ॥ నమృతరస మొల్కు మొలకన♦వ్వలరు మోము శతశరచ్చంద్ర సౌభాగ్య♦సరణి గేరఁ!
దన భటుల వీడి హయము ముం ♦ దునకుఁ ద్రిప్పె ధీరలోకైకమౌళి యా♦తేజసింగు.
సీ॥ రణదుర్గ పరమ శౌ ♦ ర్యప్రాభవము మెచ్చి పైఁజల్లు శతపత్ర ♦ పటల మనఁగ
గుహలు మార్మ్రోయంగ ♦ బహుశతఘ్నిక లవిచ్ఛిన్నధారల నగ్నిఁ ♦ జెఱఁగుచుండ
వేదమంత్రముల దీ ♦ వించుచు భూదేవతతి చల్లు మంగళా ♦ క్షతల నడుమఁ
గరములు ముకుళించి ♦ శిర మొకించుక వాల్చి పెండ్లికొడుకు ద్రొక్కు♦వెళ్లినట్లు
గీ॥ గుదియఁ గేడెంబుఁ జేతులఁ ♦ గుదిలపఱచి చిత్రధార నశ్వముఁ బూన్చి ♦ శిరము వంచి
పరమసాహసుఁడగుచుఁ బ ♦ ర్వతము డిగుచుఁ దేజసింగు పిరంగుల ♦ దెసకు దూఁకె.
మ॥ "నిమిషంబున్ నిను వీడి యుండఁగలమే ♦ నీతోడిదే మాకు లో
క"మటంచున్ దమజన్మమాది దృఢదీ ♦ క్షా భక్తులన్ గొల్చు ను
త్తమరాథోడ్కులవీరు లందఱును మొ ♦ త్తంబై నిజాధీశు పా
దములన్ గొల్వఁగ వెంటఁ దూఁకి రరిసం ♦ తానమ్ము చింతింపఁగన్. 183
శా॥ ఆలోకోన్నత శౌర్యసాహస సమ ♦ గ్రాశ్చర్య దృశ్యంబుఁ దా
మాలోకించుచు రెండుపక్షముల వా ♦ "రౌరా! సురల్ గూడ నీ
లీలల్ నేర్తురె! నీసమాను లిలలో ♦ లే" రంచుఁ దద్విక్రమ
శ్రీలన్ బాడిరి తేజసింహునకు "జే! ♦ జే!" యంచుఁ గీర్తించుచున్. 184

—*) రాథోడ్ తేజసింహునకు సలుంబ్రా కృష్ణసింహుఁడు తోడగుట. (*—

శా॥ దూరంబందుననుండి యాకృతులు సం ♦ తోషమ్ముతోఁ జూచి "యా

రా! రాణోన్మణీ! నీబలోద్ధతి ప్రపం ♦ చాతీత! మద్దానికిన్
బారం బున్నదె" యంచు మెచ్చుచు సలుం ♦ ప్రాస్వామి చోండావతుల్
బారై కొల్వ శతఘ్నికాతతిపయిన్ ♦ లంఘించె సింహాకృతిన్. 185

మ॥ తనచేఁ గాలుని దండమంతటి గదా ♦ దండంబు సంధించి భీ
మునిచందంబున గొప్పకన్నుఁగవ ని ♦ ప్పుల్ రాల దుర్దాంతవృ
త్తిని రోషించుచుఁ దేజసింహుఁడును నాం ♦ డిన్ దీర్చి పుణ్యాహవా
చనమున్ జేసె శతఘ్నికాత్రయము పి ♦ ప్పల్ గాఁ బడన్ మోదుచున్. 186

మ॥ ఖరఖడ్గంబునఁ బోర్చుగీసుభటులన్ ♦ ఖండించుచున్ ఘోరము
ద్గరఘాతంబుల నాశతఘ్నులను ప్ర ♦ క్కల్ చేయుచున్ లోకసం
హరణోద్యోగపరాయణుండయిన ఫా ♦ లాక్షుక్రియన్ ధీర సు
స్థిరరౌద్రోద్ధతిఁ దేజసింహుఁడు చరిం ♦ చెన్ శాత్రవుల్ బెగ్గిలన్. 187

❀ మ॥ సునిశాతస్థిరవీరవిక్రమయుతుల్ ♦ చోండావతుల్ వారిప్ర
క్కన రాథోడులు బాహుశక్తి యలరం ♦ గా నా"పహారా"యె డా
రిని నిప్పుల్ దిను గోడిపుంజులటు లు ♦ ద్వృత్తిన్ శతఘ్నిచయం
బును ప్రయ్యల్ పడ మోదసాగిరి గదా ♦ భూరిప్రఘాతంబులన్. 188

చ॥ కెరలుచు వ్రాలుచున్ బుడుత ♦ కీచులఁ గూల్చుచు నాశతఘ్నులన్
జెరచెరలాడి వ్రక్కలుగఁ ♦ జేయుచు దక్షిణ మాదిచేసి యు
త్తరమున కేగు లోకభయ ♦ దవ్రతనిష్ఠుఁడు తేజసింహభూ
వరమణి యుత్తరాయన ది ♦ వాకరుఁబోలె వెలింగె నత్తఱిన్. 189

సీ॥ ఖగరాజు కినిసి ప ♦ న్నగరాజశీర్షముల్ చిదురుపలై వ్రాలంగఁ ♦ జెండినట్లు!
వానకారునఁ గృషీ ♦ వలుఁడు గుద్దలి పట్టి పుట్టలన్నియుఁ దెగఁ ♦ గొట్టినట్లు!
కడురోషమున లోహ ♦ కారుండు మండెడు మూసలన్నియు దుల్ల ♦ నేసినట్లు!

❀ Among exotic birds there can be hardly one better known by report than the strange majestic and fleet footed creature that scorneth the horse and his rider or one that from the earliest times to the present has been oftener more or less fully described. And an adult male (bird ostrich) will stand nearly 8 feet in height and weigh 300 lb. The great mercantile value of ostrich feathers has led to the formation of the numerous "Ostrich-Farms." In favourable localities and with judicious management these establishments are understood to yield very considerable profit. "Encyclopaedia Britannica."

గ్రీష్మవాతము బిట్టు ♦ రేఁగి యారామ జపాపుష్పముల రాల్చి ♦ నైచినట్లు!
గీ॥ దండధర గదాదండ వ్రి ♦ చండ దీర్ఘ దండమున శతఘ్నిసము ♦ దాయ పృథుల
వక్త్రములు వ్రక్కవ్రక్కలై ♦ పడఁగ మోదెఁ దేజసింహుండు క్షాత్రసం♦దీప్తుఁడగుచు
మ॥ వడిమై నిప్పులరేఁటు దాఁటి భువన ♦ వ్రాతంబుపై నెత్తి వ
చ్చెడు వైవస్వతుఁడో యనంగ "బదనూర్ ♦ సింహంబు" రాతోడులె
ల్లెడఁ జుట్టుక్ దనుఁగొల్వఁగా యవన వా ♦ హిన్యగ్రముల్ దాఁకి యొ
క్కడు విక్రాంతి భటాళి మస్తముల ను ♦ గ్గుల్ నూఁకగా దంచినన్; 191

—*) యవనసేనాపతు లొక్కమ్మడి రాజపుత్ర సేనలను దాఁకుట. (*—

ఉ॥ ఆరటమంది సైన్యవిభుఁ ♦ డాసఫుఖానుఁడు, రాయసింహు న
బ్దారహిమానునిన్ సమర ♦ ముష్కరు నాషహబాజుఖానునిన్
జేరఁగఁబిల్చి సైన్యములు ♦ చేరిచి నల్వురు గూడి శౌర్యదు
ర్వారులు రాజపుత్రకుల ♦ పై దొడరన్ నియమంబుచేయుచున్, 192
మ॥ తనకంఖాణహయంబుఁ ద్రిప్పి సముదా ♦ త్తప్రౌఢి నాతేజసిం
గు నెదిర్చెన్; షహబాజుఖాను దవిలెన్ ♦ గ్రోధోద్ధతున్ గృష్ణసిం
హుని; ఖేల్వాపతి దూరమందు సకలం ♦ బూహించి యత్యంతధా
టిని జేరన్జని రాయసింహవిభుఁ బ ♦ ట్టెన్ సైంహికేయుండనన్. 193
మ॥ బదనూర్సింహము సింహవిక్రమమునన్ ♦ బైవచ్చి ఖడ్గద్యుతుల్
చదలన్బర్వఁగ నొక్కమైఁ దగిలె నా ♦ సప్ఖాను; వాఁడంత బె
ట్టిదమౌ కోపముతోడఁ గుంతమును నా ♦ టెన్ దీర్ఘవక్షంబుపై;
నది తుంటల్పడెఁ దేజసింహవిభు ఘో ♦ రాశిప్రయోగంబునన్. 194
మ॥ త్వరమై సాయుధుఁడౌచు వాఁడు బదనూర్ ♦ భర్తన్ సమీపించె; నా
బిరుదుల్ వీరరసాబ్ధివీచికవలెన్ ♦ వీతెంచె నాఖానుపై;
మెఱుపుల్వోలెఁ గృపాణముల్ దిరిగె; గ్ర ♦ మ్మన్ వాజిపై వాజి; యా
పరివేషమ్ముల సూర్యచంద్రులవలెన్ ♦ భాసిల్లి రద్దిర్వురున్. 195
మ॥ కరవాలమ్ములు నాగుపాములవలెన్ ♦ గంఠంబులన్ జుట్టె; ని
ర్వ్యర వ్రేటుల్ మఱి పోటు లిన్నియనుచున్ ♦ రూపింప రాకుండె; భా
స్వరఖడ్గంబునఁ దేజసింహనృపుఁ డా ♦ సప్ఖాను మోదంగఁ, ద
త్తురగం బీల్గినఁ, జెట్టుతోడఁ బడు మ ♦ ర్త్యుం డట్లు వాఁడున్ బడెన్. 196

ఉ॥ ఆరణవీరుఁ డిట్లయిన ♦ నవ్వల దాఁటుచుఁ దేజసింహుఁ డ
బ్బూరహిమానుపైఁ గవిసెఁ; ♦ దోడనె వాఁడును దాఁకె, వారిధిన్
వారిధి దాఁకు నట్లులు; ర ♦ ణంబు క్షణంబున ఘోర మయ్యెఁ; బా
కారి బలాసురుల్ పెనఁగు ♦ నట్టులు పోరఁగసాఁగి రిర్వురున్. 197

ఉ॥ భూరిభుజాప్రభావగుణ ♦ మున్ బ్రకటించుచుఁ దేజసింహుఁ డ
బ్బూరహిమాను ఖడ్గరణ ♦ ధూర్వహశక్తి వెలుంగ, నుగ్రులై
యారణవేది వెల్గెడు మ ♦ హాదహనోగ్రసమగ్రమూర్తులై
పో రొనరించి రిర్వురును ♦ బూర్ణ పరాక్రమ రేఖ యొప్పఁగన్. 198

శా॥ ఔరా! నీదగు సాహసం"బని మనం ♦ బందెంచుచున్ విద్విష
ద్వీరారణ్య దవానలుండు బదనూర్ ♦ పృథ్వీశ్వరుం డశ్వమున్
బ్రేరేపించుచు ముందు దూఁకి తనవై ♦ రిన్ గుఱ్ఱముందుండి దు
ర్వారేభంబు మృణాళమున్ గొనిన రే ♦ వన్ గొంచుఁబోయెన్ వడిన్. 199

ఉ॥ సైంధవుఁడో యనంగ బల ♦ సాహసుఁ డాషహబాజుఖాను ద
ర్పాంధుఁడు త్రోవకడ్డువడ ♦ నాతనిఁ బైకొనెఁ గృష్ణసింహుఁ డా
కంధిని జొచ్చు కుంజరము ♦ కైవడిఁ! దద్బలధాటి వాఁడు వ్రా
లెం ధరపైన దోమయుఁ బ ♦ లెన్ గనుమూసిన యంతలోపలన్. 200

మ॥ పరమోదారుఁడు రాయసింహవిభు ఖే ♦ ల్వాభర్త యా కౌరవే
శ్వరునిన్ దాఁకెడు సాత్యకిన్ బలెఁ గడున్ ♦ సంరంభ మేపార సం
గరరంగంబునఁ దాఁకి యాతని భుజా ♦ గర్వమ్ము వమ్మై చనన్
గరవాలమ్మున వేయ నాతఁ డుఱికెన్ ♦ గాయంబు గాయంబుగాన్. 201

శా॥ ప్రావృట్కాల పయోధర ప్రతతి రే ♦ వన్ రేఁగి రాఠోడు చోం
డావద్వీరు లరాతిసైన్యపటలాం ♦ తర్భాగమున్ జేరి వీ
రావేశమ్మున వైరివీరతతి నం ♦ దందన్ విదారించుచున్
ప్రోవుల్ ప్రోవులు పోసి రెల్లెడ సమి ♦ ద్భూమిన్ శిరశ్శ్రేణులన్. 202

ఉ॥ చండపరాక్రమంబు భుజ ♦ శౌర్యము శోభిలఁ దేజసింహుఁడున్
ఖాండవమున్ దహించెడు ధ ♦ నంజయుఁ బోలె నరాతియోధులన్
మొండుగ శీర్షముల్ తఱిగి ♦ నేలకుఁ గోలకుఁ దెచ్చినంత నా
భండనసీమ మోఁగలులు ♦ పచ్చముపాడుగఁ గూలి రెల్లెడన్. 203

మ॥ పరసేనన్ బదనూరుభర్తయు సలుం ♦ బ్రానేతయున్ జొచ్చి యి
ర్వురు ఖడ్గంబుల కప్డు తీరనిపనిన్ ♦ బుట్టించి! రవ్వారి వీ
రరసోద్రేకమునందుఁ జిక్కి యపుడం ♦ స్త్రామధ్యమున్ జొచ్చి నా
కరణిన్ వైరులు నూర్లు వేలుగను ద్రుం ♦ గన్ సాఁగి రవ్వేళలో. 204

ఉ॥ ఓడలు గుంపుగూడుచు మ ♦ హోదధియందలి నీటిముత్తమున్
వోడన చించుచున్ జవము ♦ తోఁ జనున ట్లరిసేనఁ జొచ్చి చ
క్కాడుచు వార లిర్వురును ♦ నాశ్వికవర్గము గొల్వ సంగర
క్రీడల ద్రేఁగు చూపి విహ ♦ రించిరి శాత్రవ మధ్యసీమలన్. 205

—*) ప్రతాపసింహుని ద్వితీయ యుద్ధము. (*—

మ॥ ద్విసహస్రంబు శిశోదియాభటులు సే ♦ వింపన్ బ్రతాపప్రభుం
డసమాన స్థిర వీర విక్రమ కళా ♦ వ్యాపార మేపార శ
త్రుసమూహంబుల మీఁదికిన్ వెడలి గొం ♦ తుల్ గోసి కోరాడి యు
గ్ర సహస్రాంశుఁడు వోలెఁ దేజము వెలుం ♦ గన్ నిల్చె దుర్వారుఁడై. 206

మ॥ కడుదట్టంబయి యొప్పు చెట్టడవి చీ ♦ కాకై ధరన్ వ్రాల సం
దడిమై దంతిపరంపరల్ గవియు చం ♦ దంబార, రాణాప్రతా
పుఁడు తద్యోధులు వైరిసైన్యము ముఖం ♦ బున్ జీల్చి దోర్దర్ప మే
ర్పడఁ దన్మధ్యమునందు దూఁకి రహితుల్ ♦ ఫాలంగ నల్దిక్కులన్. 207

శా॥ తోడర్మల్లును యుద్ధనైపుణకళా ♦ దోస్సారులౌ యోధులున్
దోడై కొల్వ, శిశోదియాప్రభువరే ♦ ణ్యున్ వీకమై దాఁకి పో
రాడన్ జూచెఁ; బ్రతాపసింహవిభుఁ డు ♦ ద్యద్ధాటిఁ దచ్ఛీర్షమూఁ
టాడన్ ఖడ్గము నెత్తి మోది యరిమ ♦ ధ్యంబందు దూఁకెన్ వడిన్. 208

ఉ॥ రోసమునొంది చుట్టును దు ♦ రుష్కులు కొందఱు కొల్వ, లోకసం
త్రాస విశేషశౌర్యబల ♦ దర్పుఁడు సాగరుఁ డగ్రసోదరున్
డాసెఁ; బ్రతాపుఁ డాతని క్షు ♦ ణంబునఁ గ్రిందికిఁ దెచ్చె; నిట్టి భ
స్మాసురు లట్టి యుగ్రనిట ♦ లాక్షుల చెంగట నిల్వ నేర్తురే! 209

శా॥ దూరంబందుఁ దురుష్కయోధులను సూ ♦ క్ష్మం బోకేర్పడన్ జేర్చి "మీ
కీ రాణా నెదిరించి కూల్చుఁ"డన వా ♦ రెల్లన్ బ్రతాపేంద్రుపై!

బారై దూఁకిరి; కొందఱన్ దునిమి కో ♦ పస్ఫూర్తిమై సూక్తునిన్
జేరన్ బోయి తదీయశీర్షకముఁ జిం ♦ చెన్ రాజమార్తాండుఁడున్. 210

చ॥ జలరుహబాంధవుం డుదయ ♦ శైలము నెక్కినఁ దత్ప్రకాశముల్
నలుదెసలన్ వడిన్ గవియు ♦ లాగు ప్రతాపుఁ డరాతిసైన్యసీ
మల మెలఁగన్ దదీయభట ♦ మండలి చుట్టును జుట్టుకొంచు మో
గలుభట శీర్షకోటి కడి ♦ కండలుగా నిలరాల్చె నయ్యెడన్. 211

సీ॥ అతిపావనంబు హా ♦ రావళీశైలరాజమున హల్దీఘాటు ♦ సవనశాల!
యతులప్రతాప బా ♦ హువీర్యభర యశోధనుఁడు తోడరమల్లు ♦ దక్షుమాని!
యాతని యాజమా ♦ న్యమునఁ జేరి మెలంగు రాజపుత్రకులు ని ♦ ర్జరుల గణము!
వేలకువేలు సే ♦ వించు యావనభటుల్ వ్రేలెడు పొడుగు గ ♦ డ్డాల ఋషులు!
గీ॥ శూరవరులు శిశోదియా ♦ వీరభటులు ప్రమథగణములుగాఁ! బ్రతా ♦ ప ప్రభుండు
ప్రళయ భైరవ విగ్రహ ♦ ప్రాభవమున! నరిచమూతతిఁ జొచ్చి చ ♦ క్కాడె నపుడు.

మ॥ కటకుంబీరపు రాజపుత్రకుల డా ♦ కన్ సైపఁగా లేక యా
కొఱప్రాణంబులతోడ నెల్లెడఁ దురు ♦ ష్కుల్ పాఱఁగాఁజొచ్చి! రా
హరిశౌర్యండు ప్రతాపుఁడున్ యవనసే ♦ నాంతంబుఁ బ్రాపించి శం
ఖరవంబున్ బొనరించె భూధరగుహా ♦ గర్భంబు లూటాడఁగన్. 213

మ॥ ప్రళయాంభోధర గర్జనంబువలెఁ ద ♦ ద్ధ్వానంబు వి శేర న
వ్వల నిల్వంబడు మానసింహవిభు నం ♦ బర్ యోధులున్, జెంత నే
పులి గాండ్రించిన దద్దఱిల్లి హరిణం ♦ బుల్ పాఱుచందాన, ది
క్కులకున్ బాఱఁగఁ జొచ్చి; రెంతభయ మొ ♦ క్కో! యాప్రతాపుండనన్. 214

గీ॥ అంతలోఁ బిక్కనున్నట్టి ♦ యవనసేనఁ జెండుబెండాడి శ్రీకృష్ణ ♦ సింహవిభుఁడు
శంఖనాదంబు విని చాల ♦ సంభ్రమమున స్వామి యొద్దకు మెఱుపట్లు ♦ వచ్చిమ్రాఁకి.

మ॥ "అకటా! యొంటిగ నిట్లు రాఁదగునె! దే ♦ వా! శత్రుమధ్యం బప
యకరస్థానము! వైరిసైన్యము లసం ♦ ఖ్యాకంబుగా నున్నచో
టికి రాఁజెల్లదు! నాదు ప్రార్థనముఁ బా ♦ టింపుం"డటం చొంచుప్రి
కృకుఁ గళ్లెంబును బట్టి యశ్వముఁ దొలం ♦ గన్ ద్రిప్పెఁ గార్యజ్ఞుఁడై. 216

చ॥ పువు వికసించినట్లు మొగ ♦ మున్ జెలున వ్వెలరింపఁగాఁ బ్రతా
పవిభుఁడు "తండ్రి! వీరున క ♦ పాయము లేని స్థలంబులున్నె! యా

హావ మిది; వెన్కఁజూడఁ దగ" ♦ దంచన నంతటఁ దేజసింహుఁడా
యవనులసేనఁ జించుకొని ♦ యుక్కడకుఁ జనుదెంచె సూటిగన్. 217

చ॥ ఒకయెడఁ గృష్ణసింహుఁడు మ ♦ యొక్కయెడన్ బదనూరుభర్త పై
తకము ఖలీనముల్ గొని ప్ర ♦ తాపునిఁ జేర్చిరి తొంటిచోట; దా
ని కపల రెండుసైన్యములు ♦ నింగియు నేలయు రాయునట్టి పో
లిక, నతిరౌద్రఘాటిఁ దవి ♦ లెన్ రణశౌర్య విజృంభణంబునన్. 218

—*) యవనుల వారణబలముతో రాజపుత్రులకైన యుద్ధము. (*—

సీ॥ స్థావరత్వము మాని ♦ జంగమత్వముఁ దాల్చు నంజనాచల సమూ ♦ హము లనంగ!
మొగలాయి వాహినీ ♦ వ్యోమసీమఁ జరించు నీలకాదంబినీ ♦ నివహ మనఁగ!
దళముగా మొలిచి వి ♦ చ్చలవిడిఁ బెఱుగు నుత్తాల తమాల సం ♦ తాన మనఁగ!
మొగలు నదీజలం ♦ బులు తగ్గ వెలిఁదోచు విపులగండోపల ♦ వితతియనఁగ!
గీ॥ యవనసైన్యోత్తర దిశా ము ♦ ఖాగ్రసీమ నిలిచి ఘీంకారముల నింగి ♦ నేలఁ గలిపి
కరిఘటాకోటి కాఱుచీ ♦ కటుల దాటి యరితతులఁ దాఁక వెడలె! భ♦యానకముగ.

సీ॥ కడుఁబదనైయున్న ♦ గన్నెరాకమ్ములఁ దలలలో మెదడు బ్ర ♦ ద్దలుగఁగోసి!
బలమైన కత్తివా ♦ తి లకోరులు నిగుడ్చి దీర్ఘదంతంబులఁ ♦ ద్రెళ్ళవ్రేసి!
నిశితధారల నొప్పు ♦ నెలవంకకోలల శ్రోత్రవృంతములు రా ♦ సులుగఁబోసి!
వాఁడిమి గల పాఱ ♦ వాఁటియలుంగులఁ దుండముల్ మిగులఁ దు ♦ త్తుమురుచేసి!
గీ॥ పలురకంబుల నంపదె ♦ బ్బాటువాన గురిసి కుంభస్థలంబులు ♦ గూలఁద్రోసి!
శరములను 'జిత్తజల్లు'గాఁ ♦ బరపి భీమచాందు భటులు గూల్చిరి దంతి♦సంతతులను.

క॥ బలవంతులైన భిల్లుల యలుగులు మెయి నిండ నాఁటి ♦ యావనగజముల్
వెలిఁగె నొడలెల్ల ముండ్లు పులకెత్తిన యేనుపంది ♦ మూఁక లనంగన్. 221

ఉ॥ బిట్టుగ మావటీంద్రు గజ ♦ బృందములన్ నిశితాంకుశంబులన్
నెట్టుచుఁ బూన్చి రద్రి; కవి ♦ నెమ్మది నెక్కఁగనాఁగె ఘీంకృతుల్
పెట్టుచు; మొగలుల్ కరుల ♦ వీపుననుండి తుపాకిగుండ్లతోఁ
గొట్టిరి; వాని దాకలకుఁ ♦ గొందఱు భిల్లులు కూలి రయ్యెడన్. 222

ఉ॥ దట్టముగాఁగ మూఁగి బల ♦ దర్పులు భిల్లులు ప్రాసముల్ గదా
పట్టిస భిండివాల కర ♦ వాలతతుల్ గొని తుండముల్ తెగన్

గొట్టినఁ గుంజరోత్కరము ♦ కొండలు గూలినయట్లు బిట్టు గీ
పెట్టుచు నేలపై నొఱఁగెఁ ♦ బెంటలు పెంటలు గాఁగ నత్తఱిన్. 224

—*) భీమచాందు యుద్ధము. (*—

సీ॥ వామబాహువు నంటి ♦ వఱలు చాపము, మహోరగరాజ దీర్ఘహా ♦ రంబుగాఁగ!
గడలెల్ల దుర్నిరీ ♦ క్ష్యద్యుతుల్ వెదచల్లు శూలంబు ముమ్మొన ♦ వాలుగాఁగ!
హస్తాగ్రమున దక్షి ♦ ణావర్తశంఖ మ య్యంబుజాసను కపా ♦ లంబుగాఁగ!
గడియమైనను దన్ను ♦ విడక కొల్చెడు భిల్లతతులెల్ల బ్రమథసం ♦ తతులుగాఁగ!
గీ॥ నప్పు డబ్దూర్నబీ తెచ్చు ♦ హస్తిదైత్యు భిల్లపశుపతి గదనెత్తి ♦ పిప్పిసేయ
గాయపడి చెందిరపుఁగొండ ♦ కరణి నదియుఁ గాళ్లు పైకెత్తి పిల్లేరు ♦ గంతునైచె.

ఉ॥ భండనభీముఁ డాశబర ♦ వంశ్యశిఖామణి భీమచాందు దో
ర్దండ గదాభిఘాతముల ♦ దంతిసమూహము కుంభగోళముల్
మెండుగఁ జీల్చివైచుచు వె ♦ లింగెను గండశిలావ్రజంబులన్
బిండిగఁ గొట్టుచుండు నొక ♦ పెద్ద యయోమయ యంత్రమోయనన్. 225
క॥ బరువయిన గదను దాలిచి యరవరలై పడఁగమోద, ♦ నాద్విరదము లే
కరదములై యాపిమ్మట నరదములై కూలె నంగ ♦ లార్పఁగ యవనుల్. 226
మ॥ విబుధేంద్రుండు పవిప్రయోగముల ను ♦ ర్వీధ్రంబులన్ బోలె ని
న్నుబడెన్ ద్రిప్పుచు వ్రేయుచున్ యవనసే ♦ నాలక్ష్మి సింగారపుం
గబరీభారముఁ గోసివైచెనో యనం ♦ గా! దంతిసంతానమున్
శబరస్వామి హరించె దోర్బలకళా ♦ సంరంభ మేపారఁగన్. 227

—*) బుడుతకీచులు పిరంగులను ప్రేల్చుట. (*—

సీ॥ యావన సైన్య దు ♦ గ్ధాబ్ధిఁ ద్రచ్చినఁ బుట్టు కాలకూటానల ♦ జ్వాలలనఁగఁ!
దురకదండను చిల్వ ♦ దొర ఫణంబులఁ దోఁచు మాణిక్యపటలసం ♦ పదలనంగ!
కదనానిలమున మో ♦ గలు సరస్సుననుండి రాలెడు శతపత్ర ♦ రాజియనఁగ!
బహుళ శతఘ్నిప్ర ♦ వాళవల్లుల జాలు గుమురైన ఫగడాల ♦ గుత్తులనఁగఁ!
గీ॥ బరగి తాళ బింబ కపిత్థ ♦ ఫలసమాన నీల భయద తప్తాయస ♦ గోళతతులు
బహుబృహన్నాళికాస్త్రముల్ ♦ పఱఁగఁజేసి బుడుతకీచులు నడిపి ర ♦ బ్బురముదోఁప.

సీ॥ మొగలాయిసైన్య జీ ♦ మూతగర్భమునుండి వెలిజాఱు పిడుగుల ♦ పిండనంగ!
యావనసుభట బా ♦ హాప్రతాపమహాగ్నికడ లేచు నంగార ♦ కణములనఁగ!
రణదుర్గ యురిమి నే ♦ త్రముల రౌద్రము గ్రక్కఁ బొడమిన గొప్ప ని♦ప్పుకలనంగ!
మృత్యుదేవత కోప ♦ మెత్తి తూరుపుపట్టఁ దోతెంచు కొరవుల ♦ తుంటలనఁగ!
గీ॥ నల్లనేరేడుపండ్లంత ♦ లగుచు యవన భటతతులనుండి వెడలు తు ♦ పాకిగుండ్లు
రాలె నీలోత్పలచ్ఛాయ ♦ రాజపుత్ర సైనికులకుఁ గర్ణావతం ♦ సంబులగుచు. 229

క॥ వడివడి నవి తొడరుచుఁ బైఁబడినన్ దడఁబడియు డీలు ♦ పడి యాడిగిలన్
బడి యెత్తువడి బడల్పడి బుడివడి కడుఁజెడియె రాజ ♦ పుత్రుల సేనల్. 230

క॥ పదుగురు పదునేనుగు రిర్వదిగురు నలువదిగురు నఱు ♦ వదిగురు మఱి తొం
బదిగురు నూర్గురు సుభటులు తుదముట్టిరి వేఁడిగుండ్ల ♦ తోరపు జడిసెన్. 231

—*) ఖండేరావు యుద్ధము. (*—

శా॥ చండాగ్నేయ కరాళగోళములు వ ♦ ర్షంబట్లు పైఁజేర, బ్ర
హ్మాండంబంతయుఁ బిండిసేయఁగల దై ♦ ర్యాహార్యులున్, సుంతయున్
గుండెల్ నిల్వక క్రుంగు కష్టదశ, న ♦ క్షుద్రప్రభావాఢ్యుఁడై
ఖండేరావు నిజాప్తయోధు లలరం ♦ గా నశ్వమున్ ద్రిప్పుచున్, 232

క॥ పుష్పసమయావసరమునఁ బుష్పంధయసేన గొలువఁ ♦ బుష్పరథముపై
బుష్పాస్త్రమ్ములఁ జిమ్మెడు పుష్పశరునిమాడ్కి నపుడు ♦ ముందుకుఁ గదిలెన్. 233

చ॥ వెనుక నె రాజపుత్రికుల ♦ వృద్ధపితామహుఁడైన భానుసిం
గు నడిచె; శ్యామసింహుఁడును ♦ గొండవిధంబున వారి వెంబడిన్
జనియెను; రామచంద్రనృప ♦ సత్తముఁ డట్టులె చేరె; ధేలవా
రనృపతి వచ్చి దూఁకెను; జో ♦ రంబడి రయ్యెడఁ జోహణప్రభుల్. 234

ఉ॥ అందఱు ప్రక్కప్రక్కలకు ♦ నా రణరంగమునన్ శతఘ్నికా
బృందము లున్నచోటు విడి ♦ యేగి తుపాకులవారిఁ జేరి యిం
దిందిరరాజిమాడ్కిఁ బర ♦ తెంచి కలంచెడి గుండ్ల కోర్చి వా
రిం దెగవ్రేయసాఁగి! రర ♦ రే! యల వీరుల శౌర్య మెట్టిదో! 235

మ॥ మురువౌ కస్తురి వానలున్ గురియ నా ♦ ప్తుల్ చుట్టునుండన్ వధూ
వరు లూరేగెడు నట్టి మాడ్కిని బ్రతా ♦ పస్వామి సామంతభూ

వరసైన్యంబు తుపాకిగుండ్లను సహిం ♦ పన్గల్గి యానాఁటి సం
గర వైవాహిక మండపంబున వెలుం ♦ గన్ జొచ్చెఁ గేళీగతిన్. 236

మ॥ "యమునంశంబులఁ బుట్టియుండవలె! లే ♦ దా యిట్టి బాహాప్రతా
పము ధైర్యంబు మనుష్యమాత్రుల కెల ♦ ర్పన్ సాధ్యమే!" యంచు ఖా
సిముఖానాది సమస్తయోధులును యో ♦ జింపన్ మొదల్ పెట్టి సై
న్యము లన్నింటిని జేర్చి రొక్కెడ విప ♦ క్షానీకముల్ దాఁకఁగన్. 237

మ॥ నలిగెన్ హైందవసైన్యధాటికిని ప్రా ♦ హ్ణంబందుఁ బౌరుష్కసే
నలు; నా హైందవసేన దస్సె నపరా ♦ హ్ణంబందుఁ బౌరుష్కసే
నల నాళాగ్నుల; కట్టిచో నుభయసై ♦ న్యంబుల్ రణోన్మాద మ
గ్గలమై యొండొరు మీఱఁ బోరు సలుపం ♦ గాఁ బూను టాశ్చర్యమే! 238

సీ॥ శూరాగ్రయాయి ఖం ♦ డేరావు యవనుల నఱఁటిమొక్కలనట్లు ♦ నఱికివైచె;
భానుసింహునిధాటిఁ ♦ బరసేన శిశిరంబునం దాకు రాలెడు ♦ నట్లు రాలె;
సింహశౌర్యుఁడు శ్యామ ♦ సింహభూభృన్మణి చెట్టుకొక్కఁడు పాఱఁ ♦ జేసె రిపుల;
నరిరాజసమవర్తి - యగు మనస్సింహుండు విమతసైన్యము పీన్గు ♦ పెంటచేసె;
గీ॥ మహితయశులు మదన- ♦ మాధవ తుల్యులు ధైర్యరతులు సమర ♦ శౌర్యఘనులు
వెలగపండ్లవోలె ♦ జేడ్లా-కొశేరియా నృపులు రాల్చి రపుడు ♦ రిపుల తలలు. 239

సీ॥ ప్రత్యేక భయదార ♦ వములు శోభిలు రాజపుత్రాశ్వ హేషా స ♦ మూహరుతము!
లహితుల గుండియ ♦ లవియ రేఁగెడు యోధసముదాయ సింహగ ♦ ర్జాస్వనంబు!
పరిపుష్ట పౌరుష్క ♦ భటకపాలములు కత్తులు తాఁకి పగులు ను ♦ ద్ధురరవంబు!
రాజపుత్రుల చమూ ♦ రాజ హస్తాంభోజ భాస్వన్మహాశంఖ ♦ నిస్వనములు!
గీ॥ భటసమూహాట్టహాస శం ♦ భన్నినాద మఖిలదిశలను బగిలించి ♦ యడలు గూర్ప
నతిభయము నొంది మానసిం♦హప్రభుండు 'పద పదం' డని తనమూల ♦ బలము నడిపె.

—*) భానుసింహ - వీరబలుల యుద్ధము. (*—

ఉ॥ వాడినచేనిపైఁ బడెడు ♦ వర్షము నట్టులు మానసింహుఁడున్
దోడయి వచ్చినంత యవ ♦ నుల్ ధృతితోఁ జెలరేఁగి మూఁపులున్
మూఁడయి పొంగ, వీరరస ♦ పూర్ణుఁడు వీరబలుండు యోధులన్
గూడి యెదిర్చె నయ్యహిత ♦ కుంజరసింహము భానుసింహమున్. 241

మ॥ కరవాలంబులు కన్నుఁగోనలు స్ఫులిం ♦ గశ్రేణి నల్దిక్కులన్
బరపన్ భీషణచంద్రహాసరుచు ల ♦ భ్రంబంటి వర్తింప ని
ర్వురు గంధర్వములన్ విచిత్రగతులన్ ♦ బోనిచ్చుచున్ దాఁకి సం
గరమున్ జేసిరి బాహుశౌర్యము సమ ♦ గ్రప్రౌఢి దీపింపఁగన్. 242

మ॥ తన గర్జారవధాటికిన్ దెసలు బ్ర ♦ ద్దల్ బ్రద్దలై పోవ, నూ
తన సంరంభ విజృంభణంబున నమి ♦ త్రశ్రేణి భీతిల్లఁగా
వెనుకన్ జూడక భానుసింహుఁడు రణో ♦ ర్విన్ శాత్రవున్ దాఁకి, యా
తని యశ్వంబు గళంబునన్ దఱిగె ను ♦ ద్యత్తీక్ష్ణఖడ్గధారాహతిన్. 243

ఉ॥ వీరబలుండు వ్రాలి రణ ♦ వీధి మఱొండు హయంబు నెక్కి 'రా
రో! రణవీరులార!' యని ♦ యోధులఁ బిల్వ నరాతివీర సం
హారపరాయణుల్ సుభటు ♦ లట్టులె దూఁకిరి; భానుసింహధా
త్రీరమణుండు వారి నెది ♦ రించె నొకండె పరాక్రమమ్మునన్. 244

క॥ కమలసరోవరమున ద్విరదము విహరించిన విధానఁ ♦ దనివి సనక వి
క్రమరాశి భానుసింహుఁడు సమయించెఁ దురుష్కభటుల ♦ సమరతలమునన్. 245

చ॥ అదిఁగని మానసింహవిభుఁ ♦ డంబరు వీరుల 'భానుసింహుపైఁ
గదిసి రణంబుసేయుఁ' డని ♦ కట్టడసేయఁగ నట్టహాసముల్
పొదలఁగ వారు పైఁబడిరి; ♦ భూరిభుజాబలరేఖ యొప్పఁగాఁ
గదనము చేయఁసాగె లయ ♦ కాలయముండన నాతఁ డుగ్రుఁడై. 246

ఉ॥ క్రూరతురుష్కవీరుఁ డొక ♦ రుం డతనిన్ దరిఁజేరఁ బోయి దు
ర్వారకృపాణ మెత్తి తల ♦ వ్రక్కలుగాఁ బడ మోద, రక్తముల్
వాఱఁగ భానుసింహుఁడును ♦ వ్రాలె ధరిత్రిఁ; దదీయవాజి య
వ్వీరునిపైన నిల్చె నరి ♦ వీరులు పైఁబడకుండఁ గాచుచున్. 247

ఉ॥ అంతట శ్యామసింహుఁడు ర ♦ యమ్మున నచ్చటి కేగుదెంచి జం
భాంతకు నోటువుచ్చి విమ ♦ లామృతభాండముఁ గొన్న యాగరు
త్మంతుఁడు పోలె, వీరబలు ♦ దర్ప మడంచుచు, భానుసింహు సే
నాంతరమందునుండి కొని ♦ యవ్వలి కేఁగె సురక్షితమ్ముగన్. 248

చ॥ "పడెఁ బడె భానుసింహుఁ!" డను ♦ వార్త దవానలమో యనంగ నె
ల్లెడలను నాక్రమింప విని ♦ యూనిన బెబ్బులిమాడ్కి, రామచం

ద్రుఁడు, జయమల్లుసైన్యముల ♦ తో నొనరించు రణంబు వీడుచున్
వడివడి వచ్చె వీరబలు ♦ పై గిరిపైఁబడు వజ్రమో యనన్. 249

—*) రామచంద్రుదేవుని ద్వితీయ యుద్ధము. (*—

ఉ॥ కైటభదైత్యుపై నడచు ♦ కంజదళాయతనేత్రుఁడో యనన్
సూటిగ రామచంద్రనృప ♦ సోముఁడు మొగలువీరయోధులన్
దాటుచు వచ్చి, వీరబలుఁ ♦ దాఁకి తదీయభటాళిఁ జేతులన్
డీట యడంగఁ గంఠములు ♦ ద్రెంచి యనేకులఁ గూల్చె నత్తఱిన్. 250

శా॥ గుల్లల్ గుల్లలు గాఁగఁ గొందఱును, ను ♦ గ్గున్ నూకఁగాఁ గొందఱన్
ద్రెళ్లన్ జేయును, రామచంద్రుఁడును ద్వా ♦ ర్వీరుల్ విజృంభించు ను
ద్యల్లీలల్ గని మానసింహవిభుఁడున్ ♦ దాదవ్ప్యలందున్న య
బ్దుల్లాఖానునిఁ బిల్చి వారిపయికిన్ ♦ బూన్చెన్ మహోగ్రాజికిన్. 251

శా॥ ధీరోదాత్తుఁడు రామచంద్రుఁడును సం ♦ దీప్తానలజ్వాలయై
తౌరుష్కాటవి భస్మసాత్కృతముగా ♦ దర్పించి చెండాడి, యా
శ్రీరామప్రభుఁ డస్త్రధార నసుర ♦ శ్రేణీశిరశ్శ్రేణులన్
నూఱుల్ నూఱులు రాల్చునట్లు రణమం ♦ దున్ రాల్చె మస్తంబులన్. 252

చ॥ అలయక రామచంద్రపతి ♦ యావనసేనల గీటడంచి, చే
తులకసిపోవఁ బోరి బల ♦ ధుర్యుని వీరబలేంద్రుఁ దాఁకి, మం
ట లుమియు ఖడ్గరాజము బె ♦ డంగుగఁ ద్రిప్పుచుఁ, దచ్ఛిరంబు వ్ర
క్కలుగను మోదె! వాఁడు పడఁ ♦ గన్ భటులున్ గొని పోయి రవ్వలన్. 253

మ॥ పొగవోలెన్ దగఁ బాఱి యాన్నృపతి య ♦ బ్దుల్లాచమూనాయకున్
దగిలెన్; వాఁడు పరాక్రమించి, నడగొం ♦ డన్ బోలె వచ్చెన్; మహో
రగమున్ దార్క్ష్యుఁడువోలెఁ బట్టి యిలపై ♦ రాల్పంగఁ, దత్సేనయున్
మొగవిచ్చెన్ గను విచ్చి యంబరువిభుం ♦ డున్ గాంచి శోకింపఁగన్. 254

శా॥ గాసిన్ బెంచుచు రామచంద్రుఁడు తురు ♦ ష్కశ్రేణి ఖండించుచో
ఖాసింఖాను పదాఱువందిభటు లం ♦ గశ్రేణి రక్షింప యు
ద్ధాసక్తుం డయి యాతనిన్ దొడరి యు ♦ ద్యద్ధాటిమై ఖడ్గమున్
వేసెన్; భూపతి దాని రాల్చె నవనిన్ ♦ నిస్త్రింశధారాహతిన్. 255

⊕ ఉ॥ ఆపదు నేడుపుంది యొకఁ ♦ డై పయినం బడి; రంత దోర్బలా
టోపముమై నెదిర్చుచుఁ గ ♦ డుం గడు డస్సియు రామచంద్రధా
త్రీపతియున్ దురుష్కభటు ♦ దెబ్బ గళంబున సోఁకి క్రిందుమీ
దై పడి కూలెఁ; గల్పకమ ♦ హావనిజాతము కూలు చాడ్పునన్. 256

—*) శ్యామసింహాదుల యుద్ధము. (*—

శా॥ ఘూలాపీరుల శ్యామసింహుఁడు తురు ♦ ష్కశ్రేణిపైఁ బూన్చి దా
నాలంబున్ బొనరించి రక్తతతు లే ♦ త్రై పార్చెఁ; దద్ధాటికిన్
రాలెన్ మస్తము లెల్లెడన్; లయసమీ ♦ రమ్ముల్ విజృంభింపఁగాఁ
దాళీపక్వఫలంబులున్ ధరణి మీఁ ♦ దన్ రాలు చందంబునన్. 257

మ॥ పరుషాకారులు, యామ్యకింకరుల శే ♦ వన్ వెల్గు, నాచోహాణుల్
సరసన్ గొల్వఁ గొఠేరియావిభుఁడు, బే ♦ ద్లాభర్తయున్, యావనో
త్కరముల్ భీతిలి నాల్గువైపులఁ జనం ♦ గా, సంగరక్షోణి శౌ
ర్యరసోన్మాదముతోడఁ బోరిరి మృగేం ♦ ద్రారావమున్ జేయుచున్. 258

శా॥ ఆటోపమ్మున రామచంద్రసుతుఁ డా ♦ వ్యాఘ్రంబువోలెన్ నిరా
ఘాటప్రక్రియ వైరిసైన్యమృగసం ♦ ఘాతంబుపై వ్రాలెఁ; ద
ద్ధాటిన్ సైపఁగలేక తుత్తుమురుగాఁ ♦ దందోపతండంబుగా
రోటన్ బెట్టి సడించుమాడ్కి యవనేం ♦ ద్రుల్ స్రుక్కి రవ్వేళలో. 259

చ॥ జలధితరంగమాలికల ♦ చాడ్పున యావనసేన పైఁబడెన్;
జలమున రామచంద్రనృప ♦ సత్తముసూనుఁడు శేషనాగ మ
య్యెలుకలపిండుపైఁబడెడు ♦ నేఁపున వ్రాలుచుఁ బోరుచున్ దురు
ష్కుల తల లేరివైచె, సుమ ♦ గుచ్ఛము లల్లన గిల్లుకైవడిన్. 260

⊕ The exiled prince of Gwalior Ramsah, his son Khandi Rao, with three hundred and fifty of his brave Tuar clan, paid the debt of gratitude with their lives. Since their expulsion by Baber, they had found sanctuary in Mewar whose princes diminished their feeble revenues to maintain invoilable the rights of hospitality. 800 Rupees or £ 100 daily, is the sum recorded for the support of th is prince.

"Annals of Mewar."

మ॥ అతఁడున్ రెండవభైరవుం డనఁగ బా ♦ హాటోపసాహంక్రియా
రతి నుప్పొంగుచు వీరవిక్రమవిహా ♦ రమ్ముల్ పౌనర్వన్ దురు
ష్కృతతుల్ గ్రుగ్గెను; మృత్యుదేవతయు నా ♦ ల్కన్ జాచెనో నా రణ
క్షితియెల్లన్ భటశూన్యమౌచుఁ గనుపిం ♦ చెన్ వాని నల్దిక్కులన్. 261

శా॥ "అండన్ జేరఁగ నీఁడు! తుత్తుమురుసే ♦ యన్ జొచ్చె మమ్మెల్ల! నీ
ఖండేరావు యముండొ! రుద్రుఁడొ! మమున్ ♦ గాపాడి రక్షింపఁగా
రం" డంచున్ యవనుల్ చమూపతుల మొ ♦ ఱ్ఱల్ వెట్టి ప్రార్థింప, ను
గ్రుండై యాజయమల్లు దూఁకె! 'భయమున్ ♦ గోల్పోవుఁ' డం చార్చుచున్. 26

శా॥ చండాటోప మెలర్ప నయ్యెడ ఘోరా ♦ సన్ వీరులున్ వచ్చి యా
ఖండేరాయనిఁ దాఁకి; రాతఁడు భుజా ♦ గర్వంబుమై మార్కొనెన్;
బెండై శౌర్యము, కొంద ఱేఁగిరి రణో ♦ ర్విన్ వీడుచున్; గొంద ఱు
ద్దండస్ఫూర్తి నెదిర్చి, రప్పరశు కుం ♦ తశ్రేణులన్ గ్రుమ్మచున్. 26

చ॥ తడయక రామచంద్రవసు ♦ ధాపతిసూనుఁ డవక్రవిక్రమా
ఢ్యుఁ డయి రణంబు సేయ, నొక ♦ యోధుఁడు ఖడ్గము నెత్తి వేయఁగాఁ
గుడిభుజ మట్టె వ్రీలి బెడఁ ♦ గుం గరవాలము ధాత్రిఁ దుల్లినన్
బోడువుఁ డటంచు వైరు లుర ♦ మున్ బడఁ గ్రుమ్మిరి కుంతసంతతిన్. 26

—§) ఖండేరావు రణరంగమునఁ గూలుట. (§—

సీ॥ గగనహర్మ్యాగ్రభా ♦ గమున నిల్చుట మాని, యిలఁ జేరు చంద్రమః ♦ కళ యనంగ
క్రౌంచభేదనము గా ♦ వించి విశ్రాంతిఁ గూర్చుండెడు షాణ్మాతు ♦ రుం డనంగ
గ్రతువైరి ఫాలనే ♦ త్రజ్వాలలకు సొమ్మసిల్లి కూలెడు మన ♦ సిజుఁ డనంగ!
గల్పాంతపవనసం ♦ ఘర్షణంబున కోర్వ కిల వ్రాలు హేమాద్రి ♦ శృంగ మనఁగ!

గీ॥ నభ్రముననుండి తనదు పు ♦ ణ్యంబుఁ దప్పి నూటి తెగిపడ్డ చక్కని ♦ చుక్క యనఁగ
దనువుఁ దాల్చిన భువనసౌం ♦ దర్య ధనము బవరమందు ఖండేరాయఁ ♦ డవనిఁ గూ

మ॥ వనరాశిన్ జొరఁ బాఱు వాహినులటుల్ ♦ బారై మనస్సింహుఁ డా
తనితోమ్మంత్రు సహోదరుల్ యవనమ ♦ ధ్యంబందుఁ బోరాడఁ జొ
చ్చిన ఝాలాసుభటేంద్రులున్ భటశిర ♦ శ్ఛేదంబు సేయన్, విప
క్షనికాయంబులు దిగ్భ్రమన్ దవిలి వె ♦ న్కన్ జూడఁగా సాఁగినన్, 2

గ్వాలియరీశులున్ దెగిరి; ♦ వ్రాలెను నేలను భానుసింహుఁ; డి
వ్వేళ జయంబు తప్పు; దోక ♦ పెట్టిన వైరులఁ దాఁకి కూల్చుటల్
మేలని మానసింగు నియ ♦ మించెఁ; దురుష్కులు దిక్కులెల్ల గ
గ్గోలుపడంగ నార్చి రిపు ♦ కోటులఁ దాఁకి రవార్యశౌర్యులై. 267

భయద యావనవీర ♦ భటు లారభటులతోఁ బ్రళయకాలపయోద ♦ పటలిమాడ్కిఁ
జెలరేఁగి నాల్గుది ♦ క్కులఁ గ్రమ్మ, దావాగ్ని యలమిన మృగములు ♦ కలఁగినట్లు,
లగ్నివర్షించు గ్రీ ♦ ష్మాతపోద్ధతికిఁ బుష్పవనంబు తలవాల్చి ♦ వాడినట్లు,
వారాశి యుప్పొంగి ♦ మేరమీఱఁగ, నదీ తోయపూరం బెక ♦ దొట్టినట్లు,
రాజపుత్రులు పటుపరా ♦ క్రమసమగ్ర మూర్తులై పోరుచున్నను ♦ మొగలువీర
భటులసంఖ్య హెచ్చౌట నో ♦ ర్వంగలేక బరువుపడిరి కొండలు పైన ♦ వ్రాలి నట్లు.

—*) చంద్రభట్టారకుఁడు యవనులపైఁ గవియుట. (*—

మ॥ అరు లాత్మీయబలంబు నొంపఁ, గవిలో ♦ కైకాగ్రగణ్యుండు స
ద్గురుఁడున్ విప్రుఁడు చాందుభట్టు కర ము ♦ గ్రుండై రణోన్మాద వి
స్ఫురితుండై గజరాజవాహముఁ, గలం ♦ బున్ గైతమున్ వీడుచున్,
గరవాలంబు ధరించి దూఁకెఁ బ్రతిప ♦ క్షచ్ఛేదమున్ జేయఁగన్. 269

చ॥ అనిలజవంబునన్ విఱుగు ♦ నభ్రము లట్టులు, శ్యేనధాటికిన్
వెనుకకుఁ బోవు నవ్విహగ ♦ బృందము నట్టులు, వేఁటకాని ద
ర్శనమున నోడి పర్విడెడు ♦ సత్వము లట్టులు, చాందుభట్టు ఘో
ర నిబిడధాటి బెండువడి ♦ మ్రగ్గిరి మొగలు యుద్ధవీరులున్. 270

సీ॥ కడదాఁకఁగనిన భ ♦ గ్న ప్రాసనివహంబు! ఖండితాలంకార ♦ మండనంబు!
నసమన్వితోరు ప ♦ దార్థసంఘాతంబు! స్ఖలిత వ్యవస్థాక ♦ గణయుతంబు!
దుష్క్రియాకృత శబ్ద ♦ దోషభూయిష్ఠంబు! నపరాసహిష్ణు వా ♦ క్యాన్వితంబు!
నధిక విసంధియు! ♦ నపగత నియతియు! నగణమాన గురు ల ♦ ఘ్వంతరంబు!
గీ॥ నపగత రసావకాశంబు! ♦ నత్యనన్వయక్రమముగాఁగ, యవనసై ♦ న్యంబునెల్ల
సరసకవిలోకపతియయ్యుఁ ♦ జంద్రభట్టు కుకవికావ్యంబుఁబోలె నె ♦ క్కొనఁగఁ జేసె.

మ॥ “పిడుగుంబాటున సైన్యగర్భమున నా ♦ వేశించె నీతండు; చం
పుఁడు పోనీకుఁ” డటంచు నొండొరులు గుం ♦ పుల్ గుంపులై వ్రేలు మో

పెదు సందీయక చుట్టు మూఁగిరి మొగల్ ♦ వీరుల్ తదధ్యక్షు! ల
య్యెడ దేవాసురయుద్ధమట్లు సమరం ♦ బేపారె నత్యుగ్రమై. 272

సీ॥ చంద్రహాసం బెత్తి ♦ జయమల్లు కేడెంబు శీర్షకంబును జించి ♦ చెండి వైవ!
రాయశీలుఁడు సుప ♦ ర్ణప్రాభవుం డౌచుఁ గలవాలఫణిని ద్రవ ♦ కట్లుగఁ జేయ!
సింహశౌర్యుండు ఖా ♦ సింఖాను మున్నున్న పరతెంచి యున్నతా ♦ శ్వంబు నఱుక!
బలివంటప్రోడ య ♦ బ్దాల్లాచమూపతి నెత్తిపై ఖడ్గంబు ♦ నెత్తివేయ!
గీ॥ రాజపుత్రశతాధిక ♦ గ్రంథకర్త చంద్రభట్టారకుఁడు యశ ♦ స్సాంద్రమూర్తి
తల పగిలి యశ్వమునునుండి ♦ తెలివి తప్పి ముందునకు సోలి ధరవ్రాలి ♦ మూర్ఛమునిగె.

చ॥ ఎవని పదాంబుజాతము ల ♦ హీన నృపాలవరేణ్యసేవ్య మా
కవి ధర వ్రాలినన్ మెఱుపు ♦ గ్రక్కన వీచినయట్లు ధేలవా
రవిభుఁడు వచ్చి దూఁకి కరి ♦ రాజు మృగాళముఁబోలె నెత్తి యా
హవతలముందునుండి పడి ♦ నవ్వలఁ జేరిచె నశ్రమంబుగన్. 274

మ॥ 'కవి నిర్యాణమునొందె; మమ్ము నెమరం ♦ గా లేఁ డొరుం' డంచు న
య్యవనుల్ పొంగుచుఁ గేక లార్పులును జే ♦ యన్, దన్మహానాదముల్
దివి మ్రోయంగఁ బ్రతాపభూవిభుఁడు త ♦ త్సేనాధిపుల్ నెమ్మనం
బవియన్ శోకము నొంది కుందిరి దురం ♦ తాయాసభారమ్మునన్. 275

—*) రాఠోడ్ తేజసింహుని మూఁడవ యుద్ధము. (*—

సీ॥ సాగరాంతర నివా ♦ సము మాని ధరణికిఁ బరతెంచు బాడబ ♦ వహ్ని యనఁగ!
నాపరితాపేశ్వరుం ♦ డను గజాసురవైరి ఫాలనేత్రానల ♦ జ్వాల యనఁగ!
సచరాచరప్రపం ♦ చముఁ గూల్పఁ బరతెంచు ప్రళయకాలపరేత ♦ రా జనఁగ!
యవనసేనారణ్య ♦ మలమి భస్మము చేయఁ దవిలెడు నిర్ధూమ ♦ దహనుఁ డనఁగ!
గీ॥ ధరకు డిగి వచ్చు చండమా ♦ ర్తాండుఁ డనఁగ! వైరిగిరికోటిపై వ్రాలు ♦ వజ్రమనఁగ!
భూతలంబు నిర్యవనంబు ♦ చేతు ననుచుఁ దేజసింగు హయంబును ♦ ద్రిప్పి కదలె.

మ॥ తనరాఠోడులు రెండువేల్ భటులు చెం ♦ తన్ గొల్వఁగా సింహగ
ర్జనమున్ జేసి యజాండకర్పరము పి ♦ చ్చల్గాఁ బడన్ దూఁకఁ, ద
ద్ధ్వనియున్ మృత్యువు నట్టహాసమటు శ్రో ♦ త్రద్వంద్వమున్ జీల్ప 'సిం
డెను సూఁతేం ద్లా'ని ప్రీలె మొగలుల గుం ♦ డెల్ తేజసింహున్ గనన్. 277

ఉ॥ మారట రుద్రుఁడై యతఁడ ♦ మందపరాక్రమరేఖ యొప్పఁ గ్రొ
క్కారుమెఱుంగువోలెఁ దుర ♦ గంబు రణాంగణమందుఁ ద్రిప్పి దు
ర్వారజవంబునన్ దలల ♦ పై నడిపించి తురుష్కలోక సం
హార మొనర్పఁగాఁ దొడఁగె ♦ నచ్చటి యందఱు కన్నిరూపులై. 278

మ॥ కృతసర్వాహవసాధనాఢ్యము రణో ♦ ర్వీన్ దేజసింహాగ్నిప
ర్వత ముప్పొంగుచుఁ దన్మహాసలము ప ♦ ర్వీన్ దప్పకో ల్లేసి దు
ష్కసితిఁ దౌరుష్కచమూమహావనము భ ♦ స్మీభూతమై చుట్టునన్
క్షితిపై రాలెను గుప్ప తెప్పలుగ ని ♦ ర్జీవస్థితిన్ గూలుచున్. 279

మ॥ యవనోర్వీరుహకోటిఁ ద్రుంచి ధరపై ♦ వ్యాపింపఁగాఁ జేసి యా
హవసుక్షేత్రము సర్వమున్ జదను సే ♦ యన్ గల్గి దుర్వారసైం
ధవసంఘట్టనతోడ మెత్తఁగను దు ♦ న్నన్ గల్గి రాఠోడు పుం
గవుఁడున్ శత్రుల రక్తధార మడవల్ ♦ గట్టెన్ బ్రతాపోన్నతిన్. 280

గీ॥ అహితులందఱు తనదు సా ♦ హసము మెచ్చ పిసుగ కంతంతకును విజృం♦భించి పొంగి
యాకుగుమి దూసి పోసిన ♦ యట్లు నఱకి వైరిసంహార మొనరించె ♦ వాలుమగఁడు.

మ॥ ఖురసంఘట్టన తాళమానముల ని ♦ గ్గున్ జూప రాఠోడ్భటుల్
తురగవ్రాతముఁ బూన్చి యాప్రళయరు ♦ ద్రుల్వోలెఁ దీంద్రించి యు
ద్ధురతౌరుష్కచమూసమూహములపైఁ ♦ ద్రొక్కించి స్రుక్కింప, న
య్యరులున్ వ్రాలిరి పీన్గుపెంటలుగ హా ♦ హాకారముల్ చేయుచున్. 282

మ॥ తెగియున్నట్టి మనోజ్ఞ హారమున ము ♦ త్తెంబుల్ వలెన్ దిక్కులన్
మొగలుల్ పాఱిరి; మానసింహుఁడు "జయం ♦ బుల్ చేతికిన్ జిక్కచోఁ
వెగఁబాఱన్ దగునయ్య! ధైర్యరమ సం ♦ ధిల్లన్ రిపుశ్రేణిఁ గూ
ల్పఁగఁ బొం" డంచని మందలింప నట ని ♦ ల్వన్ లేక వా రందఱున్, 283

సీ॥ "ప్రళయరుద్రులు గాని ♦ బదనూర్భటులుగారు! తెలియవే రాఠోడు ♦ తేజసింగు!
మృత్యుదేవతకైనఁ ♦ గృప గల్గుఁగాక! చంపినదాఁక నీతండు ♦ విడువఁబోఁడు!
నితనితో మార్కొని ♦ యేన్గుతొండంబంత బుసవచ్చె! నోడళుల ♦ నుసురు లేదు!
గొలుసులఁ గట్టి తో ♦ డ్కొనిపోయినను మోము తేజసింహునిదిక్కు ♦ ద్రిప్పఁబోము!

గీ॥ నిలక తూగాడెఁ గాళ్లు! నీ♦కొలువు చాలుఁ! బ్రాణముండిన లాభముల్ ♦ పడయవచ్చు!
"రాము రాలేము మేము పో♦రంగఁ జాల"మనిన, మానసింహుఁడు దిగు♦లంది నిలిచె.

శా॥ ఆసఫ్‌ఖానుఁడు కొంతసేనఁ గొని డా ♦ యన్ వచ్చె నచ్చోటి; క
ష్టాసక్తిన్ గని మానసింహవిభుఁడున్ ♦ బ్రాణంబుఁ బ్రాపించి పె
ల్లాసల్ బాసలు పెంచి కష్టపడ, నా ♦ యా సైన్యముల్ దైన్యముల్
వాసెన్; డాసిరి తేజసింహు నెదిరిం ♦ పన్ బూని వా రందఱున్. 285

మ॥ చిఱునవ్వాస్య మలంకరింప; రిపులన్ ♦ జేయెత్తి "వేంచేయుఁ డం
దఱు వీరుల్! మిముఁ దాఁకి పోరుటకు నేం ♦ డం బుత్సవం బందె; సు
స్థిరులై పాఱక నిల్వుఁ" డంచు బదనూర్ ♦ సింహంబు పూరించె ని
ష్ఠురశంఖంబు విపక్షకోటిపయి రా ♦ తోడుల్ వడిన్ దాఁకఁగన్. 286

చ॥ ఒకయెడ రెండులక్షలగు ♦ యోధులు గుండెలులేక నిల్వ; నిం
కొకయెడ రెండువేల భటు ♦ లుర్వి వడంకఁగ వారిఁ దాఁకఁగా;
నొకనికి నూఱుమంది భటు ♦ లోడెడి యీ రణరంగవైభవం
బొకవెయికండ్లఁ జూడవలె! ♦ నూఱక వర్ణన చేయు టెట్లగున్. 287

చ॥ ఉదధి తరంగపంక్తులు మ ♦ హోన్నతఘాటిని శైలపార్శ్వమం
దుఁ దగిలి పాయలై విఱిఁగి ♦ తోడనె వెన్కకుఁ బాఱి శాంతమై
పొదలుగతిన్ దురుష్కచము ♦ వుల్ రభసమ్మునఁ దేజసింహుపైఁ
గదిసి తదీయఘాటికిని ♦ గ్రిమ్మఱి వెన్కకు మ్రొగ్గ నయ్యెడన్. 288

మ॥ పురదైత్యేంద్రుల నొంచు రుద్రునివలెన్ ♦ బోనీక యాలోకభీ
కరుఁ డయ్యుగ్రనృసింహమూర్తి యరులన్ ♦ ఖండించి దోర్దర్ప వి
స్ఫురణన్ వెల్గ, రణాంగణం బఖిలమున్ ♦ శూన్యంబుగాఁ దోఁచెఁ; "గు
మ్మరి కేఁడున్; గుదె కొక్కనాఁ" డనెడు సా ♦ మ్యం బొప్ప రూపించుచున్. 289

మ॥ అలఘువ్యోమ ధునీప్రవాహభరమ ♦ ట్లత్యుర్భటిన్ దూఁకు నా
జలపాతం బటు దేజసింహుఁ డతిభీ ♦ ష్మప్రాభవుం డౌచు ముం
గలికిన్ దూఁకఁ; దదీయఘాటి నిలువం ♦ గా లేక సర్వంబు మో
గలుసైన్యంబు దిశాముఖంబులఁ గలం ♦ గన్ బాఱె దైన్యంబునన్. 290

ఉ॥ "ఈ యపమృత్యువున్ దొడరి ♦ యీశ్వరుఁ డైన మనంగలేఁడు! మా
యాయువు గట్టి దాట నొడ ♦ లం దసువుల్ గనఁ గంటి! మింటికిన్
బోయియు నాలుబిడ్డలఁ గ ♦ నుంగొనువారము! వైరి గెల్వ నే
దో యొకదారి చూచుకొను! ♦ మూఱక చంపకు కూటిపేదలన్." 291

మ॥ అనఁగా, నంబరుభర్త యాఱుగుర నై ♦ న్యాధీశులన్ జేర్చి యే
మని తా నాశలు చూపెనో; భటులు తో ♦ డై కొల్వ వారున్ రణో
ద్వాని దూరమ్మునఁ బొంచి పొంచి యనువౌ ♦ వేళన్ వడిన్ దేజసిం
హునిచుట్టున్ వలయాకృతిన్ గవిసి ర ♦ త్యుగ్ర ప్రతాపాఢ్యులై. 292

చ॥ అది గని తేజసింగు ధను ♦ రాకృతి వార్వముఁ ద్రిప్పి, ఖడ్గముల్
చిదియఁ, దురంగమంబులు న ♦ లిన్ బడ, యోధులు డుల్లి కూల, 'స
ర్వదమనుఁ' డంచు నెల్లరును ♦ బల్కఁగ; వైరుల నొక్కఁ డైన దె
బ్బ దిననివాఁడు లేఁ డన న ♦ వార్యబలంబునఁ జేసె యుద్ధమున్. 293

సీ॥ "ఇదె చెంతఁజేరితి ♦ నిపు డైన నెదిరింపుఁ' డని కొందఱను దాఁకి ♦ యసువు లూడ్చి!
"పరువు లెత్తెద రేల! ♦ మరణంబు దప్పునే" యనుచుఁ గొందఱ తల♦లవియ మోది!
"యేది మీవిక్రమం ♦ బిట్టిదేనా" యంచుఁ గొందఱ డాసి ను ♦ గ్గుగను జేసి!
"యొదిగియుండెద రేల ♦ కదిసి రా రం"డని కొందఱ నసిధార ♦ ద్రుంప నేసి!

గీ॥ "మీరు కంపించు టట్లుండ♦మూసాయములు వడఁకెఁ గనుఁ"డంచుఁ గొందఱఁ♦బట్టికూల్చి
మెలఁగె రణమునఁ దేజసిం ♦ గెలుకపిండు నలముకొని పిల్లి చెరలాట ♦ మాడు నట్లు.

సీ॥ ఆననేందువు దర ♦ హాసచంద్రికలీనఁ జని రాయశీలు వ ♦ క్షమ్ముఁ గ్రుమ్మె;
నొయ్యారమునఁ బోయి ♦ యోరచూపునఁ జూచి జయమల్లు నశ్వంబు ♦ సంహరించె;
నిలిచి నట్టులె నిల్చి ♦ చెలరేఁగి ముందేఁగి వీరబలేంద్రు ను ♦ ర్వీఁబడ మోదె;
నొర ఖడ్గ ముంచి య ♦ త్యుల్లాసమునఁ జేయి సాచి ఖాసింఖానుఁ ♦ జక్కఁడంచెఁ;

గీ॥ కరయుగంబున ఖడ్గయు ♦ గంబుఁ దాల్చి, చనుచు నడికె నబ్దుల్లా భు ♦ జద్వయంబు
మీస మొత్తి యాసఫ్ఖాను ♦ మేను చించెఁ! దేజసింగు ప్రతాప సం♦దీప్తుఁ డగుచు.

మ॥ కడురక్తిన్ జయలక్ష్మియున్ వధువు, మో ♦ గల్ఫీరు లాదేవి సం
దడిమైఁ గొల్చెడు చుట్టపక్కములు, యు ♦ ద్ధంబున్ వివాహంబుగా,
బెడగున్ గత్తుల పూలమాలలు శుభా ♦ ప్తిన్ గూర్చుచున్ దేజసిం
హుఁడు డేగాటల నాడు పెండ్లికొడు క ♦ ట్లొప్పాఱె నవ్వేళలో. 296

గీ॥ దేవ తిర్యఙ్మనుష్యులఁ ♦ దేజసింహు నట్టి వీరుండు లేఁ డని ♦ యంద ఱనఁగ
సమర మొనరించె; శాత్రవుల్ ♦ సమసి! రపుడు శిశిరమున నాకు రాలెడు♦ చెలువుదోఁచె.

ఉ॥ పోఁడిమిమీఱ నార్వురు చ ♦ మూపతులున్ భటు లెంతకాల ము
ల్లాడినఁ దేజసింహుఁ డిసు ♦ మంత కలంగుటగాని వాజి తూ

గాడుటగాని, కత్తి కర ♦ మందుఁ జలించుట గాని లేద; క్రొ
వ్వాఁడిమితోఁ దురుష్కభట ♦ భంజనముఁ బొనరించె నుగ్రుఁడై. 298

మ॥ కదనక్షోణిని మానసింహుఁ డట వె ♦ న్కన్ వెన్కనే పొంచి సా
గి దరిన్ జేరుచు జోడుగుండుల తుపా ♦ కిన్ బ్రేల్పఁగా వర్మమున్
జిదుగన్, వెన్ను నగల్చి వక్షమున దూ ♦ సెన్ గుండు; లాదెబ్బతోఁ
జదియన్ మోదెను తేజసిం గతని దో ♦ స్స్తంభంబు బెంకై చెడన్. 299

—*) రాథోడ్ తేజసింహుని నిర్యాణము. (*—

సీ॥ గిరిభేదనము చేయు ♦ తటి నొక్కచో శ్రాంతిఁ బడయు దైవతచక్ర ♦ వర్తి యనఁగ!
గగనహర్మ్యాగ్రభా ♦ గ విహారమును మాని ధరఁజేరు చండమా ♦ ర్తాండుఁ డనఁగ!
దివి నేగువేళఁ గ్రిం ♦ దికి విమానము జారి పడిన ఖేచరసార్వ ♦ భౌముఁ డనఁగ!
భువనముల్ గంపిల్ల ♦ మ్రోఁగి యాఁగిన ప్రతాపాబ్జాక్షు పాంచజ ♦ న్యం బనంగ!
గీ॥ నంతదాఁకను మొగలుసే ♦ నాబ్ధి యింకఁ బరమవీర్యంబున జ్వలించు ♦ బాడబాగ్ని!
దేజసిం గశ్వముననుండి ♦ త్రెళ్లి పడియె 'నోజగద్గురు! త్రిజగద్గు ♦ రూ!' యటంచు.

శా॥ ఆరాథోడ్భువనప్రతాపతపనుం ♦ డ స్తంగతుం డై చనన్
భేరీనాదము బొబ్బ లార్పులును శో ♦ భిల్లెన్ మొగల్ సేన; శో
కారావంబుల రాజపుత్రకుల సై ♦ న్యం బాతయున్ గ్రుక్కి ని
స్సారంబై స్పృహ తప్పి జీవకళ లే ♦ శంబైనఁ గన్పింపమిన్. 301

—*) ప్రతాపసింహుఁడు విజృంభించి యవనసైన్యముఁ జొచ్చుట. (*—

సీ॥ హారావళీపర్వ ♦ తాంతరమందుండి వచ్చు కేసరిసార్వ ♦ భౌముఁ డనఁగ!
యావనభువనసం ♦ హారంబు గావింప నెత్తిపైఁబడు పెను ♦ మిత్తి యనఁగ!
జగము లన్నిఁటిని ధ్వం ♦ సం బొనర్పఁగ రెచ్చి పరతెంచు లయకాల ♦ భర్గుఁ డనఁగ!
గల్పాంతమున జగ ♦ ద్గణము దుమ్ముగఁజిమ్ము సప్తప్రభంజనో ♦ చ్ఛలన మనఁగ!
గీ॥ దేజసింహుని మృతికి నా ♦ ర్తిని వహించి "యవనసైన్యాంబునిధి మదీ ♦ యాస్త్రబాడ
బానలవ్యాప్తి నింకింతు" ♦ నని ప్రతాపవిభుఁ డరాతులపై విజృం ♦ భించె నపుడు.

సీ॥ ముక్కు తోడరమల్లు ♦ భూరిసైన్యం; బసఫ్ఖాను ఖాసింఖాను ♦ కన్నుఁగవయుఁ;
గంఠ మబ్దుల్లాయుఁ; ♦ గడుపున జయమల్ల రాయశీలుల ♦ భట వ్రాతములును;

పాదంబులను వీర ♦ బల-రాయసింహుల సైన్యంబు; రెండవ ♦ కుంభులందు
షాబాజుఖాన్‌చమూ ♦ సమితి యబ్దూరహిమానుసేనాపరం ♦ పరలు వెరసి;
॥ యంబరీశుండు పుచ్ఛంబు ♦ నందు నిలిచి; గారుడవ్యూహ మొనరింపఁ ♦ గాఁ బ్రతాప
విభుఁడు సామంతులందఱు ♦ విడక కొలువ, దస్యుకోటి దండవ్యూహ♦ధాటిఁ దగిలె.

మ॥ ఉరగాధీశు సహస్రజిహ్విక లటం ♦ చూహింప దోర్దర్పదు
ర్భరులై యొప్పు శిశోదియాసుభటు లా ♦ రాణాపిఱుందన్ భయం
కర నిస్త్రింశకఠోరధార నిగుడం ♦ గా, గండభేరుండముల్
హరిణవ్రాతము నట్లు చెండిరి విప ♦ క్షానీక మత్యుద్ధతిన్. 304

శా॥ లోకమ్ముల్ పొడిగాఁగఁ దాండవకళల్ ♦ దోలాడ నర్తించు నా
శ్రీకంఠున్ బురుడించు రౌద్రరసమూ ♦ ర్తిప్రాభవం బొప్పఁ బ
ట్టాకత్తిన్ గొని యాపరితాపుఁ డరికం ♦ ఠంబుల్ విదారించుచున్
జీకాకై పడఁ జేసె; మొగలుచమూ ♦ శ్రేణిన్ సమీకస్థలిన్. 305

మ॥ క్రమమై హాస్త్రము లట్టి లేచుటయు, ఖ ♦ డ్గవ్రాతముల్ కాంతిపూ
రములన్ బెల్లుగఁ గ్రమ్ముటల్, భటుల మూ ♦ ర్ధమ్ముల్ వడిన్ వ్రేలి ర
క్తములన్ బైకెగఁజిమ్ముటల్, యవనయో ♦ ధవ్రాతముల్ గూలి ప్రా
ణము గోల్పోవుట తప్ప వేఱెదియుఁ గా ♦ నరాదు నల్వంకలన్. 306

మ॥ తమవ్యూహంబు చొరన్ బడన్ యవనయో ♦ ధశ్రేష్ఠు లిర్వంకలన్
గుములై పైఁబడఁగాఁ, బిపీలికములున్ ♦ గుంపౌచుఁ బై కెక్కు స
శ్రమమై పాఱు భుజంగరాట్సదృశమా ♦ రాణాచమూదండ మా
ర! మహావేగముతోఁ దురుష్కభటగ ♦ ర్భంబందు దూరెన్ వడిన్.! 307

మ॥ శతధా ఖండము లౌచు రాలె సమర ♦ క్ష్మామధ్యమందున్, విశీ
ర్ణ తనుత్రాణచయంబులున్, దళిత కుం ♦ తశ్రేణు, లాపై విలుం
ఠిత కంఠంబులు; భగ్న ఖడ్గములు; కుం ♦ ఠీభూత ఛేరుల్; నిపా
తిత కేతువ్రజముల్; విఖండిత గదా ♦ దీవ్యన్మహాదండముల్. 308

చ॥ తడయక వైరిశీర్షములు ♦ తాళఫలంబులువోలె డుల్లఁగన్
బొడువఁగ నమ్మహాపురుష ♦ మూర్తికె చెల్లును; శాత్రవాశ్వముల్
వడిఁ దనుఁ గాంచి భీతిగొని ♦ పాఱఁగ వల్గితధార నెత్తి వ
చ్చెడు పని చైతకంబునకె ♦ చెల్లు ననంగ మెలంగి రిర్వురున్. 30

ఉ॥ అప్రతిమాన సాహసము ♦ హాబలవిక్రముఁ డైన రాజపు
త్రప్రభుఁ డాప్రతాపుఁడును ♦ దస్యుసమూహములన్ వధించి; బ్ర
హ్మప్రళయంబు చేసె; సమ ♦ రాంగణమున్ విడి యంబరీశు నై
న్యప్రతతుల్ గలంగుచు భ ♦ యావిలచిత్తతఁ బాఱె దిక్కులన్. 310

—*) ప్రతాపసింహుఁడు మానసింహ-సలీములఁ దగులుట. (*—

⊕ గీ॥ పూచి పట్టిన నడగొండ ♦ పోల్కిఁ దనరి; పట్టు బంగారు జిలుగుటం♦బారి నెసఁగి
"పంచమంగళ" గజరాజు ♦ వఱలె; నందు మానసింహ-సలీములు ♦ గానఁ బడిరి,

గీ॥ తెఱలి తీవ్రక్రుధాశోణ ♦ దృగ్యుగంబుఁ బఱపి; యశ్వముఁ గొల్లలఁ ♦ బైఁ గవించి;
యుగ్రసింహంబు వేదండ ♦ యుగమునట్లు బల్లె మెత్తి ప్రతాపుఁ డ ♦ వ్వారిఁ బోదిచె.

సీ॥ రౌద్రరసారూఢి ♦ శ్రవణముల్ రిక్కించి వీఁపున నున్న ప్ర ♦ తాపుతోడ
నుఱికి; ముందరికాళ్ళు ♦ లున్నతంబుగ నెత్తి; యువరాజమానసిం ♦ హుల గజంబు
దంతద్వయంబుపైఁ ♦ దగ మోపి భయదహేషలఁ జేసి దర్పించి ♦ చైతకంబు
నిలిచె; నాపంచమం ♦ గళము తద్ఘాటికి వెఱచి తొండముఁ దల ♦ విసరుకొనుచు

గీ॥ వెనుక కొక్కుమ్మడిగఁ బాఱెఁ♦బృథివియదురఁ; గజగమనఘాటి గండంబు♦గడచి పోయి
మానసింహ-సలీములు ♦ మనఁ గలిగిరి; మావటులు మాత్ర మిరువురు ♦ మడిసి రపుడు

సీ॥ కను లున్న భాగ్య మీ ♦ తని యమానుషశౌర్యరేఖఁ గంటి మటంచు ♦ రెండుపక్ష
ముల భటుఁ లని మాని ♦ నిలిచి; రబ్బురహిమాను నిల్వెల్ల వి ♦ స్మయము గదురఁ

⊕ In vain he (Pratap) strained every nerve to encounter Raja Mann. but though denied the luxury of revenge, on his Kajput foe, he made good a passage to where Selim commanded. His guards fell before Pratap, and but for the steel plates which defended his howdah, the lance of the Rajput would have deprived Akbar, of his heir- His steed the gallant Chytuc, nobly seconded his lord and is represented in all the historical drawings of this battle, with one foot raised upon the elephant of the Mogul, while his rider has his lance propelled against his foe. The conductor destitute of the means of defence was slain. When the infuriated animal, now without control, carried oft Selim. On this spot the carnage was immense, the Moguls eager to defend Selim, the hordes of Mewar to second their Prince who had already received seven wounds. Marked by the Royal umbrella, which he would not lay aside and which collected the might of the enemy against him, Pratap was thrice rescued from amidst the foe.

"Annals of Mewar."

"బదునాల్గు భువనముల్ ♦ వెదకిన రాజపుత్రకులట్టి విక్రమ ♦ రాసు లుండ!
రిట్టి పూజ్యులఁ బట్టి ♦ హింసించు మామొగల్ జాతులు పరమదు ♦ ర్జాతులగుతఁ!
గీ॥ దనువునను జీవ ముండెడు ♦ దాఁక, వారి చరణసేవ చేయుదుఁ గాని!♦మఱచి తప్పి
యైన, నిసుమంత యపకార ♦ మాచరింప" నని ప్రతిన చేసి తనఖడ్గ ♦ మవని వైచె.
మ॥ తనచే నున్న రవిధ్వజంబుఁ గని "యీ ♦ తండే ప్రతాపేశ్వరుం"
డని మోగల్‌భటకోటి చుట్టుకొని ఖ ♦ డ్గాసికకుంతాది సా
ధనముల్ వైచిరి; కాని యాతఁ డణుమా ♦ త్రన్ వెన్కకున్ బోక, కే
తనముల్ వీడక, పోరుచుండె నరిసం ♦ తానంబు ఖండించుచున్. 315
సీ॥ అరి వీఁడు, వీఁడాప్తుఁ ♦ డనరాక సంకులరణ మయ్యె; రాణా స ♦ రాతికోటి
మట్టడించెను; రాజ ♦ పుత్రవీరులు క్షీణబలులౌట మేవాడ ♦ భానుని గతి
సందిగ్ధముగఁదోఁచె; ♦ మందేహగణముతో రణమున రక్తధా ♦ రలను దోఁగు
తపనునిమాడ్కిఁ బ్ర ♦ తాపప్రభుండు గాయములతో రక్తసి ♦ క్తాంగుఁ డయ్యె!
గీ॥ విరియఁ బూచిన కింశుక ♦ తరువువోలె వెలుఁగుచుండియుఁ గడు విజృం ♦ భించి వైరి
భటుల శిరములు చిదురుపలై ♦ వసుధ రాల, నతఁడు రణ మొనరించె భ ♦ యంకరముగ.
సీ॥ వెనుకు ముందులు చూచు♦కొనక, యూపిరి పుచ్చుకొనక, యాలోచించు♦కొనక, వీరు
వా రనుకొనక, క ♦ న్పడువారలను బట్టి చంపు నా సంకుల ♦ సమరమందు,
❀ నాసపుఖానుతో ♦ నాబదోనియు "మనప్రక్క, వైరులప్రక్క, ♦ రాజపుత్రు
లుందురుగా; వీరి♦యందు శాత్రవు లంచు హితు లంచు మీ రెట్టు ♦ లెఱుఁగుచుందు"
గీ॥ రన, నసఫ్‌ఖాను "కన్మూసి ♦ కొనుచుఁ జీల్చి వేయుదుము; రాజపుత్రులు♦విమతులైన
విహితులైన యావనమత♦ద్వేషు లగుట నం దెవరు నీల్గినను మేలె"♦యనుచుఁ దెలిపె.
సీ॥ తమరాజరాజు ర ♦ క్తము గన్నడ శిశోదియావీరులును సలుం ♦ బ్రాధిపతియు,
శ్యామసింహాదులు ♦ సంవర్త సమవర్తిమూర్తులై యరిగళం ♦ బులను జీల్చ;
రపుడు మనసింహుఁ ♦ డాప్రతాపేంద్రుని యడుగులు మ్రొక్కి సూ ♦ ర్యధ్వజంబు
పెఱికి కొంపోకదూర ♦ మరిగె; నెచ్చట రవిధ్వజ మున్న నచటఁ బ్ర ♦ తాపుఁడుండు

❀ At one stage in the fierce struggle Badouni asked Asaf-Khan how he could distinguish between the friendly and the enemy Rajaputs and was assured in reply that he could not do wrong if he shot, as sportsmen say "into the brown" because, as the commander cynically observed 'On whichever side they may be killed it ,will be a gain to Islam.' " Akbar the Great Mogul "

సీ॥ ననుచుఁ జెక్కు-రుయవను లం♦దరిగి;రంత,దురము భర మయ్యె;భటులతోఁ♦దొమ్మిదిగురు
§ సోదరులతో మనసింహుఁ ♦ డాదినంబు స్వర్గమున కేఁగి చెల్లించె ♦ స్వామిభక్తి! 318

మ॥ అవనిన్ వ్రాలఁగ ఝేలవారనర పా ♦ లాధీశుఁ, డుద్యత్ప్రతా
పవికాసంబునఁ జెల్లరేఁగుచుఁ బ్రతా ♦ పస్వామి రోషించి శా
త్రవవిచ్ఛేదము చేయఁ జొచ్చెను సలుం ♦ బ్రాభక్తతోఁ డాచు నా
హవరంగంబున వైరి వీరభటళీ ♦ శ్లాళిన్ విదారింపఁగన్. 319

⊛ గీ॥ బల్లెమది మూఁడుచోట్లఁ,దు♦పాకియొక్క-చోటఁ,జంద్రహాసము మూఁడు♦చోటులందు
దాఁకి రక్తము లురలఁ బ్ర ♦ తాపదేవుఁ డొప్పె నంగారవల్లరి ♦ యో యనంగ!

ఉ॥ తూములనుండి ధార లయి ♦ తోయము దూఁకెడు నట్లు; భీప్రదం
బై మెయినుండి తొమ్మిదియు ♦ నజ్వది గాయములందు నెత్తురుల్
భీమముగాఁగ దూఁక, రిపు ♦ వీరహయాళి భయంబు నొంది ది
క్సీమలఁ బాఱఁ, జైతకము ♦ సింహముమాడ్కిఁ జెలంగె నయ్యనిన్. 321

మ॥ "వినా! నేఁ డీమొగలాయివీరుల తలల్ ♦ ఛేదింతు; నిందుండి రా!"
నని జృంభించుచు వైరిఁ గూల్చెడు ప్రతా ♦ పాధీశు నర్థించి ప్రా
ర్థనముల్ సేసియు విన్నవించియు సలుం ♦ బ్రా భిల్లలోకేంద్రు లా
తనిఁ దోడ్తెచ్చిరి శత్రువీరభట మ ♦ ధ్యంబందుఁ దప్పించుచున్. 322

మ॥ తనవంశంబునఁ బుట్టి స్వచ్ఛమగు స్వా ♦ తంత్ర్యంబుఁ గాంక్షించి యా
వనసైన్యంబును జించి చెందుచుఁ బ్రతా ♦ పప్రాభవుండౌ ప్రతా
పునకున్ గల్గఁగనున్న క్లేశము లవం ♦ బున్ జూడఁగా నోడి క్రుం
కె ననంగా రవి పశ్చిమాంబుధి మునిం ♦ గెన్ రక్తకాంతిచ్ఛటన్. 323

---

§ Manah seized upon the insignia of Mewar and rearing the golden Sun over his own head, made good his way to an intricate position drawing after him the brunt of the battle, while his prince was forced from the field. With all his brave vassals, the noble Jhala fell and in remembrance of the deed his descendants have, since the day of Huldighat, borne the regal ensigns of Mewar and enjoyed the right hand of her princes.

"Annals of Mewar."

⊛ Three from the spear, one shot, and three by the sword.

"Annals of Mewar."

సీ॥ ఆనాఁడు రణరంగ ♦ మందుఁ గూడిన ప్రతాపప్రభుసుభటులి ♦ ర్వదియు రెండు
§ వేలలో నెనిమిది ♦ వేల్మంది బ్రదికి; రాతని బంధు లైదువం ♦ దలు మడిసిరి;
త్వారువీరులు మూఁడు ♦ వంద లేఁబదిమంది పడి; రౌశ్యాకకులంబు ♦ వందలుగను
భటులఁ గోల్పడియె; యా ♦ వనపక్షమందుఁ దొంబదివేలు వ్రాలి ర♦క్కడనమందు;
గీ॥ మూఁడులక్షల కెక్కుడై ♦ మొగలుభటులు మనినవారెల్ల గాయముల్ ♦ దినినవారె;
శతురిలందాఁక నోపక ♦ సైన్యమెల్ల నిలిచె బెగడంది నింగిఁ జా♦మ్ములు నిగుడ్చి,

—*) కృష్ణసింహుఁడు యుద్ధమునుండి వెడలిపొమ్మని ప్రతాపసింహు నర్థించుట. (*—

మ॥ పరమోదారుఁ బ్రతాపుఁ గన్గొని సలుం ♦ బ్రాభర్త "యెల్లప్పు డిం
తరుదై నీముఖచంద్రునిన్ దవిలి లో ♦ కాహ్లాదముల్ బెంచు నా
దరహాసాంకుర మెందు డాఁగె! నిటు చిం ♦ తన్ గుంద నేలా! సురే
శ్వరుఁడున్ గాలము దప్పనొక్కకరణిన్ ♦ వర్తించుటల్ వింతయే! 325

సీ॥ "ఏకలింగేశ్వరుఁ ♦ డిచ్చిన దానితో నేవేళఁ దృప్తి వ ♦ హించు టొప్పు;
సాధనసంపత్తి ♦ చాలమి విజయ మొందఁగలేక పోయియుం ♦ డంగవచ్చుఁ;
బరిభూతి యనినంతఁ ♦ బ్రళయమంచుఁ దలంప; మపజయంబున సత్య♦మతిశయిల్లు;
నీపూట కిది చాలు; ♦ రేపు మరల వచ్చి భువనముల్ కీర్తింపఁ ♦ బో రొనర్త;
గీ॥ మెంతకాల మజేయ మై ♦ యెసఁగి ధర్మ మహిమ స్వాతంత్ర్యదీక్షయు ♦ మనల విడువ
వంతకాలము శాత్రవు ♦ లంగుళంబు మేర యైనను గదలింప ♦ లేరు మనల. 326

చ॥ ఇదియుఁ బ్రదోషకాల; మిపు ♦ డెట్లును యుద్ధము నిల్పె; నింకఁ జే
యఁ దగిన దేది కన్పడదు; ♦ హాయిగఁ గొండను దాఁటి పొమ్ము; నేఁ
డుదిమొద లీచమూతతులఁ ♦ దోడ్కొని నీపదముల్ భజింపఁగా
నుదయమె వత్తు; నొండుగతి ♦ నుల్లమునన్ దలపోయ కేఁగుమీ!" 327

మ॥ అనఁ "దండ్రీ! నను నమ్మి కొల్వఁగల సే ♦ నాధీశ్వరుల్ వ్రాలి కూ
లిన నీచీఁకటిఁ ద్రోసి నే నెటుల హా ♦ ల్దీఘాటు వీడంగ నే

---

§ But the desperate valour on the part of Rana Pratap was unavailing against such a force with numerous field artillery and dromedary corps mounting swivels and out of twenty two thousand Rajputs assembled that day for the defence of Huldighat, only eight thousand quitted the field alive.

" Annals of Mewar "

ర్తును! మేవాడ్భటశౌర్యలక్ష్మి రణమం ♦ దుఁ దుమ్ము పా లయ్యె! నే
ననిఁ గావించెద; శత్రులఁ దునిమెదఁ; ♦ బ్రాణంబు లర్పించెదఁ.

మ॥ "గురులున్ మాన్యులు చుట్ట-పక్క-ములు నా ♦ కుఁ గూర్చు సామంతభూ
వరు లీలోకమునందు నాకుఁగల సం ♦ బంధుల్ భుజావీర్యవి
స్ఫురణన్ బోరుచు వారి వారి పొడుగుఁ ♦ క్షోణీస్థలిఁ గొల్చి పం
డిరి; వీరందఱ వీడి దొంగఁబలె నొం ♦ టిఁ బోవఁ గాల్లాడునే!

మ॥ ఒడలం దూపిరి యాడుసంతకు రణో ♦ ద్యోగంబునందుంచి నా
యడుగుల్ వెన్క-కు రావు; సుంతయు శరీ ♦ రాయాసముఁ దోఁప దీ
కడ; రే యైన దివంబ యైన, నొకఁడై ♦ కన్పట్టుఁ; బూర్వాద్రి సూ
ర్యుఁడు దోతెంచెడుదాఁక శాత్రవుల ♦ నోర్తుఁ; గూర్తుఁ గీర్తిచ్ఛటల్."

సీ॥ అని ప్రతాపుఁడు పల్క- ♦ విని భీమచాంద "భారతఖండ చండమా ♦ ర్తాండ
యని యొనర్పంగలే ♦ వనికాదు; భీతిల్లు దనికాదు; సకలలో ♦ కాళి యెఱుఁగ
నినువంటి వీరుఁ డెం ♦ దును త్రిలోకములఁ ద్రికాలమ్ములందును ♦ గలుగఁ డ
సమయ మట్టిది గానఁ ♦ "జనుట మే" లనెఁ గృష్ణసింగు: నాకట్ల తోఁ ♦ చెడిఁ

గీ॥ గొంతకాలము సంగర ♦ క్షోణి విడిచి యవలఁ దొలఁగుట పౌరుష ♦ హాని గా
నీవు గలిగిన నిఖిలార్థ ♦ నియతి గలుగు; దైవ మున్నది యాపై వి ♦ ధానము

చ॥ అనినఁ బ్రతాపుఁ "డేమియును ♦ నాడఁగలేను; పరాభవాగ్ని నా
మనసు దహించె" నంచన, న ♦ మాత్యశిఖామణి కృష్ణసింహుఁడున్
వినయ మెలర్ప వేఁడుకొని ♦ వేయు విధంబుల విన్నవించి సాం
⊕ త్వనములఁ గుస్తరించుచుఁ బ్ర ♦ తాపునిఁ బంపె రణంబునుండియున్.

—*{ రణరంగము వీడిపోవు ప్రతాపసింహుని యవన సేనాధిపతులు వెన్నంటుట. }*—

సీ॥ కాలిబాటను జైత ♦ కముపైఁ బ్రతాపుఁడు గిరివెంటఁ గొంత ద ♦ వ్వరుగునఁ
జెంత నశ్వఖురాళి ♦ క్షితి సోఁకు ధ్వని విని తిరిగి వెన్క-కుఁ జూచి ♦ తురకభ
తఱుముకొనుచు వచ్చు ♦ టెఱిఁగెఁ; గొండొకదూర మరిగి మరలి చూచి ♦ యం

⊕ The Rana having been wounded, fled to the hills mounted on his steed Chytuc and his vtctors were too exhausted to pursue him.

"Akbar the Great Mogul"

తగ్గియుండుటఁ గాంచెఁ; ♦ దనప్రయాణము సాగఁ జేయుచు మరలి వీ ♦ క్షించెఁ; నింక
॥ నొకఁడు లోపించె; నంతలో ♦ నుద్ధురగతిఁ బాఱు పదిమూఁరల వెడల్పు ♦ టేఱు దవిలెఁ;
జైతకము దేహముననున్న ♦ సత్వమెల్ల నొక్కచోఁ జేర్చి సెలయేటి ♦ నుబికి దాఁటె.

§ మ॥ కడుఁ గష్టంబున వెన్కవచ్చు భటుఁ డా ♦ క్రం డేటియుంగాన్ హయం
బడుగుల్ మోవఁగఁ జేసి, దాఁటుకొని "నీ ♦ లాశ్వంబుపై నెక్కిపో
యెడి యో యోధకులాగ్రణీ! నిలువుమీ! ♦ యి" ట్లంచుఁ బల్కన్ బ్రతా
పుఁడు; "సిద్ధంబుగ నుంటి ర" మ్మని హయం ♦ బున్ డిగ్గి నిల్వంబడెన్. 334

—*) సూక్తసింహుఁడు ప్రతాపసింహుని మన్నన వేఁడుట. (*—

మ॥ త్వరమై నశ్వము డిగ్గి యోధుఁడును జెం ♦ తన్ బ్రాలి "నానామహీ
శ్వర శీర్షస్థ కిరీట రత్నచయ శో ♦ భాపూర నీరాజన
స్ఫురణన్ మించు భవత్పదాంబుజయుగం ♦ బున్ గాంచి సేవించు నా
పరమైశ్వర్యము గల్గె నేఁటికిఁ! బ్రతా ♦ పా! విశ్వలోకార్చితా! 335

మ॥ "ధర, సామాన్యపు శబ్దజాలమున "సా ♦ తంత్ర్యంబు" దా నొక్కఁ డై
పరఁగెన్; నేఁడు భవత్పరిగ్రహ మహా ♦ భాగ్యంబునన్ జేసి, స
ర్వరసాధిష్ఠితరూఢి నొప్పుచుఁ బర ♦ బ్రహ్మప్రభావప్రభన్
వఱలన్ జొచ్చెను; దివ్యమూర్తివి! ప్రతా ♦ పా! విశ్వలోకార్చితా! 336

---

§ Pratap unattended fled on the gallant Chytuc who bad borne him through the day and who saved him now by leaping a mountain stream when closely pursued by two Mogul chiefs, when, this impediment momentarily checked. But Chytuc, like his master was wounded, his pursuers gained upon Pratap and the flash from the flinty rock announced them at his heals; when, in the broad accents of his native tongue, the Salutation " Ho! nila Ghodaca aswar (ho! rider of the blue horse!) made him look back and he beheld but a single horse-man, that horse-man his brother Sukta, whose personal enimity to Pratap had made him a traitor to Mewar, beheld from his ranks of Akbar, the blue horse flying unattended. Resentment was extinguished and a feeling of affection mingling with sad and humiliating recollections took possession of his bosom. He joined in the pursuit but only to slay the pursuers who fell beneath his lance and now for the first time in their lives, the brothers embraced in friendship. Here Chytuc fell and as the Rana unbuckled his caparison to place it upon " Unkaroo " presented to him by his brother, the noble steed expired.

" Annals of Mewar "

సీ॥ అన్నవు; స్వామివి; ♦ యాచార్యుఁడవు; ప్రాణమిత్త్రుగాఁ జూచి న ♦ న్నేలు నిన్నుఁ
దెగనాడి, యకట! భ్రా ♦ తృద్రోహమును గురుద్రోహంబు నొడిగట్టి, ♦ తురకలందుఁ
గలిసి, మేవాడపైఁ ♦ గత్తిగట్టుటను మాతృద్రోహ మొనరించి ♦ తిట్లు పడితి!
నేఁడు వాఱెడి బాష్ప ♦ వారి నీయడుగులు తడుప నాచిత్తము ♦ త్తలము నొందె!
గీ॥ నఖిలభువనవంద్యంబు నీ♦యడుగుఁదోయిఁ దలఁతుఁ గాని నాదు పాపచే♦తుల స్పృశింపఁ
పెరిఁగెఁ గొండలు కొండలై ♦ దురితరాశి; యెట్లు కృపఁ దేల్తువో! నన్ను ♦ నింక మీఁద.
సీ॥ మరణదండన మాన్పి ♦ కరుణించి యమృతసారము పోసి తనదుప్రా ♦ ణమున కన్న
నెక్కుడుగాఁ జూచి ♦ యిర్వదేఁడులదాఁకఁ గ్రింద మన్నని బొజ్జ ♦ యందుఁ జేర్చి
జనకుఁడై పెంచె శా ♦ శ్వతయశోనిధి సలుంబ్రారాజ్యలక్ష్మిగా ♦ రాపుభర్త:
యకటకటా! నోర ♦ నరాని విధమునఁ గాఱు లాడితిఁ గండ ♦ కావరమున;
గీ॥ నభినవ కిసాల కోమలం ♦ బై తనర్చు నామహారాజు మది యెంత ♦ యడలె నొక్కొ
యీ పితృద్రోహ మొక్కఁడే ♦ యెట్టిదుర్గతులకు నైనను గొంపోవఁ ♦ గలదు నన్ను
క॥ ఈతఱి నీపంచమహాభూతమ్ములు సాక్షి; వైర ♦ ము నశించెను నా
చేతమ్మున; నన్నుఁ గృపాన్వితుఁడవై యేలు" మనినఁ ♦ బృథ్వీశ్వరుఁడున్, 33
సీ॥ "నిర్హేతుకంబుగా ♦ నీవు వాదాడి నన్నెడఁబాసి చని పెక్కు ♦ లేఁడు లయ్యెఁ!
పోరాని చోటికిఁ ♦ బోతివి! కొలువంగఁగూడని విమతులఁ ♦ గొలుచుచుంటి!
హృదయంబునుండి న ♦ న్నెదిరి తఱిమి పోరు నడిపితి సాయంత ♦ నంబువఱకు!
మూఁడుమాఱులు నన్ను ♦ ముట్టి యంతంబునొందింప గట్టిగఁ బ్రయ ♦ త్నించియుంటి
గీ॥ వని ముగిసి గంటకాలేద! ♦ యపుడె యేండ్లపొడవున నెసంగు వైరంబు ♦ పాలిసెననుచు
నిచ్చకపుమాటలాడుచు ♦ నిటులువచ్చి! తెటుల నిను నమ్మనగును! నా ♦ కెఱుకపడద
క॥ మర మొనరించుటకే యిపు డరుదెంచియయున్న యున్మ ♦ దగ్రజుఁ డెపు డె
వ్వరు కోరిన వెనుదీఁడని యెఱుఁగు" మని వచింప సూక్తు ♦ "డిటు లేమిటికిన్! 34
సీ॥ సకలసామంతరా ♦ జసమూహములు సభాస్థానంబునందు ని ♦ ర్జరగణంబు
తెఱఁగునఁ గొలువఁగ ♦ దేవేంద్రసమవైభవంబున నీవు మే ♦ వాడరాజ్య
సింహాసనం బధి ♦ ష్ఠించి యేలుటఁగాంచి యెడఁద నోరిమిలేక ♦ యీర్ష్యవొడమెఁ!
గాని యెన్నెన్నియో ♦ గతుల యత్నించి బయల్పడనీక లో ♦ నణఁచికొంటి!
గీ॥ వేఁటచాలించి కూర్చున్న ♦ వేళ నెట్టులో హఠాత్తుగ నదియుఁబై ♦ కుబికి రాఁగఁ
బంది నెపమున నీతోడ ♦ వాదుపెంచి యుంటి! నాచిత్తవృత్తి య ♦ ట్లుండె నాఁడు.

॥ సందేహమున నిన్ను ♦ శత్రుసైన్యములు పోట్లాడుచుకనుమంగ ♦ ల్చిలుపంబోవ
నెటనుండివచ్చెనో ♦ యేలుబడాకినయట్లు మాతండ్రి యాసలుం ♦ బ్రామహీంద్రుం!
డిరులు గ్రమ్మినవేళ ♦ కిరుసదిరెండువే ల్వారలు గొల్వంగ నీ ♦ వరుగుదెంచి
సూర్యధ్వజము నిల్పి ♦ జూచితి! నపుడ నామదిలోన నొకగొప్ప ♦ మార్పుగలిగెం!
॥ బక్షినలె నీపదములొగ్గి ♦ వ్రాలియుండుం గాని రిపుల యుప్పునుదిన్న ♦ కారణమున
రాత్రి నిలిచి పోర్లాటనుండి ♦ రణము నడిపి వారిబుణ మావిధమున దీ ♦ ర్చంగంగంటి
గీ॥ అని ముగిసినంత సకలసే ♦ నాధిపతుల మంబరీశ్వరు శిబిరంబు ♦ నందు నుంటి!
మంత నీవు దేవా! బ్రోవ ♦ కాశ్వ మెక్కి యురుగు టందఱమును గంటి ♦ మద్రిదేసను.
సీ॥ అంబరీశుండను ... ♦ ... ప్రతాపుం డాతనితలం దెచ్చు నీ ♦ రునకు మాశ్వ
ధర యిచ్చెదనని; మా ♦ ... ఖొరాసాన్‌దొరల్ గదలి; రేకాకి నిన్ ♦ గాంచి కరిగి
మొగలులందఱు నిన్ను ♦ పోడమి యాయిరువురం దఱిమి గీటడంచి నీ ♦ దరిం దరిసితి;
మాందేశ్యులందఱు ♦ మూసింగి ... గంటిం దనివివో భ్రాతృవ ♦ త్సలుని నిన్ను;
గీ॥ నకట! ... ♦ మైన హృదయపాపమెల్లం బశ్చాత్తాప ♦ వహ్ని సమసెం
ద్వత్కృపామృతవృష్టి నా ♦ పైనం గురిసి నను గృతార్థుని జేయుమ ♦ నాథనాథ!
గీ॥ అకట! నావంటిపాపాత్ము ♦ నకుం బవిత్రమైన మేవాడం జోటుండ ♦ దని యెఱుంగుదుం!
గాని నీమహిశ్వనిశాల ♦ మైన హృదయసీమం దావుండుననియె వ ♦ చ్చితి క్షమింపు.
క॥ మదిం గోపము పాయుదయే నదె కుంతము నీదుహ ♦ స్తమం! దిదిగో నా
హృదయము! సూటిగం బొడుపుము! పదనీమను వ్రాలి విడుతుం ♦ బ్రాణానిలముల్!''
క॥ అని బడినట్టివమనువుగం గనులను బాష్పములు దొరంగ ♦ గద్గదకంఠం
బునం గేలు మొగిచి నిలిచినం గనుంగొని వాత్సల్యరాగ ♦ కళ లుట్టిపడగ, 348
సీ॥ ఔను! నాపెనక్కవలెం ♦ దప్పముల్ తలుముచు నరుగుదెంచుట మున్నె ♦ యరసియుంటి!
నటం గొంతసేపటికి ♦ శగపడె రెండుమాత్రము! మఱియును గొంత ♦ తడవునకును
మిగిలె నొక్కండు! డంతం ♦ దగిలె నీ యే అడ్డమై! దీని దాంటెదు ♦ నంత నీవు
పిలిచితి! శాత్రవ ♦ పిరులయశ్వంబు లవిగో! రౌతులులేక ♦ యడవివట్టె!
గీ॥ మంచిమనసున నీవరు ♦ దెంచియుంట కింతకష్టం దారాకణ మిం ♦ కేమి, వలయు! 349
రణపరాజయదుఃఖని ♦ ర్మగ్నుండసగు నాకు సోదరలాభ మిం ♦ నాండు గలిగె.
గీ॥ ఇట్టు లనుతాపపడి యుప ♦ కృతి యొనర్చి నరసం జేరితివని విన్న ♦ క్షణమె నిన్ను
శిరమునను జేర్చుకొనుం గృష్ణ ♦ సింహవిభుండు! పరమ కోమల మమ్మహా ♦ ప్రభువుమనసు

గీ॥ మబ్బుతెర జాఱ సుప్రభా ♦ మహితుఁడైన చంద్రునివిధానఁ గిల్మిష♦క్షాళనము
ద్విగుణిత కళావిభాసివై ♦ తేజరిల్లుచుండు నీ వేరికైన మా ♦ న్యుఁడవు కొమర

మ॥ సను నీవింతగ వేడుకోవలెనె! య ♦ న్నా! రమ్మటంచున్ బ్రితా
పన్నృపోత్తముఁడు సూక్తుఁ గౌఁగిటను ని ♦ ల్పన్, వాఁడు హర్షించె; నం
తనె నిల్వంగనులేక చైతకము క్రిం ♦ దన్ వ్రాలె; వీక్షించి గ్ర
క్కున జీనిన్ సడలించి తేఁడు సరసన్ ♦ గూర్చుండెఁ జింతారతిన్.

—*) చైతకాశ్వము వీరస్వర్గమున కేగుట. (*—

మ॥ అతిదీనంబుగ స్వామిమోముఁ గని యా ♦ యత్యుత్తమాశ్వంబు బా
ష్పతతుల్ వీడుచు మందమందముగ హే ♦ షాధ్వానమున్ జేసి, యం
చితమా భక్తిఁ దదీయపాదములపై ♦ శీర్షంబుఁ బొందించి స్వ
స్థతఁ గన్మూసె; మఱెప్డు మేల్కొ-నని ని ♦ ద్రానిష్ఠలో మున్గుచున్.

చ॥ 'అకటకటా! జగత్ప్రియ ♦ మైన, నొకంగుళమైనఁ దప్పదా
రికిఁ జన కాయరాతిహయ ♦ బృందము భీతిలి పాఱఁ దాఁకి యా
ర! కుడిభుజంబ పోచు సమ ♦ రంబుల నన్ను భరించుచుంటి; చై
తకమ! ఋణానుబంధములు ♦ తప్పెనె! నీకును నాకు నేటికిన్.

సీ॥ నాయెడ నీకు నెం ♦ తటి భక్తి! యెంత విశ్వాస! మెంతటి మహో ♦ త్సాహంభ
కొమకునకన్న నె ♦ క్కుడు ప్రీతిఁ బండ్రెండు వత్సరంబులుగ నా ♦ సంచ గా
తకటకటా! శిర ♦ మందుఁ దురాయితోఁ బెండ్లికొడుకునట్లు ♦ వెడలివచ్చి
కనుపిం చొనర్తువు; ♦ కదనరంగముల నీసరిలే దనఁగఁ గీర్తి ♦ నెరపినావు;

గీ॥ బంధులను నాప్తులను వీడి ♦ వచ్చునన్ను విడువఁజాలక యిందాక ♦ వెంట వచ
తోయి! మధురాతిమధురమై ♦ యొప్పు నీదు వీరహేష నాలించెదు ♦ పెంపు చె

—*) సూక్తసింహుఁ డన్న కశ్వమునిచ్చి యవనుల శిబిరమున కేగుట. (*—

సీ॥ అని కుందఁ గని సూక్తుఁ ♦ "దభ్రంబు తలపైన నొఱుఁగ సుంత కలంగి ♦ యెఱుఁ
చైతకంబు మృతికి ♦ శతపత్రజైత్ర నేత్రముల బాష్పములు ము ♦ త్యంబులట్లు
క్రమ్మనేఁ గని యోర్వఁ ♦ గొఁ జాల; నిదిగో నా "యంకారు;" నీసేవ ♦ లవధ
దీనినిఁ గొని భద్రి ♦ మా నెడ కేగు; మంబరుభర్తమో మొక్క ♦ మాఱు చ

॥ త్వరితముగ వచ్చి నీపద♦ద్వయముఁ గొలుతు," ననుచు, నశ్వము నిచ్చి జో♦హారొనర్చి
యాఱుతనున్న ఖొరాసాను ♦ హయము నెక్కి యరిగి కనె మొగల్ సర్వసే♦నాధినాథు.
॥ "ఆప్రతాపుని శిర మేది! ♦ యకట. కానరారె! మూల్తాన్ ఖొరాసాను ♦ వీరవరులు!
నీహయం బేది! సూక్త! సం♦దేహమయ్యెఁ! జెప్పు సత్యం" బనిన, మాన♦సింహుఁగాంచి,
॥ "అల్ల హాల్దిఘాటు ♦ నందు సూర్యధ్వజం బెత్తినప్పుడె చిత్త ♦ వృత్తి మాఱె;
నాల్గులక్షలు మిమ్ము ♦ నావార లిరువదిరెండువేల్ దొర లెది ♦ రింపఁ గంటి;
నసహజయంబున ఖిన్నుఁ ♦ డై యన్న యని వీడి యొంటిఁ బోఁ దలను దె♦మ్మంటి వీవు!
పొగిలి నాహృదయంబు♦మూల్తాన్-ఖొరాసాను భటులఁ గూలిచి వాడు♦వాజి నిచ్చి
గీ॥ పంపి నినుఁ జూచి పో నిట్లు ♦ వచ్చినాఁడ! నమ్మినను నమ్ము; లేక చి ♦ త్తమ్ము వచ్చు
నట్లు దండింపు! వెఱవ! నా♦ప్రాణమాన"యనిన, మానసింహుఁడు కోప♦మంది నిలిచి,
శా॥ "మేమె నీవిపు డాప్రతాపు తలఁ దె ♦ మ్మీమ్మ పొమ్మనన్ లేను; తా
నై ముందున్ బడిపోయి మాహితుల సం ♦ హారంబు గావించి రా
ణా మే లెంచి తొలంగఁ బంపె; నను నిం ♦ దల్ చేయుచున్ వచ్చె; నీ
స్వామిద్రోహినిఁ బట్టుకొండు; చెఱ నుం ♦ పన్ బోలుఁ, బో నీకు రే!" 359

——*) సూక్తసింహుని దండింపవలదని యబ్దూరహిమాను వాదించుట. (*——

గీ॥ అనుచు గర్జింప నచటి సై ♦ న్యాధిపతులు వానిఁ జుట్టె; రబ్దూరహి ♦ మానుఁ "డితఁడు
ధైర్యమున వచ్చి యున్న స♦త్యంబు చెప్పె; నే మనఁగఁ బోకుఁ" డని యంబ♦రీశుఁ జూచి
మ॥ "ఇతఁడున్ నేనును రెండువత్సరము ల ♦ య్యెన్ మైత్రిఁ బాటించి; పు
ణ్యాతముం డంచు వచింతు నిక్కముగ; ద్రో ♦ హం బుండెనేనిన్ బ్రతా
పు తలన్ దెమ్మనినన్ నిదగు శిరం ♦ బున్ జెండియే యున్న మా
స్థితి యెట్లుండెడి! నించుకేనియును రో ♦ జిం పంగ నందుండునే! 361

ఆ॥ భ్రాత, కొలముసామి, ♦ పౌరుషవంతుఁడు, రాజరాజు, రణప ♦ రాజితుఁ డయి
చను ప్రతాపుఁగూర్చి♦సాయంబు చేయు టబ్బురమె!" యని సలీము♦మోముఁ గాంచి,

ఉ॥ 'ఈరణమం దిటుల్ మనల ♦ నిందఱ నొంచి కలంచి తోలఁగా
నేరిచె! నాప్రతాపవిభు ♦ నేఁటి యమానుష వీర విక్రమో
దార విహారముల్ గనినఁ ♦ దప్పక లోకము లన్నియున్ నమ
స్కారము చేయు నన్న, నను ♦ జన్ముఁడు మెచ్చి చనంగ వింతయే! 363

ఉ॥ ఏనును రాజపుత్రుల జ ♦ యించి యశంబుఁ గడింప వచ్చితిన్;
గాని, తదీయపౌరుష వి ♦ కాసము దైవత దైత్యకోటులున్
గానము చేసి రిప్పుడు: జ ♦ గన్నుతశౌర్యుఁ బ్రతాపు మానవుం
డౌ ననరాదు! దేవుఁ డను ♦ టర్హ్యమటం చని తోఁచు నామదిన్. 364

సీ॥ హారావళీపర్వ ♦ తాగ్రంబునం దొక్క నవరత్నదివ్య మం ♦ డపము గట్టి!
యపరంజితో నామ ♦ హాభాగు విగ్రహం బమరించి తన్మధ్య ♦ మందు నిలిపి!
విశ్వశోభన మైన ♦ వేళలో నాధీరు పరమపావన వామ ♦ పాదమందు
సకలజగజ్జేతృ ♦ సంజ్ఞా మనోహర స్వర్ణతులాకోటి ♦ సంతరించి!
గీ॥ భక్తి మెయి విశ్వవీరప్ర ♦ పంచ మెపుడు నర్చ చేయంగవలయు శూ♦రాగ్రయాయి!
యమ్మహారాజుఁ బోలు ధ ♦ ర్మానుయాయి! సురలయందైన వెదకిన ♦ దొరుకుటరిది

సీ॥ జగముసంభవ మైన ♦ క్షణమునుండియు నేఁటిదాఁక స్వాతంత్ర్య మిం ♦ తటి మహో(
దీక్షతోఁ గొలిచిన ♦ ధీరుండు గనుపింపఁ; డిప్పుడు మనియున్న ♦ యెల్లవార
లడుగులకు మడుగు ♦ లిడి కొల్త్రు; రాఁగల యుగములలోఁ బుట్టు ♦ వొందువారు
స్వాతంత్ర్యధర్మదీ ♦ క్షాగురూత్తముఁ డంచు నాచంద్రతారార్క ♦ మభినుతింతు;
గీ॥ రమ్మహాత్ముని సోదరుఁ ♦ డైన సూక్తుఁ డింతకాల మిచ్చట నిల్చు ♦ టెంతొ భాగ్య;
మీతనిఁ బ్రతాపుఁజేరఁ బో♦నిండు నేఁడు; మన్ననము చేసి, కడుఁ బెద్ద♦మనసు చేసి.''

మ॥ అని భాషింప, సలీము, సూక్తుఁగని "య ♦ య్యా! నీవు మాయుప్పునున్
దిని మీయన్నకె సేవ చేసితి; నినున్ ♦ శిక్షింపఁగా నొప్పు; నై
నను సత్యంబు వచించుటన్ బ్రదికి, తం ♦ డన్ నిల్వ కెందేనిఁ బో"
మ్మని శాసించె, "సెబాసు మంచిది సలా" ♦ మం చేఁగె నాసూక్తుఁడున్. 3

—*) బదోని ఢిల్లీకివెళ్లి పాదుషాకు యుద్ధఫలము దెలుపుట. (*—

సీ॥ అప్పు డంబరుభర్త ♦ యాజ్ఞ బదోనియు నానాఁటియుద్ధంబు ♦ నందుఁ జంద్ర
భట్టారకుని భద్ర ♦ వారణంబును గొంచు శీఘ్రప్రయాణముల్ ♦ చేసి, ఢిల్లి
కరిగి, యక్బరువిభు ♦ నడుగుఁదమ్ముల వ్రాలి, పూసగ్రుచ్చినవిధం ♦ బునను సమర
వార్త లన్నియుఁ దెల్పి ♦ వారణరాజంబు నర్పించి నిలిచిన ♦ యక్బరుపతి
గీ॥ ముద్దుమోమునఁ జిఱునవ్వు ♦ మొలకలెత్త నాణిముత్తెంపు హారంబు ♦ నఱుత వైచి
చంద్రహాసంబు యావనా ♦ శ్వంబుఁ బారితోషికము లిచ్చి యతని సం♦తోషపఱ

ఉ॥ అంతటఁ గొన్నినాళ్లరుగ ♦ నంబరుభర్త; సమస్తవాహినీ
కాంతులు సైన్యముల్ గొలువఁ ♦ గాఁ బయనించుచు ఢిల్లి చేరి భూ
కాంతుని పాదపంకజయు ♦ గంబు సమీపమునందు వ్రాలి, నే
కాంతమునన్ విభుం డతని ♦ కార్యము మెచ్చక మందలించుచున్, 369

—*) అక్బరుసార్వభౌముఁడు మానసింహునితో నిష్ఠురోక్తులాడుట. (*—

మ॥ "నిను మేవాడకుఁ బంపునప్డు మది నుం ♦ డెన్ గొండల ట్లాప్రతా
పుని నిర్జింతు వటన్న యాసలు; సమి ♦ ద్భూమిన్ నినున్ వైరి మా
ర్కొనెనో లేదొకో! సర్వమున్ విడిచి నా ♦ కున్ జెప్పఁగా వచ్చి; తే
మని చింతింతును! మందభాగ్యునకు నే ♦ లా పట్టు! సద్యోగముల్. 370

చ॥ అకటకటా! ప్రతాపు నెటు ♦ లైనను ద్రుంపు మటంచు నేను జె
ప్పకొనిన యంతసే పయినఁ ♦ బోవలదే! యొకపూటలోన వె
న్క కరుగుదెంతురే! యకట! ♦ కట్టిడివై నిను నమ్మినందుకై
వెకలిని జేసి; తేమనుచు ♦ వేయి విధంబుల నిన్ను దూఱుదున్! 371

సీ॥ ఎంత కాలమ్ముగా ♦ నీయుద్ధ సంరంభ! మెంతటి సన్నాహ! ♦ మెంత సేన!
యెన్ని శస్త్రాస్త్రంబు! ♦ లెన్ని సంబారమ్ము! లెందఱు సేవకు! ♦ లెంత వ్యయము!
నాస్థితి యకట! కొం ♦ డను ద్రవ్వి యెలుకను బట్టిన చందానఁ ♦ బరిణమించెఁ;
గడకు హాల్దీఘాటు ♦ కనుమలో నఁట! యొక్కపగలఁట! ఘోరాహ ♦ వంబు గలిగె
గీ॥ నఁట! తుదకు నాకె జయ మయ్యె ♦ నఁట! యివేటి మాటలో! నేను విన నోప! ♦ మానసింహ!
నా వెతలు మాన్పి ననుఁ దేర్ప ♦ నీ వెవండ! వగు నదియుఁ గాక మాన" ద ♦ టంచు విసిరె.

సీ॥ అప్పు డంబరునేత ♦ యక్బరీశుని గాంచి "దేవ! నీ విట్లు చిం ♦ తింపఁ దగునె!
నాజీవితంబును ♦ నాయభిమానంబు నీయధీనము చేసి ♦ నిలిచినాఁడ;
శక్తివంచన లేక ♦ క్షణ మేమఱఁగఁ బోక యాప్రతాపాధీశు ♦ నని నెదుర్తు;
యముఁడనై యతనిప్రా ♦ ణానిలముల నూడ్చి పీల్చి పిప్పియొనర్చి ♦ వెతలఁ బెనుతుఁ;
గీ॥ బలుకు లొకవేయు నేటికి! ♦ భరతఖండ మందు శాశ్వతస్థాయిగా ♦ యవనలోక
రాజ్యసంస్థాపనాచార్య ♦ రాజరాజ బిరుదములు నీకుఁ గూర్చి శో ♦ భిల్లఁ జేతు."

మ॥ అన, నక్బర్ విభుఁ 'డౌనుగా'కని కరం ♦ బానందమున్ బొంది "యొ
క్కనిమేషంబును నూరకుండక యె సం ♦ గ్రామంబు సాగింపు పో"

మ్మని శాసించిన, మానసింహుఁడును సే ♦ నాధీశ సైన్యంబులన్
గొని రాణాపయి కేఁగు నుత్సుకతతోఁ ♦ గొల్వుండె నీర్ష్యాళువై. 374

గద్య:- ఇది శ్రీమ త్కామేశ్వరీ కరుణా కటాక్ష వీక్షా సమాసాదిత రసవత్కావ్య నిర్మాణ చాతురీధురీణ, సుగుణగణపారీణ, దుర్భాకవంశదుగ్ధాంభోరాశి రాకాకైరవమిత్ర, శాలంకాయనగోత్ర పవిత్ర, సుజనజనాను గ్రహపాత్ర, వెంకటరామార్యపుత్ర, కవిసింహావధాని పంచానన కావ్యకళానిధీత్యాది బిరుద విఖ్యాత, సుకవి రాజశేఖర, రాజశేఖరకవి ప్రణీతంబయిన "రాణా ప్రతాపసింహ చరిత్రం" బను పద్యకావ్యమునం దుఃతృతీయా శ్వాసము

సంపూర్ణము.

శ్రీ

కామేశ్వర్యై నమః.

రాణాప్రతాపసింహచరిత్రము.

చతుర్థాశ్వాసము.

మ॥ స్థిరశౌర్యుఁడు ప్రతాపసింహపతి హ ♦ ల్దీఘాటు యుద్ధంబురా
తిరి సూర్యుం డిడనాడు నా పిదప న ♦ ద్రిశ్రేష్ఠముల్ దాఁటుచున్
మఱునాఁ డయ్యుదయాద్రి సూర్యుఁ డుదయిం ♦ పన్ బోవు నవ్వేళకున్
దరియన్ బోయెను శైలమార్గములఁగుం ♦ డన్ "గైలవారా"ధరన్. 1

సీ॥ జాము ప్రొద్దెక్కెఁడు ♦ సమయంబునకు సలుంబ్రాభర్త యెదిగి భూ ♦ పతి పదాబ్జ
ముల వ్రాలి "దేవ! వీ ♦ రలు ప్రమరలు; వీరు చోండావతుల్; వీరు ♦ చోహాణభటులు;
లీతఁడు శ్యామసిం; ♦ గితఁడు ఖేల్వాపతి; బేడ్లా-కొఠేరియా ♦ విభులు వీరు;
తమతమ సైన్యశే ♦ షములు గొల్వంగ నీశ్రీపాదసేవఁ గాం ♦ క్షించి వచ్చి;
గీ॥ రాదరింపవె!" యనిన, సై ♦ న్యపతులెల్ల మ్రొక్కి నిలిచిరి; భిల్లులు ♦ ముందుఁగొలువ
వందన మొనర్చె భీమచాం ♦ దండఱుఁ గని కూరుచుండంగ నియమించి ♦ క్షోణివిభుఁడు,

—*) వీరస్వర్గమునకేగిన యనుచరులఁగూర్చి ప్రతాపసింహుఁడు విచారపడుట. (*—

చ॥ "మనమును నాలుగేండ్లుగ స ♦ మస్తవిధంబుల నాని పూని చే
సిన బహుళశ్రమంబు ఫల ♦ సిద్ధి వహింపక నేఁడు నిష్ప్రయో
జనముగ నయ్యె! సాటి నృప ♦ సత్తములన్ దలయెత్తి యెట్లు చూ
డ నగు! విధాతచెయ్ద మక ♦ టా వికటించెనె! యిట్లు నాదెసన్. 3

సీ॥ భూదేవతాళి క ♦ ర్పూరపుహారతు లిచ్చి మంత్రపుష్పము పెట్టు ♦ మహితదేవ
పూజాగృహం బట్లు ♦ పొదలె నాసేనతో నిన్న హల్దీఘాటు ♦ నికటసీమ!
గంట లిర్వదినాల్గు ♦ కడచిపోకయ మున్నె పెండ్లికొడుకులట్లు ♦ వెలయు శూరు
లెందఱు కన్నుల ♦ కందక చాలైరి! పదునాల్గువేలు స ♦ ద్భటులు గూలి!

గీ॥ "రక్కటా! కడుపున హాల ♦ హాలము పోయు వడుపునం దేహమంతయు ♦ నుడుకులెత్తె
నమృతభాండము పలువ్రక్క ♦ లగుచు విరిసెఁ! బెండ్లి చవికె గుభాలున ♦ విఱుఁగఁబడియె.

మ॥ "అదయుల్ శత్రులు గ్వాలియర్ గొనిన, రా ♦ జ్యం బూడి చిత్తూరులోఁ
బదముల్ మోపినదాదిఁ, దండ్రివలె మే ♦ వాడ్ రాజ్యలక్ష్మీపదం
బుఁ దలన్ నిల్పుచు, రామచంద్రనృపుఁ డె ♦ ప్డున్ భక్తి సేవించె; నా
సదయస్వాంతు ఋణంబుఁ దీర్పఁగలనే ♦ జన్మాంతరం బందునన్! 5

శా॥ "ఆఱున్ బైఁ బదియేండ్ల ప్రాయమును బూ ♦ జ్యస్వాంతమున్ మన్మథా
కారం బొప్పెడు లేఁతకుఱ్ఱఁడు తురు ♦ ష్క శ్రేణులన్ దాఁకి, కం
గా రై పాఱఁగఁజేసి శాశ్వతయశః ♦ కాయంబునన్ నిల్చె; ఖం
డేరావున్ బురుడించు పోలరులఁ గం ♦ టే! యే యుగంబందునన్. 6

సీ॥ "తొరుమక విపుల ప ♦ దాతివర్గము దూసి యాంశాంతముల కేఁగు ♦ నట్లు దోలె!
యావన బహుళ బృ ♦ హన్నాళికాస్త్రముల్ వేలకు వేల్ పిండి ♦ పిండి లేపె!
రెండు వేల్ భటులతో ♦ రెండులక్షలు తురుష్కుల లీలఁ దాఁకి గ ♦ గ్గోలుపఱచె!
ఏనువందలు వీరు ♦ లదిమి చుట్టిన ద్రేలు తనపైఁ బడకయుండ ♦ నని యొనర్చె!
తే॥ జగము పుట్టినదాది నీ ♦ క్షణముదాఁక బదియు నేఁడేండ్లప్రాయంపు ♦ బాలుఁ డింత
శౌర్యముం జూప లేదని ♦ జనము పొగడఁ దివిరె! సకట! సామాన్యుఁడే ♦ తేజసింగు!

సీ॥ "తనదేహ ధన జీవి ♦ తము లిచ్చి మాతృదేశముఁ గొల్చు భక్తి వి ♦ జ్ఞానమయుఁడు!
పదునాల్గులోకముల్ ♦ గదిరినఁ దనపట్టు వీడని పరమగం ♦ భీరమూర్తి!
మృత్యుదేవత నైన ♦ మిత్రునియట్లు ప్రేమించెడు వీర ల ♦ క్ష్మీప్రభుండు!
మత్పదం బేకాగ్ర ♦ మనమునఁ గొలుచు పూర్ణస్వామిభక్తిప ♦ రాయణుండు!
తే॥ "భారతమునకె కాక వి ♦ శ్వమున కెల్ల యశముఁ జేకూర్పఁ జాలు మ ♦ హాబలాఢ్యుఁ!
డౌర! రాణాకులంబు ధ ♦ న్యతమ మయ్యెఁ! దేజసింహావతారసం ♦ యోజనమున! 8

తే॥ తండ్రివలె నేలె; మనసు మె ♦ త్తనిది!; వీర సమరరంగాభ్రసీమఁ బ్ర ♦ చండభానుఁ!;
డకట! భానుసింహుఁడు గూలె!" ♦ ననుచు వగచు నా ప్రతాపునిఁ గని సలుం ♦ బ్రాధిపతియు

చ॥ "అనిఁ బడు భానుసింహవసు ♦ ధాధిపు సాద్రినృపాలుఁ డప్డె చెం
తనుగల శైలగహ్వరము ♦ దాపునఁ జేర్చి సపర్యచేసె; నా
తనికి భయంబు లే"దనఁ బ్ర ♦ తాపుఁడు "కీడున మేలు గల్గె! దే
వుని కృప" నంచు నాత్మఁ దల ♦ పోయుచు మ్రొక్కె నిమీలితాక్షుఁడై. 10

—*) ప్రతాపసింహుఁడు సేనాధిపతుల సత్కరించుట. (*—

సీ॥ అల సలుంబ్రాధీశు, ♦ నవ్వల సాద్రీశుఁ, బదపడి ఖేల్వాన్ర ♦ పాలుఁ, బిదప
బేండ్లా-కొఠేరియా ♦ పృథ్వినాయకులఁ బేర్కొని జూచి "మీరును ♦ మీరు మీరు
సంవర్త-సమవర్తి ♦ సదృశులై నిన్న హల్దీఘాటికనుమ న ♦ మోఘధాటిఁ
బరసేనఁ దాఁకి యు ♦ గ్రరణంబు సాఁగించి కొఱలేక రిపులను ♦ గూల్చినారు;
తే॥ స్వామిభక్తిపరాయణుల్ ♦ సరళమతులు మీయెడఁ గృతజ్ఞుఁడ" నటంచు ♦ సాయము విను
తించి వేత్వేర సరసకుఁ ♦ దీసి వారి వారికినిఁ గొన్ని ఫలములు ♦ పంచి విభుఁడు; 11
సీ॥ "యువరాజ మానసిం ♦ హులయేన్గు చైతకాశ్వము ఘాటి కోర్వక ♦ పాఱు పిదప,
వేలు లక్షలు మొగల్ ♦ వీరులు నను ముట్టఁ ద్వర వచ్చి నారవి ♦ ధ్వజముఁ గొనుచుఁ,
దురకమూఁకలఁ జాల ♦ దూరంబుఁ జేర్చి నాపైని యొత్తడి తద్దఁ ♦ బాయఁజేసి,
తొమ్మండ్రుగురు తన ♦ తోఁబుట్టువులఁ గూడి స్వామిభక్తిని జూపి ♦ స్వర్గ మేగె;
తే॥ నామనస్సింహునకును మే ♦ లేమిసేతు! నతని యనుజుండు జ్ఞాతి యీ ♦ శ్యామసింహుఁ
◎ బ్రిధనసీమల నాకుడి ♦ వంకఁ బోరునట్టి యధికార మిచ్చి యి ♦ ష్టాదరింతు. 12
సీ॥ ఇఁకమీఁద యుద్ధంబు ♦ లెసఁగుచో సాద్రినృపాలురే దినమణి ♦ ధ్వజము వట్టి
నన్నుఁ బాయకయె వెం ♦ టన యుండెదరుగాక! యాస్థానమును జేర ♦ నరుగునపుడు
§ తద్దుందుభులు రాజ ♦ ధాని నాహర్మ్యసింహద్వారమును జేరు ♦ నంతదాఁక
మ్రోయుచుండెడుఁగాక! ♦ యీయన్వయమున నిప్పటినుండి సాద్రినృ ♦ పాలమాహు
తే॥ లందఱును దమ నామధే ♦ యములముందు రాజపదలాంఛనమ్ము గౌ ♦ రవపదమ్ము
దాల్త్రు గావుత వంశజుల్ ♦ తరతరముగ" ననిన, 'బళి' యనె నైకకం ♦ ఠ్యముగఁ గొలువు.
క॥ "దేవా! నీసేవను ఝాలావంశము ధన్యమైచె ♦ లంగె" ననుచు శ్యా
మావనిపతి మ్రొక్కెను; సంభావనమెయిఁ బఱియు భిల్ల ♦ పతిఁ గన్గొనుచున్, 14

◎ A splendid act of self devetion of the Jhala chief, when Rana Pratap was oppressed with the whole weight of Akber's power, obtained with the gratitude of this prince, the highest honours he could confer—his daugater in marriage and a seat on his right hand.

"Annals of Mewar."

§ The descendants of Manah yet hold Sadri and all the privileges obtained on this occasion. Their Kettle drums beat to the gate of the palace, a privilege allowed to none besides and they are addressed by the title of Raja.

"Annals of Mewar."

మ॥ "తరమే! నిన్ను నుతింప; నీభుజమ యా ♦ ధారంబు నా కుగ్రసం
గరరంగంబుల; దేన నెట్టులు బహూ ♦ కారంబుఁ గావింతుఁ! బ్రే
మరసం బొదఁగఁ గౌఁగిలింతు" నని సం ♦ భావించె; నక్లే వడిన్
మొరసెన్ భేరులు, సూక్తుఁడున్ నిజబలం ♦ బుల్ గొల్వఁ గానంబడెన్. 15

—*) సూక్తసింహుఁడు ప్రతాపసింహుని జేరవచ్చుట. (*—

ఉ॥ "నిన్న నితండు చేసిన ప ♦ నిన్ దని పొందక వైర మూని, నేఁ
డన్నను దాఁక వచ్చెఁ! దును ♦ మాడరె వీని" నటంచుఁ బల్కి యం
దున్న సమస్తవీరులు మ ♦ హోద్ధతి లేవఁ, బ్రతాపుఁ డంతఁ జే
సన్నను వారి నిల్పి "యొక ♦ సంగతి మీ కెఱిఁగింతు; సైపుఁడీ!. 16

సీ॥ అందఱు గూర్చుండుఁ; ♦ డని నిల్చుపై నిన్న గిరివెంట నే వచ్చు ♦ టెఱిఁగి, యంః
రీశుండు ననుఁ గూల్ప ♦ నిరువుర వీరులఁ బంపె; వారు పిఱుంద ♦ వచ్చి రంత!
సూక్తుఁడు వారిఁ గూ♦ల్చుచు నన్నుఁ గని మ్రొక్కె; నితని నేఁ గనికరిం♦చితిని;బిదపఁ
జైతకం బిల వ్రాలి ♦ సమసె; నిజాశ్వము నా కిచ్చి తఱలి, యీ ♦ నాఁడు వచ్చెఁ;
తే॥ గలిగె నాకు హల్దీఘాటు ♦ కదనమందు నిన్న సోదరలాభ!" మ ♦ టన్న హర్ష
మలర నందఱు నెమ్మోము ♦ లడరె నపుడు: నవవికసితారవింద సం ♦ తతుల కరణి.

సీ॥ సూక్తుఁ డశ్వము డిగ్గి ♦ సూటిగఁ జని సలుంబ్రాధీశునకు మ్రొక్కి ♦ యన్న కెఱిగి
"దేవ! నీయొద్ద రా ♦ తిరి యనుమతిఁ గొని చని మానసింహు ద ♦ ర్శనము చేసి,
యవనసేనాధినా♦యకులఁ గూల్చుట, నిన్నుఁ గొలుచుటాదిగఁ, గార్య♦ములను దెలిపి
నన్ను సేవించు సై♦న్యము వెంటఁ గొనుచు మార్గమున వచ్చుచు "భిల్స♦రా"పురంబుఁ
తే॥ గాంచి యవనుల నొంచి దు ♦ ర్గము గ్రహించి దాని గురుదక్షిణగ నీప♦దద్వయమున
నప్పగింపంగ వచ్చితి; ♦ నాదరించి చేకొను" మటన్న నవ్వి యా ♦ శీర్వదించి, 18

ఉ॥ ఎత్తి కవుంగిటన్ బొదివి ♦ యిష్టకుమారక! నాకు నీమహో
దాత్తగుణంబు మిక్కిలి ము ♦ దం బొడగూర్చె; భవత్పరాక్రమో
పాత్తము భిల్సరానగర ♦ వర్యముఁ జేకొని నాకు మాఱుగా
నిత్తఱి నేలు" మంచు వచి ♦ యించి ప్రతాపుఁడు మిత్రకోటితో, 19

—*) ప్రతాపసింహుఁ డనుచరులతోఁ గర్తవ్యము నాలోచించుట. (*—

సీ॥ "మనము హల్దీఘాటు ♦ కనుమలోఁ జూపిన త్యాగ-శౌర్యములు శ్లా♦ఘ్యములె! కాని,

గుఱికి బెత్తెడుగఁ ద ♦ క్కువ యాట జయలక్ష్మి యందని మ్రాని పం ♦ డై తనర్చె!
మన కపజయము గ ♦ ల్గిన దంచుఁ గుందకుఁ! డపజయంబున నీకు ♦ యతిశయించు!
నెంత త్యాగం బున్న ♦ నంతగా దేవుని వాత్సల్యమునకు స ♦ త్పాత్రమగద!
తే॥ యింక రాఁగలవేళల ♦ నేమి సేత! మరివిజయకాంక్ష విడువక ♦ యని యొనర్త
మనుచు మదిఁదోఁచె నాకు; మీ ♦ యంద ఱెట్టు లానతిచ్చెద"రన, సలుం ♦ బ్రాధిపతియు,
ఉ॥ "శ్రీలు తొలంగి గేహమునఁ ♦ జీఁకటిమూలల గోళ్లు మీటి వై
ద్యాలయమందు రోగులక్రి ♦ యన్ శయనించెడు మందమర్త్య కం
కాళము లెట్లు లోకహిత ♦ కార్యముఁ దీర్చెడు! విక్రమానల
జ్వాలలు నిన్నుఁబోలు పటు ♦ శౌర్యులు దీర్తురుగాక రాణ్మణీ! 21
సీ॥ ఆనాఁటి కోకమాట ♦ యీనాఁటి కోకమాట పలుక నేర్చునె సలుం ♦ బ్రావిభుండు!
నామాట యేమి! యం ♦ దఱభావ మెఱుఁగుడుఁ; బ్రాణంబు మేన ను ♦ న్నంతవఱకు
స్వాతంత్ర్య సమర దీ ♦ క్షావృత్తి సాఁగించి మీ దివ్యచరణస ♦ మీపసీమ
నాత్మార్పణ మొనర్చి ♦ యజరామరఖ్యాతిఁ జెంద సేవింపఁ గాం ♦ క్షింతు మెపుడు!
తే॥ క్షణము తడవుసేయకమె ర ♦ క్త మెగఁజల్లి రణ మొనర్చుచు శత్రుమా ♦ రణ మొనర్తు;
మెత్తిన ధ్వజంబు డింప కా ♦ యత్తపడఁగ వలయు"నన భీమచాందు భూ ♦ వరుని గాంచి,
సీ॥ "జనమన్నిరీక్ష తే ♦ జశ్శాలి! భారతఖండ ప్రచండ మా ♦ ర్తాండమూర్తి!
నీ వుండుచోటనే ♦ నిఖిలధర్మము లుండు; సత్య ముండును; నిత్య ♦ జయము నుండు;
నాసూర్యభగవాను ♦ నట్టివాఁడవు; దినదినమును నిన్నుఁ జూ ♦ చిననె చాలుఁ;
పావిత్ర్య గాంభీర్య ♦ భావముల్ క్రొత్తందనంబును దఱుఁగ వే ♦ నాఁడు గాని;
తే॥ పూర్ణ సాత్వికానందరూ ♦ పుఁడవు! రాజ పుత్రసంస్థాన మేటికి ♦ భూభువనము
లన్నిఁటి జయింపఁ గలుగు మ ♦ హాభుజుండ; వనఘ! నీమైత్రి పరమభా ♦ గ్యంబుగాదె!
క॥ "మాజీవితములు నీపద పూజకు విడిచితిమి; కొదవ ♦ పొడమ"దనఁగ, ఖే
ల్వాజాని "సందియం బేలా! జయవెట్టంగ లోక ♦ మని సేయఁ దగున్. 24
సీ॥ రేఁగెడు సమరఖే ♦ రీభాంకృతుల్ విప్రవితతి నాందీవాద ♦ వేదరవము!
గళముల వ్రాలు వై ♦ రుల తీక్ష్ణకరవాలధారలు కల్యాణ ♦ హారచయము!
పొగ రేఁగి క్రాఁగి గు ♦ ప్పునఁ బ్రేలు లోహనాళాగ్నులు మంగళ ♦ హారతులును!
దస్యుల గళ గళ ♦ ద్రక్తపూరములు దేహమున సోఁకిన వసం ♦ తముల రంగు!
తే॥ వైరిమధ్యస్థలంబు వి ♦ వాహవేది! మొగలుభటవిదారణములు ♦ భూతబలులు!

గా విజృంభించి సమరరం ♦ గమునఁ బోరి పెండ్లియాడుదు మిఁక వీర♦విజయలక్ష్మి." 27
తే॥ అనిన, బేడ్లా-కొఠేరియా ♦ మనుజవిభులు; "మాతృదేశ విముక్తికై ♦ మాయఖిలము
నించుకయు జాగుసేయ క♦ర్పించుకొనఁగ సిద్ధముగ నుందు"మనఁ, గృష్ణ♦సింహవిభుఁడు,
సీ॥ "విన్నవించెద నొండు ♦ నిన్న హల్దీఘాటుకనుమలో నసమసం ♦ గరము నడపి,
వ్రాలిన వారు శా ♦ శ్వతయశస్సాంద్రు లౌదురు; కాని వారి కం ♦ దఱకుఁ దోడు
చైతకాశ్వము చిర ♦ స్మరణీయమై యొప్పు; నది వ్రాలిన ప్రదేశ ♦ మందుఁ బెద్ద
యరుగును నద్దాని ♦ యంచునఁ గూపసత్త్రములు ప్రతిష్ఠించి ♦ దానిపేరు
తే॥ నిలుప సెల వీయఁ దగు" నన్న♦నృపతి "యకట! దానిఋణమును దీర్ప నా♦తరమె! మీరు
కోరినటులు చేయింపుఁడు ♦ కొఱఁత వలవ" దని పలికి యందఱును గల♦యఁగఁ జూచి,
ఉ॥ "పట్టిన పట్టు పట్టినదె; ♦ ప్రాణము దేహమునందు నుండ, నే
పట్టున మానఁగాదు; మన ♦ పై కరుదెంచు తురుష్క-సేన లీ
గుట్టలు చొచ్చు టెల్ల యము ♦ కోఱలు చొచ్చుటె యంచు గుండియల్
కొట్టుకొనన్ మెలంగవలె ♦ లోకులు కన్నులు విచ్చి చూడఁగన్. 28
సీ॥ యవనసంగ్రామ మ ♦ హానాటకప్రదర్శనమున నిన్నఁటి ♦ దినమునందు
జరగు హల్దీఘాటు ♦ సమరోత్సవంబు ప్రస్తావంబు చందమై ♦ సాఁగియుండెఁ;
బ్రథమాంక మింకఁ బ్రా ♦ రంభంబు గానుండు; నడుమ వ్యవధి తద్ద ♦ యుఁడరఁ బోవ;
దెన్ని యంకంబు! లె ♦ న్నెం డ్లాడవలయునో! యెట్టులు ముగియునో! ♦ యెఱుఁగరాదు!
తే॥ మంగళాచరణము మొదల్ ♦ మంగళంబు వఱకు నుత్తరోత్తర రస ♦ ప్రౌఢి వెలయఁ,
దేఁకువ వహించి వర్తించి ♦ తృప్తిపఱుప వలయు నీవిశ్వసభ్యప్ర ♦ పంచకమును. 29
తే॥ చెలఁగె నొకభంగి మనపరి ♦ స్థితులు నేఁటివఱకు; "ముం దున్నది ముసళ్ల♦పండు"వనెడు
కరణి వచ్చుకాలము కష్ట ♦ గర్భిత మగు; నేకలింగేశ్వరుండె తో ♦ డింక మనకు." 30
సీ॥ అనినఁ "గొండలు పిండి ♦ యైపడ వర్తింతు మింక సందేహింప ♦ నేల! దురము
నిలుపక సాఁగింప ♦ వలె" నంచుఁ బలికి రందఱు; "మంచి" దనుచుఁ బ్ర ♦ తాపవిభుఁడు
హర్షాశ్రుకలితనే ♦ త్రాంచలుఁ డయ్యెఁ; వా రరిగిరి భూధర ♦ ప్రాంతములకు;
వానకా రరుదెంచి ♦ భయదనీలాంభోధరము లాకసమ్మునఁ ♦ గ్రమ్మసాఁగెఁ;
తే॥ వాన జడిపట్టి కురిసె; యా ♦ వనబలములు గిరులఁ ఓరుగఁ జాలక వెన్క♦కరిగె; నంత
ఊష్మబిడౌజున కబ్బె వి ♦ శ్రాంతి కొంత; పెరిమ హేమంతము ప్రస ♦ వించెఁ బ్రకృతి.
గీ॥ కాఱుమొగిళులతో వాన ♦ కారు దాఁటెఁ; గెఱలి చలి ప్రకృతికి గిలి ♦ గింత లిడియెఁ;

గానఁ గోనల షహాబాజు ♦ ఖాను గడచి షాజు హారావళీసీమ ♦ పట్టుఁ జేర్చె. 32
సీ॥ అలసలుంబ్రాసీమ ♦ యందుండి పిడుగుల గేరు వీరులఁ దెచ్చెఁ ♦ గృష్ణసింగు;
ఝాలూరిసేనల ♦ తో లేచి వచ్చె దుర్వారవిక్రముఁ డైన ♦ భానుసింగు;
సాద్రియందుండి ఝూ ♦ లాన్వవాయులసేన లన్ని దోడ్కొనివచ్చె ♦ శ్యామసింహు;
డా బునేరా–షాపు ♦ రాధీశులు శిశోదియావీరభటులతో ♦ నరుగుదెంచి;
§ తే॥ రింక బేండ్లా-కొఠేరియా♦నృపులువచ్చి; రవల సూర్యమహలునుండి♦యచటఁజేరె
దుర్జయుఁడు; దుర్నివార బం ♦ ధురబలుండు భిల్ల సేనలతో డాసె ♦ భీమచాందు. 33

—*) రెండవ సంవత్సరము యుద్ధము. (*—

చ॥ తనపయి వచ్చు వైరులఁ బ్రి ♦ తాపమహీంద్రుఁడు మాఘశుద్ధపం
చమి నెదిరించె, శైలముల ♦ దండ, విశాల సమున్నతప్రదే
శముల; దురంబు ఘోరముగ ♦ సాఁగె; దురుష్కులు రాజపుత్రులున్
సమసిరి వేనవేలుగను ♦ నాఁటి మహాసమరాంగణంబునన్. 35

చ॥ యవనులసేన సంఖ్యలకు ♦ నగ్గలమై జలరాశి వీచి పం
క్తివలెను బొంగి పైఁబడ ను ♦ దీర్ణపరాక్రము లయ్యు నాప్రతా
పవిభుని రాజపుత్రభట ♦ వర్యులు తజ్జ్వలనాస్త్రధాటి కో
ర్వ వలనులేక డీల్పడి ప ♦ రాజయమొందఁగ సాఁగి రయ్యెడన్. 35

⊕ క॥ మఱుసటి సంవత్సర మక్బరు మేవాడ్సీమఁ జొచ్చి ♦ స్వయముగ వసుధా
పరిపాలనాదికమ్ములు స్థిరముగ నేర్పాటుచేసి ♦ చేరెన్ బురికిన్. 36
క॥ అల బహిరంగసహాకంబుల యవనుల నోర్వఁ గష్ట ♦ ముగఁ దోఁపఁగ సే
నలఁగొని ప్రతాపవిభుఁ డిమ్ములఁ గుంభల్మియరు దుర్గ ♦ మును జొరఁదలఁచెన్. 37
సీ॥ క్రమముగాఁ గైలవా ♦ రాసీమ దాఁటుచు, నెత్తైన కొండల ♦ నెక్కి పోయి,
దట్టంబుగా నాగ ♦ దాళి మొల్చుటఁ గ్లిష్టమగు శైలమార్గంబు ♦ లందు నడచి,

---

§ We have also amongst the nobility of Mewar, two, who hold independent title of Prince or Rajah, one of whom is by far too powerful for a subject. These are the Rajas of Benera and shapoora, both of the blood royal.

⊕ Akbar himself entered Mewar, arranged the mode of administation, then procceded to Malwa.

"G. B. Malleson, C. S. I."

తొలుత బహిర్ద్వార ♦ ములు రెండు గడచుచుఁ జని హనుమద్ద్వార ♦ మునఁ గమించు
చును, విజయద్వార ♦ మునను శోణద్వారమునను రామద్వార ♦ మునను జొచ్చి
తే॥ సేన లన్నియుఁ గోటలోఁ ♦ జేరికొనియె; నా ప్రతాపప్రభూత్తంసుఁ ♦ డంబుదముల
నొరయుచు మహోన్నతమయి సుం♦దరమునైన మేఘభవనంబులో విశ్రమించెనపుడు.

—*) కుంభల్ మియరు యుద్ధము. (*—

ఉ॥ పుట్టలు వ్రీలి చీమల గు ♦ ముల్ వెలికిన్ బరతెంచు కైవడిన్
దట్టములై వడిన్ మిడుత ♦ దండు గుముల్గొని దూఁకునట్లు పెం
గుట్టలలోఁ దురుష్కభట ♦ కోటి చొరంబడి నాల్గుదిక్కులన్
ముట్టడివేసి దుర్గమును ♦ ముంచెను పెద్ద పిరంగి వ్రేటులన్. 39

సీ॥ విక్రమంబున కాది ♦ క్షీణమైన ప్రతాపుఁ డదరి నాల్కలు సాఁచు ♦ నగ్నిశిఖల
వంటి రాజస్థాన ♦ భటులఁ బ్రేరేప, నా మడమ ద్రిప్పని మేటి ♦ కడిమికాండ్రు
గోడలు బురుజులు ♦ గోపురంబుల నెక్కి పీడ కొక్కుఁట శిలా ♦ వృష్టి గురియ,
భిల్లవీరులు లోక ♦ భీకరంబుగ ధనుష్టంకార మొనరించి ♦ శాత శర ప
తే॥ రంపరలఁ జిత్తజల్లుగా ♦ నింపుచుండ యముఁడు నాల్క సాఁచినయట్లు ♦ యవనసేన
దిన దినము గంట గంటకుఁ ♦ దేకువ సెడి బలము తఱిఁగి యంతంతకుఁ ♦ బలుచనయ్యె.

తే॥ ప్రళయమార్తాండువలెఁ బ్రతా♦పప్రభుండు వహ్నిఁ గురియింప మొగలాయి♦ భటులు కోట
వైపు చూడలేరైరి; షా ♦ భాజుఖాను రాతిగుండియలోఁ బెద్ద ♦ బీతు దవిలె. 41

సీ॥ గుళులుగుదుల్ బాణ ♦ కోటు లాయుధములు కుంభవృష్టిగఁ బెల్లు ♦ కురియుకతన
యవనవీరులు తల ♦ లవిసి సంధులు వ్రీలి గాత్రముల్ రక్తసి ♦ క్తంబుగాఁగ
రణరంగలక్ష్మియు ♦ రక్తాభిషేకంబు చేసిన చందమై ♦ చెదరె సేన;
క్షణములు బలిసి యు ♦ గంబులై నిలిచె; షాభాజుఖా నేమొన ♦ ర్పాఁగఁ దోఁప
తే॥ కడలు నొంది యాబూపర్వ ♦ తాధికారి నాప్తుని బ్రతాపఘురు దేవ ♦ రాధిపతిని
ధన కనక వస్తు వాహన ♦ తతులతోడ నరిగి, తన్నుద్ధరింపుమం ♦ చాశ్రయించె. 42

ఉ॥ క్రచ్చఱఁ గోటఁ జొచ్చి నడు ♦ రాతిరి యన్నరూపదానవుం
డచ్చఁపుఁ జీకటిన్ 'నవగు' ♦ నాఖ్య రహించెడు కూపమందునన్
బెచ్చు విసంబు పోసి కలి ♦ పెన్ నెనరించుకయైన లేక; హా
పచ్చని యింటఁ జిచ్చునిడు ♦ పాపుల కేపని చేయఁ గానిదా! 43

తే॥ కోటలో నదియొక్కఁడే ♦ కూపమగుట, నంద నాసీరమును గ్రోలి; ♦ రం దనేకు
లసువులను వీడి; రిదిచూచి ♦ యా ప్రతాపనరపతిని భానుసింహుండు ♦ దరియ నేగి,

సీ॥ "జలముల విసమును ♦ గలిపి దేవరపతి తడిగుడ్డ గొంతుకల్ ♦ తఱిగినాఁడు;
నెలలుగా మొగలుసే ♦ నలు పోరినను నేఁడు గలిగిన నష్టంబు ♦ గలుగలేదు;
నిటఁ దడవున్న ని ♦ శ్చితుకంబుగ సంఘమృతి గల్గుటయు ధ్రువం; ♦ బీవు కృష్ణ
సింహాదులను గూడి ♦ శీఘ్రంబె దుర్గంబు దాఁటిపోవుట మేలు; ♦ తనువులందుఁ

తే॥ బ్రాణములు గల్గుదాఁక మ♦ద్భటులు నేను కోట మొగలాయిబలము చే♦కొనకయుండ
నని యొనర్తుము;మాఱుమా♦టాడకేగు; మర్గకొనువాఁడఁ గనుల నీ♦యడుగుదోయి."

❀ క॥ అని వినయంబునఁ బ్రార్థించిన నందఱు నర్లె యొత్తి ♦ చెప్పకొనఁ బ్రతా
పనృపతి సమయ మెఱుంగుచు మనమును నొడఁబఱచె నొక్క ♦ మాదిరిగాఁగన్.

—*) ప్రతాపసింహుఁడు చేవందా దుర్గమును జేరుకొనుట. (*—

క॥ క్రందుగ మేవాణ్ణిర్రృతి దిశందగు చప్పన్నసీమ ♦ శబరులదేశం
§ బం దరిగి ప్రతాపుఁడు "చేవంద్రా"దుర్గంబుఁ జేరె ♦ బలములతోడన్. 47

సీ॥ "మునుపటివలె దుర్గ ♦ మునునుండి పోరాడఁబూనిన విషజలం ♦ బులను ద్రావి
పూటకేనును సైన్య ♦ ములును ద్రుగ్గుట ధ్రువం; బిహపరంబులు రెంటి♦కిదియు దూర;
మెట్టులైనఁ దప్పదు ♦ మృతి; యట్లుగాన దుర్గబహిర్గతుఁడనై య ♦ రాతిసేనఁ
జిచ్చుఱ పిడుగట్లు ♦ చీలిచి చెండాడి చిందరవందర ♦ చేయనె తగు"

తే॥ ననుచుఁ దలపోసి తనదుసై♦న్యమ్ముఁగొనుచు ముందుఁగల హనుమద్ద్వార♦మును దెఱచుచు
హరుని ఫాలనేత్రజ్వాల ♦ ననుకరించి భానుసింహుఁడు వైరుల ♦ పైన ద్రాలె. 48

❀ Pratap took post in Kumbhalmer which was invested by Koka Shabaz Khan. He here made a gallant and protracted resistance and did not retire till insects rendered the water of the "Nougun" well, their soul resource, impure. To the treachery of the Deora chief of Aboo, who was now with Akbar, this deed is imputed.

"Annals of Mewar"

§ 'Chaond' is a town in the heart of the mountainous tract on the south west of Mewar called Chuppan, containing about three hundred and fifty towns and villages peopled chiefly by the aboriginal bhils.

"Annals of Mewar."

—*) చంద్రభట్టారకుఁడు భానుసింహునకుఁ దోడుపడుట. (*—

తే॥ అనిలుఁ డనలంబునకును దో ♦ డైనయట్లు సిద్ధహస్తులు విక్రమ ♦ శుద్ధులైన
సద్భటులఁగొంచుఁ గవిరాజు ♦ చంద్రభట్టు భానుసింహునకును సాయ ♦ పడియె నపుడు.

ఉ॥ మండెడు వహ్నికుండముల ♦ మాడ్కి విలోకన విస్ఫులింగముల్
నిండ, హయవ్రజంబుఁ గద ♦ లించుచు భూరిఖురాగ్రఘట్టనా
ఖండ ధరాపరాగముల ♦ క్రందున గాఢతమంబుఁ గూర్చి యు
ద్దండత రాజపుత్రభట ♦ తండము దాఁకె నరాతికాండముల్. 50

తే॥ వీరకేసరులను బోలు ♦ భిల్లభటుల కరకలిత కార్ముక కదంబ ♦ కములనుండి
పక్షితతి మాడ్కి శితబాణ ♦ పటలి లేచి తురకమూఁకల శిరముల ♦ నఱికివైచె. 51

ఉ॥ అంతఁ దురుష్కసేనల మ ♦ హాహవ శౌర్య విలాసరేఖ సా
యంతన మొందుచుండ, నలి ♦ నాప్తుఁడు పశ్చిమవార్ధి డాసి సా
యంతనముల్ బొనర్చెను! ర ♦ యమ్మున నాసఫుఖాను సేనతోఁ
జెంతఁ గనంబడెన్ యవన ♦ సేనలు పొంగె సముద్రముల్ బలెన్. 52

చ॥ యముని కరాళజిహ్వక క్రి ♦ యన్ జెలరేఁగుచు భానుసింహుఁడున్
సమర మొనర్చుచున్ మొగలు ♦ సైన్యముఖంబును వ్రచ్చి చొచ్చి గ
ర్భమునను దూఱి వైరుల శి ♦ రంబులు రాసులు పోసి పోసి ప్రా
ణమును ద్యజించె నబ్బురము ♦ నన్ రిపులున్ దను మెచ్చి యార్వఁగన్. 53

మ॥ కవిరా జాదినరాజువోలెఁ గర ము ♦ గ్రస్ఫార తేజంబుతో
నివముల్ మాపెడునట్లు వైరిగణముల్ ♦ హింసించి మందేహదై
త్యవితానంబులలోనఁబోలె రిపుసం ♦ తానమ్మునన్ జిక్కి, గా
యపడెన్; నిర్గత రక్తధారలు తిరం ♦ బై పాఱెఁ బెన్కాల్వలై. 54

సీ॥ బ్రహ్మవంశంబు పా ♦ వనమై పొదల బృహస్పత్యంశమునఁ బుట్టు ♦ బ్రహ్మవేత్త,
పికరాజువోలె గొం ♦ తుకయెత్తి మధురగీతికలు పాడిన మేటి ♦ సుకవిరాజు,
క్రమత హల్దీఘాటు ♦ రణమునం దరికోటి దోమలట్టులు ♦ దోలు భీమసేనుఁ,
డజరామరఖ్యాతి ♦ నవనిపై నిలుపంగఁగలుగు శతాధిక ♦ గ్రంథకర్త,
ఆ॥ వీరరసము వెల్లి ♦ విరియఁ గుంభల్మియర్ రణము నడపు విలయ ♦ రౌద్రమూర్తి,
❀ చంద్రభట్టు చొచ్చె ♦ సవితృమండలి, నమావాస్యగాఁగ నాత్మ ♦ పక్షమునకు.

❀ On this occassion also fell the chief bard of Mewar, who inspired by his deeds as well as by his song, the spirit of resistance to the 'ruthless King' and

మ॥ వనధిం జేరు మహానదీజలము స ♦ ర్వం బందునం లీనమై
చను చందంబున రాజపుత్రులు తురు ♦ ష్కశ్రేణులం జీల్చుచుం
జని నిశ్శేషముగాఁగఁ గూలి; రటుపై ♦ షాభాజుఖాం సేనలం
గొని మోగల్ధ్వజ మెత్తి చేరికొనియెం ♦ గుంభల్మియర్ దుర్గముం. 56

—*) మానసింహుఁడు ధర్మేతి-గోకుండా దుర్గములఁ జేకొనుట. (*—

శా॥ నిండెం గొండలలోన మోగలుభటా ♦ నీకంబు లందంద; ను
ద్దండప్రాభవశౌర్యధైర్య రతుఁడా ♦ "ధర్మేతి" దుర్గంబు "గో
కుండా" దుర్గము మానసింహుఁడును జే ♦ కొంచుం మొగల్సేన లం
దుండం జేయుచు ఢిల్లికిం జనియె న ♦ త్యుత్సాహ మేపారఁగం. 57

తే॥ ప్రళయకాలాగ్ని శిఖమాడ్కిఁ ♦ బ్రజ్వరిల్లి శత్రుసైన్యాటవులఁ గాల్పఁ ♦ జాలు యోధ
శేఖరుఁడు మహబత్ఖాను ♦ సేనతోడ నుదయపుర మాక్రమించి యం ♦ దుండసాఁగె.

ఉ॥ "స్థాణుఁడొ విష్ణుఁడో మఱి ప్ర ♦ తాపుని మానవమాత్రు సంగర
క్షోణిని గెల్వ నిట్లు కొతు ♦ కుం బడ నేటికి! నేఁడు నాము న
క్షీణబలంబు లోకములు ♦ కీర్తనసేయఁగ వానిఁ దాఁకి స
ప్రాణునిగాఁగఁ బట్టుకొని ♦ వచ్చెద" నంచుఁ బ్రతిజ్ఞ చేయుచుం, 59

—*) ఫరీదుఖాను ప్రతాపసింహునితోఁ జేయు యుద్ధము. (*—

సీ॥ ఆఫరీద్ఖాను సై ♦ న్యముల నద్రులనిండ నెక్కించె; నంతపై ♦ నొక్కనాఁడు
రాణాయు వెడలి దు ♦ ర్గబహిఃప్రదేశంబులను జరించుచునుండె ♦ ననుచుఁ దెలిసి
చమువుల నాల్గుభా ♦ గములుగా విడఁదీసి యనుమాన మున్నచో ♦ ట్లాక్రమించి
వేఁగుజామైన రా ♦ ణాగారు చిక్కును రిది తప్ప దని నమ్మి ♦ నిదురవోయె;
తే॥ నర్ధరాత్రమ్మునన మహాగ్ని ♦ యద్రిఁ దోఁచె; నది ఫరీదు దవానలం ♦ బని తలంచె;
రాజపుత్రసేనలు గొల్వ ♦ రాజగురుఁడు ముంగువై పునఁ దాఁకెన ♦ మొగలుసేన.

---

whose laudatory couplets on the deeds of his lords are still in every month. But the spirit of poesy died not with him for, princes and nobles, Hindu and Toork vied with each other in exalting the Patriot Pratap, in strains replete with those sentiments which elevate the mind of the martial Rajput who is inflamed into action by this national excitment.

" Annals of Mewar "

ఆ॥ అంటరాని మంట ♦ యాసలుం బ్రాస్వామి యుక్కుతునియ లట్టి ♦ యోధులఁ గొ
యవను లున్న లోయ ♦ యవ్వలి దెస నెల్ల ముట్టడించి త్రోవ ♦ మూసి వైచె.

ఉ॥ కాకులుఁబోలె వైరులు వి ♦ కావికలై యఱవంగఁ జుట్టి ద
ర్వీకరభీకరంబులగు ♦ పెద్దకటారుల నెత్తి స్వాంతమం
దేకడ జంకులేక వధి ♦ యించి ప్రతాపుఁడు కృష్ణసింహుఁ డు
గ్రాకృతిఁ దోఁపఁజేసిరి ర ♦ ణావని మోదుగు పూచి నట్లుగన్.

తే॥ పదియునైదువేల్ భటులు వెం ♦ బడిని గొలువ రాయసింగుదయపురిఁ జే♦రంగ
బొబ్బ లార్పులు గర్జనం ♦ బులు దనర్ప వ్యాఘ్రశైలంబు డాయంగ ♦ వచ్చె న

ఉ॥ వచ్చుట తా నెఱింగి శర ♦ వర్షము గుప్పుచు భిల్లసేన కా
ర్చిచ్చునుబోలి గుట్టలను ♦ జెట్టుల పుట్టలనుండి గుంపులై
వచ్చి హఠాత్తుగాఁ బొదివి ♦ పాయలు పాయలుగాఁగఁ గ్రొచ్చఁగా
విచ్చి వితాకుఁ గాకువడి ♦ బెగ్గిలి పాఱెఁ దురుష్క సైన్యముల్.

ఆ॥ బ్రహ్మపుత్రనుండి ♦ పంజాబుదాఁకఁ గన్యాకుమారియును హి ♦ మాద్రి నడుమ
§ మెఱసెఁ బరమశాంతి; ♦ మేవాడ యొక్కండె కదనలక్ష్మి కయ్యెఁ ♦ గాపురమ్ము

క॥ మెల్లగ 'మండలగృహ' మబ్దుల్లాఖాన్ మాత్స్యమర్గ ♦ మును నా"షేరో
నెల్లా"ధరఁ గలదానిని బల్లిదుఁడగు మానసింగు ♦ పట్టెరి వరుసన్.

⊛ తే॥ శ్రావణమురాకఁ గొంత వి♦శ్రాంతిఁగొనుచు మార్గశీర్షమ్ముతోడఁ గ్ర♦మ్మఱఁ బ్ర
విసరములు రేఁగ, నిసుమంత♦విసుగుపడక రణము సాగించుచుండె నా♦రాజ గ

సీ॥ ఏఁటేఁట నెలనెలఁ ♦ గృశియించె దేహంబు! నవసిపోసాఁగె నే ♦ నాబలంబు!
దుర్గంబులెల్ల శ ♦ త్రుగతంబు గాఁజొచ్చె! ద్రవ్యసంపత్తి త ♦ ద్దయును దఱిఁగె
భారమ్ముగాఁ గుటుం ♦ బము వృద్ధి యగుచుండె! ననుదినం బాపద ♦ లతిశయిల్లె
నానాఁట నెదిరిసే ♦ నలపెంపు లావయ్యెఁ! దలఁదాఁచుకొనుచోటు ♦ తక్కువ

---

§ The ruler of Mewar was being hunted by the imperial troops, b no other part of India was the sound of arms heard.

"The Emperor Akbar."

⊛ Unaccustomed to such warfare the mercenary moguls became disg in combating a foe seldom tangible; while the monsoon swelled the mot streams filling the reserviors with mineral poisons and the air with pestil exhalations. The periodical rains accordingly always brought some respite to P

"Annals of Mewar."

తే॥ చెట్టులను బుట్టలను బ్రాపు ♦ చేసికొనుచుఁ గడుపు నించుచుఁ బూటలు♦గడుపవలసె!
గడియగడియ కరుల్ వచ్చు ♦ కతన నిజ నివాసముల బెక్కుమార్లు మా♦ర్పంగ వలసె.

—*) అక్బరు సైన్యము నంపి కైలవారాసీమలోని ఫలవృక్షములఁ గొట్టించుట. (*—

సీ॥ "పురములు మార్చి కా ♦ పురములనెత్తించి పదివేలపల్లెలు ♦ పాడువెట్టె!
యవరేఖ యంతైన ♦ నవని దున్నుటయులే! దొకగింజయునుధాన్య ♦ మొదవఁబోదు!
కైలవారామహా ♦ గహనంబు ఫలముల దినమున కొకఁడుగాఁ ♦ దినుచుఁ బ్రదుకు!
నెన్ని యత్నంబుల ♦ నే నొనర్చినను లోఁబడఁ! దంతకంతకుఁ ♦ బటిమఁబెంచుఁ!
గీ॥ గావునను మీరు కైలవా ♦ రావిపినము చేరి ఫలవృక్షములనెల్లఁ ♦ జెండివైచి
యాప్రతాపేంద్రు వెదకి వె♦న్నంటి వేఁట లాడుఁ"డని పాదుశాహి సై♦న్యముల నంపె.

క॥ పొడవును వెడలుపు పెక్కుమడలగు నాకైలవార ♦ మహియందుఁ జొరం
బడి యవనులు ఫలతరువులు పుడమిన్ బడఁ గొట్టి రొకఁడు ♦ పొలివోకుండన్. 70

క॥ కొందఱు భటులను వృషభములం దన వెంబడినిగొని ఫ ♦ లంబులకై తో
పుం దరిసి శ్యామసింహుం డంపఁ బడిన చెట్లు చూచి ♦ యాప్తులఁ గనుచున్; 71

క॥ "మన తిండి చెఱచి యవనులు చనుచుండిరి; వారిఁ గదిసి ♦ సమయింతము రం"
డని రేఁపి యహితసైన్యంబును దెంపరియగుచు వెన్ను ♦ ముట్టఁగఁ దాఁకెన్. 72

క॥ అనుచరులఁ బద పదండని తనముంగలఁ దఱిమి తురక ♦ దళవాయి వడిన్
దనపిక్కబలముఁ జూపఁగ వెనుదిరుగుచు శ్యామసింహ ♦ విభుఁ డరుదెంచెన్. 73

క॥ స్థితిగతులెల్ల సలుంబ్రాపతి కెఱిఁగింపఁగ నతఁడు ♦ స్వామిని గని "దే
వ! తురుష్కులు ఫలవిటపిప్రతతి నఱికి రనుచు నేఁడు ♦ వార్తలు వచ్చెన్. 74

చ॥ దినమున కొక్కపండు మఱి ♦ తీయని తీర్థము నొక్కచేరెడున్
గొని మునిరాజవృత్తిమెయి ♦ గొబ్బునఁ గాలము పుచ్చుచున్న నీ
కును రమఁబోలు నీలలన ♦ కున్ మదనోపమ మాజులాంగులా
తనయుల కక్కటా! చెనఁటి ♦ దైవము తిండికిఁ గర్వు చేసెనే! 75

గీ॥ పౌరుషంబున్న సంగ్రామ ♦ వీరరంగముల మనలఁదాఁకి దర్పించి ♦ గెలువవచ్చుఁ!
గట్ట! పూచి కాచిన చెట్లు ♦ గొట్టుటయును గౌరవమె! వట్టి కటిక మొ ♦ క్కలముగాక!

సీ॥ అడుఁగులకును మ్రొక్కి ♦ యర్థించి కొనివచ్చి యమృతాభిషేచనం ♦ బాచరించి
బంగారు జిలుఁగు దు ♦ వ్వలువలు గట్టించి నవరత్నమయ భూష ♦ ణములు దొడిగి

కర్పూరమిళిత సు ♦ గంధచర్చ లలంది పరిమళపత్ర పు ♦ ష్పము లొసంగి
నవపాయసాహార ♦ నైవేద్య మిచ్చి భక్తినెయి నాత్మప్రద ♦ క్షిణము చేసి
గీ॥ కొలువఁదగు దేవుఁడవు నాకుఁ; ♦ గొంతకాల మారఁబండిన పండు లా ♦ హారమిడుట
కైవగలఁ బొక్కుచుంటి; నేఁ ♦ డవియు లేని యధికదుర్దశ వచ్చె; నే ♦ మని తపింతు!"
క॥ అని కడుజాలిమెయి వచించిన సచివప్రవరుఁ జూచి ♦ చిఱునగవు ముఖం
బున మొనయఁగఁ "దండ్రీ! యెంతని నీప్రేమంబు మహిమ ♦ నగ్గింపఁగనౌ! 78
గీ॥ కంచె చుట్టును నెలకొల్పి ♦ కాపు వెట్టి జలము పాఱించి పండించి ♦ ఫలము లెల్ల
బండ్లపైఁ దోలి మన కిచ్చు ♦ భంగిమైన శుభమెకద! యేదిపగ తురు ♦ ష్కులకుమనకు
క॥ తలయెత్తుటాది విమతుల సిలుఁగుల నిడు మీకు వగవఁ ♦ జెల్లునె! మనముర్
వలగొని రాల్ ఱువ్విన వారలు పువ్వులు రువ్వఁబోదు ♦ రా! యెందైనన్. 80
సీ॥ కైలవారామహా ♦ గహనంబు సువిశాల! మడ్డాకింతయు లేని ♦ యారబయలు!
ప్రకృతి యచ్చటఁ బెద్ద ♦ పండ్లతోపును బెంచె! రాకపోకలకు మా ♦ ర్గములుగలవు!
చనుదెంచి యెవరు గో ♦ సిన వద్దనవుచెట్టు! లఖిల జనాకర్ష ♦ మచటి ఫలము:
లందఱ కందెడు ♦ నా తోటపై జీవితమ్ములు మోపి యా ♦ ధారపడుట
గీ॥ మనదితప్పగు! రిపులనే ♦ మనుటకుండుఁ! బగను సాధించి మనల లోఁ ♦ బఱచుకొనఁగ
నింతకన్న వీలగుమార్గ♦మేదిగలదు! మనమె యాహారమును మార్చు♦కొనుటయొప్పు!
సీ॥ ఇందు సం దనకుండ ♦ నెందైనఁ గలదిగఁ! జిక్కింతలేక చేఁ ♦ జిక్కు నదిగ!
నెండకు వానకు ♦ నింత వాడనిదిగఁ! గాల భేదములేక ♦ క్రాలు నదిగఁ!
బాదుపాగాదు దే ♦ వతలెల్ల వచ్చి వాసరవార మాస వ ♦ త్సరములేల
శ్రాంతి నొందక పెక్కు ♦ బ్రహ్మకల్పములు కష్టించిన నిసుమంత ♦ చెడనియదిగఁ!
గీ॥ బారలును గుద్దలులు వట్టి ♦ పని నడిపిన మూఁడు జాములలోపల ♦ మొదటికన్నఁ
దఱిమి విమతుల వీపులఁ ♦ బెరుగునదిగ వెలయు నాహారమును గను ♦ పెట్టువాఁడ!
సీ॥ పెక్కామడలదాఁక ♦ వెడలుపు పొదవునై హారావళీశైల ♦ మలరుచుండు!
సూదిమోపఁగ సందు ♦ సుంతలేకిచ్చోటఁ బెరుగు "మో" లనియెడి ♦ బీడుగడ్డి;
దీని రుచి యొకింత ♦ తీయనై యుండుఁ! బ్రొద్దుట వెళ్లి మనభటుల్ ♦ దోకిఁ తెత్తు!
రవిరుబ్బి రొట్టెల ♦ నువుమైఁ బోయించి ముందుకాలము పొట్ట ♦ పోసికొంద!
గీ॥ మకట! యిది కష్టమని మది ♦ నడలఁరాదు! కొంచె మలవాటుపడిన రు ♦ చించిలేఱు!
నాకలి నడంప నే తిండి ♦ యైనఁ జాలు! గార్యగౌరవమున రుచిఁ ♦ గననిదేది! 83

ఉ॥ తినఁగాఁ దిండి యొకండె యేటికిఁక! నా ♦ దేహంబునన్ జీవమున్
జనెదన్ గాక మనుష్యమాత్రునకు శి ♦ క్షం జెప్పుదున్ వంచఁబో
వను; జేనెండగు పొట్టకూటికయి దై ♦ వప్రాయమౌ కీర్తిమో
సిన స్వాతంత్ర్యము నమ్మివేయఁగల దు ♦ శ్శీలుండు క్షుంతవ్యుఁడే! 84
ఈగడ్డిరొట్టె తిండికిఁ ద్యాగము స్వాతంత్ర్యయోగ ♦ ధర్మంబును దో
డై గెలుతు! మరులు కను మేలాగున విరిగెదరొ మన బ ♦ లమ్ములమోలన్. 85
ఇది సంతసింపనదనగు నెద వగవకు" మనుచు నినకు ♦ లేశ్వరుఁ డన "మే
లిది యాచరణీయము సౌఖ్యదమని యాకృష్ణసింగు ♦ హర్షము పొంగన్; 86
ఉ॥ "ఫలవృక్షంబులఁ గూల్చి నంతటనె య ♦ భ్రం బంతయున్ వ్రీలుచున్
దలపై వ్రాలు నటంచుఁ గుంది తమచెం ♦ తన్ జేరి దోసోహమున్
పలుకుల్ పల్కెదమంచు నెంచి రహితుల్! ♦ పంచాంగముల్ చించి చు
క్కలు లేవంచు వచించు పిఱికులు జో ♦ కల్ గావె యీకార్యముల్! 87
॥ కానిం డియ్యది యొకగతిగా నున్నది భటుల బీడు ♦ గడ్డిని దెండం
చానతి యిచ్చెద నే"డని యా నూత్నాహారనియతి ♦ నారంభించెన్. 88
॥ అంత నుండియు నాప్రతా ♦ పావనీశునకుఁ గుటుంబమునకు భటు ♦ లకును "మోలు"
గడ్డిరొట్టెలె గతియయ్యెఁ; ♦ గాలుచున్న కడుపునకు మందు గంజియన్ ♦ వడువుగాఁగ!
శా॥ ఒకనాఁ డాసపుఖాను సైన్యములతో ♦ నుగ్రాటవిన్ జొచ్చి ముం
దుకు నేతేరఁ బ్రతాపుఁ డాత్మబలమున్ ♦ దోడ్కొంచు నావిద్విష
త్ప్రికరంబున్ నలుమూలలన్ బెదరి పా ♦ ఱన్ బోర మర్దించి వె
న్కకు నేతెంచి నివాసభూమి దరియం ♦ గా నేగె మధ్యాహ్నమున్. 90

—*) ప్రతాపసింహుఁ డనుచరులకు "దోనా" పంచి పెట్టుట. (*—

మ॥ ఒక దర్భాసనమందు రాజమణి కూ ♦ ర్చుండంగ సామంతు లిం
చుక దూరమ్మున నోసరిల్లి కరముల్ ♦ జోడించుచున్ నిల్చి; రా
నికటాద్రీంద్రబిలంబునుండి యనురా ♦ జ్ఞీ రత్న మవ్వేళ సే
వకుతో నంపెను బండ్లు రొట్టెలు ప్రతా ♦ పస్వామి కర్పింపగన్. 91
మ॥ ఫల మొక్కించుక త్రుంచి చేకొనుచు, నా ♦ పై రొట్టె నొక్కండు ము
క్కలుగాఁ జేసి యొకింత నోర నిడుచున్, ♦ గన్నన్న నందున్న వా

రల సామంతులఁ బిల్చెఁ; దగ్గతి నలుం ♦ బ్రాభర్త కేలొన్నడిప్పినన్
ఫలమున్ రొట్టియుముక్కఁ జేనిడెఁ బ్రతా ♦ పస్వామి దీపించుచున్. 92

సీ॥ సాష్టాంగ మెఱఁగి మ ♦ హాప్రసాదంబని చేదోయి యొగ్గి దో ♦ సిట గ్రహించి
తులకించు భక్తిఁ గ ♦ న్నుల నద్దుకొని వెన్కఁ జనుచు యథాస్థాన ♦ మున వసించె;
నటుపైన సూక్తసిం, ♦ గంత ఖేల్వాపతి, బేడ్లా-కొడేరియా ♦ విభులు, పిదప
నా సాపురా-బునే ♦ రాధీశు, లవల దుర్జయసింహుఁడును నల్లె ♦ సంగ్రహించి,
తే॥ పరమభగవత్ప్రసాదంబు ♦ భంగిఁ జూచి యాజగద్గురు చంద్రముం ♦ డారగించు
పిదపఁ దామెల్ల భుజియింప ♦ వేఁచియుండి రధికభక్తి నర్ధనిమీలి ♦ తాక్షులగుచు. 93

సీ॥ కడుపునిండుగఁ గూడు ♦ కట్ట జేనెడు గుడ్డ, తలదాఁచుకొన సుంత ♦ నెలవులేక
§ పరమదరిద్రదే ♦ వతలట్టు లుండు నా పటువీరలోకైక ♦ పట్టభద్రు
లాదికాలమున మ ♦ హైశ్వర్య భోగభాగ్యములతో స్వర్ణసౌ ♦ ధములలోన
నెంతటి మర్యాద, ♦ యెంతటి విశ్వాస, మెంత మనశ్శుద్ధి, ♦ యెంతభక్తి,
తే॥ యెంత యుత్తమక్రమరూఢి; ♦ యంతకన్న శతగుణము లెక్కుడుగఁ దండ్రి ♦ సరణిఁజూచి
యాప్రతాపునిఁ గొలుచు దృ ♦ శ్యంబుఁగనఁగఁ గనులు వేయైనఁ దక్కు వే ♦ యనుచుఁదోఁచు.

—*) యవన సైన్యములు మేవాడపై నెత్తివచ్చుట. (*—

ఉ॥ వైభవసాంద్రుఁడై యవన ♦ వాహిని చుట్టును గొల్వ నొక్కభ
ద్రేభము నెక్కి యామడ లో ♦ కేగతిఁ దీవ్రత వచ్చు కాలరు
ద్రాభుని మానసింహుఁ గని ♦ యచ్చట నుండిన వార లున్నయ
ట్లై భుజియింప మాని వడి ♦ నేగిరి మొగలుసేన మీఁదికిన్. 95

ఉ॥ సేనలు రెండునున్ దగిలెఁ! ♦ జేతి కటారులు పూలమాలలై
మేనుల వ్రాలుచుండె! బలి ♦ మిన్ వల చుట్టిన వేటకాండ్రి ర

---

§ Yet amidst such complicated evils the fortitude of Pratap remained unshaken, and a spy sent by Akbar represented the Rajput and his chiefs seated at a scanty meal, maintaining all the etiquette observed in prosperity the Rana bestowing the Donah to the most deserving and which though only of the wild fruits of the country, was received with all the reverence of better days. Such inflexible magnanimity touched the soul of Akbar and exhorted the homage of every chief in Rajasthan.

"Annals of Mewar."

మ్యానన రేఖ యాయవను ♦ లందఁను, గ్రుద్ధమృగేంద్ర రేఖ రా
సైనికులందుఁ దోఁచె; రవి ♦ జారఁగ నిల్చిరి పోరు మోగలుల్. 96

—*) యవనులు రాజపుత్రుల దుర్గములను గొనుట. (*—

సీ॥ అవ్వల యవనసే ♦ నాధీశ్వరులు మూఁగి ముట్టడించిరి దుర్గ ♦ ములను గొన్న;
నజమీరుదుర్గంబు ♦ నందె ఖాసింఖాన్; పరీదుఖానుఁ డచల ♦ గృహముఁగొనియెఁ;
దోడరమల్లు తో ♦ డ్తోఁబట్టెఁ "జేవంద!" నింతలోపల "నమా♦యిత" గిరీంద్ర
దుర్గంబుఁ దవిలె న ♦ బ్దుల్లా; శిశోదియావీరులు మార్కొని ♦ పోరి; రిట్లు
తే॥ నెల జరిగె పోరు; కోట మో♦గలుల కయ్యెఁ; నా"మడేరియా" ప్రాంతమ్ము♦నందు "రాతి
కోట" యను దుర్గమును బట్టు ♦ కొని ఫరీదు యవనసేనా సమూహంబు♦నచట నిలిపె.

క॥ అంతట ఖాసింఖాను "వసంతా" దుర్గంబుఁ బట్టి ♦ సైన్యము నిడి యా
చెంతఁగల "ఛత్రకోట" ననంతచమూతతులు గొలువ ♦ నరికట్టుకొనెన్. 98

మ॥ యవనుల్ నాలుగువైపులన్ గదిసి దా ♦ వాగ్నిక్రియన్ గాల్పఁగా
భువనాతీతపరాక్రమాంకుఁడు ప్రతా ♦ పుం డట్లు సాయంతనం
బవుదాఁకన్ రిపుకంఠరక్తపుఁ బ్రవా ♦ హం బూడ్చి చల్లార్చి యా
రవి క్రుంకంగఁ గుటుంబ ముండు గుహఁ జే ♦ రన్ బోయె విశ్రాంతికై. 99

—*) దేవేరీ యుద్ధము. (*—

సీ॥ వఱువాత లేచి దై ♦ వప్రార్థనముచేసి, వినతిమై నుదితభా ♦ నునకు మ్రొక్కి,
కలయఁ గన్గొనిన మో ♦ గలు దండుతండంబు లెల్లదిక్కులఁ గొండ ♦ లీనినట్లు
పరిసర గహన గ ♦ ర్భము లాక్రమించి నిద్రింపఁ గాంచి ప్రతాప ♦ దేవుఁ డంత
నాబునేరా-షాపు ♦ రాధీశ్వరుల, సలుంబ్రాభర్త ఖేల్వాన్ప ♦ పా లు నూక్తు
తే॥ దుర్జయుని గొంచు వైరులఁ♦దోడర నరిగె; శ్యామసింహుఁ గుటుంబర ♦ క్షణకు నిలిపి!
యుభయసైన్యంబులకు నయ్యె ♦ యుద్ధ మమిత తీవ్రభంగి "దేవేరి" ప్ర♦దేశమందు.

సీ॥ శైలనిర్ఝరమట్లు ♦ సరభసమ్ముగ సలుంబ్రామహీపతి దాఁకె ♦ రాయసింగు;
ప్రజ్వలజ్జ్వలల ♦ వలె బునేరా—షాపురాధీశ్వరులు ముట్టి ♦ రసపుఖానుఁ;
బ్రబలదంభోళి సం ♦ రంభంబు వెలయ ఖేల్వాపతి తగిలె షా ♦ బాజుఖానుఁ;
బ్రకటప్రభంజన ♦ ప్రతిమానుఁడై యెదిరించె దుర్జయుఁడు ఫ ♦ రీదుఖాను;

26207
25.3.73

తే॥ దండధరుఁడట్లు దాఁకెఁ బ్ర♦తాపవిభుఁడు ముందుఁ గలుగు నబ్దుల్లాచ♦మూచయుఁ
భిల్లగణ మెల్లఁ గొలువ నా ♦ భీమచాంపు కడు విజృంభించి ఖాసిము♦ఖానుఁ
కం॥ పుడమి యద్రువ యమరాజుల వడువునఁ జెలరేఁగు నాత్మ ♦ భటు లందఱు
బడి రాఁగ మృత్యువటు సూక్తుఁడు మహబత్ఖానుఁ దగులు ♦ కొనె ఘోరముగ్
ఉ॥ ఆఁకలిగొన్న సింహానిచ ♦ యంబువిధాన మహాశిశోదియా
నీకిని బిట్టురేఁగి రణ ♦ నిష్ఠుర వీర తురుష్క కోటులన్
దాఁకి ప్రతాపసింహుని మ ♦ నం బలరారఁగ సుంత సంమవో
నీక శిరంబులన్ నఱకి ♦ యేఱులు పార్చిరి వేడిరక్తమున్.
ఉ॥ అంతటిలోఁ దురుష్కభటు ♦ లాసఫుఖానుని గూడి లోకదు
ర్దాంతపరాక్రమంబున న ♦ రాతులఁ దాఁకుచు షాపురావనీ
కాంతునిసేన వెన్కకరు ♦ గన్ విదళించి యజాండకర్పరం
బంతయు ముక్కలై పడఁగ ♦ నార్చిరి వీరరణోత్సవంబునన్.
ఉ॥ ఆధ్వని నాలకించి సుభ ♦ టాళులఁ గొంచుఁ బ్రతాపసింగు సూ
ర్యధ్వజమెత్తి ముందఱిమి ♦ యాసఫుఖానుని దాఁకి, తత్తురు
ష్కధ్వజినిన్ జొరంబడుచు ♦ సర్వము నాశనమున్ బొనర్చి, ద
త్తూర్ధ్వరహర్తయైన నిట ♦ లాక్షుఁడు వోలె వెలింగె నయ్యెడన్.
ఉ॥ ముందుఁగలట్టి వైరిబల ♦ ముల్ దనుఁ గాంచి తపించుచుండ, మ
ధ్యందినచండభానుని క్రి ♦ యన్ జెలరేఁగుచుఁ గృష్ణసింహుఁ డం
దంద విహారముల్ సలిపి, ♦ యందఱు ముందఱ విచ్చి పాఱుచున్
సందొనరింప: శౌర్యరభ ♦ సమ్మునఁ బోరె భయానకమ్ముగన్.
తే॥ రాయసింహు సేనావిస ♦ రమును దాఁకి చేను గోసిన చందానఁ ♦ జెండివైచ
కృష్ణసింహేంద్రు నుగ్రమూ ♦ ర్తిని గనంగ వీరులకునైన గుండె కం ♦ పించిపోవ
గీ॥ ప్రళయకాల దవానల ♦ జ్వాలయయి ఫరీదుఖాన్ దుర్జయుని మించి ♦ రేఁగి దా
రాజపుత్రసైన్యంబుపైఁ ♦ గ్రమ్ముకొనుచు రక్త కీలాలనిధిఁ జేసె ♦ రణతలంబు.
మ॥ తనదర్పోద్ధతి కోర్వలేక మహబ ♦ త్ఖాన్ సైన్యముల్ దిక్కులన్
గని యువ్వెత్తుగఁ బాఱుచుండఁగ, ఫరీ ♦ ద్ఖాన్ కాలరుద్రుండొకో
యన వెన్వెంటనె వచ్చె; సూక్తుఁడు ప్రతా ♦ పాధీశు పేరెత్తి యు
గ్రనృసింహాకృతిఁ బెంచి తాఁకెను ఫరీ ♦ ద్ఖాన్మాళి నుగ్గపడన్.

శా॥ ఆసూర్యాన్వయకాననేశ్వర మహా ♦ వ్యాఘ్రంబు దుర్వారబా
హాసంరంభవిజృంభణంబుఁ గని ధై ♦ ర్యం బూడుచున్ భీతి హె
చ్చి సైరింపఁగలేక యయ్యవనసై ♦ న్యం బంతయున్ విచ్చుచున్
దూసెన్ దత్పతియున్ షరీదు కలలం ♦ దున్ మర్వ లేకుండఁగన్. 110

సీ॥ లక్షలు సేనాబ ♦ లంబున్న, నంతటి యాశ్వికదళ మున్న, హస్తిచయము
లెన్నికకును మీఱి ♦ యున్నను, లఘుబృహన్నాళాస్త్రములు వేన ♦ వేల కున్న
సైన్యాధిపులు షోడ ♦ శశతంబుపై నున్న, రాసులురాసులు ♦ ద్రవ్య మున్న,
వలసిన యన్ని సం ♦ భారమ్ము లున్నను, సమర మేండ్లకొలంది ♦ సాగు చున్నఁ,
తే॥ దలను బూ వాడకుండఁ బ్ర♦తాపుఁడుండె ననుచుఁ బాదుషా వగవ, ధై♦ర్యంబు చెప్పి
యవనిఁ దలక్రిందుగాఁ జేతు♦ననుచు వచ్చి కడకు నిష్ఫలితి ననుచు సం ♦ కటమునొంది,

ఉ॥ ఖాసిముఖానుఁ డుగ్రభుజ ♦ గప్రభు మాడ్కిని మాడి లోకసం
త్రాసకర ప్రతాపుని బ్ర ♦ తాపుని దాఁకఁ దలంప, భిల్లసే
నాసముదాయ మడ్డుపడి ♦ నన్ రణ ముగ్రముగాఁగ సాఁగె; నా
గాసురహర్తఁబోలె శబ ♦ రాధిపుఁ డయ్యరులన్ బొరిగొనెన్. 112

తే॥ తురకదొరల సైన్యంబులు♦తురగములును పదులు నూఱులుగా గుములై♦గుములుగాఁగ
బలి యగుచు నుండె భిల్లభూ ♦ పతిభుజంబు నెక్కి నర్తించు పెనుపుట్టె♦డుక్క కడకు.

చ॥ స్థిరతర రాజపుత్రభట ♦ తీక్ష్ణభుజాబలధాటి కాగలే
కఱచి మహమ్మదీయ భటు ♦ లందఱు మారుతధాటి నిల్వలే
కొరుగుచు వ్రాలు పైరుగతి ♦ నోజ తొలంగి కలంగువేళ, ని
ష్ఠురబలశాలి వీరబలుఁ ♦ డున్ బరతెంచె భటాళి గొల్వఁగన్. 114

సీ॥ పడదాఁకి సోలెడు ♦ వారిపై నమృతవర్షము జాఱు రీతిఁ గ ♦ ర్కశ తురుష్క
చమువు లన్నియు రణో ♦ త్సాహంబుతో సముద్రములట్లు పొంగి యా ♦ రాజపుత్ర
సేనలపైఁ గవి ♦ సెను; బ్రతాపునిదెస యోధులు పోరాడి ♦ రుగ్రభంగి;
నపుడు చూపిన శౌర్య ♦ మప్పటి సాహసం బమరలోకశ్లాఘ్య ♦ మై తనర్చెఁ!
తే॥ దురకమూఁకలు ముందుముం ♦ దునకుఁ బొంగి యొత్తుకొనివచ్చు నొత్తడి ♦ కోపలేక
యాప్రతాపుని వీరసై ♦ న్యంబులెల్ల వెనుకకును మ్రొగ్గతిలునేమొ ♦ యనుచుఁదోఁచె

క॥ కాలాహికౄరులు నిజఝూలావీరులును బంచ ♦ శతసంఖ్యగఁ ద
న్నోలి భజింపఁగ శ్యామనృపాలుండు ప్రతాపుఁ జేరి ♦ వైరులఁ దాఁకెన్.

తే॥ శంఖరవములు సింహగ ♦ ర్జారవంబు లతిశయిల రాజపుత్రసై ♦ న్యంబు లెల్ల
నుబికి యుంకించి యురళించి♦యూఁదితాఁక విరిగిపడి వైరిబలము ని ♦ వ్వెఱఁగలంది.
తే॥ సూర్యభగవానుఁ డపరాబ్ధిఁ♦జొచ్చెఁ; యవన గణము పులి నాకి విడిచిన ♦ కండయగుచు
గడ్డికఱచెను; భిల్లులు ♦ క్రమ్ముకొనిరి కడల మునిముని చీఁకటుల్ ♦ గదియు కరణి.
శా॥ నూఱుల్ మించిన రాజపుత్రకుల దం ♦ డుల్ వేలకుల్ మించి యు
గ్రాహూతిన్ యవనుల్ పయిన్ బడఁ బ్రతా ♦ పాధీశుఁ డయ్యందఱిన్
బాఱన్ ద్రోలుచుఁ బుష్పవర్షము సురల్ ♦ వర్షింప వర్తించె; 'దే
వేరీయుద్ధ మపూర్వ' మన్న నుడి ప ♦ ర్వెన్ లోకవిఖ్యాతమై. 119

—*) ప్రతాపసింహుఁడు యుద్ధరంగమునుండి శైలగుహ కరుదెంచుట. (*—

సీ॥ "ఈనాఁడు మొగలులఁ ♦ బోనీక కడతేర్తు! మిచ్చట మీరుండ ♦ నేల! యతఁడె
శ్యామసింహుఁడుగూడఁ ♦ జనుదెంచెఁ! దల్లి పాటేశ్వరీదేవియు ♦ నేకతంబ
పిల్లలతో శైల ♦ బిలమున నున్న; దావంతయుఁ బలుకుఁదో ♦ డైన లేక!
యీనాఁటి పోరాట ♦ మెప్పుడు ముగియునో! యెపుడు రా నొదవునో♦యెఱుఁగనేర!
తే॥ మనుచరులతోడ మీరేగుఁ"♦డనుచుఁ గృష్ణ సింహుఁడును భీమచాంమను♦జెప్పుకొనఁగ
భిల్లు నొకనిఁ బ్రతాపుఁడు♦వెంటఁ గొనుచు శీఘ్రముగ శైలగుహయందుఁ♦జేరుకొనియె
తే॥ కడుపు మలమలమాడు నాఁ♦కటికి వెక్కి వెక్కియేడ్చి నిద్రించిరి ♦ బిడ్డ లెల్ల;
విభుఁడు-పాటేశ్వరీదేవి-♦ భిల్లభటుఁడు గంగ మ్రింగక యారేయి ♦ గడుపవలసె. 121
సీ॥ లలితసౌదామనీ ♦ లతికలు చుట్టు మూగిన ముగ్ధ గోపకా ♦ మినులుగాఁగ,
రణరణ చ్చారుగ ♦ ర్జానినాదము మనోజ్ఞమైన వేణునా ♦ దమ్ముగాఁగ
నంచుల మెఱయు సం ♦ ధ్యారాగపటలమ్ము రమణీయ పీతాంబ ♦ రమ్ముగాఁగ,
నృత్య న్మయూర వి ♦ స్తృత కలాపము శిరస్సందానితావతం ♦ సమ్ముగాఁగ,
తే॥ నతి విశాలమహా సంతతి ♦ ఘనాంగమ్ము చెలువ మమరు బృందావన ♦ సీమగాఁగఁ,
బూని విహరించె విశ్వర ♦ ఘనిరూఢిఁ బ్రావృ డంభోద బాల గో♦పాలమూర్తి! 122

ఉ॥ ఆమలకాభమై చినుకు ♦ లంతకు నంతకు నేకధారలై
పాములు వ్రేలఁ దీయు గతిఁ ♦ బర్వుచు, నేనుఁగుఁదొండ మంతలై,
భూమి జలార్ణవం బయిన ♦ పోలిక నిండుచుఁ, గుండపోత గ
ర్జాముఖరంబులై కురియ ♦ సాఁగె నభం బవియంగ మేఘముల్! 123

సీ॥ కనులుమూసినఁ జీల్చు ♦ కొని లోనరుగు ధగద్ధగలీను నిబిడ సౌ ♦ దామినులును,
నొక్కొక్కఁడపు జగంబు ♦ వ్రక్కలు వ్రక్కలై చనఁ జేయు మేఘగ ♦ ర్జారవములు,
కొండ లొండొంటిపైఁ ♦ గూలి బ్రహ్మాండంబు నగలించు ప్రళయ జం ♦ ఝానిలములు,
క్షణమున విశ్వలో ♦ కప్రాణితతిఁ గూల్చుగతి జాలు భయద ని ♦ ర్ఘాతములును,

తే॥ నంత కంతకు జృంభించి ♦ యావరించి ప్రళయములు కోటి యొకనాఁడె ♦ గలిగినట్లు
ప్రకృతి కాయువు నిండిన ♦ పగిది, నాపి రాడనీక గాలియు వాన ♦ యలముకొనియె

తే॥ కోటి కొకండైన నిలువక ♦ గుదులుగుదులుతరు-మృగ-విహంగములు గూలె ♦ ధాత్రి విశ్వ
గర్భనిర్భేదకమగు నా ♦ కాళరాత్రిఁ దలఁచు మాత్రన నిలువెల్ల ♦ జలదరించు. 125

తే॥ ఏఱు లీఁతబంటిగ ప్రవాత ♦ లెత్తి పాఱి కలిసి యుప్పొంగి యొకవొత్తి ♦ కొలఁది మీఱి
కొండలును-లోయలును-వనుల్-♦గుహలు నిండి నిఖిల మేకార్ణవముగ ఘూ ♦ ర్ణిల్లెనపుడు

మ॥ అకటా! గాలియు వాన గూడి నిబిడం ♦ బై రేఁగఁగా రాత్రిచ
ల్లకుఁ గ్రొన్నెత్తురు ముద్ద గట్టుకొని పి ♦ ల్లల్ మాచుగడ్డల్ వలెన్
నికటోర్విన్ శయనించి కప్పుకొనఁగా ♦ నీ! జేనెడున్ గుడ్డ, క్రిం
దినికిన్ లేకయ నాఁటిరాత్రి శివరా ♦ త్రిన్ బోలె నెట్లీడ్చిరో! 127

—*) ప్రభాతము (*—

ఆ॥ వేఁగుఁజుక్క లేదు! ♦ వెల్లఁబాఱదు తూర్పు! కొండకోళ్లగుములు ♦ గూయ వెచట! 128
రవి జనింపఁ; డెట్లొ ♦ ప్రాభాత మయ్యె! వర్షంబు బల మొకింత ♦ సన్నగిల్లె.

క॥ తడియాఱని గడ్డిని శబరుఁడు గొనిరా, రాణి రుబ్బి, ♦ రొట్టెలు చేసెన్; 129
గడనుండి బిడ్డలందఱు కిడి, పదపడి నొక్కరొట్టె ♦ నిడెఁ బతి నొసరన్.

సీ॥ పద్మాసనమున దై ♦ వధ్యాననియతి నేత్రయుగంబు మూసెఁ బ్ర ♦ తాపదేవుఁ;
డంత నొక్కబిడాల ♦ మా గుహాకడ నాడుకొనెడు బిడ్డయొడలు ♦ గొల్ల గీఱి
చేతిరొట్టెను నాఁచి ♦ శీఘ్రంబె యొక్కశాఖిని నెక్కి చనె! బిడ్డ ♦ కెవ్వుమనుచు
నఱచి భూమిని వ్రాలె! ♦ నాధ్వని కదలి పాటేశ్వరి చని బిడ్డ ♦ నెత్తికొనియెః!

గీ॥ దనయ యేడ్పునఁ జెవులు చీఁ ♦ దఱలుపోవఁ గనుదెఱచి యొమ్మ్ఁ గ్రమ్మఱ ♦ క్రొంబుఁగనుట 130
వజ్రపంజరకల్ప మ ♦ హార్థివేంద్రు వీరహృదయము చెదరి ద్ర ♦ వించి పాఱె!

సీ॥ "పదియుఁబండ్రెండు సం ♦ వత్సరంబులు సంఘటించు పోరులకుఁ జం ♦ కించలేదు;
జగము మ్రింగు నసాధ్య ♦ శత్రు వక్బరు రేఁగి పగవట్టెనని సుంత ♦ వగపులేదు;

కోటలు సేనలు ♦ కోశంబు దేశంబు బలము తగ్గనటంచు ♦ భయము లేదు;
కడు దీర్ఘకాలంబు ♦ గడచినఁగూడ జయము గల్గదని విచా ♦ రమును లేదు;
తే॥ ఆపదల కోర్చుటకె వీరుఁ ♦ డవతరించు నని విపత్కోటి నెదిరి ధై ♦ ర్యమున నడతుఁ;
గాని యూనోరు లేని ర ♦ క్తంబు సొత్తు లనుభవించు కష్టము చూడ ♦ నలవిగాదు. 131
తే॥ దాసదాసీసహస్రముల్ ♦ తమ్ముఁ గొలువఁ బమరభాగ్యోదధిని దేల ♦ వలయువారు
కూడు లేకుండ మలమల ♦ మాడుచుండ్రు! తుద కొకండే నదృష్టవం ♦ తుండుగాఁడె! 132
తే॥ అంతిపురి లేదు; తూఁగుటు ♦ య్యాల లేదు; కొండలను గుట్టలను జీఁకు ♦ గుహాలయందు
గాలి వాన యొండలఁజిక్కి ♦ కరకురాలఁ బఱచుకొనలేక పడియుండ ♦ వలసె నకట! 133
ఆ॥ నాయనంతరమున ♦ నీయఖండక్షోణి నంత యేలవలయు ♦ "నమరసింహుఁ"
డిట్టి లిడుమ పడెడు! ♦ నిది యెట్టికాలమో! క్రోలుపులియుఁ బిల్ల ♦ కూనయయ్యె! 134
సీ॥ మూర్తీభవించు మ ♦ త్పూర్వ పుణ్యఫలంబు, మామక హృదయ సా ♦ మ్రాజ్యలక్ష్మి,
పావిత్ర్య మందిరో ♦ పరి పూర్ణకలశంబు, తనువు ధరించు సౌం ♦ దర్యధనము,
శాశ్వత శాంతి మ ♦ హైశ్వర్యదేవత, ప్రకట సౌభాగ్య ప ♦ ర్యాయపదము,
కష్టాపనుద మహా ♦ కల్పధాత్రీజంబు, నిరుపమ వరవర్ణి ♦ నీ మతల్లి,
తే॥ ప్రియతమంబైన మత్ప్రేమ ♦ విగ్రహంబు, నృప మకుట రత్న రోచిః ప ♦ రీత చరణ,
మైన పాటేశ్వరీదేవి ♦ యకట! యిట్లు పరమ దారిద్ర్యమున మున్గ ♦ వలసె నేఁడు. 135
క॥ దిన మంతటి కొకఫలమును గొని తీరని యుద్ధములఁ ద ♦ గుల్కొని కండల్
దునిసి యెముకపట్టెను మే;నినుమైన ని కొంతకాల ♦ మిఁక నిలిచెడునో! 136
ఆ॥ వానకాలమందు ♦ వణకుచుఁ దలదాఁపఁ గూటిపేదకైన ♦ గుడిసెయుండుఁ;
జక్రవర్తినయ్యు ♦ సంతాన మిటు శైల గుహల నిలిచి గోడు ♦ గుడువ వలసె. 137

⊕ It is universally admitted that there is no better criterion of the refinement of a nation than the condition of the fair sex therein ...... Like the ancient German or Scandinavian the Rajput consults her in every transaction; from her ordinary actions he draws the omen of success and he appends to her name, the epithet of Devi or 'godlike' ...... Of one thing we are certain, seclusion of females can only originate in a moderately advanced stage of civilization......Of all the nations of the world who have habituated the female to a restricted intercourse with society, whether Grecian,* Roman, Egyption or Chinese, the Rajput has given least cause to provoke the sentiment of pity; for if deference and respect be proofs of civilization, Rajaputana must be considered as redundent in evidence of

ఆ॥ ఉరమునందు రక్త ♦ మురలంగఁ దిలకింప మనసు చెడియె నాకు; ♦ మఱలఁ దీఁడి
యొదవు టెపుడొ! వైరు ♦ లెదురౌదు రింత! కీ కడుపుఁగోఁత యెట్లు ♦ పడఁగ నేర్తు!" 138

చ॥ అని వగ నొంది భూరమణుఁ ♦ డాకును గంటము దీసి వ్రాసి చెం
తను గల భిల్లుచేత నిడి ♦ దానిని 'బాదుశహా' కొసంగుమం
చనిపి యొకింత కన్మొగిచి ♦ ధ్యానసమాధి మునింగె! రాజ్ఞి యొ
య్యనఁ జనుదెంచి యాత్మవిభు, ♦ నాతని చెంగటి నొప్పెఁ, గాంచుచున్, 139

గీ॥ "రాజయోగసమాధి నే ♦ త్రములు మొగిచి కడలివలె నీమహారాజు ♦ కదల కుండె;
భావగంభీరమైన త ♦ ద్వదనమందు నలఁతి యలఁతి చింతారేఖ ♦ లలమియుండె." 140

చ॥ అని తలపోసి నాథు వద ♦ నాంబురుహంబునఁ జూడ్కి నిల్పి య
య్యనుపమవీరపత్ని విభు ♦ నందనె నిల్చెఁ; బ్రతాపదేవుఁడున్
గనుఁగవ విచ్చె; విచ్చిన మొ ♦ గమ్మున దేవియు దగ్గరించుచున్
వినయము నాదరమ్ము గను ♦ పింప నకల్పితవృత్తి యేర్పడన్, 141

—*) పాటేశ్వరీదేవి ప్రతాపసింహుని విచారమునకుఁ గారణ మడుగుట (*—

గీ॥ "రత్నసింహాసనం బెక్కి ♦ రాజ్యమెల్లఁ గన్నుసన్నలఁ బాలించు ♦ కాలమందు,
నడవిఁ బాలించునేఁడు, నె ♦ న్నఁడును గనని చింత మీమోమునను ప్రవే ♦ శించెనేల! 142

సీ॥ ప్రాణేశ! నీయుద ♦ రము నంటు నాఁకలి, నీక్షణంబుల నాశ్ర ♦ యించు నిద్ర,
మోమునందుఁ బ్రసాద ♦ మును గాంతినిరతి, చిత్తములోని దుర్దమ ♦ ధైర్యగరిమ,
మెట్టి దుర్ఘటకార్య ♦ మిపుడు మీయెడనుండి దొంగిలించి యొకింత ♦ తొలఁగఁజేసె!
దృష్టిమార్పక యొకే ♦ దిక్కుగాఁ జూడ్కులు క్షితిపై నిగుడ్చి వీ ♦ క్షింపనేల!
గీ॥ మీమది నొకింతయును జింత ♦ మేకొనంగ నెఱుఁగ నెన్నఁడు; మిమ్ము నే ♦ నెఱుఁగుటాది
నిదియె తొలుసారి; నగపున ♦ కేమి హేతు! వెఱుఁగఁజెప్పుము మానసం ♦ బెరియసాఁగె. 143

సీ॥ పదియాఱుకళల వి ♦ శ్వమునిండి వెలుఁగు కళానిధి సహజ క ♦ ళంకమూర్తి;
నిలువెల్ల విచ్చి వ ♦ న్నెల నీను వెల్లదామరకుఁ దుమ్మెదపోటు ♦ మానని పని;

---

it. Where females are honored there the deities are pleased, but where dishonored there all religious rites become useless. "Strike not, even with a blossom, a wife guilty of a hundred faults" says another sage, a sentiment so delicate that Reginald Born, the prince of Troubadours, never uttered any more refined.

Customs of Mewar.

తళతళ మెఱయు ని ♦ ద్దపుటద్దము పరాగధూసరమగుట పోఁ ♦ ద్రోయరామి;
యమలవాఃపూర గా ♦ రాంగ గంగానది వానకారు కళంకు ♦ వదలకుండు;
క॥ నివి ప్రకృతికి లోనైనవి; ♦ యింతవఱకు నామెఱిఁగినంతదాఁక రా ♦ ణాప్రతాప
సింహదేవుఁడు ప్రకృతివి ♦ జేత; యిట్టి ఘనుని మోమున నీవిన్న ♦ దన మిదేల! 144
గీ॥ వైరు లెదిరింప వెన్నిచ్చి ♦ పాఱ వెపుడు; పాఱు వైరులఁ దఱిమి చం ♦ పంగఁబోవు;
కలిమిలేముల మనసు మా ♦ ర్పులనుబొంద;విటుల యోజింపఁ గారణ♦మేమినాథ! 145
ఉ॥ 'ఆపదలందు ధైర్యగుణ' ♦ మన్న నుదాహరణమ్ము నీవ; నీ
ప్రాపున నిల్చె ధీరజన ♦ పట్టము; హేతు వెఱుంగలేక సం
తాపము నొందు నామనసు; ♦ నాథ! వచింపఁగ నర్హమైనచో
దాఁపక యానతిమ్మని ప ♦ దంబుల వ్రాలుచు విన్నవించెదన్." 146
గీ॥ అనెడుపల్కులు చెవిసోఁకు ♦ నంతమాత్ర విభుని హృదయారవిందము ♦ విచ్చె;మోము
విచ్చె; విచ్చిన కెందమ్మి ♦ వెడలివచ్చు మధురమధుధారయన జాఱె♦మంజుభణితి. 147
మ॥ "జననంబందిన నాఁటనుండియు రహ ♦ స్యం బొందు నేనెన్నఁడై
నను బాటించి యెఱుంగ నింతవఱకున్; ♦ నాయర్ధదేహంబవై
చను నీతోడ వచింపరాని దొక యం ♦ శం బుండునే! యింతకున్
మునుపే తెల్పకపోతినే యని మనం ♦ బున్ జింతచేఁ గ్రాఁగెడిన్. 148
సీ॥ ప్రాకారవలయిత ♦ ప్రాసాదములయందు, శశికాంతమయ చతు ♦ శ్శాలలందు,
ననుపమంబైన శు ♦ ద్ధాంతసీమలయందు, మిగులనెత్తగు గాలి ♦ మేడలందుఁ,
బరమ సుఖప్రద ♦ ప్రమదావనములందుఁ, బన్నీటి కాల్వల ♦ పట్టులందు,
సారాంబుపూర కా ♦ సారతీరములందు, మోదంబు గొలుపు పూఁ ♦ బొదలయందు,
గీ॥ దాసదాసీసహస్రముల్ ♦ దళముకొనుచుఁ గన్నుసన్న మెలఁగ నెండ ♦ కన్నెఱుఁగక
యలరఁదగు మహారాజుభా ♦ ర్యవుగనుండి యిడుమ పడుచుంటి నాకుర ♦ దృష్టవశత.
ఉ॥ వీరరసావతారమని ♦ పేరు వహించు నృపాలపూజ్యుఁడౌ
శూరుని ధర్మపత్ని యొక ♦ చోఁ దలదాఁపఁగఁ జోటులేక మా
ర్జారికవోలెఁ బిల్లలుద ♦ రమ్మున వ్రేలఁగఁ జెట్ల గట్లఁ దా
ర్మారగుచుండ నేకతన ♦ మర్త్యుఁడు చూచి సహింపనేర్చునో!
మ॥ అకటా! నాకసుగంధు లీయడవి బో ♦ యల్ మోయ నిందంపు వే
ళకు నన్నంబును నీరులేక కనువా ♦ ల్పన్ సుతచో టింత తీ

దిండియుఁ లేక తపించుచుండ, నిఁక యే ♦ శ్రీ లొంది మే లొంద నూ
అక సని యుఁబులాటు మొందవలె! పి ♦ రత్వంబు మే లిట్టిదే! 151

సీ॥ ఎండ్లుగాఁ బిల్లలు ♦ నీవు తపింప వీక్షించి ధైర్యమున స ♦ హించుచుంటి!
దినము లా పాలమల ♦ తిండిలేక తపించు బిడ్డనోరును గొట్టి ♦ పిల్లి గీర
[illegible]మ్ముక్క్రమ్ముక్క ర ♦ త్రిమ్ము వీక్షించి కెవ్వని వేయు కేకను ♦ వినుటఁజేసి
సముదారనిగ్రహం ♦ బరసన్నిభంబు నాస్వాంతంబు క్షణము దు ♦ ర్బలత నొంది
గీ॥ 'యాతనానుభవముల్ విశ్రాంతి ♦ యవసరమని తోఁచె; నేడవనెల రాఁగ ♦ దురముచేయ
సిద్ధముగ నుంటి' నని చిన్న ♦ చీటివ్రాసి భిల్లుచేఁ బామపాకుఁ బం ♦ పించినాఁడ. 152

ఉ॥ వ్రాసితిఁగాని కవ్వన్నె; సది ♦ వ్రాసినదాది నరుంతుదవ్యథా
యూసితము మనంబు వెను ♦ కాడుచు నున్నది; సూర్యవంశ మ
భ్యాసము లేని క్షాత్రములు ♦ వాటున కాస్పద మయ్యె నేఁడు; నా
వ్రాసి [illegible]లంగ; [illegible] ♦ వ్రాసితినంచు మదిన్ దపించెదన్." 153

—*) పాండ్వాసిదేవి ప్రతాపసింహునకు రణోత్సాహముఁ గలిగించుట (*—

చ॥ అనుచు బ్రతాపసింహుఁడన ♦ నావనితామణి సుంత విస్మితా
ననయయి భర్త మోముఁ గని ♦ "నాథ! ప్రమాదమటన్న మాటయే
[illegible] మిమ్ముఁ; గార్యము ♦ జేసెదుచో ఫలసిద్ధి చక్కఁగా
మనమునఁ బర్వసేయు కొఱ ♦ మార్గముఁ ద్రొక్కని ధీరవర్తనుల్! 154

మ॥ స్వాతంత్ర్యాన్ [illegible] గోరి తాలు నెల; లీ ♦ పై యుద్ధమున్ సిద్ధమే
యనన్ [illegible] లాభ మదేమి! యీగడువు చే; ♦ నాయుస్సు హెచ్చించిన
[illegible]; [illegible] పద్మ[illegible] నీదు కరవా ♦ లానాఁటి కిట్లుండునే
యవనప్రాంత శిరో విదారణ పటు ♦ వ్యాపార పారీణతన్. 155

సీ॥ క్షణకాలమైన వి ♦ శ్రాంతి నొందఁగఁబోక, తనియ నూపిరి పుచ్చు ♦ కొనఁగఁబోక,
సంతతధ్యాసని ♦ ష్ఠ మెలర్పఁ గార్యసాధకుఁడు లేఁబవలును ♦ దత్పరుఁడయి
తనరంగవలయు; స్వా ♦ తంత్ర్యమహత్తమకార్యనిర్వహణంబుఁ ♦ గాంక్షచేసి
సర్వార్పణ మొనర్చి ♦ జంకక పనిచేయు భువనైక వీరవుం ♦ గవుఁడ వీవు;
గీ। పారతంత్ర్యగజలదప్ర ♦ భంజనమగు శ్రాంతి నెటు కోరి! తాలుమా ♦ సములుకూరు
చున్నయట్టి నిర్వ్యాపారుఁ ♦ డెన్ని జన్మములు గడిచెనేని పనిచేయఁ ♦ గలఁడె మఱల! 156

సీ॥ గతిచెడి యఖిలభా ♦ రతలక్ష్మి యవనుల పాలయి కడగండ్లు ♦ పడుచునుండఁ,
గన్నసంతానంబు ♦ కన్న మిన్నఁగ నెంచు ప్రజ దాపులేక చే ♦ ష్టుడుచునుండఁ,
గల్యాణనిలయము ♦ ర్గము లెన్నియో కూలిపడి బీడుపడి కాడు ♦ పడుచునుండ,
హైందవాచార మా ♦ ర్యస్త్రీల పావిత్ర్య మడుగంటి మంటిపా ♦ లగుచునుండ,
గీ॥ భారతీయస్వతంత్రత ♦ పట్టుదప్పి వీఁగి నానాఁటి కుఱ్ఱూఁత ♦ లూఁగుచుండఁ,
జనకుటుంబముపై నాస ♦ ననిఁ దొలంగ నోపునే! వీరరాణాప్ర ♦ తాపమూర్తి! 157
సీ॥ భువన ముద్భవమొందు ♦ మొదలుగా నెవ్వ రూహించి కల్పించి సా ♦ గించి యెఱుఁగ
నట్టి స్వాతంత్ర్యమ ♦ హాయోగదీక్ష నారంభించితివి మహో ♦ గ్రప్రవృత్తి;
నీయనంతత్యాగ ♦ నియతియును నఖండదేశభక్తి రతి ను ♦ తించె జగము;
లా యజాండకటాహ ♦ మావరించిన జ్యోత్స్నవలె నీయశంబు వి ♦ శ్వమున నిండె;
గీ॥ ధరణి నాచంద్రతారకా ♦ స్థాయిగాఁగ నీదు పావననామంబు ♦ నెగడునట్లు
మెలఁగనేర్చితి; లోపముల్ ♦ గలుగఁగలవె! ధన్యులగు వారిలో ధన్య ♦ తముఁడవీవు.
గీ॥ సానఁదీర్చిన కొలఁది వ ♦ జ్రంపుమెక్కు, తఱచిన కొలంది మంచి గం ♦ ధంపుఁజెక్క,
యిడుమ లందిన కొలఁది లో ♦ కైకవీరుఁడును, బ్రకాశించునన నెఱుం ♦ గనిదె నీకు!
సీ॥ కోటలన్నియు శత్రు ♦ కోటి చేకొనెనంచు, సేనాబలంబు కృ ♦ శించె ననుచు,
జయ మింతవఱకు ద ♦ ర్శన మీయలేదంచు, నాపదల్ మొడబంటి ♦ యయ్యె ననుచుఁ,
జన నేఁడుపూండ్లును ♦ దినఁ దిండి లేదంచుఁ, బసికూన లగచాట్లఁ ♦ బడుదు రనుచు;
మదిఁ గుందవలవ! దీ ♦ మాఱు వైరులు రాఁగఁ గవచఖడ్గము లూని ♦ కాసెఁగట్టి
గీ॥ యద్వితీయబలుని నిన్ను ♦ నద్వితీయ నైన నేను రణక్షోణి ♦ ననుసరించి
శత్రుసంహార మొనరింతు; ♦ శంక లేల! యిరువురము నిల్వ జగమెల్ల ♦ నెదురఁగలదె!
సీ॥ అరులచే, నున్నసై ♦ న్యాధిపుల్ మడిసిన, సామంతనృపులెల్ల ♦ సమసిచనిన,
భటుఁడొకండును లేక ♦ బలమెల్లఁ దొలఁగిన, నాపదల్ వేనవే ♦ లలముకొనిన,
నేను బిడ్డలుఁగూడ ♦ నిశితఖడ్గము లూని రణము సేయుదు మిరు ♦ ప్రక్క నిలిచి;
కొండలోఁ జివర యం ♦ గుళమైన రణములే కక్బరు సుఖముగా ♦ నందరాదు;
గీ॥ మనకుటుంబములో జనిం ♦ చిన కడపటి నిసువు గళమునఁ గొనయూపి ♦ రెసఁగియుండ
నైవసముఁడ వీ విడిన స్వా ♦ తంత్ర్యసమర మజ హరాను లెదిర్చిన ♦ నాఁగరాదు.
మ॥ కొలఁ దొక్కింతయు లేదు లోకమువ నా ♦ కుఁ; బ్రహ్మకల్పంబుగా
ధర జీవించెదు వారు లే రెపుడు; మం ♦ దస్మేరముల్ మీముఖాం

బుధుహాంబుదమునఁ దాండవించుచు ముదం ♦ బున్ బెంచుఁగాకం చు నీ
శ్వరుఁ బ్రార్థించెద" నన్నఁ బత్నికిఁ బ్రతా ♦ పస్వామి హర్షంబునన్; 162

సీ॥ "అని చేసి మరలి వ ♦ చ్చినవేళ మొదలంట శ్రమఁ దీర్చు మధుర వి ♦ శ్రాంతిసీమ!
తలఁగిపోవని యాప ♦ దలు ముట్టినపుడు ధైర్యం బీయఁగల యంత ♦ రాని కోట!
కష్టాంధతమసంబు ♦ గప్పి తోఁపనియప్డు త్రోవఁ జకచకఁజూపు ♦ దొడ్డజోతి!
పదికి వేయిగ వైరి ♦ భటులు పైఁబడినప్డు డసమానబల మిచ్చు ♦ నమృతఘుటిక!
గీ॥ యన్నివేళల సౌఖ్యంబు ♦ లలవరింప నందనోద్యాన మనుచు డెం ♦ దమున నెంతు
నీమధుర ధీర గంభీర ♦ నిబిడఘణితిఁ దలఁచి పాటేశ్వరీ! వని ♦ తామతల్లి!

మ॥ వరసౌశీల్యము నాభిజాత్యమును సౌ ♦ భాగ్యంబు శ్రీయున్ మనో
హర శాంతి స్థిరధీరతల్ దనరు ని ♦ న్నర్ధాంగిగా నిచ్చి యు
ర్వర నాకిప్పు డనన్య దుర్లభ మహా ♦ భాగ్యంబు సంధించె నీ
శ్వరుఁడంచున్ మది నెంచి పాయని కృత ♦ జ్ఞత్వంబునన్ మ్రొక్కుదున్. 164

సీ॥ నే నెఱుంగకయున్న ♦ నిరతంబు ననుఁ గాచి నాకోప ముపశమ ♦ నంబు చేసి
మధురస్వభావసం ♦ పదచే నుడుకుఁదీర్చి యలఘుశాంతతఁ గూర్చి ♦ కలఁత దేర్చి
యూరించి లాలించి ♦ యుపచరించి కఱచి యలరించి మించి ధై ♦ ర్యంబు నించి
మది హరించెడు గుణ ♦ మాధుర్యమున రూపమాధుర్యమును బెంచి ♦ మమత నుంచి
గీ॥ యుండఁ బాయక నీవుండు ♦ నంతదాఁక వనిత! కోటానఁగోటు లా ♦ పదలు వచ్చి
తలఁబడిన నంగుళంబు ప్ర ♦ తాపవిభుఁడు దారి తప్పునె! స్వాతంత్ర్య ♦ ధర్మనిరతి."
గీ॥ అనుచు వచియింపఁగా "భాగ్య♦మాయెనాకుఁ; బ్రాణనాథ! ప్రసాదంబు♦నారగింపు"
మ నెడి పాటేశ్వరీదేవి ♦ ప్రార్థనమున జనవరేణ్యుఁడు లేచి భో ♦ జనముఁ జేసె. 164

(*—
—*) రాజపుత్ర సైన్యములు యవనుల నోడించి ప్రతాపసింహునిఁ జేరవచ్చుట. (*—

క॥ ఆలోన సమీపంబున శైలగుహా భూరి కుహర ♦ సంతతులెల్లన్ 14'
ప్రేలఁగ భిల్లేశ్వరు నాభీలమహాశంఖరవము ♦ వీతెంచె వడిన్.

శా॥ ఆకల్యాణ మహారవంబు మధురం ♦ బై వీచి శ్రోత్రేంద్రియ
వ్యాకోచత్వము సంఘటింపఁగఁ బ్రతా ♦ పస్వామి లేచెన్; సలుం
బ్రాకృష్ణాదులు వచ్చి స్వామిచరణ ♦ ద్వంద్వంబుపై వ్రాలుచున్
సాకల్యంబుగ నాఁటి సంగర విశే ♦ షంబుల్ నివేదించిరన్,

క॥ విని యానందించెను యావనసేనలు దినదినంబు ♦ పైఁబడ సమరం
బొనరించుచు గెల్చుచు వెన్కను బడుచును గొన్నినాళ్లు ♦ గడిపెన్ విభుఁడున్. 169

—*) భిల్లుఁడు ఢిల్లీపురమున కరుగుట. (*—

క॥ వనముల లభించు ఫలములు తినుచును నాల్గామడలుగ ♦ దినము ప్రయాణం
బొనరించుచు భిల్లుఁడు కనుఁగొనె ఢిల్లీపురము కనక ♦ గోపురవరమున్. 170

సీ॥ అంజనాచలముల ♦ ననుకరించెడు దంతిసముదాయము రహించు ♦ శాల లోకట!
నుచ్చైశ్శ్రవము మేలు ♦ మెచ్చని యవనాశ్వసంఘంబు లలరారు ♦ శాల లోకట!
స్ఫటికంపుబొమ్మల ♦ భంగి వెలుఁగు పరంగు లుండెడు మంది ♦ రంబు లోకట!
నిబిడబాహాటోప ♦ నిరతులై దీపించు యవనుల్ వసించు గే ♦ హంబు లోకట!
గీ॥ గోపురంబున రెండు ది ♦ క్కులను భువనవిలయమును గూర్పఁగాఁ జాలి ♦ భీతిఁగొలుపు
పెను పిరంగుల తండముల్ ♦ గనుపడంగఁ జూపులకు వింతఁ గొలుపు ఢి ♦ ల్లీపురంబు,

గీ॥ హైందవులు గొల్చు శివకేశ ♦ వాలయములు భూరి యావనప్రార్థనా ♦ గారవితతు
లాపుర సరోవరమునఁ బె ♦ ల్లలమి వెలయుఁ గలయ విరిసిన పుండరీ ♦ కముల కరణి.

ఆ॥ సందులందు నడచి ♦ గొందుల విడిచి వీథులను రాజమార్గ ♦ ములను గడచి
వీరి వారి నడిగి ♦ భిల్లవార్తాహారి పురము మధ్యభాగ ♦ మునకుఁ బోయి, 173

క॥ లక్షలు కోట్లు ధనంబిడి లక్షలు పనివాండ్రు వరశి ♦ లాతతిఁ బెక్కేం
డ్లక్షయముగఁ గట్టిన హర్మ్యక్షద్వారాంగణంబు ♦ నాతఁడు డాసెన్. 174

క॥ ద్వారము రక్షించు ప్రతీహారులు కరవాలధరు లు ♦ దారబలాఢ్యుల్
'రారా'దని వారించుచు దూరమునకుఁ దోయ నతఁడు ♦ తొలఁగుచు నిలిచెన్. 175

సీ॥ అలఘులక్షణభూష ♦ ణాంచితమగు పట్టపంబారియేన్గుపై ♦ నధివసించి,
చామరగ్రాహిణీ ♦ సముదయంబు మనోజ్ఞకరములఁ గనకచా ♦ మరము లిడఁగ,
నాణిముత్తెపు సరు ♦ లలరు విశాల సితాతపత్రంబు చా ♦ యల మునింగి,
బహుళసేనాధీశ ♦ పటలంబు యవనాశ్వముల నెక్కి చుట్టును ♦ మూఁగి కొలువఁ,
గీ॥ జెలులు కనకపుష్పములు లా ♦ జలను జల్ల, భువనమోహనదరహాస ♦ మూర్తి యలర,
నిలిచి మ్రొక్కు పౌరులదెసఁ ♦ గలయఁజూచు చక్బరీశ్వరుఁ డాత్రోవ ♦ నరుగుదెంచె.

గీ॥ అణఁగి ముమ్మాఱులు సలాము ♦ లలవరించి ద్వారపాలకతతి బరా ♦ బరు లొనర్ప,
భిల్లుఁడును సార్వభౌముని ♦ ద్విరదముదెసఁ దరలి జాబున్న తనదు హ ♦ స్తంబు సాఁచె.

మ॥ 'ఎదురన్ జేరకు ప్రక్కకున్ దొలఁగు'మం ♦ చెల్లత్తి ద్వారికుల్
వదరన్ భిల్లుఁడు నిల్చె బొమ్మవలె; న ♦ క్బర్ నేత "యేకార్య ము
న్నది! నీ వెవ్వఁడ!" వన్న భిల్లుఁడును "రా ♦ ణాగారు నీకిమ్మటం
చిదె యీ కమ్మను బంపి" రన్న విభుఁ డ ♦ య్యోగ్రన్ దిగన్ బాఱుచున్, 178

క॥ "వా రేకొండలలో సంచార మొనర్చెదరు! వారి ♦ సంతానము దే
వేరియు సేమముతో నున్నారే! యెఱుఁగంగఁ బల్కు ♦ నాతో" ననినన్, 179

సీ॥ "అందఱు సేమమే" ♦ యని కమ్మ నందిచ్చె; నక్బరుపాదుషా ♦ యాదరమున
నంజలి వట్టుచు ♦ నద్దాని చేకొని సంభ్రమంబున నంతఁ ♦ జదువఁదొడఁగె;
నక్షియుగము విచ్చె; ♦ నాస్యంబు వికసించెఁ; జిత్తమందు ముదంబు ♦ చిందులాడె;
వ్యాకోచ పంకేరు ♦ హాస్యంది మధుధారలన మోదబాష్పంబు ♦ లతిశయిల్లెఁ;

గీ॥ జేష్టలం దింత తొందర ♦ చెలఁగఁజొచ్చె; నొడల నొకవింత రకమైన ♦ హాయలు పుట్టె;
నంత సంగరేకునఁ గమ్మ ♦ సంతరించి చనియె భిల్లుఁ డోడ్కొని లోని ♦ సౌధమునకు.

§ గీ॥ షమవేల్ రాణివాసంపు ♦ టబ్జముఖులు వారి వారి నెచ్చెలులతో ♦ వచ్చి చేరి
లలిత దరహాస మధుర వి ♦ లాస మలర భిల్లమూర్తిని గని సంత ♦ సిల్లిరపుడు.

—*) అక్బరు చక్రవర్తి ఢిల్లీపురంబు నలంకరింపఁ జేయుట. (*—

⊛ సీ॥ పురిని నూఱులు వేలు ♦ మొగలుటెక్కెములు వింతగు రంగులనుగులి ♦ యెగురసాగెఁ
బ్రతిగృహాంగణము స్తం ♦ భములందుఁ దరుణరంభా స్తంభనివహంబు ♦ ప్రభలు గొలిపె!

---

§ The imperial harem constituted a town in itself. No less than five thousand women dwelt within the walls and each of them had a separate apartment. The maintenance and control of such a multitude of women necessitated a carefully devised system of internal administration and the organisation of adequate arrangements for discipline. The inmates were divided into sections each under a female commandant and due provision was made for the supply from the ranks of clerks to keep the accounts. A strict method of check was applied to the expenditure, which was on a large scale. The inside of the enclosure was protected by armed female guards.

"Akber the great Mogul."

⊛ Over-joyed at this indication of submission, the Emperor commanded public rejoicings.

"Annals of Mewar."

నల బహిర్ద్వారసీ ♦ మలను బచ్చని మామిడాకు తోరణము ల ♦ ల్లాడఁదొడఁగె;
రత్నసంతతిఁ గూర్చి ♦ రచియించు ముత్యాల రంగవల్లికలు హా ♦ రంగు నెఱపెఁ;
గీ॥ జలువపందిరుల్ పానీయ ♦ శాల లెన్ని యెడలనో నెలకొల్పఁగాఁ ♦ బడి తనర్చె;
విరులు పునుగు జవాది య♦త్తరువుచేతఁ బురము సిరి నించి సౌరభం♦బులను విసరె.

మ॥ అరుగన్ జొచ్చిరి వీథి వీథి జవనా ♦ శ్వారూఢు లుద్యోగు లెం
దఱో "యాస్థానమునందుఁ గొల్వమరు మ ♦ ధ్యాహ్నంబుపై నక్బరీ
శ్వరుఁడున్; గాన నమాత్యులున్ నృపతులున్ ♦ సైన్యాధిపుల్ పౌరులుం
దఱు నాస్థానముఁ జేర రం" డనుచు వా ♦ ర్తన్ దెల్ప సోత్సాహులై. 173

సీ॥ ఈశ్వరేశ్వరుఁగూర్చి ♦ యెల్లమసీదులందును భక్తి వెలయఁ బ్రా ♦ ర్థనలు జరిగె;
వైదిక మంత్రపు ♦ ష్పములు మంగళహారతులు సాగె నెల్ల దే ♦ వళములందుఁ;
కూటిపేదలు మొదల్ ♦ కోటీశ్వరులదాఁకఁ బురజనుల్ మృష్టాన్న ♦ ములు భుజించి
నూతనవస్త్రసం ♦ దోహముల్ దాల్చి పలువిధాలంకార ♦ ములు ధరించి;
గీ॥ రాఁకలినిఁగొన్న బీదల ♦ కందఱకును బంచభక్ష్యభోజ్యంబులు ♦ పంచఁబడియె;
సీడు లేని సౌఖ్యాబ్ధి నో ♦ లాడి, నాఁడు ఢిల్లిపురి స్వర్గపురి మేలు ♦ డిందుపఱిచె.

—*) అక్బరుసార్వభౌముని సభాభవనము. (*—

గీ॥ శకటములపైన యావనా ♦ శ్వములపైనఁ బల్లకీలపై నేన్గుటుం ♦ బాఱిపైనఁ
జెల్లుబడి కల్గు దొడ్డవా ♦ రెల్ల వచ్చి కొలువుసింగంపు వాఁకిట ♦ నిలిచి రపుడు. 185

గీ॥ విలువపసస్తులు ధరియించు ♦ వేత్రధరులు వంగి వంగి సలాములు ♦ ప్రచురపఱచి
తత్తదర్హస్థలమ్ము లం ♦ దఱకుఁ జూపి సమతఁ గూర్చుండఁజేసిరి ♦ క్రమత నెఱపి.

గీ॥ హేమ రుచిర మహాద్వార ♦ సీమనుండి యాసభాప్రాజ్యవజ్రసిం ♦ హాసనంబు
చూపఱకుఁ దోఁచు నొకచిన్న♦చుక్కమాడ్కి ననిన, భవనవైశాల్య మే♦మనఁగవచ్చు

సీ॥ పలుచిత్తరువులు బే ♦ బరునాఁటి యుద్ధవిశేషముల్ గోడలఁ ♦ జెలఁగుచుండఁ,
బలురకంబుల యద్ద ♦ ముల గవాక్షములలో రవిరశ్మి వింత హా ♦ రంగు నెఱప,
మెఱుఁగారు లోహని ♦ ర్మితకుందమందార మాల లందందును ♦ వ్రేలుచుండ,
నొక్కొక్కఁడును వేయి ♦ దిక్కులఁ బ్రతిఫలించెడు కాచదీపంబు ♦ లడరుచుండ,
గీ॥ నేల యొక్కింతయేని గ ♦ న్పింపకుండ మహితకాశ్మీర రత్నకం ♦ బళము లమర,

§ నందుపై రెండువేలు ది ♦ వ్యాసనములు దనరఁ దనరారె నక్బరా ♦ స్థానవాటి. 188
గీ॥ దాని చివర విశాల వి ♦ తర్ది యమరెఁ; గ్రింద మొకమాలు పైన జ ♦ రీపని గల
పట్టుగుడ్డ వెలుంగొందెఁ; ♦ పైనుండి వివిధముక్తాగుళుచ్ఛముల్ ♦ వ్రేలుచుండె.189
సీ॥ ఆవితర్దికకు మ ♦ ధ్యమున వెల్గెను మనోహరనూత్నకనకసిం ♦ హాసనంబు;
సద్గాని చివరల ♦ నష్టదిక్కులయందుఁ దనరారె హాటక ♦ స్తంభవితతి;
వైడూర్యమాణిక్య ♦ వజ్రసంస్థగితమై కాంతు లీనెను స్తంభ ♦ గర్భసమితి;
యా స్తంభములపైన ♦ నపరంజిపై కప్పు రేకులు రేకులై ♦ ప్రియముఁ గూర్చెఁ;
గీ॥ నెత్తయిన చుట్టుగోడల ♦ హేమ మత్స్య సింహ గజ పక్షి శిరము ల ♦ చ్చెరువు నించెఁ;
బరమభాగ్యాంకమగు నాస ♦ భాభవనము తగె మఘువు సుధర్మాస్థాన ♦ తలముఁగేరి.
గీ॥ మాత్రు లుద్యోగు లాప్త సా ♦ మంతమణులు పదియు నాలుగు నూలు సైన్య ♦ పతులు గాయ
కులును బందుగుల్ నిండిరి; ♦ కొలువు దనరెఁ దరగబారులఁ దూఁగు సా ♦ గరము కరణి.
క॥ కనకపు సింహాసనమునకును గుడిదెస నగ్రపీఠిఁ ♦ గొమరొందెను శో
భన వైభవపరుఁడు 'సలీ' మనఘుఁడు యువరాజు భార ♦ తావని కెల్లన్. 192
సీ॥ బైరాముఖాన్ చమూ ♦ పతి పూర్వజన్మ తపోమహీజాతంబు ♦ పూర్ణ ఫలము!
యవనసంగతభార ♦ తాఖండబహుళ సామ్రాజ్యమేలెడు మహా ♦ మంత్రిమౌళి!
విశ్వోన్నతైశ్వర్య ♦ విభవసాంద్రుండైన యక్బరీశ్వరుని వి ♦ ద్యాలసురభి!
పరిషియన్ భాష బే ♦ బరున్ఫ్రపేంమ్రి చరిత్ర మనువదించినయట్టి ♦ యగ్రసుకవి!
ఆ॥ కులముగాదు దొడ్డ ♦ గుణమె ముఖ్యంబంచుఁ జాటు సజ్జనుండు! ♦ సరళహృదయుఁ!
❁ దాక్షవర్తనాంకుఁ: ♦ డబ్దూరురహిమానుఁ డధివసించియుండె ♦ నవలి పీఠి. 193

---

§ He classified his officers in thirty three grades ranging from mansab dars of 10 to 10000. Late in the reign such officers numbered about 1600 in all and formed an official nobility.

"Akber, the Great Mogul."

❁ One of the ablest warriors and most generous of men in the service of Akbar was Mirza Abdurrahim, son of his old Atalik or preceptor Bairam Khan. For many years he exercised the office of Khan-khanan literally 'lord of lords' tantamount to commander in-chief. But he was as learned as he was able in the field. He translated the memiors of Baber, well described by Abul-fazal 'a code of practical wisdom' written in Turkish into the Persian language ther prevalent at the court of Akbar, to whom he presented the copy.

"G. B. Malleson C. S. I.

సీ॥ ధరణీతలంబెల్ల ♦ దాన మిచ్చినను వ్రేలుంచి తాఁకని రాజ ♦ యోగిమౌళి,
వసుధాంతమునకైన ♦ వాహనం బెక్కక శ్రమచేసి నడచు ని ♦ ష్ఠాపరుండు,
జైనధర్మగ్రంథ ♦ సార మాస్వాదించి ఖ్యాతి వహించు జ ♦ గద్గురుండు,
బందిఁ బడినవారిఁ ♦ బక్షుల విడిపించి పశుహింస మాన్పు కృ ♦ పానిరతుఁడు,
గీ॥ యాత్రికులపన్ను గోవధ ♦ మణఁచివైవ సార్వభౌము బోధించు వి ♦ జ్ఞానరాశి,
§ "హరివిజయసూరి" భువనవి ♦ ద్యాగురుండు వేదిపై నొక్క యపరంజి ♦ పీట నుండె.

మ॥ పగిలించెన్ రిపుకోటి గుండియలు; న ♦ క్బర్ పాదుషా కిచ్చె ముం
దుగ నాత్మీయతనూజ; సైన్యపతులం ♦ దున్ జూడఁగా నింతవాఁ
డగుపింపండనఁ బొల్చు నంబరువిభుం ♦ డా వృద్ధహార్యక్ష భూ
"భగవాన్దాసు" వసించెఁ జెంతఁగల భా ♦ స్వత్స్వర్ణపీఠమ్మునన్. 19

సీ॥ "కచ్ఛవాహ"న్వయము లో ♦ కప్రసిద్ధ మొనర్ప నవతార మందు మ ♦ హాభుజుండు!
రక్తాబ్ధినుండి బ ♦ ర్మాదాఁకఁ దనకత్తి కెదురు లేక జయించు ♦ పృథుబలాఢ్యుఁ!
డప్రతిహతముగా ♦ నర్ధశతాబ్ద మంబరుదేశ మేలు నృ ♦ పాలచంద్రుఁ!
డాఖ్య కక్బరె కాని ♦ యఖిలంబున కితండె యనఁగ వర్తించు స ♦ ర్వాధికారి!
గీ॥ జగము పుట్టినాదిగ నింత ♦ శౌర్యరేఖ యింతటి మహోన్నతౌద్ధత్య ♦ మింత మాట
⊕ బలిమి గల సైన్యపతి యొందుఁ ♦ గలుగఁడనెడు మానసిం గధిష్ఠించెఁ బ్ర ♦ ధానపీఠి

The Khan Khanan [Abdurrahim] to whose daughter Danial was married, lso did his best to restrain his son-in-law.

"Akbar the great Mogul"

§ Harivijaya Suri, the first named, the most distinguished of the three nd credited by Jain authors with the honor of having converted Akbar, is laced by Abulfazl along with twenty others, includin Sheik Mubarak, in the rst of the five classes ot the learned, among the select few who understand the ysteries of both worlds. Heravijaya Suri refused all the costly gifts pressed pon his acceptance and in accordance with the rules of his order, started on s long walk to Fathpur-Sikri He pursuaded the Emperor to release prisoners nd caged birds and to prohibit the killing of animals on certain days. he Suri, who was granted the title of Jagad-guru or world-teacher returned to uzrat.

"Akbar the great Mogul."

⊕ A desire to be rid of the Great Raja Mann of Amber, to whom he was much indebted, made the Emperor descend to act the part of the assassin. He epared a majoom or confection a part of which contained poison; but caught in

సీ॥ మతసహనంబు శా ♦ శ్వతధర్మమని యధీశ్వరునకు నేర్పు పా ♦ వనగుణుండు,
చతుర చతుస్సహా ♦ స్రహయాధిపతియాచు నక్బరుఁ గొలిచిన ♦ యలఘుబలుఁడు,
తనమాట విభుఁడు వే ♦ దంబాచు మన్నించి తలఁదాల్ప మెలఁగిన ♦ ధన్యమూర్తి,
తనదు కాలంబునం ♦ దలి చరిత్రలు పెక్కు వ్రాసిన యుత్తమ ♦ గ్రంథకర్త,
గీ॥ యకలుషోదారవర్తనుం ♦ డగు ఘనుండు, దినము పదిపీసియల తిండి ♦ తినెడు దొడ్డ
❀ తిండికాఁ 'డబుల్ ఫజ'లను ♦ పండితమణి యలరె ముందట నొక్క స్వ ♦ ర్గాసనమున.
సీ॥ లాహిరీపురనృపా ♦ లకవంశ ముద్ధరింప జనించినట్టి పా ♦ వనగుణుండు,
హైందవాచారమ ♦ ర్యాద లామూలాగ్ర మెఱిఁగి యనుష్ఠించు ♦ గురుమనీషి,
ఘోరాహవంబున ♦ ఘూర్జరేశ్వరు గుండె లవియంగడాఁకిన ♦ యలఘుశౌర్యుఁ
డక్బరీశ్వరుని సై ♦ న్యాధిపులందు నగ్రస్థాన మొందు వీ ♦ రప్రభుండు,
గీ॥ తన గొలుసు క్రింద భారతా ♦ వనిని గొలిచి సిస్తులు విధించు నేర్పాట్లు ♦ చేయుటందుఁ
§ గలియుగమున వీని సముండు ♦ గలుగఁడనఁగ వెలయు 'తోడరము' ల్లొక్క ♦ పీఠినుండె.
⊕ సీ॥ ధనసేనుఁడనెడు మం ♦ దస్మితమూర్తి ముం దొక్క పీఠముపైనఁ ♦ నుండె; నితఁడు
రీవామహీంద్రు కూ ♦ రిమి గాయకుఁడు; రాగ మాలాపనము చేయ ♦ యామునజల

---

his own snare, he presented the innoxious portion to the Rajput and ate that drugged with death himself. We have a sufficient clue to the motives which influenced Akbar to a deed so unworthy of him and which were more fully developed in the reign of his successor; namely a design on the part of Raja Mann to alter the succession and that Khoosru his nephew should succeed instead of Selim. With such a motive, the aged Emperor might have admitted with less scruple the advice which prompted an act he dared not openly undertake without exposing the throne in his latter days to the danger of civil contention, as Raja Mann was too powerful to be openly assaulted.

"Tod's Rajasthan."

❀ Abulfazl: his private life when judged by a muslim standard was considered to be blameless He had a prodigious appetite rivalling that of Sultan Mahamud Bagarha of Guzarat and is reputed to have consumed daily thirty pounds of food.

"Akber the Great Mogul."

§ He was born in Oudh at a village named Laharpoor, and after serving in subordinate office he was appointed Diwan. He is specially remembered for his share in the assesment of the land revenue, which he undertook in that capacity. On the whole, he was, perhaps, the ablest officer in Akbar's service.

⊕ All authorities and traditions are agreed that the best performer at Akber's Court was Miyan Tansen, whom Akber, in the seventh year of t

ముల మున్గె; రెండుగం ♦ టలపైనఁ బొగ లేచి బుగ్గలు పుట్టె; వి♦ప్రుండు మడిసె"
నని యక్బరన, వల ♦ లడరించి జాలరుల్ పట్టితెచ్చిరి; కార్య ♦ భంగమునకుఁ

గీ॥ గనలి హిందోళ-మేఘరా ♦ గములు రెండు గానమునకు నిషిద్ధమౌఁ ♦ గాకయనుచు
శాప మిచ్చిన గాయక ♦ సార్వభౌముఁ! డితని కీతఁడె సాటి యీ ♦ క్షితితలమున. 199

సీ॥ పరమశిశోదియా ♦ న్వయ ముద్ధరించు పృథ్వీనాయకుల కూర్మి ♦ పెండ్లికొడుకు,
త్రిసహస్రగంధర్వ ♦ విసరాధిపతియయ్యు వాహినీపతులందుఁ ♦ బ్రథమగణ్యుఁ,
డకలంకవర్తన ♦ నక్బరుసభయెల్ల దలఁదాల్చు దివ్యమం ♦ దారమాల,
కవిరాజబిరుదసం ♦ కలితుఁడై యనుపమగ్రంథముల్ వ్రాసిన ♦ కవివరుండు,

గీ॥ ధరణి క్రుంగిన నభమెల్ల ♦ విఱిఁగిపడిన, నడ రొకించుక లేక స ♦ త్యంబు పలుకు
§ పృథ్వీరాజాఖ్యరాఠోడు ♦ వీరమూర్తి యలరె ముందున్న యొకయున్న ♦ తాసనమున.

సీ॥ కాలంజరీసమ ♦ గ్రక్ష్మాతలంబెల్లఁ బాలించుచుండు పా ♦ వనగుణుండు,
ప్రిభువతంసుఁడు భగ ♦ వాన్దాసు సేవించి గౌరవం బందు వి ♦ ఖ్యాతకీర్తి,
యక్బరు హృదయర ♦ హస్యంబు లెఱుఁగంగ నేర్చె వర్తిలు చిర ♦ స్నేహితుండు,
కవి గాయకుఁడు కథా ♦ కథకుఁడై వక్తయై సభ నలరించు ప్ర ♦ జ్ఞారతుండు,

గీ॥ తనదు ప్రతిభానిరూఢి కీ ♦ ధరణిజనుల వదనములు కాపురంబుండు ♦ సదనములుగఁ
⊕ చతుర సరసోక్తు లాడు సం ♦ స్తుతమనీషి, 'వీరబలుఁ' డుండె నొక దొడ్డ ♦ పీఠమందు.

---

reign, had required the Raja of Riwa to surrender. Abul-Fazl declared that a singer like him has not been in India for the last thousand years. He was a close friend of Sur-das and like many of his contemporaries received much of his musical education at Gualior. His talents included the composition of verse.

"Akbar the Great Mogul."

§ Prithwi was one of the most gallant chieftains of the age and like the Troubadour princes of the west could grace a cause with the soul-inspiring effusions of the muse as well as aid it with his sword: nay in an assembly of the bards of Rajasthan the palm of merit was unanimously awarded to the Rahtore Cavalier. "Annals of Rajasthan."

⊕ Raja Birbal was a brahmin, a poet and a skilful musician. He was noted for his liberality and bonhomie. His short verses and jokes are still in the mouths of the people of Hindusthan.

"G. B. Malleson. C. S. I."

గీ॥ అలఘు లీలావతీ గణి ♦ తానువాదకుఁడు, నలచరిత్ర వ్రాసిన ♦ గొప్పసుకవి,
§ యా 'ఫయాజి' ముందున్న హే♦మాసనంబు నందుఁ గూర్చుండె నవిరళా♦నందమూర్తి.
ఆ॥ పారసీకభాష ♦ భారతరామాయణములు వ్రాసె; నిజమ ♦ తమున దురభి
⊕ మానశాలి యా బ ♦ దోనికవీశ్వరుం డవలి స్వర్ణపీఠి ♦ నాక్రమించె.
§ సీ॥ బికనీరురాజ్యపా ♦ లకుఁడై చతుస్సహ స్రహయాధి పతియైన ♦ 'రాయసింగు!'
మాళ్వదేశాధీశ ♦ మణి గాయకవిభుండు సౌజన్యరాశి 'బా ♦ జబహాదూరు!'
పటుదేశచరితముల్ ♦ వ్రాసి దిగంత యశస్సాంద్రుఁడగు 'ఫెరి ♦ స్తామహర్షి!'
⊕ యల తులసీదాసు ♦ తుల యీతఁడగునను వాసి గాంచిన "సూర♦దాస" సుకవి!

Birbal was at first in the service of Raja Bhagavan Das. He enjoyed the rank and pay of a commander of a 2000......He then recieved the title of Raja-Birbal. He actually enjoyed the jagir of Kalanjar in Bundel-Khand later in his life.

"Akbar the great Mogul."

§ His abundant leisure Faizi devoted to poetry. It is said that he composed a hundred and one books.

"G. B. Malleson. C. S. I."

The poem rehearsing his adventures under the title of Nal and Damayanti was translated into Persian at Akbar's command by Faizi, brother of Abul fazl and has since been made known to the admirers of Sanskrit literature by Professor Bopp of Berlin.

"Rajasthan Volume II."

The influence of the two brothers Faizi and Abul-fazl dominated as long as they lived.

⊕ Badouni was a remarkable man. Under instructions from Akbar he translated the Ramayana from its original Sanskrit into Persian as well as part of Mahabharata. Badouni to his intense disgust was compelled to labour on the infidal Mahabharata & Ramayana. He could find only faint comfort in the thought that he was a blameless victim of destiny;—

Faizi made the version of the treatise on arithmetic.

"Akbar the great Mogul."

§ Rae singh and the Emperor had married sisters, princesses of Jessulmir. This connexion obtained for him on his introduction to court by Raja Mann of Amber, the dignity of a leader of four thousand horse, the title of Raja and the government of Hissar.

"Annals of Bikanir"

Yet that Hindu (Tulsidas) was the greatest man of his age in India

గీ॥ యట్టి గసగసగింజపై ♦ నాఖొరాను ద్వాదశాధిక శతతమా ♦ ధ్యాయ మెల్లఁ
§ బూర్ణముగ వ్రాసినట్టి "య ♦ బ్దూస్సమాదుఁ" డధివసించిరి యాణి ♦ ముత్యాల
గీ॥ 'షేక్‌ముబారక్' మొగల్‌బుధ ♦ శేఖరుండు, నా 'హకీం హుమా' మక్బరు ♦ నాస్థ
డిరువు రొకచోటఁ బీఠంబు ♦ లెక్కియుండ్రి రవిరళానందమున నస్మి ♦ తాస్యులగ
క॥ విరియు వివిధకుసుమంబులఁ బరిమళములు నించు పుష్ప ♦ వాటిక సొబగుల్
బురుడించి సభాభవనము దొర లందఱు గొలువ నలరెఁ ♦ దోరపుఁ గళలన్.

—*) అక్బరుసార్వభౌముఁడు కొలువుఁగూటమునకు వచ్చుట. (*—

గీ॥ సకల కల్యాణ భూషణ ♦ సహితమైన చారు లక్షణ భద్ర కుం ♦ జరము నెక్కి
యక్బరు సభాభవనమున ♦ కరుగుదెంచె భిల్లుఁడును పల్లకీ నెక్కి ♦ వెంటరాఁగ.
ఉ॥ అంతటఁ దూర్యముల్ మొరసె! ♦ నక్బరు భిల్లునితోడ డిగ్గి య
భ్యంతరమందుఁ జొచ్చె! దొర ♦ లందఱు నిల్చి నమస్కరించి! రం
తంతనె వారి వందనము ♦ లందుచుఁ జేరెను సింహపీఠి; దు
ర్దాంతరవం బెలర్పఁగ బి ♦ రంగు లనేకము ప్రేలె నయ్యెడన్.
గీ॥ దుద్దుఁగంబడి బుజముల, ♦ దుడ్డుఁగఱ్ఱ కరమున, నెసంగు గంభీర ♦ కాలమూర్తి!
భిల్లుఁడు వసించె నొకదొడ్డ ♦ పీటపైన వేదికాంతమం దక్బరు ♦ విభుఁడు చూప.
క॥ చుక్కలలోఁ జంద్రునివలె నక్కజముగ వెలిఁగె నక్బ; ♦ రందఱు దొరలున్
గ్రిక్కిరియుచుఁ గూర్చుండిరి; చక్కఁగ సభదెసను బాదు ♦ షా కనుఁగొనుచున్
సీ॥ "అఖిలసేనాధీశు ♦ లార! సామంత నృపోత్తంసులార! యు ♦ ద్యోగులార!
యిది మహాసుదినమా! ♦ నిపు డనంతానంద మలరించు దొడ్డకా ♦ ర్యంబు జరిగె

---

greater even than Akbar himself in as much as the conquest of the heart minds of millions of men and women effected by the poet was an achieveme finitely more lasting and important than any or all of the victories gained b monarch...The second place after Tulsi-Das is accorded by unanimous cc to Sur-Das, the blind bard of Agra. He is said to have excelled in all styles.

§ Khwaja Abdus Samad, the most notable artist at Akbar's court i early years of the reign...enjoyed much influence at court. His skill of ey hand was so marvellous that he is recorded to have written on a poppy see much venerated chapter 112 of the Koran, which is reported to be worth a of the whole book. "Akbar the great Mogul."

నా మహాదివ్యహ ♦ ర్షాంశంబుఁ దెలుప మిమ్మాదట రమ్మంటి ♦ నాదరమున;
నాజీవితమున నిం ♦ తటి యమూల్యసువార్త నింతవఱకుఁ దెల్పి ♦ యే నెఱుంగ;

గీ॥ నందఱును నాలకించి యా ♦ నందమొందుఁ"డనుచు నంగరేకునను దా♦టాకుఁ దీసి
"యిందలి పవిత్రవార్తల ♦ నిపుడె చదువు" మనుచు లేఖఁ బృథ్వీరాజు♦నందఁ జేసె.

మ॥ వినయం బేర్పడ జాబు దోసిటను బృ ♦ థ్వీరాజు చేకొంచు దా
నిని వీక్షించుచు రాతిబొమ్మకరణిన్ ♦ నిల్చుండె; నక్బర్ విభుం
డనురాగోత్సుకచిత్తుఁడై "సుకవిరా ♦ జా! యేటి కట్లుంటివో!
వినిపింపన్ దగుఁ గాదె! లేఖ" యనఁ బృ ♦ థ్వీరాజు మో మెత్తుచున్, 212

సీ॥ "ఆస్థానవాటియం ♦ దడుగిడినది మొద లారోగ్య మొకరీతి ♦ ననువుపడదు;
కన్నులు పచ్చనై ♦ కానరా! వీ తాళపత్ర మించుక కానఁ ♦ బడునె; కాని
యక్షరం బొకఁడైన ♦ నగపడ; దిట్టి దుస్థితి నివేదింపంగ ♦ సిగ్గు దోఁచె"
నన "శ్రమ మేటికి! ♦ ననువుగాఁ గూర్చుండి కొంతకుఁ గొంత వి ♦ శ్రాంతి నొందుఁ"

గీ॥ డని వచించి యక్బ ♦ 'రబ్దూరురహిమాను' వదనసీమ దృష్టి ♦ పఱపి "మీరు
జాబు నందఱు వినఁ♦జదువుం"డనఁగ దాని నతఁడు గొనుచు నిలువ ♦ యవనపతియు:

క॥ "మీరును జదువఁగఁ దొరకొన! రూఱక యేమిటికి నిలిచి ♦ యుండెద! రిపుడే
ప్రారంభింపుం" డన, నబ్దూరహిమానుండు వినయ ♦ భూషణుఁడగుచున్, 215

సీ॥ "పదినాళ్లుగా జ్వర ♦ బాధచే నారోగ్య మనువుగా నుండలే; ♦ దైనఁ నీదు
నాజ్ఞ యనుల్లంఘ్య ♦ మగుట నెట్టులొ కష్టపడి సభాస్థలికి నే ♦ వచ్చినాఁడఁ;
గొంచెముకాలంబు ♦ గూడ నిల్వఁగ నాకు శక్తి లేకున్నది; ♦ సత్య మిపుడు
దేవరకడ నివే ♦ దించితి" నని విన్నవింప నక్బరు నేత ♦ వెత వహించి

గీ॥ యేలముందె తెల్పకపోతి ♦ రీవిధంబు! నుఱక సభకు రప్పింపక ♦ యుండి యుందు;
నైన నిపుడేమి! చతురంత ♦ యానమెక్కి యింటి కరుగుఁడు! శ్రమమంద♦నేలయిచట!

ఆ॥ త్వరగ వెడలుఁడనఁ బ్ర ♦ ధానమంత్రియు "నిప్పు డింటి కరుగఁజాల! ♦ నిందె కొంత
సేపు విశ్రమింపఁ ♦ దాపంబు తగ్గు! విచారపడకుఁ" డనుచుఁ ♦ గూరుచుండె. 216

క॥ అనఘుం డక్బరు తనకరమున లేఖను గొనుచు ముఖము ♦ ఫుల్లాంబురుహం
బును గేర మధురకంఠ స్వనమున 'వినుఁ' డనుచు సభను ♦ జదువఁగఁ దొడఁగెన్.

"అక్బరు నృపాలకా!

స్వస్తి! ♦ యవధరింపు!
మొడతెఱపిలేని యుద్ధంబు ♦ లెసఁగె; రుజకుఁ
దనువు పాల్పడె! విశ్రాంతిఁ ♦ గానఁ దలంతు;
నోడఁబడుదు వేని యార్నెలల్ ♦ గడువు చాలు;
వైరి వయ్యు నుదారభా ♦ వమ్ము గలవు;
నన్నెఱుంగుదు! వెఱుగుదు ♦ నైతికమ్ము!
హితము యోజించి, నీమతం ♦ బెట్లొ తెలుపు!
తప్పక మెలంగు నట్లు.........

ప్ర ♦ తాపసింగు."

సీ॥ అనుచు విశ్వములోని ♦ యవనీశ్వరులయందు నగ్రగణ్యస్థాన ♦ మాక్రమించు
నా పవిత్రశిశోది ♦ యాన్వయాంభోరాశి రాకాసుధాకర ♦ ప్రచురమూర్తి,
ధన్యుండు రాణాప్ర ♦ తాపసింహనృపేంద్రుఁ డాఱుమాసంబులు ♦ వ్యవధిఁగోరె;
నతని ప్రస్తుతపరి ♦ స్థితులెల్ల విషమమై పరిణమించినయట్టి ♦ సరణి తోఁచె;
గీ॥ నచిరకాలమునకు ♦ నామహాభాగుండు సంధి కరుగుదెంచు ♦ జాడ తోఁచు;
నంబరీశు మేటి ♦ యసమప్రయత్న మీ యానుకూల్యములకు ♦ నాస్పదంబు.
సీ॥ అకలుషానందదా ♦ యకమైన కల్యాణవార్తను మీకుఁ దె ♦ ల్పంగఁగోరి
యుందఱు నీదిన ♦ మాస్థానమునకును జేర్చితి"ననుచు వ ♦ చించు నంత
"సంధియుఁ దప్పక ♦ జరగుఁబో"మ్మని కొంద, "అతఁడు లోఁబడు సత్య" ♦ మనుచుఁ
"ఆ 'జలాలుద్దీను' ♦ హరిహరాదులుగూడ నాపంగనేర్తురే!" ♦ యనుచుఁ గొం
గీ॥ "ఆప్రతాపుని దశసహ ♦ స్రాశ్వపతిగఁ జేయుఁ"డని కొందఁ ఱత్తుగాఁ ♦ జేతుల
యాసభాభవనములోన ♦ నన్నికడల లోకులును మిన్నుముట్టంగఁ ♦ గేక లిడిరి.
గీ॥ అంత నక్బరునృపమౌళి ♦ "యవును! వారు మైత్రి పాటింతురని తోఁచె ♦ మా"క
㊉ బృథ్వీరాజుఁ జూచుచు "నేటి ♦ కిట్లు నిల్తు! రేల కూర్చుండ!" రని పల్కఁ ♦ బృథ్వీర

㊉ He adored the very name of Pratap and the intelligence fillec with grief. With all the warmth and frankness of his nature, he told th it was a forgery of some foe to the fame of the Rajput Prince. "I kno well" said he "for your crown he would not submit to your terms. He req and obtained permission from the king to transmit by his courier a le Pratap, ostensibly to accertain the fact of his submission, but really with to prevent it.

"Annals of Mewar.

అక్బరుసార్వభౌమునితో లేఖ ప్రతాపసింహునిదిగాదని పృథ్వీరాజు నివేదించుట.

॥ “సేవకుఁడ నేను; నాస్వామి ♦ వీవు; నాకుఁ దెలిసినంత నీకడ నివే ♦ దించుటయును
ధర్మమగు! విన్నవింతుఁ; ప్ర ♦ తాపసింహ కర లిఖిత లేఖ యిది కాదు! ♦ కాదు! కాదు!

॥ అనుల కైలాసశైల శృం ♦ గమునకన్న రమ్యతరమైన యామహా ♦ రాజు కీర్తి
సైపఁ జాలని యాంగర్భ ♦ శత్రుఁ డెవఁడొ యిట్లు కల్పించి లిఖియించె ♦ నిది నిజంబు!

॥ ప్రాణప్రతిష్ఠ స ♦ ద్భక్తితో నొనరించి, యమృతాభిషేకంబు ♦ నలవరించి,
కోటి కొక్కఁడు తెచ్చు ♦ కుసుమంబు లర్పించి, సాంబ్రాణి వాసనల్ ♦ సంతరించి,
పూర్ణ నైవేద్యంబు ♦ ముందుంచి యర్పించి, కప్రపు టారతుల్ ♦ కాన్క లొసఁగి,
మంత్రపుష్పము పెట్టి, ♦ మమత నాత్మప్రదక్షిణనమస్కారస ♦ త్క్రియలు దీర్చి,

॥ భక్తుఁ డెట్టులు నాత్మదై ♦ వతముఁ గొలుచు నట్లుస్వాతంత్ర్యమును గొల్చు ♦ నాప్రతాపు
డతని గళమునఁ గొనయూపి ♦ రాడుచున్న నీకు లోఁబడు ననుమాట ♦ నీళ్లమూట.

॥ బ్రహ్మవిద్యామహా ♦ త్త్వరహస్య మెఱిఁగిన యుత్తమోత్తమ రాజ ♦ యోగిమౌళి,
హరిహరబ్రహ్మాదు ♦ లడ్డువచ్చిన నుంత వెనుదీని భువనైక ♦ వీరమూర్తి,
పదునాల్గులోకముల్ ♦ ప్రతిఘటించినఁ బట్టుదల మానని భగీర ♦ థ ప్రభుండు,
తవిలి మార్కొన్న మే ♦ రువునైనఁ బాహుతోఁ బెకలించు దుర్దమ ♦ పృథుబలుండు,

॥ చంద్రసూర్యులు గతిదప్పి ♦ చనిన నాత్మవైభవముఁ గోలుపోని యా ♦ భానుకులుఁడు
శ్రీఁదొలఁగి తానుగా నీదు ♦ చెలిమి కోర నిలయుఁ గ్రుంగెనె! యంభోధు ♦ లింకె చనెనె!

॥ ఢిల్లితో మొగల్ సామ్రాజ్య ♦ మెల్లఁగొనుచు స్వయముగా నీవుపోయి త ♦ చ్చరణయుగళ
మును భజించెద నంచు మ్రొ ♦ క్కనుగాని తగులఁ డాతండు వామప ♦ దమున నేని.

॥ పౌరుషనృపమహా ♦ స్థానవాటికలోన నిందఱు దొరలు నేఁ ♦ డిట్లు చేరి
తనకమ్మఁ బరికించి ♦ తగునంచు నీపట్టపగ లి ట్లభిప్రాయ ♦ పడిరటంచుఁ
దెలిసెనేని ప్రతాప ♦ దేవుని కోమల దివ్యచిత్తం బెన్ని ♦ దిశల నొగిలి
జాలినొందునొ తెల్పఁ ♦ జాల; నక్బరటన్న నతనికిఁ గొంత మ ♦ ర్యాద యుండె;

గీ॥ నక్కట పరేంగితజ్ఞాన ♦ మణువుగూడ లేదె! విపరీతవర్తనుల్ ♦ వీరలంచు
నమ్మహాత్ముండు తలపోయు; ♦ నతనిమదిని నున్న మర్యాదయును గూడ ♦ నూడిపోవు.”

ఆ॥ అని వచింప నతని ♦ యంబుదగంభీర భాషణములు విని స ♦ భాజనంబు
లబ్బురంబు నొంది; ♦ రక్బరు నవమంద హాస రోచియగుచు ♦ నతనిఁ జూచి, 228

—*) అక్బరుసార్వభౌముఁడు పృథ్వీరాజునకు బదులు చెప్పుట. (*—

సీ॥ "ఆమహామహుఁడు పు ♦ ణ్యస్వరూపుఁడటంచు, భువనైక వీరపుం ♦ గవుఁడటంచు,
సర్కవంశనృపాల ♦ కావతంసంబంచు, ననుపమ శుద్ధవ ♦ ర్తనుఁడటంచుఁ,
గొలఁదిమీఱిన పట్టు ♦ దల గలవాఁడంచు, నసమానధైర్య హే ♦ మాద్రియనుచు
నాశలేని యమాను ♦ షానందపరుఁడంచుఁ, బ్రతిలేని యీశ్వర ♦ భక్తుఁడనుచుఁ,
గీ॥ గ్రమ్ముకొను బహుళాపదా ♦ ర్ణవములందుఁ గడిమి తగ్గని నెఱయీఁత ♦ కాఁడటంచు,
నే నొకఁడ నేల! యీదేశ♦మెల్ల భువన మెఱఁగి యెఱఁగి వేనోళుల♦నెపుడు మెచ్చు.

గీ॥ సర్వమంగళోదారప్ర ♦ శస్తమూర్తి శ్రీప్రతాపు స్వాతంత్ర్యల ♦ క్ష్మిస్వరూప!
తల్లి పాశేశ్వరీదేవి ♦ ధైర్యమహిమ శిశువు లాటలలోఁ బ్రశం ♦ సించుచుండ్రు. 230

గీ॥ ఆమహీంద్రుపై నెంత మ ♦ ర్యాదగలదొ పల్లకీ నెక్కివచ్చి స ♦ భాస్థలమున
వేదిపై హేమపీఠిపై ♦ వెలసియున్న వననివాసియగా యీభిల్ల ♦ వరుఁడు సాక్షి! 231

క॥ వీరకుటుంబం బగును మహారాణాగారి దనుచు ♦ నొఁదల యీఁపర్
నేరనివాఁ డిలపై మన నేరని వాఁడందు; నిజము ♦ నిజ మిది యొందుర్. 211

క॥ ఉన్నదిదె తాటియాకిం దున్నది నృపగురుని వ్రాత; ♦ యున్నది తుది వ్రా;
లున్నాఁడు భటుఁడు; పనియే మున్నది లేదనఁగ, లేని ♦ దున్న దనంగన్! 212

గీ॥ తన్నుపెమహారాణాప్ర ♦ తాపసింగు జాబు నాకియ్య ననుచు నొ ♦ సంగె దీని
బొంకనఁగ నెట్టిదో దాని ♦ పుట్టెఱుఁగని మంచి మనసున్న యీభిల్ల ♦ మధురమూర్తి.

క॥ "ఇందు నసత్యం బుండదు! సందేహము వాయదేని ♦ శబరభటుని మీ
రిందఱిలో నడుగుం" డన సందియ్యాక పృథ్వీరాజు ♦ "శ్రమ మేమిటికిన్! 235

క॥ ఈలేఖకిందఁ దవిలిన వ్రాలునకును సత్యమైన ♦ వ్రాలున కెంతో
పోలిక గల దంతియు; యీవ్రాలును నృపగురుని దనుచుఁ♦బలుకఁగఁజాలన్. 215

క॥ వివరం బిది; యీభిల్లుని నెవఁడేనియుఁ బంపియుండు! ♦ నీకాలమునం
దివి క్రొత్తలె! ధన మున్నను భువనంబులు మార్పవచ్చుఁ ♦ బో! నిమిషమునన్. 237

గీ॥ అంత యేటికి! దేవర ♦ యనుమతింపఁ బరమవిశ్వాసియైన సే ♦ వకునిఁ బంపి
యరయువాఁడ నిందలిసత్య; ♦ మంతదాఁకఁ గమ్మ నమ్మకయుండుదు ♦ గాక మీరు."

—*) మానసింహుఁడు ప్రతాపసింహునిగూర్చి తేలికగా మాటాడుట. (*—

క॥ అని బలము నిగుడవచియించిన వదనంబెత్తి మాన ♦ సింహుండు "ప్రతా

పన్నృపతియెడ నాకును దీరని వైరంబుంట యంద ♦ ఱకు విదితంబే! 239

క॥ అతఁ డతిలోకబలోన్నతుఁ డతులితవిక్రమనిధానుఁ ♦ డలఘుత్యాగా
న్వితుఁడనుట సూర్యదేవుఁ డతితరతేజస్స్వరూపుఁ ♦ డనుటయ కాదే! 240

క॥ ఇనచంద్రులు గతిదప్పినఁ దనస్వాతంత్ర్యంబు విడక ♦ ధైర్యంబున డీ
కొని కోటివిపత్తులు గోటను మీటెడు ధీరుఁడని దృ ♦ ఢమ్ముగ నెంతుర్. 241

గీ॥ ధైర్యశౌర్యాదిగుణసము ♦ దాయమునకుఁ దగ్గనిది పెంకెతన మాత్ర ♦ తాపునంచుఁ!
గానిచో నందఱట్లు సౌ ♦ ఖ్యమున మనక యూపిరాడని రణముల ♦ నేపుచెడునె! 242

సీ॥ "అఖిలదేశాధీశుఁ ♦ డగు మహమ్మదుజలాలుద్దీను సాహాయ్య ♦ మొదవియుండ,
నుదయపర్వతమునం ♦ దుండి యస్తాద్రిమేరకుఁ గల్గు సకల గో ♦ త్రాభరంబు
నెదిరి లేకుండ జ ♦ యించిన నావంటి పటుపరాక్రమశాలి ♦ ప్రతిఘటింప,
మానవమాత్రులే ♦ రైన నింతటికన్న నిమిషంబు తలయెత్తి ♦ నిలువఁజాల;
గీ॥ రిడకే పాదుషాగారి ♦ తోడి పోరు తలమునుకలౌచుఁ బడియెఁ బ్రి ♦ తాపుమీఁద;
నాతఁ డెంతకాలమొ యింక ♦ నని యొనర్పఁ బూనఁ; డీయాస మఱికల ♦ లోని బాస.

సీ॥ మేవాడరాజ్యల ♦ క్ష్మి యనాథయయ్యె! దుర్గమదుర్గనివహముల్ ♦ గాలిఁ గలిసె!
భాండారములు పటా ♦ పంచలై చెడిపోయె: సేనాబలం బెల్ల ♦ శిథిలమయ్యె!
సామంతనృపు లన్య ♦ సీమల కేగిరి! బంధుసంతానంబు ♦ పలుచనయ్యెఁ!
దల దాఁచుకొన నింత ♦ నెలవును గఱవయ్యెఁ! గట్టుగుడ్డలు వేలి ♦ కలుగఁ జిరిగెఁ!
గీ॥ గడుపు మలమలమాడె! బిం ♦ కంబు లూడె! బలము సుడిసె! స్వాతంత్ర్యపి ♦ పాస లెడసె!
నిట్టి నిరుపేద యని సేయ ♦ నెంచునేని యతని సంరంభ మెల్ల స ♦ న్న్యాసిపెండ్లి.

చ॥ అడిగెను నేఁటి కీవ్యవధి ♦ ప్రాణము వోవక; నాఱుమాసముల్
గడువను చూడుఁ; డీగడువు ♦ కాలము దాఁటకమున్నె పాదుషా
యడుగుల వ్రాలి తా నవిన ♦ యం బొనరించిన జాడఁదెల్పి మ్రొ
క్కెడి; నివి లోకమందుఁ బరి ♦ కించిన చర్యలె; నేఁడు క్రొత్తలే!" 245

క॥ అను మానసింహు మాటలు వినినంత నొకింత వంత ♦ పెనుగఁగ స్వాంతం
బునఁ బృథ్వీరా జడఁపంగనులేక సభాజనంబుఁ ♦ గలయఁగఁ గనుచున్, 246

—*) పృథ్వీరాజు మానసింహుని మాటలను ఖండించుట. (*—

శా॥ "ఏమో! నాకటువంటి భావము రవం ♦ తేనిన్ మదిన్ లేదు! వి

క్ష్మామేయపత్రికట ప్రతాపుఁడు ప్రతా ♦ పాధీశుఁ డాబూగిరి
స్వామిన్ గా కొఱ మొక్కెఁ డప్డు! శతల ♦ క్షల్ వీరయోధుల్ సమి
ద్భూమిన్ ముట్టినఁ గెంజివుఱ్ఱటు శిరం ♦ బుల్ గిల్లివైచున్ జుమీ: 247

సీ॥ గోచిపాఁతయు లేని ♦ కుంభసంభవుఁడు సముద్రముల్ ద్రావె నా ♦ పోశనముగ;
బడుగయ్యు మఱి వసి ♦ ష్ఠుఁడు గాధిసుతు సేన బ్రహ్మదండమున లో ♦ పలికిఁ గొనియెఁ;
బ్రహ్లాదుఁ డైదేండ్ల ♦ ప్రాయంపువాఁడయ్యు విశ్వంబు నెల్ల స్తం ♦ భింపఁ జేసె;
నంగముల్ లేనివాఁ ♦ డయ్యుఁ బంచశరుఁడు పూవుటమ్మున లోక ♦ ములు జయించె;

గీ॥ నాత్మబలము ప్రధానమై ♦ యలరుఁగాని యుపకరణములఁ బనియేమి ♦ యుత్తములకు!
లేమి యున్న, సాయంబేమి ♦ లేకయున్న, నాప్రతాపుఁ డధ్యాత్మ ♦ సత్వప్రభుండు.

గీ॥ అకట! యతఁ డేడ! నీ వేడ! ♦ యక్బ రేడ! యమరగిరి కణువునకున్న ♦ యంతరంబు!
జగము తలక్రిందయినఁగాని ♦ జరుగఁబోవ దాప్రతాపుఁడు లొంగుట" ♦ యని వచించె.

గీ॥ పులకితశరీరులౌచు నాఁ ♦ డలల నూఁపు దొరల తలల రుమాలులు ♦ వఱలె నపుడు;
కమ్మతెమ్మెర గ్రమ్మ వృ ♦ క్షములతుదల గునిసియాడెడు క్రొవ్విరి ♦ గుత్తులట్లు. 250

సీ॥ "మానసింహనృపాల! ♦ మనము పృథ్వీరాజు విన్నపంబును ద్రోసి ♦ వేయఁబోల;
దిట నుండు వారిలో ♦ నితఁ డొక్కఁడే మహారాణాప్రతాపు గా ♦ రాపుఁజుట్టు;
మితఁ డప్పు డప్పు డా ♦ యినకులస్వామి దర్శన మొనరించిన ♦ చనువుకలిమి
నామహామహు భావ ♦ మన్నియంశంబులయెడ నెక్కుడగురీతి ♦ నెఱిఁగియుండు;

గీ॥ నింత కితఁడు తొందరమాని ♦ యెల్ల కార్య గతుల దీర్ఘ మాలోచింపఁ ♦ గాఁ దగు ననె;
మనకు మాత్ర మిప్పటికి మిం ♦ చినది గలదె! విదియఁ దోఁపని చంద్రుండు ♦ తదియఁ దోఁచు

గీ॥ ఎదిరి వాదమ్మునకుఁ దగు ♦ నెన్ని వసతు లన్నియు నొసంగి సత్యంబు ♦ నరయు టుచిత!
మాత్ర మేమిటి కిపు" డని ♦ యవననృపతి దృష్టిమార్చి పృథ్వీరాజు ♦ దెసను గాంచి,

ఉ॥ "నీవు వచించుమాట గణ ♦ నీయమ: యట్టులె నీకు నిష్టమా
కైవడి నమ్మ నేర్చిన యొ ♦ కానొక సేవకుఁ బంపి, యాజగ
త్పావనవర్తనుండగు ప్ర ♦ తాపుని భావ మెఱింగి, మాకు నా
యావివరంబులన్ దెలుపు ♦ మాదలి సత్యము రూప మేర్పడన్. 251

గీ॥ 'అంతదాఁక మేవాడపై ♦ నరుగరాదు మొగలు సైన్యంబు' లని నేను ♦ ముదల సేతుఁ
బనులు చాలింతమిపు" డని ♦ పలికి లేచి సభ ముగియఁ జేసె; నంతదుం ♦ దుభులు మ్రోసె

—*) పృథ్వీరాజు భిల్లుని దోడ్కొని తన యింటి కరుగుట (*—

సీ॥ కుండంబునుండి ది ♦ క్కులనిండ నగ్నికణంబులు చెదరు చం ♦ దంబు దోఁప,
సైన్యాధినాథు లా ♦ స్థానరంగము వీడి యాత్మమందిరముల ♦ కరిగి రపుడు;
రాజమార్గమున న ♦ గ్రస్థానమున నిజగృహము జేరఁగఁబోయెఁ ♦ బృథ్వీరాజు;
ద్వారసీమ కతని ♦ భార్య జోషీబాయి స్వర్ణకుంభంబున ♦ జలము దెచ్చి
ఆ॥ పాదయుగము గడిగి ♦ పై చెఱంగునఁ దడి యార్చె; లోని కిరువు ♦ రరిగి రపుడు;
పావనానురాగ ♦ బద్ధ శోభన రాజహంస దంపతులను ♦ ననుకరించి. 255

గీ॥ "ఆఱుమాసముల్ విశ్రాంతి ♦ యవసరమని పాదుషాకడ కీభిల్ల ♦ బటుని బంపి
నాప్రతాపదేవుం" డని ♦ యతనిఁజూపెఁ బృథ్వీరాజు; జోషీబాయి ♦ వెతఁ గలంచె. 255

సీ॥ "ఏమంచు నీకిచ్చె ♦ నీకమ్మ! రాణాప్రతాపేశ్వరుం" డంచు ♦ ధవుఁడు నుడువ,
"వ్రాయునప్పుడు కమ్మ ♦ వ్రాయుపైఁ దద్భావ మెట్టులుండె!" నటంచు ♦ నింతియడుగ;
"నామహోమహాముఖం ♦ బంత నొచ్చినయట్లు కనుపించెనే!" యంచుఁ ♦ గాంతుఁడనఁగ;
"బాలేశ్వరీమాత ♦ ప్రభుఁడు లేఖ లిఖించు కతమెఱుంగునె!" యంచు ♦ నతివ పలుకు;
॥ "భక్తమణి సలుంబ్రాస్వామి ♦ పాయ కెపుడు విభునిగొల్చునె" యనిభర్త ♦ పృచ్ఛ సేయఁ,
"గసరుమొగ్గలు మాతల్లి ♦ కాన్పులడవి కాకలకుసుక్కిరో" యంచుఁ ♦ గాంత యడుగ.

ఉ॥ "చెప్పుము చిత్త మిచ్చి యిదె ♦ శ్రీనృపలోకజగద్గురుండు మా
యప్ప ప్రతాపదేవుని ము ♦ ఖాంబురుహంబునఁ జంద్రబింబమా
దొప్పెడి వెన్నె లట్లలరు ♦ నుత్తమహా దరహాసరేఖ తా
నెప్పటియట్ల పాయక ర ♦ హించుచు నుండునె! భిల్లశేఖరా!" 258

క॥ అని మఱియు మఱియు నయ్యంగనయును బతి నొత్తియడుగఁ ♦ గా భిల్లుండున్
దనమది కుదుటుపఱిచి కల్గిన సంగతు లెల్లవారి ♦ కిన్ వినిపించెన్. 259

సీ॥ "తొలిదినంబునఁ జీఁక ♦ టులు క్రమ్మువఱ కాజి విడక రేఁగె" నటన్న ♦ వెత వహించు;
"దినరాత్రములు రెండు ♦ తిండిలేక కుటుంబ మలసిపోయె" నటన్నఁ ♦ గళవళించు;
"గాలియు వాన జ ♦ గత్ప్రళయము రేఁప నఁబికె" నన్నను మది ♦ నుమ్మలించుఁ;
"బిల్లి రొట్టెను నాఁచి ♦ బిడ్డఁజోమ్మును జీల్చిపోయె" నంచు వచింపఁ ♦ బొక్కిపోవు;
గీ॥ "రాజగురుసార్వభౌము వ ♦ జ్రంపుగుండె కలకుసెకి మెత్తవడి వ్రాసెఁ ♦ గమ్మ" యనిన
వేఁడినిట్టూర్పు పుచ్చి యా ♦ పృథ్వీరాజు లేమ కన్నీటి మున్నీటి ♦ లో మునింగె. 260

సీ॥ "తపనీయ ఘటిత సుం ♦ దరమందిరములున్నఁ, బలురకంబుల నుప ♦ వనములున్నఁ,
మదనోపమానుఁడై ♦ మన్నించు మగఁడున్న, దాసీజనంబు వం ♦ దలుగనున్నఁ,
బెన్నిధులనుమీఱు ♦ విత్తసంపదయున్నఁ గరమరుదైన భో ♦ గంబులున్న,
వలువలు నగలు రా ♦ సులు రాసులుగనున్నఁ, దమమాట వేదమై ♦ తనరుచున్న

గీ॥ మాటవినఁ గష్ట మిప్పటి ♦ మానవతులు; తినఁగఁ గట్టఁగ లేక కా ♦ ననము వెంట
నాథు దేవునివలెఁ గొల్చెఁ; ♦ నాదుపెద్ద తల్లిఁబోలిన సాధ్వీమ ♦ తల్లి గలదె! 261

గీ॥ జగములోని వీరులును రా ♦ జన్యవరులు గొలువ విశ్వోన్నతుండునై ♦ యలరవలయు
తండ్రి పడుపాట్ల కకట! యం ♦ తంబె లేదె!" యని కలంగి జోషీబాయి ♦ యడలువడియె.

గీ॥ తనకుల సుధాంబురాశి పూ ♦ తమ్ముసేయ నవతరించిన పద్మాల ♦ యావతార
యలఘుసాధ్వి జోషీబాయి ♦ యడలు చూడరాదనుచు సూర్యుఁ డపరవా ♦ రాశి డాసె.

సీ॥ పలురంగులీను పు ♦ వ్వులచే నలరి మందిరము వెన్క నొక్కయా ♦ రామ మలరు;
నారామమున వట్టి ♦ వేరులతోఁ గప్పఁబడి యొక్క చలువ చ ♦ ప్పరము దనరు;
నద్దాని నడుమఁ గ ♦ మ్రాసనములు కొన్ని వాని నడుమ నొక్క ♦ బల్ల యుండె;
మొకమాలు వలువ సొం ♦ పులుగులెక్కఁ బైన; వ్రాఁతకుఁ దగ్గ యన్ని సా ♦ ధనములుండె;

గీ॥ నంతఁ బృథ్వీరాజొక విశా ♦ లాసనమున బల్ల ముందుఁ గూర్చుండి ని ♦ ల్వెల్ల దీర్ఘ
యోజనల మున్గి కొంతసే ♦ పుండి పిదపఁ గరమునను గాగితంబును ♦ గలముఁ గొనియె.

—*) ప్రధానమంత్రి యబ్దూరహిమాను పృథ్వీరాజును దర్శింప వచ్చుట. (*—

గీ॥ అంత సేవకుఁ డరుదెంచి ♦ "యగ్రమంత్రిగారు విచ్చేసి"రన వెళ్లి ♦ గారవించి
ప్రక్కవాఁకిటఁ జలువచ ♦ ప్పరమునందుఁ జేర్చి తానును జెంత నా ♦ సీనుఁడయ్యె.

క॥ "పదినాళ్లుగ నారోగ్యము కుదురుగ లే దనుచు మీరు ♦ కొలువునఁ దెలుపన్
మదిఁ జింతవడితి; నెటు లున్నది! యి"ట్లని పృథ్వీరా జ ♦ నంగ సచివుఁడున్, 266

సీ॥ "అచటి విశేషంబు ♦ లన్ని మీకెఱిఁగింపవలెననియే యిట్లు ♦ వచ్చినాఁడ;
భానుకులస్వామి ♦ వ్రాసిన యాలేఖ నవలోకనముచేయు ♦ నంతమాత్ర,
నామహామహుఁడు లో ♦ కైకాగ్రపీఠంబు డిగ్గి యక్బరుకుఁ జే ♦ యొగ్గునట్టి
దుస్థితి యేర్పడెఁ; ♦ ద్రోవ యించుక లేదె యని నాకు మనసులో ♦ మనసు లేదు;

గీ॥ కమ్మఁ జదువఁగ మది జాలి ♦ క్రమ్ముకొనుచుఁ "బదిదినంబులు బాధించె ♦ జ్వర"మటంచుఁ
బలికి తప్పఁ గొంటిని: గాని ♦ బాధ గలుగ; దెప్ప టట్ల నా కారోగ్య ♦ మొసఁగియుండు.

సీ॥ పుట్టినప్పటినుండి ♦ బొంకన్న నెట్టిదో దానిరూప మొకింత ♦ యే నెఱుంగ;
నామహారాజు వ్రా ♦ యఁగలేక వ్రాయు నా కష్టగర్భితలేఖఁ ♦ గాంచి నపుడు
నాసత్య మెట్లు పా ♦ డై సమసిన మానె, ననృతంబు పలికి నే ♦ నాచరించు
ద్రోహంబు లేదని ♦ తోఁచి, యెట్టులో కష్టమున 'జ్వరం'బని నేను ♦ బొంకినాఁడ;
గీ॥ ననృతదోషంబునైన ధై ♦ ర్యమున నోర్తు; నామహాభాగు మదిని దై ♦ న్యమున కోర్వ
లే" నటంచు నబ్దూరహి ♦ మానుఁ డనఁగఁ, బ్రీతి యుట్టిపడంగ, నా ♦ పృథ్విరాజు,
సీ॥ "ఆనందమయ్యె మీ ♦ యారోగ్యవార్తకు; నాకమ్మ సభను నే ♦ నంది చూడఁ,
బదములక్రింద భూ ♦ భాగ మట్టులె క్రుంగి పాతాళమున కేగు ♦ పదిగిఁ దోఁచెఁ
వీరాధివీర ని ♦ త్యారాధ్యదేవతా క్షత్రతేజోమయ ♦ స్వర్ణమూర్తి
యవనిని బొరలునే ♦ యని, పెండ్లిపందిరి కుప్పఁగూరఁగ ధాత్రిఁ ♦ గూలునే యని,
గీ॥ దేవ! నాపరితాపంబు ♦ దేవుఁ డెఱుఁగుఁ; గమ్మఁ బరికింప దగ్గుత్తి ♦ కయు జనించి
యింత మాట రాదయ్యె; నే ♦ నేమి సేయరాక, నటు నిల్చిపోతి, యా ♦ ప్రతిమ భాతి.
ఉ॥ అమ్మహనీయ గౌరవము ♦ నంతయొ యింతయొ తగ్గఁజేయు నా
కమ్మ నొకింతయుఁ జదువఁ ♦ గా మన సించుక లేక "నాదు నే
త్రమ్ములు పచ్చనయ్యె; లిఖ ♦ తమ్ముఁ గనుంగొన లే" నటం చన
త్యమ్మొకఁ డడ్డు వెట్టి యెటొ ♦ తప్పుకొనంగను గంటిఁ గొల్వునన్" 270
క॥ అన, లేసగ వాకయందము ననువుపఱప నెమ్మొగమున ♦ కబ్దూరహిమా
నును "జిట్టచివరఁ జక్కని పని చేసితి రందఱును నె ♦ బాసని మెచ్చన్. 271
ఉ॥ 'ఈకడఁ గమ్మబొం' కనుచు ♦ నేర్పడ దెల్పి నిజాప్తభృత్యులో
నైకగుహార్తముఁ దరియ ♦ నంపఁగ నక్బరునేఁగ సమ్మతిన్
గైకొనివచ్చి గొప్పయవ ♦ కాశముఁ గూర్చితి రిష్టు; విస్మయై
కాకరమైన నీదు సమ ♦ యస్ఫురణంబు నుతింప నొప్పెదున్.

సీ॥ అవిరళత్యాగంబు ♦ నకళంకవర్తన స్వాతంత్ర్యశక్తి దే ♦ శమునభక్తి
సౌజన్యయుక్తి నా ♦ జనపాలకులమౌళి సకలభారతయోగి ♦ చక్రవర్తి;
కసవు రొట్టెలు స్ఫటి ♦ కంపునీరముఁ గొంచుఁ గామధేనువుభంగిఁ ♦ గ్రాలు; నతని
నాదర్శమూని యో ♦ గ్యతఁ బెంప వారు వీరన కందఱకును బా ♦ ధ్యత యొసంగు;
గీ॥ హృదయమున వీరరసమున్న ♦ నెవ్వఁడైన దేవపూజాగృహమున నా ♦ ధీరు విగ్ర
హము నిలిపి మూఁడువేళల ♦ నర్చ సేయు టర్హమను సూక్తి యొండు లే ♦ దతిశయోక్తి.

గీ॥ ఆశిశోదియా వంశ దు ♦ గ్ధాబ్ధిచంద్రు చరణములు పూజ సేయ వి ♦ జ్ఞప్తి వ్రాసి
తీసికొనివచ్చినాఁడ నే; ♦ దీనిఁ జదివి వలయు మార్పులు గావింప ♦ వలయు” ననిన,
గీ॥ “అయ్య! నీకమ్ర కన్నుల ♦ నద్దుకొనుచుఁ జదివి హర్షింపఁగల యదృ ♦ ష్టంబె చాలుఁ
గమ్రతావుల వీఁచు నీ ♦ కవనమునకు మెఱుఁగులను గూర్పఁజాలు నే♦ర్పరులు గలరె!”
గీ॥ అనుచుఁ బృథ్వీరాజు విశేష ♦ హర్ష మలర సచివు విజ్ఞప్తి పత్రంబు ♦ చక్క విప్పి
విడివిడిగ ముత్తియములట్లు ♦ వెలయుచున్న కమ్రయందలి ప్రత్యక్ష ♦ రమ్ము చదివె.
సీ॥ తూఁచియుంచిన మాడ్కిఁ ♦ దోఁచు శబ్దంబుల హాయికి మదిలోన ♦ నలరి యలరి,
సరస స్వభావపే ♦ శల మనోభావంబు లచ్చొత్తినట్లుండ ♦ మెచ్చి మెచ్చి,
యాత్మావబోధర ♦ హస్యాంశములు నిండి యుబుకుటఁ గని తల ♦ యూఁచి యూఁచి
ప్రసరించి నిలువెల్ల ♦ రసముట్టిపడునట్టి ఘట్టంబులను జూచి ♦ కరఁగి కరఁగి,
గీ॥ భారతీయగౌరవము కా ♦ పాడుమనుచు భక్తి వెదచల్లుచో మోద ♦ బాష్పతతులు
వెల్లువలుగట్టి దూఁక, నా ♦ పృథ్వీరాజు హర్ష జలరాశిఁ దేలి నీ ♦ రై స్రవించె. 277
ఉ॥ “ఎంత మహానుభావులరొ! ♦ యెంత తపం బొనరించినారొ! దు
ర్దాంతపరాక్రమాంకుఁడు ప్ర ♦ తాపమహీంద్రు పదాబ్జయుగ్మమం
దెంతటి భక్తిభావము వ ♦ హింతురొ! వేయును నేల! లేఖ యా
ద్యంతము సద్రసస్ఫురణ ♦ మంది సుధన్ గురియించుచుండెడిన్. 278
ఉ॥ ఈరచనావిశేషమును ♦ నిందలి త్యాగము వీరపూజయున్
గూరుచునట్టి మోదమున ♦ కున్ గలిగించెడు దేశభక్తికిన్
బారము లేదు; నిక్కముగ ♦ భారతదేశచరిత్రమం దలం
కారవిశేషమౌచుఁ ద్విజ ♦ గంబులు మెచ్చి నుతింప నొప్పెడిన్. 279
గీ॥ ఒక్కవ్రాలున్న నిది దేవ♦యోగ్యమగుచు వెలయు”నని పృథ్వీరాజనఁ♦బ్రెగ్గడయును
“ననఘ! యాలోపమును దీర్చు♦నట్టి భార మిపుడు మీపైన నుండు; వ్రాలిడఁగవలయు”
మ॥ అని పల్కన్ విని పృథ్వీరాజు “సచివేం ♦ ద్రా! నీమనోవీథి సం
జననంబౌ మృదుభావసంపదలు ను ♦ త్సాహమ్మునన్ జేర్చి కూ
ర్చిన యీయుత్తమలేఖకున్ జివర మీ ♦ శ్రీనామధేయంబు నుం
చినచో శీర్షముపైఁ గిరీట మిడు నా ♦ చెల్వంబు దీపించెడున్. 281
క॥ అమలమయి, లోకవిఖ్యాతము నౌచు, గురుత్వమందు ♦ త్వన్నామసువ
ర్ణమయాక్షరముల లేఖాంతమునన్ శోభిల్లఁజేయు ♦ ధన్యప్రవరా!’’ 282

అని వచియించునంత వద ♦ నాంబురుహంబున వింతభావముల్
మునుకొని తోఁప, నా సచివ ♦ ముఖ్యుఁడు మోమును వాల్చి "లోకపా
వనసుచరిత్రుఁడైన యల ♦ భానుకులేంద్రు కటాక్షవీక్షణం
బున కిసుమంత పాత్రమగు ♦ పోఁడిమి గల్గునె నన్ను బోంట్లకున్! 253
ఇనకులేశ్వరుఁడు నే ♦ నెవ్వఁడ ననుమాట గూడ నెఱుఁగని ♦ క్రొత్తవాఁడ;
నార్ష మతవిరుద్ధ ♦ మైన మహమ్మదీయకులంబునను జన్మ ♦ మందినాఁడ;
భారతదేశంబు ♦ వాఁడఁ గాను; ప్రతాపభూరమణునకును ♦ దూరగుండఁ;
బరమశత్రుండంచు ♦ వారు భావించు నక్బరుపాదుశాహికి ♦ బ్రిథమమంత్రి;
నామహాత్ముని దొడరిన ♦ యాపదలకు నంతయో యింతయో హేతు ♦ వైనవాఁడఁ;
గాన నీకమ్మ నాసంత ♦ కమ్మ మోపఁ గాదు; నాకట్టి భాగ్యమో ♦ గంబు సేమ. 254
ఆరవివంశ్యమౌళి జగ ♦ మంతకుఁ బూజ్యుఁడు నాకు; నన్నుఁబోల్
క్రూరతురుష్కపాలుఁ గని ♦ కోపము నొందునొ యేమొ; శాంతి వి
స్తారము తన్మనం బెరియు ♦ జాడఁ బ్రవర్తిలఁజాలఁ నెన్నఁడున్;
క్షీరఘటంబునన్ విషముఁ ♦ జిల్కెడు కిల్బిషచిత్తు లుందు రే!
॥ తలఁతున్ నే నొకరీతి సుస్థిరముగాఁ ♦ దద్దర్శన స్పర్శనం
బులు సేకున్నను నీభవంబున జగ ♦ త్పూజ్యాంబుతో తత్పదం
బుల ధ్యానింపుచు, దివ్యనామము జపం ♦ బున్ జేయుచున్, గాలమున్
దొలఁగన్ ద్రోయుదునేని ధన్యుఁడనటం ♦ దున్; లేవుపో లోపముల్. 256
రాజకులోద్భవుఁడవు కవిరాజవు, మఱి బంధుతావి ♦ రాజితుఁడవు, రా
రాజుహితుఁడవు, వేఱగు యోజన లేమిటికి! వ్రాల ♦ నంపుము వేగన్." 257
। అనఁ బృథ్వీరాజు తనమనమున నాతని భక్తిభావ ♦ మున కాశ్చర్యం
బును బొంది "సచివశేఖర! నినుఁ గొని యాఁడంగ నెవరు ♦ నేర్తురు! ధరణిన్, 258
॥ విశ్వోన్నతంబైన ♦ వీరపూజాసక్తి, తనివోని యసమాన ♦ దైవభక్తి,
సముదారభవ్యపే ♦ శలహృదయంబును, బరిశుభ్రమగు నార్ష ♦ వర్తనంబు,
సర్వసమత్వ ని ♦ శ్చల దివ్యభావంబు, స్తుతిసేయఁదగినట్టి ♦ మతసహనము,
సకలదిగంత వి ♦ శ్రాంత భూరియశంబు, స్వాంతంబు నిండ ద ♦ యారసంబు,
॥ నలరు ఘనుఁడవు: యవనుఁడ ♦ వైన నేమి! యుత్తమోత్తమభారతీ ♦ యుఁడవు; సీప
వ్రాయు నీకమ్మ నాప్రతా ♦ పక్షితీంద్రుఁ డాదరించుఁ దప్పక" యన, ♦ యవనమంత్రి.

గీ॥ "కులముఁ దలఁపక గుణ గణం ♦ బులు గ్రహించు జ్ఞానఖని, నిత్యసాత్త్విక♦
యతనిమదిఁ దావుగలదె కో ♦ పాంకురమున; కకట! యెఱుఁగక యాడితి ♦

సీ॥ అతికష్టమగు పరి ♦ స్థితులందు భక్తిరసోద్బద్ధమైన యీ ♦ యుక్తలేఖ
నామహామహుని ది ♦ వ్యాభిధానంబె యాద్యంతంబు వర్ణితం ♦ బగుట, నిదిఁ
భారతఖండంబు ♦ భావిచరిత్రలో నతులితాగ్రస్థాన ♦ మాక్రమించు;
నట్టి యుత్తమలేఖ ♦ యందు నావ్రాలుంట యసమాన పరమ భా ♦ గ్యమ్ము

గీ॥ భక్తిమెయి నిందు వ్రాసిన ♦ పద్యమాల భువనగురునకు విరజాజి ♦ పూల వ
యగుచు,హృదయమెక్కి కృతార్థ♦మయ్యె నేని మనల మించు ధన్యులు లేరు♦

క॥ సామాన్యాహారం బది స్వామి యెదుర నుంపఁబడి ప్ర ♦ సాద మగు నటుల్,
పామరుఁడ యవనుఁడను నా నామ మతనిఁ జేరి పావ ♦ నం బగుఁ గాతన్.

గీ॥ ఆత్మధర్మంబు నెంచి కా ♦ ర్యంబు నెంచి, యన్నిఁటిని మించు నాపర ♦ మా
లైన మీయాజ్ఞ నెంచి నా♦స్వాంత మిపుడు వ్రాలిడుటె యుక్తమంచు ని♦ర్ణయమె

గీ॥ అనుచు, వ్రాలుంచెఁ; బృథ్వీరా ♦ జట్లె చేసి, దాని నదికించి, "రాణాప్ర ♦ త
దేవునకుఁ, గైలవారాప్రి ♦ దేశ" మనుచుఁ బైన లిఖియించి, యాభిల్ల ♦ భట

—*) భిల్లుఁడు డిల్లీపురము వీడివచ్చుట. (*—

ఆ॥ పలురకముల తిండి ♦ బండాలముల తోడఁ, గంబళమునఁ గట్టు ♦ కమ్మ తోఁ
బైనఁ గురియుచుండు ♦ పలు దీవనల తోడఁ, దరలె భిల్లుఁ డురు ము ♦ దం

ఆ॥ "అల్ల వాఁడె భిల్లు♦డంట; యక్బరుశాహి యోలగమునఁ గూరు ♦ చుండె నంట
నాప్రతాపు దూత ♦ యఁట యితం"డని, మేడ లెక్కి నిక్కి-చూచి ♦ రింతు లె

క॥ శ్రావణమాసము ముదిరెను! మేవాడ్దేశమున నభము ♦ మేఘాకీర్ణం
బై వాన లలముకొనె! హారావళి విడి ఢిల్లిఁజేర ♦ నరిగిరి యవనుల్.

శా॥ అంతన్ రాగమెలర్ప భిల్లపతి డా ♦ యన్ వచ్చి "హారావళీ
ప్రాంతారణ్యము వీడి రయ్యరులు! సం ♦ గ్రామంబునన్ నిల్చె! వి
శ్రాంతిన్ జెందఁగ నాదు గూడెమునకున్ ♦ ర"మ్మంచుఁ గొంపోయె దు
ర్దాంతప్రాభవు నాప్రతాపుని సభా ♦ ర్యాపుత్ర సైన్యంబుగన్.

గీ॥ రచ్చపట్టునఁ బెనురచ్చ ♦ మ్రానికింద శబరపతి కృష్ణసింగు పా ♦ ర్శ్వముల న
దుర్జయుఁడు లోనుగాఁగల్గు ♦ దొరలు చుట్టుఁ గొలువఁగఁ బ్రతాపుఁ డొకనాఁ
లు

గీ॥ ఆమడయు నొక్కయడుగుగా ♦ నరుగుదెంచి మోము ముసిముసినగవ్రల ♦ ముసు నలంక
భిల్లుఁ డధిపులకును బ్రణ ♦ మిల్లి భక్తి దనరఁ గమ్మఁ బ్రతాపున ♦ కమల నుంచి,

సీ॥ "ఎకిమీఁడ! పాదుపా ♦ కిచ్చితిఁ గమ్మ! యాతని యరుసం బింత ♦ యనఁగఁ జెల్లు!
దూరు సింగారించె! ♦ నోడఁగూర్చె నొకపెద్దసభ! కమ్మ నందిచ్చి ♦ చనవు మనిచెఁ!
బృథ్వీరా జదిచూచి ♦ వెనుక కిచ్చెను! బెద్దమంత్రి గొని చదువ ♦ మానెఁ బొకక
జేఁడు తా నె చదివెఁ! ♦ బృథ్వీరాజు "ప్రతాపనృపుఁ డిట్లువ్రాయఁబోఁడు ♦ సిగ్గు మిణకకా"

గీ॥ యని పలికె! నక్బ "రొకబంటు ♦ నంపి నిజము నరయు"మనెఁ! బృథ్వీరాజును ♦ నగ్రమంత్రి
యిరువు రేకాంతముగఁ గూడి ♦ యిట్లు జాబు వ్రాసి శ్రీపాదములు చేరఁ ♦ బంపినారు."

ఆ॥ అనుచు మ్రొక్కి నిలిచె! ♦ నందఱు మౌన ముద్రా విముద్రితాస్యులై ♦ వెలిఁగి!
రాప్రతాపుఁడంత ♦ నా సలుంబ్రాస్వామిఁ గాంచెఁ! గృష్ణసింగు ♦ కమ్మఁ జిక్కె. 302

—✱) ప్రతాపసింహునకు డిల్లీనుండి వచ్చినలేఖ. (✱—

⊕ సీ॥ మేవాడ రాజ్యల ♦ క్ష్మీ భారధౌరేయ పరిణాహి దక్షిణ ♦ బాహుదండ!
కమలబాంధవ వంశ ♦ కలశపారావార సంపూర్ణ రాకా తు ♦ షారకిరణ!

⊕ The hopes of the Hindu rest on the Hindu; yet the Rana forsakes him. But for Pratap, all would be placed on the same level by Akbar, for, our chiefs have lost their valour and our females their honour. Akbar is the broker in the market of our race; all has he purchased but the son of Oodah; he is beyond his price. What Rajput would part with honor for nine days (Norcza); yet how many have bartered it away? Will Chittor come to this market, when all have disposed of the chief article of the Khetri? Though Putto has squandered away wealth, yet this treasure has he preserved. Despair has driven many to this market to witness their dishonour; from such infamy the descendant of Hamir alone has been preserved. The world asks, whence the concealed aid of Pratap? None but the soul of manliness and his sword; with it well has he maintained the Khetri's pride. This broker in the market of men will one day be over-reached: he cannot live for ever; then will our race come to pratap, for the seed of the Rajput to sow in our desolate lands. To him all look for its preservation, that its purity may again become resplendent.

"Annals of Mewar."

It is no affectation to say that the spirit evaporates in the lameness of the translation. The author could feel the force, though he failed to imitate the strength of the original.

"Colonel James Tod."

బప్పరాయాన్వయా ♦ భరణ! దుర్మదవైరి తామిస్ర చండమా ♦ ర్తాండమూర్తి!
స్వాతంత్ర్యపూజ్యరా ♦ జ్యరమా స్వయంవరాస్థాన సింహాసన ♦ సార్వభౌమ!
గీ॥ భవ్య భారతదేశ సం ♦ భావనీయ సన్మత స్థాప నాచార్య ♦ సకల బిరుద!
స్థిరతరపరాక్రమక్రమా ♦ జేయ విమత భూప గజరాజ సింహ! ప్ర ♦ తాపసింహ
గీ॥ శ్రీలఁ దనరారు విశ్వదే ♦ వాలయమున నలఘు మేవాడ గర్భాల ♦ యంబులోఁ
వెలయు నర్ధేందుకోటీరు ♦ విగ్రహంబ వనఘ! నీపాదములకు జో ♦ హారు లివిగో!
గీ॥ గజము చర్మంబుఁ జిచ్చుల ♦ కన్నుఁ బూప చందురునిరేక కైలాస ♦ మందు వి
భరతఖండంబు నుద్ధరిం ♦ పఁగ జనించు ధూర్జటివి నీవు; రాజమా ♦ తృఁడవు గ
గీ॥ సత్వభరితుండవై నిత్య ♦ సత్యమూర్తి వగుచు ననవరతాత్మో ♦ పహారముల నో
సంగి స్వాతంత్ర్యమును గొల్చు ♦ జ్ఞానరాశి! వీవు దైవస్వరూపమ ♦ వే! నిజంబు
గీ॥ జగము గొనియాడు స్వాతంత్ర్య ♦ సౌధమునకు వజ్రసోపానపంక్తులు ♦ పఱచు
నీ యశోవైభవముల వ ♦ ర్ణింతు రిర్జరాంగనలు స్వర్ణమయవీణ ♦ లాలపించి.
ఉ॥ తావక ధర్మయుక్తియు ను ♦ దార యశంబును దేశభక్తి హా
రావళి యొందుగాక భర ♦ తావని యొక్కఁడుగాక యింక నీ
స్థావర జంగ మాత్మకము ♦ సర్వజగంబును వేయినోళ్ళ సం
భావనసేయుటల్ చెవుల ♦ పండువుగా వినుచుందు మెప్పుడున్.
గీ॥ పుష్పరాశినిఁ బడు వహ్ని ♦ పోల్కిఁ, బాలఁ బడిన విసముట్లు, కంటిలోఁ ♦ బడిన
నటు హఠాత్తుగ నీకమ్మ ♦ యట్టెవచ్చి స్వాంతములు వ్రచ్చెఁ; గొండంత ♦ వగపు
మ॥ ఘనసౌభాగ్యము లూడి భారతమహా ♦ ఖండంబు దాస్యాంధకా
రనిమగ్నంబయి యుండ, 'లోకముల దౌ ♦ ర్భాగ్యంబులున్ దీఱె నేఁ'
డని హర్షింపఁ బ్రతాపభానుఁ డుదయం ♦ బై యుండె; మానుష్కృతం
బున లేమబ్బులు సోఁకి చాటుపడునే ♦ మో యంచు నొచ్చెన్ మనుల్.
సీ॥ "సప్తపారావార ♦ సంవృతాఖిలమహీవలయ మేల" నటంచు ♦ వగవ వెపుడు
"ధనధాన్యవసనవా ♦ హనకోటి బొత్తుగా లే" దంచు మదిలోనఁ ♦ గ్లేశపడవు
పార్వతీసతిఁబోలు ♦ పాటేశ్వరీదేవి పడు కష్టములకునై ♦ యడలఁబోవు!
బాలచంద్రికళల ♦ వంటి బిడ్డలు తినఁ గూడు లేదని వంతఁ ♦ గుంద వెప్పు!
గీ॥ డనఘ! వాతాంబుపర్ణాశి ♦ వయ్యు నిఖిల భువనములు గెల్వఁదగు వీర ♦ మూ
కటకటా! నీవు పంపిన ♦ కమ్మలోని జాలియగు పల్కు విని గుండె ♦ వ్రీలె మా

క॥ "తొలఁగెను విభవము; రాజ్యము తొలఁగెను; సిరి తొలఁగె; హితులు ♦ దొలఁగి" రటంచున్
గలఁగకుమీ! దేవునిదయ నెలకొన్నను విశ్వమెల్ల ♦ నీయదె సుమ్మీ. 312

గీ॥ తెగని కష్టంబు లలము నీ ♦ దేశమందు వెలికి యుబికి నీసత్త్వమే ♦ వెలుఁగుఁగాంత!
కనులు గప్పు మబ్బులు గ్రమ్ము ♦ కాళరాత్రిఁ దళుకు తళుకని మెఱయు సౌ ♦ దామినివలె.

గీ॥ క్షత్రధర్మంబు గ్రుంగి నా ♦ శనము నొందె; బీటువోయె వర్ణాశ్రమా ♦ చారవిధులు;
భారతధాత్రిమున కాది ♦ పద్మనాభుఁ డిపుడు నీరూపమున జన్మ ♦ మెత్తినాఁడు.

గీ॥ భరతఖండంబులోని భూ ♦ పాలగణము లనఘబాహాసమగ్రవీ ♦ ర్యమును. సతులు
మానమును, గోలుపోయి; రీ ♦ మాట మేము దేవ! నీమ్రోల నెటు వివే ♦ దింతు మిపుడు!

గీ॥ తనదు నేల్బడిసంత హైం ♦ దవమహత్త్వ మ్మకరంతయుఁ గొను వొక్క ♦ యసితికాంతు!
మమ్ముఁ గొనెఁ; గాని సంగ్రాము ♦ మనుమనిఁ గొను పెద్ద నాణెముల్ వెలితిగా ♦ విన్నవోయె!

⊕ మ॥ నవరాత్ర్యుత్సవవేళ వేడుకలలో ♦ నన్ రాజపుత్రాన్వయుం
డెవఁడైనన్ దనయాత్మగౌరవ భరం ♦ బింతేని రక్షించుకొం

⊕ The allusion of the princely poet in the phrase 'bartering their honour on the Noroza' requires some explanation. The Noroza or 'New years Day' when the Sun enters Aries, is one of great festivity among the Muhammadan princes of the East. But of that alluded to by Prithwi-Raj we can form an adequate idea from the historian Abul-Fazl.

It is not New year's Day but a festival especially instituted by Akbar and to which he gave the epithet Khoosroz 'day of pleasure' held on the ninth day (Noroza) following the chief festival of each month. The court assembled and was attended by all ranks. The Queen also had her court, when the wives of the nobles and of the Rajput vassal princes were congregated. But the Khoosroz was chiefly marked by a fair held within the precincts of the court, attended only by females. "The merchants' wives exposed the manufactures of every clime, and the ladies of the court were the purchasers. "His majesty is also there in disguise, by which means he learns the value of merchandise, and hears what is said of the state of the empire and the charactor of the officers of government." The ingenuous Abul-Fazl thus softens down the unhallowed purpose of this day; but posterity cannot admit that the Great Akbar was to obtain these results amidst the Pushto-jargon of the dames of Islam, or the mixed Bhaka of the fair of Rajasthan. These 'ninth day fares' are the markets in which Rajput honor was bartered and to which the brave Prithwi-Raj makes allusion.

చవమానంబును బొందకుండెడిని! క ♦ ట్టా! చిత్తురుఁ జూతి ధ
ర్మవికాసంబును బాపి యంగడుల న ♦ మ్మఁ దెత్తువే! నేఁటికిన్.

చ॥ లలిత కళా విలాస శుభ ♦ లంబగు చిత్రముఁ గాంచి యొక్కఁ డం
దలి యసమాన నైపుణికె ♦ దఁ గఱఁగున్; మఱియొక్కఁ డందు 'రం
గులు నునుఁగుంచె గుడ్డయును ♦ గూలియు నింతని నిర్ణయించెదున్
వెల; యెవఁ డిం దభిజ్ఞుఁ డన ♦ భిజ్ఞుఁ డెవండొ జగం బెఱింగెడున్.

గీ॥ ఈవు విశ్వప్రపంచమం ♦ దీశ్వరుని యనంత లీలాగతులు గాని ♦ యాడె దెపుడు;
విలువ గట్టుచు రాజ్యంబుఁ ♦ గొలుచు నక్బ; రెవరిగొప్పతనం బెంతొ ♦ యెఱుఁగుజా

It is scarcely to be credited 'that a statesman like Akbar should hazarded his popularity or his power, by the introduction of a custom appertaining to the Celtic races of Europe as to these the Goths of Asia and he should seek to degrade those whom the chances of war has made his va by conduct so nefarious and repugnant to the keenly cherished feelings o Rajput, yet there is not a shadow of doubt that many of the noblest of the were dishonred on the 'Noroza,' and the chivalrous Prithwi-Raj was preserved from being of the number by the high courage and virtue of his a princess of Mewar and daughter of the founder of the Suktawuts. On o these celebrations of the Khoosroz the monarch of the Moguls was struck the beauty of the daughter of Mewar, and he singled her out from amidst united fair of Hind as the object of his passion. It is not improbable th ungenercus feeling united with that already impure, to despoil the Sesodi their honor, through a princess of their house under the protection of sovereign. On returning from the fair, she found herself entangled amids labyrinth of apartments by which egress was purposely ordained, when A stood before her, but instead of acquiescence, she drew a poniord from her c and held it to his breast, dictating, and making him repeat, the oath of re ciation of the infamy to all her race. The anecdote is accompanied in original with many dramatic circumstances. The guardian Goddess of M the terrific 'Mata' appears on her tiger in the subterranean passage of this p of Pollusion, to strengthen her mind by a solemn denunciation and her with a weapon to protect her honor. Rai-Singh the elder brother of princely bard, had not been so fortunate, his wife wanted either courag virtue to withstand the regal temptor and she returned to their dwe in the desert despoiled of her chastity, but loaded with jewels; or as Pri Raj expresses it "She returned to her abode tramping to the tinkling sou the ornaments of gold and gems on her person, but "where, my brother!' i moustache on thy lip!'

"Annals of Mewar."

సీ॥ భౌతికధనము స ♦ ర్వముఁ గోలుపోయిన, రవివంశజనన గౌ ♦ రవ ధనంబు,
నభిమానధనము, లో ♦ కాతీత విక్రమ ధనమును స్వాతంత్ర్య ♦ ధర్మధనము.
కడు సమృద్ధంబుగాఁ ♦ గలవాఁడవనుచు నీ దివ్యయశం బెల్ల ♦ దిశల మ్రోసె;
నిట్టి మర్దమశక్తి ♦ యెటనుండి వచ్చె నీకని జగం బెల్లప్పు ♦ డడుగుచుండు;
గీ॥ నసి యొకఁడెఁ దోడు నీడ నీ ♦ కద్వితీయ ధైర్యసారంబె నీపాలి ♦ దైవమనుచు
హర్ష బాష్పంబు లురల మా ♦ యట్టివార లాడుకొను మాట లగునో ని ♦ రర్థకములు!

గీ॥ స్త్రీలఁ బురుషుల రాజ్యంబు ♦ దేశమెల్ల విలుచు నీ యక్బరను గొప్ప ♦ విలువకాఁడు;
బ్రహ్మకల్పంబుగా ధాత్రి ♦ బ్రదుకఁ; డంద అపుడు పునరుద్ధరింప ని ♦ న్నాశ్రయింత్రు.
గీ॥ కులము గుణమును చూడ కీ ♦ క్షోణిజనుల కలుషము లడంచి నిత్యని ♦ ర్మలతఁ బెంచు
జాహ్నవియుఁ బోలె యవనసం ♦ సర్గదోష మడఁచి పునరుద్ధరింప యో ♦ గ్యుఁడవు నీవు!
సీ॥ కానియు మొదలు ల ♦ క్షలుఁ గోట్లు రాసులు రాసులై పెరిగిన ♦ ద్రవ్యములును,
బూరిగుడిసె మొదల్ ♦ గా రమ్య నవరత్న భర్మ నిర్మిత మహా ♦ భవనములును,
బంటు మొదలు సర్వ ♦ పార్థివవర్గముల్ పదము గొల్చెడు సార్వ ♦ భౌమపదవి,
బడుగుగుఱ్ఱము మొదల్ ♦ ప్రబలాజిసాధన సన్నద్ధ చతురంగ ♦ సైన్యములును,
గీ॥ గాలవాహినిలోఁ బడి ♦ కడలిఁ గలియుఁ; బేదవడి బెండుదేలియుఁ ♦ బెంపు సెడని
కర్మవీరుని స్వాతంత్ర్య ♦ ధర్మరతుని యశ మొకఁడె శాశ్వతజ్యోతి ♦ యై వెలుంగు.
ఆ॥ సూదిబెజ్జమందు ♦ శుండాలములదండు చొచ్చి వెలికిఁ బాఱ ♦ వచ్చునేమొ!
భాగ్యభోగరతుఁడు ♦ పరమేశ్వరుని కూర్మి నొంద లేఁడు; సౌఖ్య ♦ మంద లేఁడు.
గీ॥ మొగిలు మేసెడు కొండ కా ♦ పురము! శిలలు సింహపీఠముల్! పులులు నె ♦ చ్చెలులపిండు!
లారఁబండిన పండు లా ♦ హార! మిట్టు లేది యెటు లున్నను గొఱంత ♦ యేది నీకు!
సీ॥ "శ్రీమించు నీదు ద ♦ క్షిణబాహుదండమే దిక్కొంక భారత ♦ దేశమునకు;
నమృత మొలుకు నీక ♦ టాక్షమే యింక నీహైందవులకు జీవ ♦ నౌషధమ్మ;
బెద రెఱుంగని నీదు ♦ హృదయమే భారతస్వాతంత్ర్యలక్ష్మి కా ♦ స్థానవాటి;
తావకనామమే ♦ దాస్యాంధకారమ్ముఁ బోఁదట్టు దివ్యభా ♦ నూదయంబు;
గీ॥ నీస్వరూపంబె పరదేవ ♦ తాస్వరూప" మనుచు జగమెల్ల నినుఁ గొని ♦ యాడి కొలుచు!
నీవె విశ్రాంతిఁ గోరుచుఁ ♦ జే విడిచిన నున్నదే! త్రోవ, భారతా ♦ భ్యుదయమునకు!
సీ॥ తలచూపరాక వా ♦ సలు ముంచుకొనినట్లు యావనప్రళయంబు ♦ లాక్రమింపఁ
స్త్రీల పాతివ్రత్య ♦ దీక్ష పూరుషుల క్షాత్ర మడంగ శశిసూర్య ♦ ధామ మట్టు;

లేకార్ణవంబైన ♦ యీ విపత్సమయమం దీ విశ్వమున కెల్ల ♦ నీ వొకండవె
ప్రళయంబు సోఁకక ♦ వటపత్రశాయియౌ పురుషోత్తమునిరీతి ♦ స్థిరత నిలిచి!
గీ॥ తిపుడు నసిచెడ్డ సకలధా ♦ త్రీశహృదయ వాటి స్వాతంత్ర్య బీజముల్ ♦ నాటెద వని
యనఘ! మాకుండె బ్రహ్మాండ ♦ మాతయాస! కట్టు! యొనరింతె నట్టేటి ♦ పుట్టిమునుక!
గీ॥ బరువుపడ కిన్నియేండ్లు కా ♦ పాడినాఁడ వనఘ! స్వాతంత్ర్య కనక గ ♦ ర్భాలయమునఁ
బ్రజ్వరిల్లు నఖండ దీ ♦ పమ్ము; నిపుడు కొండ యెక్కింతువే! కను ♦ గూర్కు దేవ! 328
గీ॥ పొడమి తోడనె యడఁగు బు ♦ ద్బుదమువోలె నరుని జీవితము క్షణభం ♦ గురము సుమ్ము;
శ్రీమ కడలి దేశ మంధకూ ♦ పమునఁ ద్రోయు పాప మొడిగట్టుకొనకు ప్ర ♦ తాపదేవ!
ఉ॥ చాలని కాలమై చరణ ♦ సన్నిధిఁ జేరి వచింపలేని మా
జాలిని దేవుఁడే యెఱుఁగుఁ; ♦ జక్కఁగ విప్పి వచింపలేము; నీ
కాలను ముల్లు గ్రుచ్చినను ♦ గంటను గ్రుచ్చిన యట్లు నొప్పితోఁ
దూలి యొనర్చు విన్నపముఁ ♦ ద్రోయకు! పాయకు వీరమార్గముల్! 330
సీ॥ కడలెల్ల నిండఁ జు ♦ క్కలు రాలఁగాలేదు; కులశైల శిఖరముల్ ♦ కూలలేదు;
గ్రహకోటి సంచార ♦ గతులు మాఱఁగలేదు; గగనంబు వ్రయ్యలై ♦ పగులలేదు;
భూదేవి పాతాళ ♦ మునకుఁ గ్రుంగఁగను లే; దేడు సముద్రంబు ♦ లింకలేదు;
పవమానశక్తి స్తం ♦ భన మొందఁగాలేదు; వహ్ని తేజము చల్లఁ ♦ బడఁగలేదు;
గీ॥ విరిసి బ్రహ్మాండభాండంబు ♦ వ్రీలలేదు; భువన మేకార్ణవంబయి ♦ మునుఁగలేదు!
ధైర్యహేమాద్రి రాణాప్ర ♦ తాపదేవుఁ డాఱుమాసముల్ విశ్రాంతి ♦ గోరె నేల! 331
గీ॥ నీయశోగానమునఁ జిక్కి ♦ నిఖిలజగము చొక్కి; నానంద మందిరి ♦ సురలుగూడ;
సత్ప్రియత్నంబు! క్షణము వి ♦ శ్రాంతి వలదు! తండ్రి! మ్రోయింపు విడక స్వా ♦ తంత్ర్యభేరి!
గీ॥ ఉదయగిరిపైన రవి కూరు ♦ చుండునట్టు లల్ల హారావళీ పర్వ ♦ తాగ్రసీమఁ
గొలువు దీర్చెడు నీమూర్తిఁ ♦ గొలుచు జగము; నీకు స్వాతంత్ర్యరాజ్యాభి ♦ షేకమగుత.
గీ॥ సంగర తరంగ సంక్షుభి ♦ తాంగమగుచు నలముకొనియున్న బహువిప ♦ దబ్ధియందుఁ
జిక్కు చెదరక చిక్కక ♦ సేమమునను నడచెదును గాక యుష్మదా ♦ నందనౌక.
సీ॥ నీకటాక్షవిలాస ♦ నియతి యీక్షితికిఁ గల్యాణ తోరణరాజి ♦ యగునుగాక!
ముందు రాఁగల కాల ♦ మందు 'స్వాతంత్ర్యదైవత' మంచు నీపేరు ♦ వఱలుఁగాక!
మూఁడువేళల జగం ♦ బున వీరులందు నీ కగ్రపూజాస్థాన ♦ మలరుఁగాక!
భారతీయులు హృద ♦ బ్జములందు నీమూర్తిఁ జేర్చి యెల్లపుడు పూ ♦ జింత్రుగాక!

॥ మాత పాటేశ్వరి చిరసు ♦ మంగలియయి యచలరాజాత్మజవిధాన ♦ నలరుఁగాక!
యతులితారోగ్య భోగ భా ♦ గ్యములతోడ నర్కకులదీప! నీకు బ్ర♦హ్మాయు వగుత!

॥ భవ దుదాత్తవృత్తము త్యాగ♦వైభవంబు మామదిని గొల్పు భక్తి,యీ♦మాడ్కి యవన
నృపు ఋణముఁగూడ మఱపించి♦నిన్నుఁ గొలువఁ బురికొలిపె; సాహసముని త♦త్పరయ
కయ్య!

॥ నీపదాబ్జయుగము ♦ నిరతంబుఁ గొలుచుచు భక్తిగల విధేయ ♦ వర్తనమున
నలరు వార; మిట్టు ♦ 'లబ్దూరురహిమాను-పృథ్వీరాజు'లనఁ జ ♦ రింతు మెపుడు." 337

। అని చదివి సలుంబ్రాపతి మనమునఁ నుదయించు భక్తి ♦ మాహాత్మ్యమునన్,
గనుఁదోయి నొత్తుకొని లేఖను విభు పాదములు సోఁకఁ ♦ గా నిడి మ్రొక్కెన్. 338

॥ అచ్చటి యందఱ మనములు విచ్చి ముఖాబ్జముల నిండ ♦ వింతగు మోదం
బచ్చుపడి హర్ష బాష్పము లెచ్చంగఁ బ్రతాపదేవుఁ ♦ డెల్లరఁ గనుచున్. 339

మ॥ "నెల దాటంగను జొచ్చె నక్బరునకున్ ♦ నేలేఖ నంపించి; యీ
నెలగా నక్కట! సూర్యవంశముదెసన్ ♦ నేరంబుఁ గావించి నిం
దలపాలైతి నటంచుఁ బల్మఱును జిం ♦ తన్ గుందితిన్; గాని యీ
కలఁతల్ సర్వము దీర్చి హర్షభరమున్ ♦ గల్గించె నీ లేఖయున్. 340

॥ శత్రుపురమున యావనా ♦ స్థానపీను నింత నిష్పాక్షికమనస్కు ♦ లింత సుగుణ
భరితు లుండుట యిప్పుడే♦యెఱిఁగి, యింత వఱ కెఱుఁగనైతినే! యంచు♦వగచుచుంటి

మ॥ తన సత్కీర్తికి భంగమౌ గతిని స్వా ♦ తంత్ర్యంబుఁ బోనాడి శ్రాం
తినిఁ గాంక్షించెఁ బ్రతాపుఁడంచు వగ సం ♦ ధిల్లంగ నాపృథ్వీరా
జును నబ్దూరరహిమానుఁ డీయిరువు రి ♦ చ్చో జ్ఞానదీపంబు పెం
పునఁ నజ్ఞానతమంబుఁ బాపుచు యశం ♦ బున్ బెంచి రెంతేనియున్. 342

మ॥ స్మరణీయంబగు వారి సాయము; కృత ♦ జ్ఞత్వంబుఁ బాటించి త
చ్చరితంబుల్ స్మరియింపకున్న ఋణ మీ ♦ జన్మంబునన్ దీఱ; దా
హరిభట్టారకు పేరువెన్కఁ గదు పు ♦ ణ్యస్వాంతులౌ వీరి యి
ద్వర నామంబులె యుత్తమోత్తమ పదం ♦ బున్ బొంది వాసిన్ గనున్. 343

క॥ మఱవఁ దగదు; వీరు చిరస్మరణీయు" లటంచుఁ బలికి ♦ సంతోషము పొం
పిరిపోవ సలుంబ్రాధీశ్వరుఁడును మది భక్తిభావ ♦ వైభవ మలరన్, 344

—*) సలుంబ్రాకృష్ణసింహుఁడు డిల్లీలేఖను గొనియాడుట. (*—

క॥ పరు నుద్యోగులు, మనతో దుర మొనరింపంగ వలయు ♦ దొర లయ్యును, న
క్బరు వీడి మిమ్ముఁ గొలిచిరి గురుతుల్యు లటంచు నెంచు ♦ కొందుము మాకున్.

క॥ ద్యుతిమంతమయి జగద్వందితమయి యీదివ్యలేఖ ♦ దేవార్పణపా
వితమగు కర్పూరపు హారతివోలెఁ బవిత్రమై వి ♦ రాజిలుచుండెన్. 346

క॥ హృద్యములై, యనుభవసం పాద్యములై, సరళ సరస ♦ పాక కళా సం
వేద్యములై, లేఖను గల పద్యములు పదార్థగౌర ♦ వంబునఁ దనరున్. 347

క॥ మావంటి సేవకులు సంభావించి పఠించి దినము ♦ పారాయణమున్
గావింపఁ దగినవై కడుఁ బావనమై వెలుఁగు నిచటి ♦ పద్యచయంబుల్. 348

చ॥ పదిలముగాఁగ నీదు పద ♦ పంకజభక్తి మనంబులోపలన్
మెదలెడి వారిలోన నను ♦ మించిన భక్తుఁడు లేఁడటంచు నా
మొదలిటినుండియున్ గరువ ♦ ముల్ మది నుండెను; నిప్పు "డెందఱో
గదర మహానుభావు'లను ♦ కైవడి నా కెఱుఁగంగ నయ్యెడిన్. 349

క॥ విజ్ఞాపన మిద్దానిని నాజ్ఞాపత్రముగ నెన్ను ♦ దాదులు గొని మా
యజ్ఞాన ముడిపెదము బ్రహ్మజ్ఞమణీ! దీని నొసఁగి ♦ మమ్మేలఁగదే!" 350

క॥ అనుచుండ భిల్లపతి యాతనిఁ గాంచుచు "భక్తియోగ ♦ ధర్మరహస్యం
బున మిమ్ముఁబోలె నెఱిఁగిన మనుజుఁడు లేఁ"డనచు రాజ ♦ మణిఁ గన్గొనుచున్, 351

సీ॥ బాధ్యతగల గొప్ప ♦ పదవి తౌరుష్క సామ్రాజ్య లక్షిత మహా ♦ మాత్యముద్ర!
యదియొకఁడేగాక ♦ యక్బరీశ్వరుతోడి వియ్యంబు నెయ్యంబుఁ ♦ బేర్మిపెంపుఁ
దృణముగాఁ జూచుచు ♦ గుణము కోరుచు నిన్నుఁదనచేసి గర్భశ ♦ త్రువుని గొలిచి
యేవిపత్తులనైనఁ ♦ నెదిరింప సమకట్టె నబ్దూరురహిమానుఁ ♦ డనఘ గుణుఁడు!

గీ॥ కమ్మఁ జదువఁగాఁ జదువఁగాఁ ♦ గడ కతండు పరమభక్తి ని న్నేకల ♦ వ్య ప్రకార
శిష్యుఁడై కొల్చి మమ్ము గె ♦ ల్చెననితోఁచె"ననిన నందఱు దెసఁ గలి ♦ యుంగఁజూచి,

ఉ॥ "కమ్మ నదెట్లు వ్రాసితిని; ♦ గమ్మను బంపిన దాదిగా నన
ర్హమ్మగు భ్రాంతి యేల వల ♦ దం చనిపించి తపించుచుంటి; నీ
కమ్మయు నాకుఁ దోడుపడెఁ! ♦ గష్టమొ సౌఖ్యమొ నెత్తిఁ బడ్డ భా
రమ్ముఁ దొలంగఁ ద్రోయఁగను ♦ రాదు; రణంబె శరణ్య మెప్పుడున్. 353

⊕ గీ॥ కమ్మ వినినంత మద్భుజా ♦ స్కంధమందుఁ దోఁచెఁ బదివేల వీరుల ♦ దోర్బలమ్ము;
రణ మొనర్పంగఁ గోర్కు లు♦గ్రముగ రేఁగె! వీరవిహరణ మొనరింప♦వెడలవలయు

సీ॥ లోకముల్ తలక్రిందు ♦ లుగఁ జేసి భారతస్వాతంత్ర్యమును నిల్పఁ ♦ జాలుమరని
యందఱు కొండంత ♦ యాసతో మనవైపు చూపులు వఱపిన ♦ చొప్పు దోఁచె;
నేహేతువున్నైన ♦ నిపుడు స్వధర్మ నిర్వహణంబునందు దు ♦ ర్బలుల మైన
మేవాడకేగాక ♦ యీ విశ్వమందలి ప్రజకెల్లఁ దప్పిన ♦ వారమగుదు!

గీ॥ మస్థిరపు జీవితముల పై ♦ నాస మాని భారతత్రాణ దీక్షా ని ♦ బద్ధులమయి
దేవదానవకోటి నె ♦ దిర్చియైనఁ గార్యసాఫల్య మొందఁగాఁ ♦ గడఁగ వలయు.

చ॥ పొడమి యధర్మముల్ పొదలి ♦ పొంగుచు దాస్యము వీరధర్మమున్
ముడివడె! మాతృదేశము వి ♦ ముక్తికి నాదు శరీరమందునన్
గడపటి రక్తబిందువును ♦ గాని మిగుల్చుకొనంగఁబోక నే
దడిపెదనేని యీధరణి ♦ ధన్యుఁడ నయ్యెద నీభవంబునన్. 355

మ॥ దివమందైనను రేయినైనఁ త్రుటి విశ్రాం ♦ తిన్ బొందఁ గాంక్షింప; నా
హవరంగంబె నివాసమందిరము చే ♦ యన్ బోయెదన్; ప్రాణవా
యువు లీదేహమునందు నుండువఱ కె ♦ ట్లో పూని స్వాతంత్ర్యతే
శవికాసంబును బోవనీనని ప్రతి ♦ జ్ఞన్ జేతు మీముందరన్" 356

గీ॥ అని విభుండనె! భిల్లేశుఁ ♦ "డల్లె యగుత! మీరు చెప్పినంత యొనర్చు ♦ టే నిజంబు!
పిలిచి పిలిచినైన రణంబు♦సలుపవలయు! వలచి వలచి యాపదల నో♦ర్వంగవలయు!

గీ॥ అఖిలభిల్లరాజ్యము మాత్రి ♦ కప్పగించి పులులఁబోల్ వేనవేలు లెం♦కలను గొనుచు
ననునిమేషంబు వచ్చి నీ ♦ యండ నుందు; నామహాభుజ మున్న నీ ♦ కేమికొఱఁత!

క॥ గళమునఁ బ్రాణము లుండఁగఁ దలపూ వాడంగనీక ♦ త్వత్పాదాబ్జం
బులు తల నిడి ముల్లోకంబులు దాఁకిన నుంత ముల్లు ♦ మోవఁగనీయన్" 359

క॥ అనియొల్లెత్తి వచించెను! విని యందఱు హర్ష మనుభ ♦ వింప, సలుంబ్రా
వనిపతి "దేవా! విక్రము మన నీసొమ్మనుచు జగము ♦ లభినందించెన్. 360

⊕ This effusion of the Rahtore was equal to ten thousand men; it nerved the drooping mind of Pratap and roused him into action, for it was an incentive to find every eye of his race fixed upon him.

"Annals of Mewar."

క॥ నీవెంట మాతృదేశము సేవించి విపక్షకోటిఁ ♦ జెండాడఁగ మా
జీవితము లుపకరించిన నీ విశ్వమునందుఁ గొదవ ♦ యేదీ మాకున్! 361

క॥ తారాగృహమాది, సలుంబ్రారాజ్యాంతంబుదాఁకఁ ♦ బ్రజలును శ్రీమ
న్నారాయణమూర్తివిగాఁ జేరి భజించెదరు నీదు ♦ శ్రీపాదములన్! 362

గీ॥ ఆగ్రహానల దీప్తము ♦ ఖోగ్రమైన రణమహాదుర్గ నట్టిక ♦ ర్ణద్వయంబుఁ
బట్టి యాడింపఁగలరు నీ ♦ పాదభక్తు"లనఁ బ్రతాపప్రభూత్తముఁ ♦ డాస్యమెత్తి, 363

మ॥ "అటుతోగ్రంబుగ యుద్ధముల్ జరుగు; నా ♦ వంతైన విశ్రాంతి నొం
దము: మీకున్న యమూల్యవస్తువుల వెం ♦ టన్ గొంచు నీనాఁడె సూ
ర్యమహాల్ దుర్గముఁ జేరఁబోవలె" నటం ♦ చాజ్ఞప్తిఁ బాలించె; శీ
ఘ్రమె సేనాపతు లెల్లఁజేరి దరియం ♦ గా నేఁగి రాదుర్గమున్. 364

ఉ॥ "మీరలు నాకు వంద్యులరు; ♦ మీకృతమున్ మఱువన్; రణంబె నేఁ
గోరుదు శాంతి నిచుకయుఁ ♦ గోర" నటంచని పృథ్వీరాజు-న
బ్దూరహిమానుఁగూర్చి తలఁ ♦ పున్ బ్రకటించెఁ బ్రతాపసింహుఁడు; ద
వ్వారును నక్బరీశునకు ♦ వార్తలు దెల్పిరి సత్య మేర్పడన్. 365

గద్య:—ఇది శ్రీమత్కామేశ్వరీ కరుణాకటాక్ష వీక్షా సమాసాదిత రసవత్కావ్య
నిర్మాణ చాతురీధురీణ, సుగుణగణపారీణ, "దుర్భాక" వంశ దుగ్ధాంభోరాశి
రాకా కైరవమిత్ర, శాలంకాయన గోత్ర పవిత్ర, సుజనాను
గ్రహపాత్ర, వెంకటరామార్యపుత్ర, కవిసింహావధాని
పంచానన-కావ్యకళానిధీత్యాది బిరుదాకర, సుకవి
రాజశేఖర, "రాజశేఖరకవి" ప్రణీతంబయిన
"రాణాప్రతాపసింహచరిత్రం" బ
ను పద్యకావ్యమునం
దుఁ జతుర్థా
శ్వాస
ము.

శ్రీ

కామేశ్వర్యై నమః.

రాణాప్రతాపసింహచరిత్ర.

పంచమాశ్వాసము.

—*) వసంతము. (*—

సీ॥ నునుపారు మెఱుఁగు దీ ♦ రిన గుజ్జులేమావి చిగురాకు బాకులు ♦ చికిలి చేసి,
నన లాని వగరుబె ♦ ల్గునఁ గికారించు కోయిల హుమాయీల నా ♦ యితము చేసి,
నిలువెల్ల విచ్చి తా ♦ వులు చిమ్ము దాసానిపూలతో నెఱ్ఱజెం ♦ డాల నెత్తి,
యరవిచ్చు జేకుఁదా ♦ మర తుపాకులఁ దేటిగమి యుక్కుగుండ్ల న ♦ గాదు చేసి,
గీ॥ పరువపు వసంతుఁడను దొడ్డ ♦ తురకఱేఁడు కలయవనపాళి పసదన ♦ మ్మలఁ గఱచి,
లలితరాజాతపత్రమం ♦ డలము బెరయ దళముకొని చిల్కపిండుతో ♦ దండు వెడలె.

—*) యవనులు రాజపుత్రుల దుర్గములను గొనుట. (*—

క॥ ఈమాఱు ప్రతాపుఁడు తనదౌ మానము నిలుపుకొనుట ♦ యరుదని యక్బర్
భూమీశు సైన్యపతు లచ్చో మూఁగిరి బలములెల్లఁ ♦ జుట్టును గొలువన్. 2

క॥ బల్లిదుల భటులఁ గొని 'యంతల్గా' దుర్గంబుకడఁ బ్ర ♦ తాపవిభుం డ
బ్దుల్లాఖానుని దాఁకెను ముల్లోకము లతని ధృతికి ♦ ముచ్చట పడఁగన్. 3

సీ॥ తౌరుష్కభటులు మ ♦ త్తమతంగజములట్లు తాఁకిరి రిపుసేన ♦ దద్దఱిలఁగ;
రాజపుత్రులు మృగేం ♦ ద్రశ్రేణిఁబోలెఁ బైదూఁకిరి యవనులు ♦ దొరలిపడఁగఁ;
ప్రళయభానుఁడువోలె ♦ వెలిఁగి ప్రతాపేంద్రుఁ డరిమధ్యమున ప్రాలి ♦ నఱుకసాగె;
వందలువేలుగా ♦ ప్రమందిరి రెండుపక్షములందు; సమర ము ♦ గ్రముగ రేఁగెఁ;
గీ॥ ప్రొద్దుమాపటివేళకు ♦ మొగలుసేనఁ గొని ఫరీదు వచ్చి కలసి ♦ కొనియె; రాజ
పుత్రులకు సంగరము తల ♦ మునుకలయ్యె; యవనసైన్యంబుల యధీన ♦ మయ్యెఁ గోట.

క॥ బారులు బారులు యావన వీరులు శైలంబు లెక్కి ♦ వెడలుచు నవలన్
"దోరణగృహ" దుర్గము "చాందేరీ" దుర్గంబుఁ గొనిరి ♦ ధృతి యేపారన్. 5

క॥ వేఱొక సేనాపతి మార్వారుదెసను సేనఁగొనుచు ♦ వచ్చి మహోగ్రం
బౌ రణ మొనరించుచుఁ బొలిమేరను "ఆహూరు" కోట ♦ మెట్టెను గడిమిన్. 6

సీ॥ నీలకాదంబినీ ♦ నివహంబుచందాన సకలదిక్కుల విప ♦ క్షసంచయములు
పేరినకొలఁది భ ♦ విష్యదాకాశంబు విపులాంధకారసం ♦ వృతముగాఁగ
సైన్య మంతంతకు ♦ సమసిపోయెను; దుర్గసంఖ్య క్రమమ్ముగా ♦ సన్నగిల్లె;
నాప్రతాపుని ధైర్య ♦ మతని సాహసము దైనందినవృద్ధి నొం ♦ దంగసాఁగె;
గీ॥ నింతలోనన వర్షర్తు ♦ వెదిగివచ్చెఁ; బర్వతముల రేఁగెడు విష ♦ వాయువులకుఁ
గొలఁకు లందలి విషజలం ♦ బులకు స్రుక్కి, మొగలు సేనలు ఘిల్లికిఁ♦బోయె మఱలి.

సీ॥ విశ్వంబునెల్లఁ బి ♦ ప్పిగఁజేయఁజాలి గుంపులుగాఁగఁబడు పిడు ♦ గులకు నడలి,
జడివట్టి కురిసి మా ♦ సముదాఁక విడువక చెలరేఁగుచుండు వా ♦ నలకుఁ జిక్కి,
కుక్షిలోనికిఁ గ్రుచ్చు ♦ కొని పోయి శ్రమఁబెంచు నీదరగాలికిఁ ♦ బేదవడియు;
రక్త మంతటిని బే ♦ రఁగఁజేసి హృదయంబు స్తంభన మొనరించు ♦ చలికి స్రుక్కి;
గీ॥ చిత్తమొడల వేఁడికి ♦ నత్తమిల్లి రాజగురుసార్వభౌముఁడు ♦ రాణివాస
మనుఁగుబిడ్డలు నలజడి ♦ కగ్గమగుచుఁ బాండవులుగూడఁ బడనట్టి ♦ బాధ పడిరి. 8

క॥ కొమ్మలకును బల్లవనివహమ్ములవలెన్ జైత్రమాస ♦ మంతట నారం
భమ్మైన యవననృపసైన్యమ్ములు గుంపులయి వెలసె ♦ హారావళిపై. 9

గీ॥ పాదుషాహి యానతిమెయి ♦ భరతఖండ మందు విఖ్యాతిఁ గనిన సై ♦ న్యాధినాథు
లెల్ల వేంచేసి 'యుజ్జార♦గృహము' 'దేవగృహము'ను "విరాటగృహ"దుర్గ♦మిస్సగొనిరి!

—*) "సూర్యమహాల్" దుర్గ యుద్ధము. (*—

మ॥ సమదేభేంద్ర సమాన వీరభటు లు ♦ త్సాహంబుతోఁ గొల్వ; ద
ర్పము శోభిల్ల మహమ్మదీయభటు లం ♦ బర్ నుండి మార్వారుదే
శమునంగుండియు వచ్చి యెల్లదిశలన్ ♦ శైలంబు లందెక్కి సూ
ర్యమహాల్ దుర్గము చుట్టుముట్టఁగిరి సమ ♦ గ్రాటోప మేపారఁగన్. 11

మ॥ వితత కరాళ మృత్యుసమ ♦ భీకర విక్రములైన యాత్మ యో
ధతతులనెల్లఁ బూన్చుచుఁ బ్ర ♦ తాపుఁ డరాతులఁ దాఁకి సంగర
క్షితిని దదీయశీర్షములఁ ♦ జిందర వందర చేయుచుండె; నీ
గతి నొకమాసమున్ గడువఁ ♦ గా యవనుల్ కడుఁ జింత మున్గుచున్, 12

సీ॥ కోటలో నొక్కనీ ♦ గూఢమార్గ మెఱింగి గుమిగూడి పోయి ద్వా ♦ రమును దెఱచి
యర్ధరాత్రము లోని ♦ కరుగంగఁబూని; రాసడి యెట్లొ యెఱిఁగి దు♦ర్జయుఁడు వచ్చి
యడ్డగించెను; యుద్ధ ♦ మతిభయంకరముగా జెలఁగె; మొగలులు ద్రో♦సికొని లోనఁ
జొరఁ బూని; రది చూచి ♦ చొండావతుల్ దవాగ్నిజ్వాల లటులు క్రి♦క్కిరిసి తాఁకి;
క॥ రర్కుఁడుదయించుసరికిఁ బో ♦ రగ్గ మయ్యె; నంత భిల్సురాపురినుండి ♦ యరుగుదెంచి
సూక్తసింహుండు తురకల ♦ స్రుక్కఁజేసి సరభసముగ దుర్గప్రవే ♦ శం బొనర్చె. 13

ఉ॥ ఘోరముగా రణం బెదిగెఁ; ♦ గొన్నిదినంబులు దాఁటినంత, నా
హారపదార్థముల్ దఱిగె; ♦ నంతట నొక్కయెడన్ ప్రతాపధా
శ్రీరమణేంద్రుఁ జేరఁజని ♦ "దేవ! నిగూఢ కవాటమందునన్
దూఱుచుఁబోయి 'భీమగడ' ♦ దుర్గముఁ జేరఁగ యోగ్య మియ్యెడన్. 14

క॥ చాలన్ గాలము నిలువఁగఁ జాలదు దుర్గంబు; తిండి ♦ సంబారములున్
జాలవు; మీరిపు డరుగుట యే లగ్గగు నాకుఁజూడ ♦ నిందుండి వడిన్." 15

మ॥ అని పాదంబులచెంత వ్రాలుచు సలుం ♦ బ్రాధీశుఁ డర్థింప, న
జ్జననాథాగ్రణి భీమదుర్గమునకున్ ♦ సైన్యంబులన్ గూడి పో
యెను; శేషించిన సైన్యముల్ భుజబలం ♦ బేపారగాఁ బోరె; నై
న నెలన్ దాఁటకమున్న దుర్గమును జెం ♦ దన్ గల్గి రామొగలుల్. 16

మ॥ బలమెల్లన్ గృశియింపఁ జొచ్చినఁ బ్రతా ♦ పస్వామి జాంబూనదా
చలమున్ బోలి పరాక్రమక్రమత స్వ ♦ చ్ఛందంబుగా నిల్చె; బి
డ్డల భార్యన్ జెఱఁబట్ట నాతఁడగచా ♦ ట్లన్ మున్గునం చెంచి సే
నలతో ముట్టిరి భీమదుర్గము నమం ♦ దస్థైర్యులై శాత్రవుల్. 17

—*) యవనులు భీమదుర్గమును ముట్టడించుట (*—

సీ॥ యవనులదెస ముఖ్య ♦ మై ప్రకాశించె నత్యలఘుబృహన్నాళి ♦ కాస్త్రవహ్ని;
రాజపుత్రులదెస ♦ రాజిల్లఁబొడఁగెఁ బ్రధానమై బాహాప్ర ♦ తాపవహ్ని;
యగ్నిచూర్ణముధాటి ♦ కాకోట నటఁ నట గండశిలలు కొన్ని ♦ పిండి యయ్యె;
క్షణమునకు క్షణంబు ♦ గడియకు గడియ యావనచమూప్రతతిని ♦ బలము తఱిగె;
గీ॥ నిప్పు లుమిసెడు నారక్త ♦ నేత్రములును మాడుచుండెడు భయదాస్య ♦ మండలములు
రక్తసిక్తపరిచ్ఛద ♦ రాజి వెలయ రాజపుత్రుల పోరు దు ♦ ర్వార మయ్యె. 18

క॥ నెల దాఁటుదాఁక యవనులఁ గలనఁ గలఁచి నృపగురుండు ♦ కాపురముఁ దగన్
దలఁగించి బోయపల్లియ నిలిపి పదిలపఱచి మఱల ♦ నెక్కె ననికిన్. 19

మ॥ పరమప్రీతిని భిల్లలోకపతి యా ♦ పాళేశ్వరీ పాదపం
కరుహద్వంద్వముఁ గొల్చి తోడుకొని యా ♦ 'కావా' ఖనిన్ జేర్చె; నా
కరుణాసాంద్రమనస్కు యత్తఱిని భూ ♦ గర్భమ్మునన్ జేరు నా
ధరణీనందనమాడ్కిఁ బెంపెసఁగె నా ♦ దార్యంబు దీపింపఁగన్. 20

గీ॥ రాణివాసంబు భిల్లరా ♦ ష్ట్రంబుఁ జేరు టెఱిఁగి మహబతుఖాన్ సేన ♦ నురవడిమెయి
దఱిమె; దుర్గమవనముల ♦ నరుగలేక గరళమున్ దిన్న వేఁదుఱు ♦ గతిఁ గలంగె. 21

గీ॥ విచ్చె మొగిళులు; గగనంబు ♦ విమలమయ్యెఁ; గాపురముతోడ ననుచర ♦ గణముతోడఁ
గదలి బోయగూడెము వీడి ♦ కైలవార సీమలకుఁ జేరె వీరల ♦ క్ష్మీప్రభుఁడు. 22

గీ॥ విడిదిమార్పులు, పరగ రా ♦ యిడుములకూర్పు, లాత్మబలము తగ్గఁదునూర్పు, ♦ లలజడిఁ గొనఁ
దొడరి,తలఁకును మగటిమి ♦ క్రోపులాడ వెనుకచూడక నృపుఁడు ము ♦ న్కొనిపెనంగె.

గీ॥ ఒక్కమెయి రేయుఁబవలును ♦ గ్రుక్కగొనక జయము దవ్వైనకొలఁదిను ♦ త్సాహశక్తి
రవులుకొల్పుచు నడిపెనం ♦ గ్రామదీక్ష; విమతులకుఁ జిక్కఁగడమ దు ♦ ర్గములుగూడ.

సీ॥ మిట్ట మధ్యాహ్నంబు! ♦ మిహిరుఁ డుగ్రుండయి చెలరేఁగె; నొకచోటఁ ♦ జెట్టునీడ
బోయ గడ్డిని దెచ్చి ♦ యీయఁ బాళేశ్వరి రుబ్బి కాల్చుచునుండె ♦ రొట్టియలను;
బిడుగుపాటున వచ్చి ♦ పడియె నంబరుదిక్కునుండి ఫరీద్ఖాను ♦ దండుఁ గొనుచు;
మనుజేశ్వరుండు కొ ♦ మ్మలు వంచి బుట్టల, బిడ్డల భార్యను ♦ బెట్టి విడిచెఁ;

గీ॥ ననుచరులఁగూడి యవనసై ♦ న్యంబుఁ దాఁకి పదులునూఱులుగాఁ దలల్ ♦ చిదిమివైచె;
నంత భిల్లులు వనసీమ ♦ నాక్రమించి పిల్లలను రాణిఁ జేర్చిరి ♦ భిల్లవాటి. 25

సీ॥ షాబాజుఖాన్ గొప్ప ♦ సైన్యంబు తనవెంటఁ గొలువంగ లోయలో ♦ పలికిఁ జొచ్చె;
శైలసాంకేతిక ♦ సాహాయ్య మూఁది ప్రతాపుఁడు భటులఁ గొం ♦ దఱను గూర్చి
యాకస్మికమ్ముగా ♦ నరిసేనపై మారి మసఁగినగతిఁ గ్రమ్మి ♦ మట్టసాఁగె;
నీయవస్థను ఖానుఁ ♦ డెఱిఁగి సైన్యము వెన్కమొగమయి పరవఁగా ♦ ముదల వెట్టెఁ;

గీ॥ దురకభటు లల్ల నల్లన ♦ మరలిచూచి రాజమణిఁ గానమికి నబ్బు ♦ రమ్ము పడిరి!
యాతఁ డవ్వలిదెస లోయ ♦ నరిబలమ్ము బిట్టు దట్టించెఁ గ్రుక్కఁద్రి ♦ ప్పికొననీక. 26

మ॥ మఱలన్ వైరులు వెన్కకున్ దిరిగి; రీ ♦ మాఱున్ బ్రతాపావనీ
శ్వరుఁ డవ్వారికిఁ గానరాక యొటనో ♦ శైలంబు లందుండి ముం

దళుఁ బోఁగొట్టిన శత్రుసేనలఁ బ్రచం ♦ డస్ఫూర్తిమైఁ దాఁకి కొం
దఱ నాత్మీయకృపాణధారలను గ్రమం ♦ దఱఁజేసె సత్యుగ్రుఁడై. 27

క॥ "కనఁబడఁ డెట్టులు వెదకినఁ; గనఁబడినను బట్టువడఁడు; ♦ కట్టా! యింక నే
మొనరింతు" ననుచు, ఖానుఁడు తనసేనను గొనుచు గిరులు ♦ దాఁటుకొని చనెన్. 28

క॥ ఖాసింఖాను మహాసేనా సంవృతుఁడగుచు నవలి ♦ నాఁ డరుదేరన్
గా, నడి గని యాతని నిల్పి సిలుగులఁ బెట్టి యినకు ♦ లేంద్రుఁడు కలఁచెన్. 29

క॥ అటవీమృగములనటఁ బోనడుటయును దైఁబడుట చీలు ♦ చుట కలఁచుటయున్,
విటతాటనమ్ముగ్గ చేయుట ద్రుటితోఁ జాటుగుట నృపతి ♦ ధూర్జటి నేర్చెన్. 30

క॥ పులి నివసించెడు గుహాలోపలి కరిగెడు వారణవితతి ♦ వలె, యావన వీ
రులు దాఁగ దినదినము వంచలుగఁ బ్రతాపుఁడు కలఁచి ♦ తనువులు సించెన్. 31

సీ॥ అవిరళాజ్యాహుతులఁ దేగు ♦ నగ్నిహోత్రమున, నలుంద్రాధిపతి శాత్ర ♦ వాటవి నటు
భస్మమొనరించు, నిటు ప్రతా ♦ పప్రభుఁడు వనరి సమరాభ్రభసీమ మా ♦ ర్తాండుపగిది.

క॥ ఒకపాలు ప్రసన్నములు కొనఁగనుమను బ్రతాపుఁదాఁకి ♦ నలిసేయుచు వే
ఱొకపాలు భిల్లదేశము నికటముసఁ జరించు రాణి ♦ నిల్ జెఱఁబట్టెన్. 33

క॥ "ముష్కరము లెదిరించిన ముష్టినను మోహనసిక ♦ పూనికమొయి నా
భిల్లులఁ గెలఁచెద" నని యాష్టూలాఖా నేఁగ సైన్య ♦ ముఁ దోడ్కొనుచున్. 34

ఆ॥ ప్రబలహ్రస్వనమున ♦ 'జాప్రం' తగరపు గనులలోన రాణి ♦ గారి నుంచి
వేయుఁగనులతోడ ♦ వేయుఁజేతులతోడఁ బ్రీతిఁ గాచుచుండె ♦ భీమచాఁను. 35

క॥ అనుచరుఁ డొకదిన ముదయంబునఁ దగరపుగనులు చేరఁ ♦ బోయి మహారా
జ్ఞని గాంచి భక్తిఁ దెచ్చిన వనజములకు మ్రొక్కి నిలువఁ ♦ బాలేశ్వరియున్, 36

—*) పాలేశ్వరీదేవి భిల్లునితోఁ దన భర్తనుగూర్చి యడుగుట. (*—

మ॥ "దరహాసోజ్జ్వల కాంతి శాంతమాయి, యు ♦ ద్యత్పద్మపత్రాభ సుం
దర నేత్రద్వయుఁడై, పరాక్రమకళా ♦ ధౌరేయుఁడై, సత్కృపా
భరితుండై, రమణీయుఁడై, భువన సే ♦ వ్యుండైన, నా జీవితే
శ్వరు నెమ్మోమును గాంచి నేఁటికి నొకమా ♦ సం బయ్యె భిల్లాగ్రణీ! 37

క॥ వైరులసైన్యము లెంత యపారముగాఁ జుట్టుకొనెనో! ♦ వా రేయెడ ను
న్నారో! సమయమునకు నాహారము దొరకెడునో! మాకు ♦ నైనవగతు రాకో! 38

మ॥ అకటా! వైరులదాడి తగ్గదని వా ♦ రాయాసముం జెందఁబో
రు కదా! యెప్పటియట్ల నవ్వుచు నె పో ♦ రుం దీర్తురా! రాజపు
త్రకు లుత్సాహము వీడరే కద! సలుం ♦ బ్రాభర్త సర్వాంగర
క్షకుఁడై భక్తి యెలర్పఁ బ్రాణవిభు ప ♦ జ్జం గొల్చి యుండుం గదా! 39

సీ॥ శ్యామసింహుండు పా ♦ ర్శ్వమున వర్తించునే! సామంతు లందఱు ♦ సరస నుండ్రె!
స్వాతంత్ర్యసమరదీ ♦ క్షామహోపన్యాసములు తొంటిచందాన ♦ నొలుకుచున్నె!
వ్యాకోచ పుష్పంబు ♦ వలె నాథుమోమున నానంద దరహాస ♦ మలరుచున్నె!
నాయాస మెప్పుడే ♦ నంది కుందఁరుగదా! యారోగ్య సౌభాగ్య ♦ మనువగుఁగద!
గీ॥ యూర్జితోత్సాహకళలతో ♦ నొప్పెనుఁగద! తఱచు బిడ్డలదెస మది ♦ మఱలును గద!
విమతులకునెల్ల గర్భని ♦ ర్భేదకముగఁ దీవ్రకరవాలధార న ♦ ర్తించెడుఁగద! 40

మ॥ "ప్రమదం బొప్ప రణాంగణంబులఁ బ్రతా ♦ పస్వామి స్వాతంత్ర్యయో
గము సాగింపఁ దదాత్మజాతుఁడు భుజా ♦ గర్వంబుఁ బోనాడి దూ
రమునం డాఁగెడు నెట్లు! వైరులతలల్ ♦ రాల్పంగ నన్నాజ్ఞ సే
యు"మటం చెప్పుడుఁ బోరు నియ్యమరసిం ♦ హుం బట్టనేరం గదా! 41

మ॥ చుఱకత్తుల్ గొని చెట్లపై కుఱికి "ప్రము ♦ చ్చుల్వోలె మామాతృదే
శరముం గొల్లలుగొట్టు నీయవనులం ♦ శాసింతు మి"ట్లంచుఁ జిం
దరగాఁ జీల్చెద రీయముంగు నిసువుల్ ♦ నాకన్నసంతాన; మే
కరణిం దండ్రికి దప్పుగా నిలుప శ ♦ క్యం బౌను నాబోఁటికిం! 42

ఆ॥ విశ్వ మెల్లఁ బొగడ ♦ బిల్లరాజ్యం బేలు సత్ప్రభుండు భీమ ♦ చాందు దొరయుఁ
దండ్రివోలెఁ గాచుఁ; ♦ దత్కృప మముఁ జీమ సోఁక; దెట్టి కొఱఁత ♦ మాకు లేను.

క॥ కాని ప్రతాపధరిత్రీజాని పదాబ్జాత దివ్య ♦ సందర్శన సే
వానంద మందఁగోరుచు మానస మొక్కింత వంత ♦ మీరఁగి కరఁగెడుం. 44

క॥ ఒకమాఱు దర్శనము చేసికొనం వలె నంటినని వ ♦ చింపు" మనఁగఁ గం
చుకి పాటేశ్వరి పాదములకు మ్రొక్కుచు వెడలి వనము ♦ లం బడిపోయెం. 45

గీ॥ అవల నొక్కనాఁడు ప్రతాపుఁ ♦ డరుగుదెంచె; బోయదొర స్వాగతంబిచ్చి ♦ పూజచేసె;
బిల్లలను భార్యఁగూడి పృ ♦ థ్వీవిభుండు కతిపయదినంబు లచ్చోటఁ ♦ గడపె వేడ్క. 46

ఉ॥ అంతట నొక్కనాఁడు శబ ♦ రాలయముం విడి యాప్రతాపభూ
కాంతుఁడు వీరయోధులును ♦ గాంతయు బిడ్డలు వెంటరా, నహో

ర్యాంతరసీమలం దరిగి ♦ యచ్చట మోగలుసేనఁ జూచి క
ల్యాంతకుఁడట్లు దాఁకి సమ ♦ రావనిఁ బెక్కురఁ ద్రుంచె నుగ్రుఁడై. 47

॥ సమరము ముగిసిన సాయంసమయమునకు శైలసీమఁ ♦ జల్లని వటవృ
క్షముక్రింద వసించెఁ బ్రతాపమహీంద్రుం డచట నా వి ♦ భావరిఁ గడపన్. 48

॥ ఆరాత్రికొంత కడచనఁ దారాపథమందు నిబిడ ♦ ధారాధరముల్
ధారాపాత్రలకరణి నపారమ్ముగ రేఁగి ఘోర ♦ వర్షము గురిసెన్. 49

॥ మాటిమాటికి హెచ్చె దె ♦ బ్బాటువాన; వర్షమునకన్న రేఁగె బ్ర ♦ భంజనంబు;
నిలువ నెలవైన తరు వట్టె ♦ కలయనూఁగి తల నొఱగునో యనెడి శంక ♦ దప్పులఁజేసె. 50

॥ చలికి గాలి కాఁకలికి వ ♦ ర్షమున కడలి బిడ్డ లేడ్వ సాఁగిరి; కట్టు ♦ గుడ్డ లెల్లఁ
దడిసె; నిసుఁగులు తనచుట్టు ♦ వడకుచుండ తెప్ప వాల్పక రాణి యా ♦ రేయి గడపె. 51

॥ తెలతెలవాఱె; వా ♦ నల పోటు తగ్గె; రాజ్ఞియు గడ్డిరొట్టెలు; ♦ చేయుచుండె;
ఖాసిముఖాను చెం ♦ గటఁ దోఁచె, సపరివారుండయి రాజగు ♦ రుండు తొలఁగి
యొకగుహ చేరి కూ ♦ ర్చుండె; నంతట మహాబత్ఖాను గనఁబడెఁ; ♦ బ్రభుఁడు చెంత
శైలశిఖర మెక్కెఁ; ♦ షాబాజుఖాన్ కొంతసేపటి కచ్చోటు ♦ చేర వచ్చె;
॥ నృపవరుఁడు లోయ కరిగె; ఫ ♦ రీదుఖానుఁ డచటి కేతెంచె; భూపతి ♦ యద్రి దాఁటె;
నచటి కరిగె నబ్దుల్లాయు; ♦ నవనిపతియు నేగఁదొరకొనె 'నాబూ' గి ♦ రీంద్రమునకు. 52

సీ॥ ఉదయపురమునకు ♦ నుత్తరమ్మున రెండుక్రోసులపైనఁ ద్రి ♦ కూట మనఁగఁ
బర్వతం బలరు; నా ♦ వసుధాధరము చుట్టు నతిసాంద్రమగు నర ♦ ణ్యంబు దనరు;
నీర మెల్లెడ నూట ♦ యూరి బుగ్గలుపుట్టి ధ్వను లెత్తి సెలయేళ్లు ♦ పాఱుచుండుఁ;
ద్రివిధ శీతోష్ణప్ర ♦ దేశంబు లందుండు సకలజాతుల వృక్ష ♦ సమితి యలరు;

Within its impervious recess es rose the three-peaked (Tricuta) mountain at whose base was the town of Nagindra, the abode of brahmins, who performed the rites of the great God. The most antique temples are to be seen in these spots, within the dark gorge of the mountain, or on its rugged summit in the depths of the forest and at the sources of the streams, where sites of seclusion, beauty and sublimity alternately exalt the mind's devotion. In these regions the creative power seems to have been the earliest and at one time the sole object of adoration, whose symbols, the serpent-wreathed Phallus [Lingam] and its companion, the bull, were held sacred even by the children of the forest.

" Annals of Mewar. '

గీ॥ మొల్లలును జాజి గన్నేరు ♦ మల్లెచెట్లు పారిజాత మందార చం♦ పక తరువులు
కసరుఁబూల గుబాళించు ♦ కమ్మతావి విరియ వెదచల్లు దెస లెల్ల ♦ వెల్లిగొనఁగ. 53

§ గీ॥ అతి నిబిడమైన గహనమ ♦ ధ్యమున, సూర్యరశ్మి సోఁకని శైలగ ♦ ర్భముల, నదులు
మొలుచుతావులభవునికో♦వెలలువెలయు గగనమునఁగూరిపోయుచు♦కr-లవిధాన.

గీ॥ అనుచరసమూహములు వెంట♦నంటి కొలువఁ బ్రకృతిరమణీయమగు నీయ♦రణ్యసీమఁ
దాఁటి భూధర మెక్కి- ప్ర ♦ తాపదేవుఁ డరిగె నప్పు డాబూపర్వ ♦ తాగ్రమునకు.55

—*) ఏకలింగేశ్వరు నాలయ వర్ణనము. (*—

క॥ పున్నమ నన్నని వెన్నెల మున్నిటను దేలు దొడ్డ ♦ పూ మొగ్గటు ల
§ త్యున్నత సిత గోపుర సంపన్నంబగు నేకలింగ ♦ పతి దేవళముం. 56

In these silent retreats Mahadeva continued to rule triumphant. The temple of Eklinga, situated in one of the narrow defiles leading to the capital is an immense structure, though more stupenduous than elegant. It is built entirely of white marble most elaborately carved and embellished, but lying in the route of a bigotted foe, it has undergone many dilapidations. The brazen bull placed under his own dome, facing the sanctuary of the Phallus is nearly of the natural size in a recumbent posture. It is cast (hollow) of good shape highly polished. and without flaw except where the hammer of the Tartar had opened a passage in the hollow flank in search of treasure.

"Annals of Mewar"

§ The shrine of Eklinga is situated in a defile about six miles north of Udaipur. The hills towering around it on all sides are of the primitive formation and their scarped summits are clustered with honey combs. There are abundant small springs of water which keep verdant, numerous shrubs, the flowers of which are acceptable to the deity especially the Kiner or Oleander, which grows in great laxuriance on the Aravullis. Groves of Bamboo and Mangoe were formerly common according to tradition. There are however still many trees sacred to the deity scattered around. It would be difficult to convey a just idea of a temple so complicated in its details. It is of the form commonly styled pagoda, and like all the ancient temples of Siva, its sikra, or pinnacle is pyramidal. The various orders of Hindu sacred architecture are distinguished by the form of the sikra, which is the portion springing from and surmounting the perpendicular walls of the body of the temple. The sikra of those of Siva is invariably pyramidal and its sides vary with the base whether square or oblong. The apex is crowned with an ornamental figure as a sphynx, an urn, a ball, or a lion, which is called the Kullus.

"Religious establishments."

గీ॥ తళుకుఁ బటికంపు శిలలు గో ♦ డలును గోపురములు ప్రాకారములు నాల ♦ యములుగలిగి
దేవళం బెల్ల ధవళకాం ♦ తిప్రశస్తిఁ బాలసంద్రంబు చందానఁ ♦ బరిఢవిల్లు. 57

క॥ మురువగు చెవులును, మెఱసెడి గొరిజలు, బెడగారు కనులు ♦ కొమ్ములు, ననుపౌ
శిరమున నిక్కుపు వృషభము పరిమాణం బొంది నంది ♦ వఱలుచు నుండున్. 58

గీ॥ నందికేశ్వరు దరిఁజేరి ♦ వందనములు చేసి గర్భాలయముఁ బ్రవే ♦ శించి పన్న
⊛ గేంద్ర పరివేష్టి తైకలిం ♦ గేశ్వరునకుఁ బూర్ణభక్తిఁ బ్రతాపుఁడు ♦ పూజ చేసె. 59

గీ॥ అందఱునుగూడి వచ్చి గ ♦ ర్భాలయమ్ము సరస నొకమండపమున వి ♦ స్తారవేది
కాంతరమ్మునఁ గూర్చుండి; ♦ రథులసైన్య నాయకులఁగాంచి రాజనా ♦ రాయణుండు, 60

——*) ప్రతాపసింహుఁడు దేశత్యాగముఁజేయుచున్నానని యనుచరులకుఁదెలుపుట (*——

గీ॥ "భరతఖండంబు నెపుడు ముం ♦ పంగ వచ్చు యవనసైన్య ప్రవాహమ్ము ♦ నడ్డగించి,
పర్వతమువోలె నిలిచి మే ♦ వాడలక్ష్మి శాశ్వతమ్ముగ విజయంబు ♦ సంతరించె. 61

సీ॥ భానువంశము వైభ ♦ వ ప్రాభవంబులు తిరమొనర్చెను శిలా ♦ దిత్యనృపతి;
సత్యసంస్థాపనా ♦ చార్యుఁడై రాజమండనుఁడయ్యెఁ గనకసే ♦ న ప్రభుండు;
నీలాబ్ధినుండి కా ♦ బూలుదాఁకఁ దురుష్కపతులనెల్ల జయించె ♦ బప్పరావు;
వసుధాతలంబెల్ల ♦ వడవడ వడకించెఁ బురుషసింహుఁడు కాల ♦ భోజరాజు;

గీ॥ మఱియుఁ గోమనసింహాది ♦ మనుజపతులు సకల దిగ్దేశ విశ్రాంత ♦ సాంద్రయశులు;
ప్రాణములు మాతృభూమి క ♦ ర్పణముచేసి భారతోద్ధారకఖ్యాతిఁ ♦ బడసి చనిరి. 62

సీ॥ భరతఖండము నభో ♦ భాగ మార్తాండుండు! రాజపుత్ర కులైక ♦ రాజరత్న!
మాపృథాదేవి హృ ♦ దబ్జ మేలెడు దినస్వామి! పృథ్వీసార్వ ♦ భౌము బావ!
మేవాడరాజ్య ల ♦ క్ష్మీప్రాణనాథుండు! కల్యాణసింహునిఁ ♦ గన్నతండ్రి!
కగ్గార్నసీ రణాం ♦ గణ వార్ధి బడబాగ్ని! ఘోరీమహమ్మదు ♦ కుంజర హరి!

గీ॥ వసుధ వ్యాపించు యావన ♦ ప్రళయ ముడుప నవతరించిన యాదినా ♦ రాయణుండు!
సమరసింహక్షమానాథు ♦ సదృశులైన ప్రభువు లుందురె! యెన్ని క ♦ ల్పములనైన. 63

⊛ The serpent "subtlest beast of all the field" worshipped as the emblem of wisdom (Budha) was enjoined with the symbol of the creative power, as at the shrine of Eklinga, where the brazen serpent is wreathed round the lingam.

"Festivals and Customs of Mewar."

సీ॥ రఘుపతిసింహు శౌ ♦ ర్యం బెంతనఁగవచ్చు! మాహామీరుఁడు నృప ♦ మాతృఁడగునె!
లఘురాజు దేశమే ♦ లాగు వృద్ధియొనర్చెఁ! జండుఁబోల్ ధర్మవి ♦ రుండు గలఁడె!
కుంభేంద్రుఁ గని రణ ♦ క్షోణి నెవ్వఁడు నిల్చుఁ! బృథ్వీశు సాహసం ♦ బెవరు గొల్తు!
సంగ్రామ శౌర్యదీ ♦ ప్తారతి యెట్టిది! రత్నసింహుని పరా ♦ క్రమ మలంతియె!
గీ॥ భానుకులమునఁగాక వి ♦ శ్వప్రపంచ మందు నేవంశమున జన్మ ♦ మొందినార!
లిట్టి భువనైకవంద్యులౌ ♦ పృథుబలాఢ్యు లిట్టి ధర్మసంస్థాపకు ♦ లిట్టి ఘనులు!
సీ॥ చూడనొప్పెయుండు ♦ నేడుకోటలతో! మహాబ్ధిఁబోల్ సప్తఖే ♦ యములతోడ!
నభ్రంబు సోఁకు జ ♦ య స్తంభతతులతోఁ! గలువపూలట్టి కో ♦ నేలలతోడ!
వెలయు నెన్నదినాల్గు ♦ విపణిమార్గములతో! సముదార రాజమా ♦ ర్గములతోడ!
సంఖ్యకు మీఱు ప్రా ♦ సాదసంతతులతో! జలపూర్ణబహుసర ♦ స్సమితితోడఁ!
గీ॥ బెక్కులక్షుల జనులతో! ♦ వేలయేండ్లు యవనులకు గుండెగాలమై, ♦ రవికులంబు
గుత్తగొను క్షేత్రరాజమై, ♦ కొమరుమిగులు చిత్తురునుబోలు నగర మీ ♦ క్షితినిగలదె!
గీ॥ మహితమేవాడరాజ్యర ♦ మాసమగ్ర విభవభాగ్యముల్ చూడ్కికి ♦ వ్రేఁగుగొలుప
వాహినులఁగొంచుఁ బెక్కు సం ♦ వత్సరములు మొగలుపతి "యలాయుద్దీను" ♦ ముట్టడించె.
గీ॥ వ్రేటుఁడీఁటి యొకింత దె ♦ ప్పిఱకమున్నె ఘూర్జరమునుండి 'బహదూరు' ♦ క్రూరుఁడగుచుఁ
బచ్చివిసమును గ్రక్కుచు ♦ వచ్చి లగ్గ పట్టెఁ; జిత్తూరుపురలక్ష్మి ♦ కుట్టు వట్టె. 67
సీ॥ వైరివిశ్వంభరా ♦ పతి దుర్నిరీక్షంబు! యవనభూపాల కా ♦ రాలయంబు!
భాగ్యలక్ష్మి వసించు ♦ పద్మాకరవరంబు! సౌభాగ్య వైభవా ♦ స్థానవాటి!
రవివంశనృప మహా ♦ ప్రాసాదరాజంబు! రాజపుత్రుల మంది ♦ రప్రవరము!
భారతఖండాభ్ర ♦ తారావతంసంబు! భువనశౌర్యమునకుఁ ♦ బుట్టినిల్లు!
గీ॥ లలిత మేవాడలక్ష్మి వి ♦ లాసతిలకము సహస్రాబ్దములనుండి ♦ యశముఁ గనిన
పురవరేణ్యంబుఁ జిత్తూరుఁ ♦ బూదిఁగలిపె; దండుగొనివచ్చియక్బరు ♦ దండధరుఁడు. 68
సీ॥ రాజసేవితము సూ ♦ ర్యద్వారరాజంబు ప్రీలి ముక్కలుగాఁగ ♦ నేల రాలెఁ;
దన శిఖరము మాళ్వ ♦ మునఁ దోఁచు కుంభజయ స్తంభ మూఁటాడి ♦ యవని మ్రొగ్గె;
హారతుల్ వేదమం ♦ త్రారావముల నొప్పు కోవెల లన్నియుఁ ♦ గూలిపోయె;
వీరసంసారు లు ♦ ర్విని బాసి పోవుట భవ్యమందిరములు ♦ పాడు వడియె;
గీ॥ నఱచుఁ జెవి దిమ్మపట్టఁగా ♦ నడ్డవిరిళ్ళ; బలిసి యొల్లెడ మండ్లచె ♦ ట్లలము కొనియె;
విడక బుసబుసలాడె ద ♦ ర్వీకరములు: వనమృగంబులు మీఱె; గూ ♦ బలును జేరె. 69

చ॥ ఇరువదియైదువత్సరము ♦ లిప్పటి కెప్పుడొ దాటిపోయెఁ జి
త్తురురమ మోముకుంకుమము ♦ తోఁగను పున్నెముదీఱె; రేల ని
ద్దుర పవ లన్నముం గిడిచి ♦ దుర్గమదీక్షను నిన్నియేండ్లు సం
గర మొనరించినం జయము ♦ గల్గదు: కల్గును కల్గు నాసయుం. 70

గీ॥ పట్టభద్రుండనైన య ♦ ప్పటి విభవము సంపదయు మూఁడునాళ్ళ ము ♦ చ్చటగజాఱె:
మునుపటి మహోన్నతులు గల్గు ♦ ననుతలంపులు మెఱపు లెండమావులుగాఁ ♦ మేడలయ్యె.

సీ॥ భాగ్యనివాసముల్ ♦ పదివేల పల్లెలు కళలూడి కాఱడ ♦ వులుగ మాఱెఁ:
బరదురాసదము లె ♦ న్నదినాళ్లు దుర్గముల్ తెరుమష్క-వీరుల ♦ బారిఁ జిక్కెఁ:
బచ్చతోరణముల ♦ భాసిల్లు మేవాడ నహుషుఁ డేలిన యింద్ర ♦ నగర మయ్యె:
ముప్పదియాఱు రా ♦ జ్యముఖ్యవంశంబు లక్బరుఁ జేరి చరణపం ♦ కజముఁ గొలిచె:

గీ॥ దేశమెల్ల బోయెఁ: ♦ గోశంబు వమ్మయ్యె; సైన్యబలము డించె; ♦ శక్తి కుందె:
నక్కటకట! భార ♦ తావనిపై ధర్మ మెట్లు నిలుచుఁ! గీర్తి ♦ యెట్లు పొలుచు! 72

గీ॥ హంసతూలికామృదుల శ ♦ య్యలను బూలపఱపులను జేటికలు జోల ♦ పాడుచుండఁ
బెరుగు నాదు సంతాన మీ ♦ కఱకురాల వాన కెండకుఁ బలుపాట్లఁ ♦ బడల వలసె. 73

గీ॥ కూడు నీరు లేక నశింతు ♦ క్రూరఫణులు గఱచు; నారణ్యమృగములు ♦ పెరుకు ననక
వృక్షముల వేళ్లు బుట్టలఁ ♦ బెట్టి విడుతు; నరులు వెన్నాడఁగాననా ♦ భ్యంతరమున. 74

గీ॥ రాత్రి కురిసిన ఘోరవ ♦ ర్షమున వటమహీరుహముక్రిందఁ దడిసి మే ♦ మెల్ల నక్కి
నిలిచితిమి; రాణిగా రాఱు ♦ నెలలబిడ్డఁ బొదిగిఁట నెనిల్పుకొనెఁ బ్రొద్దు ♦ పొడుచువఱకు 75

సీ॥ చండార్కుఁ డంతరి ♦ క్షమహాపథంబునఁ జెలరేఁగి నిప్పులు ♦ చెఱగు నపుడు,
గడ్డి గాదము సోఁకి ♦ కడలెల్ల దరికొని మెండుగా దావాగ్ని ♦ మండునపుడు,
భూతలం బెల్ల దు ♦ మ్మగ లేచి సుడివడ భీకరవాతముల్ ♦ వీచునపుడు,
హెచ్చుతగ్గులు లేక ♦ యేకార్ణవంబగు కరణిఁ బెల్లుగ వాన ♦ కురియు నప్డు,

గీ॥ డిల వడంక భూకంపము ♦ లెత్తునపుడు, కడకుఁదలఁదాఁప నొక్కయిం ♦ కణము నీడ
చిక్కకయె, మేము పిల్లలు ♦ సుక్కు-బాధ లకట! మాగర్భవైరుల ♦ కైన వలదు. 76

సీ॥ కనకసౌధాగ్రభా ♦ గములందు మూర్ధాభిషిక్తులౌ రాజయో ♦ షిద్వరేణ్య
లడుగులకు మడుగు ♦ లిడి కొల్వఁ గోమలతర హంసతూలికా ♦ తల్పమందు
నెండకన్నెఱుఁగక ♦ యుండి యింద్రాణిచాయను దేవభోగంబు ♦ లనుభవింప
వలసిన నారాణి ♦ పాటేశ్వరీదేవి భువనైక సౌజన్య ♦ పుణ్యసాధ్వి

గీ॥ యకట "యన్నమో రామచం ♦ ద్రా"యటంచుఁ బదియునేడ్వురు బిడ్డలు ♦ పట్టిపెనఁగ
గోడుగోడునఁ గన్నీరు ♦ గ్రుక్కుకొనుచు నలమటలనెల్ల దిగమ్రింగి ♦ యడలవలసె. 77

సీ॥ సారవంతము శైల ♦ వారాహమహీధరపార్శ్వముల, సమ ♦ ధరణిఁ గట్టు
వడి దినమంతకుఁ ♦ బిడికెడు గడ్డియుఁ గ్రుక్కెడు నీరంబుఁ ♦ గ్రోలికొనుచుఁ
బరిశుభ్రతరమైన ♦ స్వచ్ఛందవాయువుఁ బీల్చుచుఁ గడుసాధు ♦ వృత్తి యలర,
నక్బరుతో రణం ♦ బారంభమైన యీ పదియునుదొమ్మిది ♦ వత్సరములు

గీ॥ నందనోద్యానభాగంబు ♦ నన్ మెలంగు కామధేనుసంతానము ♦ కరణి నెపుడు
పిల్లలును మేము బయల జీ ♦ వింపవలసె మానవుల కర్హమగు తిండి ♦ మఱచిపోయి. 78

ఆ॥ కాళ్ళనిండ గుడ్డ ♦ కడుపునిండుగఁ దిండి, కంటినిండ నిద్ర, ♦ గాన కెపుడు
బిచ్చగాండ్రకన్నఁ ♦ బీదలమై యుంటి; మింక నెంతకాల ♦ మిట్లు కడచు! 79

మ॥ తఱితో నక్బరుసార్వభౌముఁడు నితాం ♦ తప్రాభవోపేతుఁడై
ధరణీచక్రము నేలు వేళను దరి ♦ ద్రత్వంబు దిక్కేది యు
ర్వరఁ దా నుండఁగఁ జోటుగానక మహా ♦ రాణాప్రతాపావనీ
శ్వరు సంసారము నాశ్రయించినది; యీ ♦ పాపంబు నేమందునో!

శా॥ భీతిన్ గొల్పు కరాళవక్త్రమున వే ♦ వేగన్ జరావ్యాఘ్ర మీ
నా తారుణ్యము మ్రింగఁగాఁ దివిరెఁ జెం ♦ తన్ బొంచి లేడిన్ బలెన్!
జేతస్స్థైర్యముగూడ సన్నగిలె! మా ♦ కైన్ సుంత యుత్సాహ! మే
రీతిన్ గార్యముఁ దీర్తు! నేపగిది మా ♦ తృప్రీతి సంధించెదన్! 81

గీ॥ గాలి వాన విధాన న ♦ ల్గడల రేఁగు కష్టముల కెత్తువడి డస్సి ♦ కడిమి తగ్గి
హృదయకోశంబు తన నైజ ♦ వృత్తి విడక యాడునో! యాడునో! తెలి ♦ యంగరాదు. 82

మ॥ చనఁగాఁ జొచ్చెను నిర్వదేఁడులు మహా ♦ స్వాతంత్ర్యయుద్ధంబుఁ జే
యను నే దీక్ష వహించి నేఁటికి; భవి ♦ ష్యత్కాల తారాపథం
బున దూరమ్ముననైనఁ గొంత విజయం ♦ పున్ గాంతిరేఖల్ మిను
క్కని చూపట్టవ! యే భగీరథుఁడు డా ♦ యన్ దెచ్చునో జాహ్నవిన్! 83

సీ॥ సంతత తౌరుష్క ♦ సంగ్రామవహ్ని చేఁ గాలఁగా మిగిలిన ♦ కట్టెనైతి;
నలిగొట్టి కుక్కయై ♦ నక్కి మూల్గెడు నక్కపైఁ దాఁటిపం డూడి ♦ పడినయట్లు
రక్త మేదో మాంస ♦ రాశి తగ్గి యకాలవృద్ధత్వ మిపుడు పై ♦ కెక్కె నాకు;
నింక నెంతయొ కాల ♦ మీ శరీరం బిట్లె యనువుగా నుండునం ♦ చాస లేదు;

గణాపదమైన మేవాడ ♦ రాజ్య పావనాధిపత్యంబు నా[illegible]ము ♦ [illegible]
త్యమును నావి గావని ♦ వదలి యవలఁ జనెడు కాలంబు వచ్చె; సం♦శయము లేక. 84
లులను బిడ్డలన్ సుతుల ♦ స్నేహితులన్ గులబంధులన్ గృహాం
ల ధనధాన్యవస్తుచయ ♦ మున్ విడి, కేవలభక్తి నాపదం
లు మఱి దేశమాతృపద ♦ ముల్ భజియించిన మీకు నేఁటికిన్
లుగదె సుంతయేనియు మ ♦ నఃపరితృప్తి యొకింత కీర్తియున్. 85
మలకుఁ జిక్కి చిక్కి యని ♦ శంబును గంపలఁబడ్డ యట్టి కా
ములకుఁ బోలె ముందుఁ జనఁ ♦ గాఁ దెర వింతయు లేదు; గెల్చు పు
త్య మదియు నంతయే! కులస ♦ నాతనకీర్తిని నిల్పలేని య
స్వమతులు మాతృభూమిపయిఁ ♦ బాదము మోపి వసింప నర్హులే! 86
అకట! మా సూర్యాన్వ ♦ యప్రభూత నృపాలు రప్రతిహతముగా ♦ నశ్వమేధములు
సలుపుచు బ్రాహ్మణ ♦ సంతర్పణంబుల నొనరింప మిగులఁ బా ♦ వనములైన
స్వర్గంబులందెల్లఁ ♦ దురకమూఁకలు చేరి సలుపరాని యకార్య ♦ ముల నొనర్చెఁ;
గటకటా! నాకుఁ బ ♦ ల్కఁగ నోరురాకుండెఁ; బరదేవతాస్వరూ ♦ పము లటంచుఁ
బసుపుఁ గుంకుము లర్పించి ♦ పాదయుగముఁ గరము భక్తిని సేవించు ♦ గంగగోవు
లను గృపనువీడి వధియింతు ♦ రనుదినంబు; నిదికనుంగొని జీవించి ♦ యేమిఫలము! 87
పలుమాఱు విశ్వసా ♦ భాగ్యంబు దేశకల్యాణంబు నెలకొల్ప ♦ నభిలషించి
మనము చేసిన త్యాగ ♦ మును మనకృషి బూదిఁ బోసినయాజ్యంబు ♦ పోల్కి నయ్యె;
మన నేత్రములమ్రోల ♦ మన మాతృదేశంబు పరుల యధీనమై ♦ ప్రజలు దాస్య
జలరాశిలోన ము♦న్కలుపెట్టుటలు గాంచి యించుకయును సహిం ♦ [illegible];
గటకటా! పూర్వనృపుల ర ♦ క్తములతోడఁ దడిసి మనరక్తములఁ బురి ♦ [illegible]
కీర్తిరాశి మేవాడల ♦ క్ష్మికిని మనకుఁ దీఱినట్టులె యింక ని ♦ దినము [illegible]. 88
। ఉత్తరాయణ పుణ్యము ♦ హూర్తమెంచి యంపసెజ్జఁ బండిన భీష్ము ♦ ననుసరించి
వగచి వరుసగా వటించి మే♦వాడమాత కనుఁగొనలఁ బ్రాణముల నిల్పు ♦ [illegible]
॥ ఇరువదేండ్లు రణమొనర్చి ♦ యెట్టిఫలమునేని మనమెల్ల సాధింప ♦ లేనివార
మకట! భూమికి బరువుచే ♦ సె మనంగ నేల! పరువేల! యభిమాన ♦ మేల! యింక. 89
శా॥ పావిత్ర్యంబున కాటపట్టయిన యా ♦ పంజాబుకో [illegible] యా
కో వెళ్ళన్ దలఁతున్; స్వతంత్రముగ నె ♦ క్కాల్పన్ దగున్ [illegible]:

నావెంటఁ జనుదేరఁ గోరినను స ♦ న్నాహంబుఁ గావించి వా
రో వీరో మఱి యందఱో కదలి రా ♦ రో! యింక మున్నాళ్ళకున్. 91

గీ॥ యవనసంసర్గమును వీడి ♦ యవలి కేగుటే శుభంబని యెంతు; మీ ♦ కెట్లు తోఁచు;
నెమ్మిమెయిఁ దెల్పుఁడిపుడు; మీ ♦ నిర్ణయమును దాల్తు శిరమున మందార ♦ దామ మట్లు" 92

—*) సలుంబ్రా కృష్ణసింహుఁడు ప్రతాపసింహు ననుసరింతు నని నివేదించుకొనుట (*—

మ॥ అని వాక్రుచ్చియు నిల్చినంతట సలుం ♦ బ్రాధీశుఁడున్ లేచి భ
క్తిని హస్తంబులు మోడ్చి "భారతధరి ♦ త్రీ దాస్యనిర్మూలనం
బున దేశోద్ధరణంబునందు హృదయం ♦ బున్ నిల్పి యెంతెంత సే
యను సాధ్యంబగు నంత చేసితివి నీ ♦ వత్యంత దీక్షారతిన్. 93

సీ॥ వేనవేల్ రిపుల నో ♦ ప్పించుపట్టునఁ గర్ణపేయమై వింటి నీ ♦ వీరగర్జఁ;
దలఁ ద్రుంచు బహుళాప ♦ దలు చుట్టినప్పుడు చెవియొగ్గి హుంకార ♦ రవము వింటిఁ;
దిండిలేక తపించు ♦ దినముల, విధిఁ జూచి పెడబొబ్బ వెట్టు చ ♦ ప్పుడుల వింటి;
స్వాతంత్ర్య సమరదీ ♦ క్షకుఁ బూన్చు నీ యుపన్యాసంబులను జెవు ♦ లార వింటిఁ;
గీ॥ గాని కొండంత నొప్పితో ♦ గాసిపడుచుఁ బిడుగు పడినట్లు హృదయముల్ ♦ ప్రీలఁ జేసి
విన్ననై దీనమగు వాక్కు ♦ విని యెఱుంగ; ననలమున వ్రేల్చినట్లు నా ♦ మనసు పొగిలె. 94

గీ॥ నీహృదయపద్మపీఠ ని ♦ ర్వ్యాజ మెక్కి యలరి స్వాతంత్ర్యలక్ష్మి స ♦ హస్రభాను
కాంతులను వెల్గెఁ; దన్మహా ♦ ఖండదీప్తి కడలుకొని ఢిల్లి మొగలుల ♦ కనులు గుట్టె. 95

సీ॥ పురము రాజ్యము మాసి ♦ మూడేండ్లు శ్రీహరిశ్చంద్రుండు పడిన క ♦ ష్టముల నెఱిఁగి
పదునాలు గబ్దముల్ ♦ వనవాసమున రామచంద్రుండు పడిన క ♦ ష్టముల నెఱిఁగి
పదియు మూఁడేండ్లుగాఁ ♦ బాండవుల్ గహనాంతరములలోఁ బడిన క ♦ ష్టముల నెఱిఁగి
యిరువదిమూఁడేడు ♦ లీవి వనులఁ గుటుంబముతోడఁ బడిన క ♦ ష్టముల నెఱిఁగి
గీ॥ తారతమ్యంబుఁ దూఁచిన ♦ వారి యిడుమ లత్యగాధాపదావర్త ♦ మైన నీదు
చరితమున నొక్కపుట కొక్క ♦ చరణమునకు సాటిగావని గొంతెత్తి ♦ చాటనేర్తు! 96

సీ॥ అట్టి చూచిన దోసె ♦ డంతైన లేదు మేవాడరాజ్యము; సైన్య ♦ బలముగూడఁ
జాలనిదే! యుద్ధ ♦ సన్నాహ మల్పంబె! యటులున్న నేఁబది ♦ యైదు లక్ష
లగు కాల్బలము, పది ♦ నైదు లక్షలగు గుఱ్ఱముదండు విస్తార ♦ రాజ్యలక్ష్మి
యేనుంగులు పిరంగు ♦ లెన్నేనిఁ గలుగు విశ్వంభరాధీశుఁ డ ♦ క్బరునృపాలుఁ

గీ॥ దట్టి యుఱ్ఱూఁత లూఁగి తూఁ ♦ గాడిపడఁగఁదాఁకఁగలిగితి; వెన్నిసా ♦ ధనములున్న
నిన్నొకని గెల్వఁజాలక ♦ తన్నుఁగొనెడి ననుచు హాస్యాస్పదంబయ్యె ♦ నతని బ్రదుకు. 97

గీ॥ క్షణము విడక సైన్యము నంపి ♦ రణముసేయ నీపయికి నక్బ రంపించు ♦ నిరతధాటిఁ
బరిషయన్ సేన 'గ్రీసు'పైఁ ♦ బరవలేమ; యవనులు 'జరూసలెమ్ము'పై ♦ నరుగలేమ. 98

శా॥ ఈ విశ్వంభర పుట్టుటల్ మొదలుగా ♦ నిందాఁక నేదేశమం
దేవంశమ్మునవైనఁ గష్టముల నెం ♦ తే నాత్మబంధుల్ వలెన్
భావంబందుఁ దలంచుచున్ వలచుచున్ ♦ స్వాతంత్ర్యమున్ గొల్చిరే!
నీ వొక్కండవు దక్క శాంతినిరతిన్ ♦ నిర్నిద్ర తేజోనిధీ! 99

ఆ॥ ఇట్టి దేశబంధుఁ ♦ డిట్టి శూరోత్తముఁ డిట్టి రాజయోగి ♦ యిట్టి త్యాగి
లేఁడు లేఁడ టంచు ♦ మూఁడులోకంబుల మ్రోఁత లీనెఁ; గురిసెఁ ♦ బూలవాన. 100

సీ॥ అక్బరువిశ్వంభ ♦ రాధీశమౌళిది ధనసేవ; నీయది ♦ దైవసేవ;
యాతని దెల్లప్పు ♦ డాత్మవైభవము; నీయది నిరంతరము నా ♦ త్మావబోధ;
మతని కుండిన దెల్ల ♦ నైహికబలము; నిన్నాశ్రయించిన దెల్ల ♦ నాత్మబలము;
నతని దండఱ కన్ను ♦ లలరించు భోగంబు; నీది జగముమెచ్చు ♦ నిండుత్యాగ;
తే॥ మతఁడు జగము గెలిచె; ♦ నాత్మ గెల్చితివి నీ; వాతఁ డితరజనుల ♦ నాశ్రయించు;
నీవు స్వాశ్రయుఁడవు; ♦ నీకు నాతని కెనలేదు; జగముక్రిందు ♦ మీఁదులయిన. 101

గీ॥ కష్టమే మనపాలిటి ♦ కల్పతరువు; దుఃఖ మెఱుఁగని హృదయముల్ ♦ దుర్బలమ్ము;
లతి పరిమితంబయిన శక్తి ♦ యలరు నరుల కపజయంబులు బలవర్ధ ♦ కౌషధములు. 102

మ॥ ధర సృష్టించిన బ్రహ్మ, ఫాలమున నే ♦ త్రంబుండు శంభుండు, న
ప్పురుషోత్తంసుఁడు శౌరియున్, నరులుగాఁ ♦ బుట్టొంది యేనూఱులా
తరముల్ పోరినఁగాని నీకరణి స్వా ♦ తంత్ర్యంబు నిట్లింత దు
ర్భర నిస్తారతిఁ గొల్వ లేరని వచిం ♦ పన్ నేర్తు వేనోళులన్. 103

గీ॥ శక్తి దాఁపక యాత్మవం ♦ చనము లేక నీయడుగునీడఁ దలఁదాల్చి ♦ నిన్నుఁగొలిచి
త్యాగ మించుక యెఱిఁగితి ♦ నను యశంబు సంతరించితి నర్వ్వాత ♦ చాలకున్న. 104

గీ॥ వాసుదేవుని చరణపూ ♦ జాసుమ మటు నిరత మౌఁదలఁ దాల్తు నీ ♦ నిర్ణయమ్ము;
నీడ మేవాడ నున్న నే ♦ వాడ నున్న క్షణమునినుఁబాసి యుండ నీ ♦ జన్మమందు. 105

క॥ మూన్నాళ్ళ గడువులోనన సన్నాహ మొనర్చి మేము ♦ సంసారములున్
నిన్నుఁ గొలువంగ వత్తు"మటన్న "నటులె చేతు" మనుచు ♦ నంద ఱరుగుచున్, 106

❀ గీ॥ ధన కనక వస్తు వాహన ♦ తతుల నెల్ల బండ్ల నంపి మూన్నాళ్లకు ♦ వచ్చి చేరి,
రాప్రతాపు నానతి నంద ♦ అనుచరులును నశ్వముల నెక్కి కదల నా♦ యత్తమైరి.107

గీ॥ వచ్చి యంకారుపైఁ జేయి ♦ వైచి నిలిచి యాప్రతాపప్రభూత్తంసుఁ ♦ డాగిరీంద్ర
సమతలమునుండి చుట్టుదే ♦ శంబునెల్లఁ గలయఁ గన్గొనెఁ గన్గొ లం ♦ కులుద్రవింప.

❀ పాఠాంతరము.

గీ॥ వాసుదేవుని చరణపూ ♦ జాసుమమటు నిరత మాఁదలఁ దాల్తు నీ ♦ నిర్ణయంబు
నీడ మేవాడనున్న నే ♦ వాడనున్న నేను నీవాఁడ ననువాఁడ ♦ నెపుడుఁగూడ.

క॥ మూన్నాళ్ల గడువులోపల సన్నాహ మొనర్చి మేము ♦ సంసారములన్
నిన్నుఁ గొలువంగ వత్తు మటన్న "నటులె చేయుఁ"డని ధ ♦ రాధిపుఁ డనఁగన్,

గీ॥ ధన కనక వస్తు వాహన ♦ తతుల నెల్ల బండ్లపైఁ దోవపట్టించి ♦ పంపి రాజ
పుత్రవీరులు మఱల నా ♦ బూగిరీంద్రమునకు వచ్చిరి ప్రభుభక్తి ♦ యినుమడింప.

గీ॥ మెఱుఁగు బంగారు పూలుఁబోల్ ♦ కిరణతతుల బాలభానుఁడు ప్రకృతిశో♦భలను బెంప
నలసలుంద్రాధిపతిఁజూచి ♦ యాప్రతాపుఁ"డేకలింగేశునకు మ్రొక్కి ♦ యిప్పుడె వత్తు

గీ॥ అంతలోన మీరందఱ ♦ ననుచరులను బయన మొనరింప నాయత్త ♦ పఱచుఁడనుచుఁ
బలికి గర్భాలయంబులో ♦ పలికిఁజనియె! వగలఁబొగులుచు నాసలుం ♦ ద్రావిభుండు,

సీ॥ వలదన్న సామ్రాజ్య ♦ పట్టాభిషేకంబు నలిపితి భువన మా ♦ శ్చర్య పడఁగ!
బయటికి వెడలుచో ♦ వనిలోన ముండ్లను రాల్ దీసి త్రోవ శు ♦ ద్ధముగఁ జేతు!
"నా హేరియా"వేఁట ♦ కరుదెంచునపుడెల్ల నన్నిసామగ్రు లా ♦ యత్తపఱతు!
శాత్రవు లెవరైన ♦ క్షణమున సకలసైన్యము దీర్చి యనికి సి ♦ ద్ధముగనుంతుఁ!

గీ॥ గాని, గుండెలు బరువెక్కఁ ♦ గా స్వదేశ మట్టె విడనాడిపోవుచో ♦ ననుచరులను
సర్వసన్నాహమునఁబూన్చు ♦ జాలిమాలినట్టి కార్యముచేయు టె ♦ ట్లైన నెఱుఁగ.

మ॥ అదిరా! దేవుని కన్నమిన్న యని భ ♦ క్త్యావేశముల్ బెంచి యి
ర్వదియైదేండ్లుగ దేశమాతకు సప ♦ ర్యల్ చేసి శుష్కించి క
ష్టదశల్ గుందిన వీరవీరునకు దే ♦ శత్యాగముల్ జేయు నుః
ఖదశల్ దెచ్చితె! దుష్టదైవమ! మహో ♦ గ్రం బయ్యె నీచెయ్దముల్!

సీ॥ ఎత్తినచేయి యిం ♦ తేని దింపక రణాగ్రముల శాత్రవుల శీ ♦ ర్షములు తఱిగె!
విశ్వవిశాలమై ♦ విలసిల్లు హృదయంబు స్వాతంత్ర్య లక్ష్మికా ♦ స్థాన మిచ్చె!

సీ॥ విశ్వపావనమైన ♦ వృత్తి వర్తించు గోబ్రాహ్మణులకుఁ దగ్గ ♦ పాటు గలిగె;
ధాతృనిభుల్ మునుల్ ♦ స్థాపించు వర్ణాశ్రమాచారవిధు లడు ♦ గంటిపోయెఁ;
బెట్టని కోటలై ♦ వెలసి నిన్గొల్చు వీరుల పౌరుషము గంగ ♦ గలిసిపోయె;
మంగళలక్ష్మి స ♦ మాసలౌ సాధ్వుల సౌశీల్యగరిమ కా ♦ ర్శ్యంబు నందె;
గీ॥ వేయునేండ్లుగ వ్రేటుపై ♦ వ్రేటుదగిలి చిక్కి సనిదక్కి స్రుక్కి కృ ♦ శించి నాదు
పాలనమున మంచముపట్టి ♦ డీలుపడఁగఁ బాలుపడితివె! తల్లి! మే ♦ వాడలక్ష్మి! 113
సీ॥ మాతృదేశము శుద్ధ ♦ మతిఁ గొల్వఁగాఁ జాలు సుతుఁడును లోకవం ♦ దితుఁడటంచు
భౌతికసుఖము స ♦ ర్వము సన్న్యసించి ధర్మైకవర్తనుఁడనై ♦ యిన్నినాళ్లు
రక్త మేదో మాంస ♦ రాజి నూడ్చుచు నిన్ను నుద్ధరించి కృతకృ ♦ త్యుండ నగుదు
నని కృషి చేసితి; ♦ నక్కట! నాపాపి హస్తము లాభాగ్య ♦ మందలేదు!
గీ॥ పూర్వవైభవమున నీవు ♦ పొదలుచుండ నా కలుషనేత్రములఁ జూడ ♦ లేక పోతి!
నాశ లడుగంటెఁ! బ్రాణంబు♦లవిసిపోయెఁ; బ్రతుకెవృధయయ్యెఁ! దల్లి! మే♦వాడలక్ష్మి!
సీ॥ పసితనమ్మున లేడి ♦ వలె లాఘవమ్మున నద్రుల కెగఁబ్రాకి ♦ నట్టిచోట్లు!
పట్టాభిషేకసం ♦ పద్విభూషితుఁడనై యధికృతి నెఱపిన ♦ యట్టిచోట్లు!
కవచ ఖడ్గము లూని ♦ కదనరంగమున ఘోరారులఁ గడతేర్చి ♦ నట్టిచోట్లు!
నొకఁడనై, శత్రుల ♦ నుడికించి జగ మెన్న నపజయంబు వహించి ♦ నట్టిచోట్లు!
గీ॥ కట్ట బట్టయుఁ దినఁ గూడు ♦ గానకున్న నచలభక్తి నిన్ సేవించి ♦ నట్టిచోట్లు!
హృదయఫలకమ్మునందు ము♦ద్రితములయ్యె; మఱువలేనమ్మ! నను నేను♦మఱచుదాఁక!
గీ॥ వీరు లాత్మీయు లాప్తులు ♦ పృథ్వివరులు బంధువులు నీగిరీంద్ర గ ♦ ర్భముల నొఱుఁగ
బిరికిదొంగనుగా నిన్నుఁ♦దొఱఁగి జాఱ, వ్రాసె నాతల ధాత! మే♦వాడ మాత! 116
గీ॥ తలఁ దఱుగనోపు బహువిప ♦ ద్దశలనైనఁ గాంతి యించుక చెడని నా కన్నుదోయి
నశ్రుకణములు వొడమె; నీ♦యడుగుదోయినమ్మ! ముక్తాభిషేకంబు ♦ నాచరింతు. 117
శా॥ నేనే గాక మఱొక్క ధీరుఁ డెవఁడే ♦ నిన్ నిన్ను సేవింప నెం
తేనిన్ బూనిన, వాని పుణ్యమున నే ♦ నిన్ దల్లి! మేవాడ ల
క్ష్మీ! నిత్యోత్సవ నిత్య మంగళ జయ ♦ శ్రీ నిత్య సౌభాగ్య రే
ఖా నిత్యప్రభ లెల్ల నీకుఁ గలుగున్ ♦ గాకంచుఁ గాంక్షించెదన్. 118
సీ॥ హారావళీశైల ♦ మనుపమస్వాతంత్ర్య వీరదుందుభుల శ ♦ బ్దించుఁ గాక;
గట్టులు పుట్టలు ♦ గుహలు స్వధర్మతత్పరుల యశంబు మా ♦ ర్పలుకుఁగాక;

మేవాడరాజ్యల ♦ క్ష్మీపరాక్రమ మెల్లవేళల భువిఁ దాఁడ ♦ వించుఁగాక;
త్యాగైకధనుల స ♦ త్యస్వరూపులచే రహించి నీకడుపు ఫ ♦ లించుఁగాక;
॥ భానుకులగౌరవంబు ని ♦ ల్పంగ నోడి త్యాగమునఁ గుంటువడి నీప ♦ దములఁ గొలుచు
పున్నెములులేకదూరభూ ♦ ములకు నేగు మమ్ము మాపేళ్ళు లోకంబు ♦ మఱచుఁగాక." 119
॥ అనుచు భక్తినిజూపి వం ♦ దన మొనర్చి మఱువఁజాలక చేరెడు ♦ మట్టి దీసి
కనుల నద్ది రుమాలునఁ ♦ గట్టి యూర్చి యాప్రతాపుఁ 'డంకారు'పై ♦ నధివసించె. 120

—*) పర్షియా ప్రయాణము (*—

క॥ ఆరీతి నెల్లవారలు చేరెడు చేరెడుగ మట్టి ♦ చేకొని తలలన్
జేరిచి మ్రొక్కుచుఁ బయనం బారంభించిరి ప్రతాపుఁ ♦ డందఱ నడుపన్. 121
సీ॥ అత్మదేశంబు విడనాడ ♦ నడరు పోడిమి గుండె బరువెక్క; నెలుఁగు డ ♦ గ్గుత్తిక వడ;
నచలరంగంబు వదలి వా ♦ యవ్యదిశకుఁ దరలి రందఱు మానము ♦ ద్రలు వహించి. 122
॥ ఒకరినొక్కరు పల్కరిం ♦ పకయె ప్రోవఁ బ్రకృతిసౌందర్యమింత చూ ♦ డకయె యశ్రు
ధారలన్ దోఁగి దైన్యము ♦ ద్రలనుదూఁగి వార లరిగిరి గిరిపాలి ♦ మేరఁ జేర. 123

—*) భామాసాహిమంత్రి మేవాడకు వచ్చుట (*—

॥ ముడుతలువడ్డ మో ♦ మునఁ బట్టెవర్ధనం బఱుత జందెంబు బ్రా ♦ హ్మణతఁ దెలుప,
నిండార నెరసి పం ♦ డిన శిరోజమ్ములు కమియ మాఁగిన వయో ♦ గరిమఁ దెలుప,
వ్రాలిన బొమల వె ♦ ల్వడు వాఁడి నునుఁజూపు లెసిరి డొందముఁజొచ్చు ♦ పదను దెలుప,
నధరంబుపై నంటి ♦ యంటని చిఱునవ్వు తొలకని నిత్యసం ♦ తుష్టిఁ దెలుప,

---

❀ Unable to stem the torrent, he had formed a resolution worthy of his character, he determined to abandon Mewar and the blood stained Chittoor (no longer the stay of his race) and to lead his Sesodias to the Indus, plant "the crimson banner" on the insular capital of the Sodgi, and leave a desert between him and his inexorable foe. With his family and all that was yet noble in Mewar, his chiefs and vassals, a firm and intrepid band, who preferred exile to degradation, he descended the Arawulli and had reached the confines of the desert, when an incident occured which made him change his measures, and still remain a dweller in the land of his fore-fathers. If the historic annals of Mewar record acts of unexampled severity, they are not without instances of unparalleled devotion. "Annals of Mewar."

గీ॥ బుజమునను భైరవాసము ♦ మొగమునందు బ్రహ్మవర్చస ముదితమై ♦ పరిఘవిల్ల
❀ నుక్కుఁదునుకఁబోలినయశ్వ♦మెక్కియుక్క శాంతమూర్తి బ్రాహ్మణుఁడుసా♦క్షాత్కరించె.

సీ॥ ఆగుంపునకు నెల్ల ♦ నగ్రభాగమున వర్తించు ప్రతాపేందు ♦ దెసను జూచి
యావృద్ధభూసురుం ♦ డశ్వంబు నిలిసి "యోవీరపుంగవ! నేను ♦ దూరదేశ
మందుండి వచ్చితి ♦ నయ్య! యేకొండలయందుఁ బ్రతాపేంద్రుఁ ♦ డధివసించు!
నెఱుఁగుదురే కద! ♦ యెయ్యది త్రోవ! నా కెఱిఁగింతురె కృప వ♦హించి" యనిన
గీ॥ నాత్మదేశంబు విడువఁ గొం♦డంత వగపు దోఁపఁ దలయెత్తి కరుగు ప్ర♦తాపదేవుఁ
డామహీదేవు దివ్యవా♦క్యమ్ములపుడు విని వినక తనత్రోవను ♦ జనుచునుండె. 125

శా॥ "ఏమయ్యా! దయయుంచి యిట్లు కనుఁగొ♦మ్మా! వృద్ధుఁడన్; దూరపున్
సీమల్ దాఁటుచుఁ బెక్కు కష్టముల గా♦సిన్ బొంది నే వచ్చితిన్;
భూమీశుండు ప్రతాపుఁ డీగిరుల నెం♦దున్ గాపురం బుండు! నెం
దే మీ రాతనిఁ జూచియున్న సెలవిం♦డీ"ట్లంచు బ్రార్థించినన్, 126

క॥ కనులెత్తి రాజమణి విప్రుని వదనముఁ గాంచి యశ్వ ♦ ము నిలుపుచు "నో
యనఘా! మీరెవ! రెందులఁ జనుదెంచితి"రన ద్విజన్మ ♦ సత్తముఁ డంతన్, 127

సీ॥ "పరిషియానుండి నే ♦ వత్తు; భామాసాహి నాపే"రనినఁ దత్క్ష ♦ ణమ ప్రతాపుఁ
డాస్యంబు వికసింప ♦ నశ్వంబు డిగి భక్తితాత్పర్య విహితప్ర ♦ దక్షిణంబుఁ
జేయుచు నల్లనఁ ♦ జేతులు జోడించి "నిరతంబు నీపాద ♦ నీరజములు
భజియించు నీదు సే♦వకుఁడు రాణాప్రతాపుఁడు మ్రొక్కుచుండె నీ ♦ యడుగుదోయి"
గీ॥ నని నిలువ నంద అనుచరు ♦ లబ్బురమున నశ్వములనుండి దిగిరి; ధ ♦ రామహోత్త
ముఁడు తురంగము డిగ్గి య♦ప్పుడమితేనిఁ గౌఁగిటను జేర్చి హర్షాబ్ధిఁ♦దోఁగి నిలిచి, 128

శా॥ "నా విశ్వోన్నత దివ్యకల్పతరువున్ ♦ నా వజ్రకోటీరమున్
నా విస్తార మనోంబుజాతతరణిన్ ♦ నా కీర్తినిక్షేపమున్
నా వేల్పున్ మణి నాదు రాజధనమున్ ♦ నా స్వామి దర్శించి నా
సేవన్ గూర్పఁగ వచ్చినాఁడఁ; గృప వీ♦క్షింపఁగదే! భృత్యునిన్. 129

❀ The minister of Pratap whose ancestors had for ages held the office placed at his prince's disposal, their accumulated wealth, which with other resources, is stated to have been equivalent to the maintenance of twenty five thousand men for twelve years.

"Annals of Mewar."

॥ పరిశుభ్రతర సుధాసాగర వీచిక లట్లు నీదు ♦ ఘనకీర్తికళల్
మెఱసె దెసల; నీయంతటి పరమోత్తమధర్మవీర ♦ వరుఁ డుండెమనే! 130

॥ స్తిమితమై తుదల వి ♦ చ్చి యుదార గంభీరకాంతు లీను వెడంద ♦ కనులతోడఁ;
బరువంపు బుగ్గల ♦ పైన రెక్కొను మీసల వెలుంగు మోము వా ♦ లకముతోడ;
వీరమహాలక్ష్మి ♦ విహరించు దగ్గమై విరిసిన బలితంపు ♦ టురముతోడఁ;
దలయెత్తు వాఁడి కుం ♦ తముఁ గేల నూఁది ధీరత యుట్టిపడ నిల్చు ♦ రాణతోడ;
॥ నొదలఁ దురాయి, వీరతే ♦ జోదురీక్షు వదనమునఁ గుంకుమపుబొట్టు ♦ వజ్రవర్మ
మొడల వెలుగొంద నలరు నీ ♦ పొడవుఁ గంటి; నెంత కళ గల తండ్రివో ♦ యీ! ప్రతాప!

॥ సత్త్వబుద్ధిని రిపు ♦ షడ్వర్గము నెదిర్చి గెల్చినావు; వరులను ♦ గూల్చినావు!
తులలేని దేశభ ♦ క్తులయందు మేటివై హెచ్చినావు; యశంబుఁ ♦ దెచ్చినాఁడ!
విరువదేండ్లుగఁ బైన ♦ నొఱగు నాపదలెల్ల నోర్చినావు; జయింప ♦ నేర్చినావు!
కులసనాతనధర్మ ♦ ములను సుస్థిరము గావించినావు; ప్రబోధ ♦ మెంచినాఁడ!
॥ వొక్క—పరి నిన్నుఁ గననెంచి ♦ యుంటి; నిదియె తరుణ మనుకొంటి; నీదివ్య ♦ ధవళయశము
నెంచుకొనుచుంటి; నితరుల ♦ కిది యలభ్యమంటి; నూతేండ్లు నీకు దీ ♦ ర్ఘాయు వంటి"

॥ అని యాశీర్వాద మొనర్చిన విప్రోత్తముని జూచి ♦ నృపగురుఁడును "దే
వునియట్లు చేరవచ్చిన నినుఁ గని ధన్యుండ నైతి ♦ నే నియ్యెడలన్. 133

॥ మును చాణక్యయుగంధరప్రముఖులన్ ♦ బోలెన్ మహానీతివి
ద్యను మేవాడనృపాళికిన్ గఱపి రా ♦ జ్యం బూర్జితంబై వినూ
తన కల్యాణ జయోదయాదికము లం ♦ దన్ జేసి మాభక్తి కె
ప్పుడు పాత్రమ్మగు నీదు దివ్యచరణం ♦ బుల్ గంటి నీనాఁటికిన్. 134

॥ భవదత్యుత్తమనామ మెల్లపుడు మే ♦ వాడ్దేశమం దెల్ల గౌ
రవధామంబయి యొప్పుఁ; గట్టకడ కు ♦ గ్రామంబులందున్ బ్రజా
నివహాం బద్దమ కేయి మాటవరుసన్ ♦ నీపేరు విన్నంత భ
క్తివిరాజిల్ల నమస్కృతుల్ సలిపి నిన్ ♦ గీర్తింతు రోసద్గురూ! 135

॥ పరిషియా కేగుదెంచి నీ ♦ చరణపూజ సలుపవలెనంచు నెన్నిమా ♦ ఱులో తలఁచితి;
నిమిష మూపిరి వోని యు ♦ ద్ధముల మునిఁగి కాలు గదలింపలేక యీ ♦ లీల నుంటి"
॥ అనుచు వచియించినంత హ ♦ ర్షాంబురాశిఁ దేలి భూదేవమణియు "నో ♦ దేవ! నేను
నిట్లె యనుకొని యనుకొని ♦ యెట్లొ నేఁడు కాలు గదలించుకొనుచు రాఁ ♦ గలిగినాఁడ

గీ॥ అనయ మేఁ గొల్చు పూర్వమ ♦ హామహీంద్ర శుభ తపః ఫలమును నిన్నుఁ♦జూచుకతన
జన్మ చరితార్థమయ్యె; నె♦చ్చటికి నేఁటి పయన మోయన్న!”యనఁ బ్రతా♦పప్రభుండు;

గీ॥ “స్వామి! నినుఁబూజచేసి పం ♦ జాబుకవల నే స్వతంత్రరాజ్యము నిల్ప ♦ నిటువెడలితి;
వెదుకఁబోయినతీవయే ♦ యెదురుపడియె ననఁగ, నిందె నీదివ్యద ♦ ర్శనము గలిగె. 139

గీ॥ మేరువును బెల్లగించి కో ♦ టీర మిడుమ నుదయపురలక్ష్మికని లోక ♦ మురలఁదాఁకి
యిరువదేండ్లు పోరితి; నా య♦దృష్ట మెల్లఁజెడియెనీవిధమున; నేమి ♦ చేయువాఁడ.”140

—*) భామాసాహి ప్రతాపసింహునకు ధర్మోపదేశంబు చేయుట (*—

సీ॥ అని దైన్య మడరఁ బ♦ల్కినను భామాసాహి విని విన్నవోయి యా ♦ ననము వంచి
“శ్రీహరీ! నాదుర ♦ దృష్ట మేమందు! నీవలన నింతటి వేఁడి ♦ పలుకు వింటి;
నీవార్త విని వ్రీల ♦ దే! హృదయము శిలాఫలకమో! లోహమో! ♦ వజ్రమొక్కొ!
నూఱామడలదూర ♦ మీరీతి వచ్చు నుత్సాహమ్ము సుడిసి వి ♦ ధ్వస్తమయ్యె;

గీ॥ నకట! నామేనఁ గొనియూపి ♦ రాడుచుండఁ బరమపుణ్యస్వరూప మే ♦ వాడలక్ష్మి
వైభవప్రాభవాంకంబు ♦ భానుకులము చెడిన నోర్తునె! విధిప్రాలు♦తుడుతుఁగాఁక. 141

మ॥ అకటా! యుత్తమభారతీయుఁడవు ఘో ♦ రాపత్సమూహంబు నిం
చుక లెక్కింపని విశ్వవీరుఁడవటం ♦ చున్ నిన్ను లోకప్రజా
నికరం బెప్పుడు సంస్తుతుల్ సలుపఁగా, ♦ నీవే స్వకృత్యంబు నూఁ
దక పోనాడిన ధర్మ మెట్లు కొమరొం ♦ దన్ నేర్చు లోకమ్మునన్! 142

గీ॥ సడి యెఱుంగని కర్మవీ ♦ రుఁడవు నీవు; నీకు జయమైన నదియు లో ♦ కైకజయము;
నపజయంబైన నదియు దే ♦ శాపజయమునై ప్రపంచాపజయమునౌ ♦ ననఁగవలయు.

గీ॥ పెక్కువేల్ మైళ్ళపై నున్న ♦ విందు నెపుడు నీదుపరిపాలనముఁగూర్చి ♦ నీయఖండ
కదనదీక్షనుగూర్చి త్యా ♦ గంబుఁగూర్చి సాహసముఁగూర్చి కర్ణర ♦ సాయనముగ. 144

సీ॥ మాపూర్వు లెప్పుడు ♦ మీపూర్వనరపాలవరుల చెంగట ♦ మంత్రులగుచు
వెలలేనిభక్తితోఁ ♦ గొలిచిరి; నిరుపమత్యాగశీలుఁడు చండ ♦ ధరణిపతి ప్ర
ధానప్రధానిప ♦ దము నొందు పిదప రెండవ మూఁడవ ప్రధాను ♦ లవుచు నాదు
పితరులు నేను సే ♦ వించుచుంటిమి; నల్వదేండ్లయ్యెఁ బరిషియా ♦ కేగి నేను;

గీ॥ పరమ ధార్మికులైన మే ♦ వాడనృపుల నెమ్మది స్మరింపకయె యీ ది ♦ నమ్ముదాఁక
దేవ! పిడికెడాహారము ♦ దిని యెఱుఁగము; నాశరీరంబె మీదిప్రా ♦ ణంబె మీది.145

మ॥ వితతప్రేమను నేను గొల్చెదు మహీ ♦ భృద్వంశము దిట్టి గ
ర్వితశౌర్యాఢ్యుని నిన్నుఁ బోలిన మహా ♦ వీరుండు జన్మించెనం
చతిహర్షమ్మున మండువేసవి నుద ♦ గ్రాయాసభారంబు నో
ర్చితి; దూర మ్మిటు లేగుదెంచితి; భవ ♦ చ్ఛ్రీపాదముల్ గొల్చితిన్. 146

క॥ కడు వృద్ధుఁడ; మేవాడ్ భక్తుఁడ; సచివుఁడ; భూమిసురుఁడఁ; ♦ దోఁచిన మాటల్
నుడివెద; విని నీ తోఁచిన వడువున మెలఁగంగవచ్చు ♦ వలదనను నృపా! 147

సీ॥ మేవాడ విడిచి యిం ♦ కేవాడలకునైనఁ బరువెత్తి పోవుట ♦ భావ్య మగునె!
పాదరసమువోలెఁ ♦ బరిపరివిధములఁ జాఱిపోయిన దాన ♦ ఫలము గలదె!
నిలువుము; ధైర్యంబు ♦ నిలుపుము; నీ పరిస్థితులెల్లఁ జక్క యో ♦ జించుకొనుము!
ఆత్ర మేటికి? శాంతి ♦ నందుము; నిన్నుండి నీవెప్డు దూరంబు ♦ పోవలేవు!
గీ॥ చక్రవాళాచలము దాఁటి ♦ చనినఁగాని వనధిసప్తకమున మునిం ♦ గినను గాని
కడ కెచటికేగినను బ్రతా ♦ పుఁడవుగాక మాఱి మఱియొక్కరుఁడవగు ♦ మార్గ్రి గలదె! 148

గీ॥ చనదు కృషి నిరసింపఁగా ♦ సాధకునకు; నదియ యన్నిఁట నరుని యో ♦ గ్యతను బెంచుఁ;
గృషిని రోయు వానికిఁ జోటు ♦ క్షితిని లేదు; వసుధ కెల్ల శుభం బట్టి ♦ వాని పోక. 149

గీ॥ అలజడిని మున్గినపుడె స ♦ త్యము జయించు; నపజయంబుల నది పెంచు ♦ నాత్మశక్తి;
యనుపమత్యాగమును సత్య ♦ మాప్తమిత్రులండ్రుః స్వాతంత్ర్యతత్త్వజ్ఞ ♦ లైనబుధులు. 150

గీ॥ అఖిలదిశలందు నాపద ♦ లలముకొనుచు దిక్కుదోఁపని విషమ సం ♦ దిగ్ధదశల
ధైర్యమును జిక్కఁబట్టక ♦ తలఁగె దేని నీబలము చాల దనియె నే ♦ నిర్ణయింతు. 151

గీ॥ ప్రాణమున కెక్కుడైన మే ♦ వాడ వీడి వెడలిపోఁగాదు; పోఁగాదు; ♦ వినుఁడు నాదు
ప్రార్థనము; కాదు కూడద ♦ టంచుఁ బోవఁదలఁతు వేనియుఁ బోనీక ♦ నిలువరింతు. 152

ఉ॥ పూవులు రాలె; నాకులును ♦ బోయెను; ముండ్లును మ్రోడు నిల్చె; నీ
వీవిధిఁ గేతకిన్ విడువ ♦ కేటికిఁ జుట్టె"! దనన్ "వసంత ల
క్ష్మీవిభవంబు సోఁకినఁ జి ♦ గిర్చి తరుల్ కుసుమించునన్న యా
శావిసరంబుచే నిలుతు" ♦ నంచు వచించుఁ గుమారభృంగమున్." 153

క॥ అని వచియింపఁ బ్రతాపుని కనులను ముత్తెంపు టశ్రు ♦ కణములు జాల్వా
రిన విప్రసచివుఁ గని "యేమని నీవాత్సల్యగరిమ ♦ నభినందింతున్. 154

చ॥ పరిమితశక్తుఁ డొకెఁడ వి ♦ పర్యయవేళ స్వధర్మ మార్గమున్
దొలఁగునయేని వత్సలతఁ ♦ దోఁచి మహాపురుషాకృతిన్ బరా

త్వరుఁడు ప్రబోధ మిచ్చుచు న ♦ పాయముఁ గాచి పథంబుఁ జూఁపునం
చెలుఁగుదు మిమ్మువంటి విబు ♦ ధేంద్రుల మూలమునన్ గురూత్తమా! 155

గీ॥ స్వామి! నాపైనఁ బరమవా ♦ త్సల్యవశత నింతదూరము వేంచేసి ♦ యిటు లపార
పురుషకారము నేర్పు న ♦ మూల్యహితము దైవ నిర్మాల్యమటు శిర♦సా వహింతు. 156

గీ॥ అఖలభువనావనంబు నీ ♦ యమృతగీతి నాహృదయతంత్రిలను మీటి ♦ నను గఱంచె;
హరగురు పదంబులటు నీప ♦ దాంబుజమ్ము లనఘ! యనవరతమ్ము సే♦ వ్యములునాకు.

సీ॥ అభిలషించినరీతి ♦ నాజ్ఞ సేయుచు దేవ! పనిగొను"మని వచిం ♦ పంగ, విప్ర
సత్తముండును "క్షణ ♦ క్షణ మమూల్యం బిప్డు; కాలంబు వృథసేయ ♦ గాదు మనకుఁ;
జర్చింపఁ దగిన వి ♦ షయము కొంచెమె; నిమేషము మాటలాడినఁ ♦ జాలు! ప్రకృత
మనుసరింతము! లేదు ♦ వ్యవధి; జా గేటికి! రమ్మల్ల నింబవృ ♦ క్షమ్ము దరికి;

గీ॥ మఱచి తింకొకమాట నీ ♦ మంత్రివాళి యనుభవజ్ఞుండు; స్వామిభ ♦ క్తాగ్రగణ్యుఁ;
డల సలుంబ్రాధిపతిఁ బిల్వు; ♦ మాయనఘుఁడు లేని మంత్రాంగ మదిపూలు ♦ లేనిపూజ."

మ॥ అని బోధింపఁ బ్రతాపసింహుఁడు సలుం ♦ బ్రాధీశ్వరున్ హెచ్చరిం
చిన నాథన్యుఁడు చేరఁగా నరిగి "మీ ♦ శ్రీపాదరాజీవద
ర్శనమున్ జేసెడి యీవిధేయుఁడె సలుం ♦ బ్రాకృష్ణసింహుం'' డటం
చని సాష్టాంగనమస్కృతుల్ సలుప, న ♦ య్యాచార్యుఁడున్ బ్రీతుఁడై; 159

—*) భామాసాహి-ప్రతాపసింహునకు రాజనీతి నుపదేశించుట. (*—

॥ లెమ్మనెఁ; జని మువ్వురు వృక్షమ్ముదరిన్ జేరి; రధిక ♦ సంతోషము చి
త్తమ్మున వెలయఁగ నృపు నాస్యమ్మును గని "యవధరింపు ♦ మవధానముతో. 160

॥ స్వామ్యమాత్య సుహృత్కోశ ♦ సైన్య దుర్గరాష్ట్రములు ననునివి యేడు ♦ ప్రకృతులంద్రు;
ప్రకృతిబల మున్న నేకాని ♦ పార్థివునకు నించుకేనియు నాస్తిక్య ♦ మొసగఁబోదు. 161

॥ ఇన్నిఁటను నెన్నియున్నవో ♦ యొంచిచూత; ముత్తమకులీనతయు మహో ♦ దాత్తవీర
వర్తనము సత్యసంధత ♦ వఱలు నీకు రాజరాజుగ నుండ న ♦ ర్హతయు కలదు. 162

॥ సువిశాలస్థిరబుద్ధియై యనుభవ ♦ జ్ఞుండై కడున్ స్వామిభ
క్తివికాసస్ఫురితుండునౌ నృపతినీ ♦ తిజ్ఞుండు నుత్సాహియై
భవుఁడే మంత్రిగ నుండ నర్హుఁడు? సలుం ♦ బ్రాకృష్ణసింహేంద్రువం
టి విశేషజ్ఞు గడింపఁగా నగునె! మం ♦ త్రిత్వంబు సంధింపఁగన్. 163

॥ బలవంతుం డనురాగవంతుఁడును శో ♦ భావంతుఁడుఁ వాహిక
బలవంతుండును ద్యాగవంతుఁడగు శు ♦ భ్రస్వాంతుఁడౌ ధీరుని
దలపఁ బోలు సుహృద్వరుండని! కిరా ♦ తస్వామి నీభీమచాం
దలఘుస్వాంతుఁడు, వాని మించిన వయ ♦ స్యశ్రేష్ఠుఁడే లేఁడు [illegible]. 164

। ధన-చమూ-దుర్గ-రాష్ట్రసం ♦ తతుల లోనఁ బ్రథమమే యగ్రగణ్యమై ♦ [illegible]
నది ప్రపంచైక సార స ♦ ర్వాత్మకంబు; దానిఁబట్టి తక్కిన మూఁడు ♦ [illegible] 165

॥ ద్రవ్యబలము గలుగఁ ♦ దనరు సైన్యబలంబు; ధన-చమూ బలములు ♦ [illegible]
రాష్ట్రబలము లలరు; ♦ ద్రవ్య మన్నిఁట మేటి; యదియ [illegible] ♦ [illegible] 166

॥ ఆశ్ర-యాసన-విగ్రహ- ♦ యాన-భేద-సంధులను నాఱు షడ్గుణ ♦ [illegible]
రెపు డెటులు వీని నడపు కీ ♦ లెఱిఁగినట్టి ధాత్రిపతి యన్నిఁ [illegible] ♦ [illegible] 167

॥ అవసరమైన శక్తిత్ర ♦ యమ్ములోన నతులితోత్సాహశక్తి [illegible] ♦ [illegible]
మంత్రశక్తిఁ బ్రయోగించు ♦ మాటలేదు; మఱియుఁ బ్రభుశక్తి మొద [illegible] ♦ [illegible]

సీ॥ స్థిరతర ధైర్యోప ♦ జీవివై, జంకక, వెనుదీక, తగ్గక, ♦ [illegible]
కష్టంబులకును జ ♦ క్కక, ప్రపంచోన్నత ప్రబలవిరోధితోఁ ♦ [illegible]
సంగ్రామ మిన్నేండ్లు ♦ సాగించి యుంటివి; నిన్నెఱుంగని వారు ♦ [illegible]
భవ దుదార యశంబు ♦ వర్ణించెదరు; కాని కోశ-సైన్యబలముల్ ♦ [illegible]
గీ॥ సన్నికల్పంబు లని చేసి ♦ యేమిలాభ! మెటు జయము గల్గు [illegible] ♦ [illegible]
నిరవ దేండ్లుగ నాకాల ♦ మిట్లె వృథగఁ జెల్లెనని మాత్ర మిపుడు [illegible] ♦ [illegible] 16[illegible]

ఆ॥ అదియు నాత్మశిక్ష ♦ కై చెల్లె ననుకొను; మింక నిట్లె కాల ♦ [illegible]
దేశ ముద్ధరింపఁ ♦ దివురు; మొండొకమాట వినుతు; వలవ [illegible] ♦ [illegible] 1[illegible]

మ॥ పరమప్రీతిని దేశమాతృపద సే ♦ వాభాగ్యముఁ గోరి నా
సరసన్ గల్గు ధనంబు నీదు చరణా ♦ బ్జాతంబు లందుంతు; న
బర మొప్పారఁ బరిగ్రహింపఁదగు; మే ♦ వాడ్ దేశముఁ [illegible]
క్చరు సాధించి యపూర్వ వైభవమునన్ ♦ వర్ధిల్లు రాజోత్తమా! 1[illegible]

క॥ నెనరుంచి నాదు ప్రార్థన విని దేశము నోము'మనుచు ♦ [illegible]
తనిఁ గని జనపతి "నీపంపును సలుపుదుఁగాక; త్రోసి ♦ పుత్రిక [illegible]

మ॥ అనఘా! జేనెదు నేర మేనియును రా ♦ జ్యం [illegible]
ధనముల్ దొల్తటినుండి లేకయ దరి ♦ ద్రత్వంబునన్ [illegible]

యనె లోకమ్మునఁ బుట్టు వొందిన యభా ♦ గ్యచ్ఛత్రసంపన్ను, నన్
ధనికున్ జేసి కృతార్థుఁ జేయఁ గరుణన్ ♦ దైవంబవై తోఁచితే! 1

చ॥ ధనము నొసంగి, వస్త్రసము ♦ దాయ మొసంగి, యనర్ఘరత్నమం
డనము లొసంగి, బ్రాహ్మణుల ♦ నా రవివంశజులెల్లఁ దొల్లి య
ర్చన మొనరించుచుండ్రు; రది ♦ సవ్యము; భూసురమౌళివైన నీ
ధన మిపు డేను చేకొనుట ♦ ధర్మము గాదని తోఁచె నామదిన్." 1

క॥ అని జంకుచు సంకోచించిన భామాసాహి "మిమ్ము ♦ సేవించి గడిం
చిన ధన మీతఱి మీకప్పన మొనరించుటయ పరమ ♦ భాగ్యము నాకున్. 1

క॥ మేవాడదేశ ధనమే మావాడల నుండు; దాని ♦ మాతృపద శ్రీ
సేవావిధి కర్పింపని జీవన మేమిటికి! వట్టి ♦ సిరి యేమిటికిన్! 1

క॥ మనసార నిత్తుఁ జేకొను; వినుము కలిగినపుడు మఱల ♦ వృద్ధియు మూలం
బు నొసంగుము కొనెదను; వలదనకుము; నామాట చూడు; ♦ మగును శుభంబుల్

మ॥ తడవున్ జేయక బోయపాళెమునకున్ ♦ ద్రవ్యంబు నంపింతు! న
క్కడకున్ మీరును బోయి యాశబరలో ♦ కస్వామి దర్శించి మొ
క్కడుగా సేనలఁ జేర్చుకొం; డిచట నా ♦ కున్ నిల్వఁగాఁ దీర; ది
ప్పుడె నేఁ బోవుదు"నంచు లేచి తురగం ♦ బున్ డాసి పైనెక్కుచున్, 1

—*) భామాసాహి రాజపుత్రులకు దేశభక్తి నెఱింగించి పురికొలుపుట. (*—

సీ॥ "సిరికిఁ దానకమైన ♦ చిత్తూరు పురలక్ష్మి యనదయై పాడఱి ♦ వనట మునుఁగ,
నుర్వియంతయు మెచ్చు ♦ నుదయపురవిభూతి బూదిపాలగు హోమ ♦ ముగఁ జెడంగ
గోటల కన్నిఁట ♦ మేటి 'కుంభల్‌మియర్' యవనుల చేఁబడి ♦ నవసిపోవఁ,
బావనోన్నతమేఘ ♦ భవనంబు తురకఱుక్కల గాద్పులు సోఁకి ♦ కీడువడఁగ,
తే॥ నష్టహారావళీపర్వ ♦ తాంతరముల నిరువదేండ్లని చేయు పెం ♦ పెల్లఁ బొలియఁ,
గడుపుఁగూటికై వంశవి ♦ క్రమము మఱచి వెడలుచున్నారె! మేవాడ ♦ వీరులార! 1

సీ॥ శార్దూలరాజభు ♦ జాపీఠి స్వారి చేయఁగఁజాలు ఝూలాభ ♦ టాళు లుండ,
బాలురై రిపుసమ ♦ వర్తులై ఖండించు ప్రబలచొండావన్న ♦ పాలు రుండ,
విమతరాడ్గర్భని ♦ ర్భేదకప్రౌఢి దీపించు రాఠోడ్కుల ♦ వీరు లుండ,
మున్జగంబులనైన ♦ ముంజేతఁ బోఁద్రోయఁ గలిగిన చోహాణ ♦ బలములుండ,

గీ॥ మాపరితాపుఁడు బ్రదికి సే♦మమున నుండఁ గృష్ణసింహు నొడల నూపి♦కెరఁగియుండఁ,
కులసనాతనవీర్యంబుఁ ♦ గుంటఁ బెట్టి పాఱుచున్నారె! మేవాడ ♦ వీరులార! 179

సీ॥ రాజ్యంబు పోయినఁ, ♦ బ్రాభవం బూడిన, సకల భాగ్యంబులు ♦ సన్నమైన
బలమెల్లఁ జెడినఁ, గో ♦ టలు పోయినను, సారె కపజయంబులు క్రమ్మ♦యడ లొదవిన,
గడ్డి యాహారమ్ము ♦ గాఁ జెట్లనీడలు నెలవుగా మృగములె ♦ స్నేహితులుగ
నిల్లాలి నెడఁబాసి ♦ పిల్లల విడనాడి కట్టుగుడ్డలు లేక ♦ గాసి పడియు

గీ॥ విడక స్వాతంత్ర్యమును గొల్చు ♦ వీరుల నెడి యశముఁ బోఁద్రోసి యాభిజా♦త్యంబు రోసి
కటకటా! దేశ మరుల క ♦ గ్గంబు చేసి విడుచుచున్నారె! మేవాడ ♦ వీరులార! 180

సీ॥ తెఱవల విమలపా ♦ తివ్రత్యమహిమంబు సన్నగిల్లినఁ గనుల్ ♦ చల్లనయెనో!
సకలదిగ్దేశ రా ♦ జన్యపరితాపాగ్ని చల్లార హృదయముల్ ♦ శాంతిఁ గనెనో!
భరతఖండమున గో ♦ వధలు సాఁగినఁ జూచి యంతరాత్మకు సౌఖ్య ♦ మలవడియెనో!
దాస్యాంధకారంబు ♦ దశదిశల్ గవియ దేహముల నాప్యాయనం ♦ బలముకొనెనో!

గీ॥ కనులు తిరిగెనో! బాహువి♦క్రాంతి చెడెనో! బుద్ధి తఱిఁగెనో! చెడువేళ♦ముసురుకొనెనో!
కానిచో మాతృదేశంబు ♦ మాని పోవు వెఱ్ఱి యెటు గల్గె మేవాడ ♦ వీరులార! 181

సీ॥ యవనగజేంద్రసిం ♦ హఖ్యాతిఁ గాంచిన బప్పరాయనిఁ గన్న ♦ భవ్యమాత!
జీవితం బరికోటిఁ ♦ జెండ నర్పించు హమీరసింహుని గన్న ♦ మేటితల్లి!
భానువంశక్షమా ♦ పతిమౌళి యన నొప్పు సమరసింహుని గన్న ♦ చల్లనమ్మ!
యతిదీక్షతో మొగల్ ♦ యాగముఁ దీర్చు సంగ్రామసింహునిఁ గన్న ♦ రాజజనని!

గీ॥ యందఱను మిమ్ముఁ బెంచిన ♦ యసమధాత్రి! తల్లి దండ్రియు గురువునై ♦ తనరుసీమ!
యకటకట! స్వర్గమునకన్న ♦ నధికమైన మాతృదేశంబు విడరాదు ♦ మఱలరయ్య! 182

సీ॥ కడుపుకక్కుఱితి కీ ♦ గతిఁ జేయఁగారాదు; తినినఁ దినకయున్నఁ ♦ జనును గాల;
మక్కటా! ప్రాణంబు ♦ లంత తీపైయున్నె! పిఱికి పందలటన్న ♦ పేరు రాదె!
బవరం బనిన నొడల్ ♦ వడఁకెనే మీకు! భార్యాపుత్రులం దంత ♦ యాస తగునె!
చిరకాల మపకీర్తి ♦ చేరదే! హృదయాభిమానధనం బెల్ల ♦ మాసి పోదె!

గీ॥ తగదు పయనింప! వెనుకకుఁ ♦ దరలరయ్య! బలముఁ గొనరయ్య! కోటలు♦గెలువరయ్య!
యరుగవలె నాకు సెలవియ్య ♦ రయ్య;" యనుచు నశ్వమును ద్రిప్పి వెనుకకు ♦ నరుగఁ
దొడఁగె. 183

గీ॥ విరిసి విరితేనె వాఁక జొ ♦ బ్బిలినయట్లు, వీరరసము పొంగి పొరల ♦ వీరులెల్ల
వెడలిపోవుచునున్న యా ♦ విప్రుచరణ సరసిజములకు మ్రొక్కి య ♦ శ్వముల నెక్కి, 18!

—*) రాజపుత్రులు వెనుదిరిగి భీమచాందు నివాసమునకు వచ్చుట. (*—

మ॥ త్వరమై నర్ధమరేయికిన్ జని కిరా ♦ తస్వామి గూడెంబులన్
దరియన్ బోయి బహిఃప్రదేశముకడన్ ♦ ధాత్రీనభోభాగముల్
విరియన్ శంఖము లూఁది; రంత శబరో ♦ ర్వీనాథుఁడున్ మిత్రశం
ఖరవంబుల్ గుఱుతించి స్వాగత మిడం ♦ గా వచ్చె సాశ్చర్యతన్. 18

గీ॥ రచ్చపట్టు మ్రోల మహాగ్ని ♦ రగులఁజేసి పిలపిలని మూఁగి భిల్లులు ♦ బలిసి కొలువ
భీమచాం దందుఁజేరిన ♦ వీరులకును సాత్త్వికాహారము లొసంగి ♦ సత్కరించె. 18

క॥ తెలతెలవాఱెను; భానుఁడు మొలిచెను బూర్వాద్రి; వీర ♦ పుంగవులు మహీ
తలపతి పదముల కెఱగుచు సెలవు గొనుచు వెడలి రాత్మ ♦ సీమలు చేరన్. 18

శా॥ "భామాసాహి ధరామరేంద్రుని కృపన్ ♦ స్వాతంత్ర్య దుర్వార సం
గ్రామక్రీడలు పెంచి శత్రుతతులన్ ♦ ఖండింపఁ గాంక్షించె; రా
రో! మీరందఱు దేశభక్తిపరిపూ ♦ ర్ణుల్ బాలురున్ వృద్ధులు
ద్దామాటోపుఁ బ్రతాపుఁ గూడఁగఁ గిరా ♦ తస్వామి గూడెంబునన్." 18!

చ॥ అనుచును రోదసీకుహర ♦ మంతయు వ్రీలెడుభంగి డిండిమ
స్వనముల రాజపుత్రకులు ♦ పల్లెలు పట్టణముల్ పురంబు ల
న్ని నగరముల్ గిరీంద్రము ల ♦ నేక గుహాకుహరమ్ములందునన్
వినఁబడఁ జాటఁజొచ్చి రొక ♦ వేయు విధంబుల దేశ మంతటన్. 18;

—*) నలుదెసల నుండి రాజపుత్ర సైన్యములు వచ్చి ప్రతాపసింహుని జేరుట. (*—

సీ॥ అలసలుంబ్రావిభుం ♦ డహిత దుర్వార చోండావద్బలంబుతో ♦ నడచి వచ్చె;
బేడ్లా-కొఠేరియా ♦ పృథ్వినాయకులు చోహాణవర్గముల్ కొల్వ ♦ నరిగి రంత;
§ నాషాపురా-బునే ♦ రాధీశులు శిశోదియాభటుల్ గొలువఁ బ్రీ ♦ యాణ మైరి;
హరిదాసుఁడు ముకుందుఁ ♦ డరుదెంచిరి మహోగ్రరాఠోడుసుభటవ ♦ ర్గములు గొలువ;

§ The castle of Bunera is one of the most imposing feudal edifices of Mewar,
of the greatest of its chieftains. He not only bears the title of
all the state insignia attached thereto.

"Personal narrative"

గీ॥ శ్యామసింహుండు చనుదెంచె ♦ సాద్రినుండి; భిల్లురానుండి సూర్యుండు ♦ వెడలె; దేవ
గృహమునుండి దూడాసింహుఁ ♦ డేగుదెంచె: దుర్జయుఁడువచ్చెఁ జోండావ ♦ తులనుగూడి.

గీ॥ అంత నొకనాఁడు సేవకుం ♦ డరుగుదెంచి భిల్లపరివృతుఁడగు నృప ♦ తల్లజుఁగని
"స్వామి! మంత్రిభామాసాహి ♦ బండ్లు వచ్చి నిలిచెఁ, జాతురుగా" కంచుఁ ♦ బలికి క్రాలిచె.

గీ॥ భిల్లనృపతి ప్రతాపుఁడు ♦ వెడలి సాద్రివైపునను మూఁడు క్రోసుల ♦ పజకు నిలుచు
భటులు నాలుగువేలు, దవ్ ♦ వ్యంబు గలుగు బండ్లు వేయును గని హర్ష ♦ భరితుఁడైరి.

గీ॥ నెలకు నైదును-బదిరూప్య ♦ ముల కొలంది పదియు-రెండేండ్లదాఁక సి ♦ ద్ధపడియున్నైన
వేల భటులకు భృతినియ్యఁ ♦ జాలుననుచు భిల్లమణి రాజమణి లెక్క ♦ వేసి రపుడు. 193

— *) ప్రతాపసింహుఁడు యుద్ధసన్నద్ధుఁడగుట. (* —

క॥ "కనఁబడె దివి నింద్రశరాసన; మిది రణమునకు మంచి ♦ శకునంబని భి
ల్లనృపాలుఁడనఁగ జనపతి యని కాయత్తం బొనర్చె ♦ యాత్మచమువులన్. 194

క॥ ఎలనవ్వు వెలయఁగా నర్మిలి బిడ్డల నక్కు చేర్చి ♦ మేను నిమిరి చూ
చులు దువ్వి ముచ్చటల ముద్దులజడి గుఱియించెఁ గూర్మి ♦ నొంతర గట్టన్. 195

ఉ॥ పరమప్రేమమునన్ బ్రతాపవిభుఁడున్ ♦ బ్రాణేశ్వరిన్ జేరి "ము
ష్కర తౌరుష్క భటాళులన్ దఱిగి నే ♦ స్వాతంత్ర్య సంగ్రామమున్
జరపన్ గోరి ప్రయాణమైతి నిపుడే; ♦ సంపూర్ణచిత్తంబుతో
⊕ నరవిందేక్షణ! సమ్మతింపుము శుభ ♦ ప్రారంభ యాత్రారతిన్. 196

గీ॥ నీ సుధా స్వాదు లజ్జావి ♦ లాసరేఖ చిత్తమున హత్తి మెఱయుచు ♦ స్మృతికిఁదెచ్చు;
మనకుఁ గలయిక నెలకొక్క ♦ మాఱు గలుగుఁ; బరమసంతోషమున నన్నుఁ ♦ బంపుమిపుడు

గీ॥ నీవు బిడ్డలు గొన్నాళ్ళు ♦ నిలువుఁ డిందు; భిల్లు లేవేళ మిమ్ముఁ గ ♦ న్పెట్టియుంద్రు;
భీమచాందుగా రిపుడు నా ♦ వెంట వత్తు" రనినఁ బాలేశ్వరీదేవి ♦ యాస్య మెత్తి; 198

⊕ Although I cordially unite with Segur, who is at issue with his compatriot Montesquieu on this part of discipline, yet from the knowledge I do possess of the freedom, the respect, the happiness, which Rajput women enjoy, I am by no means inclined to deplore their state as one of captivity.

" Religious Establishments."

—*) బాలేశ్వరీదేవి ప్రతాపసింహుని విజయ యాత్రకుఁ బంపుట. (*—

ఆ॥ స్మితకళామరీచి ♦ మీమోమునఁ దోఁచె; నింతికన్న భాగ్య ♦ మేమి నాకు!
శైలతలమునిండ ♦ సైన్యముల్ చెలఁరేఁగ, వెడలి విజయలక్ష్మి ♦ వెంటరండు.
గీ॥ సిద్ధసంకల్పభరితమౌ ♦ చిత్తమందు వలదు చోటీయ నాకుఁ బి ♦ ల్లలకు" నంచు
వెడఁదకనుల ముత్తెఁపుజాయ♦విరియఁ దుదలఁగప్పు తెప్పల నాసతోఁ♦గాంతుఁగని
సీ॥ విజయసూచకముగా ♦ భిల్లభటులు చుట్టు మూఁగుచుఁ గైవార ♦ ముల నొసర్ప,
బోయగుబ్బెతలు గుం ♦ పుగఁజేరి చిఱునగ వలరు మోములఁ బాడి ♦ యాడుచుండ
బాలేశ్వరీదేవి ♦ వజ్రమ్ములు ప్రవాళములును మాణిక్యముల్ ♦ ముత్తియములు
హాటక పాత్రంబు ♦ లందుఁ గైకొని నిజేశ్వరునకు మేల్మి ని ♦ వాళి దీర్చి,
గీ॥ రాగ మలరఁ గప్పురపు హా♦రతు లొసంగి, నిరుపమామోదమున నెత్తి ♦ నీళ్లు దీసి
"జరుగుఁగావుతఁ గల్యాణ♦జైత్రయాత్ర" యనుచు శ్రీపాదములు నుదు♦రంట మ్రొక్కి
సీ॥ "జంభదైత్యేంద్రుని ♦ సమయింప నరిగెడు నపుడు బిడౌజున ♦ కైన జయము,
ఖరదూషణాది ర ♦ క్షశ్శ్రేణిపై కేగు నపుడు శ్రీరామున ♦ కైన జయము,
నరకాసురునితో ర ♦ ణంబు సేయఁగఁ జను నపుడు శ్రీకృష్ణున ♦ కైన జయము,
కాలకేయాదులఁ ♦ గసిమసంగఁగఁ బోవు నపుడు కిరీటికి ♦ నైన జయము,
గీ॥ సకలశాత్రవజయము, శా♦శ్వతజయంబు, భువనజయమును, నిరుపమా♦మోదజయము
వెల యెఱుంగని జయమును,♦సులభజయము, జయముపై నీకు జయములు♦జరుగుఁ౭
గీ॥ అమరసేనాధిపత్య ప ♦ ట్టాభిషేక మగుచుఁ గ్రౌంచాద్రి ఛేదింప ♦ నరుగు నపు, డ
మా కుమారున కట్టులు ♦ నాకుమార! యమరసింహ! నీక గుత లో♦కైకజయము." ౬
గీ॥ అనుచుఁ బాలేశ్వరీదేవి ♦ హస్తయుగము నెత్తి యభినందనము సేయ ♦ నృపగురుఁ
నగవు మొలకెత్తు చూపుల♦మగువ సెలవు నంది యచ్చోటు విడిచె; సై♦న్యములున
గీ॥ గూడెముల, నిండ్లకోపుల ♦ గొండపేటులందు, గండోపలములందు, ♦ నధివసించి
శబరసతులెల్లఁ బూలు లా ♦ జలును జల్లి రాప్రతాపునిపైన సై ♦ న్యములపైన. ౬
క॥ ఈ రీతిఁ జైత్రయాత్రాప్రారంభము చేసి యర్ధ ♦ రాత్రమునకు ధా
❁ త్రీరమణుం డరిగెను దేవేరీదుర్గము కవాట ♦ వీథిఁ జేరన్. ౬

❁ The name of Bhamasah is preserved as the Saviour of Mewar. W
this splendid proof of gratitude and the servante of Prithwi Raj as incitements,
again "screwed his courage to the sticking place" collected his band and wh

—*) దేవేరి దుర్గ ద్వితీయ యుద్ధము. (*—

"బలముల్ లేని కదన్ గృశాంగుఁడు ప్రతా ♦ పస్వామి మాధాటికిన్
గలఁగన్ బాఱెను; గోటకున్ భయము గ ♦ ల్గన్ బోవ" దం చెంచి తా
మ్ముగలపైఁ జేయిడి, యొంట్లు యౌవనబలం ♦ బుల్ హాయి నిద్రించె; వా
కిళులం దెందును మన్న పేరుకొనియె ♦ కేన్ మూరెడం తెత్తుగన్. 207

అలకోటగవను దెఱచిన పాలకువఁ గని సకలరాజ ♦ పుత్రి చమూనా
థులు జొరఁబడ గడఁగిన వారలను "నిలుఁడు పోకుఁ" డనుచు ♦ రాణా యంతన్,208

"తురకలబలము ని ♦ ద్దరఁబోవుచుండు; నీస్థలమెల్ల మిగుల ని ♦ శ్శబ్ద మయ్యె!
నిదురవోయెడువారిఁ ♦ గదిసి చంపుట క్షాత్త్రమహితులయందు ధ ♦ ర్మంబు గాదు!
బహుశతాబ్దంబు ల ♦ ప్రతిహతశక్తితో నీకోట మాపూర్వు ♦ లేలినారు;
దొంగపోటున దూఱి ♦ దుర్గంబుఁ బట్టుట నాకు నచ్చిన వర్త ♦ నమ్ము గాదు;
॥ పౌరుషమునన దీనిఁ జే ♦ పట్టుద"మని యుఱుము తెఱఁగునఁ దనశంఖ ♦ మొత్తె; నమర
సింహుఁడును సింహనాదము ♦ చేసె; భీమచాము బూరగ మ్రోయించె ♦ శైల మదర.

కంపము నొందె ధారుణి; జ ♦ గద్గురుఁ డంతట, "దుర్గమున్ బ్రవే
శింపుఁ డనంగ నయ్యమర ♦ సింహుఁడు గుఱ్ఱముఁ దొల్త లోన దూఁ
కింపఁగ సూక్తు నశ్వమును ♦ గేళ్లిరి కేన్; వడిఁ గృష్ణసింగు గ
ర్జింపుచు దూకె; గంతులిడె ♦ సేనలు భూపతి వెంట నంటుచున్. 210

ఆ రాజపుత్రసే ♦ నారణోద్భటవిజృంభణమహారవము పా ♦ బాజుఖానుఁ
డాతని పదివేలు ♦ యవనభటుల్ విని యదరుపాటున గుండె ♦ బెదరి చెదరఁ
దబ్బిబ్బుపడుచుఁ దాం ♦ దర సమరోచిత వివిధసాధనములు ♦ వెదకుచుండఁ
దనసేనకన్న ముం♦దఱఁ బ్రతాపుఁడు సింహ మటు వారియెదురఁ బ్ర ♦ త్యక్షమయ్యెఁ;
నలముకొనియున్న శత్రుసై ♦న్యముల, విలయదండధరుఁబోలు రాణాప్ర♦తాపుఁ జూచి,
తురకలు పలాయనము చేయు♦తెరువు లేక పెనఁగిరి రణమ్మొ మరణమో♦యని తెగించి
॥ కాఱుచీఁకట్లు గ్రమ్మిన ♦ కాళరాత్రి! దుర్గమునఁ జోటలంతి! యు ♦ ద్ధరతఁ బోరు
భటులు ముప్పదియైదు వేల్!♦భయము గొలుపు నాటి రణఘాటి యాపాటి♦నాఁగవశమె!

---

his foes imagined that he was endeavouring to effect a retreat through the desert, surprised Shahbaz in his camp at Deweir whose troops were cut in pieces.

"Annals of Mewar."

గీ॥ యవనులని రాజపుత్రకు ♦ లని తెలియక యుభయ సైన్యముల్ తలపడె ♦ నుగ్ర
నెవరి వారల వారె యా ♦ హవమునందుఁ దఱిగి పోసిరి వేఁడి నె ♦ త్తురులు దొర

గీ॥ భిల్లభటు లేరితెచ్చి రా ♦ పిడుల రగులఁబెట్టు కట్టెల దివటీల ♦ వెలుఁగునఁ గను
పట్టెఁ బొలికల నొక చోట♦పట్టు పగిది! నచటి బలములు కొఱవి ద♦య్యముల పోలి

గీ॥ అంటఁగారాని భయద దా ♦ వాగ్ని కీల యతిబలాటోప మర్దాంతుఁ ♦ డమరసింహు
డచట రణ మతిభీమమవ ♦ నచటఁజేర దాఁట్లుకొనిపోయి శత్రు♦మధ్యమునఁ దూఁ

మ॥ కరముల్ వెల్గెడు భానుబింబము పతా ♦ కం బొక్కచే నొప్ప, దు
ర్భరఖడ్గంబు మఱొక్కహస్తమున నొ ♦ ప్పన్ శ్యామసింహుండు, కే
సరి మాతంగసమాజముల్ దగులు నో ♦ జన్ రూక్షతామ్రాక్షు భీ
కరుఁడై బొబ్బలు వెట్టి వైరులు వడం ♦ కన్ ముట్టె నత్యుగ్రుఁడై. 2

మ॥ ప్రళయాంభోధరముల్ హసించుచు నలుం ♦ బ్రాభర్త చెంతన్ మహా
చలశృంగంబులు వ్రీలి కూలఁ బటుగ ♦ ర్జారావ మొప్పన్ దురు
ష్కలసైన్యంబులఁ దాఁకి నూర్లు పదు లం ♦ చుల్ లెక్కకుల్ రాని లీ
లల శీర్షంబులు గుప్పతెప్పలుగ రా ♦ ల్పన్ సాఁగె నత్యుద్ధతిన్. 21

§గీ॥ ఆగ్రహోదగ్ర భయద దీ ♦ ప్తాస్యుఁడగుచుఁ దన ద్విధారాకృపాణ దు ♦ ర్దాంతధార
నృపగురుఁడు చీల్ప రిపులెల్ల♦నేలఁ బడిరి మిడుతగమి చిచ్చుఁబడి భ్రగ్గు♦వడువు దోఁప

॥ హరిదాసుఁ డాగ్రహమ్మున హరి, రక్షశ్శ్రేణి నొంచు ♦ నట్టులు యవనో
త్కరములపైఁ బడి నఱకెను శిరములు; రాణోడు లెల్ల ♦ జిక్కఁగఁ గొలువన్. 21

॥ ఝాలా 'భూపతిసింహుఁడు' సాలములన్బోలెఁ దురక ♦ సైన్యము మేనుల్
జీలిచె; మేకొని సూక్తుఁడు కాలాహివిధాన శత్రు ♦ గర్భముఁ జొచ్చెన్. 22

॥ దేవగృహమర్గసీమలఁ ♦ దిరుగు వ్యాఘ్ర ముగ్రమూర్తి దూడాసింగు ♦ యుద్ధమందుఁ
దేరిచూడఁగ రానట్లు ♦ దీప్తి మెఱసి దోమలనుబోలెఁ గూల్చె శ ♦ త్రులను దాఁకి.

॥ గుణరాశి రాణోణ్మ ♦ కుంద దాసుఁడు పాపురా-బునేరా ప్రభుల్ ♦ ప్రకట బలులు,
మఱియు బేడ్లారాజ ♦ మాళి కేశవదాసుఁ డింకఁ గొలేరియా ♦ నృపవరుండు

---

§ But as if the brand of Bhavani was insufficient, he met with another ermit in the forest of the "Tiger Mount" the Gokurnath, who presented to him a double edged sword, which with the proper incantation, could severe rocks. ith this he opened the road to fortune leading to the throne of Chittoor.

"Annals of Mewar"

తక్కిన రాజపు ♦ త్రచమూపతుల్ వారి వారి శౌర్యంబుల ♦ పగిది రిపులఁ
బట్టి నిర్జింపంగఁ ♦ బగ్గముపాడొచు నొగిలి పగుల సాగె ♦ మొగలు తెగలు!

గీ॥ సమధి కోద్దండ దోర్దండ ♦ చాపముక్త భీకరాశుగులై భిల్ల ♦ వీరు లెల్ల
నట్టహాసంబు లొనరింప ♦ నాశరములు నాలుకలు గోయుచున్ వ్రాలఁ ♦ గూలి రిపులు.

ఉ॥ వీరులలోన మేటియగు ♦ వీరుఁడు భిల్లనృపాలమౌళియున్
దారుణరాశియై యడవి ♦ పక్షుల మెత్తని యీఁకలన్ గరుల్
గూరుచు భీకరాశుగము ♦ లున్ దశకంబు శతంబు గుప్పుచున్
వైరిభటవ్రజంబుల న ♦ పారముగాఁ దునుమాడె సత్తుకన్. 223

ఉ॥ రూక్షపరాక్రమస్ఫురణ ♦ రోజుచు నా షహబాజుఖానుఁ డా
తక్షకమూర్తియై రిపులఁ ♦ దార్కొని పెక్కురఁ గూల్పఁగా, ఖగా
ధ్యక్షుఁడుపోలెఁ బైఁబడి ప్ర ♦ తాపనృపేంద్రుఁ డనూనసాహసా
పేక్షఁ దదీయ మస్తకము ♦ ప్రేలఁగ నేసెఁ గృపాణధారలన్. 224

గీ॥ తనదు సుభటుల నుసికొల్పి ♦ దస్యుతతులపైన డీకొల్పి యాప్రతా ♦ పప్రభుండు
దుర్గమును శుభ్రముగఁ జేసె ♦ దురుకపురువు పేరు లేకుండఁ దుదముట్ట ♦ నేరి వైచి. 225

మ॥ సలినాప్తుండును బూర్వపర్వతముపై ♦ నన్ దర్శనం బిచ్చె; నా
యిలువేల్పున్ గొలిచెన్ బ్రతాపధరణీ ♦ భృన్మౌళియున్; రాజపు
త్రులు సంతోష మెలర్ప నందుకొని రా ♦ దుర్గంబు; నం దన్నిది
క్కుల సూర్యధ్వజకోటి గ్రాలెఁ; జెలఁగెన్ ♦ గోలాహలధ్వానముల్. 226

క॥ వైరులు తుదముట్టి చనంగా రాణా సంతసంబు ♦ గడలుకొనఁగ "దే
వేరిజయంబుఁ దన దేవేరికిఁ దెలుపు"మని యొక్క ♦ భిల్లుని బనిచెన్. 227

❁ చ॥ మనుజవరేణ్యుఁ డంతట 'స ♦ మాయిత' పర్వత దుర్గ సీమకున్
జని తన రాజపుత్రభట ♦ సంఘముఁ దోడ్కొని లోన దూఁకి క్రాం

❁ The fugitives were pursued to Amait, the garrison of which shared the same fate. Ere they could recover from their consternation Kumbhalmer was assaulted and taken; Abdoola and his garrison were put to the sword and thirty two fortified posts in like manner carried by surprise, the troops being put to death without mercy. To use the words of the annals "Pratap made a desert of Mewar." He made an offering to the sword of whatever dwelt in its plains " an appalling but indispensable sacrifice.

తిని గొను వైరులఁ బిలిచి ♦ త్రెళ్ళఁగ నేసి గ్రహించె దుర్గముఁ;
దనరె రవిధ్వజంబులు శ ♦ తంబు సహస్రము దృశ్యమానమై. 228

—) కుంభల్మియరు దుర్గమును జేకొనవలెనని ప్రతాపసింహుఁ డాలోచించుట. (—

మ॥ తన సామంతుల నందఱఁ బిలిచి చెం ♦ తఁ జేర్చి "యీదుర్గముల్
గొనుటల్ ముఖ్యముగాదు మా కిపుడు; మా ♦ కుంభకుమాజాని చే
కొని నిర్మింపఁ బవిత్రమై వెలయు నా ♦ కుంభల్మియర్ దుర్గముఁ
గొనుదాఁకన్ గననొల్ల నిద్దురయుఁ! గై ♦ కో నొల్ల నాహారముఁ!". 229

మ॥ అను రాజేంద్రుని మోముఁ గన్గొని సలుం ♦ బ్రాధీశ్వరుం "డీక్షణం
బున నే పోద"మటంచుఁ గోల్తల దళం ♦ బుల్ రేపి సాగించి శై
లనికాయంబులు లోయలుఁ వనులు లీ ♦ లన్ దాఁటి యుత్సాహముం
గొని ముందేగఁగ నా ప్రతాపుఁ డరిగెన్ ♦ గుంభల్మియర్ చేరఁగన్. 230

గీ॥ శైల సామ్రాజ్యలక్ష్మి మ ♦ స్తకముఁ మాడ్కిఁ బర్వతముపైన శృంగంబు ♦ వఱలుచుండు;
మూర్ధమున వెల్గు హాటక ♦ ముకుటరాజ మట్లు కుంభల్మియర్దుర్గ ♦ మలరుచుండు. 231

సీ॥ అచలనితంబంబు ♦ నటు నెక్కుచో దూరముననుండి దుర్గగో ♦ పురము దోఁప,
నా ప్రతాపనృపేంద్రుఁ ♦ డత్యంతహర్ష రోమాంచితగాత్రుఁడై ♦ మస్త మెత్తి
కనులపండువుగాఁగఁ ♦ గని "పదునాలేండ్లపై నయ్యె నకట! నిన్ ♦ బాసిపోయి;
నీ "మేఘ భవనంబు" ♦ నీ "భవానీదేవి కోవెల" నీను స ♦ రోవరంబు
గీ॥ కనులఁ గట్టినయట్లు నేఁ ♦ గాంచుచుందుఁ; గలిగిన దోసంగులకు మదిఁ ♦ గలఁగుచుందుఁ;
గానికాలము నన్నిట్లు ♦ కట్టివైచెఁ; జూచుచుండుమి! యిపుడు నీ ♦ సూడు దీర్తు." 232

క॥ అని మొగిచి కేలుఁగవ మనమున నుత్సాహంబు ద్విగుణ ♦ ముగ, బలమును ర
మ్మని హెచ్చరించి దుర్గమ్మును డాయఁగ దూఁకి శంఖ ♦ మును బూరించెన్. 233

క॥ కల్లోలాబ్ధితరంగము వెల్లివిరియు గతిని గవియు ♦ విమతబలము న
బ్బుల్లాఖాన్ మార్కొనెఁ గ్రోధోల్లసితుండగుచు నిజభ ♦ టోత్కర మెనయన్. 234

గీ॥ కనులు నిప్పులఁ గురియ ఖ ♦ డ్గంబు మెఱయ నహిత తౌరుష్కసైన్యమ ♦ ధ్యమునఁ దూఁకు
నా ప్రతాపేశ్వరునిధాటి ♦ కాగి నిలువ, నరుల మాటేల! సురలకై ♦ నం దరంబె!

మ॥ అవధూతాఖిల వైరి విక్రమ స్సలుం ♦ బ్రాధీశ దోఃఖడ్గ సం
భవ దుర్వార దురీక్ష దావ దహన ♦ జ్వాలా పరివ్యాప్తి ద

స్యవితానాటవి నిల్చె భస్మమయి రా ♦ సుల్ రాసు; లక్ష్వీరుఁడా
హవభూమిన్ విహరించె నాపత్రిశయ కా ♦ లాభీల రుద్రాకృతిన్. 236

॥ ఉదధిని రెండుపార్శ్వముల ♦ నుండి యుదగ్రతరంగముల్ భయా
స్పదముగ లేఁగి తీవ్రరభ ♦ సమ్మునఁ దాఁకిన యీఁక, శౌర్యసం
పద పొలివోవనీక యిరు ♦ వాఁగులయోధు లొకళ్లొకళ్లపైఁ
గదియుచు హుంకరించి పయిఁ ♦ గ్రమ్మరి వీర రసావతారులై. 237

॥ యవనబృహన్నాళి ♦ కాస్త్ర నిర్గత ధూమ సంఘాతములు మేఘ ♦ సమితిగాఁగ,
రాజపుత్రకుల ని ♦ ర్భరసింహనాదముల్ ఘన ఘనాఘన రణ ♦ ద్గర్జగాఁగ,
భటహస్త తరళ కృ ♦ పాణధారాతళత్తళలు సౌదామనీ ♦ తతులుగాఁగ,
శబరనాయక శరా ♦ సన నిస్సర త్తీవ్ర విశిఖసంతతి కుంభ ♦ వృష్టిగాఁగ,
॥ నుభయపక్షంబు వీరుల ♦ యొడలఁ దొఱఁగి పాఱు రక్తప్రవాహముల్ ♦ పర్వతాగ్ర
గళిత గైరిక శోణ శై ♦ వలినిగాఁగ, సమరరంగంబు నిబిడ వ ♦ ర్షర్తు వయ్యె! 238

॥ తన ముత్తాతలనాఁటి దుర్గమును బొం ♦ దన్ దొందరన్ జెంది ద
స్యునికాయంబును జీల్చ నయ్యమరసిం ♦ హుం డుగ్రుఁడై పైకొనెన్;
దన ముత్తాతలనుండి వచ్చిన యుదా ♦ త్తక్షాత్ర తేజోవిక
స్థపమా వెచ్చని నెత్తురుల్ మరఁగి యం ♦ తర్నాడులం దోఁడఁగన్. 239

॥ రాజపుత్రుల భయద వీ ♦ రస్వనములు గ్రస్గి గ్రమ్మ యావనభటా ♦ ర్తస్వనములు
రాజగురుపూళి సింహగ ♦ ర్జాస్వనములు భూనభోంతరాళమున మా ♦ ర్మ్రోతలీనె! 240

॥ పీన వితత వక్షులును గౌ ♦ పీనధరులు కృష్ణవర్ణు లయఃకల్ప ♦ దృఢశరీరు
లాలయస్థ శిలావిగ్ర ♦ హములమాడ్కి భిల్లులు రంగాంగణమున శో ♦ భిల్లి రపుడు. 241

సీ॥ బవరం బుగాదిపం ♦ డువునాఁగ జెలరేఁగి యమరసింహుండు దీ ♦ వ్రముగఁ బెనఁగె;
నతని ప్రతాపాగ్ని ♦ యవనచమూసమూహమ్ములు శలభమ్ము ♦ లట్లు సమసె;
దుర్వారవీర్యుఁ డ ♦ బ్దుల్లాచమూపతి మత్తమాతంగంబు ♦ మాద్రి దాఁకెఁ;
నందఱు వెఱఁగంద ♦ నావీరమణి వాని శిర మూడ్చె ఘోర ని ♦ స్త్రింశధార;
గీ॥ సైన్యపతులును జముప్రలు ♦ శబరవీరు లందఱును జేరి యొందఱ ♦ గ్రమ్మఁజేసి
రమరసింహుఁ డొక్కఁడ కూల్చె ♦ నందఱ నన, వాని విక్రమధాటి వి ♦ శ్వమున కెఱుక.

క॥ మెడలు తెగి పుడమిఁ బడఁగాఁ బొడుచుచు మొగలుల యుద్ధ ♦ భూమికి బలిగా
నిడి మోదం బడరఁ బ్రతాపుఁడు కుంభల్మియరు దుర్గ ♦ ముం గైకొనియెన్. 243

గీ॥ ద్వారములఁ గ్రాలెఁ బచ్చని♦తోరణములు; నలరె దుర్గమంతటను సూ♦ర్యధ్వజములు;
పరగెఁ గ్రమముగఁ బుణ్యాహ ♦ వాచనములు; మేఘభవనమ్ములన్ గ్రొత్త ♦ మెఱుపు
మెఱసె. 244

ఉ॥ పూఁచిన పూలమొక్కలటు ♦ పొంగి బుజంబులు మూఁడుగాఁగ సే
నాచయముల్ తదీశ్వరు ల ♦ నంత ముదంబుధిఁ దేలి; రంత దా
నోఁచిన నోముపంటలగు ♦ నూత్నమనోరథ సంచయంబు లెం
తో చెలరేఁగ రాజమణి ♦ యొప్పుగఁ గాపుర ముండె నయ్యెడన్. 245

మ॥ మును “పింగ్లాండు”ననుండి ఢిల్లినగరం ♦ బున్ జేరఁగావచ్చు వ
స్తునికాయంబుల దేవు వీడు పిదపన్ ♦ సూరత్ పురీ మార్గమున్
గొని యీశాన్యపు భాగమం దరుగుచున్ ♦ గుంభల్మియర్ కోట ప
జ్జనె శైలంబుల దాఁటఁజేయుటయ యా ♦ చారంబుగా సాఁగెడిన్. 246

గీ॥ నొగలపై నాదమఱచి ని ♦ ద్రఁగను చోదకులను శకటమ్ములను నందుఁ ♦గల సమస్త
వస్తువుల వృషభములను ♦ బట్టి రాజపుత్రు లిడిరి కోటను మూల ♦ మూల లందు. 247

క॥ దినదినము కొల్లగొని కోటను జేర్చిన విలువగల బి ♦ డారమ్ముల పె
ల్లున భాగ్యసమృద్ధంబై తనరెన్ సామగ్రి బలము ♦ ధరణీశునకున్. 248

సీ॥ అన్నిమూలలనుండి ♦ యరుగుదెంచి ప్రతాపుఁ జేరు వీరుల సంఖ్య ♦ చెప్పరాదు;
దైనందినప్రవృ ♦ ద్ధంబుగ సేనాబలంబును గోశబ ♦ లంబు దనరె;
జైత్రయాత్రారతుల్ ♦ జరపి ప్రతాపుఁడు శత్రుల సర్వనా ♦ శన మొనర్చె;
హారావళీసీమ ♦ నచిరకాలమున ముప్పదిరెండు కోటలు ♦ పట్టువడియె;

గీ॥ నా ప్రతాపేంద్రు దిగ్విజ ♦ యాంకకథలు గుహలు లోయలు దేశంబు ♦ గూడ నిండి
బూరటిలి పొంగి పొరలుచుఁ ♦ బోయి ఢిల్లి చేరి సూటిగ నక్బరు ♦ చెవిని మ్రోసె. 249

గీ॥ ఆంతరంగికులగు సమా ♦ త్యాగ్రిణులను వాహినీపతులను సభా ♦ భవనమందు
నవసర విశేష సభకు రం ♦ డనుచుఁ జేర్చి కడు విషాదంబు దోఁప న ♦ క్బరువిభుండు,

—*) అక్బరు సార్వభౌముని విషాదము. (*—

సీ॥ “అకట! దేవేరీమ ♦ హా దుర్గమున సైన్యపటలితో నోడె షా ♦ బాజు ఖాను;
కుంభల్మియర్ కోట ♦ గురుబిలోద్ధాముఁ డబ్దుల్లాపతి ససైన్య ♦ ముగను దెగియె;

నవ్వల సూర్యవంశ ♦ హల్దుర్గమునఁ గడు దర్పాఢ్యుఁడు మహాబ ♦ ఖ్ఖాను సమసె;
నచలగృహముదుర్గ ♦ మందు వాహినులతోఁ గడతేఱెను ఫరీదు ♦ ఖానుశూరుఁ;
డణఁగి వెన్కకుఁ బోయిన ♦ యాప్రతాప సాగర మహాతరంగంబు ♦ సరభసముగ
నిప్పు డుప్పొంగి యట్టె పై ♦ కెత్తివచ్చె; నింక నెట్లోర్తు! మేవాడ ♦ యెట్లు నిలుచు!''
అని మోము డిల్లవడిపోయినఁ గని హరివిజయసూరి ♦ "యిన్నేండ్లు రణం
బును దలఁచుచు నడపఁగనోపని రాణాగారి కింత ♦ బల మెటు లొదవెన్!'' 252
ı అనిన నక్బరువిభుం ♦ డతని వీక్షించి "భామాసాహియను పూర్వ ♦ మంత్రి యొకఁడు
పశ్చిమాకడనుండి ♦ వచ్చి దూరపుసీమ కరుగుచున్న ప్రతాపు ♦ నడ్డగించి
కేవల ధర్మదీ ♦ క్షావర్తనము మాన్పి రాజనీతిప్రకా ♦ రమ్ముఁ గఱపి
గణుతికిమీఱు పై ♦ కము వేయుబండ్ల నంపించినాఁడని మొన్న ♦ వేగు లనిరి;
॥ యాత్మదేశంబు విడి సరి ♦ హద్దు దాఁటి చనఁగనున్న ప్రతాపుఁడు ♦ మనసు మార్చు
కొని సమస్తబలం బొన ♦ కూర్చుకొనుచు నీమహాసంగరారంభ ♦ మిట్లు చేసె.” 253
॥ అన జైనగురువరేణ్యం డను! "భామాసాహి త్యాగ ♦ మతివంద్యం; బ
య్యనఘుం డు పాత్రదానంబునను గృతార్థతను గాంచి ♦ పుణ్యుం డయ్యెన్. 254
మ॥ పెనుకష్టమ్ముల మున్గి కాంతి చెడి పి ♦ ప్పిన్ దేలు నాదేశమా
తను సేవించి సకాలమందు నిరతో ♦ ద్ధారంబు గావించు పా
వనభాగ్యం బది పూర్వజన్మమునఁ గా ♦ ల్వన్ రాని పుణ్యంబు చే
సిన శుద్ధాత్ముల కబ్బుఁ; దక్కొరులకున్ ♦ సిద్ధింప దెప్పట్టునన్. 255
క॥ భామాసాహిబుధేంద్రునిదౌ మహిత యశో విభూతి ♦ యజరామరమై
భూమియు దివమును నిండు; మహామహుఁ డతఁ”డనఁగ, నక్బ ♦ రార్తిన్ బలుచున్,
మ॥ "మన కీరితి సభాముఖంబునను "భా ♦ మాసాహి పుణ్యాత్ముఁడం
చని, కాడంచని” చర్చ యేటికిఁ! బ్రతా ♦ పాధీశ్వరున్ గెల్చి యా
యన నోరన్ దన కేనధీశ్వరుఁడనం ♦ చన్పింతు నం చాస లుం
డెను గొండంతలుగాఁగ; నిప్పు డవి యూ ♦ డెన్ నామనం బేర్చుచున్. 25
సీ॥ పదునైదులక్ష ల ♦ శ్వబలంబు-పాదాతిబల మేఁబదైదు ల ♦ క్షలును గలిగి
యుర్వినెల్ల జయింప ♦ నోపువారు పదాఱువందలు వాహినీ ♦ పతులు గలిగి
విశ్వం బదరఁ బది ♦ వేల పిరంగులు దశసహస్రద్విప ♦ తతులు గలిగి
వరుసలు వరుసలై ♦ పరగు భాండాగారభవనముల్ నిండ ద్ర ♦ వ్యంబు గలిగి

గీ॥ రాజరాజుల గెలిచి వి ♦ క్రమము వలచి భరతఖండ మేలెడు సార్వ ♦ భౌముఁడనయి
పేదయగు ప్రతాపున కోడి ♦ బెండువడినఁ ‘జీ’ యనఁగఁబోదె జగము! నా ♦ సిగ్గుచెడదె!
సీ॥ రాజ్యంబు లేక దు ♦ ర్గబలంబు లేక సైన్యబలంబు లేక ద్ర ♦ వ్యంబు లేక
సాయమేమియు లేని ♦ సమయంబునను మహారాణాప్రతాప దు ♦ ర్వారమూర్తి
యవనుల గళముకో ♦ త్రాయు రణంబుల బలిగొత్తెలుగాఁ జేసి ♦ కోయుచుండె;
బలవంతుఁడును ద్రవ్య ♦ వంతుండు దుర్గవంతుఁడు రాజనీతిచుం ♦ తుండు నయ్యోఁ;
గీ॥ దొలుత నణఁపరాని మహాగ్ని; ♦ తోడు దవిలె గాలి; యిఁక లోకమంతయుఁ ♦ గాల్చుటరుదె
యతని నెటుగెల్తు నను చింత ♦ యంతకంత కెచ్చెఁ; దెర వేది దోఁప; దిం ♦ కేమిసేతు!
మ॥ కల వా యింద్రునికేని లేని పలు భా ♦ గ్యశ్రీరతుల్; పాద మి
య్యిలపై మోవఁగనీక కొల్వఁగల వా ♦ రెన్నేని కోట్లుండు; రే
సిలుగుల్ పైఁబడ; వా ప్రతాపుదెస నా ♦ చింతాగ్నియుఁ గేతకీ
దళగర్భమ్మునఁ జేరు నాగువలె డెం ♦ దం బాది కారించెడుఁ. 260
గీ॥ అమరులకు లేని భోగభా ♦ గ్యము లొనరియు నా ప్రతాపునిదెస నీర్ష్య ♦ నడఁగుచుంటి;
నేమి లేకున్న దేవుని ♦ కృప గడించి యతఁడు లోకాతిశాయి శౌ ♦ ర్యమున మెఱయు. 261
మ॥ అకటా! యక్బరువాసి లోకములు కొం ♦ డాడంగనే కాని యే
టికి నెక్కుఁ! నిఱుపేదతేని నొకనిఁ ♦ డీకొంచు గెల్వంగఁజా
లక యల్లాడుచునుండె నంచు జగముల్ ♦ నవ్వంగ జీవింపనే
టికిఁ! ప్రాణంబులపైననే విసువు పు ♦ ట్టెఁ! వేదనల్ హెచ్చెడుఁ!”. 262
మ॥ అని నిట్టూర్చుచుఁ బాదుశాహి కడు దై ♦ న్యం బాద నిర్వాతదీ
పనిభంబై కనుపట్టెఁ గొల్వు; సభికుల్ ♦ ప్రాభాత చంద్రోపమా
ననముల్ వంచిరి; మానసింహుఁ డరిమా ♦ న ప్రాణ విధ్వంసన
ధ్వనితాశాంత యశో విశాలుఁ డపు డ ♦ క్బర్ నేత నీక్షించుచుఁ, 263

—*) మానసింహుఁ డక్బరు సార్వభౌమునకు మనస్తాపోపశమనంబు చేయఁబూనుట (*—

సీ॥ “అరిరాజమర్దనో ♦ ద్ధురశక్తి గాంధారసీమ నీసీమగాఁ ♦ జేసినాఁడ;
నడిగినంతనె పోయి ♦ గడియలో ఢిల్లికిఁ గాశ్మీరమును దెచ్చి ♦ కలిపినాఁడఁ;
మానవుల కసాధ్య ♦ మైన కాబూలు గెల్చి భవత్పదంబులఁ ♦ జేర్చినాఁడఁ;
గడు విశాలములు వం ♦ గవిహారదేశముల్ గెలిచి నీకు యశంబుఁ ♦ గొలిపినాఁడఁ;

దలలు బలియుట్టి గెలువఁగా ♦ నలవిగాని దేశముల నెన్నియేని సం ♦ దిటనుబట్టి
నీకు లోఁబడఁజేయు ని ♦ ర్నిద్రశౌర్యపరుఁడ నేనుండ! నీకేల ♦ వనట మునుఁగ. 264

|| వ్యవధి లవంబులేని కల ♦ హంబుల పెల్లునఁ జిక్కి, రాజకీ
య వితత కార్యజాలముల ♦ యందు మునింగి, విదేశమందు నుం
డవలసి కొన్నిమాసము లె ♦ డంబు జనించి ప్రతాపుతోడి యా
హవము నుపేక్షచేసినటు ♦ లౌటయు నిక్కము! యేమి చేయుదున్! 265

|| అవనిన్ జూడ్కులు వాల్చి నీ వడలి దై ♦ న్యం బాదినన్ నామనం
బవియున్; నాకుఁ బ్రతాపసింహునకు బా ♦ ల్యంబాది వైరానిలం
బు విజృంభించుచు నేఁటి కింకను మనం ♦ బున్ గాల్చుఁ! జల్లారలే
దు; వితాసేయక తాఁకి నొంచి యుడికిం ♦ తున్ మూఁదలింతున్ బ్రభూ! 266

|| చీమయుఁ జొరని కా ♦ శ్మీర దేశములోని కొండలన్నియుఁ బిండి ♦ పిండి యయ్యెఁ;
మనకుఁ బరిపిఁయాకు ♦ మధ్య సాంద్రాటవుల్ పగిలి బీటలువాఱి ♦ బాట లొసఁగె;
దక్షిణాపథము విం ♦ ధ్యము పాదఘట్టనగురుత కోర్వక భూమిఁ ♦ గ్రుంగి పోయె;
నీఁగ కనువుగాని ♦ హిమగిరిప్రాంత రాజ్యములెల్లఁ దలక్రిందు ♦ లౌచుఁ దిరిగె;
|| నాప్రతాపుఁ డెంత! ♦ యాతని బలమెంత! త్యాగ మెంత! యతని ♦ ధైర్య మెంత!
పోవనిమ్మటంచు ♦ నే వీడితినిగాని కన్ను దెఱువ నెపుడో ♦ కాలిపోఁడె! 267

|| ఆఫ్రికాఖండంబు ♦ నంతయుఁ దెచ్చి వంగమహాంబురాశిని ♦ గలిపి వైతుఁ;
బ్రాలేయశైలంబుఁ ♦ బాదుతోఁ బెకలించి యావరణాచలం ♦ బవలఁ ద్రోతుఁ;
నీపదమ్ములచెంత ♦ నీలోత్పలంబుగా నీలాంబురాశి ద ♦ క్కోలు సేతు;
నుత్తరకురుభూము ♦ లొకక్షణంబున గెల్చి గురుదక్షిణగ నీకుఁ ♦ గుదురు పఱుతు;
|| నాసియాఖండ మెల్ల నీ ♦ యాజ్ఞ నుంతు; నిట్టిచో నొక్కమేవాడ ♦ యెంత నాకుఁ;
తెలియవే మద్భుజాబలో ♦ దీర్ణశక్తి! తలుపుల క్రుంగువాని క ♦ ప్పళము లెంత! 268

|| కావరము పెచ్చు పెఱిగిన మేవాడఁ బ్రతాపసింహు ♦ మ్రింగుటకై నా
జీవితము మీఁదుదీయుదు; నే వెలితికి సందు దొఱక ♦ నీయకు మొడఁదన్. 269

క|| ఈపని నెఱవేర్పనిచో నాపేరునఁ బిల్వఁబోకు'' ♦ నా విని యక్బర్
భూపతి యందఱఁ గనుఁగొని "యీపగిది నిఁకెంతకాల ♦ మిటు వేఁగింతున్! 270

సీ|| మేవాడజయము న ♦ మ్మి యనేక లక్షలు సేనల నాహుతి ♦ చేసినాఁడ;
సమరసన్నాహముల్ ♦ జరుపుచో ధనము కోటులుఁగోట్లు నష్టేటఁ ♦ గలిపినాఁడ;

నొక్కొక్కరు జగంబు ♦ నువ్వెత్తుగా నేఁడు చమూనాయకులను గో ♦ ల్పోయినాఁడ;
నిరువదేండ్లుగ క్షణం ♦ బేని వీడని మానసికదుఃఖపరత శో ♦ షిల్లి నాఁడఁ;
గీ॥ బడఁగరాని కష్టంబులు ♦ పడిన వాఁడ; నడువరాని దుష్పథముల ♦ నడచినాఁడ;
నట్టియాశించియాశించి ♦ యాసలుడిగెఁ; దాల్మియుడిపోయె; మిగులసం ♦ తాపమయ్యె.
మ॥ ఎవరున్ జెప్పినఁగాని నమ్మకము నా ♦ కింతేనియున్ లేదు; నే
నెవరిన్ గోరను సాయమున్ సలుప ర ♦ మ్మా! యంచు; నా కెవ్వరున్
లవమున్ మే లొనరింపలే; రుఱక కా ♦ లంబెల్ల నందంగరా
ని వృథాశారతిఁ జెల్లెఁ; జింత యొకఁడే ♦ నిల్చెన్ మదీయాంశమై. 272
గీ॥ వీడిచనెదె ప్రతాప! మే ♦ వాడ సీమ! చాలు నికమీఁదఁ "దవగతి ♦ స్త్రవ"యటంచు
మమగతిర్మమ"యనిచింత ♦ మానియుంటెఁ; గూళపాఱుండు నాకొంపఁ ♦ గూల్చెనకట!
గీ॥ ఏమి చేయుదు! నాచింత ♦ యిపు డొకింత యణఁగఁగల త్రోవ లేదు; నా ♦ కతనితోడి
పోరు తలముసక్క లయ్యె" నం ♦ చీరసమున నిలువ, నబ్దూరురహిమాను ♦ గళము నెత్తి,

—*) అబ్దూరహిమాను ప్రతాపసింహుని గుణగణములను గీర్తించుట. (*—

సీ॥ "రాజు లాత్మాంఘ్రిసీ ♦ రజముఁ గొల్వఁగఁబొల్చు రాజయోగానంద ♦ రమ్యమూర్తి;
జన్మదేశమునకై ♦ సర్వస్వ మర్పించు నసమాన దేశభ ♦ క్తాగ్రగణ్యుఁ;
డంబుజాతాప్త మ ♦ హావంశదుగ్ధాబ్ధి జనియించు సంపూర్ణ ♦ శశధరుండు;
చతురబ్ధివృత మహీ ♦ చక్ర మర్పించిన నంట నొల్లని మహా ♦ త్యాగ ధనుఁడు;
గీ॥ పౌరుషభగీరథుం డట్టి ♦ ప్రభువరుండు మన కులమునఁ గాఁ దిక లోక ♦ మునను గలుగు
నేకులమ్మున లేఁడు నా ♦ యెఱుఁగుదాఁక; నుత్తమోత్తముఁ డతఁడందుఁ ♦ జిత్తగింపు.
సీ॥ అంసమందున సహ ♦ స్రాంశు లీనెడు రవిధ్వజరాజము గరుడ ♦ ధ్వజముగాఁగ,
నద్వితీయంబు "ఖాం ♦ డా"ద్విధారాకృపాణంబు దుర్దాంతనం ♦ దకముగాఁగ,
మైఁగండ దొడుగు హే ♦ మతనుత్రరాజంబు రంగారు పీతాంబ ♦ రంబుగాఁగ,
వలవైన మగఱాలు ♦ గులుకు కల్కితురాయి రమణీయ బర్హిబ ♦ ర్హమ్ముగాఁగ,
గీ॥ బుండరీకములకుఁ దోడఁ ♦ బుట్టువైన వెడఁద కనులు కృపామృత ♦ వృష్టి గురియఁ
గదలివచ్చి హల్దీఘాటు ♦ కడఁ బ్రతాపరాజనారాయణుఁడు ద ♦ ర్శన మొసంగె. 276
సీ॥ ఐరావతంబుపై ♦ నరుదెంచు నిర్జరసార్వభౌముని మేలు ♦ చక్కఁజేసి,
వృషభవాహన మెక్కి ♦ యేతెంచు కైలాసవాసు విలాసంబు ♦ గాసి చేసి,

హంసరాజము నెక్కి ♦ యరుదెంచు భారతీశ్వరుని రూపవిభూతి ♦ భంగపఱచి,
శిఖిరాజవాహన ♦ శ్రీమీఱ వచ్చెడు స్కందు నందము నెంచు ♦ డిందుపఱచి,
మనుజపతిమౌళి మన్మథ ♦ మన్మథుండు చైత్రకాశ్వముపైన సా ♦ క్షాత్కరించి
దివ్యదర్శన మిచ్చె; నా ♦ తేజమునకు నంజలి ఘటించి, యాత్మోప ♦ హార మిడుము.
ఆ త్రిభువన కల్యాణ ప ♦ రాయణుఁ గనినపుడె, యాత్మావలోకనం ♦ బయ్యె నాకు;
నని ముగిసి ఢిల్లిఁ జేరి నే ♦ నరసిచూడ నాత్మ యతనికై నీకు దే ♦ హంబు దక్కె. 278

॥ అకటా! నీవలె ధర్మముల్ దెలిసి రా ♦ జ్యాం బేలఁగా లేఁడొ! మ
చ్చికమై భూప్రజఁ బుత్రులన్ బలెఁ గృపా ♦ శ్రీఁ జూడఁగా లేఁడొ! పా
యక వర్ణాశ్రమధర్మపద్ధతి తిరం ♦ బై నిల్పఁగా లేఁడొ! యొం
డుకు నాతండు స్వతంత్రుఁడై నిలువఁ గా ♦ దో! యాన తీఁ గోరెదన్. 279

। తలఁగని రణములఁ ♦ దగులుకొన్నను స్వధర్మత్యాగ మాచరిం ♦ పంగఁబోఁడు;
తినఁ దిండిలేక కుం ♦ దెడునప్పుడైనను దైవభక్తి యొకింత ♦ తలఁగనీయఁ;
డనుపమాన ప్రవ ♦ ర్తనమున జగమున కాచార్యపీఠమై ♦ యలరినాఁడు;
స్వాతంత్ర్య సమర దీ ♦ క్షా నిబద్ధాత్ముఁడై సతతోపవాసముల్ ♦ సలిపినాఁడు;
॥ కలియుగంబున నిట్టి యో ♦ గ్యతముఁ గనము! వెఱ్ఱినని నన్ను జగము భా ♦ వించుఁగాక!
యినకులంబు గాలించి చూ ♦ చినఁ బ్రతాపు నంతటి మహాపురుషుఁ డుండఁ ♦ డని వచింతు.
॥ ఆ మహారాజు కీర్తిచం ♦ ద్రాతపమునఁ జల్లఁగా జీవితమ్ములు ♦ జరపుకొనుచు
మనము సమకాలికులమౌచు ♦ మనఁగలిగితి; మిదియ దేవేంద్రభోగమం ♦ చెన్నవలయు.

మ॥ ప్రకటశ్రీకర మామహాత్ముని క్షమా ♦ భావంబు శ్రీరామర
క్షకదా మీ; కతఁ డాసనొందుచు "వనా ♦ శా"నిమ్నగన్ దాఁటి చెం
తకు విచ్చేసిన యానిమేషమె భవ ♦ త్పౌరుష్క సామ్రాజ్యల
క్ష్మికి నూతేఁడులు నిండు నిక్కమని ఘో ♦ షింతున్ నిరాఘాటతన్. 282

సీ॥ ప్రతిలేని వైభవ ♦ ప్రాభవంబులు నీవు నెఱపు నీ హస్తినా ♦ పురమునందు
గాఢాంధకారసం ♦ గతమైన యొక నాఁటిరాత్రి యొంటరిగ నా ♦ రాజమౌళి
యడుగు పెట్టెనయేని ♦ నాసడి తెలియుచు క్షణమున లేచు న ♦ ఖండసేన;
విడక నీ విందుండ ♦ వీలౌనొ! పాఱిపోవలయునో యోజింప ♦ వలసియుండు;
గీ॥ శ్రీరమాభర్త సాక్షాత్క ♦ రించినట్టు లాప్రతాపుఁడు కనుపించు ♦ నపుడు, నేను
సేవకుఁడ నేనె నీసేవ ♦ చేయఁగలనొ! యవలఁ దొలఁగుదునో! తెలి ♦ యంగ రాదు.

మ॥ మఱి యేదే నొకకారణంబుమెయి కం ♦ పం బొంది తూగాడి య్యో
ధరణీచక్రము సర్వ మొక్క మొగిఁ బా ♦ తాళమ్మునన్ గ్రుంగి యు
క్కడఁజెనన్ సుంత చలింపఁబోవను; బ్రతా ♦ పాధీశు సత్కీర్తి కె
వ్వ రపాయం బొనరింపఁ బూనినను నో ♦ ర్వన్ బోవఁ బ్రాణాలతో! 284

సీ॥ ఒక నృపాలకుఁ డేలు ♦ నొక్క రాష్ట్రంబులో నొక టంకసాలలో ♦ నుద్భవించి
పరిపరివిధములై ♦ పరగు నాణెములట్లు మతము లన్నియును నీ ♦ క్షితి రహించు;
మనుజుల నుద్ధరిం ♦ పఁగ వీని నేర్పఱచిరి బుధుల్ లోకప్ర ♦ సిద్ధమతులు;
ప్రతిమతంబునను న ♦ ర్హత యుండనే యున్న; దీశ్వరదృష్టిలో ♦ నన్ని సమము;
గీ॥ లన్యమతమువాఁడు ప్రతాపుఁ♦డనకు; డతని దుత్తమోత్తమమతము; మ♦ర్త్యుఁడు మాతృ
దేశమున కప్పువడె నంచు ♦ దెలియని మన యావనమతం బొకండె ని ♦ రర్థకంబు.285

చ॥ కటకట! యామహాత్ముఁ డొక ♦ కైవడి లోఁబడఁ; డీవునన్ జగం
బెటులను నిల్వనీవు; శ్రమ ♦ మింతయు నొక్కని గెల్వనేరదా!
గుటికెడు పాలకై పొదుగుఁ ♦ గోయుదురే! యొకపండుకోసమై
విటపముఁ గూల్తురే! ఫలము ♦ వెల్తి శ్రమం బధికంబు గాదొకో! 286

సీ॥ రాజపుత్రకులు దు ♦ ర్వారవిక్రమయుతుల్; తెఱవ లత్యలఘుసా ♦ ధ్వీమతల్లు;
లాకులమ్మున బాలుఁ ♦ డైన వీరులలోన నగ్రగణ్యులనైన ♦ నడఁపఁగలఁడు;
పరిఫుల్లసురుచిర ♦ ప్రమదావనవతంస; మనుపమ నిత్య క ♦ ల్యాణసీమ;
పరమశోభన నిత్య ♦ వైవాహికగృహంబు; ఝాన్సీసతీ కంఠ ము ♦ క్తాసరంబు;
గీ॥ నైన మేవాడపై కేగు ♦ టనుచితంబు; రాజపుత్రులఁ దొడర ఘో ♦ రతమపాప;
మాప్రతాప పురోగమ ♦ మైన కులము దండనకు నర్హమే! మ్రొక్కఁ ♦ దగునుగాక.
గీ॥ దైవమును దూరముంచి యిం ♦ దాఁక వారి కాచరించిన కొండంత ♦ యఘము చాలు;
నింక భూదేవి భరియింప ♦ దెప్పు డెవరి కెచట నేగతి పట్టునో! ♦ యెవ్వఁ డెఱుఁగు!
సీ॥ నాల్గేండ్లవాని నిం ♦ తగఁ జేసితివి; చదువులను నేర్పించితి; ♦ బుద్ధి గఱపి;
తున్నతోద్యోగ సం ♦ పన్నునిఁ జేసితి; కూరిమి పియ్యంబుఁ ♦ గూర్చి యుంటి:
నీ దేహమే నీది; ♦ యీ ప్రాణమే నీది; యీ జీవితంబె నీ ♦ దెల్లయపుడు;
నా శరీరమ్మునం ♦ దలి రక్తమునఁ బ్రతిబిందు వెల్లపుడు నీ ♦ పేరె పలుకు;
గీ॥ నీదు సేమంబు నెంచి ని ♦ ర్నిద్రయుశము నెంచి నీమెడ గౌరవ ♦ మెంచి నీదు
ప్రభుత కేవేళ మేలెంచి ♦ పలుకు నాదు ప్రార్థనముఁ ద్రోసిపుచ్చకు" ♦ మనెడు నంత,

—*) అక్బారరహిమాను మాటల కందము హర్షించుట. (*—

సీ॥ "ఈమాట లోకమెం ♦ తేని నొదలందాల్ప విహితమా"నని హరి ♦ [illegible];
"యద్దిరా! యియ్యవి ♦ యమృతవాక్యంబులు తథ్య"మనియె సూరి ♦ [illegible];
"రాజపుత్రులతోడ ♦ రణ మొనర్చుట కలుషమ్ము పో"మ్మనె [illegible] ♦ [illegible];
"యూపత్రితాపుండు దేవు ♦ నవతార మేయని విశ్వసింతు"ననియెం ♦ [illegible]

గీ॥ నంద [illegible]డు మాటల ♦ నాలకించి, యందు నందును గల యు[illegible] ♦ [illegible].
యాత్మభావంబుం గొంత గో♦ప్యముగ నుంచి చిఱునగవు వెల్వ[illegible] [illegible]

—*) మానసింహుండు యవనసభను దృణీకరించి మాటాడుట. (*—

క॥ అందఱును గలయం గని వగ చెందిన మదితోడ మాన ♦ సింహుండను "[illegible]
రంద ఱాటులం దఱిమిన నాకుం దోంచినయట్లు నడచు ♦ కొనం గలవాండ[illegible]. 291

గీ॥ ఆ ప్రతాపుండు భృతి యిచ్చి ♦ యాదరించు భట్టులవిధానం [illegible] ♦ [illegible];
ఈర! యాత్మాభిమాన మిం ♦ తైన లేక యేమి చేయుదు! [illegible] ♦ [illegible].

మ॥ ఇదె నే గాదని పట్టు పట్టితినయే, ♦ నిందున్న యీమంత్రులున్
పదునార్వందలు వాహినీశులు ప్రతా ♦ పక్ష్మాధిపున్ జేరి స
న్నుదిరింపన్ జనుదెందు మీర; లిటుపై ♦ నే మాదురో [illegible]; [illegible]
న్మద శార్దూలము చెంగటన్ నిలువ నీ ♦ మార్జార గర్జార్భటుల్. 293

మ॥ పరు లాతేని గుఱించి యేల పలుకన్! ♦ ప్రత్యేక శత్రుత్వముల్
వఱలున్ నాకుం బ్రతాపసింహునకు; నం ♦ బర్ సేనతో నేగి యు
గ్ధరశౌర్యంబునం దాంకి యాతని జయిం ♦ తున్; మానసింహేంద్రునిం [illegible]
[illegible]రి సాయంబు నపేక్షసేయమికిం దా ♦ [illegible]ణంబు [illegible]. 294

గీ॥ సేనలు ధనంబు రాష్ట్రంబు ♦ జీవితంబు నతని గెల్వంగ నర్పింతు" ♦ [illegible]
ముల్లసిల విజృంభింపంగా ♦ నెల్లవార లేమనంగలేక నిల్చి; [illegible] ♦ [illegible]. 295

—*) పృథ్వీరాజు మానసింహు నధిక్షేపించుట. (*—

సీ॥ అతిపావనుండు ప్రతా ♦ పాధీశు నెవనిగా విశ్వసించితివో! ద్వా ♦ [illegible]
రాజపుత్రిక మహా ♦ రాష్ట్రంబులకు రాజులకు నగ్రగురుండు; కా ♦ [illegible]
జరిగియుండినను నం ♦ దఱు రాజపుత్రు లాధన్యు సంగ్రాముల [illegible] ♦ [illegible]
శ్రీసలుంబ్రాకృష్ణ ♦ సింహేంద్రుచే మొట్టంబడి తల దిమ్ము[illegible] ♦ [illegible]

ఆ॥ పాదుశాహి ప్రాపు ♦ పట్టి మిన్నందుడు, వా దినములు మఱచి ♦ తయ్య! యిప్పు
డీక తోఁక దొడిగి ♦ యూఁగ బెబ్బులియైన సాటి మాట నీక ♦ పాటి కెక్క. 296

సీ॥ సైన్యాధిపతులు ప ♦ జ్జనుజేరి "కైలవారాసీమ ఫలవృక్ష ♦ రాజి నరులు
నఱకిరి, తిండి చే ♦ కుర"దన్న నవ్వుచు "వైరులు చెఱుపంగ ♦ వలనుపడెడు
తిండి చేకొనుట సం ♦ ధిలె లోప, మింక శాత్రవులెల్ల సంవత్స ♦ రముల కొలఁది
పనిచేసి చెడుపనో ♦ పని తిండి జూతుఁ; బచ్చిక రుబ్బి రొట్టెలు ♦ చేసి తింద"

గీ॥ మనుచుఁ బందొమ్మిదేండ్లు తో ♦ యమును గడ్డి తినుచు సతతోపవాస మూ ♦ నిన తపస్వి,
యతనిదెస వ్రేలుచూపు శౌ ♦ ర్యపరుఁ డున్నె! విశ్వమంతయుఁ బ్రదుటినిస్తం ♦ భింపఁజేయు.

గీ॥ దేవపూజార్హుఁ డతని నిం ♦ దించి నీవు గురువులకుఁ బంగనామముల్ ♦ గూర్చుటయ్యె;
రేఁగి గ్రుడ్డు పిల్లను వెక్క ♦ రించుటయ్యె; వినఁగ లేము, పాపాబ్ధిని ♦ మునుఁగ లేము.

సీ॥ భాగ్యంబులెన్ని సం ♦ పాదించియున్నను, నెన్నేని భోగంబు ♦ లెసఁగియున్న,
రవి ప్రకాశించు నీ ♦ రాజ్యమంతయుఁ గొన్న, జయముపై జయమొంది ♦ చక్కనున్న,
విక్రమ సూచక ♦ బిరుదముల్ వేలున్నఁ, జెల్లుబడియుఁ దద్దఁ ♦ జెలఁగియున్న,
నిది యేమి యని యొరుఁ ♦ డెదురాడకున్నను, ధరయెల్ల మనయాజ్ఞఁ ♦ దాల్చియున్న,

గీ॥ ఫల మొకింతయు లేదు; రాఁ ♦ గల యుగముల దేశవిద్రోహులకు వఁశ ♦ నాశకులకు
నాత్మగురుదూషకుల కుదా ♦ హరణముగను నెల్లరును జూపఁగలరు వ్రే ♦ లెత్తి మనల.

గీ॥ బ్రదికినన్నాళ్ళు లీవ్రగ ♦ ల్భములతోనఁ దెల్లవార్చితి జీవిత ♦ మెల్ల, నఱుక
దురమునకు నంపకాఁడవై ♦ త్రుళ్ళిపడెను; పుణ్యపురుషార్థముల చింత ♦ బుద్ధిఁ జొరదె.

మ॥ అకటా! కానలఁ బుట్టి యుండె బలితం ♦ బై జాలియే లేని ఘా
తుకసత్త్వంబులు గూడ నాత్మకుల జం ♦ తుచ్ఛేదముల్ మాని వే
ఱొకటుల్ గుక్షి భరించుచుండు! నిజధ ♦ ర్మోద్వాసముల్ జేసి నీ
యకులధ్వంసము చేయుచుంటివి; మను ♦ ష్యత్వంబు చే దయ్యెనే! 301

సీ॥ పాలమున్నీటిలో ♦ పల నెన్నొవస్తు లుద్భవ మొందె; నొక చంద్ర ♦ దర్శనమున
నుప్పొంగుచుండుఁ బ ♦ యోధి; యట్టులె రాజపుత్ర పావనకులాం ♦ భోధియందు
మనమందఱము జనిం ♦ చినను రాణా కీర్తి చంద్రికయే తదు ♦ త్సాహకారి;
మేవాడకే గాద యీ ♦ విశ్వమునకెల్ల నతఁడు వీరుఁడు గురుం ♦ డగుచుఁ బొలిచె;

గీ॥ నట్టి స్వకులదీపకు స్వామి ♦ నాత్మవేత్త నిరత మాఁదలఁ దాలిచి ♦ చరణపూజ
సలుపక తృణీకరించు వి ♦ శ్వాసహంత యిలను మననేమి! పరలోక ♦ మేగనేమి! 302

గీ॥ ఆమహాభాగు కీర్తిగా ♦ నామృతమునఁ జిక్కువాఁ డెల్ల నను నింద ♦ చేసి తీఱు;
నతి ధవళమైన యాతని ♦ యశము వోలె నాదు దుష్కీర్తి శాశ్వతం ♦ బై దనర్చు.

గీ॥ నాదు జీవితశేష మం ♦ తయుఁ బ్రతాపు సేవఁ గడిపినఁగాని దు ♦ ష్కీర్తి పోవ;
దాధరాధీశుతోడి వి ♦ రోధమునకు నీళ్లు విడిచి నే నురక శాం ♦ తించువాఁడ. 312

ఆ॥ బ్రతికి నన్ని నాళ్లు ♦ బ్రదుకము! రాజ్యతృష్ణకును మేరగ లదె! ♦ చాలు నున్న
దానితోడఁ దృప్తి ♦ దనరుట మేలంచుఁ బలికెఁ మానసింహు ♦ వైపుచూచి,

గీ॥ వట్టి పాండవబీడు మే ♦ వాడసీమ, పరక పాతికె గాని లా ♦ భంబు గలుగ;
దా మహారాజు దేశంబు ♦ నాతఁడే గ్రహింపని మ్మింక; నష్టం బ ♦ దేమి మనకు!

క॥ కడచనె నేఁబదియేఁడులు; ముడుతలువడి తెల్లవడియె ♦ మోమును బొమలున్;
గడిమి చెడె; నొడలు సడలెను; గడు వృద్ధుఁడ నైతి; శాంతి ♦ గానఁగ నైతిన్. 314

మ॥ సకలప్రాభవవైభవంబుల మొగల్ ♦ సామ్రాజ్య మేలంగఁద
గ్గ కుమారుండు 'సలీము' దేహము చెడం ♦ గాఁ ద్రాఁగుబోఁతయ్యె; మా
మక చిత్తంబును బాయకుండు నిది మ ♦ ర్మచ్ఛేదియై! దుష్టదం
శక సంగంబున స్రగ్గు మొగ్గ యది పు ♦ ష్పంబై గుబాళించునే!

క॥ పదియేండ్లప్రాయ మాదిగఁ గదనము కదనం బటన్న ♦ కలఁతలతో న
ల్వదియేండ్లు కడచి చనె; మన బ్రదుకులు పోరులనె తెల్ల ♦ వాటిన వకటా! 317

గీ॥ ఆప్రతాపుతో నింక క ♦ య్యంబు వలదు వలదు, నలువుర నోళ్ళలోఁ ♦ బడఁగఁజాల;
మందటము జీవితమ్మున ♦ యందలి తుది రంగముల శాంతితోడఁ దీ ♦ ర్పంగ నిమ్ము."

—*) అక్బరుసార్వభౌముని నిర్ణయమును మానసింహుఁడు సమ్మతింపక పోవుట. (*—

మ॥ అని యొడ్డోలగమందు నక్బరు విభుం ♦ డాడంగ నా వాక్యముల్
విని యంబర్ పతి "నీవచస్సులు మదిన్ ♦ వేధించు; విశ్వంబు భ
స్మనికాయంబుగఁ జేయు నాజ్వలనమున్ ♦ జల్లారె; నే దెట్లు పో
యిన నీ వింతకె యింత మెత్తవడెదం ♦ చే నెంచనైతిన్ బ్రభూ! 319

మ॥ ప్రమదోద్యానముఁబోలు నీయవన సా ♦ మ్రాజ్యంబునన్ గంటకో
గ్రమహీజంబయి నెవ్వగన్ బెనిచె నీ ♦ రాణాప్రతాపుండు; త
త్సమదోద్ధత్య మడంపరానియెడ నీ ♦ దర్పంబు నే నొల్ల! ఖ
డ్గము నే నొల్ల" నటంచు నేల విసరెన్ ♦ గాలాహినా రోఁజుచున్. 320

గీ॥ పరమ గంభీర హాతని ♦ వదనమందు వీరతేజో మహాలక్ష్మి ♦ ద్విగుణిత కళ
వెలిఁగె; సభయెల్ల మౌనము ♦ ద్రలఁ జెలంగె; నంత నక్బరు నృపమౌళి ♦ యతనిఁ గాంచి,

—*) అక్బరుసార్వభౌముఁడు మానసింహుని శాంతింపఁ జేయుట. (*—

మ॥ "మన యబ్దూరహిమాను శీలము జగ ♦ న్మాన్యంబు; స్వచ్ఛందవ
ర్తనుఁ; డేనాఁడు నసత్యదోషమును జెం ♦ దఁ బోని వాఁ; డేను పెం
చిన వృక్షం; బితఁ డెల్లవేళలను నా ♦ శ్రేయంబె కాంక్షించు; నీ
తని మాటల్ శిరసావహింపఁదగుఁ గా ♦ దా! నాకునుఁ నీకునుఁ. 322

చ॥ సరసుఁడు; పృథ్వీరాజు; కవి ♦ చంద్రుఁడు; మాన్యతముండు; నీకు సు
స్థిరతరబంధువర్గమునఁ ♦ జేరినవాఁడు; ప్రతాపసింహు సో
దరునకుఁ గూర్మియల్లుఁడు; కృ ♦ తం బెఱుఁగఁగల పుణ్యమూర్తి; స
త్పురుషుఁ డితండు నేర్పు హిత ♦ ముఁ దలఁదాల్పకయున్న నేమమే! 223

గీ॥ హరివిజయసూరియును భువ ♦ నైక గురుఁడు, సూరిదాసమహాకవి ♦ సుగుణరాశి,
యాఫెరిస్తాదు లందఱు ♦ నట్టివారె, యెవరి మాటఁ ద్రోయఁగ నేర్తు ♦ మిపుడు మనము.

చ॥ వితరణశాలి, రాజులకు ♦ వేల్పు, కుటీరనివాసి, లోకవం
దిత సుచరిత్రుఁడుఁ, భువన ♦ ధీరుఁడు, వీరుఁడు, రాజరాజ సం
హతులను మేటియుఁ, బరమ ♦ హంస, ప్రతాపు నడంపఁ బూనుటల్
చతురతగాఁ దలంపకుము ♦ జాదులు వేతురె! మంగలంబునన్! 325

🌐గీ॥ ఇప్పుడొక్కఁడే నిర్ణయ! ♦ మిఁక ముగింతుసభను; మేవాడఁగల మొగల్ ♦ సైన్యములను
జేర్చుకొని రాజధానికిఁ ♦ జేరుఁడనుచు నాజ్ఞ చేయుదు"నని యక్బ ♦ రంత లేచె. 326

🌐 The annals ascribe it to a generous sentiment of Akbar, prompted by the Great Khankhanan (Mirza Abdur Rahiman) whose mind appears to have been captivated by the actions of the Rajput Prince. Pratap was indebted to a combination of causes for the repose he enjoyed during the latter years of his life; and though they may be ascribed principally to the new fields of ambition which occupied the Mogul arms, we are authorised also to admit the full weight of the influence that the conduct of the Hindu Prince exerted upon Akbar, together with the general sympathy, of his fellow Princes, who swelled the train of the Conqueror and who were too powerful to be regarded with indifference.

"Annals of Mewar"

మ॥ నెలయుఁ దాఁటకమున్నె వార్త లలమెన్; ♦ మేవాడదేశంబులో
యల దుర్గంబులఁ గల్గు నమ్మొగలు సై ♦ న్యంబుల్ గుడారమ్ములన్
దలఁగన్ బీకి సమస్తవస్తువుల వెం ♦ టన్ గొంచు గుంపౌచు మో
ములనున్ వాల్చుచుఁ బోయి ఢిల్లినగరం ♦ బున్ జేరె నల్లల్లనన్. 327

—*) రాజపుత్రులు మఱలఁ దమ దుర్గములను బట్టుకొనుట. (*—

సీ॥ హారావళీపర్వ ♦ తాభంగశృంగముల్ తునియలుగాఁగ దుం ♦ దుభులు మ్రోఁగె;
నతిమంగళాకారు ♦ లగు రాజపుత్రయోధులు గుంపు గుంపులై ♦ తోఁచి రపుడు;
వారి సంబరమును ♦ వారి యుత్సాహంబు వారి భక్తి వచింప ♦ వశముగాదు;
తోరణగృహమాది ♦ తుది దుర్గమునదాఁక విడువ కన్నిటిఁ బ్రతా ♦ పుఁడు గ్రహించె;
గీ॥ నాఱుమాసంబు లరిగెడు ♦ నంతలోన నొక్క చిత్తూరు దుర్గంబు ♦ దక్కఁ గడమ
యెనుబదియుమూఁడు దుర్గంబు, ♦ లెల్ల దేశ, మా ప్రతాపప్రభూత్తంసుఁ ♦ డాక్రమించె.
క॥ తనసామంతుల నొకదినమునఁ గనుఁగొని యా ప్రతాప ♦ భూపమణియు "దే
వుని కృప రాజ్యము స్థిరమయ్యెను; యవనులతోడి పోరు ♦ నింక నిలుపుదుమ్. 329

—*) ప్రతాపసింహుఁడు మాల్పురమును గొల్లగొనుట. (*—

క॥ మనదేశము సరిహద్దునకును నవ్వల నొక్కపురముఁ ♦ గొల్లగొనఁగ నా
మన సయ్యెఁ; గాని, యందలి మనుజుల బాధింపరాదు ♦ మన కెబ్బంగిన్." 330
క॥ అన "నీయాజ్ఞాపించిన పని శిరమునఁ దాల్చి చేయ ♦ వాడుక యగు; నెం
దున కని యడిగి యెఱుఁగము; చని నొంతుము జగము మ్రింగు ♦ శత్రుల నైనన్."
సీ॥ అని సలుంబ్రాకృష్ణుఁ ♦ డనినఁ బ్రతాపుఁ డౌఁదల యూఁచి లేచె; నం ♦ దఱును గదలి
యుత్తరదిగ్విజ ♦ యోత్సాహులగుచుఁ గతిపయప్రయాణముల్ ♦ దీర్చి యొక్క
దినమునం దంబరు ♦ దేశమునన్ జొచ్చి ప్రతిలేని భాగ్యవై ♦ భవ సమగ్ర
భవనంబునై ముఖ్య ♦ వర్తకస్థానమై వఱలుచు నుండు 'మా ♦ ల్పురము' చేరి
గీ॥ ధన కనక సర్వ వస్తు సం ♦ తతులు మూల్గు గొప్ప యంగళు లన్నిటిఁ ♦ గొల్లగొట్టి
పట్టి సామగ్రి యంతయు ♦ బండ్ల కెత్తి; రాపురము సర్వవస్తు శూ ♦ న్యముగఁ జేసి.

❀ Determining to have a slight ovation in return for the triumph Raja Mann had enjoyed who had fulfilled to the letter his threat that "Pratap should live in peril" he invaded Amber and sacked its chief mart of commerce Malpoora.
"Annals of Mewar."

గీ॥ భువన మెల్లెడ నిండె మా♦ళ్వపురము కొల్లగొట్టఁబడెనను వార్త లె♦క్కుడుగఁ బొంగె!
సిగ్గుచెడి మానసింహుండు ♦ శిరమువాల్చె; నాప్రతాపుఁడు మొలక న♦వ్వులరఁదాల్చె.

గీ॥ ధాన్య ధన హేమ వస్తు సం ♦ తతులతోడ నిత్యలక్ష్మీనివాసమౌ ♦ దిరము నగుచుఁ
దొంటిమాడ్కిఁ గుంభల్ మియర్ ♦ దుర్గ మపుడు మేరుగిరిదుర్గముల కాంతి♦ మ్రింగియుమిసె.

సీ॥ నెలనెల మూఁడువా ♦ నలు కురియఁగసాఁగెఁ; బదనై యవని సార ♦ వంత మయ్యెఁ;
బొలమును దున్ని వి♦త్తులు చల్లెఁ గృషికుండు; పైరు లన్నియుఁ బొ♦ది♦వడయసాఁగెఁ;
శైలవారామహా ♦ కాననంబున ఫలతరువులు తామర ♦ తంప రయ్యె;
మొల లెత్తు, బీడునే ♦ లల గడ్డి పెంపొందె; గణనకు మీఱె గో ♦ గణము పెరిగె;

గీ॥ గోపురములందుఁ బలుకోట ♦ కొమ్మలందు నగరములయందు గ్రామకం♦ఠములయందు
నచలశృంగంబులందు సూ ♦ ర్యధ్వజములు వందలుగ లేచి పూర్వమై ♦ భవముఁజాటె.

సీ॥ భువనమం దెల్లెడఁ ♦ బూలు పూచినయట్టు లాప్రతాపుని కీర్తి ♦ యతిశయించె;
దేశదేశమునుండి ♦ దినదినం బామహీవిభుని దర్శించి సే ♦ వింప వచ్చు
పుణ్యయాత్రికబృంద ♦ ముల సంఖ్య యింతయు నంతని గణన సే ♦ యంగరాదు:
యవనులుగాక హైం ♦ దవులుగాక సమస్తకులములవారు సే ♦ వల నొనర్చి;

ఆ॥ రొకఁట 'థా' రెడారి♦ యొకఁట విధ్యంబు, వేఱొకఁటఁ దుహినశైల,♦ మొకఁట జలధి,
మధ్యఁ గలుగు నేల ♦ మనుజసమ్మర్దమై క్రాలె నిసుక వేయ ♦ రాల కుండ. 336

॥ తనదేశమునుండియు సింహానికాయంబట్టి భటస ♦ హస్రంబును బా
వనమూర్తి కృష్ణసింహుఁడు కొని కుంభల్ మియరుకోట ♦ కును విచ్చేసెన్. 337

—*) స్వాతంత్ర్య దినోత్సవము. (*—

మ॥ పరివిశేషోత్సవ సంపదల్ పొదలఁగా ♦ స్వాతంత్ర్యలక్ష్మీమహో
త్సవముల్ దీర్చెదమంచు శోభనముహూ ♦ ర్తం బెంచి దిగ్దేశవ
ర్తి విశేషజ్ఞుల నాత్మబంధులగు వా ♦ రిన్ బిల్వ నాహ్వానప
త్రివితానంబులు వ్రాసి పంపెను సలుం ♦ బ్రా కృష్ణసిం గయ్యెడన్. 338

॥ ఐనువందలు పుట్లు ధా ♦ న్యముఁ దదితర వస్తువులు చేర్చి; రచటికి ♦ వచ్చు హితులు
రాజులును నిల్వఁగా గుడా♦రమ్ము లెత్తి రొక్కొకం డొక్క పురమునా♦ నొప్పుచుండ.

⊕ Where rain seldom or never falls the land is desert. The Thar Desert with a border of scrubland, lies between the Indus and the Luni Rivers.

"Herbert Pickles B. A. Bsc."

గీ॥ గడియ గడియకు వేలు ల ♦ క్షలుగ వచ్చు బ్రాహ్మణుల సందడి స్థానమ♦ద్వారమలరె
నూఱుతిరునాళ్ల లెసఁగిన ♦ దారిఁ; గోట వేల్పులు మోపంగ సందు గ ♦ న్పింప దయ్యె.

సీ॥ శుభవాసరమ్మున ♦ శుభముహూర్తమ్మున నభ్యంజనస్నాన ♦ మాచరించి
పాలేశ్వరీదేవి— ♦ ప్రభుమౌళి, యమరసింహుఁడు నూత్నవస్త్రంబు ♦ లొనరఁ దాల్చి
సకల కల్యాణ భూ ♦ షణములు ధరియించి యవనీసురులు మంత్రు ♦ లాప్తతతులు
పార్థివు లనుసరిం ♦ పంగ ముత్తైదువుల్ పాటలు పాడుచుఁ ♦ బజ్జ నడువఁ,

గీ॥ గూడుకొని భవానీదేవి ♦ కోవెలకును వెళ్లి గౌరిని బూజించి ♦ వివిధరత్న
ఘటిత హాటక మకుటంబుఁ ♦ గాన్క యిచ్చి మ్రొక్కి యందఱు మందిరం♦బునకువచ్చి

సీ॥ వేదిపై దర్భలు ♦ వేసి యాపై రత్నభర్మాసనంబులు ♦ వఱలుచుండ,
రెంటిపైఁ బాలేశ్వ ♦ రీ-ప్రతాపు లెలర్చి; రాహరభట్టార ♦ కాత్మజులును
జంద్రభట్టారకు ♦ సత్పుత్రు లెదురుగా నున్న పీఠములఁ గూ ♦ ర్చుండి; రనల
వెలుఁగు నాసనములఁ ♦ గులపెద్దలును సూర్తుఁ డఖిలసామంతులు ♦ నవనిపతులు

గీ॥ గుంపు గుంపులుగాఁ జేరి ♦ కూరుచుండి; రవ్వల మహోన్నతమగు ది ♦ వ్యాసనమున
నుండె సముదార విక్రమో ♦ ద్దండమూర్తి భిల్లలోకైకనాథుఁ డా ♦ భీమచాందు.342

గీ॥ అతుల సువిశాల వేదికా ♦ భ్యంతరమునఁ బ్రముఖమగు నొక్క దివ్యాస♦నమున నుండె
శాంతమూర్తి తేజోరాశి ♦ సత్త్వఘనుఁడు మాన్యతముఁడు భామాసాహి♦మంత్రిమౌళి

గీ॥ అందు నిందన కాస్థాన ♦ మందు నెందుఁ దానయై కార్యభారంబుఁ ♦ దలను దాల్చి
సలిలతోత్సాహమూర్తియై♦మెలఁగె స్వామి భక్తిపూర్ణాత్ముఁడు సలుం♦బ్రా విభుండు.

క॥ కలనాదమ్మున శంఖంబులు మంగళదివ్యతూర్య ♦ ములు దుందుభులున్
జెలరేఁగి మహానందము గొలిపెన్ బహువిప్రవేద ♦ ఘోషము చెలఁగన్. 344

గీ॥ బ్రాహ్మణులుగూడి రాజదం ♦ పతులచేత గణపతికిఁ బూజ చేయించి ♦ కరముభక్తి
నఖిల దేవతావాహనం ♦ బాచరించి స్వస్తిపుణ్యాహవాచనో ♦ త్సవము నెఱపి; 345

సీ॥ పాలేశ్వరిని బ్రతా ♦ పప్రభుమౌళిని నవరత్నసింహాస ♦ నమున నిలిపి
వేదమంత్రాశీర్ని ♦ నాదముల్ వెలయంగ "విపులరాజ్యరమాభి ♦ వృద్ధి రస్తు;
శ్రీరస్తు వైభవ ♦ శ్రీర" స్తనుచుఁ జల్లి రమల ప్రసూన లా ♦ జాక్షతములు;
వందులు జయజయ ♦ ధ్వానముల్ చేసి ప్రతాపునికీర్తి నం ♦ దఱును బొగడి;

గీ॥ రచలనందనఁబోలెఁ బు ♦ ణ్యవతులైన బ్రాహ్మణస్త్రీలు పాటలు ♦ పాడుకొనుచు
రాజదంపతులకును హా ♦ రతుల నిడిరి బంగరు హారంగు దీపాల ♦ పళ్లెరముల.

ఆ ప్రతాపు సింహాసన ♦ మవల నొక్క హేమమయమనోజ్ఞాసనం ♦ బెక్కఁజేసి
యమరసింహుని యావరా ♦ జ్యంబునకును బట్టభద్రుని జేసి సం ♦ బరముఁ గనిరి.

విమలానర్ఘ మనోజ్ఞ భూషణములున్ ♦ విల్వైన సౌవర్ణ వ
స్త్రములున్ హాటక రమ్య పాత్రలు సలుం ♦ బ్రాకృష్ణసింహాది సై
న్యమహానాథులు కాన్కలిచ్చుచుఁ బ్రతా ♦ పాధీశు దివ్యాంఘ్రియు
గ్మము సేవించిరి భక్తిపూర్వక సమ ♦ స్కారంబు లర్పించుచున్. 348

తన దేశంబుననుండి సేవకుల చే ♦ తన్ గంపలన్ ముంచి యొ
ప్పునఁ దెప్పించిన ముత్తియంబులు ప్రతా ♦ పాధీశ్వరున్ బ్రాసునం
బునఁ గూర్చుండఁగఁ బెట్టి వాని సరియె ♦ త్తుల్ తూఁచి మేవాడభూ
జనులం దంతటఁ బంచిపెట్టె శబర ♦ క్ష్మానాథుఁ డత్యాదృతిన్. 349

“మనస్వాతంత్ర్యము దేశభక్తియు నసా ♦ మాన్యంబునా త్యాగదీ
క్షను శోధించియు విశ్వమంతయును మె ♦ చ్చన్ గారణంబైన యా
వనలోకేశ్వరు నక్బరీశ్వరు మహా ♦ భాగ్య ప్రభావ ప్రభల్
వనరన్ బ్రోవు మటంచు నీశ్వరు పద ♦ ద్వంద్వంబు సేవించెదన్. 350

‘లనైన నోరుల దెస పగ మొలువకయుండెడిని హృదయ ♦ మున నా”కని క
న్నులు మోడ్చి క్షణము దేవుని దలఁచుచు మదిలోన భక్తి ♦ దళము కొనంగన్. 351

) ప్రతాపసింహుఁ డందఱినర్హావిధమున సత్కరించి కృతజ్ఞతను వెల్లడించుట. (—

“గురుఁ డెల్లప్పుడు నగ్రపూజ్యుఁడని వా ♦ క్రుచ్చున్ శ్రుతుల్ పెక్కు; లీ
చరణాబ్జంబులు నాకహర్నిశములున్ ♦ సంసేవ్యముల్; వీని నే
మఱవన్ జేయకుమంచు నీశ్వరుని సం ♦ ప్రార్థింతు; మేవాడయే
మఱువన్ జాలదు నీమహోపకృతి భా ♦ మాసాహి మంత్రీశ్వరా! 352

నను నారాజ్యము నాప్రజావళి నఖం ♦ డత్యాగమున్ బెంచి ప్రో
చిన దైవంబవు నీవు, సంతతము నీ ♦ శ్రీపాదసేవా వినూ
తనభాగ్యంబు స్థిరంబు చేయుము; నినున్ ♦ ధ్యానించి కీర్తించుచున్
మనువాఁడన్ గనువాఁడ ధన్యతను; భా ♦ మాసాహి మంత్రీశ్వరా!” 353

అని ప్రతాపధరాధీశుఁ ♦ డవనిదేవు చరణరాజీవములు మ్రొక్కి ♦ సరస నున్న
తక్కుగురులకు మ్రొక్కి వ♦స్త్రములు కనకభూషణము లిచ్చి యడుగులు♦పూజచేసె.

చ॥ "ఇరువదియైదువత్సరము ♦ లెన్నియొ బాధల కోర్చి నాపయిన్
దొరకు విపత్ప్రవాహముల ♦ నన్ గడఁబెట్టుచు దేశసేవలన్
గఱపుచు నుద్ధరించిన జ ♦ గన్నుతకీర్తివి! నిన్ను మిత్రుఁడున్
గురుఁడును నింక దైవమని ♦ కూడ భజించెద నాదుపాలికిన్. 355

సీ॥ గణుతింపరాని భో ♦ గములు గల్గి స్వతంత్రనృపుఁడవై కష్టంబు ♦ లెఱుఁగకుండ
నడుచు మహానుభా ♦ వుఁడవయ్యు ననుఁగూర్చి వలచి వలచి కష్ట ♦ ములకు నూర్చి
ధనము సైన్య మొసంగు♦చును స్వయంబుగ యుద్ధములు చేసి నాయిడు♦మలను నీవు
నిడుమలుగా నెంచి ♦ యింతకాలమునుండి వరమైత్రి నాయెడఁ ♦ బరపినావు;
గీ॥ గిరితటములందు భటులను ♦ నెఱపి వేయికనుల నాయాలుబిడ్డలఁ ♦ గాచినావు;
నీఋణముఁ దీర్పఁగాఁజాల; ♦ నీదు కృపకుఁ బారమే లేదుభిల్లస ♦ ర్వజ్ఞమూర్తి!" 356

క॥ అని శబరలోకనాథునకును వందన మాచరించు ♦ కొని కౌఁగిటియం
దఁన నిలిపి సలుంబ్రా కృష్ణుని జేరఁగఁబోయి ప్రేమ ♦ శోభిలుచుండన్, 357

మ॥ "నను పీడన్ జన కెప్పుడున్ మెలఁగుచున్ ♦ నానీడయున్ బోలెఁ; గం
టిని ఱెప్పన్ వలెఁ గాచి ధర్మవితతిన్ ♦ నేర్పించి సంపూర్ణభ
క్తిని నాతోడిద లోకమంచు ననుర ♦ క్తిన్ గొల్చు నీ యీ ఋణం
బును నేఁ దీర్పఁగఁ జాలఁ బెక్కు భవముల్ ♦ పుత్రుండనై పుట్టినన్. 358

మ॥ కడుదూరంబునఁ దోఁచు నాపదఁ దొలం ♦ గన్ జేయఁగా ముందుకున్
బడి యత్నించుచు, సుంత సౌఖ్యమయినన్ ♦ స్వారాజ్యమే యబ్బి న
ట్లెడఁదన్ బొంగుచు, నాయభీప్సితమె నీ ♦ యిష్టంబటం చుం; దమా
త్ముఁడవం చెప్పుడు చూడ; దేవుఁడవటం ♦ చూహింతు నాపాలికిన్. 359

మ॥ ఇఁక రా నుండెడు కాలమందున జనం ♦ బేదేశమందైన నూ
ఱక ప్రస్తావము ప్రేమ నొక్కెడ సలుం ♦ బ్రాకృష్ణసింహుండనన్
మొకముల్ విప్పఁగ స్వామిభక్తి యొకచోఁ ♦ బుంరూపమున్ జెంది వా
రికి సాక్షాత్కృతిమై తనర్చెడిని; తం ♦ డ్రీ! యెంత పుణ్యుండవో!" 360

మ॥ అని పాదంబుల మ్రోల వాలుచు నమా ♦ త్యాధీశ్వరున్ బూజచే
సిన నాతండు సమోదబాష్పనయన ♦ శ్రీ మీఱ నాష్టాంగ వం
దనముల్ చేయుచు భక్తితో నిలిచె; నా ♦ ధాత్రీశ్వరుం డంతఁ జెం
తనె సూక్తాది సహోదరప్రతతి సే ♦ నాభర్తలన్ జూచుచున్; 361

మ॥ "తిన నాహారము చిక్కకుండినను భ ♦ క్తిన్ బెంచుచున్ దండ్రికీ
తి నను గొల్చుచుఁ ద్యాగమున్ నెఱపుచున్ ♦ దేశమ్ము సేవించి శో
భన సత్కీర్తి పరంపరల్ నలుదెసల్ ♦ ప్రాకంగ వర్తించినా"
రనుచున్ వారిని వారి వారిఁ గడు నా ♦ హ్లాదంబునన్ జేరుచున్, 362

క॥ విలువగల వస్తువుల భూషల నొసఁగుచు నర్హరీతి ♦ సమ్మానములన్
సలుపఁగ భామాసాహియు నిలుపుచు సింహాసనమున ♦ నృపలోకగురున్, 363

—*) భామాసాహి ప్రతాపసింహు నాశీర్వదించుట (*—

సీ॥ "బహుళవిద్యుద్దీప ♦ పటలప్రభాభాసియగు రాజమార్గంబు ♦ ననుకరించు
నీజీవితంబును ♦ నిరతంబు హైందవు లనుపమంబగు భక్తి ♦ ననుసరింతు;
రనఘ! నీ బోలు మ ♦ హానుభావుల లోకపావన జీవిత ♦ పటల మెపుడు
దేశచరిత్రమై ♦ తేజరిల్లుచునుండు; ధారుణీజనుల కా ♦ దర్శ మదియ;

గీ॥ నీచరిత దేశదేశముల్ ♦ నిండియుండు; నీయఖండశోభననామ ♦ ధేయము విను
వార లాపదలకు జంకు ♦ పడక ధైర్యపర్వతములౌచు శాశ్వత ♦ ప్రభ వహింత్రు.

మ॥ నిను దర్శించుచు నీదరిన్ మెలఁగుచున్ ♦ నీతోడ భాషించుచున్
నిను సేవించుచు నిన్ మదిన్ దలఁచుచున్ ♦ నీపూజలన్ జేయుచున్
మనఁగాఁగల్గుట మేటిభాగ్యమనుచున్ ♦ మాబోంట్ల మెల్లప్పుడున్
నిను దేవున్ బలెఁ జూచుచున్ గొలుతుమో ♦ నిర్నిద్రతేజోనిధీ! 365

సీ॥ కోటికష్టములైన ♦ గోట మీటఁగఁజాలు వీక్షలఁ బరమగాం ♦ భీర్య మలర,
నవశరచ్చంద్రసౌం ♦ దర్యమందిరమైన ముఖము శాంతసముద్ర ♦ భూతి నెఱప,
వ్యాకోచమల్లికా ♦ ప్రసవరాజంబట్లు చిరునవ్వు పెదవిపై ♦ సిరుల నింప,
నందమై పుష్టమై ♦ యాజానుదీర్ఘ బాహార్గళయుగళంబు ♦ హాసుఁ బెంప,

గీ॥ వార్ధిసంవృతమేదినీ ♦ వలయ మెల్ల వశము చేయంగఁజాలు ప్రా ♦ భవము దనర,
వెలయు నీవిశ్వమోహన ♦ వీరమూర్తి విడక మామనములఁ దాండ ♦ వించుఁగాత. 366

మ॥ అమితోత్సాహము దేశభక్తిరతి నీ ♦ కై యుండు; నీమేని ర
క్తమునందున్ గల బిందు వొక్కొకఁడు "స్వా ♦ తంత్ర్యంబు స్వాతంత్ర్య"మం
చు మహాదీక్షను బల్కు; నీకు సము లీ ♦ క్షోణీస్థలిన్ లేరు; భ
క్తిమహత్త్వంబునఁ గొల్తు నిన్నుఁ గరుణా ♦ దేవీ కుమారోత్తమా! 367

26201
20-3-73

సీ॥ రవివంశకలశసిం ♦ ధువు రాజరత్నాళిఁ దరతరంబుగ వెలు ♦ వడిచెఁగాత,
మేవాడఖనిఁ బుట్టు ♦ హౌ వజ్రమెల్ల స్వతంత్రతాశాణదీ ♦ ప్తమగుఁగాత;
రాజపుత్రాన్వయా ♦ రణిజతేజము ధర్మదీక్ష నాహవవేదిఁ ♦ దెరలుఁగాత;
పాలేశ్వరినిబోలు ♦ పతిదేవతలకు హైందవభూమి పుట్టిని ♦ ల్లవునుగాత;
గీ॥ భూజనులు విప్లవమ్ముల ♦ బ్రుంగునప్పు డడరు లడఁచి కొండలిరుల ♦ నలవరింప
నిన్నుఁబోలు మాధవుఁడు జ ♦ న్మించుఁగాత; దస్యుగజరాజసింహ! ప్ర ♦ తాపసింహ!''
గీ॥ అనుచు నానందబాష్పంబు ♦ లతిశయిల్లఁ జారు నవరత్న సామృత ♦ నారికేళ
ఫలము దోసిటఁ గొనిపోయి ♦ ప్రభున కిచ్చి చేతు లెత్తుచు నిట్టు లా ♦ శీర్వదించె 369

శ్లో॥ "స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తా స్సుఖినో భవంతు
కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాః
అపుత్రాః పుత్రిణ స్సంతు పుత్రిణ స్సంతు పౌత్రిణః
అధనా స్సధనా స్సంతు జీవంతు శరదాం శతం." 370

ఉపసంహారము.

శా॥ నే నెల్లప్పుడు భావనాబలమునన్ ♦ నీరూప నామ క్రియా
ధ్యానంబుల్ గొని తన్మయత్వమున న ♦ న్యాకాంక్ష లేకుంటి; నీ
వే నేనైతినొ! నేనె నీవయితినో! రూ ♦ పింపంగ నాకేల! ని
త్యానందంబు ఘటించె నీకృతి పవిత్రా ♦ పా! విశ్వలోకార్చితా! 371
మ॥ పదియేం డ్లయ్యెను నిన్నుఁగూర్చి పఠియిం ♦ పన్ సాఁగి; యిన్నేండ్లు నా
మదిలోనన్ భవదీయ విక్రమకళా ♦ మాధుర్య సౌభాగ్యముల్
కుదురై నెక్కొని వేరు పాదుకొనియెన్; ♦ గొండతలా కోరికల్
పొదలెన్ నిన్ను నుతింప; నీదు చరితం ♦ బున్ వ్రాసి హర్షించితిన్. 372
మ॥ చదలే రట్టులు ముజ్జగంబుల భవ ♦ త్స్వచ్ఛంద కీర్తిచ్ఛటల్
వెదచిందన్ గనుఁగొంటి; భారతమహో ♦ ర్విన్ వీడి మున్నాటను

ష్పదియాతేనులు దాఁటె; నీచరితమున్ ♦ వర్ణించు భాగ్యంబు నా
కాదవెఁ నేఁటికి; నన్నుఁ బోలు కృతకృ ♦ త్యుల్ లేరు లోకంబునన్. 373

మ॥ దినరాజున్ బలె నుగ్రకోపనుఁడవై ♦ తెండ్రించి శైలంబుని
డిన తౌరుష్కులఁ దాఁకి నీ నడపు హా ♦ ల్డీఘాటు యుద్ధాంగణం
బున విశ్వోన్నతమైన నీదు విభవం ♦ బున్ గొంత నేఁ బొచుకోఁ
గనకున్నన్ నినుఁగూర్చి యింత యనురా ♦ గం బిట్టు లుప్పొంగునే! 374

చ॥ ఇలఁ గల వీరపుంగవుల ♦ నిట్టి బలోన్నతుఁ డిట్టి ధీరుఁడున్
గలుగఁడటంచుఁ బేర్గనిన ♦ గండఁడ వీ వికఁ; నిల్లు వీడి వీ
ధులఁ జరియింపలేని కడు ♦ దుర్బలదేహుఁడ; నన్ను నెట్టులన్
వలచితో! నీ చరిత్రమును ♦ వర్ణన చేసి జగానఁ జాటఁగన్. 375

గీ॥ భువనశౌర్యాంకమైన నీ ♦ మూర్తిఁ గాంచి, యనుపమంబైన నీకథ ♦ లాలకించి,
రసమునను దేలి పొగడని♦రసికు లుండ; రెట్టి నాయకోత్తముఁడ వో♦యీ! ప్రతాప!

గీ॥ భవదుదార శౌర్యమును భా♦వన మొనర్చి రసమునను జొక్కి గ్రంథంబు♦వ్రాయునపుడు
త్వద్వశుండనై యానంద ♦ బాష్పవితతు లాణిముత్యాలవలె రాల్తు♦నహరహంబు.

గీ॥ నా మహోదాత్త నాయక ♦ స్వామి వీవు; భవదనఘ కీర్తిఁ గొనియాడు ♦ కవిని నేను
త్వత్కథామృత రుచిర కా♦వ్యమ్ముతోడ హృదయకుసుమంబు నీకు న♦ర్పించుకొందు.

క॥ ఉత్తమ ధీరోదాత్త నృపోత్తరుఁడవు; నిన్నుఁ బొగడ ♦ యోగ్యంబని రే
కెత్తు తమి హృదయరస మే నెత్తితి దుత్తలకొలంది ♦ నీచరితమునన్. 379

క॥ వర లోకోత్తర సుగుణోత్తర నాయకచక్రవర్తి! ♦ త్వత్కీర్తికళల్
స్థిరమొందెడుఁగాక నుదాహరణములై చంద్ర తార ♦ కార్క స్థాయిన్. 380

మ॥ కరమున్ భక్తిని నా రచించిన మహా ♦ గ్రంథంబు నందెంచు నీ
చరితం బాంధ్రులు నిత్యమున్ జదివి నీ ♦ స్వాతంత్ర్యమున్ ద్యాగవి
స్ఫురణంబున్ సముదారవిక్రమకళా ♦ పూర్ణత్వమున్ నేర్వఁగ
ల్గిరయేనిన్ ననుఁబోలు ధన్యు లిలలో ♦ లేరంచు హర్షించెదన్. 381

ఉ॥ పూలును సౌరభంబు మధు♦వున్ జెడు వృక్షము పోయినంత; శం
పాలత దాని శోభలను ♦ బాయు నిమేషములోన; నీజగ
జ్జాలము లర్చచేయు పటు ♦ శౌర్య పరాక్రమ రాశివైన నిన్
బోలిన ధీరు కీర్తి పొలి ♦ వోవదు లోకము క్రుంగి పోయినన్. 382

సీ॥ సంవత్సరములు నీ ♦ చరితంబు పఠియించి పరవశత్వమున మై ♦ మఱచుచుంటి;
పదపదంబునను నా ♦ హృదయరసము నించి గ్రంథంబు రసమూర ♦ వ్రాసియుంటి;
వందలకొలఁది ద్ర ♦ వ్యము వెచ్చపెట్టి భక్తిని గావ్యమెల్ల ము ♦ ద్రించియుంటి;
వీరలక్ష్మీప్రభు ♦ త్వాఢ్యి మెఱయు నీ చిత్రంబు లందందుఁ ♦ జేర్చి యుంటిఁ;
గీ॥ ప్రతిఫలము గోరఁబోక నీ ♦ గ్రంథములను దేశమంతట నింపంగఁ ♦ దివురుచుంటి;
యత్నలోపము లేక నీ ♦ యశముఁ బెంపఁ దగిన శ్రమమెల్లఁ బడితిఁ బ్ర♦తాపదేవ!
సీ॥ ఆప్రతాపమహీంద్రు ♦ నటు రాజులు స్వధర్మనిరతులై దేశ మూ ♦ నెదరుగాక;
శ్రీసలుంబ్రాకృష్ణ ♦ సింహులఁ బోల్ స్వామిభక్తిపరులు యశము నోఁ♦దెదరుగాక;
పాటేశ్వరినిబోలి ♦ భారతాంగనలు సాధ్వులటన్న పేరు చెం ♦ దుదురుగాక;
యమరసింహునిమాడ్కి ♦ నాంధ్రయువకులెల్ల గురువిక్రమమున వె ♦ ల్గుదురుగాక;
గీ॥ కమలవనమట్టి భారత ♦ ఖండమెల్ల వీరరసఖండమై ధాత్రి ♦ వెలయుఁగాక;
'యాంధ్ర'లనుపేరు ఖండఖం♦డాంతరములఁదజ్ఞు లందఱు శిరములఁ♦దాల్త్రుగాక. 384

గద్య:- ఇది శ్రీమత్కామేశ్వరీ కరుణా కటాక్ష వీక్షా సమాసాదిత రసవత్కావ్య
నిర్మాణ చాతురీధురీణ, సుగుణగణపారీణ, దుర్భాకవంశదుగ్ధాంభోరాశి
రాకా కైరవమిత్ర, శాలంకాయన గోత్ర పవిత్ర, సుజనాను
గ్రహపాత్ర, వెంకటరామార్యపుత్ర, కవిసింహావధాని
పంచానన కావ్యకళానిధీత్యాది బిరుద విఖ్యాత, సుకవి
రాజశేఖర, రాజశేఖరకవి ప్రణీతంబయిన
"రాణా ప్రతాపసింహ చరిత్రం" బ
ను పద్యకావ్యమునం
దుఁ బంచమా
శ్వాస
ము

సంపూర్ణము.

Printed at the Janaki Printing Works, Proddutur. 1935.